ఆధ్యాత్మిక గ్రంథ నిలయం

మోహన్ పబ్లికేషన్స్

కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం - 533101.



శ్రీ కృష్ణాభ్యుదయము

- వేంకట శేషగిరిరావు

ఓమ్

శ్రీ కృష్ణాభ్యుదయము

పూర్వభాగము

★

రచయిత

వాడేల వేంకటశేషగిరిరావు

★

శ్రీ లక్ష్మీగణేశ జ్యోతిషాలయము, రావిపాడు

కంభం తాలూకా, కర్నూలుజిల్లా.

కాపీరైట్] 1954 [వెల రు. 6-0-0

ఆమోదము

శ్రీకృష్ణాభ్యుదయ మనుపేర రచింపఁబడిన యీ కావ్యమునకుఁ బరిచయ వాక్యములు వ్రాయు భారము కృతికర్త నాపైఁ బెట్టినారు. సత్కవీశ్వరులు బ్రహ్మశ్రీ వాడేల వేంకట శేషగిరిరావుగారు విద్యావయోవృద్ధులు. వారికంటెఁ బిన్ననైన నన్నీకార్యమునకు వారు నియోగించుట నాయందలి వాత్సల్యమే కారణము గాని యన్యము కాదు. శ్రీశైలేశ చరిత్రాది కావ్యములచే వారి కవిత తెలుఁగునాఁటఁ గల కాలమునుండియు మన్నింపఁబడుచున్నది. అభినవ రామలింగ బిరుదాంకితులై యర్వాచీనాంధ్ర కవితాశకకర్తలై కింకవీంద్ర ఘటాపంచాననులై కీర్తిమూర్తులైన శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారే వీరి శ్రీశైల చరిత్రాదుల కవితాధోరణిని బ్రశంసింపఁగా నస్మాదృశుల ప్రశంసల కేఁ బనేమి? అయిన నీకావ్యము పరమ భాగవతాగ్రగణ్యుఁడు సహజపాండిత్యుఁడునై సకలాంధ్రలోకమునకు భక్తిమార్గమున నాచార్యస్థానమలంకరించిన పోతనామాత్యుఁడు రచించిన శ్రీమదాంధ్ర మహాభాగవతమునందలి దశమ స్కంధములోని యితివృత్తమాధారముగా విలసిల్లినదగుటచే సహజముగాఁ బ్రజలు పోతన రచనవలె దీనిఁ బరిగణింతురా యను సందియము కలుగక పోదు.

అది యట్లుండఁగా వర్తమానాంధ్ర ప్రభుత్వాస్థాన కవులును కవిసార్వభౌమ, మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణేత్యాది నానాబిరుదతులును, విశ్వకవీంద్రకోటి కధ్యక్షస్థాన మలంకరింపఁ గలిగినవారు బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు వ్యాసభాగవత మామూలుగా నాంధ్రీకరించి యున్నారు. ఇట్టిచో నీ రచన యెట్లు ప్రకాజాలునని శంకించుటయు న్యాయమే.

అయినను శ్రీ కృష్ణమూర్తిశాస్త్రిగారే యీ కావ్యముఁ గవియున నాలించి యానందించి ప్రశంసించుటవలన రచయితకించుక

ప్రోత్సాహము గలిగినది. జీవత్పండిత కవికోటిలో గురుస్థానమ్మునం
రిల్లు మహనీయులందు గణనీయులగు సకలకళా విచక్షణావధాన శిర
ణీత్యాది ప్రశంసాంచితులగు శ్రీ కాశీ కృష్ణాచార్యుల వారును నీ క
రచన నామోదించి గ్రంథకర్తపేరు తెలియకున్న నీకవిత్వము, పోతరా
కవిత్వమని భ్రాంతిం జెందియుందు' ననుటవలన నీ కావ్యము ప్రకటనా
మగునను విశ్వాసము రచయిత కేర్పడినది.

ఇట్లు ప్రస్తుతాంధ్ర కవి ప్రకాండులలో విద్యావయోవృద్ధు ల
నీ పూజ్యులిర్వురు రచయితను మెచ్చి యాశీర్వదించుటవలన నిది ప్ర
శిత మగుచున్నది. 'ఆపరితోషాద్విదుషాం । నసాధుమన్యే ప్రయోగవిజ్ఞా
మ్మను కవికులగురువు కాళిదాసంతటివాఁడే భావింపఁగా నితర కవు
తమ రచనలను విద్వదామోదమునఁ గాని ప్రకటింప సాహసింపకుండుట
నాశ్చర్యమేమి?

వర్తమానాంధ్ర సాహిత్యములో 'దేవునాజ్ఞ మున్న దేశ
కొకరుండు । నిప్పుడూర నూర నింటనింట' నన్నట్లు రచయిత లసంఖ్యా
లైనారు. ఈ రచయితలలో నెవరు కవులో యెవరు కారో తేల్చి చెప్పు
కష్టసాధ్యమగు కార్యము. ఛందస్సులో విప్లవము, నితివృత్తస్వీకా
వములో విప్లవము, భావకల్పనలో విప్లవము, శిల్పములో విప్లవము, నిట్లు
బహుముఖములుగా విప్లవము పెల్లుబుకుచున్నది. ప్రాచీన సంప్రద
యానుసారముగాఁ గావ్యములు నిర్మించువారిలోనే యొకరి రచ
నొకరి కింపుగాదు. ఇఁక నవీనమార్గవిహారస్థుల మార్గము లనంతములే
ఒక్కొక్కరి దొక్కొక్క మార్గము. ప్రతివారును దమ మార్గమున
దామగ్రగణ్యుల మనుకొందురు. ఈ రచయిత పురాకృత విశేషమేమో
యట్టి తెగువ కలుగలేదు. ఇట్లనుటచేఁ బరప్రత్యయనేయబుద్ధి యీయ
కంటఁగట్టుటకు గొందఱు సాహసింపక పోరు. అట్లు సాహసించువారీ ర
యిత యభినవ రామలింగ బిరుదాంకుని ప్రియ శిష్యుఁడన్న విషయమె
పరిగమనించి మఱి సాహసించుట మంచిది.

ఇపుడీ కావ్యరచనా విశేషములను స్థాలీపులాక న్యాయము
నెత్తిచూపుట తొలి పలుకులో నావశ్యకమగును. ఇట్టిచో వెంటనే యి

యితివృత్తముగల యన్యకావ్యములతోఁ బోల్చి చూపుటవసరమన్న భావము కలుగకపోదు. కాని నాకది యగత్య మనిపించుటలేదు. హేతు వేమనఁగా నీరచయిత యాయా కవుల రచనల నధఃకరింపఁగోరి యీ రచనకుఁ గడఁగలేదు. వారియెడల నీయనకు మాత్సర్యము లేనేలేదు. ఇట్లన్నచో మాత్సర్యమున్న సెబా సనిపించుకొనవలదా! కనుకనే మాత్సర్యము లేకపోవుట యచటఁజూచు వారుండకపోరు. ఆంధ్ర సాహిత్యములో నొకే యితివృత్తము నొకే సంప్రదాయమునఁ జిత్రించుట కల కావ్యములెన్నో యున్నవి. అయ్యును నాయా కావ్యకర్తలు పరస్పర మాత్సర్యములతోఁ దమ రచనలు సాగింపలేదు. ఆయాయితివృత్తములందు వారికిఁ గల యాదరములే వారి నందులకుఁ బురిగొల్పినవి. ఈ కవికూడ నిట్లే శ్రీకృష్ణ చరిత్రమందుఁగల ప్రీతిచేత మాత్రమే యీ రచనకుఁ బూనుకొనెను.

పోతనామాత్యుఁడు సహజ పాండిత్యుఁడైనట్లే యీ కవియును సహజ పాండిత్యుఁడు. ఇట్లనుటచేత నిద్దరి పాండిత్యము సమానమే యను భావము విజ్ఞులకుఁ గలుగకుండుఁ గాక. వీరి కక్షరాభ్యాస మొనర్చినవారు శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు. కవితా విషయమున వీరు తమ గురువు సుబ్రహ్మణ్యస్వామి యని వివరించిరి. వీరు కవులేగాక సిద్ధాంతులుగూడ. ఈ సిద్ధాంత భాగమునను వీరికిఁ బ్రవేశము స్వామి యనుగ్రహముననే కలిగినదని తెలియుచున్నది. 'ప్రపేదిరే ప్రాక్తన జన్మ విద్యాః' అన్నట్టు లీశ్వరానుగ్రహమున నదృష్టవంతునకు వివిధవిద్యాపరిచయ మేర్పడుటలో నాశ్చర్యము లేదు.

ఈ కావ్యము భాగవత దశమ స్కంధమునకు నిక్కమైన యనువాదము కాదు. అనుసరణము మాత్రమే. కనుకనే కవి కొంత విజృంభించుట కవకాశము చిక్కినది. దాననే పోతన రచనకును నీ రచనకును గథా విషయమునందక్క నితర విషయములం దంతగాఁ బోలిక కనఁబడదు. కనుక సూక్తివైచిత్రిలోని వైవిధ్యము పాఠకులు సులభముగా గమనింపఁ గలరు. ఒకే యితివృత్త మిద్దరు కవులచే వేర్వేఱుగా రచింపఁబడినపు డీయుక్తి వైచిత్రియే గదా పఠనకుతూహలముఁ బ్రోదిసేయును కావున

నీరుచిభేద మెఱిఁగి యానందింపఁ గోరు రసికులకీ రచన యాహ్లాద మొసఁ గూర్చు ననుటలో సందియ మించుకయు లేదు.

ఇంతేగాక నేటి సాహితీ ప్రియులలోఁ బలు తెగలవారున్నారు. వీరిలోఁ గొంతమందికిఁ బూర్వ కవుల కవిత్వమే కవిత్వముగాని నవీనుల కవిత్వము కవిత్వముగాదను విశ్వాసమున్నది. వీరి యీ యపోహ ప్రస్తుతాంధ్ర కవిత్వముపై వీరి దృష్టిని బ్రసరింపనీయకున్నవి. ఇఁకఁ గొందఱు పురాతన సంప్రదాయముల నిట్టె త్రోసిరాజందురు. ఈ యిఱుతెగల వారివలనను సాహిత్యమున కపచారము జరుగుచున్నదని చెప్పకతప్పదు. మఱికొందరు శైలీ మాధుర్యమునకు ముగ్ధులగుచుందురు. కొంద ఱర్థగౌరవమునకుఁ దలయూఁతురు. కొంతమంది యలంకార ప్రియులు. కతిపయులు నూత్నచ్ఛందపుఁ జందముల డెందములఁ బొందుపఱతురు. మఱియుఁ గొందఱు సర్వతోముఖ విప్లవ మగ్గింతురు. కాని వా రభిలషించు నా విప్లవములోని గుణాగుణములు వారు నిర్దేశింపఁ జాలరు. అసలు దాని స్వరూపమే వారు నిర్ణయింపలేరు. కాని యా నిరాకార నిర్గుణాది విశేషణ భీషణము భావించి భావించి మైమఱచుచుందురు. కొంతమంది వైదేశిక కవితా రీతులను మాత్రమే ప్రీతి వెలయింతురు. ఇతివృత్తము ప్రజా జీవితమునకు సన్నిహితమై యుండఁదగు నను మిషతోఁ గొందఱు నిస్సార లౌకిక విషయములకు మాత్రమే ప్రాధాన్యమిత్తురు. కుల మత వివాదములు కుప్పగూలి క్షణక్షణక్షుర రాజకీయపక్ష విద్వేషాక్షయ ఝంఝులు సుడివడు నీనాఁడు పాఠకులలో సంకుచిత దృష్టులేర్పడుట యాశ్చర్యమును గాదు.

పరిస్థితు లిట్లున్నను సక్రమగు కవిత కెన్నటికిన్ మన్నన కలిగి తీఱునను విశ్వాసము లోకశ్రేయస్సే లక్ష్యముగా సత్కవులు కావ్యములను రచించుచున్నారు. సహృదయులును, సాహితీ పరమార్థ విదులును నగు పాఠకుల యాదరమున సత్కావ్యములు ప్రచారము గాంచుచునే యున్నవి. సుకవులు భవభూతివలె 'కాలోహ్యయం నిరవధి ర్విపులాచ పృథ్వీ' యన్నట్లు మాఱులేని ధీరతతో 'విశ్వశ్రేయః కావ్య' మ్మను నిర్వచనమ్మునకిమ్ముగాఁ గృతులు విరచింతురను నా యీ మాటలనే

కవిమ్మన్యులును వాకొనవచ్చును. అట్లు వాకొనినంతమాత్రానఁ దదీయ వచనములకు సంభావన యెంతవఱకు సిద్ధించునో విజ్ఞు లెఱుఁగకపోరు.

ఇంత యుపోద్ఘాతమునకు మూలమీ శ్రీకృష్ణాభ్యుదయామునందలి యితివృత్తము పౌరాణికమగుటయుఁ బ్రాచీన సంప్రదాయము నెడ ననురక్తితో రచన నడచుటయును మాత్రమే. కనుక వెనుక నొకరు భాగవత దశమ స్కంధేతి వృత్తమును గావ్యముగాఁ దీర్చి దిద్దఁగా మఱల నిది యేల యను ప్రశ్న మవిచార జనితము.

ఇఁక నిందలి యుక్తి వైచిత్ర్యాదులఁ బరికింతము. నాతొలి నుడులలోనే యిది మూలమునకు మక్కికి మక్కి యను వాదము కాదని చెప్పియుంటిని. అయ్యును నితివృత్త సామ్యముంబట్టి పూర్వకవి వాణియు నీకవి వాణియుఁ గొన్నికొన్ని యెడల నెట్లు నడచెనో మచ్చునకుఁ గొన్ని పట్టులు పేర్కొందును.

ఉ. ఈ పసిపాప యేడ భరియించుట యేడ నగంబటంచునుం
జాపలమున్ వహింపకుఁడు సాగర పర్వత కాన నాపగా
వ్యాపకమా చరాచర ధరావరణంబది పైని వ్రాలినం
జూపుడు వ్రేలు వ్రాల దొక సుంతయు భీతిఁ దలంగి నిల్వఁడీ.

ఇట్లు గోవర్ధనోద్ధరణ సందర్భమునఁ బోతనామాత్యుని కృష్ణుఁడు

శా. బాలుండీతఁడు కొండ దొడ్డది మహాభారంబు సైరింపఁగాఁ
జాలండో యని దీనిక్రింద నిలువన్ శంకింపఁగాఁ బోల దీ
శైలాంభోనిధి జంతు సంయుత ధరాచక్రంబు పైఁబడ్డ నా
కేలల్లాడదు బంధులార నిలుఁ డీక్రిందం బ్రమోదంబునన్,

అని గోపాలకుల నుద్బోధించినాఁడు.

సకల ధరాచక్రము పైఁబడినను నా చూపుడు వ్రేలింతైన వ్రాలదని శేషగిరిరాయని కృష్ణుఁ డనుచున్నాఁడు. నా కేలల్లాడదని, పోతనామాత్యుని కృష్ణుఁ డనుచున్నాఁడు. ఈ రెండురకముల పలుకుబడులలో నేది శక్తిమత్తరముగా నగపడుచున్నదో భావుకు లెఱుఁగుదురు గదా!

అయినను నీ సందర్భమున నుత్పలమాలకంటె శార్దూల వృత్తము గ్రహించిన పోతనామాత్యుని ఛందోవిజ్ఞతను బ్రశంసింపక తప్పదు.

ఈక్రింది పద్యములను జూడుఁడు.

క. ఎక్కడి గృహామిఁక నీవెక
సక్కెములాడెదవె నన్ను జగదీశ్వర! నే
కిక్కడకుఁ దఱలినపుడ
మ్మక్కపతుల్ నన్ను విడిచిరది యెఱుఁగవో!

తే. భవ సముద్రమునందు నూర్పు విడ నేని
యదను చిక్కక తపియింతుమయ్య యింత
కాల మింకను నాజోలియేల మాకు
స్వామి సంసారతరణ సౌభాగ్య మిమ్ము.

శ్రీకృష్ణుని సందర్శింపఁ జన్న మునిపత్నుల మాటలివి. ఇదే సందర్భమునఁ బోతనామాత్యుని పద్యములఁ జూడుఁడు.

మ. తగునే మాధవ యిట్టివాఁడి పలుకుల్ । ధర్మంబులే మారొదన్
మగలున్ బిడ్డలు సోదరుల్ జనకులున్ । మమ్మున్ నివారింప మ
చ్చిగ నీయంఘ్రులు సేరినార మటవోఁ । జేకొందురే వార లా
పగి దేమెల్లము కింకరీ జనులఁగా । భావించి రక్షింపవే.

ఇట్లు భగవంతునిచే ననుగ్రహింపఁబడిన తమ పత్నులసుకృత విశేషముం దలపోసి పశ్చాత్తప్తులయిన మునులు.

ఉ. ఎవ్వఁడు యజ్ఞమూర్తియగు నెవ్వని యర్చనఁజేసి మోదముల్
నివ్వటిలున్ జగత్త్రయికి నీరజనాభుఁ డతండె వచ్చినం
గవ్వడునైనఁ గైకొనము జ్ఞానుల మే మని యెంతయేనియుం
గ్రొవ్వితి మిట్టు లంగనలకున్ సరిగా ముగిదా! మహాగ్రహా.

అని పరితపించిరి. ఇట్టిదో బోతన పద్యముఁ జూపుదము.

చ. కటకట! మోసపోయితిమి కాంతలపాటియు బుద్ధిలేదు నేఁ
డిట హరిఁగానఁ బోనెఱుఁగ మేము దురాత్మల మెంత కల్మషో

ద్భటులము విష్ణుదూరగుల ప్రాజ్ఞత లేల తపంబు లేల ప
ర్యటనము లేల శీలములు యాగములున్ మఱియేల కాల్పనే.

పాత్రపోషణదక్షత యీ రెండు రచనలలో నెందధికముగ సంభావ్యమగునో విజ్ఞు లెఱుఁగఁ గలరుగదా!

ఇఁక రసపోషణ విధానమించుక ప్రస్తావించు టుచితము. ఈ యితివృత్త రమణీయత రసపోషణమునఁ గవి కెంతో తోడ్పాటొనరించు చుండుటచేఁ గావ్యము రసవంతమై యలరారుచున్నది. ముఖ్యముగా శృంగార రసమనిన నీకవికి మిక్కిలి యభిమానము. ఇది యడుఁగడుఁగునఁ బాఠకులకు గోచరించుచుండును. ఉదాహరణమునకు గోపికావస్త్రాపహారణములోని యీ క్రింది పద్యముఁ జూడుఁడు.

సీ. చెలియ కృష్ణుఁడటన్న పలుకెంత మధురమో
వినఁగోరు నదియ నా వీను లెపుడు
కలికి యవ్వాని చక్కఁదన మ్మెట్టిదో
కనఁగోరు నదియ నా కన్ను లెపుడు
పూఁబోఁడి వాని కెమ్మోవి నేమున్నదో
రంజిల్లు నంద నా రసన యెపుడు
మగువ యాతని సౌకుమార్య మ్మెట్టిదో
యాసించు నదియ నా యంగకములు
తే. రమణి వేయేల నా శరీరమ్ములోని
ప్రత్యణువు వానికోసమై పరితపించు
నా సొగసుకాని సాహచర్యమ్ము లేక
బ్రతుకలేనమ్మ కొమ్మ! నే బ్రతుకలేను.

ఇట్లుదాహరించుకొనుచుఁ బోయిన మొదలంత మాఱును, మాఱంత మొదలు' నన్నట్లు పీఠిక మూల గ్రంథమును మించిపోవును. శృంగారరసమం దధిక తాత్పర్యముగల యీ కవి యొక్కొక్కచోట హద్దులు దాఁటెననిపించును. ఆయా పద్యములు రసికులు కంఠస్థము చేయఁదగును.

“సిగ్గట సిగ్గుఁబొగ్గు నది చిన్నపు డెప్పుడొ పోయె’

"అప్పుడు లేనిలజ్జ యిపుడా పయికొన్నది యంగభంగమై
యెప్పుడొ నాకు లొజ్జయితి రిందఱు"

ఇట్టి వింకను గలవు. ఈ యితివృత్తము భాగవతము కానిచో నీకవి యీమార్గమున నింకెంత విజృంభించి యుండునో! ఇట్టి పద్యముల నెల్ల నొక గ్రంథరూపమున వీనినుండి వేఱుగాఁ బ్రచురించియుండిన నీ రచయిత ప్రశస్తి మిన్నంటఁగలదని నా యభిప్రాయము.

అలంకారముల విషయములలో నీ కవి యంతగా శ్రద్ధ వహింప లేదు. అట్లని వీరి కవితాలతాంగి నిరాభరణ సుందరి కాదు. సహజ సౌందర్యము మఱుఁగుపడున ట్లలంకారములలో మునిఁగినదియుఁగాదు. ఏ యలంకారమైనను సందర్భోచితముగా సమర్పఁబడిన దేకాని యసందర్భముగా సమర్పఁబడినది కాదు. స్వభావోక్తికి 92 వ పుటలో నీ క్రింది పద్యము చూడుఁడు.

సీ॥ జలజదళంబులందలి హిమాంబువులట్లు
జలుఁగుఁ గన్నుల నీర మొలుకువాని

....

....

భీతుని విధానఁ బైకిఁ గన్పించువానిఁ
బట్టి బంధింపఁ గొనిపోయెఁ బడఁతిమిన్న.

గోపికా వస్త్రాపహరణ ఘట్టములో వృక్షాగ్రమందుండి చీరలు చేఁబూని యున్న శ్రీకృష్ణు నాశ్రయింప గోపికలు వృక్షముఁజుట్టుముట్టు దృశ్యము రంతులరాటముగా నుత్ప్రేక్షింపఁబడినది. ఇది సరిక్రొత్త పోకడ. ఇట్లన్నింటికి నుదాహరణము లిచ్చుచుఁ బాఠకుల గ్రంథ పఠనాభిలాషమును నిలువరించుట నా యభిమతము గాదు.

వీరిశైలి లలితము. భావము సులభగ్రాహ్య మగును. పాండిత్య ప్రకర్షకై సుదీర్ఘ సమాసము లుపయోగించు నలవాటు వీరికి లేదు. పద్యముఁ జదివినంతనే పాఠకునకు భావము బోధపడవలెనని వీరి సంకల్పము. ఎందైన రసావేశమున దీర్ఘ సమాసములు దొఱలినవిగాక. అవియును కఠినపద భూయిష్ఠములు కావు. ఎన్నో లోకోక్తులనేగాక వ్యావహారిక భాషాపదముల నెన్నింటినో తమ రచనయందుఁ బ్రవేశపెట్టి

సామాన్య భాషాజ్ఞానము గలవారికిని దమ కవిత్వ మందుబాటులోనికిఁ దెచ్చిరి. అట్లయ్యును వీరిరచన గ్రాంథిక రీతినే సాఁగినది.

ముఖ్యముగా నీ కావ్యములో గమనింపఁదగిన విశేషములు కొన్నిగలవు. కంసకాలయవనుల జన్మవృత్తాంతము లిందు లిఖింపఁబడినవి. ఇవి పోతన రచనలోఁ గానరావు. రుక్మిణీకల్యాణ ఘట్టములో వైలక్షణ్య మున్నది కావ్యము మొదటినుండి తుదివఱకు నాటకధోరణిలోనుండి యా యా పాత్రలు మనకన్నులకుఁ గట్టినట్లుండును. అక్రూర ధృతరాష్ట్రుల సంభాషణము ముఖ్యముగాఁ జదువఁదగినది వీరి ప్రత్యేకత దీపించెడి ఘట్టము లిట్టి వెన్నో కలవు. వట్టిమాటలలోఁ జమత్కార ముట్టిపడునట్లు రచన నడపుట వీరికిష్టము. మన తత్త్వ శాస్త్రమున వీరికిఁ బ్రవేశమున్నట్లాయా పాత్రల సంభాషణలలోఁ దేటతెల్లమగును.

మొత్తముమీఁద వీరి యీ కావ్య మొక వింతధోరణిలో నడచుచుఁ బాఠకుల నాకర్షించుచున్నది. ఒక్కొక్కచోటఁ బోతన భాగవతమే చదువుచున్నా మనిపించును. అట్లని యీ కవి పోతన ననుకరించుటకు యత్నింపలేదని సమగ్రముగాఁ జదివినవారికిఁ దెలియఁగలదు. రాసక్రీడలలోని పోతన 'నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు' అను ప్రారంభముగల పద్యమును వీరి 'నల్లనివాఁడు రేవెలుగు నవ్వులవాఁడు' అను ప్రారంభముగల పద్యముతోఁ బోల్చిచూడుఁడు ఆ పద్యము నీ పద్యము మఱపించును. ఈ పద్యము నా పద్యము మఱపించును.

ప్రస్తుత గ్రంథము దశమస్కంధ పూర్వభాగము. వీరు రెండవ భాగమును గూడఁ ద్వరలోనే ప్రకటింపనున్నారు. ఆంధ్రసాహితీ ప్రియు లీకవిని బ్రోత్సహింతురుగాక. ఈ కవీశ్వరు లింకను నితోధికముగా భాషాసేవచేసి చరితార్థులయ్యెదరు గావుత.

కృతిపతి శ్రీకృష్ణ పరమాత్మ యీ కృతికర్త కాయురారోగ్య భాగ్యము లిచ్చి యనుగ్రహించుత మని యాసించుచున్నాను.

ఓం తత్సత్.

విజయ మాఘ బ. ౭. గురువారము
విజయవాటిక.

ఇట్లు విధేయుఁడు,
దేవరకొండ చిన్నికృష్ణశర్మ.

శ్రీ ర స్తు

శ్రీ మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, కవిరాజ, కవిసార్వభౌమ, ఆంధ్రవ్యాస, అభినవశ్రీనాథ, వేదవిద్యావిశారద, ప్రసన్నవాల్మీకి, విశ్వకవి, కవిబ్రహ్మ.

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు

సుదర్శనభవనము

రాజమహేంద్రవరము

తేది 9 ... 1 ... 1954

జననము క్రీ. శ. 1866 సం॥
అక్షయనామ
బహుళ షష్ఠి

16-వ సంవత్సరము మొదలు
ఇప్పటివరకును రచించిన
గ్రంథములు సుమారు 150.

శ్రీకృష్ణభారత రచనాకాలము :
1916 మొదలు 1928 వరకు

సువర్ణాభిషేకము :
ది 11—1—1930
శుక్ల సం॥ పుష్య శుద్ధ ఏకాదశి
శ్రీరామపురము

కవిగండపెండేర బహూకృతి :
ది 20—10—1933
రాజమహేంద్రవరము

గజారోహణోత్సవము 1934
విజయవాడ - సాయారు

శిలావిగ్రహప్రతిష్ఠాపనము :
ది 29—11—1941
రాజమహేంద్రవరము

మణికిరీటము 1945
విజయవాడపురము

శ్రీకృష్ణరామాయణ రచన 1947
శ్రీకృష్ణభాగవత రచన 1948

శ్రీ కాశెల వెంకట శేషగిరిరావుగారు రచించిన శ్రీకృష్ణాభ్యుదయ మను భాగవత దశమస్కంధములో నందందు గల పద్యములు వారు చదువగా విని. ఆనందించితిని. కవిత్వము మృదు మధుర శబ్దార్థాలంకారయుతముగా నుండును. వీరు లోకమున వాడుకలో నున్న అనేక పదములను స్వీకరించి తమ కవిత్వమును అలంకరించియున్నారు. ఇప్పటి నవ్యభాషాకవులు వాడుచుండు పద్ధతులు వీరెందును స్వీకరింపలేదు. తమ కవిత్వము సర్వజన సంబోధకమగునట్లు ఉండవలయు నను అభిప్రాయము ... గాంధీ ... సంప్రదాయము ... రచించి ఆంధ్రభాషాయోషను అలంకరించినందులకై నేను ఎంతో సంతసించుచున్నాను-

శ్రీరామ. 7-1-56

సం॥ [illegible]

మ॥ రా॥ శ్రీ॥ [illegible] శేషగిరిరా
య శర్మేంద్రులకు. ఆశీః పూర్వ
కముగా వ్రాయునది.
[illegible] తమ చిరంజీవి [illegible] వారు.
[illegible] "శ్రీ భాగవత దశమ స్కంధము"
[illegible]
[illegible] కావ్య పద్యములను [illegible]
[illegible] సంపాదించి [illegible] ఈ గ్రంథకర్త
[illegible]
భాగవతమును [illegible]
[illegible]
[illegible]
భాగవతమును [illegible] గ్రంథము
[illegible]
[illegible] భాగవత [illegible]
[illegible]
[illegible]
[illegible] పురాణ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

నివేదిక

శా. శ్రీకృష్ణాభ్యుదయప్రబంధమును లక్ష్మీభర్త కర్పించుచుం
బ్రాకట్యంబుగ వ్రాయ నెంచితిని నా ప్రాపై శివాపుత్రుల
స్తోకాదర్శముఁ జూపుచుండ నటు గాదో శాస్త్ర విజ్ఞానమే
మే కన్పించని నన్నుఁ బోంట్ల సాదృశ్యప్రసంగంబొకో!

చ. ఇది సురముఖ్యునాజ్ఞగ గ్రహించితి నుంచితి సర్వబాధ్యతల్
సదయులపైని భాగవతసారము తీరముఁ జేరుదాఁక సాం
ప్రదముగ వ్రాయఁగాఁ గలముఁ బట్టితి వందలువేలు పద్యముల్
కుదురుగఁ గూర్చి శ్రీరమణుఁ గూరిచి కోరికలూర వ్రాసితిన్.

ఉ. బాలతమాలసాలరుచి బంధురదివ్యకళావిభూతిచే
గ్రాలుమురారిదివ్య కథ వ్రాయఁగఁ దీయని భావసంపుటీ
జాలమలోలశబ్దపరిసర్పితమై చవులారుచుండె వా
చాలత నిండె నెమ్మనము సమ్మతిఁ బండెఁ గరండసామ్యమై

గీ. విజయభారతి యనునితివృత్తమొకటి
పద్యరూపముగా వ్రాయఁ బాలుగొంటి
నందున దశావతారఘట్టాంతరమునఁ
గృష్ణలీలావిభూతి వర్ణించునపుడు.

మ. ఒకపద్యంబును రెండుమూఁడు పదులెన్నోయయ్యో నేమైన ను
త్సుకతన్ మాత్రము దీరనాతురత తోడ్తో హెచ్చె శ్రీకృష్ణుది
వ్యకథావృత్తముచిత్తముం బుణికి నవ్యాలంకృతి స్ఫూర్తితోఁ
బ్రకృతానందము మేరమీఱి కడలన్ వ్యాపించె నెంతేనియున్.

ఉ. అంతటఁ దొత్తఁ బూనుకొనినట్టి ప్రబంధము నాఁగి యిందిరా
కాంతుడు శ్యామసుందరుని కబ్బము వ్రాయఁగడంగితిన్ మన
శ్శాంతిని గంటి నాపయిని సాఁగెను గ్రంథ మనంతవేగ వి
క్రాంతమహాశ్వరేషితము కైవడి లేవడిమాట లేనిదై.

శా. భక్త్యావేశము ప్రోత్సహింప స్థిరుఁడై బ్రాహ్మీమహాదేవియే
సూక్త్యంతర్గత భావగుంభిత పదస్తోమంబునందీర్చుచో
ముక్త్యావేశమునన్ లిఖించు ఘనుఁ డాపోతన్నతో దీటుగా
రక్త్యానంద మెఱుంగనట్టి జడుఁడా వ్రాయున్ బ్రబంధంబులన్.

గీ. వానిపదరేణువులఁ బోలలేని నేను
భాగవతకావ్యరచనకై పాటుపడుట
దైవనిర్ణయమే సూవె తలఁచితలఁచి
వ్రాసితిని తోచినంత శ్రీవరుని కరుణ.

క. శ్రీకృష్ణాభ్యుదయంబును
శ్రీకృష్ణుడె చెప్పుచుండ చెలఁగి లిఖింపన్
నాకొదవెను సద్భాగ్యము
శ్రీకరుచరణాబ్జసేవఁ జేసెడుకతనన్.

ఉ. లలితపదప్రయోగ కుశలత్వము నేని యలంకృతిన్ మహా
త్కలనయుఁగాని పాండితియుఁ గావ్యరసప్రసర ప్రసిద్ధియు
గలుగక యీశ్వరార్పణముగా రచియించిన గ్రంథమందుఁ బా
టిలు నెరసుల్ తలంపక పఠింపుడు పండితులార మ్రొక్కెదన్.

ఉ. బమ్మెరపోతరాజకృత భాగవతంబొకటుండ నందు శ్రా
వ్యమ్ముగు కృష్ణగాథ భవబంధ విమోచనమంచునెంచి చి
త్తమ్ము గదించి శాస్త్రవిధి తప్పక ముప్పదియారునూర్లు ప
ద్యమ్ముల వ్యాసమాతృకకు దీటుగ సూటిగ నాఁటి వ్రాసితిన్.

క. శ్రీకృష్ణాభ్యుదయంబను
ప్రాకటనామంబునుంచి వరకావ్యంబున్
శ్రీకృష్ణార్పితముగ నా
శ్రీకృష్ణుని చరితగూర్తుఁ జిత్తమెలర్పన్.

గీ. వ్రాసియుంచి వత్సరమయ్యె ద్రవ్యలోప
మౌట ముద్రణకీయలేనైతి దాని
నంతలో దైవచిత్రమేమందు నేను
వేలరొక్కములభియించె వింతభంగి.

గీ. ఆంగ్లమునఁ గ్రాసువర్డనునట్టిపోటి
జరుగు నాక్ యండిసీయను (R M. D C) చతురవాణి
యందు గెల్పొంది యుండి ద్రవ్యంబు గంటి
సచ్చ్రి కిచ్చితి విబుధుల మెచ్చువడెస.

మ. స్థిరసంకల్పుఁడు పండితోత్తముఁడు కాశీకృష్ణుఁ డాపూజ్యుఁ డ
గ్గరి కేల్మోడ్చి సమీక్షఁ జేయుఁ డన సింగారంబుగా నవ్వి యే
పరికింపు ల్పనిలేవు నేఁటికవితా ప్రావీణ్యమం దెంతకీ
సరిపోనట్టి వృథాశ్రమం బని సమీక్షం జేయకే పిమ్మటన్.

గీ. ఐన గొన్నిపద్దెంబుల ననుము విందు
నేటికవితాప్రపంచమో నాఁటివిధమొ
తెలియఁబడు నన్న సంతస మొలికిపారఁ
జదివినాఁడను హరికథన్ జతురఫణితి.

మ. కవివర్యా! యని నన్నుఁ బేర్కొనుచు నీకావ్యంబు వర్ధిల్లు ని
భువి నాసూర్యశశాంకతారకముగా మోదంబు సంధిల్లెనా
శ్రవణానందముఁ జేసినా వని ప్రశంసావాక్యముల్ కంఠమా
ర్దవ మొప్పార వచించి వ్రాసె సదభిప్రాయంబు పత్రంబుపైన్.

గీ. బిరుద మని కమ్మ సంతోషపరవశతను
బుచ్చుకొని మ్రొక్కి దీవనల్ పొంది మఱలి
గృహముఁ జేరియు శ్రీపాదకృష్ణమూర్తిఁ
బండితాఖండలునిఁ గాంచఁ బయనమైతి.

గీ. అతఁడు కవిసార్వభౌముడు వితతయశుడు
ప్రవరుఁ డాస్థానకవి మహాగ్రంథకర్త
తతమహామహోపాధ్యాయధవళకీర్తి
నవ్యజగతి వెల్గొందు శ్రీనాథమూర్తి.

గీ. వారి దర్శించినంతఁ బ్రబంధమందుఁ
గొన్ని ఘట్టములను బ్రీతి విన్న పిదప
వార లిచ్చినట్టి సదభిప్రాయ పత్రి
మందుకొని మ్రొక్కి దీవెన లందుకొంటి.

గీ. అంత బెజవాడపురమున కరిగి యచట
నచ్చునకు గ్రంథరాజము నిచ్చి దాని
కవసరం బగు నేర్పాటు లన్ని చేసి
మఱలి వచ్చితి రావిపాటిపురముఁ జేర.

గీ. ఇందు వచ్చెడునాదాయ మెంతయేని
యన్న పూర్ణాన్నసత్త్రపర్యాప్తిఁ గోరి
పుచ్చుకొందును దొలుదొల్త నిచ్చు తోడ
భక్తవరులార ప్రోత్సాహ పరుపుఁ డీరు.

క. మాతో నేకీ భావో
పేతుండై మమ్ముఁ జేరెఁ బ్రియముదలిర్పన్
ఖ్యాతుం డీదరవంశో
ద్భూతుఁడు పట్టాభిరామపూజ్యం డొకటన్.

గీ. కలిమిలేములు కావు రొక్కములు కావు
మానవుని మానవునిఁ జేయు మహితవిధులు
జడత కోల్పడు సహజవిస్తారభూత
దయయె సన్మార్గ వృత్తి కాదర్శపథము.

గీ. దాంభికుఁడు సేయునాభూరిదానములకుఁ
గన్న నెన్నో మడుంగులు వన్నె గాంచు
హృదయపూర్వకముగఁ దృణ మిచ్చెనేని
ప్రకృతిసిద్ధుఁడు సన్మార్గపరుఁడు కాన.

ఉ. ఈదరవంశ భూతుఁడు మహేశ్వరభక్తుఁడు శిష్టమార్గసం
పాదకుఁ డార్యసన్నుతుఁడు ప్రాజ్ఞుడు రామయమంత్రినందను
డాదరభావ మొప్పు పరమార్థము సార్థము జెందునట్లుగా
సాదరుఁడై వచించె నరజన్మము ధన్యత నందుపద్ధతిన్.

గీ. శ్రీగిరీంద్రముపైని వేంచేసియున్న
మల్లికార్జునస్వామి సంపన్నదేవ
తాయతనమందు నన్నసత్త్రంబు నడుప
వలయు మన మంచుఁ దేనియ లొలుకఁ బలికె.

చ. హృదయము విచ్చి సమ్మదము హెచ్చి యభీష్టము మెచ్చి నానిసౌ
హృదమున కండె వైచి పరమేశ్వరుసన్నిధి నన్నసత్రమొ
ప్పిదముగఁ బెట్టనొప్పుకొని పేర్మిని ముప్వుర మేకమై సుధీ
హృదమున మున్ని తేలితిమిఁ కాదివసంబు పవిత్ర మంచునున్.

గీ. అన్నపూర్ణాన్నసత్త్రిపర్యాప్తికొఱకుఁ
దోడునీడగ నిల్చి మాత్రోవ ద్రొక్కి
ప్రోత్సహించిన వారి సంపూర్ణభక్తి
మ్రొక్కెదము నుతియింతుము ముదము గదుర.

గీ. యాచనాదైన్యమును దీర నర్హమైన
యోచనలఁ జేతు మెన్నియో తోఁచినటులఁ
దాఁచక వచింతు నెల్ల నిందనుకఁ బాఁటు
లెన్ని పడినను ఫలియింప దీప్సితంబు.

క. పంచాంగము గుణియించితి
నంచిత శ్రీశైలచరిత నభివర్ణింతున్
కొంచెము ధనమే చేపడె
నెంచిన లాభమ్ము చెంద దిన్నాళ్ళకునున్.

ఉ. నాయనుజమ్మ కైవడి ననారతమున్ లలిఁ దేల్చుచున్ సదా
సాయముఁ జేయుచుండు బుజసత్త్వుడు సుందరరాము పట్టి నా
రాయణ రాయనామకుఁడు వ్రాసినపాత్త్రము లచ్చు కిచ్చు నా
ప్యాయన మొంద సత్త్రివిషయమ్ముల యందును సాయమయ్యెఁనన్.

గీ. జ్ఞాతిసముదాయమందు విఖ్యాత పురుషుఁ
డైనవాడేల సుబ్బరాయాభిధానుఁ
డతులగుణుఁడు వేంకటసుబ్బయాఖ్యుఁడొలి
సత్త్రినిర్వాహణను మేలు సలుపుచుండ్రు.

గీ. అల్లుఁడగు మత్కుమల్లికృష్ణాభిధానుఁ
డెంతయో సాయపడుచుండె నిట్టికృషికి
నట్టిభక్తుల సతము ప్రియంబు గదురఁ
బ్రోఁచుఁగావుత మైశ్వర్యమునిడి శివుఁడు.

గురుస్తుతి

శా. శ్రీలక్ష్మీగణనాథషణ్ముఖుల సంసేవించి భావించి వి
ద్యాలాభంబును గంటిఁ గొంటి గవితావ్యామోహదాహంబు నా
ప్రాలేయాచలబాలబాలకుల నా ప్రా పంచు శ్రీకృష్ణలీ
లాలావణ్యకథాసుధారసముఁ గ్రోలంజాలితిన్ లీలమై.

మ. వరకౌండిన్యసగోత్రసంభవుఁడ శ్రీవాడేలవంశార్ణవ
స్ఫురదిందీవరమిత్రపాత్రుఁడ కళాపూర్ణోజ్జ్వలానందస
ద్గురులక్ష్మీగణనాథసేవకుఁడ సాంగోపాంగసిద్ధాంతన
వ్యరహస్యానుగతుండ శేషగిరిరాయాభిఖ్యుదైవజ్ఞుఁడన్.

కవివంశక్రమము

సీ. బమ్మెరాన్వయమహావారాశిచంద్రుఁ డౌ
పోతరా జేకాలంబున జనించె
గవిసార్వభౌమవిఖ్యాతపట్టము గొన్న
శ్రీనాథుఁ డేశాఖఁ జెందియుండె
గవికోకిలపదంబుఁ గైకొన్న కంకంటి
పాపరా జేకులప్రథితుఁడయ్యె
సోమయాజిసుకీర్తిఁ బ్రామినతికన్న
యేమహాన్వయము రాణింపఁ జేసె

తే. నాతఁడు ప్రబంధపరమేశుఁ డన్నయశము
గొన్న యెఱ్ఱాప్రగడ యెట్టికాలమువాఁడో
యట్టియార్వేలవారియం దవతరించి
నాఁడెఁ దత్పదములజాడ నడుచువాఁడ.

సీ. సర్వసర్వంసహాచక్రభాగము నేలు
మంత్రాంగకుశలు రమాత్యవరులు
భండనోద్దండప్రకాండపాండితి నొప్పు
మహితాస్త్రధారు లమాత్యవరులు

ప్రతివాదివాదవిపాటనదక్షులై
నిత్యావధాను లమాత్యవరులు
దానకర్ణు లనంగ దశదిశాక్రాంతని
ర్మలయశోధారు లమాత్యవరులు

తే. భక్తిసామ్రాజ్యసుస్థిరపట్టభద్రు
లమలవిఖ్యాతకార్యపర్యాప్తకుశలు
రట్టియార్వేలవంశమం దవతరించి
నాఁడఁ దత్పదములజాడ నడచువాఁడ.

గీ. ఆరు వేలనియోగిబ్రాహ్మణకులంబు
నందు వాడేలవంశవిఖ్యాతుఁ డయ్యె
వేంకయామాత్యధీమణి వేదవిహిత
ధర్మకర్ముఁడు నిరతాన్నదాత యతఁడు.

సీ. అన్నపూర్ణాదేవి యని వాసి గని క్షుధా
తురులఁ దృప్తులఁ జేయు పరమసాధ్వి
భర్తయే తనకుసర్వస్వంబుగా నెంచి
సత్పతిత్వము గన్న సచ్చరిత్ర
యనుదినంబును భర్త ననుగమించుచు వేద
విహితధర్మము నెరవేర్చుతరుణి
పుట్టినింటికిఁ దాను మెట్టినింటికిఁగూడ
సద్యశంబును గూర్చుచారుసుగుణ

తే. వేంకయామాత్యధీవరు వెలఁది మూర్తి
మాంబ బద్వేటివారలయాఁడుబిడ్డ
దొడ్డయిల్లాలు నోనములదొంతి యింతి
నామె వర్ణింపనౌనె శేషాహికైన.

క. ఆపుణ్యదంపతులకున్
శ్రీపతిభక్తుండు శిష్టసేవకుఁడు యశః
ప్రాపకుఁ డా సురంగాఖ్యుఁడు
చేపడెఁ దనయుండుగాఁగ శ్రీహరి దయచేసెన్.

గీ. రంగయామాత్యవర్యుఁ డర్భకుఁడునైన
తరుణమందే దివంబున కరిగెఁ దండ్రి
యార్తి విడిమూర్తిమాంబ యేకైకపుత్రుఁ
బెంచుచుండెను విద్యఁ జెప్పించుకొనుచు.

ఉ. వేంకటరంగయాఖ్యుఁడు వివేకవివర్ధనుఁడై సురూపవిభా
నాంకుఁడు నా రహించెడువయస్సున నుండఁ దదీయమాత వం
శాంకుర మైనసత్సుతున కర్హ విధాన వివాహ మాట కా
శంక వహించి యోజనలు సల్పుచునుండెడు కాలమందునన్.

గీ. వారిస్వగ్రామ మగుతర్లు పాడుపురికిఁ
బరిసరంబున మారికాపురి రహించు
నం దనావృష్టిదోష మత్యధిక మైన
నార్తిఁ జెందిరి ప్రజలు సస్యములు పోయి.

ఉ. ఆపురమందు మేటి యయి యందఱకుం దలలోనినాల్క యై
కాపుర మున్న శ్రీయుతుఁడు గౌరవపాత్రుఁడు సర్వరాజవం
శోపగతుండు "కోనయ" మహాత్మకుఁడై ప్రజలందుచున్న సం
తాపము దీర్పనెంచి బహుధా పరికించి తలంచి యొప్పుగన్.

ఆ.వె. చెరువుకట్టపైనిఁ జేరి విరటపర్వ
మెవ్వ రేని చదివి రేని భక్తిఁ
గాటకంపుబాధ కడ లంటి వర్షము
కురియు ననెడుశుద్ధి కుదిరి యంత.

ఉ. అట్టిమహాత్ముఁ డెవ్వఁ డని యాత్మఁ దలంచి యొకింత యెద్దియో
యట్టె తళుక్కునన్ హృదయమందు వెలింగిన రంగయాఖ్యుఁడే
యిట్టి విధాల కర్హుఁడని యెంచి రయంబున బండిఁ బంచి దా
నెట్టిన సర్వయత్నములు నేమముగా నొనరించు చుండఁగన్.

గీ. రంగయామాత్యవర్యుఁ డుప్పొంగిపోయి
తల్లి యగుమూర్తిమాంబతోఁ దరలి మారి
కాపురిం జేరఁబోయెఁ దద్గ్రామవాసు
లెల్ల యెదురేగి స్వాగత మిచ్చి రెలమి.

ఉ. పండితుఁడున్ వచోనియమపాలుఁడు శీలము నెంచి సర్వదా
యండజవాహనున్ హృదయమందు ధరించినవాఁడు కీర్తి మా
ర్తాండుఁడు రంగయార్యుఁడు బుధప్రమదంబుగఁ జెర్వుగట్టుపై
నుండి విరాటపర్వమును నూర్జితభంగిఁ బఠించె నంతయున్.

గీ. పటపటార్భాటములతోడఁ బరఁగె మొగులు
నురుములున్ మెఱుపు లొదవి చెలువునిండ
వర్షధార ప్రవర్తిల్లెఁ గర్షకజన
చిత్తహర్షము చెలరేగి మత్తుకొనియె.

గీ. కోనయామాత్యుఁ డంత సమ్మానితముగ
రంగయార్యుని నిజమందిరమునఁ జేర్చి
యుచితభంగిఁ గానుకలు బహూకరించి
పలికె నెల్లరు విన మోదకలన వెలయ.

గీ. ఇతని వాగ్ధాటి పాండితీ నుతవినయము
నన్ను మెప్పించె నాచిన్నికన్నసుతకుఁ
దగినవరుఁ డితఁడే కాన తప్పకునికి
దాని నిచ్చి పెండిలిఁ జేతు వీని కనుచు.

గీ. ఆరువేలనియోగుల కర్హమైన
లక్ష్యలక్షణసంపన్నలాక్షణికుఁడు
రంగయామాత్యుఁ డౌ హృదయంగమముగఁ
బెండ్లి జేసెదసుతనిచ్చి ప్రీతిమీఱ.

గీ. రిక్తుఁడును పితృహీనుఁడు రెక్కలార్చి
బ్రతుకుకష్టజీవియు నైనరంగయార్యుఁ
డల్లుఁ డయ్యె జమీందారునంతవాని
కద్దిరా కాలమహిమ మహాద్భుతంబు.

ఉ. అంతటఁ గొన్నినాళ్ళకు మహాత్ముఁడు కోనయమంత్రి ప్రీతి సి
ద్ధాంతులఁ బిల్వఁబంచియు సుదాహృతదివ్యముహూర్త ముంచి సు
స్వాంతముతోడఁ దాను మన సారఁ దలంచిన రంగయార్యునిం
జెంతకుఁ జేరఁగాఁ బిలిచి చేసె వివాహముఁ గూఁతు నిచ్చియున్.

క. కన్యాదాన మొనర్చెను
మాన్యుఁడు కోనయ్య రంగమంత్రికిఁ గృపతో
నన్యోన్యాదర్శమ్ముల
మాన్యులు దంపతులు గంద్రు మమతలు దీరన్.

క. ఏనాఁడామహిళామణి
పూని పదాంభోజమూని పొందెనొ నికటం
బానాఁడే సిరిసంపద
లూనెన్ లక్ష్మీకటాక్ష మొయ్యన వెలసెన్.

గీ. రంగధామునిలక్ష్మి శ్రీరంగధాము
లక్ష్మియే·యన నొప్ప సలక్షణముగ
భోగభాగ్యములకు వెలిపోక వీఁక
బ్రదుకుచుండి రాదర్శదంపతులు వారు.

చ. కడుపు ఫలించె వారలకుఁ గన్యక యొక్కత వేంకమాంబ నాఁ
బొడమె ననంతరం బొకసుపుత్రుడు వేంకయ పుట్టె నిట్లు వం
గడము సమృద్ధమౌనటులఁ గల్గిరి ఆర్వురుపుత్రికామణుల్
కొడుకులుమువ్వు రర్థమును గోరికలూర లభించె భోగ్యమై.

గీ. వేంకమయు మూర్తిమాంబయు పిచ్చమయును
రాములమ్మయు నచ్చమ్మ రాచమల్లు
సుబ్బమ యనంగ నార్వురుసుతలు వెంక
యయును వెంకటరామయ్య యనెడుసుతులు.

సీ. రాజమల్లుకుటుంబరమణి యై వేంకమ్మ
రామయమంత్రి కర్ధాంగియయ్యె
బద్వేటివంశశోభనముగ మూర్తమ్మ
సుబ్బరామామాత్యసుదతి యయ్యెఁ
బాలుట్లవంశముఁ బాలింప నచ్చమ్మ
చెన్నయామాత్యునిఁ జెట్టపట్టె
సవ్వరాజులవారిసతి రాములమ్మ శ్రీ
కోనయామాత్యునిచానయయ్యె

వరదరాజులవంశము వాసిగాంచ
నచ్చమాంబ వేంకటనరనరసార్యుఁబొందె
రాచమల్లుకుటుంబమురమణఁజెంద
సుబ్బమాంబ సుబ్బయమంత్రిసుదతి యయ్యె

గీ. జ్యేష్ఠపుత్రుఁడు వేంకయ చెలఁగి రాచ
మల్లువారిమహాలక్ష్మి మమత గాంచె
రమ్యగుణుఁడైన వెంకటరామయార్యుఁ
డయ్యె వరదరాజులవారి యల్లుఁడనఁగ.

శా. ఆపుణ్యాత్ముఁడు రంగయార్యుఁడు సదా యాత్మానుసంధాత యై
చాపల్యంబును మాని వైష్ణవ కథాస్వారస్యచిత్తంబునం
గోపాలప్రభు నాశ్రయించియుఁ దపోగోష్ఠిం బ్రవర్తిల్లు నే
తాపంబుం గొనఁ డెట్టివేళలను జిత్తభ్రాంతి గోరాడినన్.

సీ. తొలికోడికూతతో మెలఁకువ గని లేచి
కాల్యకృత్యంబుల గడపివైచి
స్నానమొర్చి వస్త్రముగట్టి భక్తితో
నూర్ధ్వపుండ్రంబుల నొప్పుదిద్ది
నిత్యనైమిత్తికనియమముల్ నెరవేర్చి
ప్రార్థనాదికములఁ బరఁగఁ జేసి
జపమాల చేఁబూని సదనము వెల్వడి
పంచపాళి వసించి భక్తి గదుర

గీ. రామనామముఁ జేయుచు రక్తి భక్తి
ముక్తి చెలువొందఁ గాలముఁ బుచ్చుచుండు
రమ్యగుణశీలి ధీశాలి రంగయార్యుఁ
డవతరించిన శ్రీనాథునట్లు దోఁప.

గీ. అతఁడు పోతనకృతభాగవతము నెల్లఁ
దాళపత్రము లంటి ముత్యాలఁ బోలు
నక్కరమ్ముల లిఖియించె నక్కజముగ
భక్తితాత్పర్య మిట్లైగా పరిఢవిల్లు.

క. నరున కనాయాసముగా
మరణము చేకురు టసాధ్యమార్గముసూవే
పరమేశ్వరుదయచే నది
దొరకొనియెన్ వారి కెంతదొడ్డఫలంబో!

చ. తనకడగొట్టుకూతురికిఁ దద్దయుఁ బెండిలిఁ జేయుచోఁ సుహృ
జ్జనములు బాంధవు లలిసి సద్మము నిండుగనుండఁ బెండ్లియై
చనియెడునాడు మాలికను జయ్యనఁ ద్రిప్పుచుఁ ద్రిప్పుచున్ హరీ
యని తలవాల్చె రంగయ మహాత్ముల మృత్యువురీతి యిట్టిదా.

ఉ. ఆమహనీయుజ్యేష్ఠ సుతుఁడై జనియించిన వేంకయార్యుఁ డు
ద్దామమనీషి సత్త్వగుణధన్యుఁడు లౌకికకార్యధుర్యుఁ డెం
తోమతిమంతుఁ డై మనియె నుర్విని సంతతి లేని లోటు గా
కేమియు నెందుఁ గీడ్వడఁ డహీనకృతాచరణుండు గావునన్.

ఉ. వేంకటరామయార్యుఁడు పవిత్రుఁడు రంగయమంత్రి పుత్రకుం
డంకిలిఁ బెట్టఁ డేక్రియల నన్నకుఁ దండ్రికి భక్తియుక్తుఁడై
సంకటహారిఁ గొల్చుచును సజ్జనపాళిని జేరఁదీయుచున్
జం కొకయింత లేక యనిశంబు బుధార్చనఁ జేయుచుండెడున్.

గీ. ఆతఁడు నిరతాన్నప్రదాత్రాఖ్య గాంచె
బుధసురార్చనలందు సంపూర్ణుఁ డయ్యె
లౌకికజ్ఞానకుశలుఁడై లలిఁదనర్చె
సాటివారలలో తాన మేటి యయ్యె.

గీ వరదరాజుల వేంకటనరసయార్తు
తనయ వేంకటలక్ష్మాంబికను వివాహ
మాడి యనుకూలదాంపత్య మనుభవించి
గడపె గార్హస్థ్యధర్మరక్షకుఁడు నగుచు.

ఉ. ఆఁకలిగొన్నవారిముఖ మార్తిఘటింపఁగ లేకపోయినన్
రూకలు నప్పు దెచ్చుకొని రూఢిగ నాతురు సేద దీర్చు నెం
దాఁక సమర్థమౌనో యటుదాఁక స్వధర్మము నిర్వహించు నా
తేఁకువ యెట్టిదో పరమధీరున కాతనికే సువేద్యమౌ.

తే. లేదనెడుమాట దా ననలేఁడు నిమిష
మేనివెనుక ముం దాడఁబో డెంత తిథులఁ
దృప్తిపరచినఁ గాని సంతృప్తిఁ గనఁడు
ప్రవరుఁ డాతఁడు వేంకటరామసుకృతి.

సీ. తనపంక్తి నతిథి లే కునికి నొక్కఁడుగా
భుజియింప నెన్నఁడుఁ బూనుకొనఁడు
సూపశాకాపూపచోష్యాదిపాకము
ల్దిని గాని హృదయసంతృప్తి గనఁడు
వలదన్న వినక భోక్తల కెల్ల దధిఘృతం
బులను వడ్డింపక చలము విడఁడు
భుజియించుతఱి నన్నమో యన్న ముష్టివా
నిని సత్కరింపక తినఁడు మెతుకు

తే. నతిథి కభ్యాగతికిని దివ్యాన్నసీజ
మనఁగ నెన లేని యశమంది నట్టిపుణ్యుఁ
డన్నదాత సుధీమణి యఘరహితుఁడు
రమ్యగుణమూర్తి వేంకటరామసుకృతి.

ఉ. చాయవిధాన భర్తకనుసన్నల వేంకటరామయార్యు త
జ్జాయ యహర్నిశంబులును సాదృశవృత్తిఁ జరించుచుండు నా
ప్యాయితవృత్తి భర్తృపదపంకజముల్ భజియించు నిట్లు సు
శ్రీయుతు లైనదంపతులు చెంది రనంతసుఖంబు నుర్విపై.

మ. ఒకనాఁ డామహిళాశిరోమణి శరీరోత్పన్నరోగార్తయై
యొకచో నొత్తిలియుండ నంతవఱకెం దున్నాఁడొ సద్బ్రాహ్మణుం
డొకఁ డన్నాతురుఁ డై ప్రవేశపడె నెట్లో లేచి యాతల్లి వం
టకముం జేసి క్షుధాతురుం దనిపెఁ బండంబోవు నయ్యంతలోఁ

గీ. ఒకరితర్వాత నొకరుగా నికటమునకు
నాల్గుపర్యాయములు వచ్చినా రతిథులు
వారికిం గూడ వంటలు వడ్డనలును
జేసెనఁట తల్లి యెంతటిస్థిరచరితయొ.

సీ. అన్నపూర్ణాదేవి యని యండ్రు సహానధ
రిత్రి నాఁ బెలుచ వర్ణించుచుండ్రు
పరమపతివ్రతావరశిరోమణి యండ్రు
గృహలక్ష్మి యనుచుఁ గీర్తించుచుండ్రు
నిరుపేదజనుల నాదరమునఁ గాపాడు
పరమాప్తురా లనిపల్కుచుండ్రు
బంగారుబొమ్మని బాంధవు ల్పొగడెద
రాదర్శగృహిణి యం చభినుతింతు
గీ. రామె నెఱిఁగిన పుణ్యాత్ము లన్నియెడల
జ్ఞాపకము వచ్చినపుడెల్ల సర్వవిధుల
నభినుతింతురు మెచ్చెద రాదరమున
నేఁటిదనుకను మాతర్లుబాటిజనులు.

ఉ. ఇట్టుల పుణ్యదంపతు లహీనయశంబున మన్కి గాంచుచో
గట్టిడి బ్రహ్మ నెన్నుదుటఁ గాదని వ్రాసెనొ యేమొ వారికిం
బుట్టకు వంశమండనులు పోవఁదొడంగెను ప్రాయ మెట్టిరో
నెట్టిరి కాలమానమును నేమము దప్పక నోము నోచుచున్.

శా. ఎన్నోనోములు నోచినోచి తుదకెన్నే వ్యర్థమై వాంఛ యు
త్పన్నం బైనది యైన నల్లె గడువం దర్కించి యాత్రాను లె
న్నెన్నో చేసి వృథా వృథాయయి మనోభీష్టంబు సిద్ధింపకే
బన్నంబుల్ పడి రట్లు దంపతులు విభ్రాంతానురాగాత్ములై.

కం. అది యేనోమా వ్రతమో
చదునగుభూతలము నలికి సరసాన్నములం
బొదలించి కుడుచుకర్జము
ముద మది మది నేర్చెఁ బుత్రమోహాముతోడన్.

కం. ఎన్నోశ్రమలం బడ నే
పున్నమునవో కాని యొక్క పుత్రిక గలిగెన్
జిన్నారిబాలఁ గన్గొని
కన్నులపండువుగ నెలమికతలిఁ బొదలుచున్.

సీ. ప్రాణముల కెత్తు కెత్తుగా బాలఁ దలఁచి
లలిని చిన్నారిచిలిపచేష్టలకు లలరి
ధన్యతము లైనరీతిఁ దద్దంపతులు ర
హించి పెంచిరి ప్రోజ్జ్వల హీరమట్లు

సీ. ఆమె యేసూవె గుణముల కాటపట్టు
నమలవిద్యాస్రవంతి రాయంచకూన
భాగ్యశాలిని నాపాలిపట్టుగొమ్మ
దేవతామూర్తి సుబ్బమాదేవి తల్లి.

సీ. అంత నైదేండ్లపిదప మాయమ్మగాంచె
ప్రథమపుత్రు మదగ్రజుఁ బ్రథితకీర్తి
నవిరళానందనిరతు నాధ్యాత్మికరతు
మహితు వేంకటసుబ్బయామాత్యసుకృతి.

సీ. జగతిఁ బ్లవనామవత్సరశ్రావణసిత
పక్షప ష్ఠమీభార్గవవాసరమున
నాఁడు నగ్రజుఁడు జనించె మోద మొదవ
పుణ్యమిథునము తలఁపులు పొంగి పొరలె.

సీ. అంత నార్గేండ్లు నిండు ననంతరమున
నౌనర విశ్వావసునాశ్వయుజబహుళద
శమిని బుధవార మర్ధనిశాఘటికల
నన్నుఁ గని యుబ్బిపోయె నాకన్నతల్లి.

సీ. నేను నిర్భాగ్యుఁడను నవనీతహృదయ
తల్లిఁ గోల్పోతి నాచిన్నతనమునందె
మాతృగండముచేఁ బుట్టి మాతఁజంపు
కొంటిఁ బదిమాసములు దాటుకొనకమునుపె.

కం. నాతల్లి లక్ష్మమాంబిక
గతించనె లక్ష్మిగూడ (శ్రీ)విడి జనకుం
కాతతదుఃఖపయోనిధిఁ
జీతము చెడి పడియెఁ బాలుచెడెఁ గాపురమున్

గీ. అంత మాపితృభగిని యగు నచ్చమాంబ
భర్తపోయిన దాటచే బయలుదేరి
వచ్చి మాతండ్రి నూరార్చి వత్సలతను
దల్లిఁజేసిపిల్లల మమ్ము దయను బెనిచె.

గీ. ఆమెయే తల్లి యని లోక మరయుదనుకఁ
దలఁచుచుంటిని నేను వత్సలతఁ బెనిచి
తల్లి మఱపించి యక్కునఁ దార్చి కూర్చి
బెనుచుమేనత్త ఋణ మెట్లు చనునో నాకు.

గీ. తల్లిచనుబాలుఁ గ్రోలంగ నుల్లసిల్ల
నేను నోఁచనుగావున నేఁగెఁ దల్లి
బాలపోషణ కర్త్వము పాలె గాన
యావుపాలచేఁ బెంచె మాయత్త నన్ను

మ. ఒకనాఁ డావు వనమ్ములం దిరుగుచో నున్మత్తయై యత్త తా
నొకతై పోయె స్వపిత్రిజాడఁ గనఁగా నున్నట్లు గప్పించి తీ
వ్రకరుండుం జరమాద్రిఁ జేరుకొనె ద్రోవల్ డొంకలుం గాన
టికి రాలేక ప్రయాస నందె నట కన్నీరోడ మాయత్తయున్.

గీ. కన్నప్రేమకన్న నెన్నోమడుంగులు
పెంచుచున్నప్రేమ పెద్ద దనుచుఁ
బెద్దలాడుసుద్ది తద్దయు సరిపోయె
నచ్చమాంబ నన్ను నాదువిధిని.

చ. పదఁపడి పేర్మిఁ జేసెను వివాహము వేంకటసుబ్బమాంబికా
సుదతికి నవ్వయాన్వయవిశుద్ధుఁడు వేంకటరామమంత్రికిన్
సదయుడు నాదుతండ్రి గుణసాగరుఁ డల్లుడు భార్యతోడఁ ద
త్సదనముఁ జేరిపోయె సరసప్రతిమానవినూత్నరాగియై.

గీ. అంతఁ గొన్నాళ్ళతర్వాత నగ్రసుతుఁడు
విమలువెంకటసుబ్బయాభిఖ్యునకును
భాగినేయుఁడు బుచ్చయపట్టి శేష
మాంబికను గూర్చి చేసెఁ గల్యాణశుభము.

గీ. నాకుఁ బది జ్యేష్ఠునకుఁ బదునాలుగేండ్లు
పెంచి పెద్దఁజేసినయత్త ప్రియముదీరి
స్వర్గసీమ ప్రవేశించె సాకుభార
మీశ్వరునియందు నిల్పి జీవేచ్ఛ తొలఁగి.

ఆ. వె. ఆడుదిక్కు లేనిపాడుసంసారము
నీదలేకతండ్రి యేడ్చుచుండ
బావనన్నుఁ గూడఁ బయనంబు గావించి
పెనుప నెంచి వెంటగొని చనియెను.

చ. జనకునకన్న మిక్కిలిగ సర్వవిధమ్ముల సద్దుముద్దుగాఁ
బెనిచెను నన్ను భావుకుడు వేంకటరాయమంత్రి యక్కయున్
జననివిధానఁ బ్రేమమయసాదరభావముతోడఁ గంటికిన్
నునుచుక బెంచె వారికరుణోన్నతి నెన్నఁదరంబె నాకునున్.

సీ. ఏవేళ కెయ్యది కావలె నందునో
యావేళ కది యిచ్చి యలరుచుండ్రు
తినువస్తువులు కోరికొనిన యాక్షణమందె
కొని యిచ్చి నెమ్మది గనుపుచుండు
ఆటపాటలలోన నలసివచ్చినయంత
శ్రమదీర ముచ్చట లడుగుచుండు
ఆవశ్యకంబైన యెన్నిపదార్థముల్
సమకూర్చి ప్రేమగా భ్రమ గదింత్రు

గీ. కన్నకొమరునకన్నను మిన్నయనుచు
నెన్నుకొని నన్నుఁ బెంచెను సంపన్నభంగి
లోటుపా టెందునున్ లేక పాటనముగఁ
బెరుగుచుంటిని భావుకవరగృహమున.

గీ. అచట నిఱువదియేండ్లప్రాయమ్ము వఱకు
పెరిగినాఁడ విద్యాబుద్ధు లరసినాఁడ
శిక్షితుఁడనై ప్రవేశపరీక్షవఱకుఁ
జదివితిని హూణవిద్య నిశ్చలతఁ గాంచి.

శా. నాయీదేహములోని ప్రత్యణువునన్ నాభావసౌహార్దమే
స్థాయిం గాంచియు గోచరించెడిని విజ్ఞానాదులేవైన నా
లాయమ్మయ్యవి నాదుసోదరసయాలా ప్రభావంబె యౌ
నా యౌన్నత్యము వారిభిక్ష యిదియే నానిశ్చయం బెప్పుడున్.

శా. నాపైఁ జిందినవారిప్రేమరస మీనాఁడైన సాదృశ్యమౌ
లేపంబై తడియారకున్నయది పక్ష్మబార్థముల్ మాపుచోఁ
గాపై ప్రాపకమై తనర్చునది శంకాతంకముల్ దీర్చుచున్
గాపాడున్ నను సార్వకాలమును బాగ్యశ్రీకటాక్షంబుగన్.

ఆ. వె. దిక్కుమొక్కు లేనిదీనుఁడనై యుండ
నన్నుఁ జేరఁ దీసి కన్నవాని
కన్నఁ బ్రేమ నెంచి కాపాడుమాన్యుల
వారిఋణముఁ దీర్ప వశమె నాకు.

క. తమయేకైకసుపుత్రిక
సమరసతను నిచ్చి పెండ్లిసలిపిరి నాకున్
సుమనస్కులు నాధ్యాత్మిక
గమనము గమకింప శుద్ధకర్ములు వారల్.

తే. ఒకరితర్వాత నొకరు సాయుజ్యమునకు
సతిపతులు చేరుకొని సంతతధృతి దొలంగి
నేను నాయుష్న చెంతవసింప నెంచి
చేరితిని రావిపాడ్రమ్యసీమ కపుడు.

ఉ. గ్రామణివృత్తిచే బ్రదుకుఁ గాంచి స్వధర్మము నెంచి లౌకిక
గ్రామణియై రహించె నుతిఁ గాంచెను సాటికులీనులందున
న్నేమము దప్పఁబోక కరణీయకృతంబులు మీఱలేక యు
ద్దామవిధానము న్విడక తాల్చె మదగ్రజుఁ డట్టివృత్తినిన్.

క. పైవారియుత్తరువులను
గావలసినరైతుకోటికార్యవితతులున్
ధీవరుఁడై సరిఁ జేయుచు
జీవఁ దలిర్పంగ వృత్తి చేకొనె నతడున్.

ఉ. అతఁడు సధర్ముఁ డంచుఁ గొని యాడుదు రెల్లరు వృత్తివిద్యయం
దనులితకార్యధుర్యుఁ డనియందురు పైనధికారు లెందు నే
కౌతుకులు వేనిచందములఁ గూర్చుచు నేర్చినవృత్తియందు స
మ్మతుఁ డగు నెల్లవారలకు మాన్యుఁడు వేంకటసుబ్బయాఖ్యుఁడున్

ఉ. నేనును వైద్యవృత్తిగని నిచ్చలు సర్వులు మెచ్చునట్లు స
మ్మానితభంగిఁ జేసెదను మానసమున్ మసిపూత. బూయుస
జ్ఞానముఁ జేరనీను విరసప్రతిఘాతముఁ జేయలేను దు
ర్మానముఁ జెందఁ బోను బరమప్రతికూలురయందు నేనియున్.

గీ. అగ్రజుఁడు నాకు నేను నాయన్నగారి
కండగానుండి యన్యోన్య మహరహంబు
నిత్యవిధులం బ్రవర్తిలి నియతి గదురఁ
గడుపుచుంటిమి మునుమనలొక్కటిగఁ గలిసి.

చ. పొరపులు లేవు మాకుఁ దలపోఁతల బోఁతులు నేకరూపమై
పరిణతి నందు నే నతనిప్రాపును గందు నతండు మన్మన
స్సరణిని జెందుఁ జిందు సరసమ్ముల దేహము లన్య మయ్యు నాం
తరములు రెండు నొక్కటయి ధాత్రిఁ జరింతు మనూనసఖ్యతన్

గీ. తాతతండ్రులబుద్ధులు దారసిల్లె
ననఁగమాసహోదరులకు నన్నదాన
మన్న బెనుకూర్మి చెన్నారు మనములందు
నట్లె సాగించెదము నిత్యయాత్ర జగతి.

గీ. మామమాదునిల్లాండ్రు సమంచితముగ
దోహద మొనర్చుచుండ్రు మా యూహలకును
విసుగుకసుకులు లేక యెవ్వేళనేని
యతిథిపూజ లొనర్చెద రాదరమున.

చ. కలిగినయంతలో వెలితి కన్పడకుండెడునట్లు సర్వదా
జలువునునుండు మేమతిథిసజ్జనపూజల నోజమై మహః
ఫలకములందఁ జెంది సరిపక్వత నందినఁ గాని యట్టియూ
హాలు ఫలమంద లే వభినయంబు విడంబము డంబు[illegible]చెడున్.

గీ. అగ్రజున కేకపుత్రికయై జనించె
సుందరీమణి వేంకటసుబ్బమాంబ
మతుకుమల్లిసదన్వయమహితకృష్ణ
రాయునకు ధర్మపత్నియై రమణమీఱె.

గీ. ఆమె కొకపుత్రికయు నొక్కయాత్మజుఁడును
గలరు చిన్నారివారు మాకనుల నమృత
ధార లొలికించుచుండ్రు ముద్దార మమ్ముఁ
జేయుచుందురు మురిపెముల్ సేయుచుంద్రు.

క. ఇదె మావంశావళి స
మ్మదమున వ్రాసితి యథార్థముల నన్నింటన్
సదయుఁడు శ్రీపతి వంశా
భ్యుదయముఁ జేకూర్చుఁగాత మొప్పెసలారన్.

విషయసూచిక

ప్రథమాశ్వాసము

ద్వితీయాశ్వాసము

తృతీయాశ్వాసము

చతుర్థాశ్వాసము

పంచమాశ్వాసము



గ్రంథకర్త:
వాడేల వేంకట శేషగిరిరావు

ఓమ్

శ్రీ కృష్ణాభ్యుదయము

ప్రథమాశ్వాసము

—* ఇష్టదేవతా ప్రార్థనాదికము *—

శ్రీలావణ్య సుధా చకోరము, వ్రజస్త్రీచిత్తపంకేజ పా
ళీలోలాళివరంబు, రమ్యమురళీ లీలాసమాకృష్ట లో
కాలోకస్థిత జీవ సంచయము, శ్రీ కైవల్యబంధంబు, గో
పాల బ్రహ్మము మన్మనస్థితము, సంప్రార్థింతు శుద్ధుండనై.

ఉ. వెన్నలు ముచ్చిలించి, యలివేణులకున్ భవబంధ మోచనం
బున్నిమిషంబులోఁ గలుగఁ బ్రోచిన చక్కని నల్లనయ్య! ని
న్నెన్నఁదరంబె మాదృశుల కింద్రవిరించి ముఖామరాళి యై
న న్నిను నెంచఁ జాలరనినన్ విషయైక నివిష్టు లేముకా.

శా. నిన్నుం బ్రార్థనియట్లు కొల్వఁగలనే! నీరేజపత్రాక్షు! కా
దన్నన్ వ్యాసమహర్షివోలె భవదీయాఖ్యానముల్ వల్క నై
న న్నేర్వంగల నంచుఁ జెప్పుదును యత్నం బిద్ది యేలన్నఁ బో
తన్నం బోలి తరింపఁగోరిసుమి! దేవా! నన్ను మన్నింపుమీ!

మ. అతఁడా వ్యాసకృతంబు భాగవత కావ్యంబున్ సమగ్రంబుగా
ధృతి మీఱం దెలిఁగించె దాఁటె భవవార్ధిన్ నేను నాలీలఁ ద
త్కృతిలోనన్ యదువంశవర్ధనుఁడవై యింపొందు నీగాథ నం
చితరీతిన్ రచియింతు నీకరుణ లోఁ జింతించి గోపాలకా!

క. అల దశమస్కంధములో
పలిగాథ మదీయ శక్తి వంచన లేకే
తెలుఁగున రచించెదను యదు
కులతిలకా! తప్పు లెన్నకుము నాయెడలన్.

చ. అని హరి సన్నుతించి ముదమారఁగ నాతని దివ్యగాథ నే
ర్చినకొలఁదిన్ రచించి కృతకృత్యుఁడనై భవబంధ మోచనం
బను గనువాఁడ నంచుఁ దలపోసి సమస్త సుపర్వమూర్తి యా
తని నుతిచేతనే సకల దైవత సన్నుతిఁ గాఁదగు నంచు నెంచుచున్.

క. వ్యాసాదిక కవివర్యుల భాసురభక్తిన్ భజించి వాణీకరుణో
ల్లాసమునన్ శ్రీకృష్ణకథాసంగ్రహ మేను గూర్పఁ దలకొంటి నిటుల్.

తే.గీ. తన చరిత్రము తన కంకితముగఁ దానె
పలుకుకొనుఁగాక నానోట జలజనేత్రుఁ
డింక నెఱసులు గలవేని యెంచి యపహ
సింపకుఁడు కవులార! మన్నింపుఁడు నను.

వ. అని శ్రీకృష్ణాంకితంబుగా నాయొనర్పంబూనిన శ్రీకృష్ణాభ్యుదయంబను
కావ్యంబునకుం గథాక్రమం బెట్టిదనిన.

—* క థా ప్రా రం భ ము *—

మ. అవనీ దృష్ట సురాలయం బనఁగ నత్యైశ్వర్యసంపత్సమా
తవు నింపౌ మధురాపురం బరయ స్వస్థానంబుగా నొంది భూ
ధవచంద్రుం డొకఁ డుగ్రసేనుఁ డను నాతం డేలు దేవేంద్రవై
భవ మొప్పారఁగ శత్రుభీకరుఁడుగా వాసిం బ్రకాశించుచున్.

మ. తనకుం బుత్త్రిక లేని హేతువున నా ధాత్రీశుఁ డన్నుం గ
మ్మ్యని బిడ్డం గొని, కూర్మి పుత్త్రికనిఁ బోషింపఁగా [illegible]
వ్వనితారత్నము దేవకీప్రథిత సర్వజ్ఞానశీలస్తుత్య యై
తనరెన్ యౌవనసంపదన్ స్మరనిశాత ప్రాంచదస్త్రంబనన్.

తే. గీ. ఉగ్రసేనుని నందనుం డురుభుజబల
భీత సురపతి కంసుండు విశ్వకంట
కప్రవృత్తిఁ జెలంగియుఁ గడుఁ బ్రియమున
దేవకిన్ మన్నన మొనర్చు భావమందు.

వ. ఇట్టులుండ నుగ్రసేనుండు సంప్రాప్తయౌవనయైన దేవకిం గాంచి
గుణోత్తరుండగు వసుదేవున కీయందలంచి బాంధవామోదంబున
మహావైభవంబుగాఁ బరిణయోత్సవంబు నడపిన యనంతరంబ.

మ. అనుఁగుం జెల్లెలిన్ మఱందిని ముదంబత్యంతమై యొప్ప స్యం
దన మెక్కించి మఱందియింటికి మహోత్సాహంబునం గొంచుఁ బో
యిన కంసుండు వినంగ మార్గమునయం దీరీతి విన్పించె 'నో
యి! నరేంద్రాత్మజ! భావికాలగతి నూహింపంగ లేవయ్యయో!

తే.గీ. ఏ యువిద నత్తవారింటికిట్లు నీవు
పంపఁ బూనితొ యాకూర్మిభగిని కింకఁ
గలుగు తనయుఁ డెనిమిదవ కాన్పువాఁడు
నిను వధించును జుమ్మింత నిక్కువంబు'.

ఉ. ఆనుడు లాలకించిన నరాధిప సూనుఁడు విహ్వలించి డెం
దాసను మృత్యుభీతి కడునర్తనముం బొనరింప సోదరిన్
వే నిశితాసిఁ ద్రుంచునెడ నిక్కముగా మృతి తప్పు నంచు లో
నూనిన నిశ్చయంబున మహోగ్రత దేవకిఁ జంపఁ బూనినన్.

క. కని వసుదేవుఁడు చింతన్
మునిఁగియు మదిఁ జిక్కఁబట్టి భూపకుమారుం
గని పల్కెనిట్లు 'బావా!
చను నే నీకెందు నిట్టి సాహసమూనన్.

ఉ. పెంచితి పెద్దఁజేసితివి ప్రేముడితో నొక యింటిదానిఁ గా
వించితి వీలతాంగి నెదో వించు విచారణ మీఁగి యింతలో
నంచితశీల నీమె నకటా! వితగా వధియింపఁ జూతువే?
పెంచిన కూర్మియెల్లఁ బృథివీవర! యింతటిలో నశించెనే?

మ. త్రిజగద్భీకర విక్రమంబున సముద్దీపించు నీతో సుర
వ్రజముం బోర సముత్సహింపదుగదా! బావా! యెదో పల్కుచే
తఁ జిరస్నేహము విస్మరించి యిటు కాంతా హత్యకుం బూనుకొ
న్న జనుల్ నవ్వరె? భీరువైతివని; దైన్యం బిద్ది నీకర్హమే?

శా. ఎన్నండో సుతుఁడుద్భవించునఁట! వాఁడెంతే బలాఢ్యుండునై
నిన్నుం జంపెడునంట! నమ్మఁదగునే? నీకిట్టి చిత్రోక్తుల
న్నన్నా! యట్లగుఁగాక, బంధులముగామా? నీవినాశంబు మే
ము నిక్కంబుగఁ గోరువారమొకొ! సద్బుద్ధిన్ విలోకింపుమా!

తే. పుట్టినట్టి సుతులఁ బుట్టినప్పుడ తెచ్చి
యిత్తు నీకు వారి నీవు చంపి
భయముఁ బాపికొమ్ము పాపివిగాకు మ
న్యాయ్యముగనుఁ గొంత హాత్య సేసి'

వ. ఇట్లు వసుదేవుండు పలుకుటయుఁ గంసుం డిట్లనియె.

శా. ఏమీ! నన్ను వధింపఁగాఁ బృథివిపై నిక్కాంతగర్భంబునం
దా మాయావి జనించునంట! యదియట్లౌఁగా కటం చేను నా
నామోదించి సహింపనౌనఁట! యుపన్యాసాలు చాలించు నీ
సామంబుల్, పసివారి నిచ్చెదవొ! పెల్చన్ మిత్తిఁ దప్పింతువే!

వ. అని కంసుండు నిరాకరించి కడునత్యాచారముం జేయఁ బో
యిన యంతన్ వసుదేవుఁ డిట్లనుఁ 'గృపాహీనుండవై ముద్దు
ల్లినిఁ దున్మాడిన యంతమాత్రమున నేలీలన్ విధిన్ దాఁటన?
విను నీప్రాప్తవిధాన మట్లయినఁ దప్పింపంగ నున్నాధను

శా. బావా! శాంతివహింపఁ జెల్లెలిని; ప్రాప్తంబట్టిదే యైనచో
నీ వే యత్నముఁ జేసినన్ విఫలమే; నిర్మాత యేనాఁటికే
యే వృత్తంబుల సంఘటించునవి రానే వచ్చు వాలాయమై;
భావోన్మాదముఁ జెందఁ దీఱవు; వృథావైషమ్య మేలా ?

తే.గీ. గాలిమాటలఁ గలఁగి, యకటా! యనుంగుఁ
జెల్లెలిని జంప నెట్లు నీచిత్త మొప్పె?
బావ! వినవయ్య! నామాట; పడఁతిఁ జంపి
పాపమున్ మూటఁగట్టుకో వలదు సుమ్ము'

వ. అని కడు దీనుఁడై పలుకు నానకదుందుభి దీనవాక్యముల్
విని, విని, కంసుఁ డత్తఱిని విస్మితుడైన యనుంగుసోదరిన్
గని నెఱివేఁడిపిడి, మదిఁ గాక శమింపక పల్కె నిట్లు 'నీ
వనిన విధాన నర్భకుల నర్పణ సేయుదొ లేదొ మానుమున్

వ. అని దేవకీదేవిని విడిచిపుచ్చె

గీ. విష్ణుమాయావృతుండయి విడచెనైచెఁ
జేతజిక్కిన కారణభూతనటులఁ
గానిచో, దుష్టుఁడైన రక్కసునకేమి?
కరుణ గలుగుటయేమి? యేమఱుటయేమి?

వ. అట్లు హత్యాప్రయత్నంబుడిగియుఁ గంసుండు

చం. మిముమనెటు నమ్మవచ్చునని మేమము కంటికి ఱెప్పరీతి, నే
మముగొని కాచియుండుటలు మాకగునా? తటితీపిమాటలన్
సమయముఁ దప్పగొట్టి, సడి చప్పుడుఁజేయక పుత్రరత్నమై
భ్రమగొని, యన్యభూములకుఁ బాఱిన నేమి యొనర్పనౌకగున్.

గీ. గోటఁదీరెడు పనులకు గొడ్డలియొకో!
ప్రాణగొడ్డంపుఁ బనిదీరు పద్ధతులను
సాధ్యమైనంత త్వరలోనఁ జలుపవలయు
నేమరికఁ జెందరాదు సహించి నరుఁడు.

చం. అని తెగనాడి, ముందటిప్రయాణమునాపి శతాంగమున్ మర
ల్చెను మధురాపురంబునకుఁ జెచ్చెర వారిని బందికానలో
నునిచి యొకింత నెమ్మదిని నూఱటగాంచె, దదీయవృత్తముఁ
విని, బలుఁడుగ్రసేనుఁడు తపించుచుఁ బుత్రకుఁ బిల్వనంపినన్.

చం. కసలుచు నుగ్రమూర్తియయి, కంసనృశంసుఁడు 'వీరికేల నా
పనులప్రసక్తి; ప్రాఁజదువు పాటలు పాడెద; రెంతజెప్పినన్
వినరు; వివేకముంగనరు; వీరల ద్రోవఁజనంగఁ గుక్కతో
కను గొని గంగ యాదినటు గాఁగల వేను దలంచుకార్యముల్'

వ. ఇట్లు చింతించి యతండు

చం. మనమునఁ జింతలేక, యనుమానములేక, స్వబంధువర్గమా
నను నభిమానగౌరవము లన్నియుఁ దీఱ, దురాగ్రహంబుచే
జనకుని, మాతృదేవతను, జయ్యన నొక్క గృహాంతరంబునం
దునిచి స్వతంత్రుఁడై తలఁపు లొప్పఁగ రాజ్యము నేలెఁ గ్రూరతన్.

మ. వెలిలో శోధకులైన రక్షకభటశ్రేణిన్ని యోగించి, వే
త్రతతి నేసాధక బాధకమ్ము లెటు సందర్భించునో వానిన

త్వరమే తెల్పుకొనంగ నాజ్ఞలిడి చింతల్వాసి విశ్రాంతిగా
ధరణీచక్రము నేలె గంసుఁడు మహోద్దామ ప్రకారంబునన్.

ఉ. వాని ప్రభుత్వమందు హరిభక్తులు, సాధులు, ముక్తసంగులున్
మానులు, బ్రాహ్మణోత్తములు, మందునకైనను లేరుగాని య
జ్ఞానిశిరోమణుల్ పరమజారులు చోరులుఁ గ్రూరవంచకుల్
స్థానికులైరి; దుష్టబలసంపద లగ్గల మయ్యె నంతటన్.

గీ. విష్ణువిద్వేషు లగువారి వేడ్కఁ గూడి
యడ్డ మాఁకయు లేక యిచ్ఛానుగతిని
బఱఁగి పంచాననసమగ్రబాహుశక్తి
నెనసి తా లోకములను శాసింపఁదొడఁగె.

శా. కారాగార నివాసమే స్థిరము కాఁగా దేవకీదేవి సం
సారానందముఁ గెంచెఁ దత్ఫలితమై సంప్రాప్త గర్భమ్ములో
నాకీరత్నము గ్రుంగిపోయె; 'నకటా నాకేల యీప్రాప్తి, క
డ్వారం గన్నకుమారు శాత్రవున కొప్పింతు?' నం పొందియున్.

గీ. విధివిధాన మట్లౌటచే వెతలు ఓఱి
తమకు రానున్న కష్టసందర్భములను
ధైర్యమున నెదుర్కొనుటకై తాల్మినంది
దంపతులు వేచియుండి రత్తరుణమునకు.

మ. నవమాసంబులు నిండుచోఁ బ్రసవమై నారీలలామంబు తా
నవలోకించెఁ గుమారు; నెచ్చనెడ నయ్యార్భాటముల్ సనగ్రే
వివరింపం జని కంసునకుఁ దెలుపఁ బృథ్వీభర్త విచ్చేసి య
ధ్యవసాయంబునఁ ద్రుంచె బాలుని మనోవైషమ్యము ల్దీఱఁగన్.

గీ. దేవకీవసుదేవు లీ స్థితినిజూచి
కుప్పగూలిరి శోకప్రకోపమునను;
తెప్పిఱిలి కొంతవడికి నాముప్పు తప్ప
దనుచు నూఱటఁజెంది రయ్యవసరమున.

గీ. ఆఱు కాన్పు లీరీతి నన్యాయ్యమయ్యె
మగుడ నేడవగర్భము ముగుద కొనవె

తెలిసి 'శ్రీహరీ! యేల యీదిక్కుమాలు
పాడుసంతాన'మని దుఃఖ పడె లతాంగి.

ఉ. చేతుల నెత్తి మ్రొక్కి, తనచిత్తము శ్రీహరియందుఁ జేర్చి 'యో
పూతచరిత్ర! దీనపరిపోషణ! పాలయ, రక్షమాం ప్రభో!
భీతను, దుష్టదానవవిభీతకరాళముఖాంతర స్థితా
ప్రీత విషాదమగ్న నతిదీనను న్యూనత నొంది వేడెదన్.

మ. హృదయస్థుండవు నీవు, స్థాయిఁగని తండ్రీ! యెట్టులున్నావొ! నా
యది యుఝ్ఝాఁతల నూఁగు మానసము కాదా? డోలికాసామ్యమై
యిదమిత్థంబని తెల్పరాని, కడ కూహింపన్ సమర్థంబు గా
నిమరాప ప్రతిఘాతయాతన లయో! నీకేల? గోపాలకా!

ఉ. ఇప్పటికారుమార్లు సహియించితి; లోకమునందు నెవ్వరే
నెప్పుడుఁ జెందియుండని, భరింపని యాతన; గన్నవారినే
యప్పన జేసినాను మనసారనరాంతకు కత్తివాతకున్
జెప్పనదేమి? భూతమను, జెడ్డపిశాచిని నేను మాధవా!

గీ. పురిటిలోఁ బసికూనలఁ బుట్టినపుడె
బొడ్డు గోయకపూర్వమే బుద్ధిపూర్వ
కముగ నెత్తి యీపాడు కరముల మృత్యు
దేవికందించినాను సందేహపడక.

క. ఈనినపులినో! పామనో
నేనగుదును గాని కన్నసిసువులఁ బాయన్
మానవ కామిని యెవ్వత
పూనుకొనుం బ్రాణమోర్చి భూమిస్థలిలోన్.

శా. దేవా! యింకభరింపలే నుబుసు; నీదే భార మీకాన్పు నే
త్రోవన్ దీర్చెదొ? యేదియెట్లయిన, నాదుర్మార్గుఁడేవచ్చి నా
జీవంబుల్ బలివెట్టనెంచినసరే; చేజేత నాపాప న
య్యోవారాశిని ద్రోయఁ ద్రోయ'నని యెంతో ఖిన్నయై యేడ్చుచున్

గీ. సొమ్మసిలిపడిపోయిన సుదతిగర్భ
మందు శేషాంశమై వృద్ధిపొందు పిండ

మొదలి ప్రేపల్లె వసుదేవుగృహిణి రోహి-
ణీరమణి గర్భమునఁ జొచ్చె శౌరికరుణ.

తే.గీ. అంత దేవకిఁగాంచి కంసావనీశ
దాస జనములు మివ్వుల సంతసముతోడఁ
బర్విడి నృపాలుతోడ నావార్తఁ జెప్ప
నమ్మఁజాల కతండు రయమ్మునఁ జని.

క. చెఱసాలకరిగి యటఁదన
పరిచారకులాడినట్టి వాక్యము నిజమై
యెఱిఁగి మహాశ్చర్యముతో
మఱలెన్ గృహమునకు మనసు మల్లడిగొనఁగన్.

తే.గీ. అందు బృందావనమ్మున నందునింట
నున్న రోహిణి వసుదేవునువిద యోగ
మాయ వైచిత్ర్యమున రెండుమాసములకె
నాథు తేజంబు దాల్చి నందనునిఁగనె.

తే.గీ. యాదవులు వారు విష్ణుమాయా విమోహి-
తాత్ములై రోహిణీసూను సహితులేశ్వ-
రాంశజాతుని బలరాముఁ డనెడు సార్థ-
కాఖ్యయిడి ప్రీతి గదుర సమాదరింత్రు.

వ. అంతమఱలఁ గొంతకాలంబునకు దేవకి గర్భవతియై [illegible]
గడచిన

సీ. దేవకీ దేవిగర్భస్థుఁడై వెలసెడు
దేవదేవు లోకార్థలీలావతారు
నెఱిఁగి ధాత్రాది సురవర్యులెల్ల వచ్చి
ప్రస్తుతించిరి దివ్యవాక్పణితి నిట్లు.

శా. వందే నీలతమాలకోమలతనుం, వందే కృపాసాగరం
వందే పూర్ణశశాంకచారువదనం, వందే రమానాయకం
వందే సుందరకుంద పుష్పరదనం, వందే జగన్నాయకం
వందే దివ్యకిరీట మోహనరుచివ్యాలీఢ.శోభాననం.

గీ. శ్యామసుందర రుచిమోహనా! సరోజ
దళవిశాల సులోచనా! దళితదాన
వవిభవవిచారణా! మఘవప్రముఖజ
జనపరిపాలనా! నారాయణా! నమోస్తు.

శా. వందే విష్ణుమనంత మవ్యయవిభుం వందే విరాడ్రూపిణం
వందే నీరజలోచనం రిపుహరం వందే త్రిలోకేశ్వరం
వందే శేషఫణీంద్ర భోగశయనం వందే కుమారప్రియం
వందే కౌస్తుభ దివ్యలాంఛన ధరం వందే గురుం మాధవం.

క. ఇందీవర సుశ్యామం
వందారు జనానురక్త వైభవధామం
బృందారకరిపు భీమం
వందే త్రైలోకసుజన వందితచరణం.

ఉ. దేవహితార్థమై యనుమతించి, జగంబులు మెచ్చ దేవకీ
దేవికిఁబుణ్యమూర్తి వసుదేవునకుం దనయుండ వౌదువా
దేవ! మహానుభావ! పరిదేవనలందెడు శిష్టవర్యులం
బ్రోవ దలంచినావ! పరిపూర్ణ కృపానిధి వౌచు మాధవా!

గీ. అనుచు సురలెల్ల భూభారహరణ నిపుణ
మతి రమాపతి వినుతించి దితిజకోటి
యాగడములింక నశియించినట్లు యనుచు
సంతసంపడి పారవశ్యమ్ము నొంది.

గీ. దేవకీ వసుదేవులు దీనులగుచు
మ్రొక్కఁగా వారి గరుణించి రక్కసులను
నుక్కడంపంగ దేవకి యుదరమందుఁ
బెఱుగుచున్నాడు; సుజనుల నరసిప్రోవ.

వ. అని దేవకీదేవిం జూచి.

మ. రమణీ! చింతిలకమ్మ నీకొడుకు దీర్ఘాయుస్సమేతుండు వి
శ్రమలెల్లన్ గడదేర్చు; రాక్షస వధార్థంబుర్వి లీలావతా

గముఁ బాలించెడు శౌరియే యితఁడు; గర్భస్థుండుగానున్న వాఁ
డమరప్రార్థితుఁడై; సుఖప్రసవమా నానందమొప్పారెడిన్
వెతఁబడకమ్మ! కంసపృథివీపతిపన్నులు గప్పి తా సుర
క్షితముగ నుండు; నెవ్వనికిఁ జిక్కఁడు; చిక్కెడువాఁడు కాఁడు; వాఁ
డతులిత విక్రమాఢ్యుఁ డజరామరదివ్యయశోవిశాలుఁడై
క్షితిపయిఁ బెద్దకాలము వసించు; నృశంసుల రూపుమాపుచున్
అదితివి నీవు కశ్యపుఁడె యానకదుందుభి మిమ్ముఁగోరి మీ
యుదరమునందు పుట్టుగని యొప్పెడువాఁడు, త్రివిక్రముండు, మి
కొదవ సుఖానుభూతి, యిఁక నూఱటఁ జెందుఁ డటంచు 'చెప్పి స
మ్ముదమొదవించి సర్వసురముఖ్యులుఁ జేరిరి వారి భూములన్

—* శ్రీ కృష్ణ జననము *—

శ్రీరమణీ మనోవిభుఁడు శిష్టజనోద్ధరణార్థమై భువిన్
గారణజన్ముఁడౌ నని, వికాసమునందెను దిక్కులెల్ల, భూ
భారము దీరెనంచు ఫణిసర్యుఁడు దీనతమానె, దేవతా
వారము భీతిఁగోల్పడిరి; పాడిరి వేల్పు చేడెలాడుచున్.

శ్రావణ బహుళాష్టమి నర్ధరాత్రమందు
శుభముహూర్తమునందు పూషుండు స్వీయ
రాశియందుండఁగా శుభగ్రహము లుచిత
కల్యములనుండఁ బ్రసవించెఁ గాంత యపుడు.

జలరాసులుప్పొంగి కలవీచికల నెత్తి
హోరుసారించి జోహారుసేయ
దిక్కుంభినీకోటి దివ్యమణుల్గూర్చి
మాలికలొసఁగి జేజేలుసేయ
భూరమారమణి సింగారించుకొని పల్ల
వాంగుళుల్మై అయ్యంగ నంజలింప
సుములొచు బృందారకులు నింగినుండి పూ
సోనలు గుఱిసి ప్రస్తుతులుసేయ

తే.గీ. మొనసి ఫణిరాజు మణిరాజముల నమర్చి
నవ్యనీరాజనమొసంగి నతులుసేయ
వెన్నెల రహింప రేరాజు పేర్మిసూప
శౌరి లీలావతారుఁడై జననమందె!

ఉ. చీకటికోణమైనచెఱఁ, జిత్రవిచిత్రకళాప్రపూర్ణమై
ప్రాకట వైభవోన్నతులు పర్విన దేవకిదేవి గాంచి, యు
ద్రేకసుఖప్రమోదములఁ జొక్కుచు, మక్కువదీఱఁ బ్రక్కలో
శ్రీకరమూర్తి సాధుజనచిత్తనవోత్పలబంధుఁగన్గొనెన్.

మ. తను దా నమ్మక, విస్మయానుమితచిత్తభ్రాంతయై చారులో
చనయుగ్మం బరమోడ్చి, విచ్చి, సవిలాసప్రోద్ధతిన్ రెప్ప ల
ల్లన నల్లార్చుచు, వ్రేళ్ళతోఁ దుడిచి సోల్లాసంబుగాఁ గ్రమ్మఱన్
గనియెన్ దేవకిదేవి కట్టెదుట సాక్షాద్విష్ణు రోచిష్ణునిన్.

గీ. చారునీరదవర్ణుఁ డాజానుబాహుఁ
డంబుజాక్షుఁడు, వనమాలి, కంబుకంఠుఁ
డర్కతేజుఁడు నవ్యపీతాంబరుండు
నభయహస్తుఁడై సతికిఁ బ్రత్యక్షమయ్యె.

చ. కని, తమి దీఱ నేత్రములఁ గ్రమ్మెడు బాష్పకణంబులొత్తుచున్
మనసును జిక్కబట్టి, యనుమానము దీఱి, నిలింపముఖ్యు ల
న్ననుఁడి దలంచి, యాతని, ననంతు, నమేయు, ననాదిమూర్తిగా
మనమున నిర్ణయించుచు, నమస్కృతిఁజేసి విలోలచిత్తయై.

గీ. వచ్చినాఁడవా నాతండ్రి! వ్యసనకలిత
నన్ను నోదార్చి బోవ నిన్నాళ్ళకిపుడు;
దేవదేవోత్తమా! నీదు దివ్యమూర్తి
నెన్ని నాళ్ళకుఁ గనుఁగొంటిఁ గన్నులార.

గీ. నన్నుఁగన్నయ్య! నాపాలి చిన్నితండ్రి!
వేచియున్నాను నీరాక వేవిధాల
భర్తతోఁగూడి చెఱఁబడి బ్రతికి చచ్చి
బ్రతుకుచున్నాను జావనేరక పొగులుచు.

గీ. అనుచు నానందవివశయై యవ్విభుండు
పూర్వపరిచితుఁడైనట్లు పోలఁతి తలఁచి
ప్రేమభక్తివిశ్వాసము ల్పెన గొనంగ
ముద్దుగాఁబిల్చి పొగడి వ్యామోహపడఁగ.

మ. వసుదేవుం డిల మోకరించుచుఁ గరద్వంద్వంబునున్ మోడ్చి సం
తస మొప్పార నమస్కరించి, జగదుద్ధారా! దయాసాగరా!
వ్యసనాందోళిత చిత్త శోభనకరా! వైకుంఠలోకేశ్వరా!
యసమానోజ్జ్వల చారుభూషణధరా! యంచుం బ్రశంసింపఁగన్.

తే.గీ. అతఁడు ముల్లోకములదొర యట్లు తనకుఁ
దనయుఁడై పొడచూపంగ దేవకి తన్మయత్వ
మొంది తనభాగ్యమే భాగ్య మనుచు నిట్లు
సన్నుతించెను శౌరి నుత్సాహ మొప్ప.

క. నాపాపఁడవై, నాయొడి
నే పవళించెదవ! సామి! నిఖిల సుజన హృ
త్తాపము నార్పఁగవా? శ్రీ
శ్రీ! పుత్రవిహీన నన్నుఁ గృప మనిచెదవా!

శా. మాకాభాగ్యము కలనిమ్ము సుతుగా మన్నించి లాలించి గో
ద్రోకా వ్యాళ్లు ప్రపంచయాత్ర సుఖసంతోషాలతోఁ దేలని
మ్మో కల్యాణగుణాకరా! బ్రదుక వెంతో భారమైపోయె దు
ర్వాకంగోరి భరించియుంటి నిటుఁగారాగారమం దిట్టులన్.

క. సర్వాంతర్యామివి, భూ
నిర్వాహకుఁడవు, సమస్త నిర్ణేతవు, మా
దుర్వహదుఃఖ మెఱుంగవె
గర్వోన్నతుఁడైన దుష్ట కంసుని వలనన్.

మ. అని కన్నీరొలుకంగ బ్రేమమయవాక్యప్రౌఢతిన్, దీనయై
మనవుల్ చేసెడు తల్లిఁగాంచి హరి యమ్మా! నీవుచింతింపఁగాఁ
బనిలే దీశ్వరచిద్విలాసమిది, సంప్రాప్తించె నీరీతి; మీ
వనటల్ తీఱెడిఁ గంసభూమిపతిపాపం బింకఁబండున్ జుమీ!

మ. అదిగో! యయ్యెడ సేవకావళులు మాయాదేవి పొత్తిళ్ళలో
నిదురంజాల మునింగినారు; మనకే నిర్బంధము ల్లేవు; ప్ర
ల్లదుఁ డా కంసుడు రాఁడు; వాఁడు మదిరాలాస్యంబులోఁ జొక్కినాఁ
డిదె యోగ్యం బగు; సన్మహూర్తమగుఁ జూవే కష్ట మీడేరఁగన్.

తే.గీ. ఇపుడె వ్రేపల్లెలో నందునింట నతని
ప్రేయసి యశోద ప్రసవించి పిల్లపోయి
తల్లడిలుచున్న దిప్పుడా తల్లిప్రక్కఁ
జేర్చుఁడీ నన్ను శుభములు చెందు మిమ్ము.

మ. భయమావంతయు లేదు; సర్వముశుభప్రస్ఫీతమౌ; దైవని
ర్ణయమిట్లేయగు; యత్నకార్యముల విఘ్నాలెవ్వియున్ రావు; ని
శ్చయమీవాక్యఁమటంచు దెల్పి హరియిచ్ఛామాత్రరూపంబుతోఁ
బ్రియపుత్రుండయి తల్లిప్రక్క నొదిగెన్ వేడ్కల్ పిసాళింపఁగన్

తే.గీ. అంత దేవకీ వసుదేవులదటువీడి
యేమికానున్నదో యింకనీశ్వరాజ్ఞ
యనుచు నాయత్తపడి తట్టయందుఁబొత్తి
గుడ్డలమరించి యందులోఁగూననుంచి.

వ. అంతలో దేవకి వివర్ధమాన పుత్రస్నేహంబున

ఉ. ముద్దులుమూటగట్టు తనపొన్నరి చిన్నరి కన్నకూననున్
వద్ద బరుండ బెట్టుకొని, వావిరికన్నవ జేవురింపగా
ముద్దులు బెట్టిచన్నిడెడు మోజువహించి, నిమిత్తమాత్రి మా
ప్రొద్దుసరాగవాక్యములు పొంపిరివోవ వచించి పొంగుచున్.

క. నాతండ్రీ! ననువీడెద
వా! తల్లినిగాన! నేను; వాత్సల్యము లే
దా! తమి దీటం బెనుచుచుఁ
జేత మురంజిల్లు ఫలము చెందద! నాకున్.

తే.గీ. కన్నదానను నిను బెంపఁగాద? నాకుఁ;
బరుల పాలౌదువా? నీదు బాల్యచేష్టి

తములఁగని ముద్దులాడు భాగ్యమున కేను
తగన? నాప్రాప్తమిట్టిదా? తండ్రి! యనుచు.

తే.గీ. కనుటయొక్కటె నాపాలుగాఁగ నిన్నుఁ
బెనిచి సంతోషపడు దివ్యవిభవము మఱి
వేఱు కాంతకుఁ జెందునా? విధి యటంచు
భోరుభోరున నేడ్చె నంభోరుహాక్షి.

క. కనియానక దుందుభి నె
మ్మనమునఁ జింతించి వేఱుమార్గము లేమిన్
వనితామణి నోదార్చుచు.
మనవిధి యిట్లుండెఁ జింతమానుము దేవీ!

క. హరి నిర్ణయమది తప్పక
జరిగియె తీరంగవలయు; జాలము సేయన్
సరి కాదు; వేళ మీఱినఁ
బరిణతి యెట్లౌనో? దుఃఖపడకుము పడఁతీ!

క. మన చిన్నితండ్రి యెచ్చటఁ
మనినను మనవాఁడె భయము మానిపినంతన్
మనదరికి వచ్చు; నంతకుఁ
గనిపెట్టుకయుంట ముఖ్యకార్యము మనకున్.

వ. అనిపలికియు వసుదేవుండును, బుత్రస్నేహంబగ్గలంబై శిశువుం[illegible]
జాలఁడయ్యె నంతట.

తే.గీ. భర్త నిర్విణ్ణుఁడై నిల్వ బాలుఁ డున్న
తట్ట గంపితకరములఁ దలను నెత్తె
భాగ్య; చెఱసాల తాళము ల్బద్దలయ్యె
ద్వారములు విచ్చెఁ దమయంత దారి నిచ్చె.

—* వసుదేవుఁడు కృష్ణుని వ్రేపల్లెకుఁ జేర్చుట *—

క. గమనోన్ముఖుఁడై యాతఁడు
శ్రమపడు సతికోర్పుఁజెప్పి, ప్రణమునిడఁగా

సుమములు జలజలరాలెను
కమనీయంబైన కమ్మగాడువు విసరెన్.

ఉ. అయ్యాదికృష్ణపక్షము నిశార్ధము మీరుట నప్పుడప్పుడో
య్యన నెఱిఁ జందురుండుదయ మందుచుఁ బాలవెలుంగు వెన్నెలల్
నెయ్యపుబావపై విసరి నేఁడెకదా సుదినం బటంచు దాఁ
జయ్యన వెంటనంటె, తమసమ్మునడంచుచు, దారిజూపుచున్.

సీ. వెనువెంట ఫణిరాజు ఘనఫణావళివిప్పి
హరిశిరంబున ఛత్రమట్లు తనరఁ
బరువంపు పిల్లతెమ్మెరలసాకునముంద
మలయానిలుండు చామరము వీవఁ
బాలవెన్నెల కిరణాల దీపములెత్తి
రేరాజు మునుముందు దారిసూప
నమృతంపుసోనలు, సుమవృష్టిగురియుచు
ననుసరించి సురాళి వినతిసేయ

తే.గీ. దేవతల్ మహానులాశీర్వదించుచుండ
నప్సరసలెల్ల భరతనాట్యములు సేయఁ
దూర్యములు మ్రోయ, వసుదేవతురగుఁడగుచు
మధురవెడలెను జగదేక మధురుఁడతఁడు.

సీ. దిక్కుంభికుంభ తేజోవిముక్తము క్తాహారరుచులు నర్తనమొనర్చి
ఫణిఫణాగ్రస్థిత భవ్యచలన్మణి కలదీపికోద్దీపనలు రహించి
త్రిస్మరమాహస్త కంకణ మణిహార విభూషణోజ్జ్వలకాంతిపుంజమెనసి
గోత్రాచలోత్తుంగకోటీర సంస్థిత నవరత్న విద్యుతుల్ నవకమొసఁగ

తే.గీ. కమఠపృష్ఠవిన్యస్త, శృంగారమేరు
కుధర పీతకాంతిచ్ఛటల్ గుములుతీరి
పూని వసుదేవు నెత్తిపైబుట్టలోని
బాలుఁబొదివె సూర్యప్రభాభాసురముగ.

తే.గీ. ధారుణీభారవహన విశారదాఖ్య
నమరు, కరి, నాగ, కిటి, గోత్ర కమఠములును

దుర్భరంబగు భారము తొలఁగుననుచు
ననుసరించిరి శ్రీహరి నట్టివేళ.

తే.గీ. ఇందఱిటు శౌరినిఁ బరివేష్టించి, యెంచి
కడుమహోత్సవములఁజేసి గారవించు
టెఱుఁగనే యెఱుంగడు, సుంతయేని గనఁడు
పాప మవ్వసుదేవుఁడు భ్రాంతుఁడగుట.

తే.గీ. కాళరాత్రి; రహస్యపుఁగార్యము; వెను
వెంట నెవ్వరురారు; దానొంటివాఁడు
దూరపుఁ బ్రయాణము; బ్రయాస దారియందు
నెట్లుసాధించె వసుదేవుఁడిట్టిపనుల.

ఉ. కలఁచునె ధీరచిత్తములఁ గష్టములేగతిఁ జుట్టుముట్టినన్
నిలుతురె సాధకుల్ తమదునేమము దాఫలియించుదాక? ఆ
కలలను విహంగసామ్యముగఁ గాఁగలచోటికి నేఁగి, నేస్తులౌ
దలఁపులు దీర్చి దిద్దుకొని, ధన్యత గాంతురుగాక యుర్విపై.

క. చనిచని వసుదేవుండటఁ
గనియె మహోత్తుంగభంగ ఘనతరబహుళ
వనబిందురుద్ధగగన
సునిశితగంభీర గమన సుందరయమునన్.

శా. లీలామానుషబాలమూర్తియయి లేలీహానతల్పుండు నా
హ్వాళిందేలుచు వచ్చుచో, నతనినభ్యర్చించి పూజింపఁగా
బాళింజెంది, సమస్తవాహినులతో, భవ్యప్రమోదంబునన్
గాళిందీనది తానెదుర్కొనెఁ దరంగక్రాంతిమై నొప్పుగన్.

శా. వీచీ హస్తములెత్తి కంకణరుచుల్ వేలా విలోలంబుగా
శ్రీ చైతన్య సరోజ భాస్కరునిపై సేస ల్ప్రసారించుచున్
బ్రాచుర్యం బొనరించె విశ్వమయు సంప్రాప్తాదినారాయణ
ప్రాచీనాఖ్య మహార్థమట్లు యమునావామాక్షి యుప్పొంగుచున్.

తే.గీ. ఇఱుతటంబులు గడచి పైకెగసి చను ను
దారవీచికానిచయము త్మ్నెరమీఱి

హోరుపెట్టు ప్రవాహము మీఱిపోయి
దుస్తరంబయ్యెఁ గాళింది విస్తృతముగ.

తే.గీ. తన్నుఁబోలు నీలాకృతిఁ దనరువాఁడు
నాది నారాయణుఁడు వచ్చె నను ముదమున
యమున యుప్పొంగి దుస్తరమై తనర్చె
నొకరిమే లింకొకరి బాధ కొదవినట్లు.

మ. వసుదేవుండు ముహూర్తకాలమట విభ్రాంతాత్ముఁడై నిల్చి, వె
క్కసమై పాఱు ప్రవాహముం గని, సరే? కానున్నదేదో యగున్
వ్యసనం బెందుల? కింతదాఁకఁ బను లెవ్వాఁడోర్చి యీడేర్చె న
య్యసమాన ప్రతిభా విశారదుఁడె, యియ్యర్థంబుఁ జేకూర్చెడున్.

మ. అని ధైర్యంబు వహించి, గొంకక, శిరంబం దొప్పుచున్నట్టి బు
ట్టను భద్రంబుగ రెండుహస్తముల తోడంబట్టి, "నారాయణా!
దనుజారీ!" యని యాడి పాడుకొనుచుం, దద్వాహినింజొచ్చి చ
య్యన వేగం దొడఁగెన్ స్థిరాశయత దైవాధీనమై యొప్పఁగన్.

మ. చని కాళిందినదీప్రవాహమున, నిశ్శంకాత్ముఁడై, పూని, కా
లునిచెన్ మెల్లగ నడ్వసాగె; నదియేమో! గారడీ మాయయో!
మునుకల్ వేయు తరంగపంక్తుల నభో భూభాగము ల్గప్పుచుం
డిన నవ్వాహిని రెండు పాయలుగ వీడెం దొంటి సంరంభమున్.

చ. ఒడుదుడుకేమిలేదు; నది యుత్తర దక్షిణ దిక్పథంబులం
బడి ప్రవహింపసాగె; నిరపాయముగా సరి రెండు పాయలై
నడుమ విశాలమైన రతనా లమరించిన రాచమార్గ మే
ర్పడె వసుదేవుఁ డేమఱక బాలకుఁ గైకొని దాఁటె నేటినిన్.

సీ. మానిరే దివ్యులు? పూని క్షీరోదధి
మథియించి యమృతంబు మలయుదాఁకఁ
జాలించెనొక్కొ విశ్వామిత్రుడు తపము
సృష్టికిఁ బ్రతిసృష్టిఁ జేయు పటిమ

విడనాడెనా యగస్త్యుడు పట్టు? వారి జ
లంబు జెల్ల నాపోశనంబుఁ గొనక
రక్తిపీడెన భగీరథుండు? వియద్గంగ
క్షితిపైని బ్రవహింపఁ జేయు దనుకఁ

తే॥గీ॥ గార్యశూరులేదెల్లెనఁగాని పట్టి
మానుకోలేరు; మానరు పూనికలను;
నడుమ నెన్నెని యిడుములు పొడమువచ్చు
విచ్చిపోవచ్చు నది సాయియిచ్చు సూవె.

చ. త్రికరణశుద్ధిగా నెవఁడు దేవునిపై భరముంచి ధీరుఁడై
సకలఫలాఫలంబులకు జంకక సేయుచు, సాక్షిమాత్రుఁడై
యకలుషుఁడైనచోఁ గరతలామలకంబయి వాని యత్నముల్
నికరముగా ఫలించు, తమినించు, వరించు జయంబువానినిన్.

క. యమునాతరణం బవ్విధి
సుముఖంబయి కడచిపోవ సుఖయై సంతో
షముగా నానకదుందుభి
క్రమముగ వ్రేపల్లెజాడ గని నడచెవడిన్.

—* నంద వసుదేవుల సంభాషణము *—

చ. అటఁజనుచుండ గన్పడియె యాదవముఖ్యుఁడొకండు తన్న దీ
తటమున ఖిన్నుఁడై బొటెయఁ ద్రవ్వుచు నేలను మట్టిదోడుచున్
దటుకున గాంచి, నందునిఁగ దాఁ గ్రహియించి, ప్రమోదితాత్ముఁడై
యిటులనె "నోయినంద! యిపుడేమి యొనర్చెద విందు నొంటిగన్"

తే.గీ. అనుచు వసుదేవుఁ డడిగిన విని విషణ్ణుఁ
డైన నందుఁడు పరిచితుండైన యతని
నెంతయో తడ వరసి గుర్తించి తుదకుఁ
బలికె నిట్టుల గద్గద స్వరముతోడ.

ఉ. ఎక్కడనుండి రాక? యిపు డెచ్చట నే పనులుండె? నేటికీ
విక్కడి కేగుదెంతు? చెలి నెట్టుల వీడితి? వర్షరాత్రమం

దిక్కరణిన్ జరింపఁ గతమేమని ప్రశ్నపరంపర ల్సదా
గ్రుక్క మరల్పకే పలుకు గోపునితో వసుదేవుఁ డిట్లనున్.

మ. అనఘా! యన్నిటి కుత్తరంబులిదు టత్యావశ్యకంబైనఁ జా
లిన కాలంబు లభింప దెల్ల వినవాలే నీవు మున్ముందు చ
ప్పిన నేఁ బోనగుఁ గ్రమ్మరం జెఱకు నీ పుణ్యంబుచే శౌరి త
జ్జనకుం గా వరియించె నిన్నుఁ గొను మీ సన్మాన్య హర్షంబుతోన్.

మ. చెఱలో దేవకిదేవియందు జనియించె న్వాఁడు మత్పుత్రుఁడై
హరి యీతండు జనించినంత విశదం బౌనట్లుగాఁ దెల్పె స
త్వరమే నీ గృహలక్ష్మి యగా నల యశోదాదేవి కర్పింపగాఁ
జెఱవీడెం బిర తెంచి తే నతని నాశీర్షంబున న్మోయుచున్.

తే.గీ. నీ యశోదగర్భమున జనించినట్టి
బాలికయ యోగమాయ యిబ్బాల పంచ
తను గనదు బాఱియం ద్రవ్వ టనవసరము
రమ్ము! పోదమింటికి యశోదమ్మకడకు.

ఉ. నీసతి బిడ్డ పోయె నను నిస్పృహచే మతిపోయి యున్న ది
ప్డే సమయంబు బాలకుని నెత్తి సతీమణిప్రక్కఁ జేర్పఁగాఁ
ద్రాసము మాను నామె తన తల్పమునం బసికూనఁగాంచి సం
తోసముతోడ రమ్మని యధోముఖుఁడై వసుదేవుఁ డాడినన్.

క. విని యాశ్చర్య ముదంబులు
పెనగొని నందుండు దేవవిహిత కృతంబున్
బనుపడ సేయఁగ నింటికిఁ
జనెఁ దా వసుదేవుఁ గూడి సంతోషమునన్.

మ. ఇఁక నీ నా టనుగోలె మీ తనయుఁడే యీ ముద్దుపాపాయి మా
మక సౌభాగ్య విధాత యీ నిసువెసుమ్మా! వీనిపై నాసచే
సకలానందము నొందియున్ బ్రతుకు నిస్సారంబుగాఁదోఁచి చా
వక జీవించితి మిన్నినాళ్ళు చెఱలో వారాలు లెక్కించుచున్.

తే.గీ. పాప యాతఁడు కనులలో పాప మాకు
హృదయవర్తి మా హృదయ నీరేజతరణి
శ్యామలాకారుఁ డందాల చందమామ
నెట్లు పోషించెదో! వీని నింకమీఁద.

తే.గీ. కన్నవా రన్నదే మాకుఁ గలుగు యశము
పెంచి పెద్దను జేసి లాలించి ముద్దు
ముచ్చటలు దీఱ ముఱిసి సమ్మోదజలధిఁ
దేలు సత్కీర్తిభోగభాగ్యాలు మావి.

వ. అనియు వసుదేవుండు పుత్రవాత్సల్యంబు ముమ్మరంబై పెనంగొన.

సీ॥ వెన్నెలపుల్గులై కన్నులు చిన్నారి
కన్నయ ముఖచంద్రుఁ గాంచఁ దొడఁగెఁ
జెఱువయి హృదయము పరితాపరసమూరి
తొణఁకుచు నిలువెల్ల వణఁకుగూర్చె
సుడిగాలి కడు రేగి చిడిముడిపాటున
వేడినిట్టూర్పుల వెడలఁ గ్రక్కె
ద్రవియించి చిత్తము దరిమీఱి పొంగులు
వారె యవారిగా ధార లుఱలె

తే.గీ. పరమవిభ్రాంతుఁడయ్యె నిబ్బరము దొఱఁగి
నిలుకడయ లేవి యారాటముల భరించి
నన్నివిధములఁ జిన్నారికన్నవాని
విడువలేక విడువలేక విడువఁదొడఁగె.

ఉ. ఎంతటి పండితుండయిన నెట్టి విరాగసుఖానుభూతి వి
శ్రాంతుఁడునైన, దివ్యమునిసత్తముఁడైన, సమాధినిష్ఠలం
దంతులు గన్నవాఁడయిన, హస్తములం దన కన్నవాని ని
శ్చింతగ నన్యకర్పణముఁ జేసి భరించునె? యార్తిదీరునే?

ఉ. మానవనైజమా మమత మాయురె! యెంతగఁ జిక్కఁబట్టినన్
బూనిమొకానొకప్డు పొలిపోక గనంబడు ధీరులందునున్

జానలేకారు పూరుషులు సైతము దుఃఖమహార్ణవంబులో
లీనులుగాకపోరు విదళించు మహాపదఁ జెందు వేళన్.

తే. ఒకముహూర్తకాలము దుఃఖమొలికిపోరి
సేదదీఱిక ర్తవ్య సంసిద్ధికొఱకు
బాలుని యశోదపాన్పుపైఁ బవ్వళింపఁ
జేసి నందునితో నిట్లు జెప్పఁదొడఁగె.

మ. సకలార్థప్రతిపాదకుండు, జనరక్షోదక్షుఁడీమూర్తి, బా
లకుఁడై, యొక్కనిచేతఁ బెంపఁబడు లీలంగోరి నాఁడట్టి ప్రా
ప్తికి నేనర్హుఁడఁగాను నీకరములందే వీనినర్పించి నా
నిఁక నీయిష్టము పోయివచ్చెదనుజన్మా! నందగోపాలకా!

ఉ. ఇంతకు నేనుజెప్పునదియేమన? నీశ్వరదత్తుఁ డీతనిం
గాంతయు నీవు ప్రేమనయగారము లొప్పఁగఁ గన్నవానిఁగాఁ
బెంతురు శోభనం బనుభవింతురు మాకును వీనిక్షేమ వృ
త్తాంతము నప్పుడప్పుఁడు దయన్ వినిపింపుఁడు పోయివచ్చెదన్.

చ. అన విని నందుఁడోసరిలి యానక దుందుభి రెండుచేతులో
య్యనఁ దనచేతులం బాదివి, "అయ్యా! మరేమిభయంబులేదు సీ
తనయు మదీయుఁగాఁ బెనిచెదన్ గని ప్రాణముతో సమానుఁగా
వినిచెద వానిక్షేమములు, వెంబడివెంబడి నెల్లకాలమున్.

సీ. సారసాంసారిక క్షీరవారాశిలో
నాప్యాయనముగూర్చు నమృతధార
మాభావిజీవిత మహితవనమ్ములోఁ
బ్రియముగా నినదించు పికవరమ్ము
హృద్గగనంబులో నింపొంద వెన్నెల
పూలమాలలమర్చు పూర్ణచంద్రుఁ
డసమాన మానసాహ్లాద సరోవర
రసకేళి నడయాడు రాజహంస

తే.గీ. పుణ్యసంప్రాప్త సౌఖ్యానుభూతి నమరు
ప్రాణముల నవ్యజీవనప్రాణభితేఁడు

ప్రేమసామ్రాజ్యమున నిల్పి హృదయమందు
దాఁచి పోషించు కొందునోతండ్రి! వీని.

తే.గీ. ఇది భగవదాజ్ఞగాఁగ భావింతుఁజుమ్మి
శంక దక్కఁజనుము నీవు నగగఁబురికి
దైవసంకల్పమున కన్యథా కలుగునె
వనటఁ బడకని నందుండు పలికినంత.

ఉ. కర్ణరసాయంబులగు కమ్మనివాక్యము లాలకించి సం
పూర్ణమనోవికాసమునుబొంది విచారము మానిపోవఁగా
నిర్ణయంబొనర్చుకొని నెచ్చెలిఁగౌఁగిట గ్రుచ్చి పొంగుచున్
వర్ణనఁజేసి బాలుని భామ యశోదకడన్ గనించుచున్

తే.గీ. ఆలతాంగి తల్పంబున కవ్వలదిశ
నుంచఁబడి మృతబాలగా నెంచఁబడెను
యోగమాయను బుట్టఁగొనుంచి దాని
శిరముపైఁదాల్చి సెలవంది భరముదీరి.

చ. వెలుఁగుననుండి చీఁకటికి వేసనుదెంచెడు వానిపోల్కి గ
న్నులుజిగితప్పి కొంతవరకుం దనవచ్చినదారి కాన రా
కలులితుఁడై, క్రమంబుగ వికారము దీరి పథమ్ముఁబట్టి చిం
తలువిడి పోయి పోయి క్రమతన్ వసుదేవుఁడు జేరెఁగారనున్

చ. మునుపటిరీతినే నిగళముల్ కరపాదములంబిగించె; వి
చ్చిన చెఱతాళముల్ బిగిసెఁ; జెప్పునదేమి? యథాతథంబుగాఁ
బనుపడెనెల్ల, నయ్యెడల; బ్రక్కనఁ గాపులుగాయుచున్న య
జనములు నిద్రమేల్కనిరి, సంభ్రమమెంతయు సందడింపఁగన్.

తే.గీ. ఉలికిపడిలేచి తమదీపకళికలెత్తి
పాఱఁజూచి దేవకీసతి ప్రక్కనున్న
పాపఁగని రిచ్చవడి యెంతపని జరిగెనో
యనుచు నొండొరులన్ జూచుకొనుచువారు.

శా. నీఁడేయష్టమగర్భజాతుఁడు మహావిష్ణుండు గాఁబోలునే
పాడైపోతిమి; సర్వయత్నములునున్ బాడయ్యె; నీళ్లాడు నా

జాడల్. ముందుగ నాకుఁ జెప్పఁడని యాజ్ఞాపించె భూపాలుఁడీ
పాడిట్లయ్యెను; మాయనిద్రమము నాపాదించె; నెట్లంచునున్

చ. తడఁబడుమాటలాడుచును, దత్తరమొందుచు, రాచకార్యమి
వ్వడువున రిత్తబోయెనిఁకఁ బ్రాణములుండవు; గండకత్తెరై
పొడమెను వీఁడు మాకొఱకె పుట్టెను, గంసుని చావుమాట యె
ప్పుడొ యదియేమొ మా బ్రతుకు పోవుటనిక్కము నేఁడటంచునున్.

తే.గీ. భయముచే సోలిపోవుచు బయలుదేరి
గాలియీతలఁ దేలుచుఁ గడురయమునఁ
గంసరాజుసన్నిధికేగి కారణార్థ
ముల వచింపనచ్చిరి సేవకులు తెగించి.

తే.గీ. అన్యసేవను దేహము లప్పగించి
బ్రతుకు నస్వతంత్రుల దుష్టఫలములివియె
వారితప్పులు సైతము వీరి నొంచు
నాల్కచాపల్యమునఁగదా నవయుఁబొట్ట.

మ. హృదయావేదన మేరమీరి నృపుఁడారేయిన్ విలోలాత్ముఁడై
యెదలో బల్లెము గ్రుచ్చినట్లయిన నేడీయంచు నెంటాడు న
ల్లదెవాఁడేయని పట్టబోవుఁ బడు దూలాఁడున్ గిలారించు నం
గద రెట్టించిన మీసముల్నిమురు హుంకారంబుగావించుచున్.

తే.గీ. భూనభోంతరములునిండు బొబ్బలిడుచుఁ
గంసభూపతి యొఱలోని కత్తిదూసి
పాఱుచుండెను చెఱసాలఁ జేర నప్పు
డెదురుపడి సేవకులు దెల్పి రెఱిఁగినంత.

తే.గీ. మండిపడి కంసభూపుఁ డుద్దండుఁ డగుచు
సేవకుల వీడుకొని సాగి దావవహ్ని
శుష్కవనములపై వాలుజోక, వాయు
వేగమునఁ బోయెఁ జెఱసాల వివరమునకు.

ఉ. కన్నులనిప్పుకల్దొఱల ఖడ్గముద్రిప్పుచు హుంకరించుచున్.
మిన్నులు ముట్టనార్చుచును మీసములన్ వడిద్రిప్పి త్రిప్పి నీ
కన్నకుమారుఁడేడి యిటుగైకొనిరా! బలిచేసిగాని నా
కన్నులుహాయిఁ జెందవని కంసనృశంసుఁడు పల్కెనుగ్రుఁడై.

తే.గీ. భయదహరిగర్జనము విన్నబాలహరిణి
కరణి దేవకిఁ గంసుని గర్జనంబు
సెవులఁ బడినంత నతిభీతచిత్తయగుచు
నేలఁ గూలెను లతకూనలీలఁ దూలి.

తే.గీ. ఆమెచందంబుఁ గనుఁగొనినంతట వసు
దేవుఁ డెంతయుఁ జింతించి ధృతి వహించి
భామదరిఁ జేరి వేదనాభార మెల్ల
దొలఁగ ని ట్లని సాంత్వనోక్తులు వచించె.

క. బేలతనము గా కీగతి
గోలా వగపేల నీకు? గోపాలకుఁడే
పాలకుఁడు మనకు లె మ్మిఁక
బాలకునర్పింతు మాట పాడి తొఱఁగకే.

వ. అనుటయు.

మ. వసుదేవుంగని కంసుఁడిట్లనియె నోవాచాట! యీకృత్రిమ
వ్యసనాదర్శములున్ బ్రదర్శనము లత్యాచారవిన్యాసముల్
మసిపూత ల్సరిపోవు మాను విను యుష్మద్వాక్ప్రకారంబుగన్
బసివానింగొనితెచ్చి యిమ్మిటుల నీవా? చూతువాపిమ్మటన్.

క. ఆకాశవాణి చెప్పిన
దీకానుపుఁగూర్చి కాన నీఖడ్గముచే
మీకూనగొంతు గోయుదుఁ
గాక విడువలేను వేగఁ గైకొని రమ్మా.

వ. అనిన వసుదేవుం డిట్లనియె.

శా. బావా! యిప్పటికేడుకాన్పులిటు విధ్వంసంబుగానయ్యె; మా
కా వార్ధక్యముచేరువైన; దిఁకఁ బుత్రానందమేమౌనో? మా
యీవంశాంకురమైననిల్పి మమురక్షింపం బ్రయత్నింప రా
దా! వైషమ్యములేల? యాప్తులముకామా? మేము చింతింపుమా!

తే.గీ. అనుచు వసుదేవుఁడనఁ గంసుఁడౌడుగఱచి
హుంకరించుచు నిట్లనె నుగ్రఫణితి
ఎంతవాఁడవురా భళీ! యెందునందె
కత్తరించెద వదికెద వృత్తకధల.

ఉ. చెప్పినదేమి? తొల్దొలుతఁ; జేయదలంచినదేమి? యిప్డు నీ
వెప్పనికైన సాహసుఁడవే; నినునమ్మఁగరాదు నీచుఁడా!
యప్పనసేసెదఁ సుతుల నందఱఁ బుట్టిననాఁడెయంటి వీ
వప్పలుకేడపోయె నిపుడయ్యది! నాల్కఱియె! తాటిదూలమో?

మ. అనినిందించిన ఖిన్నుఁడయ్యు మదియత్యంతంబు తీండ్రించుచు
న్నను సైరించి, భరించి, మోమును వివర్ణచ్ఛాయలోడాచి, యె
య్యనఁబల్కెన్ వసుదేవుఁడయ్యసురతో నత్యంతదైన్యంబుతో
ననుకూలస్థితి తప్పునప్పుడెది చేయంజాలు నెవ్వాండునున్.

శా. వాచాశూరులమేముకాము వినుబావా! యీమె నైసర్గిక
స్త్రీచాపల్యముచేతఁ గన్ననిసువున్ జేఁజేత నర్పించుచో
నీచందం బిటులయ్యెఁ గాని స్థితి యేమేకాని వాగ్దత్తమున్
దూ, చా, దప్పక దీర్చుకోఁగలము, సంతోషింపుమీ నీవిఁకన్.

ఉ. వంశము నాశమౌనను నెపంబునఁ బల్కఱినంతెగాక, నే
యంశము లెట్లు వచ్చి మము నాఱడిఁబెట్టినఁ దప్పఁజాల వి
భ్రంశత నంద; నాపలుకు వ్యర్థముఁజేయఁదలంప; నిట్టి సూ
క్ష్మాంశములెంచి మమ్ముఁదెగనాడుట న్యాయ్యమ! కంసభూవరా!

మ. నినుఁ బ్రార్థించి తరింపనెంచితిని గానీ యిట్లుదావాగ్ని వై
ననుఁబూర్ణాహుతి జేయవత్తువని స్వప్నావస్థయందైన నెం
చను; గానున్నది కాకమానదిఁక; వంశధ్వంసమై చచ్చిచా
వనివారెందఱులేరు? నేనొకఁడ మాత్రాప్తంబిదే భూపతీ!

శా. ఏయుద్దేశముతోడ దేవకిని నాయిల్లాలుగాఁగూర్చి నా
వో యాయాశయమీవెతప్పితివి; వంశోన్మూలనప్రక్రియా
ధ్యాయంబున్ దలపెట్టినావు; నడిఁబాయన్ మాయనీకౌను గా
నీ! యేమర్మముఁ గర్మముం గనము మాకేమౌను? కంసేశ్వరా!

శా. మాదాంపత్యసుధాసరోవరమునం భాసిల్లురా యంచ న
య్యో! దారింతువు; జీవితానుభవ దివ్యోద్యానమిట్టుల్ శ్మశా
నాదర్శంబొనరింపఁ బాల్పడితి వయ్యో! లోహహస్తాలతో;
నీదౌర్భాగ్యులమమ్ము జంపి సుఖివై యంతేని వర్ధిల్లెదో!

ఉ. లోకములోన స్త్రీజనుల, లోలుపులై తమయన్నదమ్ము లెం
తో కరుణించి గౌరవముతోఁ గనుచుందురు; వస్త్రవాహనా
స్తోక విభూషణాది వసతుల్గలిగింతురు; గాని యిట్లు వే
రాకలిగొన్న సింహముక్రియన్ గబళింపఁగఁ బూనుకొందురే?

మ. అకలంకోజ్వలకీర్తికాముఁడవునై యత్యాశఁ బోఁద్రోలి మా
మక సౌభాగ్యసుమంబులో మధుపుసంభావింతువా? సఖ్యమే
వికలావస్థను లేవఁదీసి యిటులే వేధింతువా! సాఁగనీ!
యిఁకనీయిష్టము; రెంట నేదిహితమో యీవే వరింపందగున్.

ఆ.వె. చెప్పదగినవన్ని చెప్పితి నాపైనిఁ
జెప్పఁబోను వేఱ చెప్పలేను
జేయదగినవైనఁ జేయుము కాకున్న
మానుకొనుము రెంట మాకె శుభము.

తే.గీ. నీవునొకమానవుఁడవని, నీకుఁగూడ
హృదయమనునదియున్నదని, దయకలిగి
కఱఁగునేమోయని తెగించి కరుణపొరయు
మాటలాడితి క్షమియింపు మనుజనాథ.

చ. అనవినిమోదఖేదములు నాగ్రహ నిగ్రహముల్, మనోరుజా
వినిమయముల్, పెనంగొనుచుఁ బేరిమిఁ దాండవమాడుచుండ, నే
మనుటకునోరురాక నొక యర్థనిమేషము మౌనధారియై
కనెఁ దన చెల్లెలిన్ మఱఁది; గౌరవమొప్పఁగఁ గంసుఁడత్తఱిన్

ఉ. అండజవాహనుండు దనకాదరువై వసుదేవుఁ డంతగా
ఖండితమాడుచున్న వినఁగా సహియించెనుగాని, తామ సో
ద్దండుఁడ, చండశాసనుఁడు, దక్షుడు, గండరగండ, ధీరుఁడో
గుండెలు దీయు బంటు పటుకోపుఁడు కంసుఁడు సైపనేర్చునే?

ఉ. ఎంత కిరాతుఁడైన, గుణహీనుఁడెయైన, ఋణానుబంధ శు
ద్ధాంతర సంస్కృతిస్మృతి యొకప్పుడు గల్గకపోదు; కాన దు
ర్దాంత సరాగసత్త్వుఁడగు దానవకంసుఁడు జ్ఞప్తికల్గి తా
క్షాంతివహించె; నొక్క త్రుటికాలము; లోలిత చిత్తవృత్తుఁడై.

సు. వసుదేవా! నిజమాడినావు; భువిలో వైవాహికానందముల్
ప్రసవప్రాప్త సుఖానుభూతులకు సామ్రాజ్యమ్ములేకాని, దు
ర్వ్యసనత్రాసములందు తప్పనివి; యాప్రారబ్ధమే నీకు వె
క్కసమైవచ్చెను; నీవుకర్మరుది; దుష్కాలంబు వాటిల్లుటన్.

తే.గీ. నీకు లోకముతోఁబాటు నేను జెల్లి
నిచ్చి పెండిలిఁజేసితి నిట్లువచ్చు
టెఱుఁగ నాకాశవాణి విధించె నిట్టి
శిక్ష లందుకు నేనేమి చేయఁగలను?

క. మీకాపురమేమైనను
నాకేమీ? నేను బ్రదుకునాఁడు కదా? యీ
వ్యాకులములు నాకులములు
ప్రాకటముగ హృదయమందు వరుసఁజెలంగున్.

తే.గీ. సూతికాగృహమందు నేఁజొచ్చియిపుఁడె
నాకు, మారకుఁడైన వినాశకరుని
దేవకీదేవి యొడినుండి దిగువలాగి
ఖండ ఖండములుగ హేతిఁ జెండివైతు.

క. అని కంసుఁడు కోపోద్దీ
పనమున నటనేగుచుండఁ బరికించి యశో
ధనుఁడగు వసుదేవుఁడు వా
నిని నిల్పి కుమారిఁదేర నేమించె సతిన్.

తే.గీ. అపుడపుడె తేరుకొనె నేమొ యంబుజాక్షి
దేవకీదేవి పతియాజ్ఞ దెలిసి, హృదయ
శూన్యమై నేలఁజూచుచు స్రుక్కి సూతి
కాగృహమువీడి మెల్లఁగా గాలుగదిపె.

తే.గీ. విరియఁబడు కొప్పు; ముఖముపైఁ బొరయుకప్పు
నిప్పుకలుగుప్పు కనువిప్పు; నీటుదప్పు
మైలతికరొప్పు; తబ్బిబ్బుమాటచొప్పు
నపరశోకావతారము నందె లేమ.

ఉ. కాలునివోలెఁ గట్టెదుట ఖడ్గము ద్రిప్పుచుఁ బ్రల్లదంబులన్
బ్రేలుచుఁ దూలిపోవుచు, విభీతిదమౌ మిడిగుడ్లు ద్రిప్పుచున్
బాలను బట్టఁబెట్టుకొన బారలుసాచు కిరాత కంస భూ
పాలునిమ్రోలనిల్చె సతి; వ్యాధునిచెంగటఁ జిల్కరీతిగన్.

తే.గీ. పచ్చిబాలెంత; యపుడె భూపతనమైన
పురిటి నెత్తురు కందును గరములెత్తి
పెద్దపులినోటిలోఁ దానె పెట్టవలసె
హరి హరీ! యిట్టియాపదఁ బొరయరాదు.

తే.గీ. ఈతఁడష్టమ గర్భసంజాతుఁడు ననుఁ
ద్రుంచువాఁడు కాబోలు, నీకుంచెకోల
వంచి యాకాశవాణి జిహ్వాకవాట
మునుగుదించి మూయించెద ననుచుఁ ద్రేలి.

క. పగఁబట్టియున్న సర్పము
పగతునిఁగని కాటువేయు వడువెనయఁగఁ బై
కెగఁబ్రాకి ఫణమునెత్తెడు
తగవునఁ జేయెత్తె నృపుఁడు తద్బాలికపై.

ఉ. అంతటదేవకీసతి దురంతదవానల మాలికా సమా
క్రాంతలతాభయైనిలిచి కన్నులు జొత్తిల, భీతచిత్త వి
భ్రాంతతమోవికార పరిరంభములంబడి సొక్కిపోయి, యొ
క్కింత దలంగి హస్తములనెత్తి కుమారికఁ జూపి యిట్లనున్

శా. అన్నా! అల్లుఁడు కాఁడు; కోడలగుఁజుమ్మా! దీనిఁగాపాడుమీ!
పున్నెంబౌను; కుమారుఁడైననె కదా పూన్కిన్ వధింపంగ నేఁ
జిన్నారిందెగటార్చి నీవెనయు నా శ్రేయమ్ము లెట్లుండునో
మన్నింపందగు; నీకు మ్రొక్కెదను; సంభావింపుమా నామదుల్.

క. అనవిని నివ్వెఱపడి నె
మ్మనమున ననుమాన మొదవి మానిని యురమం
దెనసిన బాలిక విధిగాఁ
గనుఁగొనెఁ గనులప్పళించి కంసుఁడు భీతిన్.

క. తనకనులను దా నమ్మఁడు;
కనుఁగొను; నానాను; దెలిసెఁ; గాదిది యేదో
కనుగట్టు గారడీపని
యను మఱలంగాంచు, విసుగునందుఁ గలంగున్.

క. చిడిముడిపాటున బొమ్మలు
ముడిఁబెట్టెడు; నొడుగఱచు మూర్ధము త్రిప్పున్
దడఁబడి నడయాడును మది
చెడి తనలోఁ దానె నవ్వుఁ జిందులు త్రొక్కున్.

క. ఆకాశవాణి చెప్పిన
దీకానుపుగాద? దీననేకద! హరి దా
నాకై భువి జన్మించుట
యీకారణ మిట్టు లౌట కేమి కతం బొ?

తే.గీ. అని కడియ యోజనలు సేసి మనము రెచ్చి
వెచ్చనిట్టూర్పు పుచ్చి యివ్వింతయందు
నేవొ గూఢరహస్యము లిమిడియున్న
వెవ్వఁడో కారకుఁడు గలఁ డింద టంచు.

క. తేతెమ్ము కూతురో! యది
భూతమొ! ప్రేతమొ! పిశాచపోతమొ! యేదో!
యేతీతువైన వధ్యయొ?
పోతరము న్వీడు మనుచు భూపతి కినుకన్.

తే.గీ. చెలువచేతులయందుఁ బొత్తిళులలోన
నున్న కసిగందుఁ జేతితో నొడిసిపట్టి
కఱకు ఖడ్గముఁ గ్రిందుగా బఱపి దాని
పైఁ బడెడునట్లు బాలను బైకి విసరె.

చ. అదియటుపైకిఁ జిమ్మబడి యాకసమందున దివ్యమూర్తియై
పొదవు చతుర్భుజంబులును, బూర్ణశశాంకుని బోలుమోము, నొ
ప్పిదమగు దేహసంపదయుఁ బెంపగు హారకిరీట భూషణాం
గదము లెసంగ నిల్చి వెటకారముతో ననెఁ గంసభూపుతోన్,

శా. ఓరీకంసనృశంస! మానుమిఁక నీయుద్యోగసంరంభముల్
సారాసారవివేకహీనుఁడవునై సన్మార్గులౌ పుణ్యులన్
గారాగారములందుఁ బెట్టి సతతమున్ గారించుచున్నావు నీ
నేరంబిట్టిది సైపరాదు; వినుమీ నీకింకఁ జేటయ్యెడిన్.

తే.గీ. యోగమాయను నేను నీ యాగడములఁ
దెల్పఁగా వచ్చియున్నాను దేవ దేవుఁ
డాదివిష్ణుఁడు వ్రేపల్లెయందుఁ జేరి
పెరుగుచున్నాఁడు నినుఁజంపఁ దఱిని వేచి.

చ. ఖలుఁడవు నీవు సాధువులఁ గాఱియవెట్టెదు నీహితంబు లోఁ
దలఁచి వచించు నార్యుల మదంబున ధిక్కరణంబొనర్తు వి
శ్వలయముగల్గు కార్యముల వాంఛయొనర్తువు నీదురాగతం
బులు కొనసాఁగు నెప్పుడని పొంగుదు వీవు నిరంకుశుండవై.

ఉ. చండభుజాబలంబున నెసంగిన దానవరాజు లెందఱున్
గొండొకనాఁడు ధాత్రిపయిఁ గూలుటెఱుంగవొ యింతకాలము
ద్దండత మించి సాధుజనతా పరిపీడనఁబొంగు పాపముల్
పండినవోయి కంసనరపాలక! కాలమునీకుఁ జేరువౌ.

ఉ. దేవకిఁ జంపినంతట మృతిం గనఁబోని క నేనటంచు దు
ర్భావముతోడ సోదరినిఁ బట్టి వధింపఁగఁ జూచితీవు ల
జ్జా విధమింతలేక శిశు సంహననంబునకుం గడంగి తే
త్రోవఁ జరించినన్ విధిహతుండవుగాక మనంగ నేర్తువే.

మ. ఇలపైఁ బుట్టినవారలెల్లకును దామెన్నాళ్ళు జీవించినన్
దలఁగంజాలరు కాలపాశహతి సత్యం బింత నీ కింతకుం
తెలియంజాలదో తుచ్ఛదేహమున సక్తింజేసి నీవెన్ని ప్రా
ణుల హింసించితి వీమహాఘము నినున్ దూలింపదే యార్తులన్

ఉ. శ్యామల మోహనాకృతి సమస్త జగత్పరిపూజ్యమూర్తి ల
క్ష్మీ మహిళామనోహరుఁడు శ్రీహరి నిన్వధియింపవచ్చు నీ
వేమెయి సాహసించినను మృత్యువుతప్పదు నేఁటికైనఁ బ్ర
జ్ఞామహితుండవై సుజన సంగతితోఁ జరియింపఁ జూడుమా.

వ. అనియిటుయోగమాయ తెగనాడుచునుండఁగ గంసుఁడాగ్రహ
మ్మునఁ గరవాలమెత్తి చలమున్ బలమున్ మెఱయంగ నాలతాం
గిని వధియింపఁ జూడఁ బరికించి హసించుచు నా నెలంత యా
తని యసికందకుండఁగనె తాలిమి దప్పక వెండి యిట్లనెన్.

మ. తగునోయీ! యిటువంటి చెయ్దములు తధ్యమ్మై నినుంబోలు భీ
రుగణాగ్రామణికిన్ గుబుద్ధికిని నేర్పుల్ నీకు బోధింపఁ జూ
డఁగ నజ్ఞానము యౌను గాని మఱి పీడన్నేర్తువే జన్మ మా
దిగ నీకేర్పడినట్టి దుర్గుణము ధాత్రీనాథ! వీరుండవే.

మ. ననుఁ జంపన్ దలపోసి తీవు బళిరా! నాచిత్రచారిత్ర మెం
దను విన్నాఁడవుగావు త్వాదృశులు దీనుల్ నన్నుఁగన్నెత్తి చూ
డ నశక్తుల్ మఱిచంపఁగల్గుటెటు మూఢా! నాప్రభావంబుచే
తన వర్తించు జగమ్ములెల్లఁ బరమార్థం బింత గుర్తింపుమా!

ఉ. నానుడియందు నిక్కముగ నమ్మికకల్గదయేని శంక యే
లా? నృప! నీదునాయుధము లన్నియు నిప్పుడ నీభుజాబల
శ్రీ నెఱయంగనేయుము పరీక్షయొనర్పుము తత్ఫలమ్ము మో
దాన భవత్పరాక్రమ విధానము నేను నొకింత చూచెదన్.

మ. వెకలీ! నా కరుణావలోకనమునన్ విశ్వంబునన్ నీకు శౌ
ర్యకలారేఖ యొకింత యేర్పడియె నీవజ్ఞానివై వీరకో
టికి నేనే మొనగాఁడనౌదునని యీ శేవన్ విజృంభింతువా
ప్రకటత్వద్భుజశక్తి యంతయును నీపై నేమగుం జూడుమా!

మ. అని యోగమాయ యిటుల్ వచించి దరహాసాంకురముల్ తోఁగమై
మొనయం గెందలిరాకు మోవి చెలువమ్ముల్ గుల్కఁ గందోయిఁ ద
ర్విన రమ్యద్యుతు లింపునింపఁగ ధరిత్రీకాంతు డాయంగ వ
చ్చినయట్లై మఱికానరాకునికి నచ్చెర్వొంది కంసుండటన్.

క. ఆపాదమస్తకంబుగఁ
బ్రాపించిన కంపమున ధరాపతితుండై
శ్రీపతి యారూపునఁ దన
యేపడఁగించునో యటంచు నెంతయు వగతోన్.

చ. ఎఱుఁగుదు మాయలన్, సురల నెందఱినో రణరంగమందు భీ
కరముగ నోర్చితిన్ దుదకుఁ గామిని యొక్కతె తూలనాడ నె
త్తెఱగున నిల్వ నేరనయితిన్ మఱి భీతుఁడనైతి నేఁటి య
చ్చెరువిది కన్నె లేడిఁగని సింగము తత్తఱపాటు నొందెడిన్.

ఉ. ఈవెఱపెట్లు కల్గె? హరి యెట్లు వధింపఁగఁ గల్గు నన్ను? మా
యావి యతండు శక్తుఁడగునా యిటుదాఁగఁ బనేమి? మాయ యి
ట్లే వెలయించి తాను గృతకృత్యుఁడు గాఁదలపోసెనేమొ! కా
నీ! విధి యట్లు లున్నయది యేమొ! యిటుల్ దగఁ గుంద నేఁటికిన్.

తే.గీ. ఇది హరి కృతంబుగాని యింతేని, దేవ
కియును వసుదేవుఁడెఱుగరు కృపణుఁడనయి
బాంధవుల నెల వేధింపవలయునింక
శౌరిమాయకుఁ బ్రతిమాయ సలుపలేక.

తే.గీ. ఈమెఁ బ్రాణాధికముగ మన్నించి యుంటి
నాఁడు; చెఱనుంచి యేడ్పింతు నేఁడు; మృత్యు
వార్త విన్నంతనే యెంత పట్టిచూచు
చున్నవితయయ్యె సోదరి యుసురు తగిలె.

క. అని మనమునఁ బరితాపము
గొని మానము నంది, శాంతి గోల్పడి, బడుగై
కనుఁగొలఁకుల నీరంబులు
గొనకొని స్రవియించుచుండఁ గోమలిఁ గాంచెన్.

తే. దేవకీదేవి వాని నేత్రోత్సవముగఁ
గాంచి మది కొంత కలఁగెను గాఁ దలంచి
మెల్లగా లేచి దరిఁ జేరి చల్లఁబడగఁ
బిలిచె నన్నా! యటంచు సంప్రీతి గదుర.

క. అన్నా! యను పిలుపున నే
మున్నదొ! పాయసము గంసు నుల్లములోనన్
భిన్నాభిప్రాయము లెటు
లున్నవొ! ఖిన్నత్వ! మెంతు జారెనొ కడఁకన్.

తే.గీ. ధరణిఁ బ్రేమైక హృదయుల తలఁపులందుఁ
గారణాంతరములఁ గల్గు కలఁత లారి
యొండొరులు పిల్చుకొనుటలో నున్న హాయి
మధురమో! పాయసమొ! దివ్యసుధయొ! యేమొ!

సీ. కలఁగనే కలఁగదు; కలఁగెనా! పెడబుద్ధి
తలుగనే తలుగని కరుణఁ బొరయు
విప్పనే విప్పదు, విప్పెనా! ఫణి మణి
గుప్పికాంతుల నెల్ల కప్పు విప్పు
ఈయనే యీయఁడు; నిచ్చెనా! ధనలోభి
యరమర లేక ద్రవ్యమ్ము నొసఁగు
పలుకనే పలుకఁడు! పలికెనా! మునిరాజు
పలుకుఁబల్కు-నఁ దేనె లొలుకఁ బలుక

తే.గీ. నెన్నఁడో కాని యిట్టివి యెనసిరావు
వచ్చెనా కుప్పతిప్పలై రెచ్చుచుండు
కంసుహృదయ మానాటికిఁ గలఁగి కలఁగి
దేవకీదేవిపైఁ గూర్మి తావు గనియె.

సీ. చలనచిత్రమున బొమ్మలువోలెఁ గృతవిధుల్
హృదయభిత్తిని గోచరించుచుండ
దాఁజంపిన కుమారతతి ఖడ్గములు జాపి
పొరసి ఢీకొనుచున్న వరుస దోఁప

యోగమాయ చెలంగి "యోరికంసా"యన్న!
పిలుపు ప్రతిధ్వనుల్ కలతఁబెట్ట
హరి చేత నిశితాసి నంది వరాంగము
నుత్తరించెడు భ్రాంతి తత్తఱింప

తే.గీ. కంసుఁడంతట నెమ్మది గలవరపడి
బిలుచు ప్రేమైక సోదరి పలుకు వలన
హృదయము ద్రవించి యొక్కింత పదిలపడగ
భావనాప్రపంచములోనఁ బడియెనపుడు.

క. కరయుగ్మముచే దేవకి
చరణమ్ములు పట్టి చిత్తచాంచల్యమునన్
గరుణారస మురియాడగఁ
బరివేదన లంది యిట్లు పలుకఁదొడంగెన్.

శా. అమ్మా! దేవకి! యీనృశంసుఁడు నికృష్టాత్ముండు దుర్మార్గతన్
గిమ్మాగ ప్రతిమానరాక్షసుఁడు సాక్షేపంబుగా నిన్ను నీ
సమ్మానంబు హరింపఁ బాల్పడిన నీచస్వైర సంచారి మా
యమ్మా! వీని క్షమింపుమా! యుడుగుమమ్మా! శోకతాపమ్ములన్.

మ. చెఱఁ ద్రోయించితి శిక్షఁ జేసితిని విక్షేపించి నీపుత్రులన్
గరవాలంబున కప్పఁజెప్పితి వృథా గాఱించి గోరించి దు
ర్భరశోకాబ్ధుల ముంచి తేల్చితిని నిర్వంశంబు గావించి యి
గ్గి రగుల్గొల్పితి నీ ప్రశాంతహృదయక్షేత్రంబునన్ సోదరీ!

తే.గీ. స్వార్థపరుఁడను దుష్టకార్యార్థి నగుచుఁ
జేయరానన్ని యపకృతు ల్సేసినాను
సాధుసజ్జన హృదయము ల్బాధ పెట్టి
ఫలము వెలి వోక గైకొని తలరినాను.

తే.గీ. కలుషుఁడను దోడబుట్టువు కన్నవారి
వనపరాధులఁ జంపిన యధమవృత్తి
బాలఘాతకుఁడఁగిరాత బాలిశుఁడను
క్షమకుఁ బాత్రుఁడఁ గాని రాక్షసుఁడ నేను.

చ. అని వసుదేవుఁగాంచి యనఘా! మహనీయులు మీ మ్మకారణం
బునఁ దెగనాడి మీహృదయముల్ శ్రమపెట్టిన క్రూరకర్ముఁడన్
నను క్షమియింపుఁడీ! యని ప్రణామవిధు ల్వొనరించు కంసభూ
పుని వినయంబుల న్వినుచుఁ బోలునె? యీతనికిట్టి చందముల్.

తే.గీ. దక్షు నతివినయము ధూర్తలక్షణ మని
బుధులు పల్కుదు రవ్విధి పొడమెనేమొ!
కంసుఁడేడ? పశ్చాత్తాపకలన మేడ?
కఠినపాషాణము ద్రవింపఁగలిగినట్లు.

మ. ఇది దైవాజ్ఞయొ! లేక కైతవమొకో! యేమైనఁ గానిమ్ము త
ప్పుకు కాలోచితకృత్యము ల్సలుప సంభావ్యం బటం చెంచి స
మ్మోదమొప్పారఁగఁ గంసుగాంచి యనె నో భూపాల! నీయందుఁ ద
ప్పిద మేమీ? యనివాక్యమువ్విధి విడంబించెన్ ఫలం బిట్లు గాన్.

శా. ప్రాప్తాప్రాప్త ఫలాఫలంబులను గూర్పందీర్ప నెవ్వానికా
వ్యాప్తింజెందుటె కాని సర్వమును దైవాధీనమై భూపతీ!
యాప్తశ్రేణికిఁ జెందునీవు మము నన్యాయంబు గావింప నీ
సుప్తింగూడఁ దలంచెదే? విధి మము న్శోధించెఁగా నిట్టులన్.

మ. అని మోదార్చినఁ గంసుఁ డూరడిలి స్నేహం బేర్పడం దేవకిం
గని తల్లీ! యిటులేల యేడ్చెదవు? నీకష్టంబు లీడేరెడిన్
గనుమీ నన్ను దయార్ద్రచిత్తవగుచుం గంసుండ నీసోదరుం
డను ప్రార్థించుచునున్నవాఁడ నని యాడన్ దీనయై యామెయున్.

క. అన్నా! యెన్నాళ్ళకు నేఁ
గన్నారం గంటి పూర్వకంసనృపాలున్
విన్నా నన్నిప్రియంబుల
నున్నన్ మఱి చన్న నొకటె యుర్విన్నాకున్.

శా. నీపైఁగోపముచేత నే ననునుగానీ యేది యెట్లైననుం
నాపాపంబెకదా! ఫలించి విధిగా నానావిధారిష్టముల్
ప్రాపైకన్న కుమారుల న్మోసవె నిర్వంశంబు గావించె న
య్యో! పైకొమ్మలు కూలి మ్రోడువలె నే నున్నాను నిర్జీవనై.

క. జీవితశేషం బెటనో!
యేవనిలోనో! విరాగవృత్తి న దెట్లో
భావించి కడపి పిమ్మట
గైవల్యముఁ జెంద నిచ్ఛ కలిగెడు నాకున్.

తే.గీ. ఈప్రపంచసంబంధమ్ము లేల మాకు?
మంచియో చెడ్డయో యేదొ మించిపోయెఁ
బ్రాయమా తీరిపోయెను వార్ధకంబు
వచ్చె హరినామమే సుమీ వలయుఫలము.

చ. అనివిలపించు సోదరిని నాదట మీఱఁగఁగాంచి తేరు తె
మ్మని పనివిన్న భృత్యులు రయమ్మున నిల్ప శతాంగ మందు నొ
య్యన వసుదేవ దేవకుల నాదరభావముతోడ నిల్పి క్ర
న్ననఁ జెఱమాన్పి పూని పయన మ్మొనరించెను గంసుఁ డత్తఱిన్

చ. ఇది పరమేశ్వరాజ్ఞ యయి యిట్లు దనర్చెనుగాక గంసు నె
మ్మది త్రుటిలో ద్రవించుటలు మన్ననజేయుట లార్తి దీర్చుటల్
సదమల భావమొప్పుటలు సాధ్యమె? యశ్రుతపూర్వమంచునున్
హృదయములం దలంచి పయనించిరి దంపతు లార్తి దీఱఁగన్.

ఆ.వె. నెమలికంటినీరు నెనరునఁ దుడువంగ
గడఁగినాఁడు వేటకాఁడు నేడు
నల్లగుండు కఱఁగి వెల్లువయ్యె పాటె
నహహా! దైవచిత్ర మని తలంచి.

చ. రయమున దేరు దోలి మధురాపురివీధులఁ జొచ్చి యొప్పుగాఁ
బయనము జేయుచుండఁ గని పట్టణవాసులుఁ జేరవచ్చి ము
త్తియములఁ జల్లువారుఁ బ్రణుతించెడువారు నివాళు లిచ్చి ప్ర
త్యయములు చూపువారు గనులారఁ గనుంగొనువారు నైప్రజల్

సీ. బంగారుబొమ్మ దేవకితల్లి యిట్లయ్యె
నక్కటా! యని జాలి నందువారు
కుచ్చిళ్ళ నాఁడె కన్గొంటి మీమె నటంచు
ననుతాపమునఁ బ్రియ మాడువారు

పాడుచెఱను నెట్టిబాధపడెనో! యంచు
ననుతాపమునఁ బ్రియ మాడువారు
కన్న పాపలఁ బట్టి కంసుఁడు విదళింప
నె ట్లోర్చెనో!యని యేడ్చువారు

తే.గీ. నగుచు నానావిధంబుల నతివ లెల్ల
సహజ కరుణార్ద్ర భావముల్ సందడింపఁ
గంసు ననుకంప మివుల నక్కజము గొల్ప
వింతగాఁ జూచుచుండంగ వేడ్క గనుచు.

వ. చనిచని స్యందనంబు నిజసౌధముచెంగట నాపి కంసుఁ డొ
య్యనఁ గయిదండ లిచ్చుచు స్వయమ్ముగ దింపి గృహప్రవేశవ
దనరఁగఁ జేసి తొల్లిటి ముదంబును నెయ్యము సందడింప సాం
త్వనవచనమ్ములం బలికి వారి నవారిగ గారవించుచున్.

క. బావా! మీ స్వగృహముగా
భావించి వసింపుఁ డిందు వసతులెల్లన్
గావించెద నేమించెద
సేవకులన్ మీదునాజ్ఞఁ జేకొని నడువన్.

వ. అని వసుదేవదేవకుల నంచితరీతి బహూకరించి నె
మ్మనమున నూఱటం గని క్రమంబుగ వారల యాజ్ఞఁబొంది వీ
డ్కొని నిజమందిరంబునకు గొబ్బున నేఁగెను గంసరాజు వా
రనయము దైవశక్తిఁ గొనియాడుచుఁ గాలముఁ బుచ్చి రయ్యెడన్

ఆ.వె. పాముపడగనీడఁ బడియుండు భేకము
వోలె నెప్పు డేమి పొసఁగు ననుచు
సందియమ్ము నొంది సతియుం బతియుఁ గాల
మొక్కరీతిఁ గడపుచుండి రందు.

—* వ్రేపల్లెలోని వేడుకలు *—

తే.గీ. అచట వ్రేపల్లెలో వ్యసనార్త యైన
సతి యశోద కన్నులు విప్పి సంభ్రమమునఁ

బ్రక్కగా బాలుఁబొడఁగని భర్తతోడఁ
బలికె విస్మయభావ మగ్గలము కాఁగ.

మ. కలయో! నిక్కమొ! రమాపతి కటాక్షప్రాప్త సౌభాగ్యమో
యిలలో నశ్రుతపూర్వదివ్యవిభవం బీక్షించుచున్నాను గ
న్నులు జ్యోత్స్నాకళ లీనుచున్నయవి చిన్ముద్రాప్రసూనాంచితో
జ్జ్వల సౌరభ్యము లిచ్చుచున్న దహహా! జన్మంబు సాఫల్యమౌ.

వ. అని యా నందసుందరి విభ్రాంతితో,

క. మృతబాలిక పసరుజ్జీ
వితమైన విధమ్ము గోప విస్మితచిత్తం
బతుకుగొని కూర్మికూనను
గుతుకమ్మునఁ గాంచి కాంచి కోమలి యంతన్.

ఉ. భ్రాంతి యొకింత దీరి పసిపాపను జేతుల నెత్తి వింతపై
వింతలు నేఁడు గానఁబడు నీఁ డెవఁడీపసిబాలుఁ డెట్లు నా
యంతికమందుఁ జేర్పఁబడె నద్భుత మౌ నని యింతి తా మనః
కాంతునిఁ గాంచి ప్రశ్న లిడఁగా నతఁ డిట్లనె సమ్ముదమ్మునన్.

మ. తరుణీ! యీతఁ డనన్యలభ్యుఁడు శుభోదర్కుండు నందవ్రజాం
తరని రేజకుమార సూర్యుఁడు యశోదావత్సలుండై వసుం
ధర జన్మించెను దత్తపుత్రుఁడయి నీ తల్పంబునం జేరి నాఁ
డురుసంభావ్యుఁడు ప్రాణతుల్యముగ నుద్యోగించి పోషింపుమీ!

మ. అన! నుత్ఫుల్లమనఃప్రసూన యయి దివ్యానంద వీచీ నిమ
జ్జనసౌభాగ్యవిలాస కేళికల స్వచ్ఛందంబుగాఁ దేలుచున్
ఘనసుశ్యామశరీరు మోహన కళాకందర్ప సంకాశు నం
దను, విస్ఫారితనేత్ర యై కనె యశోదాదేవి సోత్కంఠ యై.

వ. కని ముదమందుచున్ దనివి గలక యారతులెత్తి చారులో
చనయుగళ ప్రదీపికల చాలనలోల విలాస వైఖరుల్
పనుపడఁ జేసి ప్రేమమయబాష్పజలమ్ములు లాలవోసి క్రొ
న్ననలగు లేతనవ్వులఁ బసర్చి కడున్ మదిలోనఁ బొంగుచున్.

క. పరిచారికలు యశోదన్
దాసి శుచిత్వమ్ము నెఱపిరన్ మఱియవలన్
తరుణీమణి యొక్కర్తుక
చిఱుపాపను లేపనెత్తి శృంగారముగాన్.

తే.గీ. బొడ్డు కోసియు లాలలు పోసి శుభ్ర
వసనమున నొడ ల్దుడిచి ధూపమ్ము వేసి
తల్లిప్రక్క నమర్చు పొత్తిళ్ళయందుఁ
బండఁబెట్టిరి కన్నులపండువుగను.

సీ. హరి నారాయణమూర్తి దేవహిత కార్యప్రాప్త రూపుండుగాఁ
బురిటింటన్ బసిపాపఁడై వెలయుచో మోదించి ప్రాగ్దేవి త
త్కరమందొప్పు నివాళిపళ్లెరములోఁ గర్పూర నీరాజన
స్థిరమై హారతు లిచ్చినట్లు లుదయించెన్ భానుఁడాదిక్కునన్.

తే. కంస మానసావృత ధైర్యకంచుకంబు
చించి చెండాడు మూర్తి జనించె ననుచు
దివిరి దివ్వ్యలెత్తిన మణిదీప మనఁగఁ
బొడుపుఁగొండపై బాలభానుఁడు రహించె.

చ. వివిధ శకుంత సంతతులు విశ్రుతగాన వినోదమాధురీ
వివశతఁ జొక్కి చొక్కి వినువీధిని మంగళతూర్య నాదముల్
చెవులకు విందుసేయు క్రియఁ జేయుచు నాడుచుఁ బాడుచుండె శ్రీ
ధవుఁడు యశోదపజ్జ వితతంబుగ బాలకుఁడై రహింపఁగన్.

ఆ.వె. చెప్ప నేమి శౌరి చిద్రూపుఁడమలుండు
విశ్వమయుఁడు కాన పృథివిఁదనర
క్షితిననంతకోటి జీవరాసుల హృద
యములు కప్పువిప్పి యాడఁదొడఁగె.

క. వ్రేపల్లెలోని జనములు
పాపను గను సంభ్రమమునఁ బరువిడి చని రా
గోపకుఁడు నందునింటికి
నేపని పాటలు దలంప రేక్రియ నేనిన్.

తే. మనయశోదమ్మ చిన్నారి తనయు నొకని
గన్నదఁట చూచివత్తము గాక యనుచు
గోపకామినులెల్లరు గుములుకూడి
నందు నిలుఁజేరఁ జనిరి సానందలగుచు.

చ. ఆకలిదప్పులన్ మఱచి రండఱుఁ జంబకలోహసామ్యమై
శ్రీకరునందు లగ్నమయి చేరిన చిత్తము లత్తమిల్ల నా
లోకము లేకమై నిలిచె లోలుప తొంచు నిమేష మీఁగి య
స్తోకమనీషలం దగిలి స్తోత్ర మొనర్చిరి శ్యామసుందరున్.

తే. గొల్లలము మూర్ఖుల మమాయికులము మేము
చల్లఁగాఁ బ్రోవ వచ్చితో నల్లనయ్య!
యుల్లములు పల్లవించె సూర్యోదయ మయి
మామనస్తామసములెల్ల మాసిపోయె.

ఉ. విజ్ఞులు కారు; కారణవివేకములేదు హరిప్రబోధ మం
దజ్ఞులు; వెఱ్ఱియూదపులనాహతచిత్తులు; భక్తియుక్తులై
యజ్ఞమయున్ మహామహితు నాశ్రితవత్సలు దేవదేవునిన్
బ్రాజ్ఞులువోలెఁ గొల్చి పలుభంగులఁబాడిరి కూడివేడుకన్

క. నందుఁడు బ్రహ్మానందముఁ
జెందుచు స్నానాదికములఁజేసి శుచిత్వం
బంది మహనీయ భూసుర
బృందమునుం బిలువనంపెఁ బ్రియ మెసలారన్.

తే. బ్రాహ్మణులు స్వస్తి పుణ్యాహవాచనములు
చదివి శాస్త్రీయవిహితమౌ జాతకర్మ
సలుపఁజేసిరి నందుఁడు సంతసించి
వివిధదానము లొనరించె విప్రతతికి.

తే. గొరిజలకు శృంగములకు బంగరుమలాము
వేసి, పసుపుఁగుంకుమలను బెట్టియున్న
పాడిమొదవులు క్రేపులతోడఁజేర్చి
విప్రులకు దాన మిడె నందవిభుఁడు వేలఁగ.

క. విలసిత మణిమయభూషణ
ములు నానావిధ దుకూలములు కానుకలుఁ
దిలశైలము లేడను వి
ప్రులకుం దానంబులిచ్చి పొందుగ నంతన్.

శా. ఈ యాభీర కుమారుఁ డూర్జిత యశోహేరాళుఁడై సంతత
ధ్యేయ ప్రాభవ దివ్య వైభవ సముద్దీప్త ప్రతాపాంచితా
ధ్యాయారంభుఁడు దుష్టశిక్షణ కళా దక్షుండునై పృథ్విపై
నాయుశ్శ్రీ విభవాభిరాముఁడయి నిత్యానందుఁడై వర్ధిలున్,

క. అని సద్బ్రాహ్మణులా వ్రజ
తనయుని దీవించి యుచితదానంబులచేఁ
దనిసి మహామోదంబునఁ
వినుతించిరి నందుపట్టి విశ్రుతగుణముల్.

క. సురదుందుభు లాకసమున
మొఱసెను కాహళలు మ్రోఁగె ముదమారఁగ న
ప్సరసలు పాడిరి యాడిరి
గరుడోరగ సిద్ధ సాధ్యగణములు వేడ్కన్.

తే. మందలో గోగణములు సానందకేళి
సలుపఁగాఁ జొచ్చె లేఁగలు సంభ్రమమునఁ
గ్రేళ్లుఱుక సాఁగెఁ బోతులు కెఱలి ఱంకె
లెసఁగఁ బ్రమదంబుతోడ వర్తించె నంత.

క: వ్రేపల్లెయందు నాఁడు మ
హా పర్వదినంబుగాఁగ యాదవులెల్లన్
శ్రీపతి భజనలు సేసిరి
తాపంబులు తొలఁగి చెలఁగి తన్మయులగుచున్.

సీ. గోమయ జలములఁగొని వాకిళులముందు
జల్లుగాఁ గలయంపి జల్లిచల్లి
పట్టెలుదీసి శుభ్రముగ లోగిళ్లను
నందంబు తనరార నలికియలికి

రంగారు శృంగార రంగవల్లులు వింత
వింతగా నందందుఁ బెట్టి పెట్టి
చివురుటాకుల విందుఁజేయు తోరణములు
ద్వారబంధములకు జారఁగట్టి

తే. పసుపు కుంకుమబొట్లును ద్వారములకు
నొప్పుగుప్పెడు విధమున నుంచి యుంచి
మంగళాంగులు నందు గృహాంగణమును
దీర్చిదిద్దిరి యందాలు దేరునట్లు.

తే. పదునొకండవ రోజున సుదతులెల్లఁ
జేరి బాలెంత సుస్నాతఁజేసి బాలు
నకుఁ దలంటి లాలలువోసి నాఁటిపనులు
జలిపి రానందమునఁ గులాచార విధుల.

క. నంద యశోదలు బ్రహ్మా
నందముఁ జెందుచు కుమారు నామకరణమున్
బొందుగ జేసిరి భూసుర
బృందము లాశీర్వదింపఁ గృష్ణుఁడటంచున్.

ఆ.వె. పెరుగుపాలు వెన్న విరివిగాఁ గొనివచ్చి
కానుకలిడి ప్రమోదకలితులగుచు
గోకులంబునందు గోపాలకులు ప్రీతి
విందు గొనిరి నాఁడు నందునింట.

చ. మరుని కటారులో యనెడు మంగళ విగ్రహలైన గోపికా
తరుణులలోన రమ్యమణిదామమునందలి కొల్కిపూసవై
పొరయు యశోద మృత్కలశమున్ భుజసీమ వహించి వారితో
వరయమునాతరంగిణికి వచ్చె జలమ్ములు దేరనొప్పుగన్.

ఆ.వె. పురుఁడు దీరునాఁడు తరుణులు జలపాత్ర
లెత్తి నీరు దెచ్చుటది సధర్మ
మనుచుఁ జేతు రల్లె యానాఁడు యమునా జ
లమ్ము దెచ్చి రబల లిమ్ము మీఱ.

ఉ. అంతట పల్లవీరమణు లా జల పాత్రలు దింపి పేరట
మ్మెంతయు సంతసమ్మున ముగించి కుమారకుఁ బూలతొట్టిలో
వింతగ నుంచి మించి కడు వేడుకఁ జొక్కుచు జోలపాట ల
త్యంతముదమ్మునం బలికి రమ్యకరాంక శశాంకమూర్తికిన్.

శా. జోజో, నందకులార్ణవామృతకరా! జోజో కృపాసాగరా!
జో, జో, నీలపయోదమోహన కళాస్తోకప్రభా భాసురా!
జో, జో, గోకులదేశశోభనకరా! జో, జో, యశోదాకుమా
రా! జో, జో; సుకుమార! మారసమ! నందానంద సంధాయకా!

క. లాలీ బంగరుబాలా!
లాలీ నవమోహనాంగ లాలి కుమారా!
లాలీ గోపీజన హృ
ల్లోలా! లీలావతార లోకాధారా!

మ. అనుచుం జోలలు వాడిపాడి సతులత్యానందలై దృష్టిదో
ష నివృత్త్యర్థము నెట్టినీళ్ళ తుడుపుల్ చక్కట్లు గావించి చ
ల్లి నివాళించియు బుజ్జగించునెడ లేలీహానతల్పంబుపై
వనజాక్షుండటు నిద్రవోయె సుఖియై బాలుండు దా నూయెలన్.

ఉ. బంగరుడోలయందు విరిపానుపుపై హరినీలరత్నమున్
హంగుగ నిల్పుచందమున నర్భకుఁడాడుచునుండ నంతయో
పొంగి యశోద తన్మయతఁబొందెడురీతి మృదూక్తులాడుచున్
మంగళహారతిచ్చిరి సుమంగలులందఱుఁజేరి కూరిమిన్.

క. పేరంటమునకు వచ్చిన
నారీమణులందఱకును నానావిధ సం
భారములును దాంబూలము
లారమణి యొసంగె మోదమారఁ బ్రియమునన్,

మ. పసుపుం గుంకుమలిచ్చి చందనము సంభావించి తాంబూలముల్
కుసుమవ్రాతము నానఁబ్రాలు ఫలముల్ గోధూమచూర్ణంబు లో
ప్పు సుగంధమ్ము లపూపముల్ ల్చలిమిడుల్ పూబోండ్లకర్పించి సం
తసమారన్ గయికోలు సేసెను యశోదాదేవి యుప్పొంగుచున్.

తే. అంత నర్ధాస్తమయమైన నర్భకునకు
బాలొసఁగి తలనంటియు లాలఁబోసి
తిలకముందిద్ది కాటుకదీర్చి తల్ప
మునఁ బరుండఁబెట్టె యశోద ముదముగదుర.

క. అల్లారుముద్దుగా నిటు
నల్లని కృష్ణయ్య నంగనామణి యెంతో
నుల్లాసమ్మునఁ బెంచెను
గొల్లపడుచులెల్లఁ దన్నుఁగూడి మెసలఁగన్

ఉ. బాలుఁడు శుక్లపక్ష హిమభానునిరీతిఁ బ్రవర్ధమానుఁడై
లీలల దేలియాడుఁ గుసిలించు హసించుఁ గుదించు నెన్నొ చం
దాలుగఁ గాళ్లుచేతులు గదల్చును; ముద్దులుమూటగట్టు ద
న్నా లలితాంగులెల్లఁగని యద్భుతమోదరసాబ్ధిఁ దేలఁగన్.

మ. అదియేనాఁటి ఋణానుబంధమగునో యానాఁడు వ్రేపల్లెలో
యదువంశోద్భవులెల్ల బాలకుని నిత్యంబున్ బొడంగాంచకే
ముదితుల్ కారు; కుమారవీక్షణముఁ బ్రాముఖ్యంబుగాఁ జేతు
య్యది దైనందినచర్యయయ్యె; హరిమహాత్మ్యంబు సాహిత్యమై.

ఆ. చన్నుగుడుపువారు జలకమాడించు వా
రాడువారు ముద్దులాడువారు
పలుకరించువారుఁ బరిచర్యలొనరించు
వారు నైరి గోపవనితలెల్ల.

క. అందఱి హృదయమ్ముల నా
నందము దళుకొత్తి కనుల నమృతరసమ్మున్
జింది వ్రజాంగనచేతుల
కందుకమైవెలసె శౌరి కన్నయవేడ్కన్,

—* పూతనాసంహారము *—

వ. అట మధురాపురమ్మున దురాత్ముఁడు కంసుఁడు యోగమాయా ప్ర
స్ఫుట వచనమ్ములందలచి పూతనరక్కసి బిల్వనంపి యొ

చ్చుట హరిపుట్టినో యతనిజాడ లెఱింగి వధింపఁజూడఁగా
బటుతరమైన యాజ్ఞలిడి పంపె నిలింపులు సంచలింపఁగన్,

తే. ప్రమద దైతేయ భామిని భాగ్యమనుచుఁ
కంస రాజేంద్రు నానతిఁ గని రయమునఁ
గామరూపిణి మానవ కాంతవోలె
బాలకుల పాలి మారియై బయలుదేరె.

చ. చని చని దేశ దేశములఁ జక్కని బాలురఁ బట్టి యెట్టులో
హాననముఁజేసి చేసి తమియారక యంతట వత్సనాటికిం
జని యట నందబాలకు ప్రశస్త మహత్త్వము నాలకించి వా
నిని హరిఁగాఁ దలంచి కడు నేర్పున నుక్కడఁగింప నెంచియున్.

సీ. ముఖపద్మమందు గుమ్మున మూఁగి నెఱికురుల్
మధుప విక్రీడల మలయుచుండ
జెక్కుటద్దములలోఁ జిరునవ్వుల వెలుంగు
లింపుమీఱఁగఁ జెల్వమినుమడింప
బసిఁడిమైఁ దీవపైఁ గుసుమ గుచ్ఛములట్లు
స్తనమంజరులు కేళిఁజలుపుచుండ
మదనాయిత విలాసమాధురీ గరిమతో
నధరబింబము కామ మదివెలార్ప

తే. నూత్న యౌవనశోభ నూనూఁగులతిక
నతుకు గోము విధాన సమ్మతిదనర్ప
మదన జగదేక పూజ్య సామ్రాజ్యలక్ష్మి
యన నిశాటి నరవధూటియై రహించె.

సీ. కురులు నున్నగదువ్వి గోరించి సారించి
వాలుజడన్ జతవాలు సేసి
హొయలుగా దిగజారి బయలుగాఁ గన్పించు
విఱిజాజి పూదండ తురిమి వేసి
మోమునఁ గస్తూరిబొట్టుఁ జక్కగదిద్ది
కనులఁగాటుక నీటుగా నమర్చి

జాళువాసరిగంచు చలువపావడ గట్టి
మైజారు పయ్యెద మలుపు ద్రిప్పి
తే. గుట్టు జోకొట్టు రవికలో తట్టు దొడిగి
యగరు జవ్వాది గంధములలంది మేనఁ
దారహార విభూషణ తతి ధరించి
యింతి మరుదంతి రతనాలబంతి యయ్యె.

ఉ. పయ్యెదకొంగులో నణఁగుబంతులొ? మన్మథశాస్త్రపారముల్
వెయ్యివిధాల నూల్కొలుపు విస్తృతమౌ గిలిగింతలో కడున్
నెయ్యముగూర్చు దొంతులని నిచ్చలు శిల్పకళా చమత్కృతిన్
వియ్యములందు బంతులన వేడుక గూర్చుఁ గుచంబు లింతికిన్.

క. ఉబ్బెత్తు గుబ్బలంగని
తబ్బిబ్బయి పాలుద్రావు తమకముతోడన్
బబ్బముగాఁ బసిపాపలు
గొబ్బున దూకెడు విధానఁ గుచములఁ బెంచెన్.

చ. చనుమొనలందు దుర్విషముఁ జక్కఁగఁ జిక్కని పూతఁబూసి నా
సన గమనింపరానటులఁ జందనమున్ బయిదిద్ది కంచుకం
బును ధరియించి పయ్యెదను బొందుగఁ బైసవరించి బాలుసన్
జనుగుడిపింపనెంచి కడుసంభ్రమముం దులకించి వింతగన్.

ఉ. ఆతత కామఖేల లురియాడగఁ బయ్యెదకొంగు జారఁగా
భీత దృగంచలమ్ము లగపింపగఁ గాముక చిత్తవృత్తముల్
పాతరలాడ మత్తకలభ ప్రతిమాన విశేషయానయై
పూతన రాజవీథిఁ బడిపోయెను నందగృహమ్ముఁ జేరఁగన్.

ఉ. కాతరలౌచు గోపికలు కన్గొని యజ్జగదేక సుందరిన్
జేతము లెందుకో చెదరి చివ్వలు రవ్వలుఁ బెట్టుచుండఁగా
నీ తరుణీలలామ యెవరిచ్చట కెచ్చటి నుండి వచ్చె? నే
గోతులు దీయునో? యనుచుఁ గొందల మంది రకారణంబుగన్.

తే. కారణములేని కార్యము లెక్కలుగఁ బోవు
సర్వమయుఁడగు విశ్వేశుచ్ఛాయయైన

బుద్ధి భావిఫలాఫలమ్ములను దెలిసి
మాయ తెఱఁగప్పి తెలియని మబ్బుఁబూయు.

క. వెఱబొమ్మలట్లు వల్లవ
తరుణులు నిశ్చేష్టలగుచుఁ దఱితీపుల సుం
దరిఁగాంచి పలుకకుండిరి
వెరపుడిగి యశోద దాని వివరములరయన్

ఉ. ఎవ్వరిదానవీవు? పను లెవ్వరితో నిట? నేలవచ్చినా?
వవ్వ! యటన్న మాటవిని, యాసుర యించుకరిచ్చనొంది నే
నెవ్వతనైన నేమి? పనియేదో తలంచి హతాశనైతి; మీ
రివ్విధి గౌరవింతురని యోచనటంచు వచించి లజ్జిలెన్.

ఉ. అంత యశోద భామినుల నందఱ దవ్వులఁబిల్చి నూతనా
గంతుకలన్ సగౌరవముగాఁ బరికించుట లెస్స యన్న న
క్కాంతలు చింతమాని మృదుకంబళముం గొనివచ్చి వేసి ర
య్యంతి సుఖోపవిష్టయయి యెంతయు సంతసమందినట్లుగాన్.

తే. అతిథి మర్యాద లొనరించి యాదరించి
యుచితరీతిని బ్రశ్నించి రువిద లెల్లఁ
జిఱునగవు ముద్దుమోముపైఁ జిందులాడ
బాలఘాతకి వారితోఁ బలికె నిటుల.

ఉ. నేనొక యాదవాంగననె నీ కొమరుండు త్రిలోకమోహనుం
డౌనను వార్త వింటి విని యర్భకునందలి ప్రేమచేత నెం
తో నవనీతచిత్తనయి యొయ్యనవచ్చితిఁ జూచిపోవ నో
చాన! వరాలమూటగని చయ్యనఁబోయెద బాలుఁ దెమ్మిటన్.

మ. అదియేమో? చెవిసోకి సోకకయె మాయాప్రేమ యుప్పొంగుచున్
హృదయస్థంబయి యెన్నఁడెన్నఁడని యావేగంబుగల్పించె నం
గద దీరన్ దిలకింపవచ్చితిని నీ గర్భప్రసూనంబు నో
ముదితా! బాలునిఁదెమ్ము చూచెదను సమ్మోదమ్ము చెన్నారఁగన్

చ. అనవిని యయ్యశోద ముదమందుచుఁ గన్నకుమారుఁ జూడఁగాఁ
బనిగొని యింతదవ్వులకు వచ్చినభామిని వాంఛదీర్చుటల్

తన విధియంచు నెంచి వనితాసమాజ ప్రణయప్రకీర్ణయై
పనిచెను డోలలోని తనబాలకుఁ దెమ్మని యొక్కకామినిన్.

చ. ముదమునఁ బోయి పాపకనుమూసిన ముచ్చవిఁ జూచి చేతులో
ప్పిదముగ ద్రిప్పుచున్ బెదవివిచ్చుచు నుచ్చరుగొట్టుచున్ గరం
బుదుటునఁ దేలిపైచె సతియొప్పుగ భామినిఁ గాంచి యేమనన్
నిదురమునింగెఁ బాప యని నెక్కొనుముక్కువ పిక్కటిల్లఁగన్.

ఉ. ఆపసిపాప లేచునటు కచ్చుగ ముచ్చటలాడుచుండి ర
గ్గోపిక లంతలో నిసువుగోల వినంబడగా యశోద శై
లాపగవోలె శీఘ్రముగ నచ్చటకుం బరుగెత్తి డోలలోఁ
బాపని లేపి ముద్దులిడి భవ్యముదంబున స్తన్యమీయుచోన్.

ఉ. బాలుఁడు పాలు ద్రావఁ డొకపట్టున నిల్వఁడుఁ బోరువెట్టుచున్
గోలలు లాలన ల్వినఁడు జోత్రిలి యుల్కిపడున్ యశోద యే
లీలను బుజ్జగింపఁ గుసిలింపులు మానఁడు భామ లెల్ల గ
గ్గోలుగఁ జేరి చేతనగు కోపులఁ దాపముఁ బాపఁ జూచుచున్.

చ. ఒకత యురంబునం దునిచి యుయ్యెలనూపు భుజాననెత్తి యొ
కొకరిత బుజ్జగించును మఱొక్కత జోలలుపాడుచుండు వే
ఱొకరిత బూచివచ్చెనని యొత్తుగఁ బల్కుచు నూరడించు నే
తకవిక లెట్లు జేసినను దాపము మానఁడు బాలుఁడత్తఱిన్.

సీ. చక్కని నాబాబు జడుసుకొన్నాఁడమ్మ
యని విభూతి ముఖాన నలఁదు నొకతె
కనకంపుఁ బళ్లెరమున వసంతము గల్పి
త్రిప్పి యుమిసి దృష్టి దీయు నొకతె
కన్నయ్య నెవ్వరో కనులలో బెట్టుకు
న్నారని దిగదీయఁ గోరు నొకతె
చిన్ననాతండ్రికి శ్రీరామరక్షా య
టంచుఁ దాయెత్తు కీలించు నొకతె

తే.గీ. ముడుపుగట్టి దేవతలకు మ్రొక్కు నొకతె
వేయి విధముల జోతలుఁ జేయు నొకతె

యెన్ని చేసిన బాలకుఁ డేడ్పు మానఁ
డొక్కఁడేసోరు చేతుల నుండఁబోఁడు.

తే. ఏమియుం దోఁపక యశోద యేకతమున
నొక్కచోఁ జదికలఁబడి యుత్సవములు
గ్రామదేవతలకు జాతరలు నొనర్ప
ముడుపులం గట్టి మ్రొక్కులు మ్రొక్కొనియె;

ఆ.వె. నోరువాయిలేక పోరువెట్టు నిసుంగు
తెవులు దెలియలేక యువిదలెల్లఁ
జేతనైన పనులు సేసి చేయించిరి
ఫలముగనక దుఃఖ మలముకొనియె.

క. అంత కంతకుఁ బోరెక్కువైన నింకఁ
జేయునదిలేక చేఁజేతఁ జిన్నవాని
నెత్తి పూతనచేనుంచి; రెలమిగదుర
శాంతిగని రా దిగంబర స్వామివారు.

మ. ఇది నాపుణ్యము; మీరలిందఱొకలై యెన్నో ప్రయత్నింపఁగా
నదటుం దీఱని బాలనాయకుఁడు తానైవచ్చి నాచేతులం
దొదిగెన్ ధన్యను; వీనిఁగన్గొను మహాభాగ్యంబు ప్రాప్తించె;న
హ్హృదయా వేదన తీరిపోయెనని యెంతే యుబ్బ తబ్బిబ్బుగన్.

ఉ. పూతన బాలు నెత్తుకొని బుగ్గలు దట్టుచు వింతవింతలౌ
రీతులుఁ జేయుచున్ బలుకరించుచు నూఁకొని యాకలించుచున్
జేతము వచ్చినట్లు దమిఁజెందుచు ముద్దులు పెట్టి పెట్టి సం
గీతము జేసి చేసి గిలిగింతలఁ బెట్టుచు రట్టు పుచ్చుచున్.

ఉ. టక్కు టమార విద్యల బడాయి హడావుడి బాలుఁడమ్మ! వీఁ
డెక్కడ నుండి వచ్చెనొకో యిన్నిటి నెన్నడు నేర్చెనౌర! యీ
చక్కని చుక్క వెన్నెలలసామి జయంతుడు వీనిఁగాంచఁగా
నిక్కముగా యశోద మహానీయ తపం బొనరించె నంచునున్.

తే. పొగడి బాలకు ముద్దుగా బుజ్జగింప
వాఁడు కేరింత గొట్టుచు నాడఁదొడఁగె
నట్టిచందమ్ము గని ప్రేఁత లచ్చెఱువున
నెంతవాఁడమ్మ నీకొడు కిట్టిఁ డయ్యె.

తే. ముక్కుమొగ మెఱుఁగని యొక్క ముదిత యొడిని
నాడుచున్నాఁడు వీఁడెంతవాఁడొ తల్లి!
క్రొత్త యొకవింత ప్రాఁతలు ఱోత లనెడు
సామ్య మీపాపయందున సార్థకమగు.

ఉ. ఎక్కడిపిల్లఁడే యితని నెంతగ లాలన సేయుచున్న మా
ప్రక్కకు రాఁడు; క్రొత్త సతిపైఁబడి మాదెస జూడఁడేమె యే
మక్కువదీర్చెనో మరులు మందులు పెట్టెనొ తేనె లిచ్చెనో
యక్కట! యంచు నయ్యువతు లబ్బుర మందుచు నుండిరెల్లరున్.

ఉ. ఐనను జూడఁగావలయు నాతఁడు వచ్చురొ రాఁడొ యంచునున్
జానయొకర్తు చేతులను జాపిన బాలుఁడు మారుమోముగాఁ
బూని యొకరు తీసికొనఁబోయిన భోరున నేడ్చె; నంతఁ జే
యూని యశోద రమ్మన నుహూఁ! యని ప్రక్కనుఁ జూచె బాలుఁడున్

క. నాతండ్రి యింక రారా!
నీ తల్లినిగాన? పాలు నీకిచ్చెదరా!
చేతము నిలువదు రా రా!
నాతపము ఫలంబ యనుచు నందుని సతియున్.

క. పిలిచినఁ బలుకఁడు బాలుఁడు
కిల కిలమని నవ్వి ముఖము క్రిందికి దిగుచున్
మెలఁతలు సూటిగ మాటలు
పలుక యశోదమ్మకించవడి యిట్లనియెన్.

ఆ.వె. పిన్నవాఁడు తెలియకున్నాఁడు వీనిని
యబ్బురించుకొనకుఁ డమ్మలార!
దృష్టి తగులునేమొ తీయనిమాటలఁ
జేరఁ బిలువుఁ డతఁడె చేరవచ్చు.

వ. అని విని గోపసతులం దిలకించి

మ. ఘనుఁ డీపాపఁడు నాయదృష్టమున నే కాఁబోలు నిట్లయ్యె; నో
వనితా రత్నములార! యూరడిలి నావాత్సల్యముం దీర నిం;
డ నిమేషంబును మీర లొందెడిది కాదా? నేఁడు నా వంతగున్
మన స్త్రీజాతికి నింతకన్న సుఖ సామ్రాజ్యంబు వేఱున్నదే?

క. అని పూతన వాక్రుచ్చుచు
ఘనముదమున బాలునెత్తి కౌఁగిట నదిమెన్
దనపని తీరెడు సమయముఁ
బను పడెనని మురిసిపోవు భావముతోడన్.

ఉ. అంత యశోద బాలుఁ దురియాడుచుఁ జన్నికరంబులెత్తి య
య్యింతి కుచాగ్రసీమ నెలయించి కడున్ గుసిలించి పయ్యెదన్
వింతగ జాఁరగాఁ దిగిచి వేసట బాసటఁజేసి ముద్దుగా
రంతులు మంతనమ్ములు బరాబరిఁ జేసినఁ జూచి కాంతలున్.

క. ఆఁకొనియున్నాఁడమ్మా!
చేకొని పాలిమ్ము; చాలసేపగుఁ దాళం
డీ కొమరుఁడు నేఁడంతయు
నీకొడుకయి పోయె మఱచె నిక్కముగ మమున్.

వ. అని పలుకుటయు

క. పూతన యమ్మాటలు విని
చేతోముద మంది సిగ్గుఁ జెందినరీతిన్
బ్రీతి గని మూతిఁద్రిప్పుచు
"నా తరమా సిగ్గుకాద నాతుల కన్నన్.

ఉ. సిగ్గట! సిగ్గు, బొగ్గు; నది చిన్నపు డెప్పుడో పోయెఁ బూరుషుఁ
దగగ జేరునాడె యది దాఁటుకొనంజనుఁ గాని నాఁటికీ
సిగ్గరి పుత్రునెట్లు గను స్త్రీ సముదాయమునందె యింతగా
సిగ్గిలు పిల్లయెట్లు పతిఁ జేరెనో, బిడ్డల నెట్లు కాంచునో?

ఉ. స్త్రీలమె మేము; మాయెదుటఁ జన్నరి కూనకు స్తన్యమిచ్చు చో
నేలవలేశముం బరువు హీనతఁ జెందునె సిగ్గు పోదులే;

బాల, విరాళి మాని, పసి పాపకు స్తన్యమొసంగు; మట్లు కై
కోలయి పోవుచోఁ బరువుఁ గూర్తుములే కొనివచ్చి యంచునున్.

వ. ఉల్లసంబాడు వ్రేతలఁ గాంచి

క. అమ్మా! మీరేమన్నను
సమ్మతిగొని నిందజెకుర స్తన్యము లీయన్
మ మ్మొక గడియం దునిచిన
గుమ్మగఁ బా లిత్తు ననుచుఁ గుటిల వచించెన్.

శా. పోనీలెమ్మని దాని వాక్యముల నామోదించి, ప్రత్యేకమా
స్థానం బొక్కటి చూప నప్పుడఁది, యిష్టప్రాప్తి చేకూఱు ది
వ్యాన్యందం బది చేరువయ్యె నని యొయ్యారంబుగా లేచి, య
క్కూనం జంకను బెట్టి చేరుకొనియెం గోణంబునం దొంటిగన్.

చ. అది తొలిఘట్టమా దితిసుతాళి వధింప నటంచు శౌరి నె
మ్మదిఁ దలపోసి చిత్రగతి మానినిపైఁ గడుఁ గూర్మిదోఁపఁగా
నోదిగి హసించుచుం బొదలు చుండెను; గారణమెంచలేక య
మ్మనితలు దాఱుమాఱగుచు మోహనకృష్ణునిఁ గాంత్రు దీనలై.

చ. చని యట భద్రపీఠమున సంతసమార సుఖోపవిష్టయై
తన మృదుకంచుకంబు కడుఁదాలిమితో వెడలించి పిల్లవా
నినిఁ దగురీతి దాల్చి గమనించి కుచంబును నోటనుంచె నొ
య్యన బసివాఁడునుం గుడువ నాతురుఁడై తమకంబు మీఱఁగన్.

చ. పొదుగును గ్రుమ్మి గ్రుమ్మి పసుపోతము క్షీరము లాను రీతిగా
ముదిత యురమ్ము గ్రుచ్చి నటు మూతిగదల్చి చెలంగి పాలు స
మ్మదమునఁ ద్రావుచుండ, నది మ్రుచ్చయ కన్గొని చావఁడేమి? నే
నదికిన దుర్విషంబు వృథ యైన దటంచు వితాకుఁ జెందుచున్.

చ. అది విడిపించి బాలుని ముఖాంతరమందు ద్వితీయముంచినన్
మొదటికిఁ గన్న నెక్కువ ప్రమోదముగాఁ జవిఁ జూడసాఁగె; న
మ్మదవతి తీవ్రమై యెగయు మంటలు దాళక తీవ్రబాధకున్
బెదఱుచు బాలుపట్టు విడిపింపఁ దలంచి కలంచె మానినిన్.

ఉ. బాలుఁడు పట్టువీడఁ దనపాయముగాఁ జను నోటఁ బెట్టి తాఁ
పీలుచు రక్తమాంసములు, బిత్తఱిచూపుల మత్తభూతమున్
గాలమునందుఁ జేపవలె గన్నములో నొక దొంగరీతిగా
గోలను సాహసింప దుసికోఁతలచేఁతకు నోర్వదెట్లునున్.

ఉ. పీలిచి పీల్చి రక్కసిని పిప్పినిఁ జేయ గుటుక్కుటుక్కునం
గ్రోలెను జాలముం గొలిపెఁ గొంటు కుమారుఁడు; వానిబాధ
దాళఁగ లేక క్రిందఁబడి తన్నుకొనన్ మొదలయ్యె నద్ది యే
గోలయుఁ జేయఁ జాల్పడను గొంతును బింకముఁ జెంది యుండెడు.

ఉ. గాటపురీతి నొక్కపరి గ్రుక్కన గ్రుక్కెడు వేడిరక్తమున్
నోట దొఱఁగఁగా నుమిసి నొచ్చుచు బాలుఁడు తొందరించుచు
బోటుకుఁ దాళలేక యది బొబ్బలు పెట్టుచు వ్రాలెఁ బృథ్విపైఁ
గాటుక కొండవోలె దిగఁ గారెడు రక్తము కాల్వ గట్టఁగన్.

ఉ. దిక్కులు పిక్కటిల్లినఁ బ్రతిధ్వనులీనెడు బొబ్బలంతలన్
రక్కసి పెట్టఁగా విని కరమ్ము భరమ్మన ముద్దుగుమ్మలా
పొక్కిలిబిడ్డ యున్న దెస వోయిరి; కాంచిరి ఘోరదృశ్యమున్
వెక్కసమైన భీతి గని బిట్టు వడంకెద రందఱొక్కటన్.

క. ముసిముసి నగవుల వదనము
నసిగాఁ గళ లీన దాని స్తనమధ్యమునన్
గసిగందక జోగాడెడు
పసికందును గాంచి రెల్ల భామలు ప్రీతిన్.

ఉ. కాటుకకొండపై జలదఖండము వ్రాలినలీలఁ బుట్టపైఁ
గోటరమందు నాగశిశుకోమల లాస్యములీలఁ గోటపై
నాఁట విచాలితంబయిన నవ్యపతాక విధాన దుష్టయా
బోటి నిశాటివక్షమునఁ బొందుగ నాడెడు బాలుఁ డుద్ధతిన్.

తే. గుములు గుములౌచు నటు గొల్లకొమరులెల్లఁ
బరుగు పరుగున వచ్చిరి బాలుఁ జేరఁ
బొరసి పొరసి పాపిష్ఠ యాసురవధూటిఁ
గాంచి కాంచి విభీతులై కలవరపడి.

తే. చయ్యన యశోద హస్తముల్సాచి కొమరు
మెల్లగానెత్తుకొని తనువెల్ల వణఁకి
పోవఁ బరువెత్తె నావలి చావడికిని
జేరి తత్తఱ పాటెంత దీఱెనిల చె.

ఆ. వె. వజ్రభిన్నమైన వసుమతీ ధరమట్లు
హరి విదళితమైన హస్తిపోలెఁ
గృష్ణుచేత నసువులీగిన పూతన
కానిపించె గోపకామినులకు.

—* శకటాసురవధ *—

శా. లీలాబాలకమూర్తి వెన్నుఁ డిటు లోలిన్ జిత్రచారిత్రుఁడై
వ్రేలన్ వ్రేతల నద్భుతప్రమదవార్ధిం దేల్చుచుండంగ దు
శ్శీలాధిష్ఠితులైన దానవులు లక్ష్మీనాథు సాధింపఁగా
నాలోచించి భయార్తుఁ గంసుఁ గని ధైర్యంబుం బ్రబోధించుచున్

చ. హరి నినుఁ జంప వచ్చు నని యంత భయంపడె దేల? భూప!యా
హరి గిరి లెక్క-యే?ముదల యైన రయమ్మున మంద కేఁగి య
చ్చెరువుగ మాయఁ బన్ని హతుఁ జేయకయుందుమె?యింకమీఁదనె
త్తటి నిటు ధాత్రిఁ బుట్టఁ డలదయ్యము మాపసఁ జూడనేర్చెనన్.

ఉ. నీవు ప్రజావాదము జనించునో?కో!యని సంశయంబుతో
నీవిధిఁ దత్తఱింతువు సుమీ!పసివాని వధింపవచ్చుచో
నావల గోట మీటుపని కక్క-ట!గొడ్డలి గావలెన్ ధరి
త్రీవర!యట్టులైనను ధృతిన్ జయమే యగు నాఁగఁ జెలునే!

తే. అబల పూతన నిహత యైనంతమాత్ర
బాలకుఁ డవధ్యుఁ డని నీవు భ్రాంతిపడెదు
సురలకు నజయ్యులము మేము చొచ్చుపనికి
నంతరాయము గలుగునే యవనినాధ.

క. అన విని కంసుఁడు మోహం
బున వల్లె యనెన్ సురారిముఖ్యుం డొకఁ డీ

పని కేను మున్న చనువాఁ
డను విందురుగాక నాపటాటోప మెదో!

తే. అని తనదు మిత్రులకుఁ జెప్పియప్పుడవోయొ
నొక్కరుండును వ్రేపల్లెదిక్కు గాఁగఁ
దనకు మృత్యుభయంబు తప్పినది గాఁద
లంచి కంసుఁడు మిప్పులఁ జెలంగె నంత.

శా. అంతన్ లోకవిమోహనుండు హరి సర్వానందసంధాయి యై
ఏం దౌమాటల ముద్దుఁజేతల విడంబింపంగ గోపాంగనా
సందోహ మ్మనిశమ్ము తల్లలితచేష్టామోదిత మ్మై తన
ర్చెం దాత్పర్య మ దెల్ల మెల్ల మఱపించెన్ బాహ్యలోకస్థితిన్.

సీ. కిసలయప్రాయ మౌ పసికుసిలింపుల
పసదనం బెసలార నసము నించి
కాల్సేతు లొప్పుగాఁ గదలించి మురిపించి
చిరునవ్వు లొలికించి మరులు వంచి
ఊఁకొని హృదయము లుయ్యెల లూగించి
కిదుకుచు ముద్దులపదును బెంచి
యొదిగిలఁబడి చేయి నాతి కిలారించి
తలమునకప్రేమ దొంతఱలు నించి

తే. వల్లవీ హృత్సరోజము పరిమళింప
ముద్దుముద్దుగ నాడుచు ముదము నింపఁ
గన్గొని యశోద తమిదీఱఁ గౌఁగిలించి
బోరగిలఁబడి యాడెడు ముద్దులయ్య.

గీ. నిన్న మొన్ననె పూతనబన్న మొదవ
దాని మఱపింప గాఁబోలుఁ దండ్రి నేఁడు
బోర్లపడు ముద్దుముచ్చటల్ బుచ్చివాఁడు
పండువు నొనర్చు కొందము రం డటంచు.

సీ. సంపెఁగనూనెతో సొంపుగా దల నంటిఁ
కమ్మపన్నీట స్నానమ్ముఁ జలిపి

ధౌతవస్త్రమ్మునఁ దడి యొత్తి ఘుమఘుమ
గంధమ్ము నంగరాగమ్ము నలఁది
కస్తూరికాతిలకము ముఖమ్మున దిద్ది
కనులఁ గాటుక నొప్పుగా నమర్చి
పులిగోళ్లు 'హారముల్' పుష్పదామంబులు
నందముగాఁ గంఠమందు వేసి

తే. కాళ్లఁ జిఱుగజ్జె లందెలు గట్టి మొలకు
గంటలమరించి చేతులఁ గంకణములు
పెట్టి కుబుసము దొడిగి మేల్పట్టుటోపి
నెత్తిపై నుంచి కైసేసె నెలఁత బాలు.

గీ. భద్ర భర్మాసనముపైని బాలు నునిచి
బ్రాహ్మణులు దీవన లొసంగ వాద్యవితతి
మ్రోయ వనితలు హారతు లీయఁ జెలఁగి
పేరఁటము యశోదమ్మ సొంపారఁ జేసె.

ఉ. బాలకుఁ డావులించుటలు భామిని కాంచి విలోలచిత్తయై
జోలలు పాడి వక్షమున సొంపుగ నుయ్యెల లూపి శ్రీరమా
పాలకు నిద్రపుచ్చి యొకబండికి చాపున బాలుకోసమై
స్త్రీ లొనరించు సెజ్జపయిఁ జెల్వుగ బాలుఁ బరుండఁబెట్టియున్

గీ. పసుపుగుంకుమలు ఫలమ్ము లొసఁగి మఱియు
నగరు గంధము దివ్యమాల్యాంబరములు
భూషణమ్ములు ముత్తైదువులకుఁ బంచి
బ్రాహ్మణులకు దానాదులఁ బరఁగ నిచ్చి.

ఉ. కోరిక లూర నప్పుడఁతి కోరినవారికిఁ గోరినట్లుగా
భూరివిరాళముల్ వివిధభూషణము లమరించి యోగ్యమా
తీరున విందుపంక్తులను దీరిచి వడ్డన తాను జేయుచున్
గూరిమితోడ నుండి తనకూనఁ దలంప దొకింత యంతటన్.

గీ. అంతలో నట కేతెంచినట్టి యసుర
శౌరిపానుపుకడ నున్న శకటమందుఁ

జేరి దొఱలుచుఁ దనుఁ జంపఁ బాఱి వచ్చు
బెఱఁగి బాలుఁడు కా లెత్తి యెగసి తన్నె.

క. గిరగిరఁ దిరుగుచు శకటము
సరిగా వినువీధి కెగిరి ఛకచక మను న
య్యిరుసునఁ బొరసిన చక్రము
లురియాడుచుఁ దొలఁగి పోయి యొఱఁగెన్ ధరకున్.

సీ. ముక్క చెక్కలై తురుముగా నొగులునండి
చెదరఁగా గిందఁ బడె బండిచెక్క లెల్ల
నొక్క టొక టొక్కయంగమై యుర్విపైని
• వికృతరాక్షసరూపము వెలసె నంత.

క. కులిశాహతి ధర నొఱఁగిన
కులశైలమువోలె నేలఁ గూలినదనుజున్
బలవత్తరదేహునిఁ గని
విలపించుచు బాలు వెదక వెడలిరి చెలువల్.

సీ. చెక్కు చెదఱక ప్రక్కపైఁ జిన్ని తండ్రి
కమ్మఁగా నిద్ర పోవుటఁ గనులఁ గాంచి
యుల్లములు పల్లవింప నీలోత్పలాక్షు
లెత్తి ముద్దిడి సంతోష మెసక మెసఁగ.

ఉ. ఎన్న గరానిచిత్ర మిది యెన్నఁడు విన్నది కాదు; గన్నులన్
గన్నది కాదు బాపురె యొకానొకయంజన పర్వతంబు నా
నున్నకిరాతుఁ డేడ యగ మూఁడని యీపసిపాపఁ డేడ? యీ
కన్నయ తన్నెనంట గిరికంధరుఁ డీల్గెడినంట! యద్దిరా!

ఉ. ఇందఱ ముంటి మిందు మన కెవ్వరికిం గనరాక యీతఁ డే
సందున దూరె? నింత తెగఁజూచినకాయము నేడదాఁచె నే
చందమునన్ రథానఁ బడి చక్రములో నణఁగారె? నెట్టు లీ
కందు వధించెఁ? గట్టుకథగా వినుపించు ని దేమిచోద్యమో!

సీ. కన్నులుఁ దెఱవని చిన్నారి పసికూన
కఱకురక్కసు నెట్లు కాలఁ దన్నెఁ?
దన్నెఁబో మెత్తనితాపుకోపులు గాక
యింతటి పెనుఘూర్ణ యెట్లు తగిలెఁ
దగిలెనో కొండంతతనువుపై నది యెంత
యబ్ధింగో గాకిరె ట్లంత గాక
య ట్లైన నీ ప్రళయాంతకు పెనుకాయ
మిన్ని ముక్కలు చెక్క లెట్లు లయ్యె
తే. నయ్యు వినువీధి కేకీతి నట్లు లుఱుక
యెగిరె ధరఁగూల్చె నారార యిది యపూర్వ
మశ్రుతము పిన్నవాని కృత్యంబు కాద;
యేవో గూఢరహస్యము లిందుఁ గలవు.

క. అని పరిపరివిధముల న
వ్వనజాక్షులుఁ బురుషు లదటుఁ బడుచున్నంతన్
గని నందుఁడు వారించుచు
ననె మృదుమధురోక్తు లిట్లు లమృతము లొలుకన్.

చ. ఇది యొక దైవమాయ మన మిందఱ మేల? మ ఱెంద ఱెందఱై
నఁ దెలియరాని గోప్యవిధి నందకులాభరణంబు దక్క స
మ్ముదమగుఁ గాదె యెల్లరము ముఖ్యముగాఁ దలపోయుచుండు మ
య్యది నెఱవేఱిపోయె నిఁక నౌ నని కా దని వాద మేల నాన్.

తే. అన్ని సంబరములు మాని యర్భకునకు
దిగదుడుపు లెన్నియో చేసి దేవతలకు
బలుల నర్పించి సంతోషపడుచు నెవరి
గృహములకు వారు చేరిరి గేస్తు లెల్ల.

క. శకటాసురవధ యివ్విధిఁ
బ్రకటముగా జరిగిపోవ భయ ముడిగి మహో
త్సుకులై యమరులు శ్రీహరి
నకలుషులై పాడి యాడి రంబరవీధిన్.

—* తృణాసురసంహారము *—

తే. తమదు నెచ్చెలి యిట్లు బీరములు వలికి
గోపబాలుని పదహతిఁ గూలు టెఱిఁగి
విస్మయంపడు దనుజులఁ జేర్మి ననున
యించి యాయువు మూడి రోషించి యొకఁడు.

శా. నా నెయ్యుం బరిమార్చినట్టి ఖలు నా నారాయణుం బూరికిం
గానీ కిప్పుడ భూమినుండియ తొలంగంజేసెదన్ జండ వే
గానన్ గేవలఝుంఝు నై యనుచు దుర్గర్వంబున న్వచ్చె ది
వ్యానీకంబును దల్లడిల్ల దనుజుం డాపల్లె కల్లంతటన్.

క. ఇంతై యంతై పాపం
డింతి యశోదమ్మ కనుల కింపుగఁ దోఁపం
బంతినలె బారకాడెడు
సంతస మొనఁగూర్చె బాలచర్యల కడిమిన్.

మ. ఒకనాఁ డా సరసీరుహాక్షి తొడపై నొప్పారఁ గందర్పుఁ బో
లు కుమారు న్వహియించి గోపికలతో లోకాభిరామాయణం
బకలంకస్థితి ముచ్చటించుచు వినోదావస్థయం దుండ న
ర్భకుఁ డొక్కించుక భారమైనటులఁ దోఁపన్ జాల విభ్రాంతయై

గీ. ఎవ్వ రేమనుకొందురో యేమొ యనుచు
బాలుఁ దొడనుండి క్రింద దింపక యశోద
యట్టులే పెట్టుకొని యుండె నంత కంత
కధికముగ బర్వు మోయలే దయ్యె వాని.

గీ. అంగనలచేతి కందీయ నబ్బురించు
కొందు రేమో యటంచుఁ దా నొందలేక
యన్ని బరువులు వహియించు నవనిపైని
బాలుఁ బవళింపఁజేసెను బాన్పు చేసి.

శా. వచ్చెం జెచ్చెర నంతలో నటకు విశ్వక్షోభకృ ద్వేగ వ
ల్గచ్చిత్రక్రమధూత ధూళివిసరాక్రాంతాఖిలాశా వ్రజా

యింక సందున వెదకి యేసందునందు
ఫట్టిదే మైన గుండెలు బాదుకొనుచు.

క. అయ్యో నాతండ్రీ నీ
వెయ్యెడ నున్నావు తల్లి యేడ్చుచునుండన్
గు య్యాలింప వదేరా
యయ్యవు కావా బిరాన ఆఁ యనరాదా?

క. నాయన్నా నీకొఱకై
వేయాఱువిధాల వెదకి విసిగితి నయ్యా?
తాయము వెట్టెద రారా
నాయెదపై ప్రాలిపోర నందకుమారా!

క. అని యాక్రందించుచు సతి
తనయుఁడు పలుకమిని గుండె దడదడ లాడన్
కనులం గారెడుజలములు
మునుకొని యేఱులుగఁ బారి ముంచుచునుండన్.

సీ. తేఱుకొని యువతులఁ జేరి తెఱవలార!
బిడ్డఁ డెటు కొట్టుకొనిపోయె వేగఁ గరుణ
నరయుఁడమ్మా నిసుంగు నాయంకమందుఁ
జేర్చుఁడమ్మలారా జోత సేతు మీకు.

శా. ఏ మై పోయెనో పిన్నపాపఁ డకటా? యెందుండెనో గాలి యే
భూమిం ద్రోసెనో కొండలో నిడియెనో పోఁద్రోసెనో వారిలో?
నామాణిక్యము పృథ్విపై బ్రదికియున్నాఁడో మఱేమయ్యెనో?
రామా! రక్షక! యంచు నందసతి తోరం బై నదుఃఖంబునన్

క. వనటన్ మునింగి సూత్రము
పనుపడ కున్నట్టి గాలిపడగ విధానన్
జని చని యనిలాహతచం
దనతరువై కుప్పగూలెఁ దత్సతి యొకచోన్.

క. కలవరపడి గోపిక ల
జ్జలజాక్షికి శీతలోపచారక్రియలన్

జలుపఁగఁ గొందఱు వెడలిరి
జలజాయతనేత్రు వెదకి జాడలు దీయన్.

చ. అటుగనియాకసంబున దృణాసురుఁ డప్పసివానిగుండెలోఁ
బటుతరముష్టిఘాతమునఁ బట్టి వధింపఁ గరంబు నెత్త న
క్కిటుకు గ్రహించి బాలకుఁడు కేఁలుచు బాహుయుగంబు సాచియుఁ గ్
గటువుగ వానికంఠమును గట్టిగఁ బట్టి బిగించి వ్రేలుచున్.

సీ. గాలితాఁకిడి నూఁగు తాళవృక్షమునందుఁ
గట్టి యుంచిన మధుకలశమట్లు
బోఁతరించిన యెనుబోఁతుకంఠములోన
నివ్వటిల్లెడు చిన్నమువ్వవోలె
దేవాలయధ్వజ దివ్యమేఖలలందు
నంటి జాఱెడు చిఱుగంటకరణి
గాలియూఁతలఁ దేలుగండభేరుండము
గోళ్ల నూఁగాఁడు కుక్కుటమురీతి

గీ. భండనోద్దండ చండుఁ డా దండిదనుజు
కంఠమును రెండుచేతులఁ గలయఁ బెనఁగి
బొండిగను చిన్నితలతోడఁ బొడిచి పొడిచి
వ్రేలుచుండెను బాలుఁడు విహగవీథి.

గీ. గొంతు నొక్కి నొక్కి బంతిగా నొకచేత
బొండిగను గదల్చి పొడిచి పొడిచి
పెక్కుగతుల దనుజు తుక్కుదులారించి
నేలఁ గూల్చె వాని బాలకుండు.

ఉ. బొబ్బలు వెట్టుచున్ బెదఱి ముక్కున నోటను నల్లఁ గ్రక్కుచుం
గుబ్బలివోలె నేలపయిఁ గూలిపడెం దనుజుండు వానిపై
గొబ్బున వ్రాలి బాలకుఁడు గోలవిధంబునఁ బూర్వరూపుఁడై
నెబ్బర లేక యుండి పసిచేష్టలఁ జేయఁ గొడంగె నొప్పుగన్.

గీ. కొప్పరమునందుఁ జీమగా గోచరించు
తనయుఁ గాంచిరి పాపిష్ఠ దనుజుపైన

వాఁడు బావురుమని యేడ్చె వనిత లెల్ల
తేకమై పోయి బాలకు నెత్తికొనిరి.

క. గండాలపిల్లఁ డమ్మా
గుండతనాలో మతేమి కుమ్మో దుమ్మో
గుండెలు చెఱువై పోవును
రం డమ్మా పోద మని బిరాన నడచుచున్.

క. బాలుని నందసతీమణి
పాలికిఁ గొనిపోయి లేపి పాపఁ డితఁడె సూ
జాలిని మాను మటంచును
లీలగ నోడి నుంచి రతని లేములు ప్రీతిన్.

ఉ. కన్నుల నీరముల్ దొఱలఁ గాంచి కుమారకు నెత్తి దువ్వుచున్
దిన్నగ బుగ్గలన్ బుడికి తీయనిమాటల బుజ్జగించి నా
యన్న యెటేగినావు ప్రళయానిల మెచ్చట నిన్ను డించె న
న్నన్న యి ప్పేమిగోరములో యున్నఁడు గన్నవి విన్నవో నోకో!

మ. అని యా భీకలతాంగులం గలసి మాయాబాలుతో నింటికిన్
జని బృందారకకోటికిన్ వివిధపూజల్సేసి యా ముద్దు పా
పనికిం జ న్నిడి నిద్రపుచ్చె; నట గోపవ్రాత మా మానుపా
దునికాయమ్ము పురీ బహిఃస్థలమునందుం బూడ్చె రా నంతటన్.

తే. నాఁటినుండి యశోద చిన్నారిసూను
వేయికనులఁ గాపాడుచు వితతముగను
రక్ష సేయింపఁ దలపోసె రక్షకునకుఁ
బుత్త్రివాత్సల్య మనెడు సమ్మోహమునను.

—* శ్రీ కృష్ణ మహిమము *—

చ. ఒక దివసాంతమందు దనయుం గయిసేసి యశోద యంకపీ
ఠికఁ గొని ముద్దుముచ్చటలరీవిని తావులఁ బెట్టి సొంపుగాఁ
దికమకమాట లాడుచును దీయనిముద్దులు పెట్టి పెట్టి యు
త్సుకత తలిర్ప బాలకునితో సుఖలీలల దేలుచుండఁగన్.

చ. పకపక నవ్వఁగా దొడఁగె బాలుఁడు బాలసరాలడోలలో
సుకముగ నూగిన ట్లయిన సుందరి కందొవవిందుఁ జెంది బా
లకునకు నోట నో రిడి విలాసపుముద్దులహాయిఁ దేలుచో
సకలచరాచరప్రకృతి చక్కఁగఁ గన్పడె వానినోటిలోన్.

చ. కనుఁగొని సంభ్రమము దమకమ్ము భయమ్ము పెనంగొనన్ మనో
వనజము నిర్భరప్రణయ బంధురమై రుచు లీన లీనమై
మునుకలు వేసి జాగృతి సమూలముగాఁ గికురించి వంచుటన్
వనజదళాక్షి యూఁగ యయివారక చూడఁ దొడంగె బాలునిన్.

చ. హరి కరుణాసముద్రుఁడు రయమ్మున వైష్ణవమాయ గప్పి య
గ్గరితమనంబు ద్రిప్పి తమకంబు ఘటించినఁ దొంటిరీతి సం
బరములుఁ జెందగాఁ దొడఁగె బాలునితోడ యశోద యింతలోఁ
దరుణులు వచ్చి చేరిరి ముదమ్మున బాలకుఁ గూడి యాడఁగన్.

క. పసిబాలు క్షేమ మరయఁగ
వసుదేవుఁడు పంప యాదవపురోహితుఁ డా
నసముఁడు గర్గుఁడు మందకు
వెసఁజనుదెంచెను బ్రమోదవిలసితుఁ డగుచున్.

క. కని నందుఁడు సంతోషం
బున నెదురుగఁ బోయి మ్రొక్కి పుణ్యాత్మా ర
మ్మని నిజమందిరమునకును
గొనివచ్చి సుఖాసనమునఁ గూర్చొనఁజేసెన్.

గీ. అర్ఘ్యపాద్యాదివిధులచే నతిథిపూజఁ
జేసి పుణ్యాత్మ! మీవంటి సిద్ధపురుషు
లూరకే రారు మావంటివారికడకుఁ
గారణము తెల్పుఁడీ యనె గౌరవమున.

క. అనఘా వసుదేవవిభుం
డనిపిన నే వచ్చినాఁడ నర్భకులఁ గనన్.
బని యేమి లేదు వేఱే
యనె గర్గుఁడు ప్రియము గదుర నానందునితోన్.

మ. వసుదేవుండు శుభుండె? దేవకియు శశ్వన్మోదముం గాంచు నే
నిసువుల్ వారియనుగ్రహంబునఁగదా నేఁ గాంచియున్నాను వ
న్మ్యసమానాంచితసౌఖ్యడోలికలలో నాడించుచున్నాఁడు మా
పసివాఁ డెట్టిఁడొ వాని చేష్టితము లప్పా మాకు దుర్గ్రాహ్యముల్

ఉ. ఈతనిచిత్రవర్తనము లెంతయు నబ్బుర మౌను గాని మా
చేతము లెంకుకో భయముఁ జెందుచునుండెడు పూతనాఖ్య న
ప్పాతకిఁ జేరఁ బైఁబయికిఁ బాఱెను బాలను గ్రోలె బండియౌ
భూతముఁ దన్నె గాలిఁ బడిపోయెను వీనికృతంబు లిట్టివౌ.

చ. అనియెడి నందుఁ గాంచి దరహాసముఁ జేయుచు గర్గమౌని యి
ట్లనె నఘా! మహాత్ములకు నైన నెఱుంగఁ దరంబు గాని యి
వ్వనజదళాక్షుచిత్రములు వర్ణనసేయఁగ సాధ్య మౌనె? యీ
తని మహిమం బచింత్యమగుఁ దా నల విష్ణుఁడు సూవె మిత్రమా

క. మును వసుదేవుఁడు చెప్పిన
వినియుండువు కాదె వీనివింతచరిత్రల్
కనియెద వింకను జోద్యము
లను నీ కిటు లబ్బె సత్ఫలంబులు మెండై.

వ. అని మఱియు గర్గుండు

క. బలరాముని జూపుచు ని
య్యలఘుఁడు శేషుండు తొల్లి యాదేవకి గ
ర్భలసితుఁ డై పిమ్మట దా
విలసిలె రోహిణిసుతుఁ డయి వింతగఁ గంటే!

గీ. రెండు గర్భములందుఁ దా వృద్ధిఁ జెందఁ
బడుట సంకర్షణుం డనఁబడెడు వీఁడు
మఱియు బలరాముఁ డన బలమహిమఁ దనరు
నుక్కడంగించుఁ బెక్కుర రక్కసులను.

చ. అని వివరించి గర్గముని యాదవముఖ్యుఁడు చేయుచున్ననల్
గని పసిపాప లిద్దరను గన్నులపండువు గాఁగ జూచి ప

చ్చినపని దీరి నందునుతిఁ జెంది క్రమంబుగ దారిఁ బట్టియుం
జనె మధురాపురంబునకుఁ జయ్యనఁ దా ననుమోదితాత్ముఁడై.

సీ. తల్లియుల్లములోని మల్లెపూపందిరై
చల్లని పూసోన జల్లుగుఱియు
నందుని హృదయారవిందమరందమై
విందుఁ జెందెడు రుచుల్ చిందుచుండు
నన్నతో జిన్నారి వన్నెచిన్నెలుఁ జిలిక
యద్దుముద్దుగ నాడి ప్రొద్దుఁ బుచ్చు
గోపకాంతలఁ గూడి తీపికోపులుఁ జేపి
తేపతేపకు మరుల్ ప్రాపుఁ జేయు

తే. మందలోఁ గల గోపాలబృందములకు
డెందము వెలర్చు నందాల చందమామ
యగుచు నల్లారుముద్దుగ నాడుచుండు
నల్ల వ్రేపల్లెవాడలో నల్లనయ్య.

గీ. అందఱి మనమ్ములందు నానందరసముఁ
జిందుమందారమాల యై చందమామ
వలె దినదినాభివృద్ధి శోభిలుచునుండె
మందలో నందుపట్టి యానందమెసఁగ.

సీ. రజతాద్రి మణికంధరములలో శివునట్లు
నందువక్షోవీధి నాట్యమాడు
జాబిలి వెలుఁగులోఁ జను చకోరమురీతిఁ
దల్లియొడిం జేరి యుల్లసిల్లు
శేషశయ్యం జేరు శ్రీరమావిభుఁ వోలె
బలదేవు తొడలపైఁ బవ్వళించు
మరురాణి పాలిండ్ల నొరయుహారము రేవ
గోపికాకుచసీమఁ గునిసియాడు

తే. మధుర మకరంద మత్తమౌ మధుపమట్లు
గొల్లపిల్లల హృదయముల్ కొల్లగొట్టు

మదన గోపాలమూర్తి సమున్మదము గదురఁ
బెరుగుచుండెను వ్రేపల్లె పురమునందు.

గీ. రమ్యసరసిలో బాలమరాళమట్లు
విరులరాసిని మదనమంజరి విధాన
మలయజవనమ్మునఁ దులసిమొలకవోలె
గోకులంబునను యశోదకొడుకు దనరె.

క. ఎంతవిచిత్రమొ హరికిన్
స్వాంతము నర్పింపకున్న జడుఁ డాపల్లెన్
గాంత మటన్నను గల్గం
డంతయు శ్రీకృష్ణమయమె యాశ్చర్యముగన్.

సీ. హృదయ వీణను మీటు లెఱిఁగిన యొకలేమ
యవ్యక్తమాధుర్య మనుభవించు
దలఁపులో వలపులు పులకరించినకాంత
లోలోనఁ దమి దీర లోల యౌను
మదను పూసెజ్జలో నొదిగిపోయెడుభామ
కనులలో నునుసిగ్గు కప్పివేయు
వలరాజు గిలిగింత మెలివడు జలజాక్షిఁ
జిలిపిచేష్టల ముద్దుగొలుపుచుండు

తే. మేను వివశమౌ కమ్మతెమ్మెరలు గొన్న
కలికి కులుకుల తెర విప్పి నిలుపఁజూపు
హద్దుమీరిన చిన్నారి ముద్దులయ్య
మగువలఁ గఱించు నది యేమిమాయ యగునో.

గీ. చూడఁ జిన్నారి బాలుఁడు క్రీడలేమొ
మదనుఁ డందీయు కమ్మని మధురసంబు
వీడఁగా లేరు త్రావఁగా వీలుపడదు
వింతవల పది పడఁతుల వేఁచు నదిర.

సీ. జడ వేసి నెమలిపింఛము దోపి మణు లుంచి
ఫణిరాజు వీఁ డని పలుకు నొకత

మృగమదంబు జవాది మేన నొత్తుగఁ బూసి
గంధసింధుర మని కాంచు నొకత
సురపొన్న నాగకేసర మాలికలు వేసి
యమసింహుఁ డని ముద్దు లాడు నొకత
కైసేసి ముఖమునఁ గస్తురిబొట్టుంచి
రేరా జటంచుఁ గీర్తించు నొకత

తే. వలువలు పీతాంబరము గట్టి భవ్యభూష
ణముల మై నుంచి యపరమన్మథుఁ డటంచుఁ
గౌఁగిట గదించు నొకత యిక్కరణిఁ జెలుల
నన్నిరూపుల రంజించు నతఁడు సతము.

క. నందుని హృన్మందిరమును
బొంది తమస్సున్ హరించు బ్రోజ్జ్వలమణి యై
విం దొనరించి యఖండా
నందముఁ జేకూర్చుచుండె నారాయణుఁడున్.

క. జనని యశోదాసతి హృ
ద్వనజము వాత్సల్యమధు విభావితముం గాఁ
దనరించుచుఁ దనియించుచు
ఘనమహితానంద మొసఁగుఁ గన్నకొమరుఁడై.

క. గోపికల హృదయపాత్రల
లోపల మధురసము చిలికి లోలుపుఁ డౌచున్
జేపడిన వెన్న మెసవుచుఁ
బాపఁడు ప్రణయామృతమ్ముఁ బంచెడుఁ గృపతోన్.

ఉ. అందఱచేతిబంతి యయి యాడుచుఁ బ్రాణులప్రాణ మై మహా
నందముఁ జిందుచున్ వెలయు నందతనూజుని పొందుఁ జేయుచో
సుందరు లన్నియున్ మఱచి చొక్కుచు సోలుచు నుందు రెందు నే
సందు లభించినన్ బరవశత్వమునన్ జని కాంతు రాతనిన్.

సీ. పాలకుండలు గాంచి పకపక నవ్వుచుఁ
దోఁగి యాడుచుఁ బోయి దొంతుల ద్రోయుఁ

కనకంటి కేదేని గనిపింప నట్టేటు
విదలించి దూరాన విసరి వేయు
లేఁగదూడలతోఁక లూఁగించి వానిపైఁ
బడి క్రీడ లాడి సంబరము నందు
జలపాత్రములను జేతుల నుంచి నీరెల్ల
నలుదిశలం జిమ్మి కులుకుచుండుఁ

తే. బంకమునఁ జొచ్చు సరి గాని పనులొనర్చు
నన్నిటికిఁ దానె సిద్ధమౌ నాశతాయి
చేష్ట లొనరించు వారింపఁ జీదళించు
బాలలీలలఁ దేలు గోపాలమూర్తి.

గీ. ఇట్లు నానావిధంబుల నింటియందు
నన్న బలరామునిం గూడి యాటలాడుఁ
దమకుఁ బట్టనిపని గాని తమ యరుగని
చోటు గాని కాన్పింప దాసోదరులకు.

గీ. రెండుపదముల భూమ్యంతరిక్షములను
గప్పి జగమునఁ దనగొప్ప విప్పియున్న
మూర్తి నేఁడు నందకిశోరమూర్తి యగుచు
తప్పటడుఁగుల వేయుట తప్పదయ్యె.

క. బుడిబుడియడుఁగుల నిడుచును
బడుచును లేచుచు వినోదభంగి నెఱపుచున్
దడఁబడు నడకలు మొద లయి
నడయాడం గడఁగె శౌరి నటరాజువలెన్

గీ. అన్ని విద్యల కాటప ట్టైనవానిఁ
గమల గర్భునిఁ గడుపారఁ గన్నవాఁడు
మాట లెఱుఁగని ముద్దులమాట యగుచుఁ
జిలుకపలుకులు పారముఁ సేయఁ దొడఁగె.

క. క్రమముగ మాటలు నేర్చియు
నమృతరసము లొలుక సాఁగి యందందు బ్రమో

దముగాఁ దిరుగుచుఁ దిరుగుచుఁ
గమనీయం బైన కలభగమనము నేర్చెన్.

గీ. బాలుఁడు వినోదకేళికాలోలుఁ డగుచు
ముద్దుసుద్దులఁ బ్రొద్దులు పుచ్చఁ దొడఁగెఁ
దోడి బాలుర ననుజునిఁ గూడి స్వారి
వెడలు గడుసరిపనులకుఁ గడఁకఁ జూపె.

సీ. బలరాముభుజముపై బాహుదండము మోపి
నలరాజుహొరాయలు తావలము కాఁగ
మదకలభ ప్రతిమానయానమ్మునఁ
గిసలయచరణముల్ పస దలిర్ప
చంచలామధుర దృగంచలముల్ వేడ్క
లురియాడ గోములు గురియుచుండఁ
బలుకుఁబల్కునఁ దేనె లొలుకఁగా బలదేవుఁ
బలుకరించుచు వింత లొలయుచుండ

తే. గోపబాలురు వెనువెంట గుములుగుములు
గట్టి మార్గముఁ జూపింపఁగాఁ గడంగి
బాలగోపాలకృష్ణుఁడు లీలఁ దేల
స్వారి వెడలెను దొలిసారి యూరిపైన.

చ. చని చని యొక్క లేవయసుఁజక్కనిచుక్క గృహంబుఁ జేరి నా
హీనులును దాను నన్నయు మహీస్థలిఁ గూర్చొని యుండఁజూచి య
వ్వనజదళాక్షి యందఱకు బాలును బండ్లు మిఠాయి నీయఁగాఁ
దిని తనివోక శేషమును దెమ్మనెఁ గమ్మనిమాట లాడుచున్.

వ. పలుకక యున్న దాని బలవంతముగాఁ గొనిపోయి యింటిలోఁ
గల పాతశేష పాల పెరుగు కమ్మనిపాలు మిఠాయి వెన్నము
ద్దలు గ్రసియించి యంచి తనదాహము తీరెనటంచుఁ దల్లితోఁ
దెలుపను మంచుఁ జెప్పి కడుఁదేకువ లోకువఁ జేసి తీరుఁడై.

గీ. చెక్కుటద్దాలపైఁ దనచేతు లుంచి
బ్రతిమిలాడెడుగతిఁ దొగి కుతుక మొప్ప

నెగిరి యొకముద్దుఁ బెట్టుచు వగలుఁ జూపి
మఱలెఁ గృష్ణయ్య తన యింటిమార్గమునకు.

మ. మఱునాఁ డట్టి కుమారవీరులు పురీమార్గంబులం బోయి యొ
క్కరు లేకుండిన శూన్యగేహమునఁ గత్యుద్ధాటి లోఁ జేరియున్
బెరుగుం బాలును వెన్నమీఁగడలు నావేశంబునం గ్రోలి చె
చ్చెఱ భాండమ్ములఁ గ్రింద ద్రోసి చనిసంతృప్తాత్ములై యిండ్లకున్.

గీ. అనుదినం బట్లు బాలకు లంతఁ జేరి
గోకులంబున నున్నట్టి కొంప కొంప
దిరిగి స్వేచ్ఛావిధంబుగఁ బెరుగుఁ బాలుఁ
గొల్లగొట్టుచు నుండిరి కోర్కు లూర.

మ. రమణీయాంచిత మోహనాంగుఁ డయి శ్రీరామావతారంబునన్
భ్రమచే స్త్రీలును బూరుషుల్ తన పరిష్వంగం బపేక్షించు టొ
ప్పమి నై యేకసతీత్వసిద్ధి కిపు డాభాగ్యంబుఁ గృష్ణావతా
రమునం దీర్పఁ బ్రతిజ్ఞ సేసి యది తీర్పన్ బూనె వెన్నుం డిటుల్.

శా. ఆ రామప్రభుఁ గోరి యెవ్వరు కళావ్యామోహులై వేఁగిరో
వారే వీరలు గోపికాయువతులై వర్ధిల్లుచున్నార లా
ప్రారబ్ధానుగతమ్ముగా నిపుడు మారాకారు శ్రీకృష్ణునిన్
జేరన్ వత్తురు ముద్దు తీరెదరు రాజీవేక్షణల్ ముగ్ధలై.

శా. శ్రీకృష్ణప్రభు వట్లు గోపయువతీ చిత్తాపహారక్రియా
స్తోకవ్యాజసమాప్త చౌర్యమున కుద్యోగించె ధీరాత్ముఁడై
యేకాంతంబున దూరి పాల్పెరుగు లెంతే గ్రోలి సంతృప్తుఁడై
రాకాచంద్రనిభాస్యలన్ బరమవిభ్రాంతాత్మలన్ జేయుచున్.

సీ. ప్రత్యూషమున లేచి పని గొని పల్లెలోఁ
గట్టినకడపలఁ గలయఁ దిరుగు
గోపకామినులతోఁ గొంకు జంకులు లేక
మరులు రెట్టించుచు సరసమాడుఁ
బాలు మీఁగడ వెన్న పసదనంబు లొసంగ
గ్రహియించి హాయలుగా మసలుచుండు

నంతతో నాఁగక యతిచాపలంబునఁ
గొంపకొంపకు నేగి గోలఁ జేయు
తే. జన్ని విడిచిన యాబోతుసరణిఁ జెలఁగి
చేత మెల్లెట్లు వచ్చు నారీతిఁ జేయుఁ
గూడ దని కాని దని యెంచఁబోఁడు విడఁడు
బాలగోపాల కృష్ణుఁడు లీలలందు.
సీ. పాలుద్రావిన మానె భాండము లైనను
దక్కనీయక త్రోసి ప్రక్కలించు
నడిగి యేని గొనండు వడివడిగాఁ బోయి
స్వగృహంబునన్ వలె సంచరించుఁ
బట్టుకోఁ బోయినఁ బరువెత్తుకొని పోవు
నెట్టి ధీరున కేని పట్టువడఁడు
దొంగతనంబులో దొరతనంబులో యెవ్వ
చలపట్టి వాంఛితములను దీర్చు
తే. నుట్లపై నున్నఁ గ్రింద నెన్నెన్నొ యెత్తు
వేసికొని యెక్కి పొట్టలోఁ బోసికొనును
మిగిలినవి పారజిమ్మియు నెగసిపోవు
లీలలం జేలు గోపాలబాలుఁ డట్లు.
క. దొంగ దొంగలలో దొర దొరలలోన
గొల్లపల్లెలో దూరనియిల్లు గాని
కొల్లగొట్టి పాలు పెరుగు చల్ల వెన్న
మ్రింగిపోనికొంపలు గాని మిగిలిపోవు.
శా. అంతే కాక వ్రజాంగనామణులతో హాస్యప్రసంగంబులున్
గంతుక్రీడల వింతకృత్యములు శృంగారంపు సయ్యాటలున్
రంతు ల్మించనవిక్రియల్ జలిపి నందం బొప్పు సంసారని
భ్రాంతుల్ దీర్చుచుఁ గోడిగంబులవిధుల్ పాటించు శ్రీకృష్ణుఁడున్
సీ. ఎదయైన దేనువు లీను గోపతి నేను
మధుపుష్పములు మీరు మధుప మేను

కలువకన్నెలు మీరు నెలరాజు నేనౌదు
జలదంబ నేను జంచలలు మీరు
యరవిందములతీరు పొరయు మీ డెందముల్
తరుణార్కుఁ డేనయి విరియఁజేతు
నూఁత గోరి కుదించు లేఁతతీవెలు మీరు
భరియించు మందారతరువు నేను

తే. చంద్రికలు మీరు పరిపూర్ణచంద్రుఁ డేను
నన్ను మీరును మిమ్ము నే నన్నివిధుల
నొకరి నొకర మాకర్షించుచున్నవార
మేల జాగని చెలులతో మేల మాడు.

సీ. మధురపుష్కరిణిలో మలసి యాడెడుహంస
మృదుమృణాళచయంబు మెసవకున్నె?
మొగలిపూచెండులో సొగలీను చిరునాగు
సురభిళశ్వసనము జూరగొనదె?
మరుని పూసెజ్జలో నొరిగిన మదిరాక్షి
యధరసుధారసం బతఁడు గొనఁడె?
మాకందఫలకుల మసగొనురాచిల్క
నిలుచునే పరిపక్వఫలము లరసి

తే. మరు శిరస్త్రాణమణులట్లు పొరసి యెనో
వన్నె చిన్నెలు గురియించు నన్నువలకు
మిమ్ము విడనాడ నాకుఁ దరమ్మె యనుచు
మరునిచదువులమర్మ మేకరువు వెట్టు.

—* గోపికలు యశోదకు శ్రీకృష్ణుని దుడుకు పను లెఱిఁగించుట *—

క. రారమ్మా పోదము మన
గారాబులముద్దుబిడ్డకథ లన్ని యశో
దా రమణికి వినిపించినఁ
దీరెడునో యేమొ కొంతతెంపు పోసెనే?

సీ. అనుచు గోపాలకామిను లయ్యశోద
కడకుఁ జేరియు మ్రొక్కి యొక్కెడ వసించి
చెప్పికొనసాఁగి రిట్టు లా చిన్నికృష్ణు
కొంటెతంటాల పరవళ్ళగోల లెల్ల.

క. ఓతల్లి యశోదమ్మా
నితనయునిపోడుఁ జెంద నేరము తల్లీ!
కాతరలము కాపాడుము
మాతరమా వీనిబుద్ధి మాన్ప నిజముగన్.

క. వ్రేపల్లెవాడలోపల
నీపాపఁడు దూరనట్టి నిలయము గానీ
రాపాడని చెలి గానీ
చేపడ దొకసైన మిగులఁ జిత్రము తల్లీ!

క. చూపుల కేమో పాపఁడు
గోపికలను వీఁడు చేయు కొంటెతనాలో
శ్రీపతి కొకనికె తెలియును
మాపాపము పండెనమ్మ! మంజులవాణీ!

క. కాపురములు చెడిపోయెడు
తీపురములుఁ జేయసాఁగెఁ దేకువతోడన్.
నూపురములు ధ్వను లీనఁగ
గోపురములు దూఁకి పాఱుఁ గువలయనేత్రా.

క. పాలును వెన్నయుఁ బెరుగును
గ్రోలుటయే కాక యున్నకుండలనెల్లన్
నేలం బడ విదలించియుఁ
బేలిక లొనరించి వేయుఁ బేశలగాత్రీ!

ఆ.వె. ఉట్టిపైనిఁ బెట్టి యుంచిన నింటిలో
నున్నపీఁట లెల్ల నొకటి పైన
నొకటి నుంచి దొంతి యొనరించి దానిపై
నెక్కి త్రావుచుండు నేపు మీఱ.

తే. అంతలోఁ బోఁడు కుండల కడుఁగునందుఁ
జిల్లి పొడిచి దోసిళ్ళతోఁ జల్లి యెల్లఁ
బట్టి త్రావును శేషము వట్టిపాలు
నేఁటి మాస్తికు లిట్లయ్యె నీలవేణి!

తే. తాళములు వేసి పోయినఁ దలుపు లన్ని
యున్న వున్నట్లె యుండెడు నుట్టిపైనఁ
బెట్టఁబడియున్న వన్నియు వట్టిపోవు
నెట్లు దూరఁబడునో కృష్ణుఁ డిండ్లయందు.

తే. కాపుదారిగ నుండెడు కాంతకనులఁ
గారవముం గొట్టి యింటిలోఁ జేరి వెన్న
ముద్దలన్ మ్రింగిపోవుచు ముగుదమూతి
కలమి పోవును నీ ముద్దులయ్య సుదతి!

తే. అంద ఱింటికి వచ్చి యాచందము గని
యామెయే వెన్నఁ దినె నని యదరిపడుచు
ముష్టియుద్ధ మొనర్తురు ముగుద లెల్లఁ
బోఁడుపో డింట నింట నీనాఁడు తల్లి!

తే ఇంటినిండుగ జన మున్న నెవనికేని
కనఁబడక యెట్లు వచ్చునో కావలసిన
వన్ని యెట్లు గ్రహించునో యవలఁ బాఱి
యెట్లు పోవునో యామాయ యేమొ తల్లి!

తే. లేఁగదూడలతోఁకలు సాగఁదీసి
చక్క నొండింటి ముడి వెట్టి చకచకమని
రెంటినిం దోలు నయ్యవి రెండుకడల
గింజుకొని గింజుకొని కూలి పింజమూరు.

క. ఒకలేఁగదూడ తోఁకకు
నొకముదుసలి గడ్డమునకు ముడి పోసి మహా
త్సుకుఁడై తోలుచు దానిని
బకపక నగు వాఁడు పొందుపాట్లను గనుచున్.

క. సతిపతు లిరువురు నిద్రా
గతు లౌతఱి జుట్టుకొనలు కలిపి ముడినిడున్
జతనముగాఁ బొంచుండియు
స్థితినిం గమనించి నవ్వి చివ్వునఁ బోవున్.

క. అక్కడ నున్నాఁ డని లే
దిక్కడ నున్నాఁ డటంచు నెంచుటె యౌఁ గా
కిక్కడ నక్కడ నెక్కడ
నొక్కఁడె తా నై రహించు నుత్పలనేత్రా!

క. ఇంటింటం జెలరేగిన
కొంటెలగోపయ్య పనుల కుండై మండై
మింటి కెగయుఁ బెను మంటలు
తంటాలై వేఁచు నమ్మఁ దామరసాక్షీ!

క. ఒకటా రెండా యె న్నని
కికురింత ల్చెప్పవచ్చుఁ గృష్ణ చరిత్రం
బొకనికిఁ జిక్కఁడు దక్కఁడు
పకపక నగి వెళ్ళిపోవుఁ బర్వేందుముఖీ!

సీ. పట్టుకొనఁ బోవఁ దాఁ బట్టుపడినయట్లె
డాయవచ్చును క్షణములో మాయ మౌను
బఱుగుపఱుగునఁ బోవును మఱలి వచ్చు
వెక్కిరించుచుఁ జక్కఁగా వెడలిపోవు.

ఆ. వె. ఇన్ని మాట లేల యీతఁడు సేయని
కొంటెపనులు గాని కొంపలంటుఁ
జిచ్చుఁ బెట్టనట్టి చిలిపిచేతలుగాని
లేవు లేవు తల్లి లేవు లేవు

కం. అత్తకు మామకు నడుమన్
బొత్తులు లేకుండఁజేయు బోరు గొలుప నే
యెత్తులో యెత్తును మత్తునఁ
జిత్తములం గుత్తకొనును జెలువా వింటే!

మ. ఇవి యిట్లుండఁగ మేను పొంపెసఁగు మహాహేయాతిహేయంబులౌ
నవి యింకం గల వన్న! యచ్ఛకుఁడు మానవప్రాణము ల్దీయున
ట్టివికారాలను గొంప లార్ప మొదలై ఛీకొట్టుచున్నాఁడు మా
రవిరాసాలఁట పిల్లఁ డీతఁడు స్మరప్రాగల్భ్య మె ట్లబ్బెనో!

శా. రాకాచంద్రనిభాననుం డఁట మనోరంగాంతరంగుం డఁటే
మాకై తాను జనించె నంట ధరణిన్ మన్నించి పాలించుచో
శ్రీకైవల్యపదంబు నిచ్చునఁట లక్ష్మీనాథుఁడే తానఁటే!
యోకల్యాణి! యివేమి మాటలొకొ యెంతో వింతఁ జేకూర్చెడిన్

ఉ. గోపతి యంట తాను మఱి గోవులు మే మఁట పూలు నిచ్చు పై
కోపులతీపుఁ జూపు నఁట కోరికలూరఁగఁ గన్నపాపలన్
జేపుగ పాల నిచ్చి తమిఁ జెందఁగ వచ్చెడు నంట కోమలీ!
యీపసిపాప కిట్టి నుడు లెట్టుల వచ్చెనొ యేమొ? చిత్రమా!

ఉ. పూపులలోనె పూవిలుతుఁ జొక్కపుటమ్ములు నాటఁ జూచులో
జూపుల లాహిరీరసము చొక్కులు దిద్దు విలాససఖ్యతా
లాపములందు వాగ్రమణి లాస్యము సేయునటుండు నిట్టిఁడౌ
నీ పసివాని చెయ్దములు నీకె సువేద్యము నందభామినీ!

ఉ. ఆనడ లేమిటో? కలభయానము నూనముఁ జేయు మోముపై
లేనగ వెందుకో? పరిమళింపులవెన్నెలచిన్నె లొత్తు; ను
డీన మ దేలనో? మరునిరీవిని తావులుఁ బెట్టు; నమ్మ నీ
కూన విలాసవేషములు కోమలి! కానము ధాత్రి నెయ్యెడన్.

ఉ. చందురులోఁ గురంగమము చక్కిలిగింతలు వెట్టినట్లు మా
డెందము లంది పుచ్చుకొని తీవి గిలా వొనరించుచుండు నే
సందున దూరునో పలువచందము లేవి గ్రహించునో యటం
చందఱ మొక్కరూపున నహర్నిశముల్ గనుచుందు మాతనిన్.

గీ. నిన్న మొన్నటివాఁడు మాకన్నులెదుటఁ
బుట్టియున్నాఁడు వీని కీబుద్ధు లెట్లు
పట్టుపడెనొకొ యది యేమొ పరమశివుఁడె
తెలిసెడుంగాక నరులకుఁ దేటపడదు.

గీ. విషయపరిణామ మే మైన వింతకథకు
నవ్వ వచ్చును గోపము నివ్వటిల్లు
నెంతొ తృప్తిగ హా యనిపించు నొకట
యేమి మాయమొ యేమొ వీఁ డెట్టివాఁడొ?

చ. నవ్వులు గావు మానుఁడులు నమ్మము దేవునితోడు నిక్క మా
ని వ్వ్యాకలెక్కలోని వఁటొ? యీ తలవెండ్రుకలన్ని యున్న సొ
చివ్వలమారి కన్నయ విచిత్రపవిత్ర చరిత్రసూత్రముల్
నెవ్వగ లెన్నొ నేర్చుకొనె నీసుతుఁ డిప్పటినుండి కోమలీ!

క. ఏదేవుఁడు లేఁడఁట తా
నే దైవమ్మంట పురుషుఁ డితఁడే యఁట మే
మేది యొసర్చిన నయ్యది
యాఁ దనకొఱకే యటంచు నను నితఁడు సఖీ!

క. వ్రతము లొనర్పఁగఁ గన్గొని
స్థితరూపుఁడ నేను గ్గఁ జిత్రపటములా?
వ్రతమంటపమం దుంచుట
యతివా యని విసరి వైచె నన్నిటి నేలన్.

క. మీాదుఁలు కట్టినకుండలు
బాది విదారించి క్రిందఁ బడఁ దన్ని యొహూ!
మీాఁ దఁట! మీాఁదు! నిదేదొ
చాదస్త మటంచు నవ్వి చంకలు గొట్టెన్.

ఉ. వాని నిగూఢవర్తనము వాఁడె యెఱుంగును ఒల్లి వౌట సుం
తేని గ్రహింతువేమొ యిది యేలవలేశము మే మెఱుంగఁగా
రానివిచార మై కొఱకరాని విచిత్రపుఁగొయ్య యయ్యొ నో
చాన కుమారుఁ డిట్టిఁడు నిజమ్ముగఁ గల్గఁడు వేరికేనియున్.

ఉ. కాని విశేష మొందు విధిగాఁ బొడగట్టుఁ బరోక్షమందు నె
న్నేని వికల్పము ల్గలుగు నెచ్చట పోవునొ? వానిఁ గాంచఁగా
నే నయగారు ముప్పతిప్పలు నిప్పునఁ గ్రాగెఁడు వెన్నవోలె మా
మానసము ల్ద్రవించు హరిమాయయొ? వానిప్రభావమో సతీ!

ఉ. కామిను లెల్లఁ గొల్చెదము కల్చెద మందురు పూరుషుల్మహో
ద్దామముగా విధించెదరు దండన లెన్నియొ వారు వచ్చినా ?
మా మగవారు మేముఁ ద్రప మాలిన దేబెలువోలె నిల్చియున్
మోములు దేలవైచి కడ ముచ్చటగాఁ గనుచుందు మాతనిన్.

మ. చెలువా! కన్నులు కల్గినందులకు మీ చిన్నారికన్నయ్య ము
ద్దులు ముచ్చ ట్లవ రెచ్చఁ గొట్టి కడుసంతోషాంతరంగంబుతోఁ
దిలకింపం దలపోసినార మిపు డీ తీ రౌట లూహింప మెం
దుల కా వాడువిధాత మా కొదవు సంతోషంబు భంగించునో

మ. ఉవిదా యెన్నని చెప్పుకోఁగలుగు నెన్నో యెన్నొ యెన్నెన్నొ యు
న్నవి యీ నెంద్రుకలన్ని చెప్పుకొన కున్నా మెన్నొ సిగ్గౌట వి
న్నవి కన్నట్టవి కానిచిత్రములు కన్నా నట్టినత్పుత్రు దు
ర్వ్యవసాయంబులమచ్చుఁ జల్లు మని మాపైఁ బుచ్చినా వంగనా

శా. నీదే తప్పునవచ్చు నిందు సరి యా నిర్దుష్టమార్గంబునన్
శ్రీదున్ నిల్పి భయంబుఁ బెట్టునెడ నీ చేడ్పాటు వాటిల్లునా?
పాదాక్రాంతుఁడు కాకయున్నె వశుఁడై వర్తింపకున్నె కడుం
బ్రోదిం బెంచితి వింత చేసితివి మమ్మున్ ముంచినా వంగనా!

శా. ఏదో తాళక నీకుమారుని త్రపాహీనక్రియ ల్గొన్న నీ
తో దీనంబుగ నింత వాగితిమి మా దోషా లెవే నున్న న
మ్మా! దూషింపకు పుత్రు నెట్లయిన సన్మార్గంబునం బెట్టి మా
కేదో దారిని జూపు మింకఁ గరుణాదృష్టిన్ యశోదమ్మరో.

మ. ఇఁక నీచిత్తము చెప్పఁగాఁదగిన వెన్నేఁ జెప్పినా మమ్మ నీ
దుకుమారున్ సరిచేయఁ జూచెదవొ "మీతో నేమి పొండంచు నం
పకముల్ చేయుదొ మమ్ము నేదయిన మా భాగ్యంబె యా నేలుకొం
టకు భూము ల్గనమేమొ భైత్యమున కాటంకంబు లే ముండిడిన్.

గీ. సిగ్గు మొగ్గును దెలియని చిన్నివయసు
వాఁడు మాటాడునున్నాఁడు కోడెగాఁడు
జోడుకత్తెతోఁ గోడిగ మాడునట్లు
వలదు వల దన్న వినఁడు చాపలము విడఁడు.

చ. అన విని యయ్యశోద త్రప నంది వరాంగము దించి కన్నులన్
జినుకులు రాల మెత్తనగు చిత్తము తత్తరమందుచుండ నే
మనుటకు నోరు రాక నిజమా? కలయా? యని చింత సేయుచు,
దన మునిగోళ్లతో ధరణిఁ దాకుచు నేమన నేర కార్తయై.

ఉ. పిల్లఁడు బాల్య చాపలము పెంపున మిమ్ముఁ గలంచెనేమొ? స
ర్వేన్ మనస్సులం గొని తపింపక శాంతి వహింపుఁడమ్మ మి
మ్మెల్లర వేడికొందు క్షమియింపుడు బాలుని నా నిమిత్తమై
పిల్లలఁ గన్న తల్లు లివి పెద్దని సేయ రటంచుఁ దెల్పినన్.

ఉ. వా రటు వోవ నీవు దిగఁబారిరి యింటికి బాలుఁ గాంచి యే
రా! రమణీ మనోహరుఁడ వై విహరించెదవంట యిండ్లలో
దూరి పదార్థముల్ మిసిమి దొంగతనంబునఁ దింటువంట యీ
నేరుపు లెట్లు వచ్చె నవినీతుఁడ ని కని మందలించుచున్.

ఉ. నందకుటుంబమందు జననం బయి యింతటి పాడుపేరు నీ
వందుట వంశగౌరవము నార్చుట కాదఁట రా? యయో మయా
నందముఁ జెందుచుందు వొకనాఁడును దిన్నగ నింట నుండ వీ
చందము లేమిటో యెఱుఁగఁజాలము జాలములీలఁ దోచెడున్.

ఉ. మాకులమందు నివ్వు తలమానిక మై మము నుద్ధరింపఁగా
శ్రీకరమూర్తి వౌదు వని చిత్తమునం గడు నెంతు గాని ము
కాకల దీరు దొంగవని కామినులన్ విలపింపఁజేయు ప
ర్యాకులమూర్తి వంచు కలనైన దలంపను గోపనందనా?

గీ. గాలిమేడలు నేలపైఁ గూలిపోయె
వంక లేనివంగడము కళంకిత మగు
నూరిలో వారితో నెల్ల బోరుసాగె
నింక నే నోర్వఁజాల నం చింతి యలిగి.

ఉ. కోల నొకండు చేతఁ గొని కొట్టఁగఁ బోయిన బాలుఁ డేడ్చి "య
మ్మా! లవలేశమేని నెప మన్నది నాయెడ లేదు భామలే
గోల యొనర్త్రు నన్నుఁ గడుగోముల నోమెడుతామ నమ్మనన్
బాలన సేయుమమ్మ పసిపట్టను కొట్టకు గుట్టు చెప్పెదన్.

ఆ.వె. గాలిమేడలైనఁ గూలక తప్పవు
శంక లేక వంక మంకు విడదు
పొరు లేనిబుద్ధి పొరలి వర్తింపదు
కులము విలువ వృత్తివలనఁ గాదు.

మ. అని యేమో పరిభాష లాడు సుతు వాక్యంబుల్ గడున్ మెచ్చి
మ్మన మాధ్యాత్మికవృత్త సంకలిత మై మాయా ప్రపంచాను భూ
తిని గర్వించి తటస్థ యై పిలిచెఁ దద్దేవిన్ విలోకించి నం
దనుఁ డమ్మా! యని చేరవచ్చియుఁ గరద్వంద్వంబు నందిచ్చుచున్.

గీ. ఎత్తుకోవమ్మ నాపయి నింతకోప
మేల? యేర్చెడు తామస మీఁగు మమ్మ!
యాఁకలయ్యె నన్నముఁ బెట్టవమ్మ! యనుచు
గునిసి యాడఁదొడంగె నక్కుఱ్ఱవాఁడు.

శా. మాయాకల్పము దీరి లోకమును సమ్మానించి మాతృక్రియా
ధ్యాయం బెంతయు నెంచి యంతట యశోదాదేవి గోరాడు లేఁ
బ్రాయంపుంబసికూన నెత్తికొని మూర్ధాఘ్రాణముం జేసె నెం
తే యానందము డెందముం దొడవ రమ్యోహాసమాక్రాంత యై.

ఉ. అంతట లోని కేగి సతి యన్నము బంగరుగిన్నె నుంచి పూ
బంతిగఁ జంకలో నెనయు బాలుని నోట నొకొక్క ముద్దయున్
వింతకథావిధానముల వేడుక గొల్పుచుఁ బెట్టుచుండె నా
రంతుల పిల్లవాఁడు సుకరంబుగ మ్రింగుచునుండె నన్నమున్.

ఉ. ఇంతటిగోలవే? తనయ! యెట్లు గలంచితివయ్య వారి నే
కాంతముగాఁ గలంతువఁట కానిపను ల్పచరింతు వంట కే
రింతలు గొట్టుదంట బెదరించెదవంట యి వేవొ చెప్పి ర
వ్వింతల నేడ నేర్చితివి బిడ్డ గురుం డెవఁ డయ్య వీనికిన్.

ఉ. అందఱికండ్ల లో నలుసవై నడయాడకుమన్న! యెందు నే
కుందు ఘటిల్లునో? విషపుఁగోరలతో నెవ రేమి యందురో
యిందఱినోట నాను టది యెన్నఁడు గూడదు దుష్టవృత్తిచేఁ
జందురులోని మచ్చవలె శాశ్వతదుర్యశ మందు నందనా!

చ. అన విని నవ్వి బాలుఁడను నమ్మ! మదీయుల నెమ్మనంబులన్
గొని విహరించుచందమును గోరెద నెప్పుడు నేను నొక్కటే
మనసము నాది దుష్ట మగుమార్గము లెంచను దామసమ్ముచే
నను గ్రహియింపలేనియెడ నాయెడ దోషము లేదు తల్లిరో!

చ. మనముల మర్మముల్ దెలిసి మన్ననఁ జేసెదఁ గాని యెన్నఁ డ
వ్వనితలఁ జిన్నఁబుచ్చ నవి వారల కర్థము కావు హృద్యమా
పనులను లోకవాసనల బాహిరవృత్తుల కంటఁగట్టి నె
మ్మనము లపక్వమై విమతమార్గముఁగాంతురు వారు తల్లిరో!

గీ. ఉవిదలందఱదృక్పథ మొక్కటయ్యు
నభిరుచులభేదముం బట్టి యర్హమైన
కృతుల సాగింపవలసెఁ బ్రత్యేకముగను
గాననే యిన్ని విధములు గానఁబడెడు.

క. గురువుల కెవ్వఁడుగురు వా
గురువే గుఱియైన నింక గురు వెందులకే
గుఱితెంచెడువారలె యీ
పరమార్థము తెరువుఁ జేరఁబోరెద రమ్మా!

క. చదువులమర్మముఁ జదివిన
చదువరిఁ జదివింప నెవఁడు చాలును విద్యా
పదములు సన్నుతపథమును
బొదవెడునిశ్రేణి సూవె బుద్ధిఁ దలంపన్.

గీ. కనులలోఁ బాప తన్నుఁ దాఁ గాంచలేదు
దానిఁ గనిపింపఁ జేయు నవ్వానియునికి
గానమున్నను లొట్టలోఁ గాక కనులు
మినుకుపుణుకుల మననము గొనవు తల్లి!

వ. అని యింకన్ బలురీతులన్ నిగమవేద్యార్థంబులన్ సూటిగా
వినిపింపంజను పుత్రునిం గని కడున్ విభ్రాంతితో నందభా
మిని బాలుం డితఁ డెట్టివాఁడో వినుచున్ మేమెన్నఁ డాలింపకుం
డిన యర్థంబులు ధాతయో హరియొ కం కేకాలుఁడో వీఁ డగున్.

తే. అని తలంచు కాంతను జూచి హరి స్వకీయ
మాయదీపింప మఱల నహ్మా యదెంతొ
మండుచున్న దాఁకలి యన మగువ భ్రాంత
యగుచు నన్నంబు వెట్టెద ననుచుఁజనియె.

చ. బలుఁడును గోపబాలకులు పాపనితోఁ జెలగాట మాడుచున్
గులుకుచు నందచందములు గ్రుమ్ముచు జిమ్ముచు నవ్వుపువ్వుజ
ల్లులు గురియించున్ మిగులలోలుపులై వివిధప్రసక్తులం
జలుపుచు బాలకేళి సరసంబుగఁ జేయుచు నుండి రొక్కచోన్.

ఉ. ముద్దులు మూటగట్టు నగుమోమున మోహనరేఖ లొప్పఁగాఁ
బెద్దగ నవ్వుచున్ దలఁపుఁబెంపులు గుంపులు గూర్చి యొప్పముల్
హద్దులు పెట్టి బాలురను హాయిగఁ గూడుచు నాటలాడుచున్.
ప్రొద్దులు పుచ్చుచుండె యదుపుత్త్రుఁడు నందకిశోర మొప్పగన్.

గీ. మట్టిలోఁ బడి పొరలుచు మదనమూర్తి
మలసి యాడెడు బలరాముమాట వినక
దానిఁ జవిఁ జూచి కమ్మనౌ దీనిఁ దినుఁడ
టంచు బాలురకున్ మన్ను పంచఁదొడఁగె.

క. ము న్నొకనాఁడు వహించిన
మన్నే యిది శిరముపైన మన మందఱ మీ
మన్ననఁ బుట్టుట గిట్టుట
మన్నే మనయునికి మనికి మానించుఁజుఁడీ!

వ. అను నతని పలుకు లాలించి,

చ. బలుడును బాలురున్ బఱుగువాఱుచుఁ బోయి యశోదదేవితో
దెలివిడి సేసి రవ్విధులు దిమ్మరపోయి యిదేమిపాపమో
పలుతసంబు లెక్కువగు బాలున కీతని జారఁబుచ్చుచో
మెలఁకువఁ జెందలేఁ డని గమించె యశోద కుమారుఁ గాంచఁగన్.

సీ. తనువుపైఁ బొరసిన ధరణీపరాగము
పూసిన వెలిబూది పూఁత కాఁగ

జడకొండిపైఁ గాంతు లడరు వజ్రపుబిళ్ల
పొలుపారు నెలవంకపువ్వు గాఁగ
గళమునఁ జేరాడు కమనీయహారముల్
రమణీయసర్పదామములు గాఁగ
నుదుట నొప్పెడు మృగమదతిలకము తీవిఁ
గనుపట్టు ఫాలలోచనము గాఁగ

తే. చిందు లందందుఁ బడి పంకచిహ్నిత మగు
రమ్యవసనము చర్మాంబరంబు గాఁగఁ
బరమ శివుఁడు ప్రత్యక్షమై పొరసినట్లు
భావ ముదయించి కలవరపడి లతాంగి!

ఉ. అన్న! యిదేమిపాడుపని? యయ్యయొ ధూళిని దేలుచుంటి వీ
కన్నులలోన నెత్తిపయిఁ గాయముపై నిదియేమిటోయి? నే
నెన్నివిధాలఁ జెప్పిన గ్రహింపవు మట్టిని దింటివంట నీ
యన్నయు బాలురన్ దెలిపి రట్టి వికారము లేల? పుత్రకా!

క. ఆఁకొనియున్నావో? పసి
లేకనో మనయింటికూడు లేమిడి గొనియో
ప్రాకటమగు రుచి గనియో
చేకొని మను దింటివంట చిన్నికుమారా.

వ. అని యడిగిన తల్లికి ముద్దుల కొమరుం డిట్లనియె.

శా. అమ్మా! నే నొకవెఱ్ఱివాఁడనఁటె? యన్యాయ్యంబుగా కిట్టిదా
దుమ్మో ధూళియొ యెంచి మ్రింగుదునఁటే? దూష్యమ్ము లే|వైన నా
శమ్మై పోవును గాని నిల్చునఁటవే? శంకాత్మ లేవేవొ వా
క్యమ్ముల్ దెల్పిన నమ్ముచుందువు నను న్గారింతు వూరించుచున్.

క. కల్లయుఁ గపటము నెఱుఁగని
తల్లిని యెవ రేమి చెప్పఁదల నూపుటయే
యుల్లములోని రహస్యముఁ
దెల్లముగాఁ బలుకుచున్నఁ దెలియవు తల్లీ!

తే. వెలుఁగులో నుండి చీకటి వివరములకుఁ
దమసముం దాటి కాంతిపుంజమున కిట్లు
ముందువెనుకలకుం బోవుచుందు వీవు
తెలియకున్నావు వీరల చిలిపిపనులు.

వ. అనిన యశోద యిట్లనియె

ఉ. పిన్నవు నీవు; చెప్పెదవు పెద్దటికంబులు దెల్పునంతనే
పన్నియు నర్థ మైనటులె యాత్మకుఁ దోఁచును బ్రక్కచూపుతో
విన్నవి విన్నయట్లె చెవి వీడి పలాయనమౌ నదేలనో?
కన్నయ! యన్నిచిత్రములుగాఁ గనుపించును నీదు చెయ్దముల్

వ. అని యశోద నుడువుటయు

క. గోపకుమారకు లది విని
పాపం డొకమట్టిపెల్లఁ బట్టి రయముగన్
మాపలుకులఁ బాటింపక
దీపిగ నున్నది యటంచుఁ దిన్నాఁడమ్మా!

తే. అనుటయు యశోద నీరజాక్షుని మొగ మయి
తెచ్చిపెట్టుకొన్న కినుక తేటపడఁగఁ
గన్నుగవ కించిదరుణమై చెన్ను మీఱఁ
బలుకులం బ్రీతియ రహింపఁ బలికె నిట్లు

ఉ. ఇంతకు మన్ను దింటి వని యిందఱుఁ జెప్పెద రన్న కూడ నీ
పంతముఁ జెప్పె; నిక్కమొ యబద్ధమొ తెల్పుము రెంటనేదొ? నీ
యంతు గ్రహింతు నేఁ డను డనర్భకుఁ డామెను గాంచి మించి యొ
క్కింత హసించి ముద్దు లొలికించుచుఁ దానిటు పల్కె నింపుగన్.

ఉ. ఇన్నివిధాల నన్ను నలయించెద వన్నయు గోపబాలురున్
మన్ను గ్రసించినా ననుచు మాయగ సాక్ష్యము లిచ్చినారు; నే
నెన్ని వచించిన న్వినవిఁకెందుకు తల్లిరో! యిప్పుడే కదా
తిన్నది; నోరు విప్పెదను; తిన్నఁగఁ జూచి గ్రహింపు సత్యమున్.

మ. అని గోపాలుఁడు నోరు విప్పనెడ నయ్యబ్జాక్షి మోదించి లో
చనపర్వంబుగఁ గాంచె నంచిత ధరాచక్రమ్మె గా నుజ్వలా
ర్కనిశానాయక ముఖ్యసంయుత మహాబ్రహ్మాండభాండంబుజ
ప్పున విభ్రాంతి యనంతమై కనులు మబ్బుల్గ్రమ్మె నొక్కమ్మడిన్.

చ. మఱిమఱి కాంచఁగాదొడఁగె: మక్కువ మిక్కుటమయ్యె; దేహమే
మఱచె లతాంగి; యాత్మ హరిమందిరమున్ దరియాడఁజొచ్చె; జి
త్తనువునఁ గాంచినట్లు వితతంబుగ గోకులభూమిలోని సం
బరములఁ జూడసాఁగెఁ దన బాలు ముఖాంతరమందు నొప్పఁగన్.

మ. భళిరే! చిత్రము: నేను దల్లినఁట యీబ్రహ్మాండనాథుండు నా
కులదీపంబఁట; వీనిపై నలిగి యాక్రోశింతు నేలా. యతం
డలుకల్ దీరు మటంచు వేడునఁట; యారా సూక్ష్మఖద్యోతమే
జలజాప్తుం దులకించ నెంచె నతఁ డాసాదించె నద్దానినిన్.

మ. ఇలలో నెన్నఁడు నెవ్వరుం గనని వే నీక్షించుచున్నాను గ
న్నులతో ధన్యను నేను దుఃఖ మడఁగెన్; నోము ల్ఫలప్రాప్తమై
వెలసెన్; చారు సుధారసార్ణవ మహావీచీ ఘనాందోళికా
ఘనవిశ్రాంతిని గంటి విష్ణుచరణస్థానంబు నే నందితిన్.

ఉ. బాలకుఁ డేడ? వీనిముఖపద్మములోన నజాండభాండముల్
గోళములట్లు స్పష్టముగ గోచర మౌ టది యేడ? శ్రీరమా
లోలుఁడు వీఁడు; లీలఁగొని లోకవిడంబన నుంచి బాలుఁడై
ఖేలలఁ జేజూపఁగాఁ దొడఁగెఁ గిత్రివిశాలుఁ డటంచున్ నెమ్మదిన్.

క. నిర్విణ్ణహృదయ యై సతి
సర్వమును న్మఱచి లోకసామ్రాట్టునెడన్
బర్వినదృష్టి మఱల్పక
పర్వేందు చకోరలౌల్యఫణితిన్ గనుచున్.

క. పూనినభక్తికతంబున
ధ్యాన మవిచ్ఛిన్నతైలధార విధమునన్
మానసముఁ బొరసి యుబ్బుచు
మానిని మాధవవిలీనమానస యయ్యెన్

క. నారాయణ! హరి! దురితని
నారణ! వారణ మహార్తివారణ! జగతీ
కారణ! కారణ కారణ!
శ్రీరమణీరమణ! సకల సేవితచరణా!

మ. అని ధ్యానామృత మాధురీ వివశ యై యానందవారాశిలో
మునుకల్ వేయుచు లోకమే మఱచి వ్యామోహంబుఁ బోనాడి ః
దను పాదాగ్రతలంబునం బడి యశోదాదేవి శీర్షంబు మో
పి నమస్కారగ మొనర్చి మానసము నర్పించెన్ బ్రపూర్ణంబుగన్.

చ. హరి కరుణాసముద్రుఁడు హృదంతరపక్వవిధానమార్గముల్
గఱపెడువాఁడు సన్నిహితకర్మఠులన్ దరిఁ జేర్చువాఁడు శ్రీ
వరుఁడు యశోదమానసవిపాకవిశుద్ధి నెఱింగి మోదసం
భరితుఁడు నై వివిక్తసముపాయము లొప్ప మనంబుఁ ద్రిప్పుచున్.

ఉ. వైష్ణవమాయ గప్పి జడభావము కప్పఁ దగిల్చినంత నా
తృష్ణ తొలంగి పూర్వపువిధిన్ మమకారముఁ జెంది యర్మిలిన్
గృష్ణకుమారు నెత్తుకొని క్రీడ లొనర్చె యశోద పొంగుచున్
జిష్ణుని మాయచే జగము చెందెడు మోహము లిట్టివే కదా!

గీ. ద్రోణుఁ డను వసు ముఖ్యుఁడు తొల్లి నలువ
వలనబోధింపఁబడి ధరాతలమునందు
పత్ని ధర యను దానితో, వాంఛ లూర
హరిచరణదాస్యమును గోరి యవతరించె.

గీ. ద్రోణుఁడే నందగోపుఁడు తోయజాక్షి
ధర యనంబడు నదె యశోదాలతాంగి
వారివాంఛల తీరుపఁ గోరి శౌరి
తనయుఁడై వారియింట వర్తన మొనర్చె.

ఉ. బాలకుఁ డింట నాడునెడ భామ యశోద దధిన్ మథింపసా
వేళగృహంబున న్నిలిచి వే దరికంబముముందు భాండముం
బోలగ నుంచి కవ్వమునఁ బొందుగ ద్రాడమరించి నిల్పి యెం
తో లలితముగాఁ జిలుకుచుండె దధిన్ మధునాద మేర్పడన్.

సీ. కిసలయారుణకాంతు లెసఁగుపాణితలమ్ము
లొరయుచుఁ దరిత్రాడు పొరయుచుండ
గుత్తంపుఱకవిలో గుట్టుమిట్టలు దోఁగి
యట్టిటు సయ్యాట లాడుచుండ
గంబుకంఠంబునఁ గలతారహారముల్
గుసిసి గుబ్బలతోడ గోష్ఠిఁ జేయ
బాహువల్లరికేళి నోహటించెడులీల
నూర్ధ్వకాయము తమి నొప్పుచుండ
తే. చెమటబిందువు లాణిముత్తెములవోలె
ముఖసరోజమ్ముపై నొప్పి ముద్దు లురియ
హస్తకంకణ నిక్వణ మ్మలమికొనఁగఁ
జల్లఁ జిలికెడు శ్రీకృష్ణుతల్లి యపుడు.

సీ. చిరుగజ్జె లందెలుఁ జేరి ఘల్లనిమ్రోయ
గుప్పిగంతులు వింత గొలుపుచుండ
జిన్నారికన్నులఁ జిటిముత్తెములువోలెఁ
గన్నీరు తెప్పలఁ గ్రమ్ముకొనఁగఁ
బవడంపుఁదీవెల నవనవత లూనపు
లలిత పాణులఁ గనుల్ నులిమికొనుచు
గమ్మనిపూఁదేనెఁ గ్రుమ్మరించెడు నట్టు
లమ్మా! యటంచు నోరారఁ బిలిచి
తే. పాలతమి గొన గోమాతపైకి వేగఁ
గ్రేళ్లుఱుకు లేఁగదూడ విక్రియఁ దవర్చి
గునిపి నడయాడి యొప్పులకుప్పవోలెఁ
దల్లిచెంగట దుమికెను నల్లనయ్య.

చ. కిదుకుచు గొంగుఁ బట్టుకొని క్రిందికి లాగుచు ముద్దుముద్దుగాఁ
బదరుచు గోములం గుడిచి పా లియవే యని గోలసేయుచున్
బదముల నెత్తి పైకి నెగఁబ్రాకుచు దూకుచు సన్నమేళముల్
మొదలిడి పోడుపోడుగను మూర్ఖత సూపఁ దొడంగె బాలుఁడున్.

చ. కని పని మాని తాఁ జిలుకుకవ్వము నవ్వలఁ బెట్టి హాయిగాఁ
దనయునిఁ జంకఁ బెట్టుకొని దవ్వుల కేగి సుఖోపవిష్ట యై
పనుపడునట్లు వక్షమున బాలునిఁ జేర్చియు స్తన్య మీయ నె
క్కొను ముదమార బాలకుఁడు క్రోలఁదొడఁగెను బాలు లీలగన్.

తే. బాలుఁ డుబ్బుచు స్తన్యముం గ్రోలుచుండ
దాలిపైఁ గ్రాగుచున్నట్టిపాలు పొంగు
వాఱఁదొడఁగినఁ గన్గొని వారిజాక్షి
భాండముం గ్రింద దింపెడుపరవశతను.

చ. చను విడిపించి బాలకునిఁ జప్పున గ్రిందికి దించి లేచి పో
యినఁ గడు ఘూల్గుచున్ గినుక హెచ్చి కుమారుఁడు వెన్నముద్ద లుం
చినకడ కేగి యన్నియును జిన్నికరంబుల నెత్తి నోటిలో
నునుచుచుఁ జప్పరించుచును నొయ్యన మ్రింగఁ దొడంగె వింతగన్.

తే. అంతలోఁ గోప మూఁగక యర్భకుండు
చేతఁ జిఱుఱాలు గొని గుఱిఁ జేసి పెరుగుఁ
బాలకుండలపైఁ బడులీల విసరె
భిన్న మయ్యెను భాండము లన్ని యొకట.

ఉ. పాలును జల్లయున్ దొఱఁగి పాఱుచు నేఱులు గట్టఁ జూచి గ
గ్గోలు వడంగ నెమ్మనము కొంటెకుమారునిఁ గంటగించుచున్.
దాలిమి మాలి శిక్ష లిడ దాపుల కేఁగె యశోద యంతలోఁ
గాలికి బుద్ధిఁ జెప్పెను బకాపక నవ్వుచు బాలుఁ డత్తఱిన్.

తే. వెన్న లుంచినచట్టిలో సున్న యాట
గాంచి తిని యుండ నగు నంచు నెంచి వీని
కొంటెపను లంతకంతకుఁ గోపు ద్రొక్క
చున్న వేరీతి సవరింపఁ జన్నొ యనుచు.

చ. మురిపెములూర గోము గొని ముద్దులకుఱ్ఱఁ డటంచు నెంత య
బ్బురముగఁ బెంచినందులకుఁ బో యితఁ డింతగ మీఱి మేటితుం
టరి యయిపోయె నీతని హడావుడి మిన్నులు ముట్టుచుండె నీ
తెఱువు మఱల్పకున్న గడిదేఱినకొంటెలగోపుఁ డయ్యెడిన్.

చ. పసితనమందె తీర్పనగు బాలుర నెంతయుఁ బేర్మిఁ గానిచో
మసగొని కానివృత్తులకు మార్గము గందురు చెందరాని దు
ర్వ్యసనము లొంది కాపురుషపద్ధతులం గమకింత్రు పెద్దలై
నిసువుల మంచిచెడ్డల గుణించుటఁ దల్లియె కారణంబగున్.

చ. ఒకచెలకోలఁ జేతఁగొని యొయ్యన బాలకుఁ డేగినట్టి ది
క్కుకుఁ జని వానిజాడ నొకకోణమునం గని పట్టఁబోవ చి
క్కక పరుగెత్తె వాఁడు కని కారుణికత్వము లేక పట్టి త
ప్పక గుణపారము ద్దెలుపు భావముతో వెనువెంట నేఁగుచున్.

చ. నిలు నిలు బాలకృష్ణ! యిఁక నీమదుకు ల్సహీయింపఁబోను భా
మలు వచించినట్లు కడు మాయలమారివి వారియిండ్లలోఁ
జలిపిన దుష్టకృత్యములు స్పష్టముగాఁ గనిపించె నింక నీ
పలువతనాల కెంతటికిఁ బారము కన్పడదేమొ చూచెదన్.

ఉ. చిక్క నటంచు నెవ్వరికిఁ జిక్కియుఁ జిక్కనిరీతిఁ దోఁచుచున్
జక్కఁగఁ బారిపోదు వఁట చక్కలిగింతలుఁ బెట్టుచుండు నీ
టక్కరిమాయఁ గప్పెదఁట డంబు విడంబనఁ జేసెనంట నే
చక్కని నాకుఁ జిక్కవొ విచారణఁ జేసెద నిగ్గు తేల్చెదన్.

గీ. అంత కంతకు దుశ్చేష్ట లధిక మయ్యెఁ
బట్టుకొనఁబోవఁ జిక్కవు పారిపోదు
వెంతబలవంతుఁడవొ నీ యుదంత మేమొ
యంతు గనుగొందు నే నని పంతగించి.

మ. మొగమున ఘర్మబిందువులు ముత్తెములట్లు స్రవింపఁ బాదముల్
తొగరుకొనంగ భారమునఁ దూలుచు కౌ నురియాడఁ గొంగు రఁ
గుగ దిగజార హారములు గోరముగా నురియాడ నయ్యశో
ద గమనవేగ మొప్ప వితతంబుగ బాలకు నెంట నంటెడున్.

క. చిఱుగజ్జెలు ఘల్లు రనుచు
మొరయఁగఁ గ్రేళ్ళురుకు లేఁగఁ బోలి హాయలుగా
నుఱుకుచు గంతులు వేయుచు
జిఱుపాప యశోదముందుఁ జిక్కక పాఱున్.

ఉ. చేతులఁ జిక్కిన ట్లగును జిక్కకఁ చెంగున దూకి పాఱెడున్
బాతర లాడుచో వెనుక ప్రక్కఁ గనంబడుఁ బట్టఁబూనుచో
బ్రాతి నదృశ్యుఁడౌ నిటుల బాలుఁడు తల్లిఁ గలంపఁజొచ్చె వి
ఖ్యాతుఁ డనంతుఁ డీశ్వరుఁడు కట్టడి నోర్చునె? యెట్టిభంగులన్.

శా. ఏమీ? చిక్కక పారిపోయెదవ! కానీ చూతు నెం దేగెదో!
నీ మాయల్ ప్రజకామినీముఖులపై నేమైన వ్యాపించు నే
మో! మాయాసతి నొంచునేమొ! సుడిగాడ్పున్ బండి భంజించు నే
మో! మీ తల్లిని గండ్లుమాయవుసుమీ! యోజింపు గోపాలకా!

శా. ఏమైననన్ సరె; నిన్నుఁ బట్టనగు నే నీనాఁడు నిద్రింపనా;
గోము ల్దీరిచి పెంచినందులకు నాకున్ మబ్బుఁ బూయంగ నే
మేమో యెత్తులు వేయుచుంటి; విఁక నీ విప్పట్ల రాఁరమ్ము! లే
దా! మోహమ్ము త్యజించి పోయెదఁ దపోధర్మంబుఁ బాటింపఁగన్.

చ. అని దృఢచిత్తయై వెదకు నమ్మ పయిం దయ గల్గఁబోలు ప్ర
క్కనఁ గనిపించె బాలకుఁడు కన్నుల నీరము గ్రుమ్మరించుచున్
వణకుచు భీతపోతమునెపమ్మునఁ; గన్గొని యయ్యశోద గొ
బ్బునఁ జని వానిఁ బట్టుకొని పొంగుచు వెక్క సమూర నిట్లనున్.

క. ఓహో యెవ్వరికందని
సాహసులా వీరు నేఁడు చయ్యన నాకే
యూహామెయిఁ జిక్కిరో నిజ
మూహింపం దరమె హేతు వుండు నదేమో!

వ. అని పలికి

క. చెలగోలఁ బట్టికొట్టన్
దలకొని చే యెత్తి ముద్దు తనయుముఖమ్మున్
దిలకించి కొట్ట నోపక
తలఁపు ల్దిగ ద్రావి కోల ధరణిన్ విసరెన్.

ఆ. వె. వరశిరీషకుసుమ సురుచిరాకారునిఁ
గొట్టరాదు పట్టి కట్టివేసి
బుద్ధిఁ జెప్పవలయుఁ బోయెద ననుచును
బట్టి లాగుకొనుచుఁ బడఁతి నడచె.

సీ. జలజదళంబులందలి హిమాంబువులట్లు
          జిలుగుఁ గన్నుల నశ్రు లొలుకువాని
    లోలమౌ బాలతమాలవృక్షములీలఁ
          దను వెల్లఁ గంపించి వణకువాని
    లలితమై చలియించు తలిరుటాకువిధానఁ
          దడఁబడుచున్న పాదములవాని
    షడ్జమస్థాయిలో స్వగమూర్ఛనముక్రీతి
          డంబుగా వణఁకు కంఠంబువాని

తే. కొట్టకే యెన్నఁడిటువంటికొంటెపనులు
    సేయనే క్షమింపవె యని చెప్పువానిఁ
    భీతునివిధానఁ బైకిఁ గన్పించువానిఁ
    బట్టి బాధింపఁ గొనిపోయెఁ బడఁతిచిన్న.

సీ. సందైనఁ దల దూర్చి జారిపోవుటకై
          తగునుపాయము లెన్నొ తలయుచుండఁ
    బట్టు వీడఁ దలంచి పరిపరివిధముల
          గునియుచు ముద్దుగాఁ బెనఁగులాడు
    మాతృదేవిమనంబు మమత గెట్టింపఁగాఁ
          బారిఁబారిఁ గుసిలింత లురియుచుండఁ
    గరుణారసము పొంగి పొరలుచో విడు నంచు
          బావురుమని యేడ్చి బెరువు నింపు

తే. నమ్మకము కల్గునట్లు నానావిధముల
    బాసలొనరించి దండనఁ బాయఁ జూచు
    నెన్ని సేసినఁ గాని యాయన్నమిన్న
    బాలు గుణపాలుఁ బట్టినపట్టు విడదు.

చ. చని చని యొక్కఱోలు గని చయ్యన దానికిఁ గట్టివేయఁగా
    మనమున నెంచి వల్లవకుమారకు లిచ్చిన త్రాడు పట్టి పా
    పనికటిసీమఁ జుట్టుటకుఁ బాల్గొనెఁ గాని యజాండభాండముల్
    పరుపసియున్న బొజ్జ నది పట్టునె? చుట్టునె? కట్టనేర్చునే?

గీ. ఎన్నియో త్రాళ్లు దెప్పించె నన్ని చేర్చి
ముళ్లు వెట్టించె దానితో ముద్దుబాలు
నడుము బిగియింప యత్నించె బొడవు చాల
కొక్కచుట్టైని తిరుగక యుండెఁ ద్రాడు.

మ. ఇది యేమో మటుమాయ యింటఁ గల త్రాళ్లెన్నని దెప్పించి యొ
ప్పిద మా రీతిని ముళ్ళు వేసితి మింకం బృథ్వీధరవ్రాతమున్
బొదవం జాలెడు త్రాడు బాలునడుముం బూర్ణంబుగాఁ జుట్ట దం
తదియా యీని కటిప్రదేశ మరరే యాశ్చర్య మై తోఁచెడిన్.

శా. కానీ మాయలమారికృష్ణ యిది నీకర్జంబె యేమైన ని
న్నినాఁ డింతటితోడనే విడువ నున్నింపన్ దనూజుండవై
నా నేమంబును దీర్చెదో పరుఁడవై నానావిధారిష్టమా
దీనావస్థ ఘటించెదో యనుచు నుద్దిష్టాంతరంగంబునన్.

గీ. నిశ్చలకృతప్రతిజ్ఞయై నిలిచి యున్న
తల్లియాశయముఘటింపదలఁచి శౌరి
తన్ను బంధింపఁదలఁచిన త్రాడు మిగులు
నట్లుగావించె నదిగాంచి యంబుజాక్షి.

గీ. పట్టి నడుమున కాత్రాడు చుట్టివేసి
ఱోటికిం గట్టె నవ్విరాడ్రూపు నప్పు
డెవరి కేవిధంబునఁ గాని యెన్నఁడేని
పట్టువడని శ్రీహరి నేఁడు పట్టువడియె.

గీ. అయ్యులూఖలమున బద్ధుఁడైన బాలుఁ
డెట్టులుం బోవఁజాలక యట్టు నిట్టు
ఱోటిచుట్టును దిరిగి యారాటపడఁగఁ
తల్లి యదిగాంచి యుల్లము తల్లడిల్ల.

సీ. పిన్నవాఁ డని యెంచి మన్నింతు వంటినా
యంతకంతకు దుడు కధిక మయ్యెఁ;
హితవులు సెప్పి దుర్మతము దీర్చెదనన్నఁ
బెద్ద లూహింపని సుద్దు లాడు

వానితో నేమని వారింపకుందునా?
లోకాపవాదముల్ జోక మయ్యెఁ
గోపించి తుంటరికోపు లాపుద మన్న
నవనవా స్త్రులనాడి నవ్వఁజేయు

తే. హింస పెట్టి బోధింపఁగా నెంత మన్నఁ
జేతులే రావు నేనేమి సేయుదాన
బాలుఁ డేలీల సన్మార్గ లోలుఁ డౌనొ!
తల్లి హృదయము చల్లనౌ తలఁపు గనునొ!

క. అని చింతించి పదంబడి
మనమున నూరట వహించి మహిళామణి గో
బ్బునఁ జని గృహకృత్యంబులఁ
బొనరింపన్ లోని కేగఁ బుత్రువిడిచియున్.

ఉ. ఎన్నఁడు నేని గోప మన నేమొ యెఱుంగని తల్లియంతగాఁ
జిన్నరికూనపై నలుకఁ జెందు టదేలనొ? కన్నులారఁగాఁ
గన్నయ కొంటెచేష్టలను గాంచి యెఱుంగదొ మున్ను క్రొత్తలౌ
మున్నవి కారణార్థము లేవొ జనియించెనుగాక చేరువై.

ఉ. అక్కడ గొప్ప నైన యమళార్జునవృక్షము లుండె ఱోటికిం
బ్రక్కగ నవ్వి పృధ్విపయి రాలెడుకాలము చేరువౌటచే
నెక్కడ లేని కోపము వహించె యశోద కుమారు ఱోటికిం
గ్రక్కునఁ గట్టె నిట్లయగుఁగా విధిలీల లనూహ్యవైఖరుల్.

ఉ. ఎప్పటి కెవ్వి యెవ్వరికి నెవ్విధిఁ దారసిలంగ నున్నవో
యప్పటి కవ్వి వారలకు నవ్విధిఁ జేరఁగ వచ్చు నెన్నఁడున్
దప్పవు తప్పఁజూచుటలు దైవము నొప్పరికించు తప్పులౌ
నొప్పి నిజానుభూతి గను యోగ్యులభాగ్యమె భోగ్య ముర్విపై.

సీ. నరవాహనుం డంప వరపుత్రులు నలకూ
బరమణిగ్రీవు లన్ వా రిరువురు
శంకరదూత లై చని రజతాద్రిని
ఫాలాక్షుకొల్వులోఁ బరిఢవిల్లి

యొకనాఁడు చెలరేగి యుద్యానవనముల
గంధర్వకాంతలఁ గలసిమెలసి
మధుపానవివశు లై మగువలు దారు ది
గంబరులై పాడి యాడుచుండ

తే. నారదమునీంద్రుఁ డద్రిసిఁ జేర వచ్చెఁ
గాంచి మగువలు వస్త్రముల్ గట్టికొనిరి
పురుషులు మదించి యట్టులె తిరుగుచుండ
బ్రహ్మమానసపుత్రుఁ డవ్వారిఁ గాంచి.

గీ. వెఱఁగుపడి వీరు చిత్రప్రవృత్తివారు
ధనదు పుత్రకు లౌటఁ బోతరముఁ జెంది
గర్వమున మిన్ను మన్నును గాంచనేర
రౌర! ధన మెంతటియనర్థకారి యౌను.

మ. ధనగర్వాంధుఁడు కన్నుగానఁ డుఱకే దర్పించు నార్తాళియు
మ్మనవుల్ గైకొనఁ డార్యధర్మముల సమ్మానింపఁ డేప్రొద్దు ని
ర్ధనుఁడో చిక్కియు శ్రాంతుఁ డయ్యు నిజధర్మవ్యాపృతిఁ న్మానఁ డా
ధనికుం గన్నుల విప్పఁ జేయఁ గల దీదారిద్ర్యమే యెన్నఁగన్.

చ. అని మది నెంచి గుహ్యపతియాత్మజులం భువి నారుదివ్యహా
యనములు మద్ది వృక్షములునై పడియుండుఁ డటంచు గోకులం
బున హరి కృష్ణదేవుఁ డయి పుట్టి యులూఖల బంధితుండు నై
యెనసిన శాపమోచనము నేర్పడు నం చని పల్కియంతటన్.

క. చనె నారదుండు ధనదుని
తనయులశాపంబు తీరుతటి యేర్పడఁగా
జనని యశోదాసతి కృ
ష్ణుని గట్టెను ఱోట మిగులఁ జోద్యము గాఁగన్.

క. అజరుద్రాదుల కేనియు
నిజసతి కేనిన్ మహోగ్రనియతుల కైనన్
సుజనుల కైనను జిక్కని
త్రిజగత్పతి చిక్కె నొక్క తెఱవకరములన్.

గీ. అట్లు బంధితుఁ డై యున్న యర్భకుండు
మెల్ల మెల్లఁగ మోకాళ్ల మీఁదఁ దోఁగి
యాడుచుం బోయి వృక్షమధ్యమునఁ జేరి
ఱోలు తరువుల కానించి కూల లాగె.

ఉ. అంతట వృక్షముల్ ఫెళఫెళార్భటు లుప్పతిలంగ వ్రేళ్లతో
సాంతము గుల్లగింపఁబడి క్ష్మాతలిఁ గుప్పగఁ గూలిపోయె శా
పాంతము గాన యక్షవిభునాత్మజు లిర్వురు స్వస్వరూపులై
చెంతకుఁ జేరి శ్రీవిభుని చిన్మయరూపముఁ గాంచి మ్రొక్కుచున్.

శా. దేవా! దీనశరణ్యా! పాలయ మహాదేవాదిదేవా! వికుం
ఠావాసా! నతలోక పాలనవిలోలా! భక్తచింతామణీ!
భావాతీత వినోద ఖేలనకళాప్రావీణ్యా! దామోదరా!
శ్రీవత్సాంకితదివ్యవక్షా! కరుణాసింధూ! రమావల్లభా!

సీ. మత్స్యమై సోమకు మథియించి వేధకు
నిగమము లిచ్చిన నేత వీవు
కూర్మమై మంధరకుధరము వహియించి
పాలవెల్లి మథించు ప్రభుఁడ వీవు
ఆదివరాహమై యాహిరణ్యాక్షునిఁ
జంపి భూసతిఁ గొన్న చతురుఁ డీవు
ఘననృసింహుఁడ వౌచుఁ గనకకశిపుఁ ద్రుంచి
ప్రహ్లాదు నోమిన ప్రభుఁడవీవు

తే. వటుఁడ వై బలి నొంచిన నటుఁడ వీవు
దాశరథి వయి రావణదర్ప మార్చు
పురుషుఁడవు నీవు బలరామమూర్తి వగుచు
క్ష్మాపతుల నోహటించిన శౌరి వీవు.

క. శిశుపాల దంతవక్త్రుల
విశసింపం బుట్టి నందువేశ్మమునందున్
వసుఁడవు నై వర్తింతువు
శిశువవు కా వయ్యా నీవు శ్రీహరి! కృష్ణా!

క. అని యనేకవిధంబుల హరినిబ్రస్తు
తించియుఁ గుబేరనందను ల్దివికిఁ జనిరి
యచటిచిత్రములం గాంచునట్టి గోప
సుతులు నివ్వెర పడి కృష్ణుఁ జూచుచుండ్రు.

క. పిడుఁ గడఁచిన శబ్దము వినఁ
బడియాదవు లెల్ల మిగుల భయపడి గుములై
నడివడిఁ బదములు వేయుచు
బుడుతని పోడఁ గాంచి చుట్టు ముట్టిరి కడఁకన్.

వ. అంత నందుఁ డొక్కింత యాలోచించి యమందానందకందళితహృదయారవిందుండై మందహాసరుచు లాననంబునఁ జెలువంద నిజకాంతామణిఁ గాంచి.

గీ. వాన లేని వట్టిపిడుగు వసుధఁ బుట్టె
నెందు కా వేదన వహింప నేదొ చిత్ర
మొదవియుండును పోదము ముదము గదురఁ
గందము కుమారుఁ గన్నులకఱవు తీర.

మ. అని ధైర్యంబు యశోదకుం గఱపి స్థైర్యప్రాప్తుఁడై కాంతతోఁ
జనె నందుండు కుమారుఁ గట్టినప్రదేశంబందుఁ జూడంగఁ గూ
లినవృక్షంబులు రెంటికిన్ నడుమఁ గేళీలోలుఁడై యున్న నం
దను వీక్షించిరి నేత్రపర్వముగ నానందంబు చెన్నారఁగన్.

మ. శరవేగంబునఁ జేరఁ బాఱి కరము ల్సాపంగఁ గన్నయ్య ము
ప్పిరిమోదంబునఁ దల్లిహస్తములలోఁ బూబంతియై వ్రాలె న
త్తఱి బంధమ్ములు విప్పి యెత్తుకొని మూర్ధంబల్ల మూర్కొంచు శ్రీ
హరి! కృష్ణా! నిను నెంత చేసితిని నా హస్తాలతో నంచునున్.

క. కట్టితి ఱోటికిని నిను నేఁ
జెట్టను బాపిష్ఠురాలఁ జిత్తము చెడఁగా
నెట్టెటు వాపోయితివో
చెట్లులు పడిపోవునపుడు చిన్నికుమారా!

గీ. అని యశోద బిట్టు నడరుచు నుప్పెత
తప్పదయ్యె నీకుఁ దండ్రి! యెట్లు
చెట్లు పడియుఁ జెక్కు చెదరవు శ్రీహరి
కృప యిదంచు మదిని నెంచి నిలిచె.

శా. ఎన్నోనాళ్లుగ నిల్చియున్నవికదా యీవృక్షముల్ నేఁటికీ
తెన్నెన్న కూఁకటివ్రేళ్లతోఁ గదలి పృథ్విన్ గూలఁగా నేల? యే
బన్నంబో తల సూపఁబోలు మొదలై ప్రాప్తించె నిబ్భంగి య
న్నన్నా! యెంత ఘటిల్లెనంచు జడులై రయ్యాదవుల్ భ్రాంతిచేన్

ఉ. అచ్చట సర్వముం గనుచు నాడుచు నుండిన గోపబాలు రా
ముచ్చట లాలకించి యిది మోసము కాదు కుమారకృష్ణుఁడే
వ్రచ్చెను రెండువృక్షముల వానికి ఱోలు దగిల్చి యెవ్వరో
వచ్చిరి పెద్దవారు నుతిపాడిరి యాడిరి వీనితోడుతన్.

గీ. ఎగిరిపోయిరి పావురా లెగసినట్లు
లెచటికో యేమొ యని తెల్ప నచటివారు
విస్మయమునంది తోఁచినవిధుల ననుచు
నెచటివా రప్పు డిండ్లకు నేఁగి రంత.

ఉ. బాలకుఁ జంక నెత్తికొని ప్రాకృతుగాఁ దలపోసి శౌరియే
పాలన సేసెఁగాక పసిబాలుఁడ వేడ మహావిపత్తికిం
బాలగు టేడ? నయ్యయొ! ప్రపంచమునం దిటువంటిఘోరముల్
పోలునె? యంచు ఖిన్న యయి పొక్కుచు నేఁగె లతాంగి యింటికిన్.

గీ. ఆదినంబున జన్మర్క్ష మౌట సుదతి
పుత్త్రు తలనంటి లాలలు వోసి విందు
సేసె గోపాలురకునెల్లఁ జెలఁగి వారు
భోజనానంతరమున సమ్మోదము గదుర.

సీ. కులవృద్ధుతో వృష్ణికుల సంభవులు చేరి
• సభఁ జేసి యానాటి చరితములను
ముచ్చటించుచుఁ దీరిపోయిన యాపద
లొక్కటొక్కటి వ్రేళ్ల లెక్క లిడుచు

బలరామకృష్ణు లుద్భవమైన దాదిగా
వ్రేపల్లెలో నెన్నొ వింత లౌదవెఁ
గాంచిన మేమొ! దుర్భిక్ష్యము దుర్నిమి
త్తములఫలం బెట్లు దారసిలునో

తే. ప్రతినిమేషము భీతియే బాలకునకు
నెట్లుదీరంగవచ్చు నిక్కట్లు మన మిఁక
కేమి సేయుద మని వచియించుచున్న
యాప్తులం గాంచి యుపనందుఁ డనియె నిట్లు.

సీ. నిన్న మొన్న నె కదా చన్నిచ్చు నెపమునఁ
బాడుపూతన వచ్చి గోడు సేసె
సుడిగాలి యై రాక్షసుఁడు చిన్నికృష్ణయ్య
నెత్తుకపోయి తా నెగసె దివికి
బండిలో దూరి పాపను ద్రొక్క బోవఁగా
నరుదెంచె ముక్కడియసురుఁ డొక్కఁ
డెన్నాళ్లనుండియో యున్న మద్దులు నేఁడు
కూలిపోయెను గృష్ణబాలుపైన

తే. నందనముఁ జూచుచుంటి మీ యద్భుతములు
బాలుఁడా చెక్కు చెదరఁడు పాప మెంచు
భూతములు పోతరము పీఁగిపోవు వీని
నెవఁడు కాపాడుచున్నాఁడో యిన్ని విధుల.

గీ. దుర్నిమిత్తము లయ్యును దొసఁగుపొసఁగ
కుంటచే మనబాలు రేగోడు వడక
హాయిగా నుండి యుంటచే నరయ నివియు
శ్రేయములే యౌను దుఃఖముఁ జెందవలదు.

ఉ. ఐనను గోకులంబున ననర్థము లన్నియు వెంటవెంటనే
పూని ప్రజావళిన్ గలఁత పుచ్చెడుఁ గావునఁ గొంతకాల మెం
దో నివసించు టొప్పు మన మూరట దీరఁగ సందియంబుతో
మానవు లుండఁబోల దనుమానమె పూనెడు ఘోరభూతమా.

కం. ముందే యోజించితి సి
సందర్భము లన్ని నేను సకలవిధములన్
బృందావనభూమియె మన
కందఱకుం దగిన వసతి యై రహియించున్.

గీ. మన పశుగ్రాసముల కేమి యునికి కేమి
యన్నివిధముల యోగ్యమౌ నా స్థలంబు
పోద మని తెల్పు నుపనందు బోధములకు
వల్లె యని రెల్లగొల్ల వా రుల్ల సిలుచు.

గీ. పయనమై యాదవులు తమబండ్లు గట్టి
కలసమస్తము నుంచి మందలును దాము
సిద్ధపడి బృందవనిఁ జేరఁ జెలఁగి యంద
ఱొకరి కొక్కరు ప్రోత్సాహ మొసఁగుకొనుచు.

సీ. మందమందమ్ముగా మందలు మునుముందు
  కందోవవిందుగాఁ గదలుచుండ
బాలురు వృద్ధులు పడఁతు లెక్కినబండ్లు
  వెనువెంట బారుగా వెడలుచుండ
విల్లు నంబులు దాల్చి వీరులౌ గోపకు
  లిఱుగెలంకుల రక్ష జరుపుచుండ
దప్పెట్లు గొమ్ములు డాపాలు డుడుము లా
  దులు బహుతూర్యముల్ చెలఁగుచుండ

తే. దమపురోహితు లెల్ల దఱలిరాఁగ
గొల్లవా రెల్లరపుడు వ్రేపల్లె వీడి
చల్లచల్లఁగఁ బయనము ల్సలిపి చేరి
కొనిరి బృందావనంబునఁ గోర్కెలూరఁ.

గీ. రోహిణీయశోదలు కూడి రౌహిణేయ
కృష్ణులను నొక్కబండిలో నెక్కి వారి
ముద్దుముచ్చట్లఁ బ్రొద్దును బుచ్చుకొనుచు
జెలఁగి బృందావనమ్మును జేరుకొనిరి.

గీ. అట్లు బృందావనమ్మున కరిగి బండ్ల
నర్ధచంద్రాకృతిగ నిల్పి యావరణము
నేర్పరించి గోపాలకు లింపు గదుర
నందు బసఁజేసి యుండి రానందమునను.

ఉ. అచ్చటిసైకతస్థలము లయ్యమునానదిపొంగు హంగులున్
బచ్చికబీళ్లు క్రేళ్లురుకఁ బారెడు లేళ్లు నికుంజపుంజముల్
ముచ్చటఁ దీర్చుచున్న యవి మోదముఁ జెందుచు నాడుకొంటకై
యిచ్చట బాగు బా గనుచు నెంతయు మెచ్చిరి బాలు రెల్లరున్.

సీ. వివిధకుంజలతాంతవృక్ష సంకీర్ణమై
పరఁగుగోవర్ధనపర్వతంబు
నొఱసిపాదుచుఁ గ్రింద ధరణీసతీవేణి
నాఁదోఁచు వరయమునాస్రవంతి
తత్తీరమున సైకతస్థలంబుల నొప్పు
నానావిహంగమ నాట్యకేళి
పచ్చికబీళ్లలోఁ బడి చెంగుచెంగున
క్రేళ్లుఱికెడు కన్నెలేళ్ల సొబఁగు
తే. తీవెపందిళ్లు సెలయేళ్లు రీవిఁజూపు
బహుమృగశకుంతసంతానభరిత మగుచుఁ
బ్రకృతిమహనీయసౌభాగ్యభవన మనఁగఁ
దనరుచున్నది రమ్యబృందావనంబు

సీ. ఒయ్యార మొలుకఁ గుహూ కుహూ యని
హాయి హాయిగాఁ బాడెడు కోయిలమ్మ
పుచ్ఛముల్ విప్పి యపూర్వభంగిమముల
నృత్యము తెలయించు నెమలిపడుచు
వచ్చి రాని బడాయి ముచ్చటచ్చట లాడి
కులికి కిలారించు చిలుకభామ
రంగు రంగులరేవిఁ జెంగలించుచు ముద్దు
లొలికి పాఱఁగఁ జౌటుపులుఁగుపెద్ద

తే. బూర లూదెడుచిన్నారిగోరువంక
వివిధగాంధారముల గుప్పు విహగతతులు
వఱల నొప్పెడుఁ బ్రకృతిసౌభాగ్యలక్ష్మి
సర్మ్యహర్మ్య వనంబు బృందావనంబు.

గీ. అట్టి రమ్యతలంబుల నర్భకులరు
గూడి బలరామకృష్ణులు కోర్కెలూర
నాడుచుం బాడుచు న్నడయాడుచుండ
వింతయందాల బరిణి యై బృంద మెఱసె.

సీ. మేతలు మాని గోమాతలు తలలెత్తి
యూపఁ బిల్లనగ్రోవు లూదువారు
వెలగలు మాలూరఫలములు గుత్తిఁజేసి
బంతులాటల వింతఁ బరఁగువారు
మొలగజ్జె లందెలు ఘలుఘల్లు మని మ్రోయ
గుప్పిగంతుల ముద్దుగొలుపువార
లుద్దిలుగాఁ జేరి యొండొరు నెదిరించి
యలరి త్రొక్కుడుబిళ్ళ లాడువా

తే. లిసుక తిన్నెలపై నెక్కి యింపుగదుర
నాడువారు సుస్థాయిగాఁ బాడువారు
నగుచు గోపార్భకులు శైశవానుగతుల
మలసి క్రీడింత్రు రామ కృష్ణులను గూడి.

క. బలరామ కృష్ణులిరువురు
పలువిధముల గొల్లపిల్లవారల తోడన్
జెలగుచు ముద్దులుగులుకుచు
సలలితముగ నాడుచుండు సమయమునందున్.

—* వత్సాసుర వధ *—

మ. హరినిం జంపఁగఁ బూని పోయిన సుపర్వారుల్ క్రమం బొప్పఁ గూ
లి రటంచున్ విని కంసుఁ డెంతయును సంక్లేశంబుఁ జెందంగ దు

స్ఫుర గర్వాంధుఁ డొకానొకం డసుర భూభర్తన్ విలోకించి భూ
వర! నైరాశ్య మి దింత యేల ధృతిచేఁ బాలింపుమా కార్యముల్.

శా. నే నుండన్ వెఱ వేల నీకు నధిపా నే నిప్పుడే పోయి నీ
మేనల్లుండ్రను జంపివత్తుఁ జుమి భూమి న్నీ విఁకన్ శాశ్వతుం
డై నెక్కొందు నటంచుఁ జెప్పి ముదితుం డై యన్న నాతండు తో
డ్తోనన్ మందకు వచ్చి గోగణమునందున్ వత్సము ట్లుండఁగన్.

తే. చంద్రికాధవళంబు మాంసలసమున్న
తాంగకము భాంకృతి దళితాశాష్టకంబు
వత్స మది క్రొత్తగాఁ గనంబడుట నెంచి
హరి యిటుల్ వల్కె బలరాము నరసి నగుచు.

శా. అన్నా! చూచితె! వత్స మిద్ది తగు నేత్రానందకందంబుగా
నెన్నం డుం గన మిందు మంద కిది తా నెందుండి యేతెంచెనో
కన్నుల్ నిప్పులు గ్రక్కుచున్నయవి కిన్కం దాల్పుఁగాఁ బోలు నే
నన్నన్ వైర మి దెట్లు లేర్పడియెనో ప్రారబ్ధ సంబద్ధ మై.

చ. అని చిఱునవ్వుతోఁ గదిసి యా సురవైరిని డాసినంత హు
మ్మని దుమికెన్ ముకుందుపయి నా దనుజుం డదిగాంచి వెన్నుఁడున్
గినిసి కరంబు నెత్తి యలిగింతువె నీ పసువా! యటంచు మో
మునఁ జెడ మోదె రక్త మది బోరనఁ గ్రక్కుచు వాఁడు కూలఁగన్.

శా. నేలం గూలినదూడ యప్పుడ కడున్ జిత్రంబుగా రాక్షసుం
డై లోలాక్షుల బాష్పముల్ దొఱల హాహారావ మేపార నా
భీలుండై మడియంగఁ జూచి వెఱ యుద్వేలంబుగా గోపకుల్
శ్రీలోలున్ హరిఁ జేరి నిల్చిరి ధృతిం జేపట్టుచున్ నెమ్మదిన్.

తే. పాపి వత్సాసురుం డట్లు భంగపడుట
బాలగోపాలుఁ డయి జయశీలుఁ డగుట
యరసి వేల్పులు జయ జయ హరి యటంచు
బుష్పవృష్టిని గురిసి రామోద మొప్ప.

—* బకాసురవధ *—

క. పూతనసోదరుఁడు సురా
రాతి యొకం డంత వత్సరాశిసుపాటున్
జేతోవ్యథగాఁ దెలిసి వి
భీతుం డగుకంసుఁ గాంచి పెలుచనఁ బలికెన్.

క. విను ధారుణీశ నీ నె
మ్మనమునఁ గలభీతి నేను మాన్పెద నా బా
లుని నిడ్డ యేగి సమయిం
తును జూడు మటంచు రోషితుం డయి యంతన్.

మ. బకరూపంబు ధరించి గోగణము మేఁపన్ వచ్చు నానంద గో
పకబాలుం గని యన్యచింతనముల న్వర్జించి కాష్ఠాకృతిన్
బ్రకటైకాగ్రతఁ బూని డాయనగు శ్రీభర్తన్ వడిన్ మ్రింగె భీ
తకుమారవ్రజ మెల్ల నొక్కుమొగి నార్తధ్వానముల్ సేయఁగన్.

ఆ.వె. అకట యేమి చెప్పనగు దైత్యుని యవస్థ
కంఠసీమ నున్న కమలనేత్రుఁ
డగ్నివోలెఁ దాప మది యగ్గలంబు సే
యంగఁ గ్రక్కలేఁడు మ్రింగలేఁడు.

చ. విలవిలఁ దన్నుకొంచుఁ బృథివిం బడి యంత బకాసురుండు వి
హ్వలుఁ డగుచున్ బ్రయత్నమునఁ బట్టి హరిన్ వెడలంగఁ గ్రక్కినన్
జలమునఁ గృష్ణుఁ డయ్యసురఁ జయ్యనఁ బట్టి వధించె మేలు మేల్
బళి! బళి! యంచుఁ దన్ను వ్రజబాలురు మిక్కిలి సన్నుతింపగన్.

పం. హారాత్త్రవృద్ధ మస్రపూర్ణ మాయతాంగ శాఖలీ
శితాహతిప్రభగ్నకృత్తసంచయ ముదీర్ణకా
మరోపమమ్ము గా సురారి మాద్యదుగహస్తి రూ
పతీవి మేను వ్యాప్తమైనఁ బాఱఁజూచి బాలకుల్.

మ. తనువో యియ్యది మేరువో తెలియ దీ దైత్యుండు కుంచించె నీ
ఘనదేహం బెటు లింతవాఁ డెటుల భంగం బందెనో చిన్నికృ

ష్ణునిచే సద్దిర ధాత్రి నెందుఁ గలవే చోద్యంబు లిప్పాటి వి
మన నందార్భకు లీల లే మన నగున్ మాయామయుం డీతఁడా.

తే. అని చెలంగుచు నందబాలుని మొగమ్ము
నర్థి గాంచుచు మఱచి యన్యంబు బాహ్య
లోకవిషయ నివర్తితాలోక యోగి
లోకమటు గొంతతడవు జో త్స్నను లగుచు.

—* గోపాలకులతోఁ గృష్ణుని క్రీడలు *—

సీ. శ్రీకృష్ణుఁ డొకనాఁడు చెలఁగి వత్సపులతో
వనభోజనక్రీడ లొనరఁజేయఁ
బ్రహ్మ్యామమున లేచి బాలుర మేల్కొల్పి
కాలకృత్యంబులఁ గడపినంత
నన్నపుఁగావిళ్లు సర్వసామగ్రులు
వేణువులును వక్రవేత్రములును
గొని లేగలను దోలుకొనుచు విక్రీడల
నాడుకొనుచు మాట లాడుకొనుచుఁ

తే. జల్లఁగా యమునాతటిస్థలముఁ జేరి
యుచితపులినస్థలంబును యోగ్యపరచి
యందుఁ గావిళ్లు దించి యానందగతుల
నిందు నందును విహరింతు రింపు గదుర.

సీ. ఇసుకతిన్నెలపైకి నెక్కి కాళ్లను ముంచి
కడఁగి పిచ్చుకగూళ్లు గట్టుచుండ్రు
చిఱుపాళ్లు దుంపలుఁ జేర్చి కాలువలకు
సేతువులం గట్టి చెలఁగుచుండ్రు
చిన్నచె ట్లెగఁబ్రాకి చిత్రముగాఁ గోఁతి
కొమ్మంచు నాటలఁ గులుకుచుండ్రు
సొంపునిండెడు సమశ్రుతులతో మృగపక్షి
శబ్దము లొనరించి సంతసింతు

తే. రిట్టి కౌమారలీలల నింపు లూర
సలుపుచును రామకృష్ణులు శైశవంబు
దీసుచుండిరి గోపాలవార మెల్ల
నేత్రపర్వముగా గమనించుచుండ

గీ. ఒకని చద్ది నింకొకఁడు ప్రక్కకు గదించి
వెదకుకొనుచుండ నవ్వుచు వెక్కిరించు
తనది దాఁచియు వేఱు చద్దినిగుఱించి
వాడులాడును దన దని పంతమూని.

క. కొందఱు వేణువు లూదుచుఁ
గొందఱు శృంగములు పట్టి కొందఱు శ్రుతిలిం
పొందెడు గానముఁ బాడి ప
సందుగ నాడెదరు మిగుల సంభ్రమ మొనరన్.

ఉ. ఆడుచుఁ బోయి ముందు నడయాడెడుకృష్ణకుమారుఁ గాంచి యె
వ్వాఁడు బిరానఁ దేఁ జని వానిని దాకునొ వాఁడె శ్రేష్ఠుఁడం
చాడుచుఁ బందెము ల్వాలికి యందఱు బేరము దీసి వింతగాఁ
గూడి గదింత్రు బాలకుని గోపకుమారకు లుబ్బిపోవుచున్.

సీ. కోయిల మాకన్న హాయిగాఁ గూయునా
యని కుహూనినదము ల్వినుచువారు
మానసౌకసములు మాకన్న హొయలుగా
నడయాడునా? యని నడచువారు
ఐనమయూరము లేమి భరతనాట్యము లేమి
యాడలేనూ యాని యాడువారు
పులుఁగులు మాకన్న ముందుఁ బాఱునె చూత
మని వానిచాయలఁ జనెడువారు

తే కొంగలం జూచి యట్టులే కూయుచుండు
వారు కోతుల తోఁకలఁ బట్టి చెట్టు
లెక్కువారు వివిధపక్షిమృగములధ్వను
లనుకరించెడువారు నై రంద రచట.

ఉ. కొందఱు కప్పలట్లు జలకుండములం బడి యీఁతలాడుచుం
గొందఱు చెట్లపై కెగసి కోఁతులరీతిని దూఁకులాడుచుం
గొందఱు చేతులెత్తి చిఱుకొమ్మల నుయ్యేల లూగుచుండి యి
ట్లొందఱు చిన్నిరూపులుగ హాయిగ నాడుచు నుండి రయ్యెడన్.

సీ. అనునస్కులకు నఖండాద్వయ పరమాత్మ
భవ్యస్వరూపుఁ డై పరఁగువాఁడు
బ్రహ్మవేత్తల కెల్ల బ్రహ్మసాక్షాత్కార
దివ్యానుభూతి నందిచ్చువాఁడు
భక్త్యర్చనావిధు ల్పాటించువారికిఁ
బరదైవతముగఁ గన్పడెడువాఁడు
మాయావిమోహవిభ్రాంత మానసులకు
బాలుడుగాఁ గానఁబడెడువాఁడు

తే. నిర్గుణానందనిర్మల నియతభూతి
హృదయ మర్పించు సుకృతుల కిచ్చువాఁడు
విష్ణు వాభీరకులమున వెలసె నట్టి
లట్టిపుణ్యులో గోపాలు రెల్లవిధుల.

గీ. ఏకృపావను పదధూళి సోకినంత
శిల మనుష్యాంగనాకృతిఁ జెందఁగలిగె
నట్టిమహనీయు సాహచర్యమున నలరు
ప్రాప్తి చేసిరె బాలురభాగ్య మేమొ?

—* అఘాసురవధ *—

గీ. పూతనా బకాసురులకు ముద్దుతమ్ముఁ
డఘుఁ డనెడువాఁడు బృందావనానంతరమునఁ
జేరెఁ గంసుని పంపునఁ జిన్నికృష్ణు
నెడఁ బ్రతీకారమొనరింప నిచ్ఛ గలిగి.

ఉ. బాలకు లాడుచుండఁ గని పాపి యఘాసురుఁ డోర్వలేక గో
పాలకుమారులం దఱపి పడ్డల నావుల నొక్కమాఱుగాఁ

దాలువులందుఁ జేర్చి కరి తామరతూండ్లు గ్రసించు పోలికన్
లీలఁగ మ్రింగివేయుటలు లెస్స యటంచుఁ దలంచెఁ గ్రూరుఁడై.

మ. ఒకకార్యంబున మూఁడు కామ్యములు నాకుత్సాహముం గూర్చు వా
మకసోదర్యులఁ ద్రుంచినట్టియఘమున్ మట్టాడుటల్ కంస నా
యకునావేదన దీర్చుటల్ మఱియు నీ యాభీరవంశాంకుర
ప్రకరంబున్ విదళించుటల్ పొసఁగు నౌరా యంచు యోజించుచున్.

క. బాలురఁ గూల్చినచో గో
పాలురు భర మోర్వలేక పడి చత్తురు నా
భీలముగా నజగరమై
పోలఁగ వసియింతు బృందభూమి నటంచున్.

మ. విపులాభీలతరాస్యగహ్వరము పృథ్వీవ్యోమమార్గాంతరం
బుపసంధించెడురీతి విప్పుకొని దీర్ఘోచ్ఛ్వాసము ల్దీయుచున్
విపరీతంబుగ నాల్కఁ జాపి వడిగా విశ్రాంతరాళంబు మ్రిం
గు పటాటోపముతోడఁ బెంజిలువ యై క్రూరాసురుం డొప్పుచున్.

సీ. అధరోష్ఠపర్వత మవనీతలం బంట
వినువీథిఁ దాఁకు పైపెదవి దనర
గాఢాంధకారదుర్గమకంధరము వోలె
గంభీరవిపుల వక్త్రంబు దోఁప
గిరిశృంగములఁ బోలి యిఱుకెలంకుల నుండు
దీర్ఘదంష్ట్రిలు భయోద్వేగ మొసఁగ
రాచమార్గమురీతిఁ దోఁచునాల్క విచిత్ర
వదనగహ్వరమునఁ బొదలుచుండ

తే. విలయవాతమురీతి నూర్పులు చెలంగ
దావశిఖలట్లు చూపులతాప మొసర
బాలురం బట్టి మ్రింగు తాత్పర్యమూని
యజగరం బయి పడియుండె నఘుఁడు పుడమి.

క. కదలఁడుఁ బొదలఁడు వింతగ
నోదిగిన దది మృగమొ యేమొ యున్నతనుధరా

స్ఫుదమై తోఁచెడు నయ్యెడ
నది యేమో యనుచు భీతు లైరి కుమారుల్.

శా. ఏదైనన్ సరె కృష్ణుఁ డుండెనుగదా యీ మాయభూతంబు, లె
న్నే దావాగ్నికి ద్రుగ్గు జంతువులుగావే యింతమాత్రానకున్
వాదా లేల? బకాసుర స్థితిని విస్పష్టంబుగా జూచియున్
ఖేదం బొందుట దుర్బలత్వము మఱిం గ్లీబత్వమున్ దెల్పెడిన్.

క. అని యొండొరు లాలోచన
లొనరించుచుఁ గృష్ణుముఖము నొయ్యనఁ గని నాం
త్వనభావము లొప్పారఁగ
మన కేభయ మొదవ దంచు మదిఁ దలఁచుటయున్.

శా. శ్రీకృష్ణుం డటు పాఱఁజూచి సురవైరిన్ జక్క గుర్తించి నా
త్మేనుండై పసుపాలు రందఱను రక్షింపం దలం పూని మి
థ్యాకారుం డతఁ డాసురాధముఁడు మీ రవ్వానికిం దాపుగాఁ
బోకుం డంచు వచించె బాలకులతో మున్ముందుగా నంతటన్.

సీ. సుడిగాలి యురవడిఁ బడి చెదఱుగఁ బాఱు
దూది పింజలవోలె దూడలెల్ల
సురియుగుండమునందు విఱియఁబాఱుచునున్న
యణుసహస్రములట్లు లక్ష్యసులును
నఘదైత్యు నిశ్వసనానిలవేగమునందు
వఱలు రేణువులయి యరిగి యరిగి
వదనగుహాంతరవర్తను లై పోయి
కృష్ణురాకను నిరీక్షించి యుండి

తే. యాపదుద్ధారకా! కరుణాంతరంగ!
బాలగోపాలకృష్ణ! కృపాలవాల!
రావె! బ్రోవవే! యనుచు మొఱలిడుచుండి
రయ్యఘాసురవక్త్రమం దార్తిఁ బడుచు.

ఆ.వె. తనవిరోధి నందతనయుడు కృష్ణుండు
వత్సపులను గూడి వదనమందుఁ

జేరకునికిఁ జింతఁజేసి నిశాటుఁడు
నమలఁడయ్యె వారి విమతుఁ డౌట.

మ. తనపై భారము మోపి రక్షణకళాదక్షుండుగా నెంచి కొ
ల్చినగోపాలకుమారు లయ్యసురుకుక్షిం జేరి రక్షింపఁ జా
లినసాయంబు లభింపకున్కిఁ గడుజాలిం బొంది దుఃఖించుచోఁ
గని కృష్ణుండు విలోలుఁడై విమతశిక్షాదక్షుఁ డై గొబ్బునన్.

మ. సకలాత్ముండు దురాత్మదానవజగత్సంహారదక్షుండు దీ
నకృపాసాగరుఁ డాదిమూర్తి త్రిజగన్మాన్యుండు పుణ్యుండు గో
పకుమారావనదీక్షఁ గైకొని రిపుధ్వంసంబు గావింప ను
త్సుకుఁ డై చొచ్చె నఘాసురాస్యమునయందుం దేవతల్ కుందఁగన్.

మ. అమరేంద్రుండును సర్వదేవతలు రుద్రాదిత్యులున్ బ్రహ్మయున్
గుములై యాకసమందు నిల్చి ఘనుఁ డీ గోపాలకృష్ణుండు దు
ర్గమ మా దైత్యునికుక్షిలోఁ బడె నహో! కానున్న దేమో యటం
చు మనోదార్ఢ్యము గోలుపోయి కనులశ్రుల్ గ్రమ్మఁగాఁ జూచుచోన్.

మ. ఘనుఁ డాకృష్ణకుమారుఁ డట్లు జఠరాకారంబులో నున్న దై
త్యుని కంఠంబునఁ జేరి దేహము మహోత్తుంగాద్రిరూపంబుగాఁ
బెనిచెన్ దానవుఁ డూర్పు నేరక మహాభీష్మంబుగా రొజుచున్
దను పల్లాడఁగ లోచనద్వయము పాత్రప్రాయ మై వెల్వడన్.

ఉ. అంతకు నంతకుం దను వనంతముగాఁ గడ లంటఁ బెంచి శ్రీ
కాంతుఁ డఘాసురున్ వదనగహ్వర మొత్తుచుఁ జిత్తు సేయ దు
ర్దాంత తదీయ విస్తృతికిఁ దాళక ఘర్మనదీప్రవాహముల్
వింతపథాలఁ బట్టుకొని వే యమునానదిఁ జేరఁ బాఱఁగన్.

చ. ఇది కనుగట్టువిద్య యగునేమొ? గుహాముఖ మానగించచేఁ
బదిలముగా బిగింపఁబడెఁ బంకజ మొండు విశాలమౌ మహా
హ్రదమును గప్పివేయునది యయ్యెఁ గపిత్థఫలం బొకండు దు
ర్మదకరివక్త్రరంధ్రము సమాంతముగా బిగియించి వైచెడున్.

వ. అని దైత్యుండు చింతించిన

మ. ఒకపాదంబున భూమి నింకొకటిచే వ్యోమప్రదేశంబు గో
రిక దీరంగఁ దృతీయమందుఁ దను బ్రార్థింపంగ దైత్యేంద్రుమ
స్తకమం దుంచి యణంచినట్టిహరి విశ్వవ్యాపకుండై నరాం
తకుఁ డా నయ్యఘనామకాసురునివక్త్రద్వారమున్ మూయఁడే.

కం. పతితునికంఠబిలంబును
వితతముగాఁ గప్పె శౌరివిస్తృతతనుఁడై
యతఁడు భరింపక బాధల
క్షితిపైఁ బడి పొఱలు చుండెఁ జింతావశుఁ డై.

గీ. కచ్చితమ్ముగ బిగిసినకంఠబిలము
నుండి వెలువడఁజాలక యుదరజనిత
దుష్టవాయువు కుంభించి తుదకు నెట్లొ
బ్రహ్మరంధ్రము విరియుచు బయలువెడలె

మ. అటులారాక్షసుబ్రహ్మరంధ్రమును వ్రయ్యల్ సేసి దుర్వాయు వ
క్కటఁ దీవ్రంబుగఁ బృథ్విపై వెడలి వృక్షవ్రాతముం గూల్చె న
క్కుటిలుండుం గులిశాహతం బగుమహాగోత్రంబుచందాన భూ
తలి వ్రాలెన్ గతజీవుఁ డై యమరబృందం బద్భుతం బందఁగన్.

చ. అగసమరూపుఁ డై సమసినట్టి యఘాసురు నుండి నిరతం
బగు నొకదివ్యతేజము దిశాంతముల న్వెలిఁగించుజ్యోతి యై
వెగడి స్వయంప్రకాశకమనీయవిలాసవినోదవిగ్రహుం
డగు హరియందుఁ జిత్రముగ నైక్యము నందె సురాళి గాంచఁగన్

చ. వదనగుహాప్రదేశమున వల్లవపుత్రులు దుష్టవాయువుల్
పొదివి భరింపలేక మృతిఁబొందిరి రాక్షసుఁ డీల్గినంత శ్రీ
ప్రదుఁడగు శౌరి వత్సముల వత్సపులం బ్రదికించె నందఱున్
ముదమున వీడి వెల్వడిరి క్రుక్కడిరక్కసువక్త్రదేశమున్.

చ. హరికరుణాసముద్రుఁడు ముఖాంతరమం దొకభక్ష్యమట్లు దాఁ
దిరుగుటచే నఘాసురునిదేహమునందు విశుద్ధసత్త్వవి
స్ఫురితముదివ్యతేజము సముద్భవ మయ్యె రమేశుఁ బొందె న
బ్బుర మొకొ స్పర్శవేధి యినుమును గనకంబును జేయఁజాలదో?

మ. విమతధ్వంసముఁ గాంచి దివ్యులు మహావిష్ణున్ ద్రిలోకాధి నా
థుమహత్త్వంబును సన్నుతు ల్సలిపి సంతోషాంతరంగంబుతో
సుమవర్షంబులుఁ బెల్లుగాఁ గురిసి యస్తోకంబుగాఁ దూర్యవా
ద్యముల మ్రోసిరి యప్సరోంగనలు నాట్యం బాడి రుప్పొంగుచున్.

—* కృష్ణుఁడు గోపాలురతోఁ జలుదు లారగించుట *—

క. గోవత్సములను బాలుర
నావిధిగా బయటఁ జేర్చినంతటఁ గృష్ణుం
డా వేదనఁ బడు వారల
తీవర మడఁగించి పలికెఁ దీయనినుడులన్.

మ. చెలులారా! పులినస్థలం బొకఁ డదే శ్రేష్ఠంబుగాఁ దోఁచు మీ
రలు నేనుం జని యాడుకొందమట వ్యర్థం బౌనటుల్ భోజనా
దులు సేయంగ సమీపమందె పసులం ద్రోలంగ యోగ్యస్థలం
బులునుం గల్గెను రండు రం డనుచు సమ్మోదమ్ముగాఁ బిల్చుచున్.

ఉ. ఊరటఁ దెల్పి బాలకుల నొయ్యన వేదన మాన్పి వారితోఁ
జేరి సుఖంబుగాఁ బులినసీమకుఁ బోయి వినోదకేళికల్
దీరుచుఁ గొమ్ము లూదుచును దీయఁగ వేణువు నొత్తి కమ్మగాఁ
జారునినాదము ల్వినుచు సంతస మందిరి బాలురెల్లరున్.

సీ. కమలినీస్థానమ్ము గ్రమ్మి పుష్పించిన
సరసీరుహమ్ముల సురభిళమ్ము
కమ్మనిపూఁదేనెగమగమ లుట్టఁ జేసి
ఝుమ్ము ఝు మ్మనిపాడు తుమ్మెదలును
జలవిహంగమ్ములు చక్కఁగ నెలయింప
వెలయు ఋతువుల వింత శ్రుతులు
నంటి యంటక వీచి హాయి! హా యనిపించు
కమ్మతెమ్మెరల శృంగారకేళి

తే. చివురు జొంపములను విందుఁ జేయుచుండు
వివిధవృక్షవితానముల్ విరిసిపొరయు

పుష్పలతికలుఁ జెలువందఁ బులినతలము
లమరుచుండెడు యమునతీరమునయందు.

క. ఇచ్చట మన మందఱమును
ముచ్చటగా భోజనములు ముగియింత మదే
యచ్చట నీరముఁ ద్రావఁగఁ
బచ్చికలకుఁ ద్రోలవలయుఁ బసువుల ననుచున్.

గీ. వత్సములు నీరములు ద్రావ వాని నచటి
పచ్చికబయళ్లలోఁ ద్రోలి వచ్చిముదము
గదురఁ గాల్సేతులను నటఁగడిగి బాలు
రంద ఱాసైకతస్థలి నొంది రంత.

చ. తొడరినపద్మకర్ణికకుఁ దోఁచుదళంబులఁ రీతి వింతగా
నడుమను బాలకృష్ణుఁడును నాలుగువైపుల మండలాకృతిన్
బడసి కుమారులందఱును బంక్తులు దీఱి వసించి చల్దులన్
గుడువఁ గడంగి రింపుఁ బలుకుల్ కులుకుల్ తళుకొత్త నర్మిలిన్.

సీ. హాయి! హాయి! మిఠాయికన్నఁ దీయనిపాయ
సమ్మని యూరింపసాఁగు నొకఁడు
నాభక్ష్యములకన్న నాణెమా? నీ వని
యొకసక్కిములను వడ్డించు నొకఁడు
కమ్మని యీయూరుగాయలరుచికన్న
మించు నే దని వచియించు నొకఁడు
షడ్రసాన్నంబులచవికన్నఁ బెరుగు బు
వ్వాయె కమ్మనా నసిపలుకు నొకఁడు

తే. నన్ని విధములఁ జలిది మాయమ్మ కట్టె
నిదిగొ యని చూపి మిగుల వర్ణించు నొకఁడు
వివిధరీతుల బాలురు వెడఁగుమాట
లాడుకొనుచు భుజింత్రు దివ్యాన్నములను.

సీ. పెట్టెద నని చూపి పెట్టు మన్నంత నే
మ్రింగి నింగిని జూచు దొంగ యొకఁడు

తొడ గిల్లి ప్రక్కవాఁ డడరినఁ గని పట్టి
దాని గలిపి మెక్కువాఁ డొకండు
అటు చూడు మని గోప్య మాడి చూచెడునప్డు
చల్లఁగా భక్ష్యము ల్లార్చు నొకఁడు
ఒక పంక్తినుండి యింకొకపంక్తిఁ బడునటు
లన్నము విసరి వా దాడు నొకఁడు

తే. నిట్లు నానావిధంబుల నిచ్చకములు
మచ్చికలు మచ్చుఁ బూఁతలు దచ్చనములు
జలిపి యాభీరబాలురు చలుఁదు లార
గించుచుండిరి కృష్ణుతో నింపు గదుర.

మ. హవిరన్నంబులఁ దృప్తిఁ జెందనిప్రభుం డానాఁడు గోపాలబా
లవినోదమ్ములఁ జొక్కి చల్దులను నాహ్లాదంబుగా మ్రింగఁజొ
చ్చె విలాసంబుగ గోపబాలకుల యుచ్ఛిష్టాన్నము ల్సైతమున్
జవిఁజూడన్ దలపెట్టెఁ దృష్టిఁ గనె నిష్టాగోష్ఠిగా నాఁకుచున్.

తే. దాశరథి యైనదివ్యావతారమందు
శబరి యెంగిలి ఫలములఁ జవి గనియెను
యాదవాన్వయకృష్ణుఁడై యదుకుమార
వరుల యుచ్ఛిష్టముం దినమఱఁగినాఁడు.

సీ. మొల గట్టువలువలోపలఁ బదిలమ్ముగాఁ
బిల్లనగ్రోవిని బెట్టియుంచి
కొమ్మును వక్రవేత్రమ్మును జతఁ జేసి
యెడమకక్షను నమరించి యుంచి
కుడిచేతఁ బెరుగుమీఁగడలు గల్పినయన్న
కబళము గొని యూరుగాయలమర
వ్రేళ్లసందున నుంచి వింతగా నన్నము
దినుచుఁ బచ్చడి నంజుకొనుచు నుండి

తే. పంక్తినడుమను గూర్చుండి బాలకులను
నర్మములు పల్కి నవ్వించి నవ్వుకొనుచు

బాలకేళీవిలోలుఁడై బాలకృష్ణుఁ
డారగించెను జల్దులు కోరికోరి.

క. యజ్ఞపతి యజ్ఞవాహుఁడు
యజ్ఞేశుఁడు యజ్ఞభోక్త యజ్వయుఁ డానై
విజ్ఞులఁ దనియించెడు హరి
యజ్ఞానులఁ గూడి భోజనాదులు సేయున్.

—* బ్రహ్మ గోగోపకులను దాఁచుట *—

గీ. ఇట్లు గోపకుమారులు కృష్ణబాలు
తోడఁ గూడి యిష్టాగోష్ఠి యాడుచుండ
పచ్చికసవులు మేయఁగాఁ బసు లడవిని
బట్టిపోవగఁ గనరాక బాలు రపుడు

చ. పశువులజాడ కన్పడదు పచ్చికబీళ్లను గానరావ వే
దిశలను బట్టిపోయినవో! తెంపరు లెవ్వరు పట్టినారొ క
ర్కశు లగురాక్షసాధముల కార్యమొ! దుష్టమృగాల నోళ్లలో
నశనము లైనవో యనుచు నాఁడడి నొందిరి బాలురెల్లరున్.

ఉ. ఓచెలులారా! విభ్రమము నొందకుఁ డే నిపు డేగి లేగలన్
జూచి బిరాన నత్తు నిటఁ జొక్కముగా వసియింపుఁ డీరు సం
కోచము లే దటంచు హరి గోపకుమారుల నందు నిల్పి తా
లేచి మహాటవిం దిరిగె లేఁగలజాడ లెఱుంగఁ గోరియున్.

ఉ. శ్రీకరుఁ డయ్యఘాసురునిఁ జించినచందముఁ బిల్లవాండ్రతో
నాఁకొని చల్దులన్ మెసవునట్టివినోదము గేళికౌతు ల
యాకస మందు నుండి కను లారఁగఁ గాంచి విరించి ముగ్ధుఁడై
ప్రాకటవైభవోన్నతు లపారమటంచును గర్వమగ్నుఁడై.

ఉ. క్రేపులు గోపు లోసరిలి కీడ్పడియుండెను గృష్ణబాలుఁడున్
దాపున లేఁడు వీరలను డాఁచి కలంచిన నేమి సేయునో
శ్రీపతి యంచు నెంచి సరసీరుహజన్ముఁడు వేఱు వేఱుగా
దాపరికంబుఁ జేసె హరితత్త్వమహత్త్వము నాకళింపకే.

చ. తరులతికానికుంజముల తావులు లోయలు కొండనెత్తముల్
గిరిగుహ లున్నతస్థలులు గ్రిందులు డొంకలు సందుగొందులున్
మఱుగులు దుర్గంబు లగుమార్గములున్ బరికించి యెందు నా
హరి వ్రజబాలురున్ బసులు నారయరా రని విస్మితిం గనెన్.

ఉ. ఇటఁ బులినస్థలంబుకడ నెవ్వరిఁ గానక బాలు రెల్ల నె
చ్చటఁ జనినారొ నా సలుపుజాలము నోర్వక చూడఁ బోయిరో
యటవిని లేఁగదూడల నటంచు నొకింత దలంచి కృష్ణుఁ డి
ట్టటు నడయాడి కారణము నంతయు యోజనఁ జేసి యంతటన్.

చ. ఇది మటుమాయ గోవు లెటు లేగినవో యని చూడఁబోవ నా
ప్పిదముగ నింపు నాడుకొనుపిల్లలు కన్పడరైరి రాక్షసు
లుద్గి గొని యిట్టి కృత్యములకుం దల యొగ్గిరొ! యేమొ! యంచు నె
మ్మదిఁ గొని దివ్యదృష్టిఁ గనె మర్మవిధం బటుపై నతండునున్.

శా. నాతోఁ గేళి దలంచి యుత్సుకముచే నాళీకజన్ముండె యీ
చేత ల్సేసెను వత్సవత్సపులఁ డాఁచెన్ వానిఁ బుత్తెంచుచో
బ్రీతిం గోల్పడు నల్వ మానుకొనుచో బృందావనంబందుఁ జిం
తాతామిస్రము చిందులాడు నని కర్తవ్యంబు నూహించుచున్.

—* కృష్ణుఁడు బ్రహ్మకు గర్వభంగము సేయుట *—

సీ. భగవంతుఁ డగు కృష్ణభగవానుఁ డంతట
నుభయత్ర భోగ్యమై యొప్పునట్లు
దనవిశ్వమయమహత్త్వముఁ బ్రదర్శింపుచు
వత్సవత్సపులరూపములఁ బొంది
యనురూపచేష్టావిహారవిలాసము
లన్ని యథాతథమై రహింప
వేణుశృంగమ్ములు వేత్రము లుస్ఫురదలం
కారము లన్నపుఁగావిడులును

తే. దాల్చి స్వస్వరూపము లయి తనరుచున్న
వత్సముల వత్సప స్వరూపములతోడఁ

త్రోలుకొని గ్రామసీమ సంతోష మొప్పఁ
జేరుకొనె ముద్దుకృష్ణుఁడై చిత్రగతుల.

శా. "సర్వం విష్ణుమయం జగ" త్తనెడు విజ్ఞానోక్తి సార్థంబుగా
నిర్వక్రప్రతిరూపధారి యయి తానే వారివా రిండ్లలో
వేర్వేరం జనఁద్రోలె గోవులను దా వెన్వెంట నుండెన్ యథా
పూర్వప్రాప్తము గాఁగ సర్వమును సంపూర్ణస్థితు ల్పొందఁగన్.

ఉ. అంతట బాలరూపధరుఁ డైనమురాంతకు మూర్తు లందఱున్
సంతస మొప్ప స్వీయులని భ్రాంతివహించి విచిత్రలీలగాఁ
జెంతకుఁ దీసి ప్రీతిమెయిఁ జెచ్చెర లాలనఁ జేసి నట్లు శ్రీ
కాంతుఁడు పల్లెలోఁ బ్రతినికాయమునన్ వసియించె బాలుఁడై

చ. పొదుగులు నిండి క్షీరములు పొర్లిన లేఁగలరాక గోరి స
మ్ముదమున జిందులాడు మొదవు ల్లమ మోరల నెత్తి యార్చుచో
వదలిరి లేగ దూడలను వత్సపు లంతట దూకులాడుచున్
బొదలుచుఁ గుమ్మి క్రుమ్మిచిఱుపోతములానెఁబయస్సు లొప్పఁగన్.

సీ. ప్రతిగోవువత్సమై పాలనెల్లను దానె
గుటుకుగుటుక్కునఁ గ్రోలుచుండు
గోపాలరూపుఁడై గోపోతములకట్లు
విడిచి తల్లులఁ జేర నడపుచుండు
నాభీరకాంతల యల్లారుముద్దుల
తనయుఁ డై వారిలాలనము లందు
నింటింటఁ దానె యై యెల్లలాలనములఁ
దేలుచు నడయాడి పోలుచుండు

తే. ననుదినంబు గోవులం ద్రోలుకొని యరణ్య
భూములకుఁ బోయి మేపుచుఁ బొదలుచుండు
నెందు సందియ మెవరికి నెసఁగనట్లు
సర్వమయుఁడు శ్రీకృష్ణుఁడు సలుపసాఁగె.

గీ. వ్రేఁతలకు నావులకు నెల్లఁ బ్రీతి దినది
నాభివృద్ధి యై చెలఁగెడునట్లు శౌరి

వారి వారి సంతానమునలెనె యొప్పు
గుప్పుమెప్పుల నొందుచుఁ గొమరు మీఱె.

క. వ్రేతలు యశోదతనయుని
మాతృత్వము గోరి యుంట మన్నించియు నీ
రీతిఁ గుమారుం డగుచుం
బ్రీతిం దద్వాంఛఁ దీర్చె వెన్నుఁడు లీలన్.

సీ. బలరాముతోఁ గూడి బాలకృష్ణుఁడు లేగ
లను ద్రోలుకొని బృందవనమునందు
నుండఁగా గోవర్ధనోర్వీధరంబుపై
మేఁతలు మేయు గోమాత లెల్లఁ
దమవత్సములఁ గాంచి తమకంబు రెట్టింప
గోపాలురను లెక్కఁ గొనక రేగి
మూపురమ్ములఁ దల లొగ్గి కంఠము లెత్తి
తోఁకలు వినువీధి జోకఁ జాపి

తే. చెలగి యంభారవమ్ములుఁ జేసికొనుచు
బొదుగులను వీడి క్షీరము లొప్పరలుచుండఁ
దాము పసువుల యయ్యు వాత్సల్య విధుల
మానవుల మించి పాఱెను మందఁ జేర.

మ. అది యేలౌల్యమొ గాఢమాప్రణయమో యారాటమో యేమొ య
కఱదువు తీవ్రముగా నదల్చినను శంఖారావము ల్సేసినన్
గుదియల్ చేకొని మోదుచున్న వినకే గోపాలురం జూడకే
ప్రిదులం బాఱి స్వవత్స సంతతులఁ జేరె న్మోద మేపారఁగన్.

ఉ. వచ్చిన తల్లులం గనిన వత్సము లింపు దలిర్పఁ జేరియున్
ముచ్చట దీఱ నట్టు నిటు ముద్దుగ గంతులు వేయుచుండగా
మచ్చికతోడ నాకుచును మక్కువ యెక్కువగాఁ జెలంగుచున్
హెచ్చుచు గోగణంబు గమనింప దలంపవు లేఁతదూడలన్.

క. గోపాలకు లెల్లరు దమ
క్రేపుల మరలింపలేక గ్రించుఁ దనమునన్

దాపునఁ బసులను మేపెడు
పాపలపై నలిగి వేగఁ బర్విడి రటుకున్.

ఉ. దాపుల నిల్పినందులకు దండనఁ జేయఁ దలంచు గోపకుల్
కోపము గీపము న్నడలి కోణములం దెటు దాఁగిపోయెనో?
పాపలఁ గాంచినంతటనె ప్రాణము లన్నియు లేచివచ్చి న
ట్లై పరమానురాగమున నచ్చట ముచ్చట దీరి రొప్పగన్.

శా. ఈవైచిత్రము లన్ని గాంచి బలుఁడిం దేవో విశేషార్థముల్
రావు ల్గన్నవి లేనిచో దఱిపిదూడ ల్గాంచఁగా గోవు లెం
తో వాత్సల్యముఁ జూపనేమిటికి సద్యోజాతము ల్గల్గఁగా
భావాలీఢసరాగు లైరి సుతులం బాలించి గోపాలురున్.

క. కౌఁగిళ్లం గదియించుచుఁ
దోఁగుచు మూర్ధములు ప్రేమతో మూర్కొనుచున్
రాగాలాపము లాడుచు
నాగోపాలకులు ముద్దులాడిరి సుతులన్.

గీ. అప్పు డీనిన దూడల కన్నఁ బ్రియము
లైనవా వీని కయ్యవి? కానినాఁడు
ప్రణయ మీరీతిగాఁ బొంగి పొఱల నేల
యనుచు నాలోచనాధీనుఁ డయ్యె నతఁడు.

గీ. దివ్యదృష్టిని గని కను ద్దెఱచి సర్వ
మీశ్వరమయంబుగాఁ జూచి కృష్ణునెడల
భక్తివిశ్వాసవినయము ల్ప్రబలమైనఁ
జేరి కీర్తించె బలరాముఁ డా రమేశు.

మ. హరి కృష్ణా మహనీయమూర్తివి కదే! యానందకేళీవినో
దరసాస్వాదనఁ జేయుచుంటివ! మహత్త్వం బద్భుతం బయ్యో, నీ
వరరూపం బదె వత్స వత్సపలలో వర్తింపుఁగానే మహా
దరభావంబు పరిక్రమించినది యంతర్లీనమై వీరిలోన్.

గీ. కావుననె యిట్టిమమకార కారణంబు
దారసిలె; బుద్ధివిభ్రాంతి తలఁగిపోయె;

దమమునం గానరానిది ధవళ కాంతు
లందుఁ గాంచిరి గోపాలు రతిశయముగ.

క. గోవులు ఋష్యంశములన్,
దేవాంశములన్ వ్రజాళి తీరులు నిజమా
నీ వేయండజయందును
నీవిధిగాఁ గానుపింతు వేలనో కృష్ణా!

చ. అన విని మందహాసరుచిరాననుఁ డై హరి, యన్నతోను, గా
రణరహితంబుగా నెనసి రావు మహత్తరకార్యసంస్కృతుల్
పనివడి యిట్టు లేనె బహుభంగుల వర్తిలు టయ్యె; సోదరా!
కనుఁగొన జాలె దీవు;ఘనకారణ మయ్యది ముం దటంచునున్.

వ. అని హరి బలరాము నగ్గించెఁ బిమ్మట,

తే. దేవతాభావ మది యహంభావ మొనరఁ
జేసి వత్సవత్సపులను జిత్రవిధుల
నణఁచి యుంచె మాయాతల్ప మందు బ్రహ్మ
హాయనం బయ్యె నది భువియందు నవల.

చ. ఎవరు సృజించినారొలోకొ యీరల స్రష్టను నేను కల్గఁగా
నవమతు లెవ్వరీపనుల కధ్యవసాయము లేవఁదీసిరో!
వివరము లెవ్వి దోఁచ వని విహ్వలచిత్తముతోడ బ్రహ్మ శ్రీ
ధవు మహనీయకృత్యములతత్త్వముఁ దా మది నెంచఁ డేమియున్.

గీ. ఎవఁడు మాయకతీతుఁడై యెసఁగి లోక
జాలమును మోహితముఁ జేయఁజాలు వాఁడొ
యట్టివాని స్వమాయచే నావరింపఁ
దలఁచి యవ్వానిమాయలోఁ దగిలె నలువ.

సీ. దినమణిబహుళకాంతిప్రసారంబులో
ఖద్యోతములవెల్గు వేద్యమౌనె?
యమవసనిశిరాత్రియంధకారమునందు
నీహారతమసము నెగడఁగలదె?

భవ్యమణిప్రభాభాసురరోచులం
గాజురాలతళుకుల గాంచఁబడునె?
యమృతరసప్రవాహమునందు లీనమౌ
చిఱుకాల్వ గమనంబుఁ బొరయఁగలదె?
తే. యఖిలబ్రహ్మాండభాండము లావరించు
విష్ణుమాయాసమృద్ధిలో వెలయఁగలదె?
యల్పుఁడగు వేల్పు పెద్దమాయాప్రవృత్తి
లీనమై పోయె రూపమే కానఁబడక.

మ. హరిమాయాగతుఁడైన పద్మజుఁడు పర్యాలోచనల్సేయఁ న
త్తఱిఁ బీతాంబరధారులున్ ఘనసముద్యచ్ఛ్యామలాకారులున్
స్ఫురదిందీవరచారులోచనులునై సొంపారు గోవత్సపుల్
మురళిన్ మ్రోయుచు శృంగవేత్రధరులై పొల్పొంది కన్పించినన్.

సీ. వరకిరీటోజ్జ్వల స్ఫురదుత్తమాంగముల్
ఘనకుండలాంచిత కర్ణములును
విమల మౌక్తిక హారకమనీయకంఠముల్
శ్రీవత్సరుచిరవక్షోవిభవము
శంఖచక్ర గదాబ్జ సహితచతుర్బాహు
వులు కంకణాదివిభూషణములుఁ
నీలజీమూత సన్నిభ శరీరమ్ములు
కేయూర కటకాంగుళీయకములు
తే. పీతకౌశేయవసనముల్ వెలయు నవ్య
తులసివనమాలికలు కల్గి యలరుచుండి
యపరవిష్ణుస్వరూపులై యచటఁ దోఁచు
వత్సపులఁ గాంచె వనజసంభవుఁడు చెలఁగి.

సీ. సాత్వికగుణ నిదర్శనముగా దరహాస
ధవళచంద్రిక లొప్పు దనరుచుండ
వరరజోగుణకాంతిసిరి యరుణాపాంగ
వీక్షణమ్ములఁ దోఁగి విందు సేయ

బ్రహ్మాది యణుపర్యంతము సచరాచ
ర ప్రపంచము లుదరములఁ దోఁప
నణిమాదిమహిమలు నఖిలశక్తులు మహా
త్తత్వము లొప్పారసి సాంత్వనముఁ జూప

తే. పాల, భావ, సంస్కారేష్ట, కర్మ గుణము
లెల్ల రూపించి తము నుపాసించి కొలువఁ
బరమకల్యాణమూర్తులై పరిఢవిల్లు
గోపగోపాల సంఘముం గనుంగొనియె నల్వ.

తే. జ్ఞాన విమలాపరిచ్ఛిన్న సత్యరూపు
లయ్యు జాతీయ భేదశూన్యమునఁ జేసి
బ్రహ్మవేత్తలకైన నెఱుఁగరాని
పరమవైభవులగుచు గోచరులు కాఁగ.

తే. ఎవని దివ్యతేజము చేతనే జగములు
వెలుగుచున్నవో యట్టి శ్రీవిష్ణురూప
ధారులౌ గోపబాలురఁ దన్మయులుగఁ
గాంచె భవశూన్యుఁ డైనయక్కమలభవుఁడు

మ. చరితార్థుం డయి పద్మసంభవుఁడు స్వచ్ఛందానుమోదక్రియా
పరుఁడై యొప్పుచు బాహ్యదృష్టిని మఱల్పన్ గాంచె సర్వేంద్రియ
స్థిరతత్త్వంబుఁ దదేకదృష్టి గొని లక్ష్మీజాని చిద్రూపముం
బరికించున్ దనలోన బొమ్మవలె విభ్రాంతాత్ముఁడై యుంటచేన్.

అగ్నిలో విస్ఫులింగము లవతరించి
భిన్నభిన్నప్రదేశముల్ గన్నరీతి
హరిమహద్భూతమున నసంఖ్యాకములుగ
భూతములు పుట్టె ముల్లోకములను బొరయ.

శా. తేజోభూతము వహ్ని కాన యది దీప్తి న్మించు నెందెందు ద
త్తేజస్స్ఫూర్తి స్వరూప భావగుణముల్ దీపింపఁగాఁ జేసెడున్
భ్రాజిష్ణుం డగువిష్ణుమూర్తి సకలవ్యాపారపారంగతుం
డై జీవాత్మలయందుఁ దత్తదుచితవ్యాపారముల్ సూపెడిన్.

. జరర పాషాణ దారు వృక్ష జలములను
లీనమై యగ్నిరూపము గానఁబడక
క్రాలుకతి భౌతికశరీరముల నడఁగి
విష్ణుమూర్తి యూడించు నీ విశ్వమెల్ల.

సీ. ఇది యిట్టిదనుచు నూహింపరానిదియును
మహితసర్వోత్కృష్టమహిమ గలది
స్వప్రకాశానంతసత్యనిత్యానంద
పూర్ణవిశ్రాంతవిభూతి గలది
యాత్మేతరాశాశ్వతార్థము ల్నిరసించి
విమలోపనిషదర్థవిజ్ఞత గని
తెలియఁదగినది యా దివ్యస్వరూపము
గాంచి విభ్రాంతుఁడై కమలభవుఁడు

తే. బాహ్యదృష్టిని బరికింప భయము నంది
నిలిచి నివ్వెఱపడుచుండ నెనరుగాంచి
ప్రత్యగాత్మ శ్రీకృష్ణుఁడు పర్వియున్న
మాయతెర విప్పివేసి సమ్మతి దలిర్ప.

ఉ. అంతట గన్నులం దెఱచి యమ్మహితాత్ముఁడు బాహ్యదృష్టిచేఁ
బొంతల నున్న సర్వపరిపూర్ణుఁడు కృష్ణుడెఁ బూర్వకీతిగాఁ
జెంత వసించు బాలకులఁ జేరియు నాడెడువానిఁ జూచి య
త్యంతముదమ్మునందనదు హంసతురంగము డిగ్గి వచ్చియున్

మ. శ్రితమందారుఁడు కృష్ణదేవుపరరాజీవద్వయం బంటఁగా
నతిలౌల్యంబున దండమట్లు పడి సాష్టాంగప్రణామంబులన్
నతులం బాడుచుఁ జేసి పాదముల నానందాశ్రుతోయంబుతోఁ
జతురాస్యుండు ప్రమోదితాత్ముఁ డయి ప్రక్షాళించె నద్దేవునిన్.

గీ. అట్లు శ్రీకృష్ణదివ్యపాదాంబుజముల
నోలిగి నాళీకభవుఁడు దా నరసినట్టి
మహిమ నాకలించుచు మోదవిహితుఁ డగుచుఁ
జెలఁగఁ గాలము దెలియని స్మృతిని నిల్చి

శా. శ్రీకృష్ణా! యదుభూషణా! గుణనిధీ! శీతాంశుబింబాననా!
నీకల్యాణగుణప్రవృత్తులను వర్ణింపంగ నే నౌదునా
లోకాతీతుఁడ వాదిమూర్తివి మరాలోకస్వరూపుండ వ
స్తోకప్రాభవదివ్యవైభవమహోద్యోగుండ వబ్జాననా!

సీ. తనువనంతాకాశమును బోలినీలాప
రిచ్ఛిన్నమై గోచరించుచుండఁ
జెలువారుపీతకౌశేయవస్త్రమ్ములు
ఘనతటిల్లతలట్లు గానుపింపఁ
గర్ణయుగ్మమునందు రమణీయరుచులతోఁ
గుంజావతంసము లొక్కమరుగొల్పఁ
జడముడియందు ముచ్చట దీర ముడిచిన
నెమలిపింఛము క్రొత్తసొటుదోప

తే. కబళ మొకచేత శృంగము కటితలమున
వేణువు ముఖానఁ జంకిలో వేత్రమమరఁ
గంఠమునఁ బుష్పహారము లొక్కంతు లీన
వఱలు నందకుమారకా! వందనంబు.

సీ. బృందావనానంద చందిరుఁ డై నంద
నందనుఁ డింపొంద నాట్యమాడ
సుందరతారకానందరేఖలఁ జిందు
లాడువత్సపబృంద మాడుచుండఁ
మందాకినీనదిచంద మై చెలువొంది
పొందుగాఁ గాళింది పొఱలిపాఱు
సభ్రసంకాశ మై యందంబు గోరాడు
మందేభయూథము విందు సేయ

తే. ఇంద్రధనువట్లు నీరంధ్ర సాంద్రపుష్ప
వంద్యమై వృక్షసంతతు ల్వరుస తీరు
బృందవని గగనేందిరచందమగుచు
నందచందాల కిక్క యై విందు సేయు.

సీ. ఏమనోమోహనుఁ గామించి వనలక్ష్మి
ఫలవృక్షభరిత మై వలపుఁ జిలుకు
నేనటరాజు మెప్పింప మయూరము
హొయలు గులుకుచు నృత్య మొలయఁజేయు
నేగానలోలుని స్వాగతమిడుటకై
కోయిల హాయిగాఁ గులికి పాడు
నేసమవర్తి వర్తించిన మృగజాతి
సహజవిరోధము లుమసిపోవు

తే. నేజగన్నాథుఁడు విరించి యీశ్వరుండు
హరియుఁ దా నయి నడపు లోకాళి నెల్ల
నట్టివిశ్వమయుని నిన్ను నరసి సన్ను
తింప నేనెంతవాఁడను దేవదేవ!

తే. ఇట్లు లోకసృష్టికర్త శ్రీకృష్ణుఁ బొగడి
క్రమత ముమ్మాఱును బ్రదక్షిణము లొనర్చి
పాదములనంటి యానతిం బడసి నిజని
వాసమున కేగె నానందపరవశుఁడయి.

ఉ. అంత దయాంతరంగుఁడగు హరి బాలుఁడు కృష్ణమూర్తి ని
శ్చింతగ వత్సవత్సపులఁ జేరి సుషుప్తినిఁ దీర్చి వారితో
మంతనము ప్రసక్తులును మాటికి మాటికి ముచ్చటింపఁగా
సంతసమారఁ బూర్వవిధి సల్పిరి యాటలు పాట లొప్పఁగన్.

ఆ:వె. తమ్ముఁ దమ్మిచూలి తస్కరించుటయును
హాయనంబు వ్యర్థ మాట లాది
యెఱుఁగనే యెఱుఁగక యీ మహాత్కాలము
నొక్కత్రుటిగ నెంచి యుండి రెల్ల.

గీ. తలఁపిదూడలజాడల నెఱుఁగఁగోరి
చనినకృష్ణుఁడు తిరుగవచ్చినవిధంబుఁ
దలఁచి బాలురు పూర్వవిధానమునను
చలిది కుడువంగ రమ్మని పిలిచి రపుడు.

ఉ. నందకుమార! యెక్కడవు నట్టడవిం బడి పోవ నేల? మే
మిందఱ మిందు నుండ లవ మేఁయు సాయము గాక పోదుమా?
యందఱ మిట్లు వేచుకొని యాఁకొని నీకొఱకై వసింతు; మీ
చందము మాని రమ్ము మనచల్దులు తింద మటంచుఁ బిల్చుచున్.

గీ. ఎంతకున్ నీవు రామి మేమిందఱమును
నిమురఁ జెందితి మొక్కింత నీవు లేని
భోజనము రుచించునె మాకుఁ బ్రొద్దుపోయె
రమ్ము భుజియింత మింక నోగిరమ్ము లనుచు.

మ. పలికెడుగోపబాలకులభాషము లాత్మఁదలంచి కృష్ణుఁడుం
దలఁకొని చల్దులం గుడిచి తద్దయు వేడుక క్రీడ లొప్పఁగా
వెలయఁగఁ బ్రొద్దు గ్రుంకుటలు వేఁ గని లేఁగలతోడ వార ల
వ్వల నిజగేహసీమలకు వచ్చిరి హెచ్చుముదంబు మీఱఁగన్.

చ. ఎదురుగ నేగి గోపసతు లెవ్వరిసూనుని వారు కౌఁగిటన్
గదిసి శిరంబు మూర్కొనుచుఁ గమ్మనిముద్దులు పెట్టి ముచ్చటల్
చదువుచుఁ బల్కరించుచును సంబర మందుచు లేఁగదూడలన్
గదుముచుఁ దాము బాలురును గ్రామముఁ జేరిరి మెల్లమెల్లఁగన్.

గీ. ఎవ్వరిగృహంబులకు వార లేగి పసులఁ
గట్టి స్నానాదికమ్ములు గాఁగ వేగఁ
జలువవలువలు గట్టి భోజనము లొనరఁ
జేసి మురిపెంపుముచ్చట లెన్నుకొనుచు.

గీ. ఒక్కసంవత్సరము గోతె నొనరుచున్న
మానసానందమానాఁడు న్యూన మాటః
యెందుకో? కారణము గమనింపలేక
వారు తబ్బిబ్బు నడిరి విభ్రాంతి యొసఁగ.

ఉ. నేఁ డొకగొప్పవింత గమనింతుము క్రూరభుజంగరూపుఁ డా
వ్వాఁడొ యఘాసురుండఁట దివంబున కంటిన నోరు విప్పి మా
దూడల మమ్ము నొక్కపరిఁ దోరముగా దిగమ్రింగెఁ గృష్ణుఁడా
పాడుకిరాతకుం దునిమి పాలనఁ జేసెను మమ్ము నెల్లనన్.

ఉ. అన విని గోపగోపికలు నచ్చెరువందుచుఁ గృష్ణబాలుఁడే
మనసులభూషణుండు తలమానికమై తనరారువాఁడు నా
ఘనకరుణావిశేషమునఁ గాక భుజంగకరాళవక్త్రమం
దణఁగి సజీవులైనకథ యద్భుత మశ్రుతపూర్వ మంచునున్.

గీ. ఐదుసంవత్సరములవయస్సునకుఁ
దనరుఁ గౌమారదశ యన దానిపైన
నైదువర్షము లౌపోగండ మనుచుఁ బెద్ద
లండ్రు పౌగండమునఁ గృష్ణుఁ డఘు వధించె.

క. బలరామకృష్ణు లిరువురు
సలలితముగ నిండ్లఁ జేరఁ జనిరి యశోదా
లలితాంగియు నందుఁడు దమ
కులదీపకు లైన ముద్దుకొడుకులఁ బ్రేమన్.

మ. కని లాలించిరి రోహిణీరమణి యక్కందర్పసంకాశులౌ
తనయద్వంద్వము నెత్తి ముద్దుగొని శ్రద్ధాభక్తు లొప్పార మ
జ్జన మాడించి, సువస్త్రభూషణము లోజం దీర్చి, దివ్యాన్నముల్
దినిపించెం జవులూరుముచ్చటల నెంతేఁ జెప్పి యొప్పించుచున్.

మ. బలభద్రుండు కుమారకృష్ణుని బలప్రావీణ్యసౌజన్యముం
బలికెన్ "నేఁ డొకదుష్టదానవుఁడు సర్పంబౌచు దా భూనభః
స్థలము ల్గప్పి సువక్త్రముం దెరచి విస్పష్టంబుగా, మమ్ములేఁ
గల నెల్ల దిగమ్రింగె నీతఁ డెసుమీ! కాపాడె మమ్మెల్లరన్.

ఉ. అని వివరంబులం దెలిపినంత యశోదయు నందుఁ డన్యులున్
మనములు క్రుంగి కృష్ణుని యమానుషచర్యలు దా మెఱంగియు
న్నను సరిక్రొత్త యద్భుతము నాప్రతిమానవిశేష మాటచేఁ
దనయులు చచ్చి పుట్టినవిధానము నెంచి కలంగి రెంతయున్.

క. ఊరటఁ గని దృష్ట్యాదులు
దీరిచి దుస్సాహసములఁ దొడరకుమన్నా!
నేర్వు పసిపాపడవు సు
మారా! విను మం చని హితంబు మఱివినుచుచున్.

పచ్చికబీళ్లలో వత్సములఁ ద్రోలి
పులినస్థలంబులఁ బొంది తారు
బాలకేళీరసబంధురు లై యాడి
యందందు విహరించి హాయి గమరఁ

తే. గాలముం బుచ్చి ప్రొద్దు క్రుంకఁగనె చూచి
వత్సముల ద్రోలుకొని వచ్చి వారి వారి
యిండ్లకుం జేరి తృప్తి వహించుచుండు
రవియొదైనందినకృతంబులై తనర్చు

ఉ. పాలనలాలసుండు సురపాలుఁడు సద్గుణమూర్తి శ్రీరమా
లాలితపాదపల్లవుఁడు లాస్యవిలాసవినోదశీలి గో
పాలకిశోరమై ధరణి భారము దీర్ప జనించి సర్వగో
పాలకుమారులం గలిసి ప్రాకృతునట్లు నటించు బాలుఁడై

—* ధేనుకాసుర వధా ఘట్టము *—

క. కతిపయదివసము లావలఁ
కుతుకముతో నాడుకొనుచు గోపకుమారుల్
గొనకొని హరితోఁ దెల్పిరి
వితతంబుగఁ దాళగహనవృత్తాంతంబున్.

క. శ్రీరాముఁడు సుబలుండును
గాదిలి నెచ్చెలులు కృష్ణుఁ గాంచి వయస్యా!
పోదము తాళవనంబున
క్రీడాపుల నున్న దనుచు నెఱిఁగించుటయున్.

చ. అది యొక రమ్య మాగహన మందు ననేకఫలద్రుమంబులున్
హృదయవికాసముం జలుపు నింపగు కుంజలతావితానముల్
పొదలును దాళవృక్షములపుట్టుక యచ్చటనే యనం దగున్
గొదమ విహంగసంతతులు కోట్లుగ నున్నవి యందు మిత్రమా.

తే. ప్రకృతి మహనీయసౌందర్య భాగ్యలక్ష్మి
యైన నందనవన మన నౌను దానిఁ
గాని దుర్మార్గుఁ డైనట్టి ధేనుకాసు
రుం డనెడువాఁడు కాపురం బుండునందు.

ఉ. తాళఫలంబులన్ మెసవి దానవుఁ డవ్వనవీథు నొప్పుగాఁ
గాలముఁ బుచ్చుఁ బండ్లతమకంబున నెవ్వఁడు నేని పోయినన్
గాల నదల్చి మట్టి లయకాలునివీఁటికిఁ బంపుచుండు జం
ఘాలుఁడు వాఁడు పెద్దసుడిగాలిని బోలెడు వేగముండుచున్

ఉ. కమ్మనితాఁటిపండ్లు దినఁగా మన యయ్యరు నెన్నోమార్లు వ్య
ర్థమ్మయిపోయె మాయుబుసు తాళవనమ్మున కేఁగు టన్న మా
రెమ్మగృహమ్ముఁ జొచ్చు టని రిక్కలు గొట్టెద రెల్లవారు ద
ద్దమ్ములవోలె భీతులయి దాపుల కైనను బోరు మాధవా!

మ. ఇది మాపెద్దలు చెప్ప విన్నదె సుమీ! యే మెన్నఁ డాభూమిలో
బదము ల్మోపినపాపమే యెఱుఁగ మేప్రారబ్ధమో? నేడు స
మ్మద మయ్యెన్ వనికేఁగి కమ్మగ ఫలముల్ మెక్కఁగాఁ గోర్కెఁ దీ
ర్చుదమా? యే మనెదోయి కృష్ణ యని గోపుల్ బాలకు నాలించియున్.

మ. దరహాసంబున నన్న మోముఁ గని వాత్సల్యంబుఁ జెన్నార నిం
దఱివాంఛాపరిపూర్తిఁ జేయుటయె కర్తవ్యంబుగాఁ జెప్పి స
త్వరులై యన్నయుఁ దాను బాలకులతోఁ దాళాటవిం జొచ్చి ము
ప్పిరిమోదంబున గ్రింద రాలినఫలమ్ముల్ గాంచి లోలాత్ములై.

మ. బలభద్రుండు వినూత్నమత్తగజశుంభద్వీర్యుఁ డై లీలగా
ఫలతాలంబులఁ బట్టి యూపునెడఁ గుప్పల్ తిప్ప లై పండుటా
కులలీలన్ ధరఁ దుల్లిపోయె ఫలముల్ గోవత్సపు ల్గాంచి గం
తులతోఁ జేరి ఫలంబు లేరుకొని రెంతో సంతసం బొప్పఁగన్.

చ. పటపట నేలపైఁ బడెడుపండ్లధ్వను ల్వినిపించి నంతనే
కుటిలుఁడు ధేనుకాసురుఁడు గొబ్బున నవ్వడి వచ్చుదిక్కుఁ బ్ర
స్ఫుటముగఁ జూచి క్రోధపరిపూర్ణ విలోలమనస్కుఁడౌచు ది
క్తటులు ప్రతిధ్వను ల్సెలఁగఁగా వికృతంబుగ నోండ్ర వెట్టుచున్.

క. కాగ వేగముగాఁ బరువిడి
ఖగదనుజుఁడు కోపదృష్టిఁ గని బలరాముం
గుఱిఁ జేసి వెనుకపదముల
నురమునఁ దీండ్రించి తన్నె నుగ్రుం డగుచున్.

ఉ. అట్టులఁ దన్ని దుష్టుఁడు ఖరాసురుఁ డున్మదునట్లు పాఱుచున్
బిట్టుగ నార్చుచున్ మసడ వెక్కసు వచ్చి బిరానఁ బాదసం
ఘట్టనచేతఁ బృష్ఠతటి గట్టిగఁ దన్న బలుం డుదగ్రుఁడై
నెట్టన పట్టి పాదముల నింగిదెసం నిగిడించి త్రిప్పుచున్.

గీ. ఉగ్రుఁడై వెన్కకాళ్లను నొడిసి పట్టి
దక్షిణకరంబుచే వియత్తలమువైపు
నెత్తి గిఱ్ఱునఁ ద్రిప్పుచు హీనదనుజు
విసరి వైచెను బలరాముఁ డసకమెసఁగ.

క. గిరికంధరుఁడై యుంటచే
సురవైరిశిరంబు తగిలి సుడివడి ధరణిన్
విరిగిపడెఁ దాళతరువులు
రుసగులు గ్రక్కుచును ఖరుఁడు నుఱుమై యొఱిగెన్.

గీ. దట్టముగఁ గూడియున్న యుత్తాలతాళ
సాలపంక్తి యొండొంటిని చదిమి చిదుము
కొనుచుఁ గుప్పతిప్పలునయి కూలిపోయె
నొకటిపై నొక్కటొఱఁగి బలోగ్రహతిని,

ఉ. తెల్లనియాకులున్ నలుపుదేఱుప్రకాండము లెఱ్ఱపండ్లునుం
బెల్లుగ నేలఁగూలి ఘనవిస్తృతనీలవిహాయసస్థలిన్
మొల్లముగా విలాసముల ముంచుక్రియం గనిపించె బృథ్వి యు
త్ఫుల్లమనోజ్ఞతై మిగులఁ బొంగుచు బాలకు లుల్లసిల్లఁగన్.

చం. ఖరదనుజుండు కూలిపడుకారణ మారసి వానిచుట్టముల్
ఖరముఖులైనవారు గిరికంధరు లొక్కట రామకృష్ణులన్
బొరసి యనేకభంగుల నపూర్వరణం బొనరించి రందఱన్
గురికొని త్రిప్పి త్రిప్పి ధరఁ గూల్చిరి కృష్ణుఁడు రాముఁ డొయ్యనన్.

ఉ. అంతము లేనివాఁడు జగదంతరము ల్గనుపట్టువాఁడు వి
శ్రాంతయశోవిశాలుఁడు సత్వవిలాసుఁడు దుష్టదైత్యకా
లాంతకుఁ డైన చక్రి యథమాధముఁ డౌ ఖరదైత్యుఁ ద్రుంచుటల్
వింతగునా? గజేంద్ర మొక వెంపలిమొక్క విధానఁ గాఁ గనున్.

తే. గీ. ఇంటిపేరు కస్తురివార లింటిలోన
గబ్బిలములవాసన యనుకరణిఁ దోఁప
బిరుదు మాత్రము ధేనుకాసురుఁడు కాని
గార్దభుఁడు వాఁడు చేష్టితాకారములను.

శా. ఆరీతిం బలరామకృష్ణులు ననాయాసంబుగా గార్దభా
కారుం ధేనుకనామరాక్షసునిఁ జక్కాడంగ బృందారకుల్
భేరీభాంకృతు లొప్పఁ జేసి వినుతుల్ వేనోళ్ళ గావించి యొ
ప్పారం బుష్పసువృష్టియుం గురిసి రయ్యాకాశమం దొప్పుచున్.

మ. ఒకఁడా రెండగునా యనేకములు గావో యిట్టి ఘట్టాలు పా
లకు లేమాత్రము భీతిఁ జెందక యపోల్లాసాత్ములై రామకృ
ష్ణకుమారుల్ ఖరదైత్యు దుంచుటలు విస్పష్టంబుగాఁ గాంచుచుం
వికలుల్ గాక మహోత్సుకం బొనగ సంవేష్టించి రవ్వారినిన్.

తే. గీ. గర్దభుఁడు మరణించి నిష్కంటకము గు
నవ్వనంబు సంచారార్హమై తనర్చె
సర్వమానవులకు మృగజాతికిని వి
హంగసంతతులకు నిర్భయంబు గాఁగ.

సీ. గోరజశ్ఛురిత మౌ కుంతలమ్ముల లోన
నీటుగాఁ గన్పించు నెమలిపురియుఁ
గందోవవిందుగాఁ బొందింప వలగొని
తనరెడు వనపుష్పదామములును
గరుణాకటాక్షవీక్షణముల రమణను
సరిదిద్దు దరహాసచంద్రికలును
గమ్మని వేణునాదమ్ముతో లీనమై
కీర్తించు చెలికాండ్ర గేయములును

తే. వెలయ బలరామునిన్ వత్సపులను గూడి
కృష్ణుఁ డేతేర గోపికాస్త్రీలు గుంపు
గూడి వారి నెదుర్కొని గోష్ఠి తోడఁ
బల్లెకుం జేరి రెల్లరు నుల్లసిల్ల.

సీ. ఎవరియిండ్లకు వారేగి యెల్లవిధుల
సాదరత లొప్పఁగా భోజనాదికములు
సలిపి శ్రీకృష్ణుచర్యలు దలఁచుకొనుచు
హాయిగాఁ గాలముఁ బుచ్చి రందు నంత.

* కాళీయమర్దనము *

సీ. శ్రీకృష్ణుఁ డొకనాఁడు చేరి బాలకులతో
గోవత్సములఁ దోలుకొని యరణ్య
మున కేగి యందందుఁ జని వరయము నాన
దీతీరమునకు నేతెంచి యచటి
పచ్చిక బీళ్లలో బసువులఁ దోలి తా
మనుదినక్రమమున నాటలాడు
కొనుచుండ శ్రీదాముఁ డనుకృష్ణుచెలికాఁడు
పలికె నొప్పుగ బాలకులను జూచి

తే. నేఁడు బలరాముఁ డింటనే నిలిచినాఁడు
వల దనెడువారు లేరు దవ్వులకు నేగి
వింత లేమైన నున్నచోఁ గాంత మనుచు
నందఱును సెబా సనిరి యానందమునను.

ఉ. "ఇందఱు గోపబాలకుల యీప్సిత మొక్క విధంబు గాగ నే
నెందుకుఁ గాదనన్వలయు తృప్తి ఘటించుట నా స్వధర్మమా
చంద" మటంచుఁ గృష్ణుఁడును సమ్మతిఁ జూపె కుమారు లందఱున్
మందలఁ దోలుచున్ వివిధమార్గములం బడి సంచరించుచున్.

చ. చని చని వృక్షశూన్య మయి శాద్వలహీనపరాగభూమినిన్
గని వడగాడ్పు సాంద్రముగఁ గాయను లంటఁగ ఘర్మవారి గొ
బ్బున వెడలంగ దాహపరిభూతులు నై యనుపుత్రులెల్ల వే
సని యమునానదిన్ డిగి భృశమ్ముగ నీరముఁ గ్రోలుచుండగా.

ఉ. దోసిళులందుఁ దోయములు దోసిళులందె సగంబు నిల్వ నే
మోసమొ యేమొ? సర్వులును మూర్ఛను లన్నియు వ్రాలిపోవ సం
త్రాసముతోడ గింజుకొని తత్క్షణమే మరణించి రా విప
ర్యాసవిధంబు గాంచి వ్యసనాతురుఁడై హరి కృష్ణుఁ [illegible]

ఉ. ఇందఱు నేకకాలమున నిట్లయిపోవుట కేమి హేతువో?
చందురులోని మచ్చవలె స్వచ్ఛసుధారసపూర్ణమైనఁ గా
ళిందిజలంబులో విషము లీనము గా నగు నే? నిబాధ మీ
చందము దీనిఁ గన్గొనుట చాల నవశ్య మటంచు నెంచియున్.

క. ఏరీ మా బాలకు లని
నారీమణు లడుగ నే మనందగు నయ్యో
యీరీతి నయ్యె ననుచు వి
చారించెను బ్రాకృతుఁడుగఁ జక్రి మనమునన్.

ఉ. చల్లనిపిల్లవాయువులఁ జక్కిలిగింతలు పెట్టి గొప్పగా
నుల్లము పల్లవించునటు లుయ్యెల లూపి సుధారసంబులా
గొల్లగ ద్రావ నిచ్చుచును గోములు దీర్చు నదే మతల్లి యో
పిల్లలఁ బాట్లఁ బెట్టుకొను భీకరదారుణమూర్తి యేలకో

ఉ. ఆకసమందునం బులుఁగు లాడవు వన్యమృగంబు లున్న య
ట్లే కనరావు వృక్ష మొకటేనియు లేదు నిదాఘమట్లు గాఁ
గాఁక లివేమి? దాహ మధికం బగు టేల? యటంచు భ్రాంతుఁడై
ప్రాకృతునట్లు కొంతవడిఁ బాటలాడె యశోదబాలుఁడున్.

క. ఊరట గని లోదృష్టిన్
సారించి యథార్థ మెఱిఁగి సత్వరమే
యా భీరకుమారులఁ జేరి సు
ధారసమయదృష్టిఁ బఱపి తగ బ్రదికించెన్.

మ. హరిఁ జేరం గను దుర్లభం బఁట విమోహం బీఁగి దా పైనపై
హరికిం బ్రాణసమానులై యతనితో నానందకేళీవినో
దరసాస్వాదనఁ జేయుచున్ భవసముద్రంబున్ వెసం దాటుచుం
దురు వారిన్ బయి నెట్టియాపదలునుం దోరింపఁగా నేర్చునే.

ఉ. ఆదటఁ గాంచి నెచ్చెలుల నందఱఁ గౌఁగిట గ్రుచ్చి మిత్రులా
రా! దిగులొందఁబోకుఁడు నిజార్థము గోచరమయ్యె నిందు సో
న్నాముఁ డొకండు వర్తిలుట మానితశుద్ధజలంబు నింతగాఁ
జేవొనరించె దుర్విషముఁ జిందుచుఁ జెందుచు ఘోరరూపమున్.

శా. కాళీయుం డను ఘోరపన్నగుఁడు తాఁ గాంతాసుతోపేతుఁ డై
చాలంగాలము గోలె నిమడుఁగులో సంసారి యై యుంటచేఁ
గాళిందీజల మింతకష్ట మయి దుర్గ్రాహ్యంబుగా నయ్యె నా
హాలాహాలవిషప్రభావముననే యధ్వాన్న మిట్లయ్యెడున్.

తే. అతనివిషవహ్ని తీవ్రదవానలాభ
మగుచుఁగనుచూపుపర్యంతమందునఁ జ
రాచరమ్ములు లేకుండ నణఁచివైచె
గాననే సర్వశూన్యమై కానుపించు.

క. గరుడునిభయమున రమణక
వరణద్వీపంబు వీడి పఱుగిడివచ్చెన్
దురితాత్ముఁడు యమునానదిఁ
జొరఁ బడి కాపురముఁ బెట్టె సోత్సాహముతోన్.

క. హాలాహలముం బోలెం
గాళియు విషవహ్ని సెలఁగి కడుఁ గ్రూరముగా
గాలిచె నయ్యుష్ణతచే
గాలులు ప్రసరించుఁజుడీ ప్రగాఢము లగుచున్.

చ. అన విని గోపపుత్రులు మహాద్భుత మం దుచుఁ గన్నులప్పగిం
చి నిలిచి నివ్వెరం బడుచుఁ జేష్టలు దక్కిరి కొంతదాఁక మె
ల్లనఁ దముఁ దామెఱింగికొని లాలనఁజేయుచుఁ జేతు లెత్తి యొ
య్యన హరిఁగృష్ణు నెత్తుకొని యాడుచుఁ బాడిరి ముచ్చటాడుచున్.

శా. శ్రీదాముం డను మిత్రుఁ డోసరిలి యో కృష్ణా! మహావృక్షమం
దేదో యొక్కటి గానుపించుఁ గత మేమీ క్ష్వేళదావాగ్నిచే
బూదిం బోక సమస్తముం జెడఁగ నేపుణ్యాంబుచే నిల్చె? విం
తైతె దైవారెడు నన్న గృష్ణుఁ డనె స్మేరాంకూర రమ్యాస్యుఁడై.

గీ. పూర్వ మొకనాఁడు వేదరూపుఁ డగు గరుడుఁ
డమృతకలశము దెచ్చుచో నందు వ్రాలి
విశ్రమించెఁ దత్స్పర్శచే వృద్ధి నొంది
యున్నది కదంబతరు వని వెన్నుఁ డనుచు.

మ. ఇఁక సైరింపను దుష్టపన్నగుని నేఁడే దివ్యకాళిందినుం
డి కడంద్రోయక యంచు లేచి కడునుడ్డీనంబుగా నార్చుచున్
సకలారాధ్యుఁడు చెట్టుపై కెగసి సోత్సాహంబుగా నిల్చి పా
టుకు దట్టీ బిగియించి దుష్టుఁ డనుమాడన్ సర్వసంసిద్ధుఁ డై.

ఉ. వల దని గోపబాలకులు వారణఁ జేయుచునున్న నెంచకే
ఖలకులనాశకుం డగుసుకర్ముఁడు కృష్ణుఁడు చండవేగసం
కలితవిషప్రవీర్యుఁ డగు కాళియునుక్కని దూష్యమైన యా
సలిలమునందు దూఁకెఁ దరుశాఖ వెస న్విడి వారిలోపలన్

ఉ. అమ్మహనీయమూర్తి జలమందు గుభిల్లున దూఁక నీరము
ల్చిమ్మె ధనుశ్శతావృతవిశేషతలమ్ముఁ గఠోరమైన శ
బ్దమ్ము దిశాంతము నిగిడెఁ బన్నగుఁ డాసడి నాలకించి రో
షమ్మున నీటిపై కెగసె సంభ్రముఁడై కనె బాలకృష్ణునిన్.

ఉ. హు మ్మని హూంకరించుచు మహోగ్రవికారకఠోర మా శరీ
రమ్మున దుష్టదానవిరాముని నీలతమాల రమ్యకా
యమ్మును జుట్టి పట్టి వలయాకృతిగా బిగదీసి తీసి చూ
ర్ణ మ్మొనరింపఁ బైకొనియె నాగకులాప్తుఁడు కాళియుం డొగిన్.

మ. ఖలవిధ్వంసముఁ జేయఁగా మనుజనాకారంబుతో లీలమై
నిల జన్మించిన శేషశాయి ఘనమత్తేభప్రతీకాశ దో
ర్బలవిఖ్యాతుఁ డనంతుఁ డాశ్రితజనారాధ్యుండు దుష్టాసురా
వళి శిక్షించిన మేటివీరుఁ డితనిం బా మేమి గావించెడిన్?

గీ. చుట్టి చుట్టి తోఁకను వీఁపు గొట్టి కొట్టి
కోఱలను మర్మతలములు గొఱికి కొఱికి
గరళముల్ కుంభవృష్టిగాఁ గుఱిసి కుఱిసి
బాలు నలయించుచుండె నప్పన్నగుండు.

గీ. కోటలో నొంటరిగఁ జిక్కుకొనిన మేటి
వీరుని విధాన వెలుపలివారి కెవరి
కేని గనరాక తులకించు కృష్ణుజాడఁ
గనక గోపాలు రెల్లఱు వనట నొంది.

శా. ఏడీ మాజతగాడు కానఁబడఁడే? యెం దేగినాఁడో కదా?
రాఁడే! మాదెసఁ జూడఁడే! పలుకఁడే! రమ్మంచుఁ దాఁ బిల్వఁడే
కీ డేమైనను గాంచినాఁడో కద? మాకృష్ణుండు మా కింకఁ జేఁ
దోడై రక్షణఁ జేయఁడా యనుచు నెంతో యార్తులై కుందుచున్

మ. రారా బాలకుమార వీర! సుకుమారా! మేరుగంభీర ధీ
రా! ఆఆవ్రు లిఁకేలరా? విజితమారాకార! మామాటఁ జే
కోరా! యాటలనాడుకొందము ర నీకు న్నాకు మధ్యస్థమా
గారాబమ్ము దలంపరా! యనుచు దుఃఖవ్యగ్రులై యెల్లరున్.

ఉ. బాలురు చాపలంబు గని బావురుమంచు దిశాపరీతమై
గోల చెలంగుచందమున గొల్లున నేడ్చిరి: లేగ లెల్ల గో
పాలకిశోరముం గనక వావిరికన్నుల నీరుగార్చుచున్
దూలుచు నింగిఁ జూచుచును దుఃఖముతో నిల వ్రాలిపోయెడున్.

కం. గోవృషభవత్ససంతతి
శ్రీవత్సులుపైని దృష్టిఁ జేరిచి దుఃఖ
ప్రావృతము లౌచు నశ్రులు
తీవరముగ గార్పఁ దొడఁగె ధృతి గోల్పడుచున్.

సీ. ధరణి కంపించె నుల్కలు దొఱలె గొల్ల
పల్లెలో నప్డు సర్వగోపాలురకును
నాంగిక స్పందనాదివ్యత్యయము లొదవె
నన్ని యాసన్నభయసంశయములు కాఁగ.

కం. నందాదిగోపబృందము
కుందుచు బలరాము వీడి కృష్ణుఁ డొకండే
యెందుకుఁ బోయెనో బాలుని
చందం బే మయ్యె ననుచు సంశయపరులై.

గీ. బాలగోపాలకృష్ణుని ప్రబలశక్తి
గాంచియును వానిపైఁ బ్రేమకారణముగ
దుర్నిమిత్తములను గాంచి దోష మేదో
యొదవె బాలున కని దుఃఖ మొంది రెల్ల.

చ. బలుఁడు హరిప్రభావవిభవంబు నెఱుంగుటచేత నేమియున్
బలుకక యూరకుండె నట బాలురు వృద్ధులు గోపగోపికల్
పలువురు మార్గగాము లయి పద్మయవాంకుశచక్రముఖ్యరే
ఖలు గల పాదచిహ్నములఁ గాంచుచుఁ బోయిరి కృష్ణుజాడలన్.

సీ. తడఁబడు పదములు వడఁకుశరీరము
ల్లడియారు పెదవులు గదలుకొనఁగ
బడ మేడ నుంతురో పథ మెట్లు నడతురో
యెటఁ జేరవలయునో యెఱుకపడక
యడరుచు గుండెలు దడదడ లాడంగఁ
గన్నులు పచ్చనై కానఁబడక
గద్గదికంబులౌ కంఠంబు లెత్తి కృ
ష్ణా! యని పిల్వఁగా నాల్క రాక

తే. అన్నివిధముల లొజ్జయి యనిలహతము
లైన మవ్వపుఁ దీవియలట్లు బాల
వృద్ధగోపికాగోపకు ల్విచలితు లయి
నడువసాగిరి హరిపదన్యాసగతుల.

చ. చని యమునానదీతటముఁ జయ్యనఁ జేరి జలంబునందునన్
వినమితభోగిభోగపరివేష్టితగాత్రుని చేష్టితాదిల
క్షణ రహితాణుమాత్రు నవిచాలితనేత్రుని గన్నపుత్రునిన్
గని భరియింపఁజాలక నిశామము హెచ్చ యశోద భీతయై.

చ. చెదరినకేశపాశమును జీకటిగొన్న మనంబు గాలికిం
బ్రిదిలినకొంగు నేత్రములవెల్వడి పొంగెడునశ్రుభంగముల్
బొదలిన గుండె గ్రుద్దుకొని బోరన నేడ్చుచు లేచి పాఱుచున్
ముదిత యశోద తాలుగొని మూర్ధము బాడుకొనంగఁ జూడఁగన్.

గోపికాసతు లెల్లను గుములుగూడి
యయ్యశోదను బరికించి యాయశోదఁ
దారు స్త్రీసహజముగఁ గన్నీరు గారఁ
గృష్ణు వర్ణించి యెడి రిట్లంతయేని

సీ. రార తండ్రీ యన్న బారకౌఁగిలిఁ జాపి
చిరుగంతులను నన్నుఁ జేరువాఁడు
ముద్దీయరాయన్న! ముసిముసినగవులఁ
దీయనియధరమందిచ్చువాఁడు
పలుకవేరా!యన్న జిలిబిలిపలుకుల
హృదయవిపంచి మ్రోయించువాఁడు
ఆడరా! యన్న సొంపార దూకుచు వచ్చి
హాయిహాయిగ నృత్యమాడువాఁడు
తే. నామొడిని పవ్వళించి చిన్నారిచిలిపి
ముద్దుముచ్చటలను బ్రొద్దు పుచ్చువాఁడు
కనులలో నమృతముఁ జిల్కి మనసుదీర్చి
నన్ను మెప్పించువాఁడిఁక నాకు లేఁడు.

సీ. రమణీయనీలనీరదసుందరశ్యాముఁ
గనుఁగొనలేని యీ కన్ను లేల ?
చిన్నారి నా ముద్దులన్న కన్నయ్యను
గైసేయనోచని కరము లేల ?
రంజితశ్రీపదరాజగోపాలునిఁ
గౌఁగిట హత్తనికాయ మేల ?
శారద పూర్ణిమాచంద్రబింబాననుఁ
గానమాలించని వీను లేల ?

తే. లలితలావణ్యరాశి నోములఫలంబు
యదుకులాభరణంబు మద్దృదయదీప
మందచందాల కిక్క వంశాంకురంబు
బాలగోపాలుఁడే లేని బ్రదుకదేల ?

సీ. పూఁదేనెసోన లిం పొంద స్రవింపఁగా
నమ్మా! యనుచు ముచ్చటాడు నెవఁడు
వెనుకతట్టున వచ్చి కనుమూసి కేరింత
గొట్టుచు నడయాడి కులుకు నెవఁడు
యొడిలోన వ్రాలియు వెడమాట లాడుచుఁ
జిఱునవ్వువెన్నెల లిందు నెవఁడు.
కందోనవిందుగాఁ గౌఁగిటిలో నక్కి
ప్రేమామృతముఁ జిల్క నోము నెవఁడు

తే. అట్టినానోముపంట భాగ్యాలదీవి
కనులలోపాప చిన్నారికన్నతండ్రి
ప్రాణమునకుఁ బ్రాణమ్ము వరాలమూట
కోలుపోయినజీవిత మేల నాకు ?

వ. అట్లు దుఃఖపరవశయైన యశోదం జూచి బలరాముఁ డిట్లనియె

ఉ. ఉత్తమమార్గము న్విడచి యూరక నేడ్తువు కాని సత్యసం
పత్తి గ్రహింపవే వకట బాలుఁడు మానవమాత్రుఁ డంచు నే
చిత్తమునం దలంపకుము; శ్రీపతి యాతఁడు వానివింతయా
వృత్తులు వానికే దెలియు వేద్యము లెట్లగు నెల్లవారికిన్.

ఉ. ఉత్తమమాత వౌచు మది నూరడిలందగుఁ గాని యింతగా
దత్తఱ మందరాదు; విను తల్లిమనోవ్యథ పిల్లవాండ్రకున్
మిత్తి యటండ్రు; బాలకుఁడు మృత్యుముఖంబున నుండ ధైర్యసం
పత్తిని గోలుపోవు టది భావ్యముకాదు; ధృతిన్ సహింపుమా!

వ. అని బలుఁ డెట్లు చెప్పినను నారట మోవ్వక యంతకంతకుం
బెనుపగుచున్నదుఃఖమునఁ జిన్నలు పెద్దలు నేకరీతిగా

చటల ముకుంగిపోయి రెట్ట వారిజనేత్ర యశోద రోహిణీ
తనయునిఁ గౌఁగిలించుకొని తాళక యేడ్చె విషాదతప్తయై.

శా. నా మాతృత్వము నేటితో గడచె నన్నా! యున్నరె యొక్కండు సు
శ్యామాకారకుమారుఁ డిట్టులగు నాశాజ్యోతి చల్లారె; నీ
భూమిన్ నా కిఁక నేమి కల్గు; నదిగో పుత్రుండు రా రమ్మటం
చేమో పల్కెడుఁ బోదు నే ననుచు నెంతే నార్తిపాలౌటయున్.

వ. బలరాముండు యశోద కిట్లనియె

సీ. అయ్యయ్యో! యెంత భ్రాంతురా లైతివమ్మ!
మాయమర్మము లెఱుఁగని మాత వీవు
తెలుపు నలుపు విభేదము దెలియుచున్నఁ
దెలియఁగా లేవు దుఃఖము తొలఁగ లేవు.

సీ. విషయవిహ్వలుల హృద్విషహారుం డగువాని
విష మేమి చేయునే వెఱ్ఱితల్లి!
యింత వేయంతలు నంతులేని బలాఢ్యు
లేమయిపోయిరో యెఱుఁగవమ్మ!
యూనాఁడు కోటి బ్రహ్మాండము లంటి వే
యదిమానుషకృతంబె యరయ నటమ్మ?
నిన్న మొన్న నెకదా మిన్నంటు పెనుబాము
మశకసదృశముగా మంటఁ గలసె;

తే. గోటితో మీటినంత మున్నీటఁ బడెను
వ్యాల మేమిచెప్పెదనే నీలవర్ణు
భయము లేదమ్మ యడరును బాయుమమ్మ!
తమ్ముఁ డెందున్న దక్కుఁడే తలఁపు మమ్మ.

సీ. అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుఁడు కాని;
కసిగందు మానిసి నిసువు కాదు;
దుష్టదానవవధోద్యోగధుర్యుఁడు కాని,
పరిభూతభీతికాతరుఁడు కాదు;

జగదేకవీర్యవిస్తారసత్త్వుఁడు కాని,
పరిమితమానవబలుఁడు కాదు;
లీలావతారగోపాలబాలుఁడు కాని,
చిన్నారి మనముద్దులన్న కాదు;
తే. వెఱ్ఱితల్లిరో యేల యీవిధమునీకు
మాయతెర విప్పి పరమాత్మచ్ఛాయ నైన
బుద్ధిఁ బ్రసరింపజేసిన బూర్ణసుఖము
గాంచెదమ్మ విభ్రాంతిని గాంచకమ్మ.

వ. అను బలరాముం గాంచి యశోద

శా. అన్నా పిన్నవు నేరవీవివిషభుజంగాభీలకృత్యమ్ము నెం
దున్నాఁడో కనుఁగొంటివా భుజగదంష్ట్రాపాత్రుఁడై తమ్ముఁ డా
పన్నుం డై కను మూసినాఁడు; మనలం బాలించఁగా వాఁడు, వాఁ
డెన్నండు న్ననుఁ గూడి యాడుకొనఁ డింతే ప్రాప్తమా నాయనా!
చ. నను నెడబాసి లిప్తయును నాసుతుఁ డోర్వఁడు; పాముకాటు వే
సినయవు డెట్లు లేచెనో? యిసీ యసి యెంతగ డస్సిపోయెనో?
దనయునిఁ జేరఁ బోదు, నికఁ డాళఁడు వాఁ డని లేచి చివ్వునన్
జని యమునానదిం దుముకఁ జాన యశోద గడంగినంతటన్.

చ. కనుఁగొని గోపభామినులు కన్నుల బాష్పము లొల్క వాఱ న
న్యనిమిషనేత్ర మాతృహృదయంబును, నివ్వెఱపాటుఁ జూపు, నె
క్కొనునవ్యవసాయసాహసము, గొందలపాటును నెంచి, వెంటనే
చని యమునానదిం దుముకుసాహసవిక్రియ మాన్పి రెల్లరున్.

ఉ. తీరముఁ జేర్చి యూరటలు దెల్పుచు, కృష్ణునమానుషక్రియల్
సారచరిత్రము ల్పలికె విస్మృతిఁ దీర్పఁ దలంప్రథు కాని, యు
ద్వారిజపత్రనేత్ర రుజ వాయదు కన్గొని రోహిణీసుతుం
డా రమణీలలామ నొడిపందునఁ జేరి వచించె నిట్టులన్.

సీ. ఈ చతుర్దశభువనాల నందు నేని
నన్నుఁ బోలు నిసుఁబమహానీయవీర

మాత లేను లేదన జగన్మాన్యఁగన్న
తల్లి నీ విల్లు నెమ్మదిఁ దల్లడిలిదె.

చ. అని వచియించి నీటిదెస వల్లనఁ జూడఁ గుమారకృష్ణుఁడో
య్యనఁ బెనుపాముతోఁ బెనఁగునట్టివిశేషము దోఁచి, "తల్లిరో!
కనుము త్వదీయనందనునకడ్డ మటంచు" బలుంకు బల్కఁగాఁ
గనులను విచ్చి యెల్లరును గాంచిరి కృష్ణుని బొమ్మలల్లుగన్.

ఉ. మానవనైజ మాట, క్షణమాత్రము విస్మృతిఁ దయ్యెఁ జేష్టలన్
మానిన కృష్ణబాలుఁడ యమాంతముగా విదళించి, దేహమున్
బూనివి, తన్నుఁ జుట్టుకొని పొంపిరి పోవు భుజంగవీరునిన్
గానుగరోటిపోత్రముల గ్రమ్మిచు గ్రుమ్మిచుఁ జిత్తు చేయుచున్.

ఉ. అంతకునంతకుం బెరుగునట్టి కుమారుశరీరపాటవం
బంతము గానుపింప, కుసియాడక బీటలు వాఱె, దేహమా
ద్యంతముఁ జిట్లిపోవ నకఁ దాళక కాళియపన్నగుండు శ్రీ
కాంతునిఁ బట్టలేక నడిగా విడువం గమకించి యూర్చుచున్.

ఉ. కన్నుల నిప్పుక ల్రాలఁగా ఫణము ల్నిగిడించి యార్చుచున్
మిన్నుల దిక్కు దోఁకపయి మేకొని నిల్చి విషంబు ముక్కులం
గ్రన్ననఁ బొఱమంగలముకై నడిఁ గ్రాలెడుకన్ను లెత్తియున్
వెన్నునిఁ గాంచెఁ గాళియుఁడు విస్మయ సంభృతుండై తపించుచున్.

చ. సమయము వేచి బాలకుఁడు సర్పమునాల్కలు సాచి ముట్టె మొ
త్తము దిగనాకుముందు తఱి దక్కునసం గనుడుందు పట్టి వ్రే
ముమున గిరాటువెట్టెడుక్రమంబునఁ గాళియుఁ జిక్కఁ బట్టి వి
క్రమమున నాల్గుదిక్కులకు గ్రక్కున జాజముఁరీతిఁ ద్రిప్పుచున్.

సీ. విసరివైచిన దూరాన వెలకిలఁ బడి
లేచి రోజుచు నెదురుగా లేలిహాన
మరుగుదేరఁగఁ గృష్ణుండు చిఱునగవుఁ
వానిఫణములపై కెగఁబ్రాకె లీల.

ఉ. నూరుఫణంబులున్ నలియు నూకలుగా దిగఁ ద్రొక్కి త్రొక్కి యం
భోరుహచారులోచనుఁ డపూర్వవినోదవిలాసకేళికా
సార, నిమగ్నుఁడై భుజగసారము నీరముఁ జేరి పాఱఁగా
ఘోరవిలాపఘోషపరిఘోషవిశేష మశేష మై చనన్.

గీ. ముక్కులన్ నోళ్ళ నల్లలు గ్రక్కి రక్కి
కోఱల న్విషధారలు గుఱిసి గుఱిసి
యేఱు లై యొక్కరీతిగా బాఱుచుండఁ
గాళియుం డొకించుక తమోగర్వ మడఁగి.

క. తొంబదితొమ్మిదిశిరములు
దుంబీఫలములవిధానఁ దొట్రిలిపోవన్
డంబై యొక టుండినఁ గని
కంబుగ్రీవుండు వింతగాఁ బై నిలిచెన్.

క. జడముడిపైఁ బింఛంబును,
మెడలోఁ పూదండ లమరి మెఱయుపదములన్
గడియములు గజ్జె లందెలు
నడుమునఁ జిఱుగజ్జె లమర నాట్యము చేయున్.

సీ. యమునాతరంగిణీయమృతవీచీఘోష
మమరు మృదంగవాద్యమ్ము కాఁగ
నుల్లసంబున వీఁచు చల్లగాడ్పులరివ్వ
రివ్వనుధ్వని శ్రుతిరీతి కాఁగ
వింతవింతగ నాడి వెలయుపక్షి కులము
ఋతములు కమ్మనికృతులు గాఁగ
వినువీధి గుంపులై వేల్పులు మ్రోయించు
కరతాళములు తాళగతులు కాఁగ

తే. తీరమున నున్నగోపాలవార మట్లు
దక్షులై యుండ మణిదగద్ధగితకాంతు
లంపెమొంది భుజంగశిరోగ్ర మంట
పమున నృత్యంబొనర్చె గోపాలమూర్తి.

వ. అతఁడు నటావతంసుఁ డని యద్భుతతాండవకృష్ణుఁ డంచు దే
వతలు నుతింప శ్రీయుతుఁడు పల్లవు లెల్లరు గన్ను లప్పగిం
చి, తనివిదీరఁ జూచు నెడ, శ్రీహరి కృష్ణుఁ డనేకగీతులం
వితతవినోదనాట్యకళ విందుగఁ జిందుచు నృత్య మాడెనున్.

చ. తకతకథోంతరీర్ఝణిత తద్ధిమిథోంకిటథో మ్మటంచునున్
ప్రకటితతాళవాద్యము లుపర్వి మనోహరమూర్తి కృష్ణబా
లకుఁడు వియచ్చరాంగనలలాస్యము హాస్యము చేయురీతి ను
త్సుకత యెలర్పనర్తనము సొంపుగఁ జేసె ఫణీంద్రునౌదలన్.

తే. క్షీరవారాశిఁ ద్రచ్చి సుధారసంబుఁ
బంచునాఁ డాదు మోహినీప్రణయనాట్య
భంగిమయొ నేఁటి కాళియఫణిఫణాగ్ర
నృత్యమో యేది శ్రేష్ఠమం చెంత్రు సురలు.

సీ. పుష్కరిణీతోయములఁ దోఁచుజాబిల్లి
వెలుగుతోఁ గులుకునుత్పలములవోలె
మహితవిద్యుల్లతామాలావిలోల మా
శారదనీరదశకలమట్లు
లందము లొలికించు నద్దాలమేడతోఁ
దనరారు హరినీలమణివిధాన
హరితకాంతుల నీను నవరంజిగసులలో
మేలైన బాలతమాలమట్లు

తే. విమతకాళీయఫణిఫణాగ్రములపైని
వెలయుశతమణిదీపికావిలసనముల
గులికి నడయాడి యొప్పులకుప్పగీతి
బాలగోపాలకృష్ణయ్య కేళిఁ జేయు.

సీ. రంగదుత్తుంగతరంగమాలికలతోఁ
బొంగుచు గాళింది హంగుసేయఁ
రంగురంగులకళ ల్పొంగలింప విహంగ
సంతానములు వింతకాంతు లీనఁగ

మంగళతూర్యము ల్మ్రింగి మ్రోయుచుసురల్
విరిసోనవానలు గురియుచుండ
యాదవాన్వయులు సమ్మోదసస్పృగంచల
చంచలల న్నిచాళించుచుండ
తే. సురభు లంభారవంబుల సరసమధుర,
లీలలం దేలి హరి శాలు మేల మాడ
భోగిభోగాగ్రమణిపీఠభాగమందు
నమృతతాండవ మొనరించె నాదిమూర్తి.
గీ. లోకకల్యాణమూర్తి యస్తోక కేళిఁ
దేలియాడిన విశ్వాంతరాళమందు
స్ఫురదపూర్వవిలాసరోచులు దనర్చఁ
జల్లగా సర్వహృదయము లుల్లసిల్ల.
క. జయ జయ వనమాలాధర !
జయ పద్మానిత్యవాసలలితవక్షా!
జయ కాళీయవిపక్షా !
జయ తాండవకృష్ణ ! సాధుసజ్జనరక్షా !
మ. అని కీర్తించుచు దేవత ల్వివశులై యానందనృత్యంబులో
మునుక ల్వేయఁగ గోపగోపికలు సమ్మోదంబు రెట్టింప న
య్యనఁ బాదమ్ములు మోపి యాడెదరు; బ్రహ్మానంద మొప్పార మో
హనకృత్యం బది కన్నవే కనులుగా కన్యంబులుం గన్నవే?
సీ. సురలు విపంచికాస్వరమేళనమ్మున
హాయిగాఁ బాడి నృత్యములు సేయ
హరి రమ్యతాండవ మనుకరించుచుఁ దీర
ముల గోపసుతులు నర్తన మొనర్ప
నానందవివశలై యాభీరభామలు
భరతనాట్యవిలాసగరిమఁ జూపఁ
జరణవిన్యాససుందరభంగిమము లొప్ప
యాదవు ల్చాలఁ రేగి యాటలాడ

తే. గ్రే భృతికి లేఁగదూడలు క్రీడ సేయ
గోవు లంభారవమ్ముల గునిసి యాడ
సర్వ మానందమయ నృత్యశాల కాఁగ
వెలసె యమునానదీతీరపులినతలము.

మ. హరి కృష్ణా! యదువంశకృష్ణ! మహనీయానందకృష్ణా! ప్రభూ!
మురలీకృష్ణ! కుమారకృష్ణ! కరుణాపూర్ణాత్మ! కృష్ణా! మనో
హరకృష్ణా! వరబాలకృష్ణ! ఘననీలాంభోదకృష్ణా! యటం
చిర వా తాండవకృష్ణు నెంత్రురన మెంత్రే గోనుము నృట్టఁగన్.

శా. 'సర్వం కృష్ణమయం ప్రపంచ' మను విజ్ఞానోక్తి సార్థంబుగన్
సర్వాంతర్యము లేకమై హరిపయిన్ స్పష్టంబుగా సోఁచె దు
ర్గర్వాధిష్యుఁడు కాళియుండు తనగర్వం బెల్ల ఖర్వంబుగా
సర్వాత్మున్ హరి నాశ్రయించె మనపశ్చాత్తాపసంతప్తుఁడై.

ఉ. అయ్యెడ వీచుతెమ్మెరల నయ్యమునానది గోగణంబులుం
బెయ్యలుఁ బక్షిజాతములుఁ బృథ్వి విహాయసవీథి దిక్కులున్
వెయ్యివిధాల శ్రీవిభుని విస్మితరీతుల సన్నుతింప గా
నయ్యెడఁ జూపెఁ గాళియుఁడు నెక్కొను విన్యము మొక్కఁబోయినన్.

మ. హరి గోపాల ముకుంద కృష్ణ పరమాహ్లాదానుసంధాయకా
శరణార్థిన్ గరుణింపు, దుష్టజనశిక్షాదక్ష నారాయణా!
యెఱుఁగన్ నేరక చేసె నా నపకృతుల్ హీనాతిహీనుండ నా
తరమా నీ వరలక్షణం బరయ మత్తస్వాంతుఁడన్ శ్రీధరా!

ఉ. ఈవిషయంబు లెల్ల గ్రహియించి నకాళియుభార్య లందఱున్
శ్రీరమపాదసన్నిధిఁ జేరి కుమారుల ముందు నిల్పి యెం
తో వినయాన లొప్పవటు దోయిను లొగ్గి వినమ్రలై సుహృ
ద్భావము లుప్పతిల్ల ధరపైఁ బడి కన్నుల నద్ది మ్రొక్కుచున్.

ఉ. ఓ మహనీయగాత్ర! విబుధోత్తమ! శ్రీరమణీమనోహరా!
నీమహిమావిశేషమును నేరక దప్పొనరించునట్టి మా
స్వామినిఁ శిక్షఁ జేయుట సమంచిత మౌను సురారు లెందఱిన్
భీమగతిన్ వధించి కడుఁ బ్రీతిని శిష్టులనుద్ధరింతుకా!

క. తొలి భవముల జేయు తపః
ఫలముననో ధర్మకార్యపరిణతిచేనో
కలిగె మహోరగునకు నే
డలపై హరి నృత్యమాడు నతతభాగ్య మహా!

గీ. నీచరణరేణువులఁ బొందు నియతమతులు
స్వస్వరూపానుసంధానసత్ఫలమున
కన్నసామ్రాజ్యపదవీమహానుభూతి
స్వర్గసుఖముఁ గామించరు సత్యమూర్తి!

క. అనని సంసారచక్రమునందుఁ దిరుగు
జీవి నీపాదరేణువుఁ జెంది కాన
సఫలమందఁ దక్షదనుజనియుఁ గ్రోధవ
శుఁడు కాళియు డాప్రాప్తిఁ బడయఁగలిగె.

సీ. జ్ఞానవిజ్ఞానవిధానమూర్తి ననంత
శక్తుఁడవును జగత్సాక్షి వీవు
విశ్వమయుండవు, వేదవేద్యుఁడవు, త్రి
కాలస్వరూపివి కర్త వీవు
సృష్టిస్థితిలయాదిశిష్టకృత్యుఁడవు, నోం
కారరూపుఁడ వవికారుఁ డీవు
భూతమాత్రేంద్రియబుద్ధ్యాశయాత్మవు
కర్మసాక్షివి నిత్యనిర్మలుఁడవు.

తే. ద్రష్ట దృశ్యరహితుఁడవు, దర్శకుఁడవు
నాదిమధ్యాంతశూన్యుఁడ వవ్యయుఁడవు
నిర్మలానంద జగదేకనేత వీవు
కృష్ణలీలావతార సద్విష్ణుఁ డీవు;

ఉ. శ్రీరమణీమనోరమణ చిన్మయరూపవిభూ! కృపాకరా!
క్రూరుఁడు పన్నగేశ్వరుఁడు కొంకక నీయెడఁ జేసియున్న యా
నేరము లెల్ల సైఁచి కరుణింపుము దాసుని నేరముల్ సహిం
పారముతోఁడఁ దగు నటుఁ జ్ఞానివాక్యము చెప్పె దప్పకే.

గీ. ప్్రజల నుపచారశతములు ప్రభువు గాక
క్షమ నొనర్తు దేవర లోకసత్యమూర్తి!
సర్పజాతికిఁ గోపము సహజ మౌట
నింతపని యయ్యెఁ దప్పోంతి యిట్టు లోదవె.

శా. ఈకాళీయుని నాశ్రయించుకొని యెన్నే భూతము లుల్గు నో
లోకారాధ్య! సమీక్షఁ జేయుదగు నీలో భీతచిత్తంబులన్
మాకాన ల్పడి మూర్ఛ మున్గి రకటా! మానంశమే మాసెడిన్
నీకారుణ్యము లేకపోవు నెడ మన్నింపం దగున్ రక్షకా!

వ. అని కొండాడెడుసర్పభామినులదైన్యావస్థ నీక్షించి త
త్క్షణమే శాంతి వహించి దీనజనరక్షాదక్షుండౌ శౌరి గొ
బ్బునఁ గాళీయుఫణాగ్రమంటపతలంబు న్వీడి చింతామణి
ఘనపీఠంబును డిగ్గు నింద్రమణిక్రియన్ గన్పించె నప్పట్టునన్.

గీ. పదియు నాలుగు భువనము లుదరమందుఁ
గలిగియున్నట్టిస్వామి నొదల వహించి
మోయఁగా భార మైనకాళీయుఁ డప్పుడు
కొలుకొసియె నొక్కింతగగ్గోలు పడి.

సీ. చరణఘట్టనమున బలిచక్రవర్తిఁ
దోడరి పాతాళభూమికిం ద్రొక్కినట్టి
యతులవిక్రమాఢ్యునిశిరమందు మోయఁ
గలిగెఁ గాళీయుఁ డెంతటిబలుఁడో కాని.

గీ. మాసరీసృపజాతి తామసగుణైక
భూతములు బుద్ధిజాడ్యసంభూతభీతి
చేత సోన్మాదములు కాన జాతిగుణము
విడఁగా లేక యిట్లయి పాడువడితి.

మ. సకలారాధ్యుఁడ వీవు సర్వవిధులన్ స్వాభావికమ్ముల్ ప్రవ
ర్ధకశక్తుల్బలసంపద ల్వివిధజాతంబు ల్తదీయప్రరో
జకబీజంబులు, తత్త్వభేదములు, ప్రజ్ఞాప్రజ్ఞలుం గూర్చి ప్రా
పకుఁ డీవేచు గుణప్రవృద్ధజగతిం బాలింతు విజ్ఞానా!

మ. అరవిందాక్ష! త్వదీయకల్పితజగంబం దేను నీ రీతి దు
ర్ధరదస్యాకరజన్మ మొంది, తి విసర్గక్రోధతాపంబు సం
దరియం జేరఁ దలంచి ముట్టితిని నా తప్పేమి? బ్రహ్మముచే
యెఱుగ న్నేరనినన్ను నే దెలియ నౌనే? దీనచింతామణీ!

మ. ఇఁక నైనం దయం జేసి ప్రోవఁగదె నా కేదారిఁ జూపింతు సో
యకలంకోజ్జ్వలకీర్తిశాలి యని భక్తాభీష్టసర్వార్థదా
యకుఁ డౌదం చని యెంచి నీ చరణదివ్యాంభోజము ల్పట్టితిన్
సకలేశా! బహుపుత్రవంతుఁడను నన్నాపన్ను రక్షింపవే!

శా. నా యీ తామసచిత్తవృత్తి నిఁక నైనం దీర్చి సాధుక్రియా
స్థాయిం గూర్పఁగదయ్య, శ్రీయదుకులస్వామీ! యటంచుం గ్రిశా
ళీయుం డెంతెయు దీనుఁడై పలుక, శేషీహంతల్పుండునుఁ
బీయూషప్రవదుక్తులన్ ఫణిపతిన్ వీక్షించి తా నిట్లనెన్.

మ. ఫణిరాజా! యమునాప్రశాంతి కలుషప్రాయంబుగా నయ్యెఁ ద
త్క్షణమే, నీవు కుటుంబయుక్తుఁడవు నై కాళిందిసం బాసి య
వ్వారిధిం జేరఁగ బోయి యచ్చట వసింపం బోలెడిం బ్రాణిహిం
సనకృత్యమ్ములు మానుకొమ్మనుచు నాజ్ఞల్ వెట్టుచున్ వెండియున్

గీ. ఉభయసంధ్యల నెవఁడు నీయుఱుకుదీప్పు
మదనుశాసనకీర్తన ల్మహిత భక్తిఁ
జాడునో వాఁడు పన్నగోపద్రవంబుఁ
బొరయకుండెడుఁగాత యీ ధరణి నింక.

గీ. ఏగరుత్మంతుభయముచే నాఁగలేక
రమణకద్వీపము న్వీడి హ్రదము జేరి
నావాహుఁడు నిన్భక్షింపఁ బోవఁ డతఁడు
మత్పదాంకము ల్గనుఁడ వై మనుటఁ జేసి.

వ. అని హరి సెలవిచ్చుటయు విని యుపవినయుతుండై సపరివారంబుగఁ గాళీయుండు వెడలె నప్పుడు

క. యమునానదితోయమ్ములు
నమృతోపమదివ్యరసము లై పెంపొందెన్

రమణీయమూర్తి శ్రీహరి
సుమహిత కరుణావిశేషసుష్మముచేతన్.

గీ. దివ్యగంధవాసనల్ దశలు గ్రమ్మ
మణిగణాకీర్ణకనకభూషణము లమర
నవాలకాంతుల క్షౌమాంబరములు వెలయ
హ్రదము వీడి యేతెంచెను హరి మురారి.

ఉ. వచ్చినకృష్ణు గోపజనవారము కాంచి ప్రమోదితాత్ములై
చెచ్చెరఁ జేర వచ్చి తమచేతులు జాపి మృదూక్తులెన్నొవా
ప్రేమ్మునఁ గౌఁగిలించుచును నోరిక లిరిక లెత్తి నెన్నియో
ముచ్చటలాడుచున్ మురిసిపొవుచుఁ దన్మయు లైరి మిక్కిలిన్.

ఉ. పోయినప్రాణము ల్మరలఁ బొందినరీతి యశోద కృష్ణునిన్
హాయిగఁ గౌఁగిలించి కుతిదీరఁగ ముద్దులు వెట్టి యంతతో
స్థాయిని గాంచలేక, పరిచుంబనములన్ మురిపెంబు సూపుచున్
నాయన! హాయిగా మఱలి నాయెడఁ జేరితివా యటంచునున్.

శా. ఆనందాశ్రువులో మతేమొ యవి యత్యంతంముగా నొప్పఁగా
నాసీలాలకచారులోచనయుగవ్యాప్తంబులై మించుచో
స్నానప్రక్రమ మయ్యె బాలునకు స్వచ్ఛందంబుగా నాడుచు
న్నామంచెం బసిబాలు నట్టివెకదా మాతృత్వవాల్యస్థితుల్.

చ. హరిమహిమావిభూతివిషయమ్ము గ్రహించిన రాముఁ డెంతయున్
మురియుచుఁ గృష్ణుఁ జేరఁజని మూర్ధము మూర్కొనికౌఁగిలించిసం
బరమున నవ్వ్యమన్ కుజనభంజనకార్యవినోదుఁ డైన (శ్రీ)
హరి యితఁ డంచుఁ బల్కె ముదమారఁగ నాడఁదొడంగెవారితోన్.

క. నందుఁడు కలితానందుఁడు
నందనునిం గౌఁగిలించి నవ్యానందం
బొందుచు మూర్ధము మూర్కొని
కందోనవిం దైన సుఖవికారము జెందెన్.

క. అయ్యో రీతులనందఱు
నెయ్యములం బఱపి కృష్ణునిర్మలదయచే

నోయ్యన సఫలమనోరథు
లయ్యు సుఖానందవిభవ మందిర పేర్మిన్.

సీ. అచట విషదగ్ధ మైనట్టి యావు లెల్లఁ
బల్లవిత మయ్యె గోగణ ముల్లసిల్లె
మోరలన్ జాచి యొప్పు సంభారవములఁ
జేయుచుండెను వత్సముల్ సెలఁగుచుండె.

మ. సకుటుంబంబుగ సాగ్నిహోత్రులగుచున్ బ్రహ్మదేవతల్ నందగో
పకుఁ జేరంజని సీతమూభవుఁడు శుంభద్వీర్య సంరంభుఁడై
కకుబంతోజ్వలదివ్యకీర్తిధరుఁడై, కాళీయు మర్దించి పో
త్పున్నుఁడై వచ్చెను భాగ్యవంతుఁ డని సంతోషంబుగాఁ బల్కుచున్.

క. నిర్వక్రవిక్రముఁడు నై
గర్వితకాళీయుని నొంచి గండము దీర్చెన్
సర్వారిష్టహరంబుగ
నుర్వీదేవులకు దాన మొసఁగుము నందా!

వ. అనుచు భూదేవకులోత్తము లాన తిచ్చిన నల్లెయని

ఉ. అంతట భూమిదేవులకు నాబుధముఖ్యుఁడు నందగోపుఁ డ
త్యంతముదంబునన్ వివిధదానము లిచ్చి కుమారుఁ గూడి స
స్వాంతముతో నమస్కృతులు సల్పఁగఁ జూచి చిరాయుగ న్ననం
చెంతయు మెచ్చి దీవనల నిచ్చిరి భూసురవర్యు లెల్లరున్.

సీ. అపుడు సూర్యాస్తమయ మైన సకలజనులు
దూరమున నున్నపల్లెకుఁ జేర లేక
మందలుం గూడ నా రేయి యందె పులిన
తలమున వసింపయుండి రుత్సాహు లగుచు.

సీ. శ్రాంతులై నిద్ర మునిఁగినసమయమందుఁ
గాఱుచిచ్చేడఁ బుట్టెనో క్రమ్ముకొనుచు
బటపటార్భటులం గోపవార మున్న
పులినసీమకుఁ జేరువై యలముకొనియె.

సీ. భూనభోభాగము ల్వ్రాలిమిపుచ్చెదు కీలి
నాలుకల్ సాపుచుఁ గీల లెసఁగి
రివ్వురివ్వునఁ బ్రసరించి తోడ్పుచున్న
పెనుగాలిచే స్థితి పెరిగి పెరిగి
నీలజీమూతసన్నిభములై ధూమము
లష్టదిగ్దేశము లావరించి
పటపటార్భటుల దిక్తటి నంటు విస్ఫులిం
గము లెగఁజిమ్ముచు గ్రమ్మక్రమ్మ

తే. నొకటి నెంట నొకటిగా నుక్కిఁగల్గు
తరులతాగుల్మజంతుసంతతుల నెల్లఁ
గాల్చి పీల్చుచుఁ జెలరేగి కాకుచిచ్చు
గొల్లలున్నస్థలముఁ జుట్టుకొనియె నంత.

చ. నలుదిశలందు గ్రమ్ముకొని నాట్యముఁ జేసెడుచిచ్చు గాంచియుం
గలవరమంది గోపకులు గాలుచుఁ దూలుచు నేల వ్రాలుచున్
బలువిధమైన బాధలకుఁ బాల్పడి కొల్పడి దారి డొంక వి
హ్వలు లయి విష్టరశ్రవుని యాశ్రయమే తగు నంచు నెంచుచున్.

క. బలరామకృష్ణు లిర్వురు
నలఘులు లీలానతోరు లౌదురు వారే
బలవత్తరపుర్మాణము
పిలుపఁగలారంచు నెంచి నిశ్చలమతులై.

ఉ. యాదవు లెల్ల నౌదలల హస్తము లుంచి నమస్కరించుచున్
శ్రీదయితా! సుధీవినుత! చిన్మయరూప హరీ! మురారి! సో
న్మాదదురంతరాక్షసవినాశకరా! సకలేశ! కృష్ణ! కా
వే! దయచేయవే! యనుచు నెంతయుభక్తిని గొల్చి రంతటన్.

తే. క్షీరవారాశిఁ దచ్చుచోఁ జెలఁగినట్టి
హాలహలం బట్టె మ్రింగినహరునికరణి
నఖిలభీకరమైనదావాగ్ని దాని
నింతగాఁ గబళించె శ్రీకాంతుఁ డపుడు.

మ. అతిలోకం బగు నట్టినర్మఁ గని గోపానీక మాశ్చర్యము
గ్నతఁ గృష్ణుం బరమేశుగాఁ దలఁచు నంతన్ దుష్నవారంబు లో
కతతివ్యాప్తము విష్ణుమాయ యెనయుంగా భ్రాంతమై యెంచె న
ప్రతిముం డాశౌరి మనుష్యుఁగా సుతుఁడుగా భవ్యాప్తమిత్రంబుగాన్.

—* ప్రలంబాసుర వధ *—

గీ. పల్లవములు నానావిధప్రసవములును
మంజరులు నెమ్మి పింఛముల్ మంజులముగఁ
దాల్చి చిరుగంతు లిడుచు బృందావనమ్ము
నందు గోపాలకులు కూడి యాడుచుండ్రు.

చ. అటు బలరామకృష్ణులు మహావనియందు వినోదు లై, నదీ
తటమునఁ దోడిబాలురును దద్దయుఁ గ్రీడల నాడి పాడుచో
నటకుఁ బ్రలంబదానవుఁడు నర్భకు లందఱఁ జంపివేయఁగా
వటువువిధాన వచ్చి బలభద్రునిఁ దాఁ బొడఁగాంచి మ్రొక్కుచున్.

ఉ. తానును గ్రీడలాడెడు ముదంబున వచ్చితి నన్నఁ గృష్ణుఁ డ
వ్వానివిధానముం దెలిసి పల్కక యూరక యుండె; భద్రుఁడున్
మౌనముఁ దాల్చె బాలకులు మున్ననఁ జేసినయంత వాఁడు స
మ్మానితుఁ డైనచందమున మక్కువఁ జెందియు వారిఁ గూడియున్.

వ. ఆప్తమిత్రుండును బోలె వారలం గలసి వర్తించు నప్పుడు

సీ. బాలు రందఱు సమబలు లయి రెండు ను
ద్దీలుగా నేర్పడి చీలునట్లు
లోకజట్టుతోడ నింకొకగుంపుఁ బెనఁగుచు
బలపరాక్రమములఁ బఱపునట్లు
విజయు లౌవారిని విజితులు సరిహద్దు
మేరదాఁక వహించి తీరునట్లు
మోయఁదప్పినవారి మోయించుకొనువారు
సరి కునఁ జేతులం జఱచునట్లు

తే. పందెములు వేసికొని మహానందమునను
క్రీడ లాడంగఁ దలపెట్టి కృష్ణరామ
వరుల నొక్కొక్క జంటను వరుస నాయ
కులుగ నేమించుకొని బాలకులు చెలంగి.

క. బలరాముని పక్షంబున
బలియును శ్రీదాము వృషభపాత్రులు వెలయన్
నిలిచిరి ప్రలంబవనభ
ద్రములు మున్నగువారు నందసుహితునిజంటన్.

గీ. వాహ్యావాహకసంఘము ల్వసులఁ ద్రోలు
కొనుచు భాండీరకం బను గొప్పవటము
దఱియఁగా నేఁగి యచట నేర్పఱచుకొనిన
రీతి నా టాడి రెల్ల సంప్రీతి గదుర.

మ. బలుపక్షంబు జయించెఁగాన విధులం బాటించి కృష్ణార్భకుం
డల శ్రీదాముని భద్రుఁ డా వృషభు నన్యాయప్రలంబుండు దా
బలరామున్ వహియించి మోయుటకు శుంభద్వేగులై వచ్చిధీ
రులుగా నిల్చిరి వారు వారిపయి నారోహించి రుత్సాహులై.

క. శ్రీదాముని మోసెడు దా
మోదరుతో వాదు లాడి మున్ముంగ నేఁ
బోదు నని బలుని మోసెడు
జోదు ప్రలంబాసురుండు చొక్కము కాఁగన్.

శా. కానీ చూత మటంచు నొక్కరొకరే కా లూని మున్ముందు నే
నే నేనే సరిహద్దుఁ జేరుదు నటం చెంతే విలోకించుచున్
పై నున్నట్టిసుమాంవీరులనుడు ల్పాటించి వెన్వెంటనే
జా నొందం బఱువెత్తఁ జొచ్చిరి మరుత్సామ్యంబుగా నంతటన్

ఉ. లావరి యైనదుష్టుఁడు ప్రలంబుఁడు రాముని దోర్యుగంబునన్
తీవిగఁ దాల్చి పెకెగసి వేగవిధంబున నాకసంబునం
బోవఁదొడంగె బాలకులు బొమ్మలకైవడి నింగిఁ జూచుచుం
జేవఁ దొఱంగి యేడ్చెదరు శ్రీపతి వారల నూరడించుచున్.

మ. అతిలోకం బగుపట్టివర్త్యఁ గని గోపానీక మాశ్చర్యమ
గ్నతఁ గృష్ణుం బరమేశుగాఁ దలఁచునంతన్ దుర్నివారంబు లో
కతతివ్యాప్తము విష్ణుమాయ యెసయుంగా భ్రాంతమై యెంచె న
ప్రతిమున్ శౌరి మనుష్యుఁగా సుతునిఁగా భవ్యాప్తమిత్రంబుగాన్.

—* ప్రలంబాసుర వధ *—

గీ. పల్లవములు నానావిధప్రసవములును
మంజరులు నెమ్మి పింఛముల్ మంజులముగఁ
దాల్చి చిరుగంతు లిడుచు బృందావనమ్ము
నందు గోపాలకులు కూడి యాడుచుండ్రు.

చ. అటు బలరామకృష్ణులు మహావనియందు వినోదులై, నదీ
తటమునఁ దోడిబాలురను దద్దయుఁ గ్రీడల నాడి పాడుచో
నటుఁ బ్రలంబదానవుఁడు నర్భకు లందఱఁ జంపివేయఁగా
వటువువిధాన వచ్చి బలభద్రునిఁ దాఁ బొడఁగాంచి మ్రొక్కుచున్.

ఉ. తానును గ్రీడలాడెదముదంబున వచ్చితి నన్నఁ గృష్ణుఁ డ
వ్వానివిధానముం దెలిసి పల్కక యూరక యుండె; భద్రుఁడున్
మౌనముఁ దాల్చె బాలకులు మన్ననఁ జేసినయంత వాఁడు స
మ్మానితుఁడైనచందమున మక్కువఁ జెందియు వారిఁ గూడియున్.

వ. ఆప్తమిత్రుండును బోలె వారలం గలసి వర్తించు నప్పుడు

సీ. బాలు రందఱు సమబలు లయి రెండు ను
ద్దీలుగా నేర్పడి చీలునట్లు
లొకజట్టుతోడ నింకొకగుంపుఁ బెనఁగుచు
బలపరాక్రమములఁ బఱపునట్లు
విజయు లౌవారిని విజితులు సరిహద్దు
మేరదాఁక వహించి తీరునట్లు
మోయఁదప్పినవారి మోయించుకొనువారు
సరి కునఁ జేతులం జఱచునట్లు

తే. పందెములు వేసికొని మహానందమునగను
క్రీడ లాడంగఁ దలపెట్టి కృష్ణరామ
వరుల నొక్కొక్క జంటను వరుస నాయ
కులుగ నేమించుకొని బాలకులు చెలంగి.

క. బలరామునిపక్షంబున
బలియుచు శ్రీదామవృషభపాత్రులు వెలయన్
నిలిచిరి ప్రలంబవనగభ
ద్రములు మున్నగువారు నందసుహితునిజంటన్.

గీ. వాహ్యావాహకసంఘము ల్వసులఁ ద్రోలు
కొనుచు భాండిరకం బను గొప్పవటము
గలియఁగా నేఁగి యచట నేర్పఱచుకొనిన
ంతి నా టాడి రెల్ల సంప్రీతి గదుర.

మ. బలుపక్షంబు జయించెఁగాన విధులం బాటించి కృష్ణార్భకుం
డల శ్రీదాముని భద్రుఁడా వృషభు నన్యాయప్రలంబుండు దా
బలరామున్ వహియించి మోయుటకు శుంభద్వేగులై వచ్చి ధీ
రులుగా నిల్చిరి వారు వారిపయి నారోహించి రుత్సాహులై.

క. శ్రీదాముని మోసెడు దా
మోదరుతో వాడు లాడి మున్మొంగనేఁ
బోదు నని బలునిమోసెడు
జోదు ప్రలంబాసురుండు చొక్కము కాఁగన్.

శా. కానీ చూత మటంచు నొక్కరొకరే కాలూని మున్మొందు నే
నే నేనే సరిహద్దుఁ జేరుదు నటం చెంతే విలోకించుచున్
పై నున్నట్టిసుమారువీరులనుడు ల్పాటించి వెన్వెంటనే
జా నొందం బఱువెత్తఁ జొచ్చిరి మరుత్సామ్యంబుగా నంతటన్

ఉ. లావరి యైనదుష్టుఁడు ప్రలంబుఁడు రాముని దోర్యుగంబునన్
రీవిగఁ దాల్చి పెకెగసి వేగవిధంబున నాకసంబునం
బోవఁదొడంగె బాలకులు బొమ్మలకై వడి నింగిఁ జూచుచుం
జేవఁ దొలంగి యేడ్పెదరు శ్రీపతి వారల నూరడించుచున్.

ఉ. వాఁడు ప్రలంబుఁ డన్దనుజవర్యుఁడు; మూఁబలరాము నన్నుఁ దు
న్మాటఁ దలంచియే యిటుల మాయఁ గుమారకరూపధారియై
యాడుకొనంగఁ జేరె మము నందఱ నేఁటికి వీలు చిక్కె నీ
కీడొనరింప నెంచి దివికిం గొనిపోయెను భద్రు నట్టులన్.

మ. బలభద్రుం డసమానబాహుబలసంపన్నుండు; దైతేయవం
శలవిత్రుండు నిశాచరాధమునిపీచం బార్చి వెన్వెంటనే
కలియ న్వచ్చెద మి మ్మటంచు హరి పల్కన్ బాలు రొక్కింత ని
శ్చలతం గాంచి విహంగవీథిఁ గని రాశాజ్యోతు లల్లాడఁగన్.

క. చని చని ప్రలంబదనుజుఁడు
ఘనసత్త్వుఁడు రాము మోయఁగాలేమిని, బ
లిక్కనుకం బూర్వపురూపము
గొని పాఱఁదొడంగె నింగి గొబ్బున, నంతన్.

గీ. ఉల్కలవిధాన వెలుఁగుచు నున్న కనులు
గనుబొమల నంటుకోర లంజనగంబు
కరణి మైచాయ, గిరిమస్తకంబు గలిగి
వికృతదానవరూపుఁ డై వెలసె నతఁడు.

ఉ. చనెడు ప్రలంబదానవుండు, శౌరిశిరంబున నున్న దివ్యకాం
చనమయ మౌ కిరీటరుచి, స్వర్ణవిభూషణకాంతు లెల్లఁ జై
కొనునెడ గ్రొమ్మెఱుంగుఁ దళుకు ల్చెలువారుసుధాంశుబింబముఁ
గని వినువీథిఁ బాఱెడునొకానొకమేఘమువోలెఁ దోఁచెడిన్.

చ. కనుఁగొని మేను ఝల్లుమనఁగా బలభద్రుఁ డొకింతభీతుఁడై
మననము సేసి దానవునిమస్తకముం బదతాడనంబులం
గొనకొని ముష్టిఘాతములఁ గుమ్మిన నెత్తురు నోటఁ గ్రక్కె దు
ర్జనుఁ డిలఁ గూలిపోయెఁ గులిశప్రహతిం ధరఁ ద్రెళ్లుకొండ నాన్.

క. రాముఁడు దైత్యవిరాముఁడు
తామసు హరియించి మిత్రతతిఁ జేరుటకై
ప్రేమమున దఱియవచ్చిన
నామహితబలాఢ్యుఁ గని సమాదరత నటన్.

క. బాలకు లైలమి సెలంగన్
లాలించిరి బహువిధాల లాస్యము లొప్పన్
బూలను గుఱిసిరి దివ్యులు
కాళియమదహారి వానిఁ గౌఁగిట గ్రుచ్చెన్.

ఉ. అంతట వత్సపు ల్చెలగి యాడుచు నుండ డెడనంత గోవు లా
ప్రాంతములందు మేఁత గనరామిఁ జరించుచు బోయి పోయి, యే
క్రాంతలనో చొరంబడియె; గ్రాసము మేయుచునుండె నంత నా
ప్రాంతములందు దావశిఖి ప్రాఁగ గోగణ మార్చె బిట్టుగన్.

గీ. గోవు లఱచుటయును సాంద్రదావహ్ని
యడవిఁ గాల్చుటయును గాంచి యాల వెనుక
గొబ్బునం గేళిఁ జాలించి గోష్పదాంకి
తములఁగాంచుచు గోపులు దఱలి రపుడు.

ఉ. ఘోరదవాగ్ని యేర్చునెడ గోవులు తాళక చెంగుచెంగునన్
బారుచు దుర్గమం బయినబంధురకాననసీమఁ జేరె నా
భీరులు వానియునికిఁ గనిపింపమి విహ్వలచిత్తులై మనో
భార మనంత మై తిరిగి వచ్చిరి చెచ్చెరఁ దొంటి చోటికిన్.

గీ. కాలుచిచ్చంత కంతకుఁ జేరువయ్యెఁ
గాల్చుచో గోపు లోర్వక కంపితులయి
కృష్ణభగవానుమహిమ లెఱింగి యుంటఁ
గరము లెత్తి మ్రొక్కి నుతింపఁ గడఁగి రెల్ల.

మ. హరి! గోపాల! ముకుంద! కృష్ణ! జగదారాధ్యా! రమావల్లభా!
కరుణాసాగర! దీనబాంధవ! మముం గాపాడ నే తెమ్ము నీ
చరణాబ్జంబులు నమ్మినాము; చెలివై సామ్రాట్టువై మమ్ము నా
దరభావంబున బోచుచున్నవరబాంధవ్యంబుఁ బాటింపుమీ.

వ. అని వారు వేడుకొన్నంత

గీ. ఒక్కయుత్తుంగవృక్షము నెక్కి కృష్ణుఁ
డాలమందలజాడల నరసి వానిఁ
బేరుపేరులఁ బిలువంగఁ బెద్దఱంకె
లెనయ మందయు నుత్తర మిచ్చె నంత.

ఉ. గోపులఁ గాంచి భీతిలుట కూడదు కన్నులు మూయుఁ డింకనీ
దాపము లాఱు మి మ్మడఁచుదానవశిఖ ల్వడిఁదీఱు నన్న యా
జ్ఞాపరిపాలనం బొనర సల్పిరి వారలు దోయిలొగ్గి సం
తాపద దావవహ్నిఁ గొని త్రావె సుధారసమట్లు కృష్ణుఁడున్.

గీ. అంత సూర్యాస్తమయ
మైన నఖిలగోపకులును బలరామకృష్ణులు గోగణములఁ
ద్రోలుకొని వేణువుల నూఁది ఘోరముగను
పల్లెఁ జేరిరి ముచ్చట లుల్లసిల్ల.

సీ. ఏమన్మథాకారుఁ గామించి చంద్రవ
కోరతాల్యంబున గోపికలును
నేసుకుమారు లాలింప గోగోవత్స
లాలనంబున యశోదాలతాంగి
యేభానుమంతునకై భగవద్భాగ
వతనిరీక్షులను గోపాలవరులు
నేశ్యామసుందరు నీక్షింప గురుశిష్య
వాత్సల్యవిధులచే వత్సపులును

తే. సమయమును వేచియుండి రా సాధుమూర్తి
సర్వమానవహృదయసంచారి యతఁడు
కృష్ణమూర్తి విచ్చేసినఁ దృప్తిగదుర
నంద ఆనందపరవశు లైరి వారు.

సీ. కమనీయబర్హిపింఛము శిరోభూషణ
ప్రాయ మై కనువిందుఁ జేయుచుండ
గర్ణికారసుమాళి కర్ణయుగ్మమునందు
హాయలుగా ముద్దుల నొలుకుచుండ
వైజయంతీదివ్యవనమాల యురమున
గునిసియాడుచు వింత గొలుపుచుండ
వరపీతకౌశేయవసనము ల్మొలనూలు
చిరుగజ్జె లంచెలుఁ జెలఁగుచుండ

తే. నధరపీయూషజముం శిరోభూషణఁ జింది మధురమురళి
మ్రోయుచు న్గోపబాలుర ముదముగనఁ.
బాగడఁగాఁ బాడవిశ్వాసములను శోభఁ
జెంమబృందావనిం జేర నందసుతుఁడు.

చ. కనుఁగొని గోపభామినులు కన్నులపండువు గాఁగ, లోకమో
హనసుకుమారసుందర ఘనాంచిత చారు తనూవిలాసమున్
మననముఁ జేసి నిక్క మగుమక్కువ యుక్కున నై యెలర్పఁగాఁ
బ్రణయరసానుభూతి సుఖపర్యవసానవిలోలచిత్త లై

మ. మురళీనాదము కర్ణరంధ్రములలో ముగ్ధానురాగామృత
స్ఫీతానందరసమ్ము గ్రుమ్మ్మనెడ సమ్మోదమ్ము చెన్నారుచున్
దరుణీరత్నము లెల్ల శ్రీహరిపదధ్యానంబున న్మగ్న లై
యరవిందాయతచారులోచనయుగం బర్పించి రుప్పొంగుచున్.

ఉ. వేణువు చేసికొన్న ఫలవిస్తృతపుణ్యవిశేష మెట్టిదో
కాని? యనారతంబును ముఖస్థలమందున హాయిహాయిగా
నానవమోహనాంగు మధురాధరసారము గ్రోలుచుండెడిన్
గానరసమ్ముఁ జిందుచు జగన్నుతకీర్తి వహించు నద్దిరా!

ఉ. ఆవనమాల వైభవమహత్త్వము నూవె యనన్యదుర్లభ
ప్రావృతదిగ్ధశాంతరుచిర స్ఫురితోదయశో విశాల వా
రా!వనజాయతాక్షుని యురస్స్థలపీఠము నెక్కి యాడుచున్
దావులు గుపిగుప్పి లలిత మ్మగు మండన మై రహించెడిన్.

ఉ. ఏమితపం బొనర్చెనదో యేమొ మయూరి తదీయపింఛముల్
శ్రీమహిళామనోహరుఁడు శీర్షమునం ధరియించుచుండు ని
ష్కామతపస్వివిధము కావలె నట్టుల గానినాడు వే
ణీమణి యై రహింపఁగలనిస్తులభాగ్యము చెందఁగల్గు నే?

ఉ. ఈతృణము ల్లతాతరువు లీయమునానది బృందభూమి గో
వ్రాతము సైకతస్థలులు వత్సపబృందము నోచుకొన్నవి
ఖ్యాతఘనవ్రతాంచితమహత్త్వము లెట్టివొ కాని లోక వి
విఖ్యాతు ననంతు దివ్యపదకంజములం భజియింప నేర్చెడిన్.

శా. ఏపుణ్యంబునఁ జేసి పొందగలమో! యీస్వామితో స్నేహస
ల్లాపంబుల్ పచరించుచున్ మన వయోలావణ్యముల్ ధన్యతం
బ్రాపింపంగలభాగ్య మోసుదతులారా! తెల్పు నెవ్వారు లే
రా! పెద్దల్ వ్రతదీక్షలర్హ్యములు లేవా! కోమలీసాధ్యముల్.

—* గోపికా వస్త్రాపహరణము *—

వ. అని విచారించి గోపబాలికలు హరిం బ్రాణవిభుంగాఁ గోరి సర్వమ గళనర్పించువారై స్నానార్థంబు యమునకుం బయనించుట లెఱింగి సర్వజ్ఞుండైన మదన జనకుండు వినోదంబు సంకల్పించి యదృశ్యుండై వారల ననుగమించుచుండె నప్పు డక్కన్నియలు నందనందన చరణారవింద పరిభ్రమమాణ మానసేందిందిర లయి యన్యోన్యంబున.

ఉ. ఏమన నేర్తు నే? సకియ! యింత మఱల్పుఁగఁ జూచుచున్నఁ గం
టే! మన సిద్ధి యప్పుభ్రమియించురు నందకుమారుఁ గోరి యీ
కామితమెట్లు గల్గె? ననఁగా మఱి యుత్తరమొండు లేదు పో
భూమి నతండు నాకొఱకె పుట్టె నటంచొకనిశ్చయింబగున్.

క. కను విచ్చిన మూసిన వె
న్నుని రూపంబొకటె మన్మనోగోచరమా
వనితా! ప్రణయముహిమ మే
మనవచ్చున్ బాహ్యలోకమట మిథ్యసుమా!

ఉ. భామిని యేమి చెప్పుదును వారిజనేత్రునిఁ గోరుటాది నా
మైమఱ పొర రేఁబవలు మాధవ! మాధవ! యన్నమాటయే
పో! మఱుమాట యాప్తజనముల్ సకియల్ పెరవారుఁ బిల్చి యే
మేమని రేనియుం బలుక నిం కెవియున్ ననుఁ గానియట్లుగన్.

శా. ఈ చిత్రమును వింటివే! చెలియ! శ్రీకృష్ణార్పిత స్వాంతనై
యేచందమ్మున నిద్రరాక తుద కెట్లోఁ గన్నుమూయంగ రా
కాచంద్రాననుఁ డామనోహరుఁడు నాకై దండ నాసించి తా
నేచేరెన్ దమిఁబట్టి కన్దెఱచినా నేఁడీ యెటుల్ వోయెనో.

ఉ. ఆనిమిసమ్ములోఁ గలిగినట్టి సుఖానుభవమ్ము నెన్నఁడుం
గాని యెఱుంగనే నుడులఁగాని మఱెట్టులఁగాని తెల్పఁగా

సౌన! యఖండ మద్వయము నాపరితోష మొకండె చాలుఁజూ
మ్మోనలినాయతాక్షి! యమృతోపమమై బ్రతికింపఁగా ననున్.

సీ. చెలియ కృష్ణుఁడటన్నపలు కెంతమధురమో
వినఁగోరు నదియ నా వీను లెపుడు
కలికి యవ్వాని చక్కఁదనమ్మెట్టిదో
కనఁగోరు నదియ నాకన్ను లెపుడు
పూఁబోఁడి వానికెమ్మోవి నేమున్నదో
రంజిల్లుచుండ నా రసన యపుడు
మగువ యాతనిసౌకుమార్య మ్మదెట్టిదో
యాసించు నదియ నాయంగకములు

తే. గీ. రమణి వేయేల నాశరీరమ్ములోని
ప్రత్యణువు వానికోసమై పరితపించు
నాసొగసుకాని సాహచర్యమ్ము లేక
బ్రతుకలేనమ్మ! కొమ్మ! నేఁబ్రతుకలేను.

తే. వాఁడునో! వాఁడదో! పల్లవంబు సకియ!
చెలువుకెమ్మోవి యూర్పుగాడ్పులకె వాడు
మాయునో! లేదొ! యద్దంబు మంజువాణి
వెన్నునికపోల మిట్టున్న వన్నె మాయు.

ఉ. అంజలిఁబట్టనెంతుసకియా! యడుగడ్డున నందపుత్త్రుఁ డొం
దుం జనుచున్న నొచ్చుకొనునోయొట నేతృణ మైనఁదాకి యం
చుం జివురాకుకన్న సొగసుందనముల్ కల వాని యంఘ్రులం
చుం జలియించుఁ జిత్త మొకచొప్పున నిల్వదు పట్టఁజూచినన్.

సీ. నాలోనఁ గోటివీణలు మ్రోఁగునే సఖి!
ప్రియుని పల్కు-ంత విన్పించుచున్న
నామేను నాది కాదే మానినీమణీ!
నందనందనుఁడు కన్పట్టుచున్న

నా మానసమ్ము మానసముపైఁ దేలునే
యతఁడు నన్నొకకంట నరయుచున్న
నాకింక లోక మున్నదె స్మరింపకు చెలీ!
ప్రియుఁడు నన్నె పలకరించుచున్న

తే. తేలిపోదునె దివ్యలోకాలలోన
కాంతు శ్రీపాదములఁ గొల్వఁగలిగినేని
పడఁతి నాథుఁడై నన్నుఁ జేపట్టె నేని
యెల్ల లోకమ్ము నేనె పాలించుదాన!

వ. ఇట్లు మదనవేదనాదోదూయమానమానసలై విస్రంభాలాపంబుల నమ్మరాళగమనలు కాళిందిం గదిసి రప్పుడు.

శా. బాలల్ పుట్టము లూడ్చి తీరముపయిన్ భద్రంబుగాఁ బెట్టి కే
లీలోల్యంబున నేటఁ జొచ్చి మనసుల్ దీటంగ నిచ్ఛాగతిన్
వాలాయమ్ముఁ బరస్పరమ్ము వితతాంభశ్శీకరశ్రేణిచే
నోలో! యోల! యటంచు మించునటులత్యుత్సేకతన్ నొంచుచున్.

ఉ. నెమ్మొగ మంటి మూగికొను నీలశిరోజము లంబుజమ్ముపైఁ
గ్రమ్మెడు బంభరంబుల తెఱంగునఁ దోఁప మనోభవుండు నూ
త్నమ్ముగఁ బూరుపాళి యెడఁదల్ నొగిలింపఁగ దూసినట్టి శ
స్త్రమ్ములనంగ భాసిలి రుదాత్తగతిన్ జలకేళిఁ దేలుచోన్.

తే. నీలవర్ణాంచితాంబు సన్నిహితగోప
కామినీ ముఖ పద్మముల్ గ్రాలె నపుడు
గగనమున నొక్కయపుడ వింతగ శతాధి
కమ్ములై తోఁచు చంద్ర బింబమ్ము లనఁగ.

మ. జలకేళీరతలైన యా చెలువలా చందమ్మునన్ మించు వాం
ఛలఁ దన్నుం దలపోయుచున్ మధురదృశ్యంబున్ ఘటింపంగ నా
జలజాతాక్షుఁడు వారిజేక్షణల వస్త్రంబుల్ వడిం బట్టి న
వ్వులు చిందించుచుఁ దీరభూరుహవరంబుఁ జేరి మేలమ్ముగన్.

మ. భళిరే! చానలు? మేలు! మేలు! యమునాభంగిర్మలం జూడ నం
చలటుల్ మింతురుగాక యీపావన మహోత్సాహంబు లిట్లొప్పునే

చెలువల్ గలరె తాన మాడరె వయశ్శ్రీ నింత దర్పించి న
గ్నలుగా నేఱులఁ దేలియాడు టెవ్వరైనం గంటిమే? వింటిమే?

చ. అనిపరిహాసమాడు నెడ నంబుజనేత్రలు తద్రవంబు వ
చ్చిన దెసఁ జూచి కన్గొనిరి శ్రీరమణీ హృదయాధినాథు బా
లుని నవమన్మథాకృతు విలోల విశాల విలోచనాబ్జు నా
త్మనిలయసుప్రతిష్ఠితు సమస్త సతీజనలోభనీయునిన్.

చ. కని వెఱఁగంది యొద్ది పలుకన్ దలఁపన్ జతనంబు సేయఁ జా
లనియటు గొంతకాల మవలన్ బురుషుండతఁ డంచు దాము నం
గన లరుచున్ మనస్సున కొకానొక యూహ స్ఫురించె దాని వె
న్కను మఱితోఁచె నాత్మగత నగ్నత పుట్టెకు సిగ్గుగొందుతన్.

వ. అంతటఁ గృష్ణదేవుఁ డిట్లనియె.

చ. వినుఁడు జగాన స్త్రీపురుషభేదము లున్నవి రెంటిచేత నే
మనసులు మార్పుఁజెందుటలు మర్మము గప్పెడు ముప్పు వచ్చుటల్
వనితలు వేవురైనను వివస్త్రలుగాఁ జరియింత్రు గాని యొ
క్కని మగవానిఁ గన్గొనినఁ గంతుల మింతురు రంతు లాడుచున్.

చ. ఇది సహజంబు లోకముల నిట్టి ద్వంద్వము లెవ్వి నాకు నొ
ప్పిదముత్తె కావు స్త్రీపురుషభేదము లెంచను భక్తియుక్తులై
హృదయసమర్పణక్రియల నెవ్వరు సేయఁగలారొ వారి నే
నెదకుచు వచ్చి చేరెదను వేడుక దీరెద నేరి కోరుచున్.

చ. అటులనె మిమ్ముఁ గోరి నడయాడుచు వచ్చితిఁ గూడియాడ నె
చ్చటఁ గనిపింపరైతి రిటు సాగితి నిచ్చట మిమ్ముఁ గంటి న
ప్పటికి జలావగాహనవిభావనకార్యనిమగ్నలై మహో
త్కటసరసాట్టహాసములఁ దాండవమాడు చుంటి రెల్లరున్.

చ. దెసమొల లయ్యు నీరములఁ దేలుచు సోలుచు నీదులాడుచున్
విసవిస నీరుఁ జల్లుకొని వేడుక లందుటె కాని దవ్వుఁ న్
మసలుచు నగ్నదృశ్యము లమాంతముగాఁ గని నవ్వుచున్న నా
దెస నొకరైనఁ జూచి గుఱితింపరు కాంచరు వ్రీడపోడిమిన్.

ఉ. అప్పుడు లేనిలజ్జ యిపుడా పయికొన్నది యంగభంగమై
యెప్పుడొ నాకు లజ్జయిటి రిండటు కా దననేల? యిప్పుడో
కప్పురగంధులార! వెటకారము దూరము పారద్రోలి నా
చొప్పు గ్రహించి మెప్పుగొనుడోక దలంపుడు చీకు దీరెడిన్.

ఉ. తప్పడునాటకంబులకుఁ దాళము వేసెడువాఁడఁ గాను నే
నెప్పుడుఁ జెప్పఁ గాని పను లెవ్వియుఁ జెప్పిన ధర్మమార్గముల్
తప్పక చెల్లి తీరనగు దైవనియోగములం గలంపలే
రొప్పులకుప్పలార! యిఁక నూరటఁ జెందియు దారి నొందుఁడీ!

శా. ఇంతే కాదు రహస్య మింకొకటి విన్పింతుం బ్రజానీక మే
కాంతస్థానములందు గోప్యవిషయాకల్పంబు సాధించి వి
శ్రాంతిం గాంతు రెచారుఁ జూడ రని నిశ్శంకంబు బింకంబుగా
నంతా రామయప్రపంచ మను వాక్యార్థంబు నూహింపకే.

గీ. కర్మచక్షువులను గప్పఁ గలిగినట్టి
గంతలో బొంతలో యెవో కలవు కాని
జ్ఞానలోచనములు మాయుసాధనములు
లేవు పదునాల్గు భువనాల లేవు లేవు

ఉ. నాకను లెంపుచేతనో యనారత మోలిన పాలిగాపులై
లోకము లేకదృష్టిని విలోకనఁ జేయుచునుండు దానికిం
గాక రహస్యసంగతముగాఁ జనువిక్రియ లేవి లేవు ప్ర
త్యేకత లెవ్వి సాఁగ విఁక నేల వృథా విపరీతవాదముల్.

చ. అనుగతమోహాభీతిని దృగంచలచంచల లుజ్జ్వలింపఁగా
గనెదరు లోకవృత్తములఁ గావు విభిన్నవిరాగభావముల్
పనుపడె మీకు వాని నెడఁబాసి విశుద్ధనిబద్ధ దృష్టితో
ననుఁ గనుఁ డొక్కసారి యమనస్కవిధంబు సుబోధకంబగున్.

ఉ. నానుడులందు నమ్మకము న్యాయము ధర్మము లున్నవన్న స
న్మానము మీకుఁ గల్గునెడ నాతిచిరమ్ముగ విజ్ఞతత్త్వముల్
పూనుఁడు మర్మకర్మములఁ బోవును తీరును శోకతాపముల్
మానినులార మీ కొదవు మానము న్యూనత లేను బూనెదన్.

శా. ఈవాక్యంబుల నెంతసొమ్మసిలిరో యేమో ద్రవీభూతలై
యావామాక్షులు చేతు లెత్తికొని కృష్ణా! దేవదేవోత్తమా!
నీవే సర్వజగన్నియామకు డవున్ నీ కంతయున్ స్పష్టమే
భావాతీతుఁడ వాదిమూర్తి వని సంభావించుచుం గోపికల్.

చ. నిను గుఱితింప మానవశమ నిదగులీలల నెన్న శక్యమా?
వనములఁ బెద్దకాలము తపం బొనరించిన పుణ్యమూర్తులున్
వనజభవాది దేవతలు వాసవముఖ్యులు దేవదేవులుం
గనుగొనలేకయున్న నిఁకఁ గాంతల మెంతటివార మౌదుమో?

మ. అని కొండాడుచు నగ్నదేహములతో నర్చించి చర్చింపఁగాఁ
బని యేమున్నది? నీయపేక్ష యటులై ప్రాల్మాలుచో మేము కా
దననేలా? సరె యేది యెట్లయిన మా కానందమే సాఁగనీ
పనిపాట ల్విడనాడి చచ్చితిమి నీ పాలైతి మిప్పట్టునన్.

శా. మానప్రాణము లప్పగించితిమి సమ్మానించి గోపాలకృ
ష్ణా! నీవారము నేటినుండియును ప్రాణా లుండునందాఁక ని
న్నే నేనుంబున నమ్మి కొల్చెదము కానీ సాఁగనీ యోడ మ
మ్మేపటం బడఁద్రోచినన్ మనిచిన న్నీవే రమానాయకా!

ఉ. చేతులఁ బైకి నెత్తి వికసించిన హృత్సరసీరుహంబులన్
బూఁతలు శౌరిపాదములయందు సమర్పణఁ జేసి లోలవి
ఖ్యాతదృగంచలాంచితవిహారవిలాసము రోజ సేయుచున్
జోతలుఁ జేసి శ్రీపతినిఁ జుట్టిరి, చెట్టున నుండ గోపికల్.

శా. ఆసందర్శనకేళిఁ జూడ, దివిషం దాబాలగోపాల మెం
తో సంరంభమున న్విమానములపై నొప్పారుచుం దేవతల్
బూసోన ల్గురియించుచుంద్రుదు; పడిగాపు ల్పడ్డచందాన, నా
వాసమ్ము ల్విడిపోనరెంతకును, నిర్వ్యాజానుమోదమ్మునన్.

సీ. మరకతశయ్యపై హరినీలమణికోలె
నాకుజొంపములతో హరిసింప;
నీలమేఘాలపై వ్రాలునింద్రధనుస్సు
వలె శౌరికడల వల్వాలు రహింపఁ

దీవెలు సాచి జ్యోత్స్నలనల్లులల్లు బొమ
        చెలిమి మెయిం జేతు లెత్తి నిలువఁ
బాలవెల్లిని దూఁగుపూలమాలికలల్లు
        కొమ్మల వ్రేలాడుకోక లొప్ప

తే. బాలగోపాలకృష్ణలీలాలలామ
జాల మన నొప్పు గోపికాస్త్రీలతోడ
నోలలాడుచు నానాఁడు కేళిఁ జేసె
సిగ్గుసింగారములుఁ బాపి చేరఁదీసె.

శా. లీలామానుషవిగ్రహుం డగుటచే లీలాప్రపంచంబునం
గేళిం దేలుచుఁ దేల్చి, భక్తతతితోఁ గ్రీడించు సోల్లాసియై
లీలానాటకసూత్రధారి యయి, గోపాలుం దీనులం బ్రోవనై
జాలిం బొందును; రోగికేకద చికిత్సాకృత్య మర్థ్యంబగుఁ

ఉ. ముక్తుఁడు భక్తియుక్తుఁ డయి, మూలముఁ గంపల ధర్మమర్మముల్
రక్తిగ నెంచుఁ గాన, యనురాగవరాగములందు నెన్నఁడా
సక్తుఁడు కాడు; దైవికవిచారము భారము లెప్పు యుండ; వి
ద్రిక్తుఁడు కాడు, స్వార్థము స్మరింపడు, పెంపఁడు కర్మశేషముల్.

మ. మణి చేఁ జిక్కినవాఁడు, లోష్టముల సమ్మానించునా ? రమ్యకాం
చనదివ్యాంబరధారి గోచులను దాచం జూచునా ? స్వర్ణదీ
వనసుస్నాతుఁడు దుష్టసేచనవిధు ల్పాటించునా ? యున్నతా
సనసంప్రాప్తుఁ డధోవిధానమున కాసం జెందునా ! యెన్నఁడుఁ

గీ. వాసనాధిక్య మైనదుర్వాసువితతి
నగ్నితప్తము గావించినంతఁ గాని
కంపు మొదలంటఁ దీరదు గానఁ జెలుల
తృష్ణఁ బోకార్ప నగ్నిపరీక్ష యయ్యె;

వ. ఇట్లు పరీక్షించి సంతృప్తుండై హరి చెలువలకు వలువ లొసంగునప్పుడు

సీ. మునివ్రేళ్ళపై నానుకొని చిక్కఁ జేయెత్తి
తనుచీర గైకొనఁ దలఁచువారు
పాటుదప్పినఁ దూలపడి లేచి లంఘించి
పట్టుకొనఁ బ్రయత్నపడెడువార
లందె, యందని చీరయంచును గొనవ్రేళ్ళ
సరికించుకొని లాగ నెంచువారు
పార్శ్వసంగతలైనవారిపైఁ గేలూది
యెగసి కోకను బట్ట నెంచువారు

తే. పొడుగువారిచేసాయముఁ బొంది యెట్లొ
పుట్టముం గొనఁ దలపెట్టు పొట్టివారు
నయ్యో సురపొన్నచెట్టు నయ్యతివ లెల్ల
చుట్టి ముట్టాడుచున్నారు పుట్టములకు.

సీ. ఆడ నాది, నా దదే యని యొక్కచీరకై
యతివ లిర్వురు వాదు లాడుకొనుచు;
నాదైన, నీదైన నేది చిక్కదుకదా
యీనాఁటిమనగతి యింతె యనుచు;
అల్లదే కృష్ణయ్య యన్నికోకలఁ జేతఁ
బట్టెను జే జిక్కఁ బెట్టు లనుచు;
నాటలాడించి మిథ్యానాటకము సొంపు
గాంచుచున్నాఁ డయో కాని దనుచు;

తే. వేడికన్నీరు కొనగోట విసరువారు,
నులికిపడుచును నెల్లదిక్కు లునరయుచు
నుస్సురనుచును నిట్టూర్పు లూర్చువారు;
నైరి గోపిక లపుడు లజ్జార్త లగుచు.

సీ. అందనేయందకుండెనా కొస, లది
గమనించి పైకెఁ బుట్టములు లాగు;
నిష్ఫలశ్రమఁ జెంది యత్నింపరా కాంతలు
తలపైనఁ బడఁగ వల్వలను దిగుచుఁ

బలుకరా భామలు, పకపక నవ్వుచు,
వలదె చీర లటంచుఁ బలుకరించు
బైసిమాలినదిగంబరులె పో పొం డని
చప్పట్లు చఱచి హాస్యములు నలుకు;

తే. మీఁకె కాఁబట్టునన్నచో మాక యనుచు
మూఁటిపిఱుపు రసాభాసముల వచించు
కొంటెగోపాలుఁ డవ్వేళఁ గోడిగముల
గురిసె యిబ్బంగి నలయించె గోపికలను.

క. జలజాతాయతనేత్రా!
లలితోత్పలనీలగాత్ర! లాలితమిత్రా!
కలుషాటవీలవిత్రా!
విలసితకమలాకళత్ర! విశ్వపవిత్రా!

క. శ్రీవత్సలాంఛనుండును
ప్రాకృతపీతాంబరుండు, ప్రవిమలకీర్తి
శ్రీవిస్తరుండు, లక్ష్మీ
సేవాలాలసుఁడు, దివ్యసేవ్యుఁ డటంచున్.

క పరిపరివిధముల శ్రీహరి
వరనామోచ్చారణానుభావము లొప్పం
బరఁగిరిగోపిక లెల్లరు
హరివేణువుఁ జేతబట్టె; హర్షముతోడన్

చ. అణువులకోలె నీయుదరమందుఁ జతుర్దశలోకముల్ సదా
యణఁగు; విరాట్స్వరూపుఁడవు నై నినుఁ గోరి భజింప నేర్చినం
తనె, మహనీయమూర్తులకు దర్శనమిత్తువు రాగసంయుతుల్
కనుఁగొనలేరు నీమహిమ; కారణకారణ! లోకమోహనా!

సీ. రాజితకోటీరరమ్యమణిప్రభా
లసితసమున్నమహాఫాలమ్మువాఁడు,
సన్మణికుండలచ్ఛవివిలాసాకీర్ణ
రమణీయవరకపోలములవాఁడు;

మణితులసీవనమాలావిలోలమై
      డంబైనకంబుకంఠంబువాఁడు;
శ్రీవత్సకౌస్తుభశ్రీరమాశోభిత
      సహజవిశాలవక్షమ్మువాఁడు;

తే. భర్మకేయూరమండనప్రజ్వలితరు
చిరచతుర్భుజుఁడు; వరమంజీరచరణుఁ
డంబుజాకారుఁ డొప్పె నృత్యాగ్రమందు
వేణుదండము కెంగేల వెలయుచుండ.

క. ఆజానుచతుర్బాహుని
శ్రీజానీచిత్తచోరు, శ్రితమందారున్
రాజీవదివ్యలోచను
నోజం బూజించి రప్పు డువిదలు ప్రీతిన్.

సీ. రతిరాజసుందరా! శ్రితజనమందార
      వరకంబుకంధరా! శరణు! శరణు!
శ్రీరమాహృచ్చోర! స్నిగ్ధనీలశరీర!
      దీనజనోద్ధార! తేనమోస్తు!
అఖిలలోకాధార! యంబుధిగంభీర!
      వరకాంచనాంబరా! వందనంబు;
లోకశుభంకరా! లోలముక్తాహార!
      నవమన్మథాకార! నతులు; నీకు

తే. విశ్వసంచార మేరుగంభీర! ధీర!
యఘవిదూర! గోపాలలీలావతార!
యఖిలదానవలోకసంహార! శూర!
మౌనిమానససంచార! తే నమోస్తు.

వ. అని గోపికలు కీర్తించిరంత

ఉ. జారుఁడు కాఁడు వీఁడు, సువిచారుఁడు; ధీరుఁడు; లోకమోహనా
కారుఁడు; మేరుధీరుఁడు, వికారవిదూరుఁడు, దీనభక్తపుం

దారుఁడు; శ్రీరమాహృదయసుధామపిహారుఁడు; మౌనిచిత్తసం
చారుఁ డటంచు గోపికలు సన్నుతిఁ జేసిరి కృష్ణదేవునిన్

సీ. కనుసన్నఁ జేసి రంగారుసింగారముల్
చిలుకుచు దరిఁ జేరఁ బిలుచునొకతె
బంతు లాడింతురా! బాలకృష్ణా! యని
పిలిచి యొయ్యారము గులుకునొకతె
తలఁపులలోఁ దీపి పులక లెత్తఁ దోఁగి
యధరసుధారసం బాను నొకతె;
శృంగారరసము ద్రావింతు రారా యని
చిలిపిచూపుల ముద్దు లొలుకు నొకతె;

తే. హృదయ మిది నీది; నీసొమ్ము లేలనాకు
తీసికొని పొ మ్మనుచు మాటి ద్రిప్పు నొకతె
యిట్లు నానావిధాల మన్నించి మించి
వేడ్కఁ జెల్లించుచుండి రా వెలఁదు లెల్ల.

గీ. భక్తివైరాగ్యశృంగారభావనములు
ముప్పిరికొనంగ మెలఁతలు ముద్దుకృష్ణుఁ
బూజఁ జేసి విరాడ్రూపమును నుతించి
తలఁపులు ఫలింప వినతులు సలిపి రంత.

ఉ. నింగి విమానపంక్తిపయి, నిల్చి నిలింపులు ముద్దు ముద్దుగా
మంగళవాద్యముల్సలిపి మార్దళముఖ్యనినాదమేర్పడన్
బంగరుపూలవాన హరిపైఁ గురియించుచు వేడ్కఁ జేసి యు
ప్పొంగి, త్రివిష్టపస్థలికిఁ బోయిరి; శ్రీహరి చేరెనింటికిన్.

—* ఋషిపత్నులు శ్రీకృష్ణు నర్చించుట *—

వ. ఇట్లు గోపకన్యకల ననుగ్రహించి జగద్వల్లభుం డగు రమావల్లభుండు చెలికాండ్రం గలసి యమునాతీరంబున గోగణంబుఁ బరిరక్షించుచు నుండునంత క్షుత్పీడితు లై యలసిన బాలురు హరిం గాంచి

శా. అన్నా! నేఁ డిది యేమిచిత్రము! యవార్యంబైన క్షుద్బాధ మ
మ్ము నొప్పించెడిఁ దాళఁజాలము గృహమ్ముల్ సేరునందాఁక నే
తె న్నైనం బరికించి యిప్పటిమహార్తిం దీర్ప నూహింపుమీ
పున్నెంబౌ నిఁక నాలసించినఁ జనుంబో ప్రాణముల్ మింటికిన్.

తే. అనుచు దీను లై నెచ్చెలు లాడుమాట
లాలకించిన నందగోపాలకుండు
మందహాసరోచులు మోము నందగింపఁ
బలికె నిట్టుల గోపాలకులను గాంచి.

ఆ.వె. ఒక్క పాండవుఁడె వృకోదరుం డనుకొంటి
నతని కిపుడు తమ్ము లైతి లీర
లెంతొ తడవు గడచెనే? మీరు చల్దులు
గుడిచి; యింతయార్తిఁ బడుట కకట.

ఉ. ఐనను నేమి కావలయు నాఁకటిచిచ్చటు పెల్లు మీఱుచోఁ
బూని యెటో వెతం దొలఁచుపొంతకుఁ బోవలె నల్లదే మునుల్
మానుగ యజ్ఞదీక్ష నవలంబము సేసి వసించుచారు త
న్మానికులంబుఁ గోరికొనినన్ భుజియింపఁగ నిత్తు రన్నముల్.

క. సందేహమ్ము లుడిగి ముని
సందోహము నాశ్రయింపఁజనుఁడీ కొనుఁడీ
విందుల్ నాకన్నులకున్
విందుగ మఱి మఱలి రండు వేగమె పొండీ.

వ. అని మానిజనంబు ననుగ్రహింపఁగోరి వెన్నుం డానతిచ్చుటయు వ్రజబాలకులు ససంభ్రమంబుగా యజ్ఞవాటికకుం జని యచటి ఋషులకు సవినయంబుగా ని ట్లనిరి.

ఉ. వందన మయ్యలార వ్రజబాలుర మే మిట కింతదవ్వుగా
మందలఁ గాచుచుండుదుము మా కిపు డుగ్రముగా క్షుధార్తి ప్ర
ట్టుం దడ వైన మృత్యువు ఘటిల్లునటుల్ గనిపించు సానుకం
పం దగఁ బట్టెఁడన్న మిడి ప్రాణము లింతట నిల్పఁబెట్టరే.

తే. అనుడు మునివరు లాగార యర్భకులకు
సవన మియ్యది యంతహాస్యముగఁ దోఁచె
నే? మఖము ముగియకపూర్వ మెట్లు? మీకు
వచ్చు నన్నము పొం డింకఁ బలుకు లుడిగి.

వ. అనవుడు గోపాలబాలురు ద్విగుణీకృతవినయు లై వెండియు ని ట్లనిరి

శా. లీలామానుషవిగ్రహుండు హరి పాలించున్ మమున్ బాలగో
పాలుం డై నిఖిలార్ధవేకులకు తద్వైశిష్ట్యమున్ మీమదిం
బోలం జూడనెఱుంగరే యతఁడె మమ్ముం బంపె మీచెంత క
య్యా! లే దం చనఁబోక నిల్పఁజనరయ్యా పోవ నా ప్రాణముల్.

చ. అనవుడుఁ దాపసుల్ కుపితు లై వ్రజబాలురఁ గాంచి కేవల
మ్ముకు హరి మిమ్ముఁ బ్రోచుటకుఁ బూనికవహింపఁగ మమ్ముఁ బ్రోం ట్లని
యనువున వేడ నేల? భువనైకవిభుం డతఁ డేల బ్రోవనుం
డునో చని వేడుఁ డాతని మనుష్యుల నేమిటి కాశ్రయింపఁగన్.

తే. అనుటయు న్విని విగతాశు లగుచు బాలు
రెల్ల హరిఁ జేరఁబోయి మునీంద్రు లన్న
పలుకు లెల్లను వినిపింప మెలమెల నగ
వొలయ వారికిట్లనెఁ బురుషోత్తముండు.

చ. వలదు నిరాశ యింతటనె బాలకులార మఱొక్కమాఱు మీ
ర లటకు నేఁగి నేర్పు లమరన్ మునిపత్నులఁ గాంచి వెన్నుఁ డాఁ
కలిగొని యున్నవాఁ డనుఁడు కర్జ మ దంతియ దాసితోడ వా
రల చనుదెంచి మోద మలరన్ మన కిందున విందు సేయరే.

వ. అనిన నప్పలుకులం గాదనం జాలక గోపబాలురు మునిపత్నుల సందర్శించి

తే. జననులార! నీరజాతేక్షణుఁడు యశో
దాకుమారుఁ డిచట నాఁకటఁబడి
యంపినాఁడు మమ్ము నమచిత్తల మిమ్ముఁ
గాంచి యిట్లు తెల్పఁ గడఁగుఁ డనుచు.

క. అన విని మునికాంతలు ను
న్నునె యడిగెనె మాధవుఁడు పుణ్యం బేమో
చనుఁ డింకి మేను యటనుం
జనుదెంతుము స్వామిపూజ సలుపుటకొఱకున్.

తే. అనుచు గోపాలకుల నంపి యఖిలభోజ్య
వితతి పళ్లెములయందుఁ బెట్టి యల్ల
తాపసాంగన లఖిలసంతాపహరుని
జరగ తాపంబు మాన్పఁగాఁ జనుట లేసి

శా॥ చాలుం జాలును గొల్లవాఁ డొకఁడు పూజ్యస్థాన మం చెంచి యీ
లీలన్ దేవనివేద్యవస్తువుల నోలిం గొంచుఁ బోఁ జెల్లునే
యీతాల్యం బిది యెట్టులుం గలిగె మీ కింద్రుండుఁ జంద్రుడుంగాఁ
బోలం డోఁచెనె వాఁడు మీకు జతనమ్ముల్ మానుఁ డింకేనియున్.

వ. అని పురుషులు తమ్ము వారించుచున్నను దమయత్నంబు విడువక మునికాంతలు కృష్ణలగ్నమానసలై చని యప్పురాణపురుషు సందర్శించి వినయవినమితోత్తమాంగలై నిలిచినఁ గని యమ్మహానీయుండు వారల భక్తి మెచ్చి వారి తెచ్చిన యన్నంబులు మిత్రకోటియుం దాను నారగించి మునిసతులం జూచి మీరలు మాయెడం బ్రకటించిన బంధుభావంబునకు సంతసించితి మీకెల్ల శుభంబులు గలుగు నింక మీ గృహంబులకుం జనుఁ డనిన నన్నెలంత లతని విలోకించి

క. ఎక్కడిగృహ మింక నీ వెక
సక్కెము లాడెదనె మమ్ము జగదీశ్వర! మే
మిక్కడకుఁ దఱలినపుడ
మ్మక్క పతుల్ మమ్ము విడిచి రది యెఱుఁగవొకో!

తే. భవసముద్రంబునందు నూర్పు విడనేని
యదను చిక్కక తపియింతు మయ్య యింత
కాల మింకను నాజోలి యేల మాకు
స్వామి సంసారతరణసౌభాగ్య మిమ్ము.

వ. అని వేడుకొనువారలం గని నందనందనుండు

శా. రామారత్నములార! మీమనము లశ్రాంతంబు మోహంబునే
యామోదించుట నే నెఱుంగుదును మీ రగ్గ్వాల్ సుఁడీ దాని కే
నీమాడ్కిన్ ఘటియింతు మీపురుషు లీదృక్సంగతిన్ జ్ఞాను లై
ప్రేమింపంగలవారు మి మ్మవల నర్థిన్ దీర్తు మీ కోర్కియున్.

వ. అని సెల విచ్చి యంపిన నమ్మునిసతులు నిజనివాసంబుల కేగినం
గని తాపసులు వారలం గోపింపక తమ యవివేకంబునకు లజ్జించుచుఁ

ఉ. ఎవ్వఁడు యజ్ఞమూర్తియగు నెవ్వనియుచ్చనఁ జేసి మోదముల్
నివ్వటిలున్ జగత్త్రయికి నీరజనాభుఁ డతండె వచ్చినం
గవ్వకునైనఁ గైకొనము జ్ఞానులమే మని యెంతయేనియుం
గ్రొవ్వితి మిట్లు లంగనలకున్ సరిగాముగదా! మహర్షులై.

వ. అని పశ్చాత్తప్తులై రంత నట గోకులంబున;

—* శ్రీ గోవర్ధన పర్వతోద్ధరణము *—

గీ. ఇంద్రయాగ మొనర్చెదునిచ్ఛఁ జేసి
నందగోపాకు లెల్ల రానందమునను
యత్నము లొనర్చుచుండఁ గృష్ణార్భకుండు
గాంచి తనతండ్రిఁ జూచి ప్రశ్నించె నిట్లు.

ఉ. ఇంతటితీవ్రయత్నముల నేటి కొనర్చెదరయ్య? తీరికా
వంతయుఁ గానరాదు; క్రతువా, వ్రతమా? యిది యేమి? యేఫల
భ్రాంతి వహించి చేసెదరు? పాలకుఁ డెవ్వడు? కామితార్థము
ల్గాంతుర? సాంప్రదాయికముగా నొనరింతుర? తెల్పవే దయన్.

చ. అన విని నందగోపవిభుఁ డానుడు లన్నియుఁ జాపలంబుచే
ననెడు నటంచు భ్రాంతియుతుఁ డై మఱుమాట వచింపకున్నఁ గ
న్గొని, హరి కృష్ణుఁ డిట్లనియె; గోపకు లెల్లరు నేకదీక్షతోఁ
బనులొనరించుచుండ, నిఁక బాలుర మేము నెఱుంగరాదొకో?

గీ. శత్రుమిత్రత్వములు లేని సజ్జనుఁడవు
స్వపరభేదము లెంచని సాధుమూర్తి
వీవు; తండ్రీ! యుదాసీనుఁడేల యాదు
నెఱుఁగఁ జెప్పకపోదు వి దేమి యనుడు.

మ. ప్రతిసంవత్సర మింద్రయాగమనుపేరం జేయుచున్నార; మీ
క్రతు వా భీరకులస్థులెల్లరకుఁ బూర్వాచారవృత్తంబు; దై
వత మింద్రుండు; సకాల వర్షవసతిన్ వాంఛించి, మేఘాధిపుం
డతఁ డైయుంటను గొల్చుచుంటి మిదియే యావద్విశేషం బగున్.

గీ. అతఁడు కరుణాసముద్రుఁడై యనుపుచుండు
కతన సస్యానుకూలసకాలవర్ష
ములఁ గుఱిసి మేఘపంక్తి గోకులము నెల్లఁ
గడుసుభిక్షమొనర్చెడు కన్నతండ్రి.

గీ. నిగ్రహానుగ్రహసమగ్రనియతుఁ డౌచు
నెవఁడు ఘేఘోవకములచే నెల్లసస్య
ములను బండించు నాపంటవలన వాని
దొలుతఁ బూజింతు మిది మనకులమురీతి.

కం. అని నందుఁడు వచియించిన
విని చిఱున వ్వాననమున వెలయఁగఁ గృష్ణుం
డనె గోపాలకు లెల్లరు
వినఁగా గంభీరవాక్య విస్ఫురణమునన్.

సీ. కర్మముచేతనే గలిగెడు సుఖదుఃఖ
భయశుభానంద సంభావితములు
పూర్వకృతవిశేష పుణ్యపాపములచే
నుచ్చనీచస్థితు లొనరుచుండు
నెవ్వఁడేకర్మము నెట్లాచరించునో
తత్తత్ఫలంబులే తారసిల్లు
నాత్తఫలంబవశ్యానుభోక్తవ్యము
తప్పఁబోవదు తీర్పఁ దరము కాదు

తే. పూర్వసంచితఫలము లీ పుట్టువందు
నిప్పటివి భావిజన్మమం దెనఁగుచుండు
కర్మఫలదాత యీశుఁడు గాక యెవఁడు
కర్త యగు నీప్సితార్థము ల్గలుగఁజేయ.

గీ పూర్వ కర్మానుసారిణ మై బుద్ధి పుట్టు
బుద్ధిపరమాత్మచ్ఛాయ యై పొసఁగుఁ గాన
నందు నుత్పన్న మైన యూహాదికములు
మార్గదర్శకములు సూవె మనుజులకును.

ఉ. జీవులు పూర్వకర్మఫలశేషముచేతనె కర్మభూమియం
దీవిధిఁ బుట్టు వందుటలు నెవ్వని కెప్పటి కేప్రదేశమం
దేవిధమైనప్రాప్తి ఘటియింపఁగనున్నదొ యట్టివాని నా
తోవకు లాగి భోగ్యవసతు ల్విధియించును భాగధేయముల్.

మ. ఘనగోబ్రాహ్మణపర్వతప్రియముగాఁ గావించు యాగంబె స
జ్జనమాన్యం బగు గోపజాతులకు వాంఛాసిద్ధి యద్దాననే
యొనఁగూడున్ బ్రియమార నెల్లరును నుద్యోగించి యాయింద్రయా
గనిమిత్తంబుగఁ జేయువస్తువులతోఁ గావింపుఁ డాయజ్ఞమున్.

గీ. తనస్వకర్మంబునే దిద్దుకొనక యెప్పు
డసురపీడితుఁ డౌనింద్రుఁడా ప్రపంచ
కర్మసంచితములఁ బాపఁ గలుగువాఁడు
గ్రుడ్డివాఁ డెట్లు గ్రుడ్డికిఁ ద్రోవఁ జూపు?

గీ. జలదములు రజోగుణముచేఁ గలిగినయవి
దేశ మెల్లెడ వర్షించితీరవలయుఁ
దజ్జలంబులచేతనే దైవసృష్టి
నిలుచు నింద్రునిపని యేమి కలుగు నిందు?

ఉ. కాన మహేంద్రయాగమును గ్రమ్మరఁ జేసియు మీరలిందఱున్
గో నగ, భూసురప్రియము గొల్పు క్రతూత్తమ మాచరింపఁగాఁ
బూనుఁడు భుక్తిముక్తిదముఁ బుణ్యవివర్ధనకృత్య మౌటచే
నేనును సమ్మతింతు నని నిశ్చలుఁడై హరి కృష్ణుఁ డాడుచున్.

క. నాయాదేశవిధానము
న్యాయం బని తోఁచునెడల నయ్యోవిధులం
దీయద్రిరాజపూజం
జేయుఁడు సంకల్పసిద్ధిఁ జెందుఁడు మీరల్.

సీ. పాయసాపూప భోజన భాజనములు
భక్తితో సమర్పించుఁడీ బ్రాహ్మణులకు
ధేనువులనెల్లఁ గై సేసి తృణము లొసఁగి
పూజ గావించి తనుపుఁడీ పుణ్యులార!

క. గోనగధనపూజనమే
గోవులకును మనకుఁ గూడఁ గులవర్ధనమౌ
గావున నందఱు నిటకే
పోవుద మర్పించి సుఖముఁ బొందుద మన్నన్.

క. నందాదులు విని బ్రహ్మా
నందము దళుకొత్త బాలనాయకునాజ్ఞన్
బొం దగు నని తలఁ దాల్చిరి
యందఱు గిరిపూజ సేయు హర్షముతోడన్.

సీ. గో, విప్ర, కుధరపూజావిధానములకు
వలయుసామగ్రులు పదిలపరచి
యాబాలగోపాల మాభీరకులజులు
సుస్నాతులై పరిశుభ్రవసన
ములఁ గట్టి యుచితరీతుల నలంకరణము
లొనరించుకొని భక్తియుక్తులౌచు
శకటములం గట్టి సర్వసామగ్రుల
నందుంచి వివిధవాద్యములు మ్రోయ

తే. బ్రాహ్మణాశీస్సులను బొంది వారిఁగూడి
సంభ్రమమ్మునఁ బయనము ల్సల్పి సల్పి
యమలయమునానదీతీరమందు వెలయు
నట్టిగోవర్ధనాద్రికి నరిగి రెల్ల

ఆ.వె. బ్రహ్మవేత్తలైన బ్రాహ్మణోత్తము లెల్ల
రగ్నులందు హోమ మాచరింపఁ
జెలఁగి గొల్లవారు జేజేరవంబుల
నుచితపూజనంబు లొనరఁజేసి.

గీ. మందలను వెంటఁ దోలుచు మందగతుల
సాగి ప్రీతిని సర్వు లానందవశత లై
దనర గోవర్ధనగిరి ప్రదక్షిణంబుఁ
జేయుచుండిరి హరియాజ్ఞఁ జెంది వారు.

చ. తొలుత ధరామరోత్తములఁ దోఁపుభక్తిని బూజఁ జేసి ని
స్తులరుచిరాన్నభోజ్యవసతు ల్లలిగించి నమస్కరించి ని
ర్మలు లయి భూరిదానములు మన్నన నిచ్చి ప్రదక్షిణాదికం
బులు నెరవేర్చి దీవెనలఁ బొంది సుఖించిరి గొల్ల లెల్లరున్.

చ. అనయము గోగణంబుల సముంచితరీతి నలంకరించియున్
దృణములు లేఁతపచ్చికలు తీయనిభక్ష్యము లన్నరాశి యిం
పొనరఁగ నారగించుటను నుంచి సముక్తపరిక్రియాది పూ
జనవిధు లెల్ల శాస్త్రవిధిఁ జల్పిరి యాదవు లెల్ల రుబ్బుచున్

గీ. అంతఁ గల్పోక్తవిధిగ బ్రాహ్మణులవలనఁ
బర్వతమునకుఁ బుణ్యాహవాచనములుఁ
జేసి శాస్త్రీయకుంభముం బోసి వివిధ
విధులఁ బూజ లొనర్చి రాభీరకులులు.

ఉ. పిమ్మట బంధుమిత్రులును బ్రేమ దలిర్పఁగ బంతిదీర్పఁగాఁ
గమ్మనివిందుభోజనముఁ గాంచియు ముచ్చట దీర సర్వభూ
తమ్ములుఁ దృప్తిపొందునటు తద్రుచిరాన్న సుభక్ష్యశేషము
ల్సమ్మతి నంది వడ్డనలు సల్పిరి యాదవు లుల్లసిల్లుచున్.

సీ. నందాదిగోపాలబృందము శ్రీహరి
కీర్తన ల్పాడుచుఁ గేలు మోడ్చి
గోపికాయువతులు కూడి కృష్ణకుమారు
బాలచేష్టితములఁ బాడుకొనుచు
బాలబాలికలు సొంపార వేణునినాద
ములు సెలంగ వినోదకలితు లగుచు
బ్రాహ్మణోత్తములు సంభావితులై వేద
పారాయణమ్ములఁ బ్రముదితులుగ

తే. మందలను వెంటఁ దోలుచు మందగతుల
సర్వు లానందవివశులై సాగి ప్రీతి
దనర గోవర్ధనగిరిప్రదక్షిణంబుఁ
జేయుచుండిరి హరియాజ్ఞఁ జెంది వారు.

మ. హరి కృష్ణుండు గిరీంద్రరూపధరుఁడై యాసంభారాశ్యన్న మ
త్తఱి భక్షించియు నేనె పర్వతుఁడ భక్తత్రాణపారీణుఁడన్
బరమోత్సాహముతోడ గూడి నగగోబ్రాహ్మణ్య సంతృప్తి కె
ల్లరు గావించు క్రతూత్తమంబు కడునాహ్లాదంబు మాకయ్యెడిన్.

వ. అని వచించె నంత

క. కరచరణాద్యవయవములు
పొరసినగిరిరూపధరునిఁ మునిన్
హరిఁ గృష్ణుఁ గాంచి సర్వులుఁ
బరమానందమున మ్రొక్కి పలికిరి ప్రీతిన్.

క. పర్వతపురుషుఁడు లోచన
పర్వముగాఁ గానుపించెఁ బసులను మనలన్
సర్వత్ర కాఁచి ప్రోచెడు
నిర్వక్రమవిక్రముండు నియతుఁ డటంచున్.

ఉ. అందఱు సాగిలంబడి కృతాంజలులై మనసార మ్రొక్కి ప్ర
క్పందన దక్షిణాదు లిడి స్వామి త్వదీయుల మేము మమ్ము మా
మందల విప్రవర్యుల సమస్తజగంబుల సర్వదేవతా
బృందముఁ బ్రోచి రక్షణ వహింపుము పెంపుము పర్వతప్రభూ.

గీ. భూమి యంతయు సస్యసంపూర్ణ మయి స
కాలవర్షము లుఱియంగఁ గఱవుఁగాట
కములు లేక సుభిక్షమై కాల మొప్పు
నట్టు లాశీర్వదింపు మోయద్రిరాజ.

గీ. ఇంద్రయాగమునకు సేకరించినట్టి
వస్తుసామగ్రులను నిట్లు వ్యయ మొనర్చి

పర్వతక్రతువును జేసి గర్వపడెను
గొల్లలం గని సురపతి కుపితుఁ డౌచు.

శా. ఏటేటన్ బొనరించుయాగమును నేఁ డీకృష్ణుపోగండుఁ డు
ద్ఘాటించెన్ వ్రజవాసు లెల్లరు గడుం గర్వోన్నతిం బొంది నా
మాటే యెంచరు కాని పూని నిఁక నిమాయార్భకుం డెట్లు నా
యాటోపంబు సహించునో యనుచు నాకాధీశుఁ డుద్వేగి యై.

గీ. ప్రళయకాలమునందు బ్రపంచభాగ
మెల్ల నేకార్ణవ మొనర్చి యెసఁగుచుండు
నట్టి సంవర్తకగణమేఘాదికములఁ
బిలిచి యింద్రుఁడు కుపితుఁడై పలికె నిట్లు.

ఉ. కంటిరె! బాలకృష్ణుఁ డట కాని పను లాచరించుచుండె నా
తుంటరిమాట నమ్మి పెనుత్రోవలు పట్టిరి గొల్లవారు నా
వంటిబలాఢ్యుని త్రిదశవంద్యునిఁ బూజ్యుని నోహటించి యీ
కొంటెకులాలు ప్రాముకొనుకోరిక లేమియొ నేను జూచెదన్.

క. కృష్ణుఁడు మానవమాత్రుఁడు
జిష్ణుఁడను నేను నాకుఁ జేసెడు క్రతువా
కృష్ణ ప్రియముగఁ జేసిరి
వృష్ణికులోద్భవులు వారివీర్యముఁ గందున్.

శా. ఐనం జూచెద మీరు పోయి యిపుడే యాగోకులం బందు మీ
మీనైపుణ్యము లొప్పునట్టుల శిలామిశ్రంబుగా దంతి హ
స్తానితంబుగ వర్షధారలను భూమ్యాకాశము ల్మట్టుచం
దానన్ ముంచుఁడు బృందభూమి నని యుద్దామంబుగాఁ బల్కుచున్

శా. మాయాజ్ఞ ల్శిరసావహింపక పృథఙ్మార్గం బపేక్షింతురా
మీయౌన్నత్యము లాఁతిపోవునుజుఁడీ మీవెంటనే నేనునున్
నాయైరావత మెక్కి వత్తు నని యాజ్ఞ ల్వెట్టి ప్రోత్కర్షుఁడై
మాయాతీతుమహత్త్వముం గనక దౌర్మార్గ్యంబుగా నింద్రుఁ డుండె.

మ. తనయైరావత మెక్కి వజ్రమును జేతం బట్టి ధాత్రీధరం
బును ఖండించెడు నాఁటియుత్సములంబోఁ గోపంబుం బోద్వేగియై
ఘనసంవర్తక మేఘసంఘములు నుగ్రత్వంబునన్ వెంటనే
చని బృందావనభూమిపైఁ జదల నిస్తాంద్రంబుగాఁ గూడియున్.

మ. పగలే చీఁకటు లావరించె దిశలన్ బ్రహ్మాండభాండంబులం
బగులం గొట్టెడు మేఘగర్జితము లుత్పన్నంబులయ్యెం ధగ
ద్ధగితాక్రాంతనుకీచికాగణము ప్రత్యక్షంబుగా ధారుణీ
గగనంబు ల్ముడివెట్టు ధార లొలికెన్ గాలాతివేలంబుగన్.

క. మిడిమేలపువాన యిదె
క్కడిదో యిటు లూడిపడెడుఁ గాని మును పె
న్నఁడు విని కని యెఱుఁగ మటం
చడఁకుచు గోపాలురెల్ల రాత్రి మునుఁగుచున్.

చ. బెదరినగోగణంబులను బిట్టుగ నార్చుచుఁ బట్టితెచ్చుచున్
బనుగురుఁ జెట్టుగుట్టలకుఁ బాఱి వరాంగము లొప్ప దాఁచుచున్
జిదిమెడు మంచుగడ్డలకుఁ జిందఱవందఱ నంది కుందుచున్
హృదయవిదారకం బయిన నేడ్చిరి గోపకులెల్ల నార్తులై.

చ. కనుఁగొని కృష్ణదేవుఁ డిది కశ్మలుఁడైన మహేంద్రుకృత్యమౌ
నని మది నిర్ణయించుకొని యాతని పౌతర మార్చునట్టి చో
వ్వుచు వ్రజవాసులెల్ల సిగపూవులు వాడకయుండురీతిగా
మనుచుట నుత్తమం బయినమార్గముగాఁ దలపోసి యుగ్రుఁడై.

క: చని గోవర్ధనపర్వత
మును జేతులఁ బెఱికి లేపి మొగిఁ జత్రవిధం
బున నిల్పి గోపజాతిని
మనుపం దలపోసె శక్తిమంతుఁడు వేగన్.

ఉ. చూపుఁడువ్రేలితో నగముఁ జొక్కముగాఁ బయి కెత్తి నిల్పి యో
గోపకులార! చూడుఁ డిదిగో నగరాజము మిమ్ముఁ బ్రోచు హృ
త్తాపము లాఱి మందలును దారును నీగిరిక్రింద హాయిగాఁ
గాపుర ముండఁబోలు భయకారణ మేమియు లేదు మీ కిటన్.

ఉ. ఈ పసిపాప యేమి భరియించుట యేమి నగం బటంచు నుం
జాపలము న్వహింపకుఁడు సాగరపర్వత కాననాపగా
వ్యాపక మా చరాచరధ్రావరణం బది పైని వ్రాలినం
జూపుదు వ్రేలు వ్రాల దొకసుంతయు భీతిఁ దలంగి నిల్వుడీ!

కం. శ్రీవరుఁ డివ్విధిఁ బల్కిన
గోవర్ధననగము క్రింద గోపాలకులున్
గోవులు గోపిక లెల్లరు
భావము లొక్కింత దిటవుపడి నిర్భయులై

చ. హరికరుణావిశేషమున నాగిరిగర్భమునందు నీరము
లొనరకయు శీతవాతములసోకుడు లేకయు వర్షబాధయే
యెఱుగక గోపగోపికలు నెల్లరు మందలతోడ హాయిగా
జరిపిరి సప్తవాసరము సౌధములో వసియించురీతిగన్.

గీ. క్రతువునకు దెచ్చుకొనుపదార్థములయందు
మిగిలినవి వాడుకొనుచు రేఁబవళు లందు
భజనలొనరించుచును గోపవారమెల్ల
నెడతెఱపి లేనిజడివాన గడపి రిటుల.

కం. శ్రీవత్సాంకితవక్షా!
సేవితసురపక్ష! దుష్టశిక్షణదక్షా!
భావోన్మాదవిపక్షా!
గోవర్ధనకలిత సకలకువలయరక్షా!

కం. జయ జయ లక్ష్మీకృష్ణా!
జయ జయ గోపాలకృష్ణ! జయ శ్రీకృష్ణా!
జయ కృష్ణా! హరి కృష్ణా!
జయ గోవర్ధనగిరీంద్రసంయుతకృష్ణా!

గీ. ఆత్మవిజ్ఞానదీపిక లహరహంబు
దనరునటుభక్త్యవిచ్ఛిన్నతైలధార
లొలుకుచుం గోపగోపికాదు లిటు మెచ్చి
హరి కృపాపాత్రులై గొల్ల లతిశయిల్ల.

న. అంతట గగనంబుననుండి సురలంతో గోపకులయుల్లాసంబు వీక్షించుచు

మ. తలలోఁ బూవులు నైన వాడ వాకనిం దండింపఁగాలేదు ని
శ్చలభావంబున నేనొనర్చినపనుల్ సార్థంబులా కావు గో
కులమం దీహరి పుట్టి కృష్ణుఁ డనఁగా గోవర్ధనోద్ధర్త యై
నిలువ న్నాదుప్రతిక్రియ ల్గెలువనౌనే యంచు నింద్రుం డొగిన్.

క. బలవంతునితో వేరము
వలచి వలచి తెచ్చికొంటి వారకపాదీ
ఖలకార్యఫలిత మంచును
దలపోసి చలంబు మాని దైవతరాజున్.

శా. ఓసంవర్తకామేఘమా చనుము నీయుద్యోగము న్మాని, యెం
తో సంరంభము జేసినాఁడ హరి నే యుత్కంపితుం జేయఁగా;
మోసం బెంచితి సత్యవిజ్ఞతను గోల్పోతిన్; రమానాథుఁడే
యీసౌందర్యనిధాన మౌనను చు నూహింపం గలా యంచునన్.

ఉ. సిగ్గునఁ బాకశాసనుఁడు శ్రీపతికిం దనమోముఁ జూపఁగా
బెగ్గిలి పాఱిపోయె; తన భీష్మము నూష్మము భస్మమై చనన్
దిగ్గనఁ గాఱు మేఘము లదేగతి పట్టె; విహంగవీథిలో
నిగ్గుగఁ దోఁచె సూర్యుఁ డతినిర్మల మయ్యెను మేఘపంక్తులున్.

మ. కని శ్రీకృష్ణుఁడు పల్కె; సూర్యుఁ డదిగో కన్పించుచున్నాఁడు హె
చ్చిన నీరంబులు తగ్గిపోయినవి; దుశ్చేష్టుండు మార్మో మగున్
మన కేయడ్డము లేదు; పొద మన సమ్మానించి గోపాలురో
క్షణనిమేషంబున సిద్ధమై రచట; స్వగ్రామంబునుం జేరఁగన్.

ఉ. అంతటఁ గృష్ణబాలుఁడు నిజాంగుళియందలిపర్వతంబు, ని
శ్చింతగఁ గ్రిందికిం దిగిచి చేర్చె యథాస్థలమందు; నొప్పఁగన్
బంతులు దీరి దివ్యులు నెబా సని, దుందుభు లాదితూర్యముల్
వింతగ మ్రోయుచుం జదల వేడుకఁ జేసిరి పూలు చల్లుచున్.

గీ. నిగ్రహానుగ్రహసమర్థ నీలవర్ణ
ప్రాపు గల్గిన గోపాలవార మెల్ల

మందలను దోలుకొనుచు సానందులగుచు
గృహములకుం జేరఁ బోయిరి కృష్ణుఁగలసి.

సీ. గోవర్ధనోద్ధార! కువలయామృతకర!
గోపీహృదయచోర! పాపదూర!
గోకులసంచార! గోపాలకకిశోర!
నీలజీమూతసన్నిభశరీర!
యాశ్రితమందార! యఘదైత్యసంహార
యఖిలలోకాధార! వికృతిదూర!
యింద్రగర్వవిదార! యిందీవరాకార!
బృందావనవిహార! పృథులశూర!

తే. మారసుకుమార! మేరుగంభీరధీర!
నిర్వికార! నిరంజన! నిగమవినుత!
భవభయవిదూర యిందిరాప్రాణనాథ!
వేణుగోపాలరూపధరా! నమోస్తు.

వ. అని నిర్భరానంద కలితులై కీర్తించుచు

మ. హరినామస్మరణం బొనర్చుచుఁ బ్రమోదాంతర్యులై గోపకు
ల్వారిగా నిండ్లకుఁ జేరి బాలకునవిజ్ఞాతప్రభావంబు వి
స్ఫురితోజస్సుఁ బరాక్రమంబు సమయస్ఫూర్తిప్రయోగంబు నా
చరణప్రాప్తవిధంబు లెంతురు మహాశ్చర్యంబు వాటిల్లఁగన్.

శా. ఏ డేండ్లైనను లేనిబాలకుఁడు వీఁ డేమీ మహాభారమై
చూడంజాలని యెంచఁగూడని మహాక్షోణీధరంబేమొకో
క్రీడాకందుక మట్లుఁ బుట్టగొడుగున్ గీలించుచందాన నౌ
రా! డాకేల వహించె బాలకుని కార్యం బౌనె యాశ్చర్యమున్.

గీ. జననమా? ప్రాకృతాభీరసంఘమందు
గడపుపనులా యనన్యదుర్గ్రాహ్యవిధము
లౌర! యశ్రుతపూర్వ మీయద్భుతములు
బాలుఁడో వీఁడు శ్రీరమాలోలుఁ డేమొ.

సీ. కనులైన సరిగ విప్పెనొ లేదొ యానాఁడె
పూతనపాల్ద్రావి పుటము వేసె
బూలతొట్టెను నూఁగుమూఁడుమాసంబుల
వాఁడె బండిని దన్ని పాప మణఁచె
నేడాదివాఁడెగా యెగసి తృణావర్తుఁ
గంఠము నొక్కుచుఁ గసిమసంగె
నఘవత్స బకధేనుకాసురావళి నెల్లఁ
జీల్చి చెండాడి హసించి మించె
తే. కాళియోరగు ఘనఫణాగ్రములయందుఁ
గూడి యానందతాండవ మాడి వెలసె
దావవహ్నిని మ్రింగి సంతాపమార్చె
నారయెటువంటివాఁడో యీ యర్భకుండు.
సీ. లోకంబు లెల్లఁ జీకాకుఁ బెట్టెడునట్టి
యఘదానవునిఁ జంపు టలఁతిపనియె?
చండప్రచండమార్తాండతేజుం డైన
దుష్టప్రలంబుని ద్రుంపనౌనె?
యేకాహుతిగ రేగి లోకము ల్కబళించు
దావవహ్నిని మ్రింగఁదరమె? చెప్పుమ!
నలువయంతటివాని తలవంచి వెఱపెంచి
భీష్మముం డించుట పిల్లలాటె?
గీ. త్రిజగదధినేత లోకైక ధీవిధాత
దేవతాసార్వభౌముని ధిక్కరించి
పుట్టగొడుగట్లు పర్వతమును ధరించి
మమ్ము గాపాడు టిద్ది సామాన్య మగునె?
చ. ఇతని మహత్త్వ మెన్నుటకు నెవ్వరి కౌ? నొక కేవిః యెన్నియే
జతనము లిట్టివే పొసఁగె సాధ్య మసాధ్యము కానరాదు నే
కృతమయిన న్నఖాగ్రమునఁ గేల్పడి యుండిసరితిఁ దోచు న
ద్భుత మిది యెట్లు లేర్పడెనొ పుట్టిననాఁటను గోతె వీనికిన్.

క. ప్రాకృతులగు గోపాలురు
శ్రీకృష్ణుని మహిమ లెల్లఁ జెప్పిన నందుం
డాఁకొని నవ్వుచు నిట్లనె
శ్రీకరుఁ డవతారమూర్తి శిశు వితఁ డనుచున్.

మ. మును గర్గుండు వచింపలేదె? హరియే ముమ్మూర్తు లన్నందనం
దనుఁడై గోకులమందుఁ బుట్టె నని యాదామోదరుం డేసుఁడీ
ఘనుఁ డీకృష్ణకిశోర మీతనికి దుర్గ్రాహ్యంబులుం జేయఁజా
లని కార్యంబులు లేవు లే వితఁడు లీలాబాలగోపాలుఁ డౌ.

సీ. ఎవ్వాని సేవింప నిందిరాదేవియే
తఱివేచి దరిఁ జేర నరయుచున్నొ
యేమూర్తి దర్శింప నింద్రాది సుర లెల్లఁ
బడిగాపుపడి వంచ విడువలేరొ
యేధన్యుకరుణకై సాధకు ల్చలపట్టి
బహుకాలతపమునం బడయుచుండ్రొ
యేదివ్యు వర్ణింప నిచ్ఛమై ఫణిరాజు
ఫణసహస్రము వెనుకఁబడుచు చున్నొ

తే. యెవని కనుసన్న మాత్రాన నెల్లవారు
బద్ధహస్తములను సిద్ధపడుచునుందు
రట్టిమహనీయమూర్తి దేవాదిదేవుఁ
డాదినారాయణుఁడు కృష్ణుఁ డయ్యలార!

మ. మనప్రాప్తంబున మందలో నొకఁడుగా మాయాకిశోరంబుగా
మనసేస్తంబుగ నాప్తబంధువుఁడుగా మన్నించుచున్నాఁడు నా
తని ముద్దాడుచుఁ బ్రేమగాంచుచు వినోదప్రొద్దతిఁ జేయుచున్
గనులారం గనుచుంటి మట్టి మనభాగ్యం బెట్టిదో యెంచుఁడీ.

చ. దినకరతేజుఁ డీఘనుఁడు దేవహితార్థము మానవాకృతిన్
గని మనవంశమండనుఁడు గా రహియించెఁ గుమారకృష్ణుఁ డై.
దనుజవిమర్ధనుండు తనధర్మము దీర్ప ననేకదుష్టులన్
హననముజేసెఁ జేయు నిఁక నద్భుత మేమియు లే దటంచునున్

ఉ. నామఁడు తెల్పఁగా విని యనంతుఁడు కృష్ణుఁడు గా నెఱింగి యా
నందముఁ జెంది గోపతతి యాత్మల కాత్మ యతండె యంచు నా
సుందరనందనందనునిఁ జూడఁగ వైష్ణవమాయఁ గప్పియున్
డెందముల న్మఱల్చెఁ దొలిరేవను గొల్పడి గోపబృందముల్.

క. తమపూర్వకృష్ణుఁడే యని
తమకము గొని చెలులు గోపతతి గోపికలున్
క్రమవిధుల న్వర్తింపిరి
సుమహితమహిమంబు బుద్ధిఁ జూడనికడఁకన్.

క. గోవర్ధనపర్వతమును
(శ్రీ)వరుఁ డొకపుట్టగొడుగు చెలువున నెత్తన్
దీవర ముడిగినయింద్రుఁడు
దేవుని దర్శింప వచ్చి దీనుండగుచున్

మ. కుమతంబు న్విడి యేకతంబున శిరఃకోటీరరత్నప్రభా
సమకాంతిచ్ఛట లొప్ప పాదములపై సాష్టాంగదండప్రణా
మము లర్పించుచు వ్రాలి వేడుకొనుచున్ మన్నింపు మోదేవదే
వ మహాత్మా హరి కృష్ణ మూర్ఖుఁడను దుర్వాచాలుఁడన్ దీనుఁడన్.

ఉ. నీమహనీయతత్త్వమును నేరక బాలుఁడ వంచు నింతగాఁ
దామస మంది చేసితిని తప్పు గ్రహించి పరాఙ్ముఖుండనై
వ్యోమముఁ జేరఁ బాఱితిని నుల్లము జల్లుమనంగఁ జేరి నీ
కోమలపాదపద్మములు గొల్చితి నన్ను క్షమింప వే యికన్.

శా. నేనే సర్వజగన్నియామకుఁడ నావి స్తంద్రగర్వంబుతో
జ్ఞానజ్యోతిని గోలుపోవుచుఁ దమస్సంక్రాంతిమై నిట్లు నా
చే నైనన్ప్రతిక్రియ ల్సలుప సంసిద్ధుండ నైనాను గో
పానీకంబు నకుం; గ్రతూత్తమము విల్వంజూచి నీచుండ నై.

సీ. సర్వపర్వంసహాచక్రమునకుఁ దండ్రి
వాచార్యుఁడవును నియామకుఁడవు
జ్ఞానోపదేష్టవు సంరక్షకుఁడవు సు
ధీపాలనోద్యోగదీప్తుఁడవును

గర్తవు భర్తవు హర్తవు స్వప్రకా
శస్వరూపుఁడవు విజ్ఞాననిధివి
నిత్యనిర్మలసత్యనిధి నవాఙ్మనస
గోచరుఁడవు సత్వగుణుఁడ వీవు

గీ. ఆదిమధ్యాంతశూన్యుఁడ వవ్యయుఁడవు
దేవదేవుఁడ వీవు గుర్తింపఁదరమె
నన్నుబోంట్లకు లోకసన్మాన్యచరిత
తప్పు లున్న క్షమింపుమీ దయ జలిర్వ.

గీ. నానిమిత్తమై గోపకు లూపి సేయు
క్రతువు విఫల మాటను బ్రతీకారములను
జేసి గోగోపనాశముఁ జేయుఘాతు
కమున కొడిగట్టినాఁడ దుర్గర్వమునను

గీ. అట్టియైశ్వర్యమదవృత్తి నాపివేయ
బాలకరి తుండముఁ బద్మమాల నెత్తు
లీల గోవర్ధనాద్రి డాకేల నెత్తి
వానబాధతీర్చితివి నీవారి కెల్ల.

ఉ. ఇంతటి దుష్టచర్య లివి యెన్నఁడు నేరికి నెంచనట్లు నా
స్వాంతము దీర్చి దిద్దుము కృపాపరిపూర్ణుఁడ వౌచు నేఁటివి
శ్చింతనమున్ క్షమించి దయఁ జేయుము చేయ నిఁకెన్నఁ డిట్లు శ్రీ
కాంత! యటంచు వేడుసురకాంతునిపై హరి జాలి నొందియున్

మ. విను సంపన్మదమత్తు లౌజడులు దుర్వృత్తంబు లూహించు మన్
నను గుర్తింపరు; మద్దయార్హులగుపుణ్యాస్పదులం బూని ని
ర్ధనులం జేసెద లోకవృత్తములు మిథ్యల్గా నిరూపింతు లో
చనయుగ్మంబును విప్పఁజేయుట కిదే సన్మార్గ మూహింపఁగన్

సీ. షడ్రసోపేతభోజనతృప్తుఁ డగునరుం
డాఁకలిమంటల నరయఁగలఁడె?
సంతతసౌఖ్యవిస్తారుఁ డౌమత్తాత్ముఁ
డౌరులకష్టసుఖమ్ము లెఱుఁగఁగలఁడె?

యమునగ్గువకును వాహన మెక్క శ్రీమంతుఁ
డన్యమార్గాభూప మరయఁగలఁడె ?
యారోగ్యవంతుఁడై యలరారుభోగి వ్యా
ధిగ్రస్తువంట గుర్తింపఁగలఁడె ?
తే. ధ్వాంత మున్నప్పుడేకదా కాంతివిలువ
దెలియనోఁ గావున ధనాధిపులను నెల్ల
నిర్ధనులఁ జేసి వారిని నే నివృత్తి
వలన నడపింతుఁ జెనుకష్టములను గూర్చి.
శా. నీవైశ్వర్యమదంబుచేత గద స్థానంబు గూర్చి గో, గోప, గో
పీ వారంబును ద్రుంప నెంచితివి నీ వీరంబు గోవర్ధనా
ద్రా విచ్ఛేసితి వింతవట్టు నటులే యైశ్వర్యయుక్తుల్ సహా
ద్భావంబు న్విడనాడి యేర్పడ రహంభావంబుచేఁ జేసలన్.
సీ. కన్నులు కల్గియుఁ గనలేరు దుర్గర్వ
శర్వరి వెన్నంటి చాటుపెట్టఁ
జెవు లుండి విన సాహసింపరు నిర్లక్ష్య
భూత మావేశించి భీతిఁగొల్ప
జిహ్వ యుండియు మాఱు సెప్ప రహంభావ
సోన్మాదభిత్తిక చుట్టుముట్ట
హృదయ మున్నను ద్రవియింపలే రభిమాన
వప్రమునలుదెస ల్పరిధవిల్ల
తే. గ్రుడ్డి, చెవిటి, మూక, గురురోగి మున్నగు
నార్తకోటి కాశ్రయంబు నీరు
చచ్చి చావనట్టిసంపన్నరోగుల
కౌషధమ్ము లేమి యనుట వింటె.
గీ. నీయహంకృతి గర్వము నివురు సేయ
నేనె క్రతుభంగ మొనరింపఁ బూనుకొంటిఁ
బొమ్ము సరి కాని స్వాశయమ్ము వీడి
భూతదయఁ గని సౌఖ్యముఁ బొందు మింక

వ. అని హరి హరిహయుఁ బ్రబోధించి సెలవిచ్చి యనుపుటయు

సీ. కమలాసనుసుయాజ్ఞ గని కామధేనువు
 వత్సాళితో బృందవనిని జొచ్చి
లీలావతారగోపాలబాలునిపాద
 సరసిజమ్ములక్రోల సాగిలపడి
మనుజవాక్యముల ని ట్లనె విశ్వభావన
 విశ్వాత్ముఁడవు వేదవేద్యుఁ డీవు
పరమదైవమ వౌట బ్రాహ్మణగోదేవ
 తాపతి వై పృథ్వి దనరునట్లు

తే. నీకు నభిషేచన మొనర్ప నిఖిలసురల
పనుపునం బద్మభవుఁడు న న్ననిపినాఁడు
క్షీరధారలచే నభిషేక మిప్పుడు
చేసెదనటంచు ననుమతిఁ జెంది కడఁగి.

సీ. దేవులు దేవమాతృకలును నదితియుఁ
 బ్రేరణం బొనరింప బ్రియము మీఱ
సురపతి దేవర్షివరులతో నేతెంచి
 తుంబురు నారదాదులు సుమంత్ర
ములు పఠియింపఁగా మునులెల్ల రాశీర్వ
 దించుచుఁ గీర్తి వర్ణించుచుండ
గరుడగంధర్వకిన్నరసిద్ధచారణ
 విద్యాధరులు కూడి వినుతి సేయ

తే. నప్సరస లాడ, వివిధతూర్యములు మ్రోయ
నాతఁ డైరావతకరంబునందుఁ గలుగు
సురనదీతోయములఁ దీసి హరికుమారు
శిరముపై నభిషేకించి చేసె నతుఁడు.

గీ. కామధేనువుపాల నాకాశగంగ
తోయముల నభిషేకము తోరముగను

జేసి గోవిందయనుచు జే, జే, రవము ని
నెలఁగఁ బిలిచిరి గోపాలుఁ జిన్నికృష్ణు.

మ. విపులం జల్లిరి దేవతల్ సుమము నింపెం సాధుగోపాతతుల్
వరనీరంబులతో నదీవితతియున్ భాసిల్లె మాణిక్య దీ
ప్తి రహించెన్ గనులున్ లతాళితరుసంతానంబు శోభించె నీ
ధరణిం బోషకసస్యసంపద సమృద్ధం బయ్యె నప్పట్టునన్

గీ. దేవతాపతి మున్నగు దివిజు లెల్ల
గోపకృష్ణునియానతి గొని రయమున
వారివారిగృహంబులఁ జేరి రంతఁ
జనె యశోదకిశోరము జననికడకు.

—* నందుని వరుణలోకదర్శనము *—

గీ. శ్రీవిభునిఁ గూర్చి యేకాదశీవ్రతంబు
జరిపి మఱునాఁడు స్నానార్థ మరిగి నంద
వరుఁడు యమునానదీజలాంతరమునందు
మునిఁగె నరుణోదయాత్పూర్వమునఁ జెలంగి.

వ. వరుణునిదూత యొక్కరుఁడు వచ్చి నిశాచరకాలమప్పు డీ
యితఁడు జలంబులం దుముక న్యాయము కా దని నందగోపకుఁ
గరములఁ బట్టి యెత్తుకొని గ్రక్కునఁ బాతిదివంబుఁ జేరియున్
వరుణునిముందు నిల్పి గతవార్తను దెల్పెఁ గరంబు నుగ్రుఁడై.

గీ. స్నానమునకుఁ గాళిందికిఁ జనిననందుఁ
డెంతకును రామి దలఁచి యోజించి గోప
గోపికలు సంశయించుచు గుములుకూడి
చనిరి యమునానదీతీరమునకు వెదుక.

ఉ. కొందఱు నీటిలో దుమికి కొందఱు చేరువ నున్నభూములం
గొందఱు నందు నిందు మఱికొందఱు గూఢతలంబులందు ని
ట్లందఱు నంతటన్ వెదకి యాతనిజాడల నెందుఁ గానకే
కొందల మంది గోపకులు గొల్లున నేడ్చిరి దీనవక్త్రులై.

చ. జలముల మున్గిపోయెనో నిశాచరుచేతులఁ జిక్కెనో మృగా
వళులకు నోగిరంబగునొ పాడుకిరాతకు లెవ్వరేని యీ
కలుషత నెంచిరో యనుచుఁ గన్నులబాష్పములేఱులై నదీ
జలములఁ జేరఁబాఱఁగ విషణ్ణతఁ గాంచి యశోద యిట్లనున్.

మ. తనయా! కృష్ణ త్రిలోకరక్షణకళాదక్షుండవే నీవు మీ
జనకుం డుండినచో వెఱుంగవాకొ నాస్వామిం బ్రసాదింపుమా
తనికోనంగను, గుంకుమంబుఁ బసుపుం దక్కింపుమా నాకు; నం
దనుఁ డీ వేట భయంబు లే దనుచుఁ బ్రస్తావింతు నోపుత్రకా!

వ. అనిన పలుకు లాలించి గోపాలకృష్ణుండు

మ. జననీ చింతిలకమ్మ! యిప్పుడు జగజ్జాలంబులం దెందు ను
న్నను మాయయ్యను దోడితెత్తు; నసమానప్రోద్ధతిం బట్టి దా
చినదుర్మార్గుని యేపు మాపెదను, శిక్షింతున్ విచారించి, మీ
తనయుం డుండఁగ నేడ్వఁబోలునటవే తల్లీ యశోదాసతీ!

వ. అని యూరార్చి దివ్యదృష్టి నంతయు నెఱింగి ముకుందుండు వరుణునిఁ
జూడఁబోయిన

క. కనుఁగొని వరుణుఁడు దిగ్గన
దనసింహాసనము డిగ్గి తత్క్షణమె హరిం
ఘనముగ నభ్యుత్థానం
బొనరిచి యుపవిష్టుఁ జేసె నున్నతపీఠిన్

క. ఇందీవరసుశ్యామా!
వందితసుత్రామ! దైత్యవంశవిరామా!
బృందారకరిపుభీమా
నందార్భకదివ్యనామ నందితసోమా!

క. గిరిధర! గోపాలా! శ్రీ
వర! వరదా! నందగోపవంశాభరణా!
నరహరి! హరి! శ్రీకృష్ణా!
కరిపరిపాలన! ముకుంద! కరుణాభరణా!

ఉ. నీరజపాదరేణువితతింగని నేను పవిత్రయుక్తిగాఁ
బావనుఁడైతి లోకపరిపాలనఖేలనలోల బాలకృ
ష్ణా! వనజాతచారుసువిశాలవిలోచన నీదుదర్శనం
బీనిధిఁ జెందఁగల్గితిని నెంతయు ధన్యుఁడ నంచు మ్రొక్కుచున్

ఉ. పూతనఁ జంపుటల్ తృణుని బూది యొనర్చుట బండినొంచుటల్
మాత యశోదదేవికి సమస్తఖగోళము నోటఁ జూపుటల్
ఖ్యాతిగ వత్సధేనుకబకాదులఁ ద్రుంచుట శైల మెత్తుటల్
ప్రీతిగ నాలకించి కనువిందుగ నిన్గన నెంతు శ్రీహరీ!

సీ. నాయదృష్టవశంబున నయనపర్వ
ముగ నినుం గంటిఁ జేకొంటి ముక్తిలక్ష్మిఁ
దప్పు లున్న క్షమింపుము దానవారి
మ్రొక్కుచున్నాఁడ త్వత్పదాంబుజములకును.

శా. ఈ నా భృత్యుఁడు దానవుం డగుటచే వృత్తంబు యోజింప క
జ్ఞానుండై కొనివచ్చె నీజనకు న్స్నానం బాడుచోఁ జూచియున్
నా నేరం బొకఁ డైన లే దటుల నాన వ్వొట్ట నేనాఁడు; కృ
ష్ణా! నో నాడకు న న్నటంచు వరుణుం డార్తుండుగాఁ బల్కుచున్

ఉ. ఈతఁ డొనర్చు కార్య మది హీనసమాచరణంబె నా మన
శ్చాతకముం దనర్చెడు లసన్నవనీరద మిన్ను తోఁచు నం
చాతతవాంఛచేత సమయంబును నేచితిఁ దండ్రిఁ జూడ వి
ఖ్యాతుఁడ వీవు వత్తువని యాస ఫలించెను గోపనందనా!

సీ. అందుచే నందముఖ్యుని ననుపనైతి
గోకులమునకు నీరాక గోరియుంట;
నిదిగొ కొనిపొమ్మటంచు వచించి వరుణుఁ
డఖిలమర్యాద లొనరించి యనిపె వారి;

క. జనకునిఁ గని ప్రేవల్లెకు
ఘనవేగముతోడ నేగి కాతరు లగు నా
జననికిని బంధుకోటికిఁ
గనఁబఱచెను నందవిభునిఁ గన్నయ ప్రీతిన్.

తే. వరుణదిక్పాలకునిభూరివైభవంబుఁ
లోకసౌందర్యవిధము తల్లోకవాసు
లెల్లరకుఁ గృష్ణబాలకునెడఁ గలిగిన
భక్తియును దెల్పె నందుఁడు ప్రజలకెల్ల;

మ. విని యాశ్చర్యముఁ గోడ గోపకులు పృథ్వీభారముం దీర్పఁగా
జననం బందినకృష్ణబాలకుఁడు సాక్షాద్విష్ణువే కానఁ ద
మ్ము ననిర్వాచ్యపదమ్ముఁ జేర్చు నని సమ్మోదమ్ముతో బాలకృ
ష్ణుని వర్ణించిరి పూజఁ జేసిరి గుణాస్తోత్రక్రియ ల్పాడుచున్

గీ. బ్రహ్మపదమును జెందు సద్వాంఛ గల్గి
యున్నతచవారియాశయ మొనరఁజేయు
టర్హ మనుచు సర్వద్రష్ట యైనకృష్ణుఁ
డాత్మలో నెంచి కరుణారసార్ద్రుఁ డయ్యె

తే. లోకమున జీవు లజ్ఞానలోలుపు లయి
తజ్జనితపుణ్యపాపవర్తనములవలన
దేవతిర్యగ్భవంబులఁ దేఱి తేఱి
పరమకష్టములొప్పరయుట నెఱుఁగలేరు.

సీ. దోసిట నమృతము బోసి చూపించిన
గుటగుట కమ్మగా గ్రోలలేరు,
తెలుపునల్పుంబోలెఁ దెల్ల మాచున్నను
ననుమాన మనుభూతమును విడువరు,
ఎండుజాబిల్లిరేయెండలో మసలుచు
విషయానృతాంధము విడువఁబోరు;
మహితసింహద్వారమార్గవర్తను లయ్యుఁ
బెఱటిబాటలమాట సుఱవలేరు;

తే. బాహిరముగఁ గన్గొందురు భావనేత్ర
యుగ్మ మరమోడ్చి చూచెద రున్నవట్టు
దెలియఁగాలేరు తెలిసియు నిలుపఁబోరు
గోపకులం మాయతెర కప్పి కొనుటఁ జేసి.

వ. అని చింతించి సంకల్పమాత్రంబున వ్రజసంఘంబు నెల్ల నుపరిలోకం
బులం గొనిపోయిన నందాదు లానందంబుతోఁ గనుంగొనువారి
ముందట

సీ. ప్రోజ్జ్వలనవరత్నపూర్ణప్రభాభాస
మానమానితనవ్యమందిరంబు
తప్తచామీకరద్రవవజ్రనిర్మిత
గోపురప్రాకారకుట్టిమంబు
కస్తూరికాగరుసుగంధబంధురధూప
కలితసన్మణిదీపవిలసితంబు
మరకతస్తంభసంపన్నమహోజ్జ్వల
ధర్మసింహద్వారభాసితంబు
తే. ఘనవిశాలశాలాజాలకలిత మతుల
మంటపాంతఃపురవిలాసమందిరోప
వనసమంచితమఖిలవైభవపురంబు
కోటిరవిభాసురమ్ము వైకుంఠపురము.

వ. గాంచి యమ్మందానందకందళితులై బాలకృష్ణునిమహిమం బగ్గించిరి

మ. హరి కృష్ణుం డిట్లు నిత్యరమ్యమును బ్రాప్యస్థానమహాభవ్యముం
దగు వైకుంఠపురంబునున్ విమలసత్యజ్ఞానరూపంబు నె
ల్లరకుం జూపిన గోపవారము మహోల్లాసంబునం గాంచి సు
స్థిరసమ్మోదసమంచితాత్ము లయి సందీపించి రెంతేనియున్.

—* గోపికలు శ్రీకృష్ణుని దర్శింప వచ్చుట *—

శా. శ్రీకల్యాణగుణాభిరాముఁడు కృపాసింధుండు సంభావ్యలీ
లాకారూరవిలాసగోపకుఁడు సోల్లాసంబుగా నొక్కనాఁ
డకాళిందితటంబునందున వినోదార్థక్రియాలోలుఁ డై
రాకాచంద్రునిపండువెన్నెలలు పర్వన్ నేత్రపర్వంబుగన్.

సీ. ఘనయమునానదీకల్లోలవీచికల్
కడఁగి యొండొంటినిఁ గౌఁగిలింప

శారదపూర్ణిమాచంద్రుఁడు తారకా
గణముతోఁ జదల నర్తనముసేయఁ
గొల్లగాఁ బూచినమల్లెపూవులతావి
హరియించి కరునలి యాడుచుండ
శారికాకీరమయూరపికంబులు
జంటలైపయ్యాట జలుపుచుండఁ

తే. జెంగుచెంగున ముద్దుఁగు చెంగలింప
దుముక మురియుచు మృగదంపతులు నటింపఁ
బరమశృంగారదేవత పరవశ యయి
బృందవనిలోన నానందనృత్య మాడ.

క. ఆమధురశుభవిభావరిఁ
గాంచి శశాంకుఁ డమృతకరములచేతం
బ్రేమహిమాంబువు లొలుకుచు
గో ముపలాలించి ముద్దుగొలుపుచునుండన్

సీ. పులినోన్నతస్థలమ్ముల వేదికల నెల్ల
యమునాంబువులఁ గలయంపి జల్లి
పచ్చికబీళ్ళతివాసీలు పఱపించి
మల్లెమొల్లలు వెదఁజల్లివేసి
గొజ్జఁగిసోనలు గుఱిసి మందసమీరు
వ్యజనవాహకునిగా నందు నిలిపి
గోవర్ధనాద్రిపైఁ గొమరారుమణిదీప
ముల నందు విందుగాఁ బొందుపఱచి

తే. కువలయసుగంధధూపము గొలుపఁ జేసి
తనరువింతశకుంతసంతానము నుడు
లొప్పుతూర్యారవమ్ముల నొనరఁ జేసి
బృందవని నిల్వఁ దనపొందుఁ జెందఁగోరి.

సీ. నెఱికఫుల్లనరకాంతి విరజిమ్ము కాళింది
రమ్య మా వేణీభరమ్ము గాఁగ

రంగురంగులహంగు చెంగలించుచు నూళి
రంగారుపీతాంబరంబు కాఁగఁ
దరులతాకుంజసంతాన సౌభాగ్యము
వివిధాంగరమ్య సౌష్ఠవము కాఁగ
ఝుమ్ముఝుమ్మని మూఁగుతుమ్మెదలరవంబు
కమ్మనికంఠస్వరమ్ము కాఁగఁ

తే. జెలఁగి బృందావనేందిర చెలువుఁడైన
యిందిరాపతి యగుతనుఁ బొందఁ గోరి
సరసకలకంఠకంఠనిస్వనము లోలపుఁ
బిలువఁ దలఁపుల వలపులు పులకరింప.

వ. కుమారగోప సందోహమ్ములనుగమింపఁ జెలంగి[illegible]తుండు

మ. చని యమునానదీతటవిశాలసమున్నతసైకతస్థలం
బున రమణీయవేదపయిఁ బూర్ణశశాంకునినిండువెల్గులో
మనసిజరూపచారుసుకుమారుఁ డతండు విలాస మొప్ప నొ
య్యన మృదువేణుగానమును హాయిగఁ జేయఁ గడంగినంతటన్.

గీ. మన్మథోద్దీపకం బైనమహితవేణు
గానమాధుర్యమును విని కాంత లెల్లఁ
గృష్ణసంసక్తచిత్త లై గృహములు విడి
చేయుపనులను మాని విచ్చేసి రటకు.

సీ. ఒడిలోనఁ బసిపాప నునిచి పా లిచ్చెడు
పడఁతి బాలుని వీడి నడువఁదొడఁగె
బతిపాదముల నొత్తుసతి చివాలున లేచి
చెప్పి చూపక వనిదొప్పి వెట్టె
వండివడ్డించెడునయసుకత్తెలు పనుల్
మాని రివ్వున నేగఁబూనుకొనిరి
పాలుపిండెడుగొల్లపడుచులు పనిమాని
పరవశలయి లేచి పయనమైరి

తే. భోజనమొనర్చుచుండినపువ్వుబోఁడి
పొంగిపోవుచుఁ గాలికి బుద్ధి సెప్పి;
నిట్లు గోపిక లెల్ల శ్రీకృష్ణవిభునిఁ
జేరఁబాఱిరి తన్మయచిత్త లగుచు.

సీ. సరిగంచు చీరను సవరించుకొను లేమ
మైజారుపయ్యెద మఱచిపోయె;
బిగుతుకంచుకమును బిగియించుకొనుభామ
ముడివేసికొనుమాట విడిచిచనియె,
వంగరాగము దిద్దు మంగళాంగి చెలంగి
పరిపూర్తి సేయగా నరయదయ్యె!
భూషణములం దాల్చుపొన్నికొమ్మ యొకర్తు
తలక్రిందులుగ వానిఁ దాల్పఁదొడఁగె;

తే. గనులఁగాటుక దిద్దెడుకనకగాత్రి
సగములో నిల్చి పయనమై సాఁగిపోయెఁ,
గట్టి కట్టని చీరతోఁ గదలె నొకతె
కుతుకమున లేచ్చి యన్యసంగతులు మఱచి.

ఉ. తల్లులుఁ దండ్రులున్ సఖులుఁ దత్పతు లాప్తులు, సన్నగమ్ముగన్
బెల్లుగ నాపుచున్న వినిపింపనియట్లు తదేకచిత్తలై
వల్లవకామినీమణులు పర్వెడి రొక్కట భావదీప్తిచే
నుల్లము లెంతయున్ మెఱసి యూరక శ్రీహరిఁ జూపుమం[illegible]గన్

క. హరిపైఁ బొరసినమనములు
మఱలింపంగలరె యెట్టిమతిసంపన్నుల్
స్థిరసంకల్పము లెన్నఁడు
చిదుగవు సాధారణజగతీపథములకున్.

ఉ. గోపిక లెల్లరుం గలసి గోపకుమారకరూపధారి [illegible]
శ్రీపతిసన్నిధానమునఁ జేరినఁ గాంచి హసించి యింతగాఁ
జాపల మెందుకో? పరమసాహసవృత్తిని బూని వచ్చినా
రేపని గోపి మీయెడల నేమొనరింపఁగనో వచింపుఁడీ.

సీ. క్రూరమృగ సర్ప దైత్యసంకులవనంబుఁ
జేరవచ్చితి రేయి స్త్రీజనంబు
లుండరానిస్థలం బిది యువిదలార!
పొందు మీ మీ నివేశనమ్ములకు మరలి.

ఉ. కానక మిమ్ము మీపతులు గాదిలిబంధులు తల్లిదండ్రులున్
బూని మహార్తులై వెదకఁబోయెద రేమొకొ యందు నిందు నో
మానినులార! స్త్రీల కిది మానితకార్యము కాదు భర్తృసే
వానియతిం బ్రవర్తిలుట భావ్యము పొం డిఁక నిండ్లు చేరఁగన్.

ఉ. అన విని గోపకామినులు హర్షము గోల్పడి విన్ననై వదా
ననములు వంచి పల్కుటకు నాలుక రాక తెముకింతసేపటన్ నె
మ్మనములలో ననేకవిధమానితమార్గము లూహ చేసి, కా
దనుకొని, యూ నటుండు నిటు లందని పొందని, కుందుఁ జెందుచున్.

తే. విమలప్రేమామృతతరంగవిహ్వలీకృ
తనవచేతస్కులము నిన్ను దరియవచ్చి
నాము నీదయ నీచరణములుగొల్చు
భాగ్య మిచ్చెదో విరహాబ్ధిఁ బట్టి ముంతో!

సీ. కనుమూతలను నిన్నుఁ గౌఁగిలింతుము కాని
తెరచిచూచుచు వాంఛ దీరలేము;
ఊహలలోఁ బొందు నొందుచుంము కాని
ప్రత్యక్షముగఁ గాంచుఫలము గనము,
స్వప్నరాజ్యమున నిసరస నుందుము కాని
మేల్కనియుండ నీమెప్పు గొనము
దలఁపులలో సోలి పులకరింతుము కాని
బాహిరమున నిన్నుఁ బడయలేము

తే. అహరహంబును నీమూర్తి నాత్మఫలక
ములను నెలకొల్పి వలపుదృక్కు లిడిమ్రొక్కి
ప్రేమవిరులు సమర్పించి ప్రియముగాంచు
చుందుమే కాని యనుభవ ముంద లేము.

గీ. నీవు వలదని త్రోచిన నెనరు మాని
కనలు గాంచినఁ గాంచుఁ డని కసరుచున్న
నిన్ను విడలేము తాపము నిలుపలేము
మోహదాహము దీర్పు మో మోహనాంగ !

మ. మము నీరీతి నిరాకరింతువని మామాచిత్తవిన్యస్తవి
భ్రమలన్ హాస్యముఁ జేసి పుత్తు వని నేరా లెంచి గోరాలుగా
మము నిట్లింగడిఁ బెట్టి యమ్ము దని యేమాత్రంబు నూహింపనై
తిమి గోపాల ! తదేకదీక్షకిది సంధింతే ! ఫలం బట్లుగన్.

ఉ. ఎల్లిద మయ్యె మా బ్రదుకు లెవ్వరికిం గొరగాక పోతిమే!
తల్లులు దండ్రులున్ విభులు దాపునకే మముఁ జేరనీరు; మా
వల్లభుఁ డంచు నమ్మికొని వచ్చిన నీ విటు లీసడించి మ
మ్మల్లరిఁ బెట్టసాగితివి యయ్యయొ భ్రష్టల మైతి మియ్యెడన్.

ఉ. ఎందుకు భోగభాగ్యవిధు లెందులకో కొరగానియట్టి యీ
యందముఁ జందముం దరుణయౌవనరేఖలు వ్యర్థజీవితం
బెందుకు? సుందరాంగుల వరించి, భరించి తరించుమూర్తి యే
యందనిమానిపం డయిన నక్కట స్త్రీలు భరింపనేర్తురే ?

గీ. అతను సామ్రాజ్య భద్రసింహాసనమునఁ
బట్టమహిషీపదంబుఁ జేపట్ట నెంచి
పఱుగువాఱితి మిచటికిఁ బరువు పోయి
మఱలఁగాలేము సిగ్గు దొందఱలు తఱుమ.

గీ. వలచి, వలపించి, నాయకుఁ గలిసి మెలసి,
లలి చిగుర్పఁగఁ దలఁపుల ఫలము గొనని
చెలువ జీవించి యేమి? చచ్చియును నేమి ?
పుట్టలోఁ జెద పుట్టదే? గిట్టిపోదె?

॥ అనిన వెన్నుం డిట్లనియె.

గా. ఔలే ! నేరని వానిఁ బట్టుకొని హాస్యా లాడి గారింపఁగా
నాలోచించియె వచ్చినాడు; సరిలే యోఁగామ తె ల్లైన నీ

వేళాకోళముమాట శాశ్వతముగా విశ్వంబులో నిల్వఁ గా
దా లీలావతులార! కోడిగము లేలా బాలగోపాలుతోన్.

శా. నేనెన్నండును మిమ్ముఁ బిల్చితినె తన్వీరత్నముల్ మీర్లలా
రా! న న్నిట్టులఁ బంతగింప నుచితం బౌనేమి? మి మ్మేమి? యా
సూనాస్త్రిం డిటు సేయుటేమి? యవఁ డాసూనాస్త్రిఁ డాతండు మీ
పై నేలా పగ యింత వూనె వివరింపం బూనుఁడీ యంగనల్.

క. అవురవుర! యంగనలపై
నవునంచున్ విక్రయించు నతఁడెవ్వండో
చివురాకుబోడులారా!
భువివాఁ డొకఁ డున్న వినను బొం డిందాఁకన్.

వ. అను పలుకు లాలించి గోపికలు

ఉ. నినుఁ గనుచున్న మామనసు నిప్పుసెగ న్నవనీతమట్లు గా
నెనసి ద్రవించుచుండు మననీయక నీవెస కెల్ల వేళలన్
గొని చనుచుండు నన్యములగోష్ఠిఁ దలంపము నేమిసేతు మో
మనసిజరూపచారుసుకుమార! యలంతుల మైతి మిట్టులన్.

శా. ఏపుం గాపశరీర మేమయినఁ గానీ! యుండనీ! మండనీ!
మా కేచింతయు లేదు. వల్లభుఁడ వై మన్నింతువా సర్వలో
కైకాదర్శఫలంబుఁ జెందెదము లేదా యేడనో యెట్టులో
చీకాకై పడి త్రెళ్ళిపోదు మిఁక నీచిత్తంబు సర్వేశ్వరా.

సీ. చెవులలో నమృతముఁ జిలికిన ట్లనిశము
నీనామరవము విన్పించుచుండుఁ
గనులలో నమృతము తొణఁకుచుండెడునట్లు
గానెప్డు నీమూర్తి కానవచ్చు
హృదయ భాగమున ముద్రిత మైనరీతిగా
నెప్పుడు నీవ నర్తించుచుండు
ఘ్రాణేంద్రియంబులు గమగమలాడెడి
నీమేనిగంధమే నెమ్మిఁగాంచు

తే. జ్ఞానబాహ్యేంద్రియమ్ములు సర్వకార్య
ములకు నీప్రతిరూపమే నిలిచియుండు
నన్య మెఱుఁగము మేము త్వదంకితులము
సంగముల వీడినార మనంగమూర్తి.

గీ. సర్వసంగపరిత్యాగి జ్ఞాని యనియు
వాని కేపాపములు నంటరాని వనియు
నీవు సారూప్య మిచ్చి రక్షింతు వనియుఁ
బలుకుదురె కృష్ణ యది సత్యపథము కాద?

ఆ.వె. పతియు గతియు నీవె పరమార్థమును నీవె
త్రాత వీవె లోకనేత వీవె
నీదునాజ్ఞ లేక నెఱవేర దెవ్వియుఁ
గదలలేదు కమలగర్భుఁడేని.

ఉ. తల్లియుఁ దండ్రియుం గురువు దైవము బంధువు ప్రాణమిత్రుఁడున్
వల్లభుఁ డీవె యంచు మనవా రనువారిని ద్రోసిపుచ్చియుం
జెల్లియొ చెల్లకో యిటులఁ జేరితి మూరట నందగోరి నీ
యుల్లమునందుఁ జేర్చుకొనెదో నిరసింతువొ చూడు మచ్యుతా!

ఉ. కుమ్మరిపుర్వు పంకమునఁ గ్రుమ్మరుకైవడి నంటియుంటకే
యిమ్మహియందు సంసృతిని నేము వహింతుము మే మొనర్చుకృ
త్యముల కీవె కర్త వని యధ్యవసాయముఁ జేయుచుందు మే
యుమ్మలికంబు గాంచము ప్రభూత్తము నిన్నుఁ దలంతు మెప్పుడున్

గీ. కామమునఁ గ్రోధమున స్నేహకారణమున
భయముచేతను సంబంధబాంధవమున
సౌహృదంబున నెట్లో నీజపము సేయు
నెడలఁ దన్మయుఁ డౌ నందురెల్లబుధులు.

చ. సరసతతోడ నిన్ను మనసార వరించి తరింప నెంచినా
మరమర లేక మమ్ముఁ జరితార్థులఁ జేయుము ప్రేమయున్ మనో
హరవిజయధ్వజంబును ధరావరణంబున శాశ్వతంబుగా
దొరఁకొనఁ జేసితి వనెడు దొడ్డయశంబును నిల్పు మచ్యుతా!

కం. సర్వశక్తుఁడవును గార్యసర్వసాధ
కుఁడవు ఘటనాఘటన సమర్థుఁడవు నీవు
బాలుఁడవు నయ్యు మాపాలి ప్రణయమూర్తి
వాదరింపుము కౌఁగిట నదుమునిమ్ము.

ఉ. నీరమణీయకోమల వినీలతమాలతనూ విలాసమున్
గోరని యట్టిభామ యది కోటి కొకర్తుక యైనఁ గల్గునే?
శ్రీరమణీమనోరమణ! చేతజూపాతర మారుసల్లు నిం
పారఁగ బాహుపంజరమునందు భరింపఁగరాదో మమ్ములన్.

సీ. హృదయకేదారము ల్పదు నయ్యెడువిధానఁ
ప్రేమామృతంబు వర్షింపరాదో !
వలపులరసమున స్మిళితమౌ ప్రణయంపు
నవబీజముల నందు నాఁటరాదో !
దలఁపులలోఁ గూర్మి మొలక లెత్తెడునట్టు
లధరపల్లవమున నదుమరాదో !
ప్రణయసస్యము పండి ఫల మిచ్చునందాఁక
మరుదోహదక్రియ ల్జరుపరాదో !

తే. క్షేత్ర బీజసంయోగముఁ జేయఁజాలు
చతురహాలికుఁడ వయ్యు భూసత్వ మెల్లఁ
దీయఁగారాదో ? హాయిగాఁ జేయరాదో ?
యేల జా గిట్లు సేయ గోపాలబాల !

సీ. బిడియమా ? కౌఁగిట బిగియించి, వగ ద్రుంచి,
సొగసించి కరుణించ సుందరాంగ !
తలవంపులా ? ముద్దు లొలికించి వలపించి
లలి ముంచి పరికించ లలితగాత్ర !
సరిపోలమా ? నిన్ను మరుబంతు లాడించి
మురిపించి, మెఱపించ మోహనాంగ !
పనికిరామా ? సేవ లొనరించి తనియించి
మనసు దీరి సుఖించ మదనమూర్తి !

తే. ఇంతబలవంత మేలనో? కంతుకేళి
యంతుఁ ఘాతగలాడి మెప్పింతు వనుచు
తలచి పిలుచుటచేన? గోపాలబాల!
చాలుఁ జాలింక బిగువులు చక్కనయ్య!

సీ. మోమోటపడితివా? ముజ్జులయ్యా! యింకఁ
గదలిరా! కౌగిట నదుముదాన
బెదరితివో యేమొ? మదనమూర్తి! మూడు
తలవెండ్రుకలనీడ దాఁగికొనుము
కోపమా మాపైని? గోపాల! చిక్కని
మోవిపానక మిత్తు ముదముగనుము
యలసిపోతివో? మోహనాంగా రమింపుచు
స్తనపీఠమందు విశ్రాంతిఁ గనుము

తే. బంతులాడింతు రార! విభ్రాంతి విడుము
కంతుకేళిఁ దనర్చి సౌఖ్యమును గొమ్ము
వలచివచ్చిన చెలుల నవ్వలనుఁ ద్రోయఁ
గలిమి కాలను దన్నెడు ఫలము కదర.

సీ. నవమన్మథుఁడ వీవు యువతీమణుల మేము
నాడ రా వేల సయ్యాట లొప్ప
గోపతివీవు ని న్నోరుగోవుల మేము;
కోపుఁ జూపింప సంకోచ మేల
మధుపరాజవు నీవు మధురపుష్పము లేము
మధుమరందముఁ ద్రావ మనసురాదొ
స్వాతిమేఘుఁడ వీవు చారుశుక్తుల మేము
వలపువానలఁ జల్లుతలఁపు గొనవొ

తే. స్రష్ట వీవు యోగ్యంపుక్షేత్రముల మేము
ప్రణయబీజముల న్నాఁట భయ మదేల
జాలి లేదయ్యొ నీకు గోపాలబాల
యెంత యని వేడుకొందు మోహా వింతబాల!

సీ. పూలడోలికలలో లాలించి సోలించి,
జోలఁ బాడెదమురా! బాలకృష్ణ!
యందాలకోనలో హంగురంగులు నేర్పి
హాయి హా యనిపింతు మంగజాంగ!
వలరాజు కులుకులఫలము లర్పించియు
ముదముఁ గూర్చెదమురా మోహనాంగ!
మధుపాత్ర నెత్తి కమ్మగ నోటికిత్తుము
గుటగుటఁ గోలరా కోమలాంగ!

తే. మోజుగా నని నీవు దెల్పు నామజుఁగుపిక్క
గఱపి, తెఱపి కాంచెదము ముమ్మరము దీరి
హార! ముదమార దమిదీరఁ జేరరార!
మారసుకుమార! మోహనాకార! ధీర!

సీ. అనుహూపవరుఁడ వై హాయిగా విహరించి
యేలుకోవయ్య యిం కేల జాగు
తాళలేము విరాళిఁ దూలించి సోలించి
నే లెంచి పాలించ నేల చలము
మగవాని కేలరా బిగువు నొయ్యారమున్
జాలులే యందు కీ బేలతనము
అభినయించెదు తీరు నరయ లేమా మేము
వగ లేలరా మాడతగులమునకుఁ

తే. జిక్కియున్నవి మనసులు చేరఁదీసి
పారముం గని సంతోషపడుము మమ్ముఁ
గారణము లేక మారునిబారి కప్ప
గించి నొంచుట మానరా! కృష్ణదేవ!

సీ. అందాలు చిందుచు నానందసస్యముం
బండించుకొన నేర్చు ప్రణయవల్లి
యూరించి మరుకేళి పూరించి లలి వీణె
సారించు నొయ్యారి జాణకత్తె

కళలూరు వలరాజు చిలిపిచేతలఁ గోతు
నెనయించి తనిపెదు వనజగంధి
ప్రణయవారాశిలో మునుకలు వేయించి
మోహదాహము దీర్చు ముద్దులాడి

తే. యింద ఱెన్నివిధాల నీపొందుఁ గోరి
కుందుఁ జెందిన ననుతాప మంద వేల
సుందరీ లోచనచకోరచందిరుఁడవు
మందమేలము లేల గోవింద కృష్ణ!

సీ. నీకు హృదయము లే దేమొ నిన్నుఁ గోరి
కుసుమకోమలగాత్ర లే గోపభామ
లెల్ల మారునిచేఁ జిక్కి హీనతఁ గన
నాదరింపవు గమనింప నబలమనసు.

గీ. అనుచు నెఱజాణ లాకకొంద ఱటు వచోవి
లాసముల హావభావలీలలఁ జెలంగి
తను నిరుత్తరుఁ జేయ నతనువినోద
మగ్నుఁ గావింప బూనిన మర్మ మెఱింగి.

మ. తనయాలింగనమున్ మదిం దలఁచి ప్రేతన్ వేడుకొన్నట్టి య
మ్మనుజే గోపిక తోట నెంచి శపథమ్ముం దీర్పఁగా విశ్వమో
హనుఁ డాతం డపు డాత్మమూర్తి యయి యాయబ్జాతపత్రాక్షులం
గని కోర్కుల్ ఫలియింపఁజేసె వివిధాకారంబు లింపొందఁగన్.

క. అటఁ గృష్ణుం డిటఁ గృష్ణుం
డెటఁ గన్నను గృష్ణుఁడే రహిం జెలువొందెం
గుటిలాలక లందఱి కె
చ్చటి కచ్చట నొక్కఁడై వెసన్ మురిపించెన్.

వ. ఇట్లు వర్తించుచు భువనమోహనుం డతం డక్కామ మోహితల
మోహంబు మాన్పఁగోరి యదృశ్యుండైన

ఉ. దిక్కులు పిక్కటిల్లునటు దీనముగా వెడమాటలాడుచున్
మక్కువ మిక్కుటం బయిన.మానిను లోర్వక పిచ్చి పట్టిన

ట్లొక్కెడ నిల్వకే చని మహోగ్రవనంబున నెల్లచోటులన్
జక్కఁగ బారఁజూచి తమస్వామిని గానక ఖిన్నచిత్తలై.

సీ. ఓమాలతీలతా! మామనోహరుజాడ
దెలిపి మాజీవముల్నిలుపుమమ్మ!
యశ్వత్థవృక్షమా యతఁడు నీవే యంద్రు
నీవెఱుంగవె వాఁడు పోవుదారి
తెలుపరాదమ్మ యోతులసిమాతా! నిన్నుఁ
గాదని ప్రియుఁడెట్లు కదలఁగలఁడు
సేలతమాలమా నిన్నుఁబోలినవాని
జాడ దెల్పిన నేమికీడు-మూడుఁ

తే. బద్మలోచనములనేఁ బ్రపంచములను
గాంచువటరాజమా నీకుఁ గానఁబడఁడె
గోపికా చిత్తచోరుఁడు గోప్యవిధులఁ
దెలిపి మన్నింపరాదొ మావెలితి దీర.

గీ. ప్రేమహాసావలోకనప్రియము గూర్చి
గోపికాచిత్తధనములఁ గొన్నయట్టి
చోరుఁ గనుగొంటిరా మీరు చూతపనస
తాలతక్కోలమాలూరతరువులార!

ఉ. ఎంతటిపుణ్యశీలవొ కదే ధరణీరమ నీవు గోపికా
కాంతుని పాదరేణువులు గాంచెద వెప్డు వరాహమూర్తియై
వింతగఁ గౌఁగిలించెదు పవిత్రఫలంబొ త్రివిక్రమాకృతిం
బంతివిధానఁ ద్రొక్కఁనశుభంబొ తలిర్చె ననంతశోభమై.

తే. అనుచు నెలఁతలు కృష్ణమయమ్ములైన
స్వాంతములు మేఱమీఱి విభ్రాంతి దనర
భ్రమరకీటకన్యాయంబు పరిఢవిల్లఁ
గృష్ణలీలల నటియించు రెలమి వొలయ.

కం. పూతనకీతి నటించెదు
నాఁతి యొకర్తుకకుచంబు నాయకనటనా

ఖ్యాత మజొక్కతె గుడుచుచుఁ
జేతము రంజిల్ల విందుఁ జెందఁ దొడంగెన్.

సీ. కృష్ణశిశువట్లు లేడ్పు నటించి యొకత
శకటదనుజునిఁబోలి నాటకము నాడు
తలిరుబోడిని గా లెత్తి తన్ని వేసి
చెలఁగి భావప్రదర్శన ల్చేసి రట్లు.

సీ. నాఁతి యొకతె తృణావర్తనటనతోడ
బాలకృష్ణునట్టి బాలికఁ బట్టి యెత్తి
గాలిపడగవిధాన శృంగారనటనఁ
జేసిమెప్పించెఁ దన తోడిచెలుల నెల్ల.

సీ. ఒకత కృష్ణాభినయము వేఱొకత బకుని
నటనఁ బూని యథావిధి నాటకమ్ము
నాడి సంతృప్తచిత్తలై యతివలెల్ల
కృష్ణుకీర్తి వర్ణించుచుఁ గెఱలి రిట్లు.

కం. బలరామకృష్ణమూర్తులు
వలె సతు లిర్వురు నటింప వత్సములగతిన్
జెలు లెల్ల నభినయించుచుఁ
బలుభంగులఁ గృష్ణయశము పాడిరి వేడ్కన్.

ఉ. పిల్లనఁగ్రోవి నూది యొకబిత్తరి కృష్ణునిఁబోలె నావులం
జల్లగఁ జేళ్ళతోఁ బిలువఁ జానలు గోవులకీతి నేకమై
మెల్లగఁ జేర వచ్చి తమి మించి ముకుందునినాట్యకర్తతో
నుల్లసమాడురేవఁ గడు గొప్పగ నర్తన మాడి రర్యోషన్.

సీ. కృష్ణవేషధారిణి యైనకృష్ణవేణి
యురగకాళియనర్తకి శిరముపైనఁ
జగణములు మోపి యాడుచు సరభసమునఁ
గృష్ణతాండవ మని హరికీర్తి నొడువు.

సీ. కృష్ణుఁడను నేను గల సంతృప్తి గనుఁడు
భయ మదేల గోవర్ధన పర్వతంబు

నెత్తెద నటించుఁ బయ్యెద నెత్తి పట్టి
గోపిక యొకర్తు హరిలీల గుర్తుఁ జేసె.

గీ. ఏను కృష్ణుఁడ గోపిక లీరు వీఁడు
కట్టుపుట్టములను గొని చెట్టు నెక్క
దనుచు నొకలేమ చెలులపీతాంబరములు
పట్టి లాగుచు గగ్గోలు పరపఁదొడగె.

గీ. అజగరంబువోలె నభినయించుచులతాంగి
నోరు దెఱచి మ్రింగుతీరు జూపి
చెలుల భీతిగొల్ప శ్రీకృష్ణనటి దాని
గళము నొక్కి క్రీడ సలుపఁదొడఁగె.

వ ఇట్లు వర్తించి యాభీరలతాంగులు వెండియుఁ గృష్ణుని గోర్తలై

సీ. సంపూర్ణ శారద చంద్రబింబాననుం
గంటివా నీవు? మాకందశాఖి!
శ్యాముఁడే లోకాభిరాముఁడే అభినవ
కామునిం జూచితే కల్పవల్లి!
గోపికావ్యాచ్చోరు గోపీవరకుమారుఁ
గనుఁగొంటివటవె యోప్రణయలతిక!
మఘుతులసీవనమాలా విరాజితుఁ
గృష్ణుఁ గాంచితె కేతకీలతాంగి!

గీ. . సుందరీ హృదయాకాశచందిరుండు
మదనమోహన సత్కళామందిరుండు
ప్రణయసుందరు గోపాలబాలకృష్ణు
గంటిరా? లతాతరుకుంజకాంతలార!

సీ. కోయిలా! నీ విట్లు కులికి కూసెద వేల?
హరిగాత్రమాధుర్య మందఁగలనె?
వనమయూరీ! త్రుళ్లిపడి యాడఁబోకుము
నీకన్న వెన్నుఁడే నీటుకాఁడు

మాధవీలత ! యింతమద మేలనే ? మమ్ము
బొందెడు హరిరీవిఁ బొందఁగలవె ?
హరిణమా ! పోతర మది యేలనో కృష్ణు
నేత్రచాలనకీర్తి నెగడఁగలవె ?

గీ. నీలజీమూతమా! గర్వ మేల నీకుఁ
గృష్ణమైచాయ సొబఁగు వహింపఁగలవె ?
ననుచు గోపిక లెల్ల రవ్వననునందు
తిరిగి తిరిగి వేసారిరి హరిని వెదక.

ఉ. నల్లనివాఁడు రేవెలుఁగునవ్వులవాఁడు విలాసవైఖరు
ల్చల్లెడువాఁడు జవ్వనులస్వాంతములననువాఁడు చేతిలోఁ
బిల్లనగ్రోవివాఁడు శిఖిపింఛము మౌళి ధరించువాఁడు సం
ఫుల్లసరోజనేత్రుఁ డగు ముద్దులకృష్ణునిఁ జూచియుంటిరే.

వ. అనుచు నాతన్వంగులు

చ. కనఁబడినట్టి సర్వలతికాతరుగుల్మనికుంజవారమున్
బని గొని ప్రశ్నఁ జేసి యవి పల్కకయున్న విలోలచిత్తలై
కనలుచు సూత్రభంగ మగుగాలిపటంబులువోలె సొచు న
వ్యోమమున సంచరింతు రొక వంకయు డొంకయు నాఁక తేకునన్.

సీ. వల్కజ! మ మ్మింత గలఁతఁ బెట్టెదుకదా
మాభర్త వచ్చి నీమద మడంచు
త్త మాడెదవుగా? నెలరాజ మాతోడఁ
బర్వమునాఁడు ని న్బాము కఱవ
మలయసమీరుఁడా మత్తిలఁబోకుము
హరి వచ్చి నీపొగ రణపఁగలఁడు
ఎలనాఁగల హసింపఁ దలఁచితేమొ వసంత!
తొలఁగుము కాలము దరియవచ్చె

తే. భర్త నెడఁబాసి విరహతాపమున గ్రుస్గు
ప్రమదలను గేలిసేయుదే రజనిచూడు

రేపు మొదలుగ నీపాటు తీపి చెడును
ననుచు సాక్రోశ లై సతు ల్వానటఁ గనుచు.

సీ. కమ్మని హరిముద్దు కొమ్మరో గొనుమంచు
ముగుద యిం కొకతెను ముద్దులాడు
నధరసుధారస మానుమా యని యొక
యింతి వే ఱొకత కందిచ్చు బెదవి
వలరాజు కేళికిం దొలికాన్క యని స్తన
మంజరుల న్బట్టుమగువ యొకత
వనిత నిం కొకతఁ బైకొని కృష్ణుఁ డేల నే
యని పల్కి మరుకేళి నభినయించు

తే. నిట్లు నానావిధంబుల నింతు లధిక
ప్రేమభక్తి విశ్వాసము ల్పెనగొనంగ
వలపు దులకించు హరిఁ గృష్ణుఁ దలఁచి తలఁచి
నిముసము యుగమ్ముగాఁగ గాలము గడుపుచు.

క. ఎలుగెత్తి భోరుభోరున
గలకంఠవినాదములను గామిను లెల్లన్
వలవల నేడ్చిరి పెన్నిధి
తొలఁగిన పేదలటు భరము దుర్వహ మాటన్.

చ. హలకులిశ ధ్వజాంకుశ నవాంబుజరేఖలు పొల్చునడ్గు జా
డలు పులినస్థలంబున హఠాత్తుగఁ దోఁచినఁ జూచి వెంటనే
చెలు లవి కృష్ణమూర్తిపదచిహ్నము లంచు నెఱింగి యాతఁడే
కెలకులఁ గేగె నంచుఁ బరికించుచు నేగిరి యంద ఱేకమై.

చ. హరిచరణంబులం దగులున ట్లొకకామినిపాదచిహ్నముల్
పొరయుచునుండ నొండొరులు మోములు ద్రిప్పుచుఁ జూచి కంటిరే
దురితుఁడు మమ్ముఁగాదనుచుఁ దొయ్యలి నొక్కతవెంట నంటియు
దిరుగుచునున్నవాఁడు మదిఁ దీరనికూరిమిఁ జేరియుంటచేన్.

ఉ. తుండముఁ దుండము న్గలిపి తోరముగాఁ బయనించుచుండు వే
దండకరేణుదంపతుల దర్పముతో నలకృష్ణుపై భుజా

దండము మోపి యోసరిలి తన్వి యొకర్తుక హాయిహాయిగా
నండజవాహునిం గలసి యాడుచు నేగెడుజాడఁ జూడుఁడీ!

మ. అరరే! యెంతటిపుణ్యభాగినియొగా యాలేమ? త్రైలోక్యసుం
దరుహృత్పీఠము నెక్కఁజాలినది సత్తామాత్రకేళీవినో
దరహాస్యార్థము నెల్లఁ జూఱగొనెఁ బ్రాప్తం బన్న నట్లేకదా!
హరియుం దానికిఁ జిక్కిపోయె మదనవ్యామోహపారీణుఁడై.

వ॥ అని పరితపించు నమ్ముగువలు రోషాతిశయంబున

సీ. మొగ్గదంతములతో మూఁగన వ్వేందుకే?
మల్లికా! తెలియవా మగువమనసు
మొగలిరెమ్మా! నీవు మగనిజో లెఱుఁగవా?
వెక్కిరించెద వేమె రెక్కలార్చి
రంగుపువ్వులచీరె రమణమీఱుననియా
కుంజమా! మముఁ గాంచి కులుకుచుందు
వాఁడుదానవెకదా! యుపహసింతువె మమ్ము
మాలతీ! జతగాని మరులుగొనవ?

తే. యింతవిడ్డూర మేలనే! యెన్నఁడేని
వలపుఁదీ పెఱుఁగకయుండె వకుళతరువ!
యెంతయెల్లిద మైతిమే యిందఱకును
మామనఃపతి మము వీడి మపలుకతన.

సీ. హరాంతకారివి కాన కంతుఁడా! శశిమాళి
కంటిమంట న్నిన్నుఁ గాల్చివేసెఁ
జవరాంద్ర నేడ్పించుజడుఁడ వౌటనె శశీ!
పర్వపర్వమున ని న్బాము గఱచు
వెన్నెలా! నీవిట్టివెటకారి వౌటనే
క్షయరోగి భర్తగా సంభవించె
విరహిణీచిత్తములీ తఱుగురజని నిన్నుఁ
దామసు లందుకే తగిలియుందు

తే. మలయపవనంబ! నీయహంభావ మరసి
కోదె విధి నిన్ను పాఁపలోకమున కెల్లఁ
బట్టి మ్రింగుం డటంచు నేర్పా టొనర్చెఁ
బాప మది పండదే యట్టివారి కైన.

ఉ. అందఱకు న్ననుష్టి యయినట్టి ముకుందుని మోవి తేనియల్
సుందరి యొర్తు గూఢముగఁ జూఱగొనం గని యోర్చియుందుమా?
యందఱ మేకమై చని మహాత్ముని నాతని చెల్మికత్తియన్
ముందను లాగి యద్దనము మోహవిలాసము దూసిపోవఁగన్.

చ. అదె కనుఁగొంటిరా సతిపదాంకము లచ్చటఁ గానరావు తా
ముదితుఁడు గాన నెత్తికొని మోసెదుఁగా వలె దాని నెత్తిపైఁ
బదములు లోఁతుగా దిగినభంగి కనంబడుఁ గామదాసుఁడై
పొదలెడుకృష్ణుఁ డేఁడ? మము బొందుట లేద యటంచు దీనలై.

కం. ఇదిగో మూఢుఁడు జారిణి
పదచిహ్నము లున్న విచటఁ బాదపముకడన్
ముదితను దించి సుమంబుల
నదయుఁడు కోసినవిధంబు చక్కఁగఁ దోఁచున్.

మ. ఇదిగో యిచ్చట గూరుచుండె సతితోఁ గృష్ణుండు సోల్లాసియై
ముదితారత్నముకొప్పులో నిడె సుమంబుల్ ప్రేమతోఁ గాంచుఁడ
ల్లదె! చెల్లాచెదరౌ దళంబులు మరువ్యాపారము ల్దానితోఁ
బొదవంబోలును బాపురే యిది కడున్మోసంబు మా కెల్లనున్.

చ. అదె మునివ్రేళ్ళపై నిలిచినట్టులఁ బాదము లంటి యంటుకే
ముద మొదవించుఁ గన్గొనుఁడు ముద్దులరాణికిఁ గొప్పు దిద్దఁగాఁ
బదముల నెత్తఁబోలుఁ బరభామినితోఁ జెలగాట మాడఁ దు
గ్మనుఁ డయిపోయెఁ గృష్ణుఁ డని మానిను లేడ్చిరి దుఃఖమగ్నలై.

గీ. ఆత్మరతుఁడు నాత్మారాముఁ డతఁడు స్త్రీవి
లాసములకు లొంగనివాఁడు మోసకారి
కామదాసుల దౌష్ట్యముం గలుగుఫలము
దెలుప వర్తించె నట్టు లాచెలులఁ గూడి.

గీ. ఇట్లు గోపికలెల్ల శ్రీకృష్ణుచేష్టి
తములఁ జేయుచు వెదకుచుఁ దమి దలిర్ప
మైమఱచి సంచరించిరి మదనమూర్తి
వెంటనంటిన సతితోడ విశ్రమించె.

క. నాదే భాగ్యమటంచున్
శ్రీదయితునిఁ బొందినట్టి చెలువ దలఁచుచున్
బ్రోదిఁ జెలంగుచుసుంతయు
మీఁదెఱుగక పలికె కొలఁది మించి విభునితోన్.

గీ. తలిరుటాకులఁ బోలుపాదములు తొగరు
వన్నె గన్నవి నడువఁగా భార మయ్యె
నన్ను వహియించి నడువు మోవన్నె కాఁడ
యనుచు గర్వమునం బల్కె వనజగంధి.

ఉ. చేతులు సాచి రమ్మనుచు శ్రీపతి పిల్వఁగ మందయానయై
బ్రీతిని జేరవచ్చి భుజపీఠి వహింపఁ దలంచుచున్న యా
నాతిఁయహంకృతిం గడుప నందకుమారుఁ డదృశ్యుఁ డయ్యెఁ గే
లూఁత దొలంగి నేలఁబడి యుగ్మలి భగ్నమనోరథంబుగన్.

ఉ. కూరిమి దీరినంతటనె కోరి వరించినదానికన్నులం
గారము గూరి పారెదవ? కాముకుఁడా యిది యేటిమాట? యేః
తీరున నమ్మవచ్చు గడిదేరినమీమగజాతి నయ్యయో!
యేఱు దఱించి తెప్ప రగిలించెడు చందము లిట్టివే కదా?

క. నీవె సర్వస్వం బని
భావించి యభీష్టములను బరిపరివిధులన్
గావించి నిన్నుఁ గొల్చిన
సేవాఫల మిట్టిదాన? శ్రీహరి! కృష్ణా!

గీ. చెట్టు నెక్కించి మూలముఁ జెండినట్లు
పట్టు దప్పించి నేలకు నెట్టినావు
కట్టిడి కృతఘ్నుఁడవు నిన్నుఁ గట్టుకొన్న
నిట్టికృతి గాక సౌఖ్యము లెట్టుగలుగు.

గీ. పూవులోఁ దేనె పూర్తిగాఁ ద్రావినంత
మత్తు తల కెక్కి పాఱెడు మధుపమట్లు
నావయస్సుధఁ బీల్చి యున్మాది తెఱఁగు
చెప్పి చూపక పోదువా చిన్నికృష్ణ!

గీ. అమృతముం గ్రోలుదానికి హాలహలము
ద్రావ నర్పించి చల్లగా దాఁటుకొంటి
విట్టిదేకద నీ ప్రేమ యింతులందు
నాకుఁ దలవంపు గూర్చి తనాగరకుఁడ!

ఉ. నీనటన ల్దలంచి నవనీతమనస్కుఁడ వంచు నమ్మి నీ
వే నను నుద్ధరింతువని, యింతికి భూషణ మైనమానముం
గానుక వెట్టినాను; మమకారము కోరినకీర్తిఁ దీర్చితిన్
దేనియపూతకత్తి వని తెక్కలి నేరకపోయితింగదా!

ఆ. వె. మ్రానిలోఁజేవ మనుజులో మర్మ మెవరు
తెలియలే రనులోకోక్తి తెల్ల మయ్యె;
మాయలకుఁ బుట్టినిల్లు నీమనసు దాని
లోతుఁబాతులు దెలియ నాచేత నౌనె?

ఆ. వె. లేనిపోనిప్రేమ లూని చానలమాన
హానిఁ జేయు టేమిన్యాయ మనుచుఁ
బూనుకొంటి వంతపూచకో లైరొక్కో!
మానవతులు నీకు మాయకృష్ణ?

ఉ. ఎన్నివిధాలుగా నభినయించితి వావలరాజుచిన్నెకున్
వన్నెలు దీర్చి దిద్దినటు వర్తిలుచుంటివె యేడఁ బోయె నీ
మన్నన లన్ని కాంతయెడ మక్కువ లెక్కడ దాఁచి తయ్యయో!
యన్నియు బూటకంబులటరా యదిరా! కుహనావిలాసుఁడా!

ఉ. కమ్మనిమోవిపానకము గానుకఁ బెట్టి, కడానిబంతులన్
సమ్మతిఁ జేతి కిచ్చి, మనసార ననంగునిసంగరంబులో
ముమ్మరముం ఘటించునవమోహిని న న్విడనాడి యొంటిగాఁ
గ్రుమ్మరుచుంటి వెందులకొ? ఘోరవనంబున నోయికృష్ణుఁడా!

గీ. వలపు దల మీఱ చేతలు సలిపి సలిపి
ముద్దుముచ్చట్ల జడివాన ముంచి తేల్చి
యులుకుఁ బుట్టించి విడనాడు ఫల మదేమి
గాంతువో! కృష్ణ! తఱితీపికడఁ లేల ?

గీ. మాట మాత్రము రతనాలమూట విప్పు
నవ్వులో తేటవెన్నెల నొన్వనాడు
చేతలో మాట లూరించుఁ జిత్తములను
గాని వలపల యేడ్పింతు కామినులను.

మ. మనదాంపత్యసుఖంబు నిత్యమని, శుంభన్మోదవారాశిలో
మునక ల్వాయిగ వేయవచ్చు నని, సమ్మోహానురాగార్థమౌ
నని, యూహించితిఁ గాని యివ్విధముగా నట్టేట నాపుట్టి ముం
చు నిషాదార్థముగాఁ దలంప నకటా! చోద్యంబు నీచెయ్దముల్

వ. అని వాపోవుచు గుండె బెండువడఁ బర్యాలోచనాధీనయై
వనమం దొంటరిగాఁ జరించునెడ నావామాక్షి వీక్షించి, త
క్కినగోపాంగన లెల్లఁ జేరుకొని, శ్రీకృష్ణప్రభావంబుఁ జె
ప్పిన నాలించి, తదీయవృత్తులకు స్తంభీభూత లై యెల్లరున్.

శా. ఔరా! యెంతటిమోసగాఁడు హరి నిత్యానందదుం డంచునున్
నీరేజేక్షణ లెల్ల గోరెదరు కానీ వారియాంతర్యము
ల్కారాకూరముఁ జేసి నొంచుటయొ యాకష్టాత్మకృత్యంబు మా
నాకీలోకముపట్ల నాతని దురన్యాయ్యంబు సామాన్యమే.

ఉ. చిక్కఁడు వాఁడు కాఁ డతఁడు చిక్కియు దక్కఁడు ప్రక్కలాటలే
ద్రొక్కును గాని నిక్కమగుత్రోవను జూపఁడు చూపినంతనే
మక్కువ లేనికక్కురితి మానసముల్ల టెయించు నక్కటా
యిక్కరణి న్వ్యధించుటది యెందుకొ నమ్మినముద్దుగుమ్మలన్.

మ. మనస్త్రీజాతికి సిగ్గుమొగ్గను నదేమాత్రంబయే నున్న నా
తనితోఁ గాపుర మింకఁ జేయకుఁడు కాంతాద్వేషి యై మమ్ము నొ
ల్లనివానిం బ్రతిమాలి పొందనగు సల్లాభంబు లే ముందు నో
వనితారత్నములార! మానుఁడిఁక నవ్యాజానురాగంబులన్.

చ. చని పులినస్థలంబుకడ శర్వరిశేషముఁ బుచ్చి ప్రొద్దుటన్
మనమన యిండ్ల కేఁగుదము స్నానము ధ్యానముఁ జేసి వీడిపో
యిన గజదొంగ నమ్ముకొని యేల వృథా మనకాపురంబులన్
హాననముఁ జేసికోవలయు నంగనలార యటంచు నొండొరుల్.

వ. మనముల నిశ్చయించుకొని మానిను లెల్లరులేచి చయ్యనన్
జని యమునానదీతటవిశాలసమున్నతసైకతస్థలం
బున వసియించి కృష్ణపతిపూర్వకృతంబుల వల్లెవేయుచున్
వనట భరింపలేకునికి వావిరికన్నుల నీరు నించుచున్.

మ. ఇదమిత్థం బని కృష్ణు చెయ్దముల నూహింపంగ దుస్సాధమై
ముదితల్కొందఱు చందురుఁ డనుచు "సమ్మోహాస్త్రుఁడేమో" యట
చది కా "దీతఁడు విష్ణుమూర్తి" యని యౌనౌఁ గాదు కా దంచు క
ర్మదవృత్తంబు లి వేమిటంచును నసంబద్ధంబుగాఁ బల్కుచున్.

చ. టక్కటమారివిద్యల బడాయి హడావుడిబారుఁజేయుచున్
జక్కనిచుక్కలన్ వలపుచక్కిలిగింతలు పెట్టిపెట్టి కై
పెక్కి విరాళి సోలిన సుభిల్లున నేలకుఁ ద్రోసి చక్కగాఁ
ఒక్కబలంబు జూపి కనుపింపఁడు మాయలమారి యక్కటా!

ఉ. తక్కుచు దారుచు న్మరులు తాళములీలల మేళవించుచున్
గ్రక్కునఁ జేరవచ్చి తనకౌఁగిట నొత్తుచు ముచ్చటాడుచున్
జిక్కనిమోవిపానకము జిందుచుఁ జెందుచు హాయి హాయిగా
మక్కువదీరు దీర్చుఁ మటుమాయ మగుం దమి తీరిపోయినన్.

ఉ. అక్కునఁ జేర్చి ముద్దు లిడి యౌవనచిహ్నము లంటి హాయిగాఁ
జెక్కిలి నొక్కి మోవి గొని చిన్నెలు దీర్చి యనంగుకేళిలో
నొక్కులు నొక్కి మాటిడెదనుత్కటతం గిలిగింతఁ బెట్టి మా
మక్కువఁ దీర్చు స్వామి యిఁక మాకుఁ గనంబడఁడా తలోదరీ!

ఉ. ఎక్కడ నేర్చెనో వలపు లిట్టివి యెంతమనోహరుండె? యా
చక్కెరవింటివానిలలిసాములు గోములు దీర్చువేళలో

నుక్కిరిబిక్కి గాదనుక నుగ్మలి వీడఁడు మెల్ల మెల్లఁగాఁ
జొక్కి లతాంగు లాతనికి జోత లొనర్తురు ముమ్మరంబుగన్.

ఉ. అట్టివిచిత్రవర్తనుని నయ్యయొ వీడి భరింపవచ్చునే?
యెట్టిఁడునైన నేమి యలయించిన నేమి? మనోజరాజ్యసా
మ్రాట్టుపదాంబుజంబులసమక్షమునం దొకలిప్తకాలమున్
మెట్టినఁ జాలదే? యువతి మేకొనుకాఁకలు తీఱిపోవవే?

క. రతిసుఖసారము నెఱిగిన పతితో
నొకరేయి సౌఖ్యపడుటయె చాలున్
స్థితి గతి దెలియని విభుతోరతి
వేయేండ్లైన నేమి రమ్యము సతికిన్.

క. అతని విలాసము లన్నియు
నతను విలాసములె కడఁకలన్నియు మరుమేల్
జతనములే హరిఁ బొందిన
నతివా జన్మంబె ధన్య మయ్యెడు జగతిన్.

ఉ. పుట్టిననాఁటఁగోలె మనసొంతలనే వసియించుచుండియున్
గుట్టును రట్టుఁ బెట్టఁదగు కొంటెపను ల్పచరించుచుండఁగా
వట్టివిగాఁ దలంచి వలవంతల గాలమువ్యర్థపుచ్చినా
మిట్టి విలాసమూర్తి యని యిప్డుకదా గ్రహియింతు మీఁతసిన్.

ఉ. జీతము లేనికొల్వునకుఁ జేరితి మిందఱ మందుచేతనే
ప్రీతి దొఱంగె దీవు వెతఁబెట్టెదు నీకమనీయలోక వి
ఖ్యాతవినీలవిగ్రహము గన్నులపండువు కాఁగఁ జూచుమా
చేతము లొప్పుకోవు బుజుసేవలు సేయక మామనోహరా!

ఉ. నీవు యశోదపుత్రుఁడవె? నీరజపత్రవిశాలనేత్ర! కృ
ష్ణా వరదా! ముకుంద! జగదాత్మవు సాక్షివి సర్వసాక్షివై
భూవలయంబు లేలు హరిమూర్తివి లోకవిడంబనార్థమై
దేవహితంబు గోరియకదే? జనియింతువు గోకులంబునన్.

ఉ. యాదవవంశమండనుఁడవై జనియించి నిరంతరాజ్ఞతా
ఖేదవిలోలమానసులక్రించుఁధనంబు హరించి సర్వదా

యాదుకొనంగ నానభయహస్తము నొదలలందు మోపి స
మ్మోదము గూర్పవయ్య నినుఁ బొందినమమ్ము ననుగ్రహింపుమా

క. నీముఖసందర్శన మిడి
వ్యామోహము దీర్పరాదొ వలచినసతులన్
బాములఁ బెట్టుట చెల్లునె?
స్వామీ దయ చేయు మింక సన్నిధిఁ జేరన్.

క. నీవే మే మని మేమే
నీవని నిర్భేదబుద్ధి నిను సేవింపం
దీవరము నొంది యుంటిమి
రావే దర్శనము నీవె రామారమణా!

సీ. బ్రహ్మేంద్రరుద్రాదిభవ్యు లెవ్వానిపై
హృదయపుష్పంబు లర్పించుచుంద్రు
రిందిరాదేవిహృన్మందిరమున నెవ్వి
పదిలముగా నిల్పిభజన సేయుఁ
కాళియ భోగిభోగములపై నెవ్వవి
హృద్య నర్తనము వర్తించి యించె
జిజ్ఞాసువు లెవాని సేవించి భావించి
నిర్వాణపదమున జేరుచుంద్రు

తే. రట్టి మీపాదకమలము లబ్జనేత్ర
మాదువక్షోజముల నిల్పి మమతదీర
నర్తనము సేయరాదొ?మీనాంకు భీతి
మాన్పఁగా రాదొ నిర్దయ మానరాదొ.

సీ. పాపకూపమునుండి కాపాడె దనుటకు
నఘదైత్యవధ సాక్ష్యమై రహించు
విషయవిహ్వలచిత్తవిషహారుం డనుటకుఁ
గాళీయుచరిత తార్కాణ మగుచు

గర్వాపహృతిశాన్యక ర్తృత్వము వచింపఁ
బర్వతోద్ధరణము సర్వసాక్షి
భక్తప్రపాలనపాండితిఁ బ్రకటింప
వివిధదానవవధావిధము గుఱుతు

తే. కామదాస్యనిరోధము కడఁకఁ జూప
మాదునీప్రస్తుతావస్థ మహితసాక్షి
యిన్ని యాదర్శములు నీవు వెన్నుఁడ వని
తెలుపుచుండినఁ దెలియ మో దేవదేవ!

సీ. జ్ఞానకర్మకాండలు మాదుస్తనయుగంబు
వానిపై జ్ఞానసంప్రదపాదయుగము
మోపి మరుతాప మనుభేదబుద్ధి మాపి
పాలనము సేయరాద గోపాలబాల!

సీ. అతనుతాపము కా దిది కృతకపాప
దీపితావస్థ దీరెడుదివ్య పథము
బాలగోపాల మాపాలిప్రభుఁడ వౌచు
నేలుకోవయ్య వలరాజులీల దేలి.

మ. అనఘా నీ వుపదేశమిచ్చు నల సోహం బ్రహ్మ యన్వాక్యముల్
వినుచున్ జ్ఞానకళాప్రదీపముల నుద్వీక్షించుచున్ సర్వదా
మనసానందముఁ జెంది పొందుగను బ్రహ్మానంద సారంబు గ్రో
ల నపేక్షింతుము జాల మేల నిక? లీలాబాలగోపాలకా!

శా. సంసారానలతప్త జీవదమునున్ జ్ఞానైకసమ్మాన్యమున్
శంసార్హంబును పాపమోచనమునున్ శ్రావ్యంబు నౌఁ గాథ? కో
కంసారాతి భవత్కథామృతము యోగ్యప్రాప్తమై దుఃఖవి
ధ్వంసప్రజ్ఞఁ జెలంగి ప్రోచునుగదా బ్రహ్మాండమున్ సర్వమున్

తే. ముక్తికాంతానివాస మై మొనయునదియుఁ
బాపహార మైనత్వత్కథాభవ్యసుధను
మనన మొనరించి మథియించు జనులు కనరు
జననమరణ ప్రవాహ సంసక్తి దేవ!

—* గోపికా గీతలు *—

క. హరి! కృష్ణా! యని యొకపరి
మురిపెముతోఁ బిలువవచ్చు మోహానుడవఁటే
పరిపరివిధములఁ బిలిచిన
దరిఁజేరవు ముద్దు దీర్పఁ దలఁప వ దేలా!

క. పరిశుద్ధాత్మల మగుదుమొ
దురితలమో నీకె తెలియుఁ దుహినాంశుముఖా!
దరిసెన మీయ వ దేలా?
పరితాపము దీర్చి బ్రోవ భారము కృష్ణా!

క. గిరిధర గోపాలా శ్రీ
కర హరి బాల సామగాన విలోలా!
వరదాభయశీలా గో
పరిపాలనఖేల దుష్టపాపాభీలా!

క. సురపోషణ భవశోషణ
వరగుణభూషణ వినోదభూషణ తరుణీ
వరమానససంతోషణ
పరభీషణ నందగోప వంశాభరణా.

క. గుణశేఖర! రణభీకర!
ప్రణయవశీకర దయార్ద్రభావాకర శ్రీ
వనితాచిత్త విహారా!
ఘనకరుణాకర వినోదకర గోపాలా!

క. పరమార్థంబులఁ ద్రచ్చియు
కుఱుతుగ జూపించునట్టి గురుఁడవు నీవే
తరుణులమొఱ వినకుండిన
పరులెవ్వరు చూతురయ్య పావనమూర్తీ!

మ. మదనోద్దీపన హేతుభూత మగునీమర్మంబు సాంకేతిక
ప్రదలక్ష్మీనిలయంబు పేరురము సంభావించి వీక్షించి యం
గద దీరం భ్రమజెందినాము సులువై కందర్పు దర్పాగ్నిలో
మొదలంటం గుదియింపగాఁ బడితి మంభోజాక్ష నిన్నానకే.

గీ. చాతకములట్లు మాకను బ్రీతి గదురఁ
గృష్ణచంద్రు విలోకించు తృష్ణగాంచు
నుత్పలములఁ గుందించెదు నుదయభాను
రీతి నేడ్పించెదవు నీవు ప్రీతి దొఱఁగి.

గీ. నీశిరంబున ధరియించునెమలిపింఛ
మునకుఁ గలరంగు లవి మనోముకురమందు
బింబితమ్ము లౌనో లేదో వెదకి వెదకి
చూచుమా హృదయములను వ్రచ్చి సుందరాంగ.

క. తీయనిభావము లిట్టుల
నీయెడ మా కొదవుచుండ నిరసించి మమున్
మాయమయి త్రోవఁ జూపక
కాయక్లేశమును గూర్చ ఘనమా? కృష్ణా!

గీ. పాంచభౌతిక మౌ కళేబరమునకును
బతుకు లమని చెప్పుకొనువారు బ్రతిమిలాడి
వలదు వల దని వేనోళ్లఁ దెలుపుచున్న
వచ్చినాము వియోగాబ్ధిఁ జొచ్చినాము.

ఉ. కాయము లున్న వన్నియుటఁగాలినకట్టెలువోలె యాత్మ నీ
కే యనుయాయి యయ్యె గమనింప ద దేపెద త్రోవఁగానినీ
మాయలు విప్పుభాగవతమంత్ర మెఱింగిన దద్ది చాలులే
వోయి! బడాయి నీపరువు పోవదులే దయచేయు మింతటన్.

సీ. తలఁపులఁ జివురించు మొలకనవ్వులమోము
జిలికింపకయ భ్రాంతి నిలుపలేము
లలి వీణె సారించు చిలుకపలుకులముద్దు
వినఁబోక వ్యసనము నణఁపలేము
వలపులు పులకించు తలిరుపాదము లంటి
సేవఁ జేయక శాంతిఁ జెందలేము
కనులలో నమృతంబు దొలఁకించు చేష్టలఁ
దమి దీరఁ జూడక తాళలేము

తే. హృదయభారము తీర నీపదరజంబు
వేగఁ దలఁ దాల్పకున్న జీవింపలేము
జాలమొనరింపకుముర గోపాలబాల
నిమ్ము దర్శన మిమ్ము చేకొమ్ము మమ్ము.

సీ. తలిరుటాకులకన్న లలిత మౌపదములు
పొక్కు లెత్తినవేమొ చక్కనయ్య
కుసుమకోమల మైనయసమాన తనుకాంతి
కందిపోయినదేమొ సుందరాంగ
నిగనిగామ్ముఁ జిందుపొగ లీనుకనులలో
నీర మూరునొ యేమొ సారినాథ
తొగచేనివగ లూరునగుమోముజిగి గోము
డంబు ఏడినదేమొ కంబుకంఠ

తే. పల్లవారుణరుచిఁ గేరుపాణియుగము
తొగరుకొన్నవో యేమొ యోసొగసుకాఁడ
కంటకశిలావృతం బైనకాననమున
నొంటిగా నేడ నుంటివో కొంటెకృష్ణ!

గీ. భక్తసులభుఁడ వని యనురక్తుఁడ వని
ప్రణయపాశములకుఁ గట్టువడియెద వని
పలుకుచుందురు పెద్ద లాపలుకు లన్ని
సత్యమే యైన వచ్చి దర్శనము నిమ్ము.

క.. గర్వించినామొ యేమో
సర్వేశ్వర తెలియలేమొ చపలల మగు మా
గర్వము నశించె హరి నీ
పర్వేందుముఖంబుఁ జూపి పాలింపఁదగున్.

ఉ. మూరెడుత్రాడు చాలినను ముగ్ధల మిందఱ మేక మైనచో
బారలు లక్ష కావలయు భక్తవినాకృతు లైనమాకుఁ జే
కూరుచువారు లేకునికిఁ గోరితి మీయమునాతరంగిణిం
దూరి యసస్థలం గమవఁ దొయ్యలు లందఱ మోమనోహరా!

క. స్థిరమై యజరామర మై
ధరణిని నాసూర్యచంద్రతారకముగనున్
బొరసెడు దిగ్దేశంబులఁ
దరుణీహింసకుఁడ వన్నధవళయశంబున్.

సీ. జీవిలో జీవుఁడే త్రోవ దప్పి చరింప
భావప్రపంచ మేపగిది నిల్చు?
భావప్రపంచమే పాడుబీ డయిపోవ
గాలిమేడలకెవి పోలఁగలవె?
గాలిమేడలు నేలకూలుచో నందాల
పూలడోలిక లెట్లు పొలుపు నిలుపు?
పూలడోలికసౌరు దూలిపోవుటఁ జూచి
లీలాపతస్వి లాలింపఁగలఁడె?

తే. అతఁడు పాలింపకున్న దివ్యానుభూతి
కలుగునో? కలుగకున్న నిచ్చలు జపించు
మంత్రఫలము సిద్ధించునా? మలయకున్న
బ్రతికియేమి? కళాజీవి బ్రతు కిఁకేమి?

సీ. సౌదామనీభామ చక్కిలిగింతలే
కాఱుమేఘములకుఁ గళలు గూర్చు
పుష్పభోగినులసంపూర్ణకటాక్షమే
భృంగరాజముకెవి నింగి కెత్తు
తంత్రులసయ్యాటతానకంబులెసుమీ
మంజువీణాగాన మధురిమంబు
చంద్రికావైభోగసామ్రాజ్యభాగ్యమే
నెలరాజుకులుకుచిన్నెలబడఁజేయు.

తే. శక్తిసన్నిహితవశిత్వసారఫలమె
శంకరుశివశంకరత్వవిస్తారమహిమ
సుందరీమణికడగంటిచూపుఫలమె
పురుషుఁడనువానివ్యక్తితన్ ధరణి నిల్పు.

సీ. మదిరాక్షి దృక్పథ మధుర కటాక్షమే
జీవితాశయముల జీవగఱ్ఱ
గృహలక్ష్మి సహానసన్నిహిత బాంధవ్యమే
రసజీవితమున శ్రీరామరక్ష
ప్రణయినీహృదయసామ్రాజ్యవైభోగమే
యానందసుందరోద్యానవసతి
చేడియ వాగ్విపంచీస్వరగరిమయే
తలఁపులు చిగురించు వలపుపాట

తే. కామినీమణిసరససంకల్పశుద్ధ
తేజమే కీర్తివిస్పృత దీపకళిక
లేనివాఁడు ప్రపంచమే లేనివాఁడు
పురుషుఁ డనువాఁడు పొలఁతుల కరుణ లేక.

సీ. మగువలఁ దెగనాడు తగవరిమగవాఁడు
చంద్రిక న్నిరసించు చందమామ
ప్రణయినీసౌహార్ద రస మెఱుంగనివాఁడు
మధుమరందము రోయుమధుపరాజు
రసవిలాసినిచిత్త ముసురువెట్టెడు హీనుఁ
డనపరాధుల నొంచు మనసిజుండు
వలపులవాణిఁ జివ్వలు బెట్టుజతగాఁడు
తను దానె వంచించుకొనెడు జడుఁడు

తే. మానినీస్నేహతౌల్యము మఱచువాఁడు
సొమ్ము దిని బొమ్మ గ్రుద్దెడు క్షుద్రుఁ డగును
నవసరము దీరి యువతుల నలఁచుకుమతి
యేఱు దాఁటి తెప్పను గాల్చు హీనబుద్ధి.

సీ. నరులు వానరులు కిన్నరు లాది సర్వులు
పరిపూర్ణుఁడ వటంచుఁ బలుకుచుండ్రు
భక్తులు మోహానురక్తు లాసక్తులు
ప్రణుతార్తిహరుఁ డని ప్రస్తుతింత్రు

మునులు సజ్జనులు ధీమణు లెల్లరును గూడి
దిక్కు నీవే యని మ్రొక్కుచుండ్రు
శ్రుతులు సంస్కృతులు సత్కృతులు నెల్లప్పుడు
నీమార్గములనె వర్ణించుచుండు

తే. నట్టిపూర్ణత్వము భయార్తిహరము దిక్కు
మ్రొక్కు లేచక్కి కరిగ నోమోసకాఁడ
యెంత పిలిచిన బలుకవు వంతఁ గుందు
కాంతలను జింత దీర్పవు కఠినచిత్త!

మ. అని గోపాంగన లెల్ల సొమ్మసిలి కృష్ణాయత్తచేతస్కలై
వినతుల్సేయుచు బాడుచున్ బ్రణయవిద్వేషంబు వాటించుచున్
వనటం గుందుచు బెక్కురీతుల విలాపభ్రాంతలై యార్చుచో
గని జాలిం గొని దర్శనం బొసఁగె శ్రీకాంతుం డనంతుం డటన్.

సీ. కుంచితాలకములు కొమరొప్ప ముడిచిన
జడపైని నెమలిపింఛము రహింప
బాలభానుని లేఁత పైడికాంతుల నీను
పీతాంబరంబులు ప్రియమెలర్ప
గమనీయమై తోఁచు కర్ణయుగ్మంబున
గుంజావతంసము లొక్కమరునింపఁ
గంబుకంఠంబున డంబు మీఱెడు నవ్య
వనపుష్పదామము ల్వ్రాలుచుండ

తే. వామచరణంబుపై సవ్యపదము దనరఁ
బులినతలమున నిలిచి నమ్మోహ మొదవ
మురళి మ్రోయించుచును జగన్మోహనుండు
దర్శనం బిచ్చె గోపికాతతికి నపుడు.

గీ. ఒకత కైదండ నొసఁగె నింకొకత చిలిపి
తనమున న్మొత్తి బొడిచె మంతనములాడె
నొకత కన్నీరు విడుచుచు నుస్సురనియె
నొకత నిష్ఠురముల నాడి నొవ్వఁజేసె

గీ. హరివదనమునం బచ్చకప్పురపు విడెము
గోరి వెట్టించుకొని మఱి కొసరి కొసరి
కన్నులకు నద్దుకొని యొక్కకనకగాత్రి
స్వీకరించె ప్రసాదము జోక మురిసి.

గీ. తెప్పలార్పక యొప్పులకుప్ప యొకత
తనివిఁజెందనియనిమిషత్వమునఁ జూచి
పఱలుచుండెను నానందబాష్పములనె
మై మఱచి నర్తనముఁ జేసె మమత దీర.

ఉ. మానసమందిరంబున సమానుషబాలకుమారకృష్ణునిం
జ్ఞానినిరీక్ష్యవిగ్రహము, స్పష్టముగా నెలకొల్పి, సంతత
ధ్యానవిలీనలై ముదము నందుచుఁ గౌఁగిటఁ గ్రుచ్చియెత్తుచుం
దేనియలూరఁ బాడి వినుతించుచుఁ గాంచ్రె సుఖంబుఁ గామినుల్

మ. ఇటులా గోపిక లెల్ల నార్తిహరు శ్రీకృష్ణు నవలోకించి, ప్ర
స్ఫుటమోదంబున, భూతభేదముల సంపూర్ణంబుగా వీడి, దు
ర్ఘటకామ్యంబులు దీర నొప్పిరి; పరబ్రహ్మంబు నీక్షించి సం
కటసంసారవిచారముల్ దలఁగు విజ్ఞానిప్రకాండంబు నాన్.

సీ. సత్త్వాదిమహనీయశక్తిసంపన్నుఁడై
యవతరించినపరమాత్ముఁ గోల
జ్ఞాన, వీర్య, బలాది, సర్వప్రభావవి
శారదుం డగునుపాసకునిసేవ
సకలప్రకృత్యాదిశక్తులం గూడు దే
హేంద్రియాద్యభిమానహితునికరణిఁ
స్వపరవిభేదవిచక్షణాశూన్యుఁడై
సమదృష్టిఁ జూచువిజ్ఞానిరీతి

తే. పితశోకార్తలైనగోపికలతోడ
భక్తసంత్రాణగుణనిధి పరమమూర్తి
కృష్ణబాలుఁడు చెలరేగి క్రీడఁజేసె
నుల్లములు పొంగ గోపిక లుత్సహింప.

వ. అట్టి సుసమయంబున.

సీ. మల్లికాచంపకమందారనవపుష్ప
 పరిమళముం గొనినచ్చుగాలి
రమ్యప్రసూనమరందపానాసక్తి
 ఝుమ్మని పాడెడుతుమ్మెదగమి
శారదపూర్ణిమాచంద్రికాసుందరి
 మందమేలము లాడుమధురరజని
చెలరేగి కలనాదములఁ దోఁగి పొలుపారు
 రమణీయవిహగతూర్యస్వరములు

తే. వెలయుశుభసమయంబున విశ్వమూర్తి
పూతయమునాతరంగవిఖ్యాతరమ్య
తరళహస్తాంచితపులినస్థలమునందు
వెలసెయువతులతోఁ గృష్ణవిభుఁడు చెలఁగి.

చ. హరికరుణాసముద్రుఁడు వ్రజాంగన లెల్లర నాదరించుచున్
బఱచినయుత్తరీయములపై హరినీలమణిప్రకాశసుం
దరుఁ డయి మందహాసరుచి తాండవ మాడ వసించె సేవలన్
గొరయుచు, గోము దీర్చుచు నపూర్వవిలాసము లొప్పఁజెప్పుచున్.

గీ. సేవ లొనరింప నుపకరించెదరు కొంద
ఱట్టి దేదియు లేక యయాచితముగ
నుపకరింతురు మరికొంద ఱుభయవిధుల
నాయపడకుంద్రు కొంద ఱహో సరసిజాక్ష!

క. ఇది యేకారణమగునో
విదితంబుగఁ బల్కు మనుచు వేడెడుసతులకె
హృదయాశంక లడంపఁగ
సదయుండై పల్కె శౌరి చతురత మీఱన్.

సీ. తృణముఁ జే జార్చి యంత వే తెదియొ ఫలము
కోరి వర్తించు వాఁ డుపకారి గాఁడు
యెరను వేసి మత్స్యంబును గొరయ నెంచు
వాఁడెపో స్వార్థపరుఁడు విశ్వమ్మునందు.

సీ. పాల నాసించియో పనిపాట లెంచియో
పశువుల మేపగాఁ బాలుగొనుట
పైరుపంటలు పొందఁ గోరియే భూముల
నెరువు వెంపలి వేయ మురియుచుంట
ఫలపుష్పములఁ బ్రాంతి దలపెట్టియే లతా
తరుకుంజములఁ బెంపఁ దలఁచుచుంట
నేత్రోత్సవము జెందనిరతి వాంఛించియే
పులుఁగులఁ బోషించుతలపు కొనుట

గీ. స్వప్రయోజనమును గోరి సకలజనము
లోకరి నొకరు సేవించుచు నుందు రందుఁ
బరహితంబును స్నేహముఁ బొరయ దందుఁ
దమకొఱకె పని శ్రమియింత్రు తరుణులార!

ఉ. పితరులు కోలె కూర్మి గని పెంపెసలార ననేక రీతులన్
సతతముఁ జేయుచుండెదరు సజ్జను లోలిఁ బరోపకారముల్
వితతయశంబు ధర్మమును విస్ఫురితప్రియముందుఁ గల్గు, భా
వితపరమార్థమార్గ మది విశ్వజనీనపవిత్రధర్మ మౌ.

సీ. ఏయుపకారము నెంచి వృక్షమ్ములు
ఫలపుష్పముల నిచ్చుఁ బ్రాణితతికి
నెవనిసాయము గోరి యిందుసూర్యులు మింట
వెలుఁగి రేఁబవళులు వెలుఁగుచుంద్రు
ప్రతిఫల మెద్దాని నెంచి ప్రకృతిమాత
ఫలదయై తాలోకముల నహించు
నుపకృతి యెదికోరి యుర్వీధరంబులు
ఖనిజసంపద లిచ్చి తనుపుచుండుఁ

తే. బరహితంబు దలంచెడు ప్రాజ్ఞు లెపుడు
దొరులసాయము గోరక యోగ్యమైన
రీతిని సమాచితముగ వర్తించి మిగుల
నుపకరింతురు సర్వదా యువిదలార!

సీ. జీవనోపాధికిఁ జేవ గల్పించెడు
జలముల వర్షించు జలదపంక్తి
జంగమస్థావరసకలజీవులయందు
వర్తించి బ్రతికించు వాయుమూర్తి
చేతనాచేతనస్థితికిఁ గారణభూత
మగుచుఁ బోషించెడు నవనిమాత
యఖిలలోకంబుల కాధార మగుచు భు
క్తాన్నంబు నరిగించు నగ్నిదేవుఁ

తే. డిదె పరోపకార మనెడువది జగానఁ
బ్రత్యుపకృతి నాసింపక పరమమైన
మార్గమున సాయ మొనరించు మహితవృత్తి
సర్వదా స్వనయము జగతియందు.

ఆ. తమ కుపకరించువారలం దలపఁబోక
మేలు మఱచుకృతఘ్నులు మెల తలార!
యన్యులకు సాయపడ నెంతురా! వృథాభి
మానగర్వితచిత్తు లమ్మనుజు లవని.

సీ. తమలోనె తాము సంతసపడి తృప్తులై
ముందువూ పెఱుఁగనిమందబుద్ధు
లనుభవార్హంబైనవన్ని తీరె నటంచుఁ
గడచుచుక్కలఁ జూచుకఠినచిత్తు
లుపకారములలోన నున్న తాశయముల పో
ల్కిగుర్తింపని మూఢభావు
లుపకరించినవారి కపకార మొనరించి
బహుభంగులఁ గలంచుపాపబుద్ధు

తే. లిట్టి నాల్గుతెఱంగులహీనవర్త
నులు కృతఘ్నులు ధారుణీతలమునందుఁ
బాపభూయిష్ఠులై వృత్తిఁ బడయుచుందు
రట్టివారికి ముక్తి లేదబలలార!

క. మీ రడుగుచుండుప్రశ్నల
కీరితిని నుత్తరంబు లిచ్చితి వానిన్
సారాంశ మెఱిఁగి యందఱు
దీరం దగు సంశయములు స్థిరతరబుద్ధిన్.

సీ. తరికవ్వ మమరించి పెరుగుఁ జిల్కఁగాని
నవనీత మందు సంభవము కాదు;
రోకలిపోటుల రోట దంపినఁగాని
భోగ్యతండులములు పోఁగఁబోవు;
కఱఁగించి కొలిమిఁబోసి మెరుగు దిద్దఁగాని
సిద్ధలోహములు ప్రసిద్ధిఁ గానవు;
సానఁ బెట్టి కుదించి పని చేసినఁగాని
వజ్రఖండము దీప్తి నలరఁబోదు;

తే. సంస్కృతి నెఱుంగనట్టిజిజ్ఞాసువునుఁ
దఱచి, భ్రమపెట్టి భక్త్యౌషధము నొసంగి
జ్ఞానదీపము విలిపినఁగాని యతఁడు
పక్వహృదయుఁడు కాలేఁడు భామలార!

గీ. ధరఁ గులాలుఁడు తప్తమృద్ఘటము లెల్లఁ
జేతఁ దట్టి విమర్శించురీతి సర్వ
మయుఁడు భక్తాంతరంగము మలినతలను
గలఁచి యగ్నిపరీక్షలుఁ జలుపుచుండు.

ఉ. ముఱుఁగున నుండి మీవినయమంజులవాక్యము లాలకించియున్
దరికొను దుఃఖముం గనియు, దర్శన మీయఁ దలంప మిమ్ము నం
దఱఁ బరిపూర్ణభక్తిపరితప్తలఁ జేయఁదలంచి కాన సుం
దరసఖులార! నాయెడలఁ దామసము న్వహియింపఁబోకుఁడీ!

చ. పొలఁతుకలార! మీరు పరిపూర్ణులు; దుర్భరగేహబంధనం
బులు విడి నన్నుఁ గొల్చితిరి పూర్ణఫలంబును గంటి రింక నేఁ
జలుపఁ గలట్టిప్రత్యయవిచారము లెవ్వియు లేవు. సాధుసత్
క్రతుఫల మిట్టిదై వెలయు; దోషనివృత్తి యొనర్చు నాస్పృగిన్.

వ. అని కృష్ణుండు వలుకుటయును

చ. పరమపవిత్రమై మునులభావవిలోలితమై నివారితాం
తరవిషయార్తియై పరఁగు తన్మధువైరి మనోజ్ఞధోరణిన్
సరసిజనేత్ర లెల్ల విని, స్మారవికారము దీరి భక్తిత
త్పరతఁ దదీయసద్యశము పాడి వినోదము లాడి రందఱున్

—* రాసక్రీడలు *—

గీ. రమ్యమై యొప్పు నాశరద్రాత్రియందు
విమలయమునాతటిప్రదేశమునఁ గృష్ణ
దేవుఁ డాభీరవనితల భావరాగ
రంజితంబుగఁ బొనరించె రాసకేళి.

చ. హరికర మొక్కలేమ బిగియారఁ గదించిన దానిహస్త మొ
క్కరిత గ్రహించెఁ దత్కరము కొంత మఱొక్కత వట్టె నిట్టుల
గరితలు, సర్వులున్ గొలుసుకైవడి నొండొరులం గదింపుచున్
వరుసగ బారు దీరి పలుభంగుల నాడిరి కృష్ణదేవుతోన్.

సీ. అంతయుఁ దానయై యాడించుపరమాత్మ
సచ్చిదాకాశప్రశస్తతలము
నం "దహంబ్రహ్మాస్మి" 'యయమాత్మ' యనునఖం
డబ్రహ్మరూపమైడంబు మీఱి
"సోహం"వినిశ్చలస్ఫురితవిజ్ఞతఁగను
బ్రహ్మేతరస్త్రీప్రపంచమంతు
నానాత్వమను నదేనాఁడు కాని దటంచు
నేకత్వమును నిరూపింప నెంచి

తే. బాహ్యదృష్టికి లోచనపర్వమైన
విజ్ఞులకు మానసానందవేశ్మమైన
రాసకేళి దనర్చె నిరంజనుండు
గోపికాప్రపంచముతోడఁ గూడి యాడి.

సీ. రమణీయమోహనరాగవల్లకు లెన
తరుణు లిద్దరతోడఁ దారసిల్లి
కమనీయకరమృణాళములు కంఠంబున
నెలకొల్పి భామలు నిలిచియుండె
నెవరికి వారు శ్రీకృష్ణుఁడు దనవాఁడె
యనుభ్రాంతి హృదయమునందు నిలుగ
మండలాకృతి గాంచి మహితభంగిమముల
గోపికాయువతులు గోష్ఠిఁ జేయ
తే. నాకసంబున వేడుక లరయుకొఱకు
దివ్యులు విమానముల నుండ దివ్యదుందు
భులు సెలంగఁ బువ్వులవర్షములు కురియఁగాఁ
జేసెఁ గృష్ణుఁడు చెలులతోఁ రాసకేళి.
తే. బంగరువికార మైనయాభరణములకుఁ
గూర్చు మణులమధ్యమ్మునఁ గోమరు మిగులు
మరకతముపోలె నందకుమారుఁ డొప్పెఁ
బ్రజపుగోపిక లాసతీమణులనడుమ.
తే. ఘటిత, ఘూర్ణ్యగ, మర్దితోద్ఘనవిలాస
పాదవిన్యాసములచేతఁ బద్మకోశ
కర్తరీముఖ, శుకతుండ, కపిత్థ
హస్తవిన్యాసములు నొప్పులారుచుండ
తే. కుంచిత, నికుంచితాకుంచితాంచితముగఁ
గంపితాకంపితవినోదగరిమ దనర
హిత, పరాహితవృత్తసంయుతమనోజ్ఞ
భావములఁ జూపి వెలసిరి భామ లెల్ల.
సీ. శ్రీకృష్ణవిభునితోఁ జేరి కామిను లెల్ల
నొకరితర్వాత నింకొకరు కాఁగఁ
దమయంఘ్రు లతనిపాదములతోఁ జేర్చి
ఘటితపదన్యాసగరిమ దనరఁ

పార్శ్వములందుఁ జొప్పడఁగ బొటనవ్రేళ్ళ
నేలరాచి పదంబు నిలుపుకొనుచు
సందడు గూడి సానందలై యొకపరి
నించు కించుకగతు లంచితముగ

తే. హస్తవిన్యాసచతురత లలమికొనఁగ
మధ్యసంచారభావము ల్మలసిమూడ
భ్రూవిలాసము లొప్ప నంభోరుహాక్షు
లంద ఱొదిగి రాసక్రీడ లాడి రట్లు.

సీ. నందకిశోర మహాసుందరశ్యామాభి
రాముఁడు నీలనీరదము కాఁగఁ
దప్తచామీకరరోచిచ్ఛాయ దనరారు
లలనామణులు తటిల్లత లనంగ
రమణీయకేళికాశ్రమజాత మై తోఁచు
స్వేద మదె తుషారవృష్టి కాఁగ
గాంధర్వపాండితీగరిమతో గీతికా
రవళియే మేఘగర్జనము కాఁగ

తే. సచ్చిదాకాశమందు విజ్ఞానజలద
ముపనిషద్భావరూపవిద్యుత్తుతోడఁ
జేరి గంభీరవాక్యవిస్తార మగుచు
నమృతవర్షము గురిసె మురారి శౌరి.

సీ. రమ్యపాదన్యాసరక్తిఁ జెన్నారెడు
వివిధాభినయముల వేడ్క నినఁ
గరమృణాళంబులు కదలించి హాయలుగా
నవభంగిమముల మంతనము లొప్పఁ
జెక్కుటద్దములపైఁ జేరాడు నవరత్న
కుండలమ్ముల కాంతి గునిసియాడఁ
నునుబాహు ల్ముడిపెట్టి కదలించి కుదియించి
ప్రణుతభావంబుల ఘణిలవెలయ

తే. మోములం జిఱునవ్వులు మొలకలెత్త
గండముల రత్నకుండలకాంతు లమరఁ
గుచయుగం బంద మొలుకుచుఁ గొమరుమీఱఁ
జెలువ లెల్ల రాసక్రీడఁ జేసి రెలమి.

ఉ. ఊడినపోకముళ్ళు, నడి నొక్కక విప్పినకొప్పుముళ్లు, గో
రాడెనుజంటపయ్యెదలు, రాయిడిమై బరస్పరద్రొక్కుడుం
గ్రీడలతోడఁ గంచుకము ద్రెవ్వఁగఁ జూచుగులాబిచెండ్లు, జో
రాడెడుచెంగులుం గలిగి కన్నన లెల్లను రాసకేళిలోన్.

ఉ. ఎవ్వనివేణుగానమున నెంతయు గేహము లీఁగి వచ్చిరో
యెవ్వనిదర్శనం బభిలషించి తపించిరొ, యట్టిమూర్తితో
జవ్వను లందఱుం గలిసి సంభ్రమ మందుచు రాసకేళిలో
దవ్వుల నిల్చి తాకి సురతప్రియులై యలిఁ దేలి రొప్పుగన్.

. శ్రావ్య మగుకృష్ణదేవుగాత్రంబుతోడఁ
గంఠమును మేళవించి యొక్కరిత ముద్దు
లొలుకఁగా స్వరజాతులు పలికి శౌరి
మెప్పి మోదవార్ధిం దొప్పదోఁగె.

గీ. మగువ నాస్వరజాతినే మనసు దీర
వజిలుధునతాళమునఁ జేర్చి పాడి రంత
మెచ్చి శ్రీకృష్ణదేవుఁ డామెలఁత కొసఁగె
గానవేదినిబిరుదంబు కరుణఁ జేసి.

ఉ. నీలతమాల భూజమును నెక్కొనుగోమునఁ బ్రాకియున్న, పూ
లాలితపుష్పశోభనవిలాసలతాసతిశోలె సొంపుగా
బాలమరాళయాన యగుభామ ముకుందుభుజస్థలంబుపై
వ్రాలెను, వేనలి న్విడచి గ్రక్కునఁ బూలసరాలు రాలఁగన్.

గీ. రాసమండలభ్రమణకారణముచేత
గునిసియాడెడు నవరత్నకుండలముల
కాంతు లింపొందు చెక్కిలికడ నొకర్తు
చెక్కిలిం జేర్చ మునిపంట నొక్కె శౌరి.

ఉ. చందనలిప్తమై కుసుమవాసితసౌరభము ల్వెదఁ జిమ్ముచున్న గో
విందుని బాహుదండమును, బేర్మి భుజస్థలిఁ దాల్చియున్న యా
సుందరి తత్సుగంధమును సొంపుగ మూర్కొని మై గగుర్పఁగా
నందకుమారు ముద్దుగొని నర్మము లాడఁదొడంగె హాయిగన్.

ఉ. ఆడుచుఁ బాడుచున్ మిగులనందముఁ జిందుచు ముద్దుముద్దుగా
జేడె యొకర్తు కృష్ణవిభుచేతినిఁ జేతఁ గదించి ప్రేమవి
క్రీడలఁ దాండవించి కికురించి కుచస్థలి నుంచి సొంపుగాఁ
గోడిగ మాడి లేనగవుకొప్పులుఁ జూపఁదొడంగె నత్తఱిన్

సీ. కొప్పులు దిగజారి కొమరారుపూదండ
లంసభాగమ్ముల నాసరింప
గాలితాకున రేగి కమనీయమై తోఁచు
ముంగురుల్ మోముల నుమ్మరిసియాడ
నింపుగాఁ జెవులధరించినకువలయ
దళములు విడఁబాఱి తళుకు లీనఁ
గేళిభరంబున జాలువాఱెడుఘర్మ
బిందుసందోహము విందు సేయఁ

తే. గాలియందెలుమువ్వలు ఘల్లురనఁగ
మర్దళాదిసువాద్యము ల్మ్రోయుచుండ
భ్రమరగాయకరభస మహారాసకేళి
యందు హరిఁ గూడి యాడి రయ్యతివ లెల్ల.

సీ. జిలుగుఁబయ్యెదకొంగు తొలఁగి క్రొంజక్కవ
లరమూపుఁ జూచుటే యరయ దొకత
కుచ్చెళుల్ సెలరేగి కొనుబింపు తులకింప
సిగ్గు మొగ్గెఱుగదు చేడె యొకతె
పొంగరువా తెఱసొంపు బిగివంపు దలవంపు
తెలియనే తెలియదు లలన యొకత
సునుజెక్కుటద్దముల్ గొనురదనక్షతుల్
తలఁపనే తలఁపదు లలన యొకత

తే. ఇట్లు కృష్ణార్పితగాఁగ నింతు లెల్లఁ
దమదు దేహాభిమానము ల్దలంపఁబోక
ప్రాణప్రమానము లర్పించి రాసకేళిఁ
దేలి సోలిరి బాలగోపాలుతోడ.

చ. తనప్రతిబింబముం గనుచుఁ దక్కుచుఁ దాఁకి చెలంగుచుండుగా
లునివలె శ్రీరమాపతి విలోలుఁడునై తనతోడనాడు జ
వ్వనులను హావభావములు వన్నెలుఁ జిన్నెలు దిద్ది కౌఁగిటం
గొనుచు గరంబును న్మగువ గొలుచనల్పవినోదమొప్పఁగన్.

గీ. కృష్ణదేహసంపర్కముప్రియ మెలర్ప
నతివ లానందపరవశ లై ప్రపంచ
విధులు పాటింపఁబోక యవ్విభునిఁ గూడి
యాడుచుండిరి యేకలక్ష్యంబుతోడ.

క. వీడినపూలను ముడువరు
నూడినచీరలను గట్టనొల్లరు ధరఁ జీ
రాడెడుకొంగులు దిద్దరు
చేడెలు క్రీడావినోదచేష్టిత లౌటన్

ఉ. ఒక్కొకభామ కొక్కఁడయి, యుల్లము రంజిలఁ బెక్కుభంగులన్
మక్కువఁ జక్కఁజేయుచును మన్మథచర్యల నాచరించుచున్
జిక్కనిస్వామి, చేడెలకుఁ జిక్కి మనోహరరాసకేళికన్
నక్కొనఁజేసెఁ దృప్తినవనీతము కాంతల స్వాంతవీథులన్.

క. రాసక్రీడావిభవముఁ
జేసి యనంతుండు కలతఁ జెందినస్త్రీలన్
గాసి దొలంగెడునట్టులఁ
జేసె విలాసాంచితముగ సేవావిధులన్.

ఉ. ఆకసమందు దివ్యజను లంతయు శ్రీహరిరాసకేళికా
లోకనశీలు రై వెలసి లోచనపర్వ మొనర్ప మెచ్చి సు
శ్లోకునికీర్తిఁ బాడుచు విను ల్వానఁ జల్లుచు దూర్యరావ మ
స్తోకముగాఁ దలిర్చుచును జొక్కిరి మక్కువ పిక్కటిల్లఁగన్.

చ. అమృతరసాంచితాంబు లగునాకడఁ గంటివిరీక్షణంబులున్
సుమరుచిహాసమ్ములు కడుశోభ దనర్చెడుమందహాసమున్
దమి దనియించు మలాలనవిధాన మనంగకళావిలాసమున్
ప్రమదలు గాంచి మించి హరిపజ్జ నొదింగిరి ముక్తవాంఛలై.

—* జలక్రీడాభివర్ణనము *—

మ. జలమధ్యంబున శ్రీరమాపతి విలాసప్రోద్ధతిం గ్రీడ సే
యు లతాంగు ల్వలయాకృతిన్ నిలిచి, సర్వాత్ము న్విలోకించుచున్
జలముం జేకొని పైనిఁ జల్లుచు, మహాసంరంభము ల్సేయుచున్
బలుచందంబుల విందు జెందిరి పరబ్రహ్మానుసంధాన లై.

తే. అతివ లెల్ల రాత్మ తాము నటులఁ దడుప
మొలకనవ్వుల నొలికించి సలిలములను
బాణితలమునఁ దట్టుచుఁ బైకిఁ జల్లెఁ
గరి కరంబున నెగఁ జిమ్ముకరణి నతఁడు

ఉ. చల్లనిగాలి కమ్మనగుసంపఁగిపూవుల తావి పూలతో
నుల్లసమాడుతుమ్మెదలయుత్సవకేళి విహంగగీతికా
వల్లకికేవి గాంచి హరి వత్సలతన్ భరియించె గోపికా
వల్లరులం గరేణువుల వారణరాజు వహించు చాడ్పునన్.

తే. ఘుసరనాశ్రయ మకాకాన్యకదలు కోత్ర
రమణకాశ్రయమహాశరద్రాత్రులందు
సత్యకాముఁడు కృష్ణుఁడు సఖులతోడ
నస్ఖలితుఁ డయ్యుఁ గ్రీడించె నతిముదమున.

తే. ఇంద్రియస్ఖలనము లేనిసాంద్రసురత
సౌఖ్య మొసఁగూర్చె దను మనసారఁ గోరి
హృదయపుష్పము లర్పించి ముదిత లైన
ముదిత లెల్లరివాంఛితమ్ములు ఫలింప.

తే. ధర్మరక్షణ సేయ నధర్మ మడఁప
కృష్ణరూపముగా జగదీశ్వరుండు
తనదుపూర్ణాంశమున ధరిత్రిని జనించి
లీల లీరీతి జెలువొందఁ గ్రాలె నపుడు.

గీ. బ్రహ్మ పురుషుఁడు బ్రహ్మేతరమ్ము లెల్ల
స్త్రీలు వారి సంయోగమే సృష్టిఫలము
లిట్టి దృశ్యప్రపంచము లెసఁగుచుండు
లేనినాఁ డెల్ల లోకము ల్లేసి పోను.

గీ. అఖిలజీవులలోన నేకైకమూర్తి
బింబమె ప్రతిఫలించుచో భిన్నమేమి ?
తన్నుఁ దాను రమించుట తప్పిదంబె
ధర్మబాహ్యమె దోషవర్తనమె తలఁప.

గీ. సర్వభక్షకుఁ డగునగ్ని సర్వదా ప
విత్రుఁ డైనట్లు త్రిజగతీవిభుఁ డతండు
తన్ను వలచిన గోపికాతతినిఁ గూడె
నభిమతముఁ దీర్ప నది దోష మనఁగరాదు.

గీ. తన్నెఱుంగఁగఁ జాలినధన్యజీవి
కృతము లజ్ఞాని చేయుఁ గోరికలు గనుట
నక్షరాభ్యాస మొనరించు నర్భకుండు
వేదపారముఁ జదివెడువిధము కాదె ?

గీ. గోపిక లనంబడుమునీంద్రకోటి హృదయ
కలశములలోని క్షీరము గలఁచి తఱచి
విష్ణుగోపాలుఁ డందులో వెలసినట్టి
మిసిమిఁ గ్రసియించి సాయుజ్య మొసఁగె నట్లు.

ఉ. తావియు రూపము ల్పలువిధంబులుగాఁ గనుపట్టుచుండినన్
బూవులలో మరంద మొకపోల్కి రహించెడునట్లు సృష్టిలో
జీవులు భిన్నభిన్న మగు చిత్రవిచిత్రతనూస్వభావముల్
చేవల నెన్ని పొందినను జీవి యొకండె వికారశూన్యుఁడా.

గీ. ఒకమహాద్భుత మగుహరినుండి వెడలు
భూతకోటులు ముల్లోకములను జేరి
వివిధతను రూపములఁ బొంది వెలుఁగుచుండు
నగ్నిలోఁ బేలు రవ్వలయట్లు వెడలి.

సీ. మదకుంభికుంభస్థమాంసముం బెకలింప
హర్యక్షునే కాక హరిణి యౌనె ?
బ్రహ్మాండభాండము భాసురముగ శశి
మ్యూమణులకే కాక ఖద్యోత మౌనె ?
కులపర్వతంబుల గుదియించి విదళింపఁ
గులిశధారయె కాక గొడ్డ లౌనె ?
కలనినాదశ్రుతికు లాలికించి తలకింపఁ
గాఁ బికంబగు గాక కాక మౌనె ?

తే. బహుళసలీలల గోపికాభామినులను
వలచి వలపించి తుల లేనిఫలము నొసఁగ
సర్వశక్తిసంపూర్ణుఁ డౌ శౌరి కాక
దురభిమానమానవునకుఁ దరమె ధరణి.

సీ. శివుఁ డొక్కఁడే కాక క్షీరోదధిం బుట్టు
హాలాహలము గ్రోలఁజాలు నెవఁడు ?
హరి గాక మంధరగిరి మూపునం దాల్చి
గమఠరూపంబును గాంచు నెవఁడు ?
(శ్రీ)రాముఁడే కాక చెలఁగి కోఁతులమూక
తోఁ గూడి రావణుఁ ద్రుంచు నెవఁడు ?
పద్మయోనియె కాక బ్రహ్మాండభాండముల్
సృష్టించువిధము నూహించు నెవఁడు

తే. ప్రభు వొనర్చెడుకార్యము ల్భటుఁడు సేయఁ
దలఁకొనిన నెట్టిఫలములు దారసిలునో !
నట్టివే చూవె (శ్రీ)కృష్ణు ననుసరించి
పరసతీకేళిఁ గోరెడుపాపికృతులు.

వ. ఇచ్చట నిట్లుండ.

ఉ. ఎఱుఁగరు గోపకు ల్మదవదింతులు కృష్ణునిఁ గూడి హాయిగా
వరయమునాస్రవంతికడ వంతులు దీరెడువింతవృత్తముల్
హరికరుణావిశేషమున నందఋశయ్యలయందు వారిసుం
దరులువసించుచాడ్పున నె తర్పితు లైరి యథాక్రమంబుగన్.

మ. రజనీరాజ్ఞి శశాంకసుందరు సుహృద్భాగంబునం బూని యం
బుజనాభ్రాజ్యముహద్దులం గడచుచోఁ గైకొన్నకార్యంబునన్
నిజవైలాస్యము నీఁగి పాండురకళానీతాంగి యైనట్లు న
క్కజ మై దిక్కులు తెల్లనాయె రజనీకాంతుండు భ్రాంతుండుగన్.

ఉ. జక్కవకాంత యశ్వినియుఁ జాలక కౌముదికామినీమణిన్
చెక్కిలి నొక్కి యింత తమిఁ జెందక రేపటిపొందు గోరదా
నుక్కున నందె సంగినుక వైకొని జారకశంకితుండు నా
చుక్కలరేనిపొం గణఁప సూర్యుఁడు తూర్పునఁ దోఁచె నయ్యెడన్.

గీ. సిగ్గు చెడియున్న గోపికాస్త్రీలవదన
ములను దిలకించి చిలిపిచేతలబడాయిఁ
జేటఁ జెఱఁగెదురీతి రాజీవరమణి
ములకనవ్వుల నొలికించె మొగ్గ విప్పి.

సీ. వలరాజుచిలిపికోర్కులఁ జూపెద నటంచు
నొయ్యారముగ నాడ నూనె నెమలి
కేళిలో లాలింపుజోలపాట లివంచుఁ
గులికి కోయని కూసెఁ గోయిలమ్మ
యుల్లాసమ్ములొలిచి పెల్లగించెద మంచుఁ
గ్రేళ్ళు త్రొక్కెను గన్నెలేళ్ళగుంపు
మంగళాంగులహంసపాంసు లిట్లే యని
కులికె సీతాకోకచిలుకభామ

తే. పడఁతు లొలికించునానందబాష్పము లటు
కురిసె మంచుబిందువులను దరులతికలు
కొడిగము లిట్లు లోదవినఁ జేడె లెల్ల
సిగ్గుపడి మోము లెత్త వాంఛింపరైరి.

సీ. చెంజికమ్ముంగురు లౌరి దిద్దె నొకలేమ
చిబుకవాతెఱగంట్లు నిమిరె నొకతె
చెక్కుటద్దమ్ములచెలువు దీర్చె నొకర్త
తిలకము నొసటిపైఁ దీర్చె నొకత

నలఁగిపోయిన చీరె దులిపి కట్టె నొకర్తు
ప్రిదులుపయ్యెద చక్కఁ బెట్టె నొకత
పిగిలినరైక చక్కఁగ దాఁచె నొకతెమ
వాడినమాలల వీడె నొకత

తే. గతనిశీథినిమదనసంగ్రామ మందుఁ
గలుగునగుఁబాట్లు నగచాట్లు గప్పి పుచ్చ
ముప్పు త్రిప్పలు వడి గొల్లముగుద లెల్ల
దమతమకొలంది మర్మము ల్దాఁచుకొనిరి.

ఉ. అంతలఁ గోపికారమణు లందఱుఁ గృష్ణుఁడు తొందరింపగా
భ్రాంతి దొలంగలేక హరి బాయ మనస్సులు రాక యెట్టులో
చింతలు దీరి గేహములుఁ జేరఁ బ్రయాణము సేయుచున్ మనః
కాంతుని దిక్కుఁ జూచుచును గ్రమ్మరిపోయిరి మందయానలై.

ఉ. మధునిశీథమందు హరిమన్ననఁ గన్నమనోజ్ఞవృత్తముల్
పృథులముగాఁ దలంచుచు హరీ యని పాడుచు, వారివారిగృ
హములలోనఁ గృష్ణుఁ దమపాలిమనోభవుఁగాఁ దలంచుచున్
వ్యథలు దొలంగి, సంతతము, బ్రార్థనఁ జేయుచు నుందు రెల్లయున్.

క. శ్రీకృష్ణునాజ్ఞఁ గైకొని
రాకాశశివదనలిండ్లు రయమునఁ జేరన్
బ్రాకృతులు గాన గోపకు
లేకరణిన్ సంశయింప రింతుల నెవరున్.

క. శ్రీకల్యాణీహృన్నా
ళీకప్రణయమధువ్రతలీలాభృంగా!
శ్రీకరకరనీరజహా
లాకల్పితభువనచయవిలాసతరంగా!

గ. ఇది శ్రీసుబ్రహ్మణ్యేశ్వరకృపాకలితకవితావిధేయ, వాడేలవంశసుధా
పయోనిధి కలానిధిగేయ, వేంకటశేషగిరిరాయ నామధేయ ప్రణీ
తం బైన శ్రీకృష్ణాభ్యుదయ మహాకావ్యంబునఁ బ్రథమాశ్వాసము.

ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు.

ఓమ్

శ్రీ కృష్ణాభ్యుదయము

ద్వితీయాశ్వాసము

శ్రీ మద్వైకుంఠనగరీ
ధామా! స్వీయపరపక్షతారహితగుణో!
ద్దామా! కళ్యాణప్రద
నామా! సకలాభిరామ! నందితసోమా! 1

క. నీ లీలలు నా ముఖమున
నాలింపం గోరుకొంట యది సంసరణ
వ్యాళోలుని ముక్తిరమా
పాలితు నొనరింపఁగాదె పలికెద వినుమా! 2

క. నీవే చరచరాత్మక
జీవులుగా భిన్నరూపచేష్టలఁ దొడరన్
నీ వెవ్వరు నే నెవ్వరు
నీవే నే నీవెకద మనీషామూర్తీ! 3

తే. కాని మఱి శ్రోతృ వక్తృ వక్తృత్వరూప
బాంధవమ్మున నుత్తమత్వంబు నాకుఁ
గూర్ప వక్తవ్యుఁడగు నందగోపబాలుఁ
డీవు మాధ్యస్థ్య మూనితి వింక వినుము. 4

—* సుదర్శనాశాపవిమోచనము *—

వ. ఒక్కనాఁడు నందాదు లయిన బృందావనవాసు లగుగోపు
లెల్లరు దైవతోత్సవ ప్రేక్షాపేక్షు లయి యంబికావనంబున కరిగి
శివు నారాధించి వేకువ సరస్వతీతరంగిణిం గ్రుంకులిడి తీరంబు
గదిసి రంత. 5

మ. తటినీప్రాంతమహోపలావిదితభేదం బొక్క ఘోరాహి ప్ర
స్ఫుటవిక్రాంతిఁ బరిక్రమించి ధరణీవ్యోమంబుల న్మ్రొట్టఁగాఁ
జటులాకారతఁ దాలువుల్ విడఁగ నాస్యం బంతటన్ విప్పి సో
త్కటగీతిన్ గని పట్టె నందుని భయార్తధ్వానముల్ మెండుగన్. 6

మ. విని గోపాలకహారవంబు లటకున్ విచ్చేసి శ్రీనందనం
దనుఁ డావ్యాళముఁ గాంచి తా నెడమపాదం బెత్తి తన్నంగ నం
తన దర్వీకరరూపమున్ విడిచి గంధర్వుం డొకం డప్పు డోఁ
చె నటన్ గోపసమూహ మంతయును నచ్చెర్వొంది వీక్షింపఁగన్. 7

తే. ఇట్లు గంధర్వరూపంబు నెనసినతఁడు
శౌరికి నమస్కరించి సౌత్సాహుఁడగుచు
విన్నవించె నాత్మవృత్తాంతంబు విపులమోద
బాష్పములు గండయుగమునఁ బర్వికొనఁగ. 8

మ. అనఘా! నేను సుదర్శనుం డనుఁ బిల్వం గల్గు గంధర్వుఁడన్
ఘనసౌందర్యతపోవిలాసితుఁడనై గర్వించి, సంపత్ప్రయో
జన మొప్పారఁ, విమానవాహనమునన్, స్వేచ్ఛాయాత్ర గావించుచున్
మునులం గన్గొని నవ్వితిన్ వికటరూపు ల్వార లం చెంచుచున్. 9

తే. వార లాంగిరసులను తపస్వివరులు
నన్ను నాగర్వముం గాంచి పన్నగముగ
నంబికావనంబున నుండు మనుచు శాప
మిడిరి నే నాటనుండియు నిందు నుందు. 10

ఉ. లోకగురుండవై, ప్రణతలోకము నేలుచు నుండునట్టి సు
శ్రీకుఁడ వీవు, నీచరణసేవ లభించెను దద్రజంబు పైఁ
సోఁకుటచేఁ దరించితిని శుద్ధుఁడ నైతిని మామునీనాయకు
ల్నా కిడినట్టి శాపపరిణామఫలం బిటు లొప్పె నీశ్వరా! 11

కం. స్వామీ! నీదర్శనమునఁ
గామితములు దీరెఁ బాతకములు నశించెన్
నా మునుపటిరూపం బిది
శ్రీమహాత్మా యనుజ్ఞ [illegible] 22

వ. అని మనువైరికీర్తిఁ గొనియాడుచు నాజను బొందుచుం బ్రద
క్షిణ మొనరించి, మ్రొక్కి విలసిల్లు ముప్పంబు సుదర్శనుండు చ
య్యన దనభూమిఁ జేరుకొనె నచ్చటియుత్సవము ల్మాగించి గొ
బ్బున వ్రజవాసు లెల్లరును బోయిరి పొంగుచు మందఁ జేరఁగన్. 13

—* శంఖచూడవధ *—

క. శ్రీకృష్ణుఁడు బలరాముఁడు
రాకాశశివదన లైనరామలతోడం
బ్రాకటముగ యమునానది
సైకతతలమున వసించి సంభ్రమ మొప్పన్. 14

సీ. స్నిగ్ధహృద్య లైన పడఁతులతోఁ గూడి,
లలితగాంధర్వంబు నొలుకఁ జేసి,
కలధౌతవస్త్రము గట్టి, యంచితపుష్ప
వనమాలికలు కంఠమున ధరించి,
మలయజపంకము నలఁది, కస్తూరికా
తిలకము నొసటిపైఁ దీర్చి, దిద్ది,
జడపైని నెమలిపింఛము హంగుగా నిల్పి,
గుంజావతంసము ల్గొమరు గొల్పి

తే. కడఁగి బలరామకృష్ణులు, పడఁతుకలను
గలసి మెలసి యానందశృంగారరసము
లొలికిపోయెడురీతిగా లలితకళలఁ
దేలియాడిరి కాళిందితీరమందు. 15

సీ. సంపూర్ణకళలతో శారదాచంద్రుఁడు
పండువెన్నెలల శోభనము దీర్ప,
సిందురాగముఁ జెంది యిందీవరాంగన,
వికసించి కమ్మతావిని విదల్ప,
గంధవాహుఁడు మెల్లఁగాఁ గమ్మపుప్పొడిం
గొని వీచి, సౌరభమును సృజింప,
మధుమరందము గ్రోలి, మత్తిలి ఝమ్మని,
తుమ్మెదల్ గానము గుమ్మరింప,

తే. నగవు లిగురొత్త నయ్యమునాస్రవంతి
కృష్ణబలరాము లాడెడుక్రీడ గాంచి
మురిసిపోవుచు, రత్నమంజరులు విసరెఁ
గంకణములు తరంగసంగతము గాఁగ. 16

ఉ. వామభుజంబుపై నొరుగువైఖరి దోఁప శిరంబు వాంచియున్
మోమునఁ గ్రోవి నుంచి, యరమోడ్పుగనుంగవ జేవురింప, గా
రాముగ నూఁదుచున్, విమలరాగసుధారసధార లూరఁగా
శ్రీమహితుండు చెన్నలరఁ జేసె జనశ్రవణానుమోదమున్ 17

కం. మురళీగానమరందము
నరవిందేక్షణలు గ్రోలి యానందముచేఁ
బరవళ్ళు ద్రొక్కి యాడుచు
మఱచిరి దేహాభిమాన మర్యాదలనున్. 18

చం. ఎఱుఁగరు కొప్పులందు విరు లెల్లను రాలుట కట్టుపుట్టముల్
పరువు నలంతిఁ జేయుటలు పయ్యెదకొంగులు జీరియాడుటల్
హరిమురళీనినాదమధురామృతపానవిలోలచిత్తలై
మఱచిరి దేహము ల్వినుతమార్గము లన్నియు గోపభామినుల్. 19

గీ. ఇట్లు స్వేచ్ఛగ మురళి మ్రోయించి గమ్య
కామరసమును గుఱియించు కాలమందు
శంఖచూడుం డనుకుబేర సార్వభౌము
సేవకుఁడు రామకృష్ణులఁ జేరవచ్చి 20

ఉ. చక్కరవింటివానిసుమసాయకపంక్తివిధానఁ దోఁచు నా
చక్కనిచుక్క లౌ చెలులఁ జయ్యనఁ బట్టి భుజస్థలంబునం
దక్కనఁ జేసి, మోసికొని, తాండవ మాడుచు, నుత్తరంబుగా
నక్కజ మొప్పనేఁగె జలజాక్షులు నేడ్చుచు నున్న వీడకే. 21

మ. పులివాతం బడి యేడ్చు నావులవలెం బూఁబోండ్లు సోన్మాదుఁడౌ
ఖలుచేఁ జిక్కి మహార్తి నొందుచు, హరీ! కల్యాణకృష్ణా! మహో
త్పలనేత్రా! రతిరాజసుందర! కృపాధౌరేయ! కాపాడవే
లలనాపాలనశీలనా! యనుచు నాలాపంబులం జేయుచోన్. 22

చ. హరి బలరాముతోఁ గలిసి యక్షభటుం డురువేగగామియై
పఱువిడుచున్న మార్గమును బట్టి శిలీముఖవేగులై భయం
కరముగు సాలవృక్షములఁ గైకొని మోదకుఁ డీ రటంచు ని
ష్ఠురములు బల్కుచు న్దరియఁ బాఱుచుఁ జేరిరి శంఖచూడునిన్. 23

గీ. కాలమృత్యువుగతి భయంకరులు గాఁగఁ
దోఁచుబలరామకృష్ణులఁ జూచి యక్ష
భటుఁడు భీతిలి కాంతల వదలివేసి
బ్రతుకుజీవుఁడా యనుచును బాఱిపోయె. 24

మ. దురితాత్ముండు కృతాపరాధి యితనిం దున్మాడి లోకంబున౯
బరకాంతాహరణ ప్రయుక్తఫలసం ప్రాప్తం బిదే యంచును౯
బరమాదర్శనము జూపఁ గోరి హరి యాపాపాత్ము వెంటాడి త
చ్ఛిరముం దద్గతశంఖము౯ బొడిచి సంఛేదించి శీఘ్రంబుగన్. 25

గీ. తనువుతో వేఱువడిన యాతనిశిరంబు
శంఖముం దోడఁ గొని వచ్చి సకియ లెల్లఁ
జూచుచుండఁగ గృష్ణుఁడు సోదరునకు
నిచ్చె బలరాముడుం గొని మెచ్చె ననుజు. 26

క. అంత నుషఃకాల మగుటఁ
గాంతుఁడు బలరాముఁ గూడి కాంతలతోడన్
వింతలు దెలుపుచు నిండ్లకు
సంతసమున నేగె నిట్లు సరసత మిఱియన్. 27

—* గో పి కా వి ర హ ము *—

ఉ. శ్రీమతు లెల్ల గేహములఁ జేరిరి కాని మనోజ్ఞ కేళిక్రీ
డామకళావిలాసములఁ దాండవ మాడెడు కృష్ణదేవుఁడే
ప్రేమమయస్వరూపుఁ డయి హృత్ఫలకమ్ములఁ దోఁచి హాయిగా
గోములు దీర్చుచున్నటుల గోచరమైన నిశ్చలచిత్తలై. 28

క. పరికిఁ దోఁచినవిధమున
వారలు శ్రీకృష్ణుఁ దలఁచి వాత్సల్యముతో
నారాధించుచు మెలఁగిరి
నారీమణు లెల్ల ప్రణయనాయకుఁ డనుచున్. 29

సీ. హృదయ సింహాసనమున వసించియున్న
ప్రేమమూర్తి నర్చించుచుఁ బ్రీతి దనర
జ్ఞానసుమములఁ బూజించి ధ్యానముద్ర
గొనియె నొకలేమ నిశ్చలమున యనంగ. 30

ఉ. ఆతఁ డనంగుఁ డంద్రు రుచిరాంగము కన్నులఁ గట్టినట్లుగా
ద్యోతకమౌ ని దేల యని తొయ్యలి యొక్కత చెప్పలార్పకే
ప్రీతి విహాయసంబువెస వీక్షణఁ జేయుచు భక్తియుక్తయై
చేతము నప్పగించి నుతి సేయఁ గొడంగెఁ గదేకచిత్తయై. 31

చ. అలికులవేణి యొర్తు పరమాత్ము ననంతవిలాసరూపము
త్తలఁపులు నిండుకొన్న దమి దాళక యాతని గూడియాడుచున్
బిలుచుచు ముద్దుముచ్చటల పెంపు వహించుచునున్న రీతిగాఁ
దలఁచి తదన్యవృత్తముల ధర్మము నెంచక యుండె మానతన్. 32

ఉ. వామకపోలభాగమును వామ భుజస్థలి నిల్పి కన్బొమల్
గోములఁ దీరుచుం గానెడఁ గ్రోవి ముఖంబున నిల్పి యూదుచున్
ప్రేమసుధారసంబు గురిపించు మనోహరు వీడియుండ నే
భామ భరింపనోపు నని పల్కుచు నొక్కత యుల్కపోయఁగన్.

మ. మురళీనాదమహత్త్వ మెట్టిదియొ సమ్మోహాస్త్రసాదృశ్యమై
తరుణీలోకము వెంటనంటి మృదుచిత్తస్వాస్థ్యము ల్బాసి ని
ర్భరమోహంబు ఘటించుచుండు శ్రుతిపూర్వంబై మనోజ్ఞంబునై
పరమానందకరంబునై మరులు సంధాళించు మ మ్మెల్లరన్. 34

చ. మన మన నెంత? నింగిని విమానములందు బతిప్రయుక్తతం
దనరు సురాంగనామణులు దన్మురళీనినదంబు విన్నచో
మనములు సొంగి యాడెదరు మన్మథమన్మథుపొందుఁ జెంద నె
మ్మనములఁ గోరుచుండుదురు మానని మారకళావిలోలతన్. 35

ఉ. ఆమహనీయ మూర్తి రుచిరాననుఁడై దరహాసచంద్రికల్
కామకళావిలోలితముగా రహియింపఁగ వేణు వూదుచో
నీమహి సర్వజీవులు సహానసుఖానుభవప్రమోదులై
స్వామిపదాబ్జము ల్గొలువ సంభ్రమ మందెద రెల్లవేళలన్. 36

క. గోష్ఠమందలి లేఁగలు గోగణములు
కృష్ణమురళీనినాద మాలించినంత
గొఱకుతృణములు ఏడి మైమఱచి దోర
చెవులు నిగిడించి వినుఁ జిత్తరువులువోలె 37

క. గైరికాద్రిధాతువులు మయూరపింఛ
ములును గెంజివురాకులు మున్నగునవి
కలిగి విలసిల్లుహరి ముద్దులొలుకు మురళి
నూదినఁ బసులు చెలరేగి మోదమందు. 38

సీ. నదులు వేగము మాని నగ్నతరంగ హ
స్తములతోఁ గృష్ణుపాదములు వట్టు
వరులతాకుంజసంతానంబు ఫుల్లప్ర
సూనమరందము సోనగురియు
ప్రకృతి మహాలక్ష్మి భాగ్యవిస్తార యై
యమృతకరము లెత్తి యాదరించు
శృంగారవనరాజి సంగీతముం బాడు
పులుఁగుల సేవకై నిలుపుచుండుఁ

తే. బంచభూతమ్ములు ముకుందు పాదసేవ
సేయఁ దఱి వేచిసిద్ధులై చెలఁగుచుండు
రట్టిమహనీయమూర్తి గానామృతంబు
మఱచు టెట్లు విరాళిని దొఱఁగు టెట్లు? 39

సీ. వర్ణనీయుం డగుదళితారి కృష్ణుఁడు
వనసీమలోని సువాసనగల
తులసీప్రసూన నిస్తులమరందము గ్రోలి
మదియించి పాడు తుమ్మెదలరమ్య
గానము నాలించి వేణునాదముచో
గొలనునం గల్గు హంసలును జక్ర
వాకము లున్నగుపక్షులు గానశ్ర
వణముచేత విరాళిఁబడి తపించి

తే. కన్ను లరమూసి మౌనము గాంచి తన్మ
యత్వమునఁ దోగుచుండఁగా నతని వలచి
తలపులం గని భ్రమసినచెలుల మేము
తాళియుందుమే హరి వీడి తమి భరించి. 40

సీ. పూలదండలు నిజకర్ణభూషలుగ ధ
రించి కొండలలోనఁ జరించునపుడు
వేణువూదినన్ మేఘుఁడవ్విధముగానె
యురుముచు స్వర్షధారలు గురియుచుండు. 41

మ. మురళీకృష్ణుఁడు వేణుగానమును సమ్మోహంబుగాఁ జేయు-చో
స్వరసాహిత్యవిశారదుల్ హరి,హర, బ్రహ్మేంద్రులున్ వాణియున్
శిరము ల్వంచెద రెల్ల గానఫణితిశ్రీకంబు గుర్తింపకే
పరమామ్నాయముఁ జెందినట్టి తలఁపు ల్భావింత్రు సానందులై. 42

వ. అని తలపోయుచు 43

ఉ. వలపులరాణి యొక్క-త దివాకరమూర్తిని జూచి, యెంతగాఁ
గులికెదవయ్య! మాయసురు కొట్టకపోవున! రాజు వచ్చినీ
యులుకు నడంపకున్నె? కనవో! పరివేషము పాఱి వచ్చి ని
న్నలమఁ దలంచుచున్నయది; యాఁగక పాఱుము పశ్చిమాద్రికిన్.

చం. కలువలతేనెనిద్దముగు కాంతులలోఁ బతిసేవఁ జేయగా
దలఁచెడుమాకు, నీ వెచట దాపురమైతివో? యేకధాటిగా
వెలుఁగులుఁ జిందుచున్ బగటివేషము వేసి విలంబగామివై
చెలువల నేడిపించెదవు; శీఘ్రముగాఁ జనుమింక భాస్కరా! 45

కం. క్రూరగ్రహ మని పండితు
లూరకనే యనిర నిన్ను? నుగ్రకరుఁడవై
నీరములను గ్రసియింతువు
నీరజములఁ గూడి యాడ నేర్తువు మిత్రా! 46

సీ. అత్తవారింటి సత్త్వము నపహరించి
జలదములకు దానం బిడుస్వామి వీవు;

నిన్ను నిందింపరాదు; వందింపరాదు;
మంచివాఁ డని యెంచి మన్నించరాదు. 47

చం. నిలుకడమీఁదనే తెలియు నిక్క మటన్న విధాన సర్వమున్
దెలిసెనులే విడాకు లిడి దేశముపైఁ బడి పోయెఁ గామిని
తిలకము ఛాయ నీదుకంతేవ్రత నోర్వకగాదె? క్రూరుఁడా!
పొలఁతుల నేడిపించుటయెఁ గాపరివాటికదయ్య! నీయెడన్ 48

చం. మఱచితివేమొ? నీయులుకు మాచుప ని న్నరికట్టినట్టిసుం
దరి సుమతీరమామణిని; దర్పముఁ జూపకు స్త్రీలపై నికం
ద్వరపడి పారిపోఁదగును; దప్పితివా? హరితోడఁ జెప్పి నిం
బోరిగొనుచుఁ బాపులసర్పమును బుత్తుము; గత్తర తెత్తు నిం తాఁకెన్. 49

కం. మును పోకకోఁతిముఖాంతర
మునఁ బడి కను లొట్టవోయి నొంచని యెట్లో నీ
జనయిత్రి కడుపుచలువన్
మనఁగల్గితి వెట్లొ దుడుకుమానుము తపనా! 50

కం. క్షణ మొకయుగముగఁ గడపెడు
వనజేక్షణలం దపింపనలవదు మిత్రా!
జను మింకఁ బశ్చిమదిశకును
గనుగొందుము ప్రాణనాథుఁ గన్నులతోడన్. 51

—* వృషభాసురవధ *—

శా. శ్రీ కల్యాణగుణాభిరాముఁ డగు లక్ష్మీనాథుఁడే భర్తగా
రాకాచంద్రునిభానన ల్మదనసామ్రాజ్యంబుఁ బాలించుచున్
నాకల్యానుభవప్రమాణముల, విజ్ఞానంబు దీపింప, స
త్ప్రాకానందము గాంతు రిట్లు గతసంక్షోభాత్మసంచారలై. 52

కం. కతిపయదివసము లవ్వల
క్షితిపతి కసుండు వనుపఁ జెలఁగెడుపగతో
దితిజుండు వృషభుఁ డనియెడు
పతితుఁడు విచ్చేసెఁ గృష్ణబాలకు నొంపన్. 53

సీ. ఎవ్వాని ఱంకె లాలించినమాత్ర గ
ర్భస్రావ మగు సతీవారమునకు;
నెవ్వానిఖురపుర మీక్షించి, మేఘము
లచలవిభ్రాంతిచే నాశ్రయించు;
నెవనిగిట్టలపోటు లెసఁగినంత, ననంత
విశ్వాంతరాళము వ్రీలిపోవు;
నెవ్వానిశృంగాగ్ర మెన లేనిశూలాగ్ర
ధారాసమానమై తనరుచుండు;

తే. నెవనివాలముఁ దాఁకిడి నెనయుకతనఁ
దోరపుశిలావళులు తునాతునియ లౌనొ
యట్టి దనుజుఁ డరిష్టనామాంకితుండు
వృషభరూపము గొనివచ్చెఁ గృష్ణుఁదాక. 54

సీ. ఖురఘట్టనములచే ధరణీతలం బెల్ల
నడనడ నడఁకి కీడ్పడుచునుండ;
మేఘనిర్ఘోషల మించుఱంకెలు విని
పశుపక్షిమానవు ల్బడలుచుండ;
శృంగాగ్రనిహతిచేఁ జెడి పట్టుదొలఁగియు
గిరివప్రములు నేలకొఱఁగుచుండ;
వాలతాడనమున వనమహీరుహములు,
గూఁకటివ్రేళ్ళతోఁ గూలుచుండ;

తే. నేలఁ గాళ్ళను ద్రవ్వుచు, నింగివైపు
మోరనెత్తియుఁదోక దైవారఁ జూడఁ
జెంగుచెంగున దూఁకుచుఁ జెనఁటిదైత్య
భటుఁడు విచ్చేసె గోపనివాసమునకు. 55

ఉ. ఆవృషభాసురుం గని భయాతురులై వ్రజవాసు లెల్లరున్
జేవ దలంగి నల్దిశలఁ జిక్కకఁ బాఱిరి మంద వీడియున్
గోవులు, లేగలుం బెదరి గోష్ఠముల న్విడి బిగ్గనార్చుచున్
ద్రోవయు, డొంక కన్గొనక, దూఁకుచుఁ బాఱె నరణ్యభూమికిన్. 56

ఉ. గోకులభూమియందుఁ గలగొల్లలు కొందఱు శౌరిఁ జేరి, కృ
ష్ణా! కరుణింపరావె! వృషభాసురు బాధఁ దొలంగఁజేయరా
దే! కఠినాత్ము నింక వధియింపకయున్న భరింపలేము; సు
శ్రీకర! యంచు వేఁడుకొన, శ్రీపతి దాపునఁ జేర్చి వారలన్. 57

మ. కలఁత న్మానుఁడు బంధులార! మదవిక్రాంతుండు నై వచ్చి గో
వుల గోపాలుర, గోపికాసతుల, సంపూర్ణంబుగాఁ ద్రచ్చు నీ
ఖలుఁ దున్మాడెద; నిప్పుడే యనుచు శ్రీకాంతుండు, క్రోధాగ్నికీ
లలు నేత్రాంతములందుఁ దోఁప వృషభు న్లక్షించి గర్జించుచున్. 58

తే. హుం మ్మనుచు నొడుగఱచి యత్యుగ్రదృష్టి
నసురవీరుండు నిఱుగాఁ జూచి రోష
మున భుజాస్ఫాలన మొనర్చి వనజనేత్రుఁ
డవ్వైకలితోడ [illegible] దా ననియె నంత. 59

తే. ఓరి పసరమ! నాచేత నొక్క రొక్క
రై జమునిఁ జూడఁగన్న నీయాప్తకోటిఁ
జూడ మనసయ్యెనేమి? యాత్మనక్య మద్ది
తీర్చెదంగాక! నమ్ము భీతిల్లకుండ. 60

క. కాలాంతకసన్నిభుఁ డై
నీలాంబుదదేహుఁ డట్లు నిలిచి పిలువఁగా
వాలము ద్రిప్పుచు వృషభుఁడు
వాలాయము వచ్చి తాఁకె వసుదేవసుతున్. 61

గీ. మొనలు దేలినకొమ్ములు ముందుసాచి
కనుల నుల్కలు రాలఁగాఁ గాళ్లు నేల
ఱాచుచు న్బాణవేగుఁ డై అంకెలిడుచు
వచ్చె హరిఁ దాకెఁ వృషభుఁ డవారితముగ. 62

చ. కరి కరి దాకినట్లు గిరికాయునితో హరి మోహరించి త్రే
వగముగ కొమ్ములం గవియఁబట్టి కుదించి గిరాటువెట్టినన్
దురితుఁడు ముమ్మరం బుడిగి దూరమునం బడిపోయి లేచి హుం
కరణముఁ జేయుచు న్గదియ గ్రమ్మఱ వచ్చె నుదగ్రకోపి యై. 63

సీ. పదియు నెన్మిదియడుగుల వఱకు వెనుక
కొఱగిపోయిన వృషభుఁడు హుంకరించి
మేను చెమరింప రోజుచు మిడిసిపడుచుఁ
గొమ్ములం గ్రుమ్మ వచ్చె రోసమ్ము పెంచి. 64

ఉ. అట్టుల వచ్చుచున్న వృషభాసురుఁ గన్గొని వాని శృంగము
లట్టిగఁ బట్టి యంబురుహకాండము తుండముతోడ లీలఁదాఁ
బట్టి కుదించు బాలకరిభంగిని ద్రుంచియు వానితోడనే
గట్టిడి రాక్షసాధముని కాయముఁ గ్రుమ్మెను గృష్ణుఁ డిమ్మెయిన్ 65

చ. విలవిలఁ గాళ్లు దన్నుకొని వెచ్చని రక్తము నోటఁ గక్కుచున్
మలమును మూత్రము న్విడిచి మ్రాన్పడి కన్నులు దేలవైచి దు
ష్కులజుఁడు వజ్రభిన్న మగుగోత్రములీలఁగఁ గూలె నేలపై
జలజల పుష్పము ల్గురిసి సన్నుతిఁ జేసిరి దేవబృందముల్. 66

సీ. పారిపోయినగోపాలవార మెల్లఁ
జేరుకొని కృష్ణు సన్నుతిఁ జేసి మఱలి
యాత్మవాసములకుఁ జేరి యధికముదము
గదుర హరితోడఁ గాలము గడపి నంత. 67

—* నారదుఁడు కంసునితో సంభాషించుట *—

శా. శ్రీరామాహృదయాబ్జభాస్కరుఁడు సాక్షీవ్యక్తి గోపాలుఁడై
నీరేజప్రభవాండజాలములగ్లానిం దీర్ప జన్మించి వి
స్తారోదంచితకీర్తిశాలి యయి దుష్టవ్రాతముఁ గూల్చుచున్
గారుణ్యామృతదృష్టితో సుజనుల న్గాపాడు వాలాయమున్. 68

క. శ్రీకృష్ణుఁ డరిష్టాసురుఁ
బ్రాకటముగ జంపినట్టి బలదర్పవిధం
బాకర్ణించినకంసుఁడు
వ్యాకులుఁడై స్థిరత దప్పి వర్తించునెడన్. 60

ఉ. నారదమౌనిసత్తముఁ డనారతవైష్ణవనామకీర్తనా
ధారవిహారజీవనుఁడు తద్దయుఁ గంసనరేంద్రు పాలికిన్

జేరగవచ్చి సన్నుతులఁ జేయుచుఁ దంబుర మీటి యాడుచున్
శ్రీరమణీమనోరమణు విచిత్రకథాస్మరణంబుఁ జేయుచున్. 70

క. వచ్చినదేవర్షిని గని
యచ్చెరువడి కంసనృపతి యాతిథ్యమ్మున్
జెచ్చెర నిడి పూజించుచు
వచ్చినపని దెల్పు మనుచు వాంఛించుటయున్. 71

గీ. నారదుండు హరికథా విశారదుండు
దేవకార్యము సాధించుభావ మూని
కంసుఁ బురిబెట్టి యాతనిగర్వ మడఁపఁ
దలఁచి నధునము లల్లార్చి పలికె నిట్లు. 72

ఉ. కంసనరేంద్ర యోడకుము కర్మవిపాకము భిన్న మౌటచే
శంసితకార్యము [illegible] విచారముఁ జెందగరాదు శత్రువి
ధ్వంసము సర్వదా యుచిత ధర్మము క్షత్రియజాతి కిట్టివి
మీంస యిఁకేల? శాత్రువులమర్మ మెఱుంగుము నీకు దెల్పెదన్. 73

సీ. ఎఱుఁగుదో యెఱుఁగవో వరదైత్యుల వధించు
బలరామకృష్ణుల భవ్యకథలు
వసుదేవదేవకీవరపుత్రకులు వారు
నందగోపకునిల్లుఁ జెందినారు
సప్తమగర్భసంజాతుఁడు రాముఁడు
కృష్ణుఁ డష్టమజాతకీర్తిధరుఁడు
వసుదేవుఁడే వారి వ్రజమునఁ జేరిచెఁ
బెఱుగుచున్నారు నీకొఱకె వారు

తే. బలుఁడు శేషాంశమునఁ గృష్ణబాలకుండు
వైష్ణవాంశమునన్ మింత్రు వారిఁ గొలఁది
గాఁ దలంపకు మెన్నఁడు కంసరాజ
శత్రువధ నెంచుటయె సమంజసము సూవె. 74

చ. అని విని తోఁక ద్రొక్కిన మహాభుజగంబు విధాన నుగ్రుఁడై
కనుగొనలందు నిప్పుకలు గ్రక్కిన రాల నుదగ్రశాతభీ

షణకరవాలహస్తుఁ డయి చయ్యనఁ గంసుఁడు లేచి దుష్టవ
ర్తను వసుదేవబాలికను శిరంబును ద్రుంచెద నంచుఁ బల్కుచున్. 75

గీ. పలుకుచుండఁగ గన్గొని నారదముని
యభిముఖంబుగ నిల్చి యయ్యసురతోడ
సానునయవాక్యములఁ గోపసంభ్రమంబు
దీర్చుచుం బల్కె హితవులు దెల్పినటుల. 76

చ. నరవర యేమిలాభ మని నాట్యమొనర్చెద విల్లు ధీరుఁడా
పురుషుఁడు గంపకిం దిగులుఁ బుల్లను గాచె యెడల్ప నెంచుటల్
హరినిగదా యెదుర్కొనుట తాను త్వదీయుల కర్త పౌరుషం
బెఱుఁగనివాని బైకొనుట యేమిఘనం బని పొమ్మహో కదా! 77

ఉ. ఇంతకు నిన్నుఁ జంపునది కృష్ణుఁడ, యవ్వసుదేవుఁడా, మనో
భ్రాంతిని వీడి కన్గొనుము; వైరి నెదిర్చి రణప్రతాప వి
క్రాంతి పరిక్రమించుటయె క్షత్రియధర్మము; మూల నున్న వి
భ్రాంతుల వృద్ధులందునుఁ బాల్గొను టొప్పిదమౌనె చెప్పుమా. 78

గీ. సాముగరిడీల నారుమాసములు నేర్చి
మూల నున్నట్టిముసలమ్మఁ గూలఁద్రోసె
నన్న చందాన నున్న దీయాగ్రహంబు
చాలులేవయ్య నీప్రతాపాలఘునత. 79

గీ. చెప్పుచుండెడుకథనంబుఁ జెప్పనీక
పానకములోనిపుల్లగాఁ బరిణమించె
నీయసమయరసాభాసనిగ్రహంబు
విషయమెట్లు గ్రహించెదో వెడఁగుకంస! 80

కం. నీమేలు గోరి పల్కెడు
నామాటలు నీకు చెవిని నాఁటవు; పైగాఁ
దామసము నొంది యకృష
భూమీభృత్సహజ ధైర్యమును గోల్పడుదే! 81

కం. అను శాపాయుధుపలుకులు
విని తాలిమి నంది ముందువెనుకలు నాలో

చనఁ జేసి కంసభూపతి
వినయముగాఁ బల్కె ముందువిషయము లెఱుఁగన్. 82

గీ. పంజరములోని రాచిల్కపగిది బద్ధుఁ
డగుచు నూపిరాడనిబంధనాలయమున
నున్న యానకదుందుభి కన్నవారి
నెట్లు గోకులమునఁ జేర్చె నిద్ధ చరిత! 83

గీ. అనిన దరహాస మొలుకంగ ముని వచించెఁ
గంసభూపాలకా! మదికలవరంబు
మాని వినుము; విజ్ఞానివై మర్మ మెఱిఁగి
కర్మ మొనరించి నిష్కృతి గనుము; మనుము. 84

సీ. ఆనాఁడు యోగమాయారూపమున నిన్ను
దండించినది యశోదాతనూజ;
శ్రీకృష్ణ విభుఁడు నీచెల్లెలుదేవకి
కష్టమగర్భజుఁ డైనసుతుఁడు;
నీవు చంపెద వని, నిసువును గొని చని
వసుదేవుఁ డునిచె వ్రేపల్లెయందు;
నయ్యశోదాదేవియాత్మజఁ గొనితెచ్చి
దేవకీసతి ప్రక్క నుంచె నిచట,
తే. చెఱతలుపు లెట్లు వీడెనో శృంఖలములు
తొలఁగె నెట్లో రమేశుఁడే తెలియవలయు
నెఱిఁగినంత వచించితి ధరణిపాల!
సత్య మిది; కృష్ణుఁడే నీకు శాత్రవుండు. 85

కం. దేవకిసప్తమగర్భ
స్రావము కనుకట్టు గాక సత్యం బగునే?
యావరపిండమె రోహిణి
దేవికి గర్భస్థ మయ్యెఁ దేజముతోడన్. 86

గీ. రెండుగర్భములందు వర్ధిలుటఁజేసి
బలుని సంకర్షణుండని పిలుచుచుంద్రు

రోహిణీసుతుఁ డద్భుతబాహుబలుఁడు
నీకు శత్రుఁడు కృష్ణుని నేస్త మతఁడు. 87

కం. అనివినిచినఁ గంసుడు నె
మ్మనమున యోజించి విసిగి మౌనివరునితో
ననఘా! బంధుద్వేషం
బెనయుట కేకారణంబొ యెఱిగింపు మనన్. 88

—* కంసుని జన్మరహస్యము *—

చ. అడిగితిగానఁ జెప్పెద ధరాధిప నీకుఁ బురాకృతంబుగాఁ
బొడమెను బంధుమత్సరత పోఁజన దెట్టు లడంపఁ జూచినం
గడుసరివోలె బంధులకుఁ గన్పడె దీవు పురాకృతంబె యీ
వడువున నుండఁ దప్పుకొనవచ్చునె యెంతటివారికైననున్. 89

తే.వె. ఐన నొక్కమాట నాలింపుము నృపాల
తామసుఁడవు నీవు తల్లిఁగూర్చి
నేను జెప్పఁబోవు నిశ్చయార్థము విని
కనలు గొనకుమయ్య కంసభూప! 90

చ. పరమపవిత్రురా లపరపార్వతి విద్యలపుట్టినిల్లు సుం
దరతరుణీవతంస మగుతల్లి సుమీ జనయిత్రి నీకు నా
గరిత మహాపతివ్రత యొకానొకనాఁడు లతానికుంజసుం
దరతరుబంధురం బగు కనన్నవ పుష్పవనాంతరంబునన్. 91

సీ. పూచిన పున్నాగములు పోకము లశోక
జాజీలసిత పారిజాతములును
మందార పిచుమంద మాకంద కురువక
చందన ఖర్జూరసాలములును
మల్లికా మాధవీ మాలతీ పాటలీ
కోవిదారవినోదకుంజములును
శారికాకలకంఠకీరమయూరాది
నానాశకుంతసంతానములును

తే. గలిగి నందనోద్యానము వెలితిసేయు
నట్టి రమ్యగృహారామమందు నొకట
నిన్నుఁ గన్నమ్మ యానందనియతితోడఁ
జేరి ప్రకృతివినోదము ల్పొందుచుండె. 92

సీ. రంగురంగులహంగు పొంగులారఁ జెలంగి
నింగిని బాఱువిహంగవితతి
కమ్మతేనియ లాని ఝుమ్మ ఝుమ్మని పాడి
ముమ్మరంబుగఁ దోఁచు భృంగకోటి
వింతవింత బెడంగు విరిబంతుల ధరించి
మంతనంబుల నాడుమధురలతలు
వన్నెచిన్నెలచెన్ను మిన్నుమన్నను గుప్పఁ
గ్రేళ్లురికెడు కన్నెలేళ్ళగుంపు
తే. పొట్టలను జిట్టిపాపలు పట్టిప్రేలఁ
గొమ్మకొమ్మను దూఁకెడు కోఁతిమూఁక
గలిగి యానందనిలయ మై వెలయుచున్న
వనమహాలక్ష్మి నెలవొందెఁ బడఁతిమిన్న. 93

సీ. చిలుకసానివజీరు పలుకులు మన్నించి
వలపుపాటలు ముద్దు లొలుకఁ బాడె
గండుతుమ్మెదబారు కందర్పునాజ్ఞచేఁ
బుష్పాదిగంధముం బూయఁదొడగె
మిత్రవసంతుఁ డున్మిషితశోభను జూచి
శృంగారపారము ల్చెప్పసాఁగె
రతిరాణి పతియాజ్ఞ మతి ద్రిప్పుశ్రుతులచే
వలయుప్రయత్నము ల్సలుపుచుండె
తే. వానికిం దోడు పక్షిదంపతులు చెలఁగి
వలపు దాఁగిలిమూతలకులుకుఁ జూపె
నిన్ని సంఘటన లొక్కటై యన్ను మిన్న
మనసు మరులూని కైపెక్కె మఱచె జగము 94

ఉ. హాయిగఁ బాడుకోయిల రసాంచితగానము నాలకించి యం
దే యలనొక్క మోజు గొని యింపుగ నాడుమయూర రాజితోఁ
దీయగ నెత్తమాడి తమి దీరి యొయారము లొప్పు సొంపుగాఁ
గూయుమరాళముం గనియెఁ గోమలి ప్రామినకామవహ్ని చేన్. 95

ఉ. పల్లనిపిల్లగాడుపుల చక్కిలిగింతలు పైనిరాలు పూ
జల్లులకోడిగమ్ములు వసంతుననంత వికాసనర్మముల్
పిల్లవగ్రోవు లూది మెరపించెడు పక్షులరమ్యనాదముల్
తల్లడఁ నెట్టుమన్న సతి తాళక మారవికార మగ్నయై. 96

గీ. అది వసంతకాలము; మధురాతిమధుర
నియతవనశోభ; నవనవోన్మేషమైన
లేఁతవయసుకోమలి; ఋతుస్నాత; యిట్లు
లోదవిన న్మదనుం డింక వదలఁగలఁడె? 97

ఉ. చక్కెరవింటియందు సుమసాయకము ల్ఘటియించి, మిక్కిలిం
జొక్కఁగ నారి లాగి గుఱి జూచి, బరాబరి భామఱొమ్మునం
జక్కఁగ నాట నేసె సుమసాయకుఁ డెంతయు రేగి యెట్టు లా
చక్కనిచుక్క, లేవయసుఁ జాన భరించును నిస్సహాయయై. 98

గీ. ఉవిద రతనాలడోలలో నూగినటుల
నుబ్బి తబ్బిబ్బు లొందుచు నొక్కసారి;
యుస్సు రనుచును వేడినిట్టూర్పు విడిచి
కుంది దిగజారిపోవు నొక్కొక్కయపుడు. 99

మ. తరుణోన్మాదము సాంద్రవేగమున జిత్తంబున్ విదారింప నా
తరుణీరత్నము సర్వము న్మఱచి యుక్తాయుక్తవిజ్ఞానవి
స్ఫురణం బేర్పడఁగానికాలమున సమ్మోహానురాగక్రియా
పరితోషంబును గోరి యాత్మవిభు సంభావించెఁ దా నాత్మలోన్

చం. అతనువిదాహమో, మమత లారనిమోహమొ యేమొ కాని య
య్యతివ భరింపలేక, యనిలాహతకోమలమాలతీలతా
స్థితిని వడంకుచున్ జెమటచిత్తడి యొత్తిడి తత్తఱింపఁగా
మతి చెడి యుగ్రసేనవిభు మక్కువఁ జెంది విరాళిఁ దేలుచున్. 101

గీ. ఉవిద మరులూని తత్పతి యుగ్రసేను
నాత్మలో నిల్పి జోహారు లర్పణంబుఁ
జేసి వలరాజు మెలిపెట్టుగాసి దీరఁ
గోరి యున్మాదిని విధానఁ జీరఁదొడఁగె. 102

వ. ఆ సమయంబున. 103

ఉ. అచ్చటనే యదృశ్యుఁ డయి యయ్యెలనాఁగ మనోహరాకృతిన్
ముచ్చట దీరఁ గాంచుచు విమోహరసార్ణవమందుఁ దేలు వై
యచ్చరుఁ డొక్కఁ డన్యహృదయస్థితభావ మెఱింగియుంటచే
నచ్చపుటుగ్రసేన విభునాకృతి గైకొని వచ్చెఁ జెచ్చెరన్. 104

ఉ. వచ్చినభర్తృరూపధరు, వావిరికన్గవ నెత్తి చూచుచున్
రెచ్చినసిగ్గుచేతఁ గిరింతలబంతులక్రంతఁ గప్పుచున్
వచ్చియు రాని లేనగవు వాతెఱబింబముడంబు దాచుచున్
కుచ్చిత మైనయత్నములఁ గోమలి చేసెఁ బ్రవాభరంబునన్. 105

సీ. అరమోడ్పుకనులలో దొఱఁగుకటాక్షము
ల్విరిబాణములతీవి మురువుసేయఁ
జిరునవ్వుమోముపైఁ దెరగట్టునునుసిగ్గు
పాలవెన్నెలపూతఁ బైనిబూయ
వలరాజువలపుపువ్వులకటారిబడాయి
బంగారుమైచాయ దొంగిలింప;
హృదయకోశము నింపుమదనాయతితలంపు
నధరబింబముకెంపు లపహరింప

తే. పాండురంబయ్యెదేహంబు పర్వికొనియెఁ
జెమటచిత్తడి మృదుకపోలములు వాడె
గగురుపాటొదవెన్ బట్టపగటివేళఁ
బతిని రతిఁ గోరువెత నందుపడఁతి కపుడు. 106

గీ. ప్రిదులుపయ్యెద నొత్తుచు వదలుచున్న
పోకముడిఁ బట్టి కట్టుచు వీఁకఁ బొదలు
గబ్బిగుబ్బల నదిమి తబ్బిబ్బువడుచు
నేలఁ జూచుచు నిలిచె నాసీలవేణి. 107

గీ. ఉగ్రసేనరూపంబున నువిదఁ గూడ
వచ్చియున్నట్టి గంధర్వవల్లభుండు
ద్రమిడుఁడనువాఁడు పరకాంత తలఁపువలనఁ
జేరనేరఁడు పత్నితోఁ జేరినట్లు. 108

సీ. జారుపయ్యెదకొంగు సవరించుకొనుఁ గాని
తొంగిచూచు పసందు పొంగు గనదు
నడుము దాఁచెడుకోకముడి బిగించును కాని
కనుచూపు కోపులఁ గాంచఁబోదు
పత్యనురాగంబుఁ బడయనెంచును గాని
కికురించు మగవానికిటు కెలుఁగదు
వలపు దీపులు నోలిఁ జిలుకరించును గాని
ఫలసమీక్ష నొనర్చుతలఁపు కొనదు

తే. మదనమోహాసవిలసనమార్గణము ల
కుసుపుఁగదుపుల వ్యథ గొన్నకోమలాంగి
హృదయభారము దీరెడు ముదము దక్క-
నరయనేరదు భావిఫలానుభూతి. 109

ఉ. ఉల్లముపల్లవింప నతఁ డొయ్యనఁ జేరి రసాలశాఖపై
నల్లినద్రాక్షపందిళుల నంటిపెనంగు మనోజ్ఞమల్లికా
వల్లరు లొప్పు గుప్పు నొకభవ్యనికుంజమునందుఁ గూడెనా
హల్లకపాణితోఁ బరమ హర్షనిమీలిత నేత్రరమ్యతోన్. 110

ఉ. మోమున మోము గీల్పరచి ముద్దులహద్దులు రద్దు సేయుచున్
గోమలబాహువల్లరులఁ గోరిక లీరిక లెత్త హత్తుచున్
గోములపంట పెన్వగలకోపులు తీపులు దిద్ది నేల యే
డో మఱి యాకసంబన నెదో కనరాని రసాబ్ధిఁ దేల్పఁగన్. 111

చ. అలఘుపతివ్రతాతిలక మైన సతీమణి వాని నన్యగాఁ
దెలిసి నితాంతఖేదమున దిమ్మెరపోవుచు నీసడించుచున్
గలుషవిలోచనాశయవికల్పము లందుచు నోరినీచుఁడా!
చెలువలమానము ల్చెఱుపఁ జేరితివా? యెవఁ డీ వటంచునున్. 112

గీ. వ్రేటుపడిననాగాంగన విధము దోఁపఁ
జివ్వునన్ లేచి తలపూలు చిక్కువైచి
గుండెలం బాదుకొంచు గగ్గోలుపడుచు
భోరుభోరున నేడ్చె నంభోరుహాక్షి! 113

తే. గీ. ద్రమిడగంధర్వుఁ డంత దత్తరముఁ జెంది
కాలభుజగనిలీలమై గానుపించు
తరుణిదరిఁ జేర శంకించి తప్పకునికి
సానునయవాక్యములఁ బల్కె సాహసించె. 114

మ. తరుణీ! యోడకు మేను బ్రాజ్ఞుఁడను గంధర్వుండ నశ్రాంత మ
చ్చరలేమ లన్ననుఁ గూడి యాడెదరు మానాంచత్యమున్ మర్త్యసుం
దరు లేనాఁడును జెందలేరు మన ప్రాప్తం బట్టులై నీకుఁ జే
కురె నాభాగ్యము తప్పు కాని దిది సంకోచింప నేలా? చెలీ! 115

గీ. ఎన్నితపములు వ్రతములు నెట్లు సేయ
మాదుసంయోగ మొదవు మీమానవులకు
నరులకును సురల కగునంతరము లీవు
తెలియకునికి నీకితిని బలికె దబల! 116

మ. అని స్వోత్కర్ష వచించువానిఁ గని క్రోధావేశురాలౌచు నే
మని యోదార్చెద వోయి! మందమతి! యన్యాయంబుగా మానినీ
మణిమానంబు హరించు నీచమతి వై మాయింపఁగా లేనిపో
నినిగూఢార్థము లేమొ చెప్పె దవి నీనేరంబు హరించునే? 117

సీ. అలసుఁడా ధాత్రీజలాగ్నిసమీరణా
కాశాఖ్య భూతసంఘమ్ము చూడ
లోకచక్షువు లగురాకాశశాంకభా
స్కరతారకలు నెల్లఁ గాంచుచుండ
ధర్మ దిక్కాలప్రాత స్సాయనాదిసం
ధ్యలు వెక్కసముగ నీయులుకుఁ జూడ
సంగారక బుధసురాచార్య కవిమంద
తారాగ్రహంబులుఁ జేరియుండ

తే. నందఱ నతిక్రమించి యానందమునకుఁ
బరమదౌర్భాగ్యకామతత్పరత మించి
భర్తృరూపముతోఁ బతివ్రతను గూడి
మలినపరచితె యోరోరి కలుషచిత్త! 118

ఉ. కన్నులఁ గట్టినట్టిమదగర్వముతోడఁ బతివ్రతామణిం
జెన్ను దొఱంగఁజేసితివి ఛీ తులువా యిది యేటివృత్తి నిం
గన్నది తోడఁ బుట్టినది కాంతయె కా దఁటరా యి టిట్టులే
బన్నము సెందుచోఁ గనెదవా కితవా కులపాపకా శఠా! 119

తే. గీ. కామదాసుఁడ వయి యవ్వఁగాము లెఱుఁగ
కయ్యయో యేర్తువా మగనాండ్ర నిటుల?
కామరూపము గంగలోఁ గలిసిపోను
నీవు నివు రయిపోవె దుర్నీతిపరుఁడ! 120

తే. గీ. నీదు కామపిశాచికి నీరజాక్షు
లెంద ఱెందరు బలియైరో యేమొ వారి
యుసురు నీకేల కొట్టదో యుబ్బిపోదు
వౌర దుర్మార్గుడా నీతు లాడెదవుగ! 121

తే. గీ. అనుచు నానావిధంబుల నంబుజాక్షి
ద్రమిడ గంధర్వు నిందింప దర్ప ముడిగి
తరుణి నెల్లైన నూరార్పఁ దగు నటంచు
వలపుఁజినుకులు కుఱియుచుఁ బలికె నతఁడు. 122

ఉ. ఒప్పమి కాదు మర్త్యసతి కున్నతలోకనివాసిమైత్రి యో
యొప్పులకుప్పరో! యిటుల నూరక యేడ్చెద వేల? యిందు నా
తప్పిద మేమి లేదు విధి తప్పదు నీదుపురాకృతంబుచే
నిప్పని యిట్టు లేర్పడియె యేల వృథా ననునింద సేయుటల్. 123

మ. మెలతా యిందు విచారణీయకృతి యేమే లేద దేమందువా?
బలసంపన్నుఁడు మాననీయుఁడు రిపుధ్వంసక్రియాలోలుఁ డు
జ్జ్వలదశ్రాంతయశోవిశాలుఁడు మహాసామ్రాజ్యధౌరేయుఁ డా
కులవిస్తారకుఁ డైనసత్సుతుఁడు నీకుంగల్గు శాతోదరీ! 124

ఉ. అన్నియుఁ దీరిపోయె నిక నాఱడి జెందినఁ గార్య మున్నదే?
కన్నులు పట్టిపోవుటయె కాక గతంబులు గూడివచ్చునా?
యన్నులమిన్న! దైవకృత ఘాటనె నీదుసతీత్వశుద్ధియం
చెన్నఁడు నెట్టిహాని ఘటియింపదు నమ్ముము నాదువాక్యముల్ 125

సీ. మునిరాజుతోఁ బొందు గనియున్న యాసత్య
వతిసతీత్వమున కేవన్నె తగ్గె?
వ్యాసమహర్షికి వయసు నర్పించిన
యంబికాసతి కేమిహాని వచ్చె?
సురలతో భోగించి సుతులఁ గాంచినపృథన్
వెలివేసిరే రాచకొలమువారు?
రాకాశశాంకుతో రంకు సాగించిన
తారారమణి కేమితప్పు వచ్చె?

తే. భామినీ! యేల విభ్రాంతిపడెద వీవు?
దివ్యమహిమలఁ బొందుచే తెరవకెపుడు
దప్పుగాదు; సతీత్వము తఱిగిపోదు;
ధర్మసమ్మత మగుఁజూవె! తలిరుబోడి! 126

శా. నాతేజం బది రిత్తఁ బోఁ జనదు చానా! పూజ్యమై, సర్వదా
చేతోమోదము గూర్చు దివ్యఫలమై, శ్రేయంబుగా నీ కికన్
మాతృత్వంబు ఘటింపఁ జేయు; బుధసమ్మాన్యార్హ లోకోత్తర
ఖ్యాతిం జెందెద వీవు; నీకొడు కజేయాత్యంత విక్రాంతుఁడౌ. 127

వ॥ అనుటయు నవ్వనితామణి 128

గీ. విత్తొకటి వేయఁ బుట్టునే వేఱుచెట్టు
కట్టెడివి నీవు; నీవంటికటికవాఁడె
పుట్టఁబోయెడుమాయావి చిట్టిపాప
మచ్చలేని మావంశము మలినపఱుప. 129

గీ. నీకుఁ బుట్టినకొమరుఁడు నిన్నుఁబోలి
దుష్టుఁడై క్రూరకృత్యుఁడై దుర్గుణముల

నహరహంబు దేవబ్రాహ్మణాపకారి
యయ్యెడుం గాక యోగ్యుఁ డె ట్లౌను వాఁడు. 130

క. సత్యాచరణము దలఁపక
నత్యాచారము దలంచునధముల కెపుడున్
వ్యత్యయఫలములె కానీ
నిత్యానందంబుఁ జెందనేరఁడు చెనటీ! 131

తే. అని యనేకవిధంబులఁ గనలు గాంచి
తనసతీత్వము చెడె నని తలఁచుచున్న
నీకుతల్లి శాపం బిడునేమొ యనుచుఁ
దలఁచి భీతిలె, ద్రమిడగంధర్వుఁ డనఘ! 132

శా. విన్నావా కథ కంసరాజ! ద్రమిడున్ ద్వేషించి "యోదుష్టుఁడా!
యెన్నం డి ట్లపచారము ల్దలఁప కీ వెవ్వారి కైనని, నే
పున్నెంబో నిను రక్షఁ జేసె నది, హా! హా! యంచు సింహింపఁగా
ఖిన్నుం డై దివి కేఁగె "మీకొడుకు మీకే శత్రుఁ డౌ నంచునున్".

కం. ఇది నీజన్మరహస్యము
ముదితామణివాక్య మది యమోఘం బౌటన్
బొదవెను బంధుద్వేషం
బదయుఁడ వై నీవు గలఁతు వాప్తుల ననఘా! 134

తే. అది మొదలు నీవు ద్వేషింతు వాప్తవరుల
వారు ని న్నట్లె తలఁతురు వైర మూని
కారణం బిట్టి లో దవ్వుట కర్మసంచి
తంబు కంసేంద్ర యయ్యది తప్పఁబోదు.

ఉ. ఇంతటిభ్రాంతుఁ డ వనుచు నెన్నఁడు నే నెఱుఁగన్ దిగంతవి
శ్రాంతయశోవిశాలుఁడవు క్షత్రియజాతి యిసీ యనంగ వి
క్రాంతిని జూప నోడెదవుగా వసుదేవుని ద్రుంతువా బళీ
పంతము సిగ్గు సిగ్గు నగుబాటు సుమీ యిది కంసభూవరా! 135

శా. ఆలోచింపుము నీవె నీతలఁచుకార్యార్థంబు సార్థంబొ హా
స్యాలాపప్రతిమాన దుష్కృతము వేద్యం బౌను నీకేక్రియా
శాలినుండు వృథాప్రగల్భవచన వ్యాలోలుఁ డౌ నెంచుమీ
కాలక్షేపముఁ జేయ నేమిటికి నోకంసాధిపా పోయెదన్. 136

తే. గీ. ఇట్లు వైటకారముల గుఱియించి కంసు
పుత్త్రి కెక్కించి చిక్కనిపురులు వెట్టెఁ
గృష్ణుపై శాత్రవమ్ము నాఋషి గడంగి
భక్తవసుదేవు రక్షించుభావ మూని. 137

ఉ. నారదమౌని యిట్లు తెగనాడి విపంచి ధరించి హాయిగా
సారెలు మీటుచున్ విజయసారథిపాటలు పాడి యాడుచున్
జేరె దివంబు కంసుఁ డొకచిత్తపువుంబలె నట్టె నిల్చి యే
దారి సమంజసం బయినదా యని యోజన చేసె నత్తఱిన్. 138

చ. అతఁడు యథార్థవాది నిజ మాడెను బో వసుదేవుఁ జంపిన
న్వెత లణఁగారునా మిగుల వీరుఁడ నం చుచు విఱ్ఱవీగు దు
ర్మతి హరి బాలకృష్ణుఁ బరిమార్చిన సర్వము దీరుఁ గృష్ణుపై
నతితరభక్తిఁ గొన్నసుర లందఱు వందురునారు వెల్లుగన్. 139

చ. ఇదిగద! యోజనం బనిన నిట్లెకదా యొనరింపఁబోలు నా
రదముని యూహ యెట్టి దదిరా యొక కార్యముచేతనే దురా
స్పదములు సర్వకార్యములు చక్కఁబడున్ భళిరే! యటంచు దు
ర్మదుఁ డయి దైవయోగమున మార్గము దప్పఁదలంచెఁ గంసుఁడున్

క. నాకూడు గుడ్డ గొనుచున్
నాకే యెస రుంచినారు నమ్మఁగరా దీ
రాకాసిమూక నిప్పుడె
చీకాకొనరించి చంపఁజెల్లు నటంచున్.

గీ. నారదుఁడు తెల్పినట్లు గంధర్వజుండ
బంధువిద్వేషవిధము తప్పనిది నాకు
వారినుంచిన నొంచిన వాదు లోకమె
త్రుంచుటయ యుక్తవిధ మనితోఁచు ననుచు. 141

చ. మనమున నిట్టు లూహ గొని మంత్రుల రాఁ బిలిపించి యిట్లనెన్
జని వసుదేవ దేవకుల సత్వరమే చెఱసాల నుంచుఁడీ
ఘనుఁ డగు కేశిదానవుని గ్రక్కునఁ గృష్ణు వధింపఁ బంపుఁడీ!
మనపని తీరునందనుక మానక పూనికఁ జేయుఁ డిందఱున్. 142

క. ననుఁ జంపఁ బుట్టియుండిన
యనయుల బలరాముఁ గృష్ణు నవనికిఁ బాపన్
మనకుం గర్తవ్యము కా
వున నేనొకఁ డెంచినాఁడ బొందుగ వినుఁడీ. 143

ఉ. ముందుగ వారి నిచ్చటకు ముఖ్యముగాఁ బిలిపించి వారితో
విం దగుమల్లయుద్ధమున వేడుకఁ జూపి యఖండపాండితీ
చందము లేర్పరించి విరసంబుగ నిర్వురఁ బట్టి చంపుఁడీ
యందఱుఁ జూచుచుండ వ్యసనార్తులు నై జను లార్చుచుండఁగన్.

గీ. మల్లశాల నలంకారమాన్య మైన
యున్నతస్తంభముల నిల్పి యొప్పు గదుర
భద్రసింహాసనముల నేర్పఱచి మిగుల
సుందరముగఁ దనర్చుఁడీ మందిరంబు. 145

ఆ.వె. ప్రముఖ, పౌర, జానపదు లెల్ల రే కాక
యఖిలజనులుఁ జేర నర్హమైన
రీతి మల్లశాలఁ బ్రీతిమైఁ దీర్చి
యాసనము లమర్పుఁ డతిరయమున. 146

గీ. ఆతఁ డసహాయశూరుఁ డౌ ననుచు విందుఁ
బూతనాదులఁ గికురించి పొట్టఁ బెట్టు
కొన్న మాయావి యెంతటి క్రూరకృతికి
వెఱవనికిరాతుఁ డెట్లు చంపెదరొ మీరు? 147

ఉ. బాలురు వారు చూపులకు వన్యమృగంబులఁ బోలుమానవా
భీలురు నాగసర్పములపిల్లలు భిల్లులవంటివారు దు
ర్జాలము లెన్నొ నేర్చిన నిషాదకుమారులు మల్లులార యే
లీల భరించి వారి విదళింతురొ చింతలు దీరిపోవఁగన్. 148

గీ. మల్లయుద్ధ పాండితియందు మహితు లగుచు
నవలుచాణూరముష్టికాసురుల కిట్టు
లాజ్ఞ లిడి మావటింతో ననియెఁ గంస
ధరణిపాలుఁ డుదగ్రభీకరత దోఁప 149

గీ. గండముక్తోల్బణమత్తవేదండతుండ
మండలోహాముద్గరమునుం బొందుపరచి
భద్రముగ మల్లమందిరద్వారమందు
నిలిపి కాఁపుండుఁడీ మీరు నిశ్చలముగ. 150

గీ. బహుళపక్షచతుర్దభానువాస
రమున నారంభ మొనరించి క్రమవిధానఁ
జలుప నా ధనుర్యాగము; బలు లొసంగ
వలయు భేతాళునకుఁ బూర్వవలయుఁ బసుల. 151

గీ. కృష్ణపక్ష మూని మను నిర్జింపనెంచు
నలసు లా నుగ్రసేననందాదిఖలుల
కన్ను లవి మండిపోయెను కరణి బాల
కీటములఁ బట్టి తొక్కుఁడీ కీర్తి గనుఁడి ! 152

చం. భయమునఁ భల్కుచుంటె నని భ్రాంతి వహింపరుఁ డాకపోతముల్
భయదమహోగ్రతీవ్రతాభండనపండితుఁ డైనకంసభూ
దయితునకా ? బయప్రదులు తచ్ఛిశుయుగ్మము నే నెదుర్పవి
ప్రియు లయి, హాస్యము ల్పలుపరే కనుచుండుసదస్యు లెల్లరున్.

గీ. 'మత్కుణముఁ జంపుటకు మహామంత్ర మేల ?
దోమపైని బ్రహ్మాస్త్రమా ? చీమ నలఁప
వ్రేలు చాలద ? యలసు లౌతృణబలాఢ్యు
లేడ ? వారల నే నెదిరించు టెడ ? 154

ఉ. అందఱుఁ జూచుచుండ మదహస్తినిఁ ద్రోలుఁడు; మీరు వారిపైఁ
గుందము నెట్లు నేలపయిఁ గొట్టి పదంబులఁ దట్టి బిట్టుగాఁ
జందనపంకసామ్యముగఁ జల్పునో, యట్లె కుమారవీరులన్
ద్రుంపఁగఁ జేయు నయ్యదియె; మారును మీకును దీరుఁ గోరికల్.

గీ. కువలయాపీడ మను పేరు గొన్న యట్టి
మత్తదంతావళము సుకుమార శిర
పోతములఁ ద్రుంచు టెంత ? యాఁబోతుపైని
వ్రాలు దోమను ద్రోలెడు లీల గాక. 156

ఉ. బాలురు వారు కాఁపురము పల్లియ యల్పమృగాలతోడ నే
కేళి; పురంబు లెప్డు పరికింపరు వచ్చియు రాకమున్నె యా
భీలమృగంబు గన్పడిన బిత్తరులై కనుచుందు రట్టి య
క్కాల మొఱింగి త్రోలుఁ డది కాలభుజంగము రీతిఁ బైకొనున్. 157

గీ. నేఁటెనుండి యే పారము లేనిర్పవలయు
మత్తదంతావళమునకు మావటీఁడ !
సహజమాంద్యమ్ము వాసి సోత్సాహ మగుచు
నదియు వర్తించుఁ గాక నీయాజ్ఞ లెఱిఁగి. 159

ఉ. మీఁగలు మీకు మీకు నియమించిన వన్నియుఁ జొప్పుదప్ప కే
తీరుపుఁ డట్లు గాక, దరితీపుల కోపుల ప్రాపు గందురా
క్రూరశిలీముఖాగ్నిఁ బడి కుప్పగఁ గూలుఁడు తప్ప దిండ్లకుం
జేరుఁడు పొందు పొం డనుచుఁ జెప్పి నృపాలుఁడు కార్యమెంచుచున్

—* అక్రూర సందేశము *—

గీ. అర్థతంత్రజ్ఞుఁడై నకంసావనీశుఁ
డంత యదువంశవిఖ్యాతు నమలచరితు
ధీరు నక్రూరుఁ బిలిపించి గారవమునఁ
జేయిఁ జేతిని గదియించి చెప్పె నిట్లు. 161

మ. అనఘా! దాశపతీ! మహాత్ముఁడవు నాయం దెప్డు బద్ధానురా
గనయత్వంబులుఁ జూపుచుండెదవు నికన్నన్ హితప్రాప్తు నె
వ్వని నేఁ గానను భోజవృష్ణికులసంబంధంబునం గానఁ గార్యసా 162
ధనకై యాశ్రయుఁ డీవె యంచు మది నిర్ధారించితిం బుణ్యుఁడా!

మ. హరిప్రాపుం గని స్వప్రయోజనము లాహ్లాదంబుగాఁ జెందు ఖ
చరనాథుంబలె నీమహాశ్రయముచే సాధింపయోజింతు మ
త్పురుషార్థంబును గార్యగౌరవములం బుణ్యాత్మ! సంపూర్ణస
త్పురుషుం బోలె యథార్థవృత్తి గృతకృత్యుం జేయఁ బ్రార్థించెదన్ 163

ఉ. వైష్ణవపతు పాతు లగువారలు కొందఱు దేవు డని యా
కృష్ణుఁడె నాకు మృత్యు వని కీడు గణించిరి నారదుండునున్
విష్ణువు కృష్ణుఁడే యనుచు వింతలు పల్కెను గాన గీర్తిరో
చిష్ణువుగా దలంచితిని చిన్నరికృష్ణుని లీలలన్ వినన్. 164

ఉ. కావున నీవు పోయి నయగారవముగ బలరామకృష్ణులం
దీవరు లైనగొల్లలను దీసుకరాఁదగు స్యందనమ్ముపై
ఠీవిగ నిన్ను నమ్మికొని తెల్పితి నాదురహస్యము లక్రూపా
భానము నొందె సత్వరమె బాలుర గోపుల నెమ్మి పేఁటికిన్. 165

గీ. మనధనుర్యాగమిషపైని మందలోని
వారి నెల్ల నాహ్వానింపవలయు నీవు
మధురలో వేడ్కలం గాంచుమనుచుఁ గూర్చి
రామకృష్ణుల నిటఁ గొనిరాఁగదయ్య. 166

ఉ. వారల నీవు దెచ్చునెడ వారణహస్తనిపీడ్యమానులై
ధారుణిఁ గూలఁ జేసెదను దక్కియుఁ దప్పిన ధీరు లైనచా
ణూరుఁడు ముష్టికాసురుఁడునుం దులకించి యెదిర్చి యుద్ధవి
స్తారపటుత్వఘాతములఁ జంపెద రిట్లొనరింతు వారలన్. 167

గీ. రామకృష్ణులు నిహతులైరా తమంత
విష్ణుభోజదాశార్హులు విసము మెసవి
చచ్చెదరు చావరా వారిఁ జలము నూని
నేలఁ గూల్చెద మత్కరవాలధార. 168

శా. ఆశాపాతకుఁ డైనవృద్ధపతి రాజ్యాకాంక్ష నానాఁటి కా
కాశస్థానము నంటుచున్నది దురాక్రాంతంబుగాఁ దామసా
వేశుం డై నను ధిక్కరించుఁ బయిగా వ్రేపల్లె శ్రీకృష్ణుపై
నాశాకల్పము నిల్పి యోసరిలు న్యాయంబౌనె యీహైద్యమున్ 169

గీ. అగ్గికిన్ సమీరణుఁడు తోడైన యట్టు
లుగ్రసేనునితమ్ముఁడు నిగ్రహించు
నన్ను నావారి; వారల నలగఁ గొట్టి
దాహముం గొనకున్న నేఁ దాళలేను. 170

ఉ. ఇట్టులశత్రులం గడచి యేను నిరంకుశరీతి లోక సా
మ్రాట్టును గాఁ దలంచితిని మద్గురుపాదుననుగ్రహంబుచే
నెట్టిమహార్థమైన ఘటియించుట తథ్యము దుష్టులౌటచేఁ
గట్టిడిబంధువర్గమును గాఱియవెట్టఁ దలంతు నెయ్యుఁడా. 171

గీ. నందగోపునితో మంతనములు చేసి
కలుషుఁ డానకదుందుభి కన్నసుతుల
మందలో దాచికొన్నాఁడు మాటదప్పి
యాతఁ డనవధ్యుఁడా? తెల్పు! మార్యమిత్ర! 172

క. ఇది యంతర్నాటకముగుఁ
బదువురు దుర్మార్గులైనబంధువు లొకటై
తుది సేయ నెంచెదర నను
సదయా! యిది మాపసీయసందర్భంబే? 173

చ. హరియఁట కొంచెకృష్ణుఁ డురగాధిపు నంశమ రాముఁడంట దు
శ్చరితులు బాంధవు ల్దలఁచి సాయముగాఁ గని వారితోడ సం
దురమున నొంపనెంతురఁట దోర్బలశాలురుసూవె వారు మం
దరగిరితో నజాశ్వకము దాఁకెడుచందము కాదె మిత్రుఁడా. 174

ఉ. అందఱుఁ జూచుచుండ నాతమార్పు విధించెద రామకృష్ణులం
దుందిలు లేమి చేసెదరొ తుండముఁ జాచి ప్రచండవేగ సం
స్పందితమారుతంబునటు పైకొని మత్తగజంబు బాలురం
జిందితదంఘ్రిఘట్టనలఁ జందఱవందఱఁ జేయునప్పుడున్. 175

మ. అని కంసుండు వచింప రిచ్చపడి యారా! యిట్టిదుర్వ్యూహముల్
చను నే దుష్టవినాశనార్థము ధర న్జన్మించుగోపాలకృ
ష్ణుని వీఁడా తుదముట్టించువాఁడు కడునీచున్ వీని బోధించిన
న్వినఁబోఁ డెంతయు కంసభూప సుగుణుఁ గాని యంచు నక్రూరుఁడున్.

చ. జరిగిననాఁటి కిప్పటియును సక్రమమార్గము లే నరేశ్వరా!
పౌరయమి సంభవించునెడ బుట్టునవర్థము లెన్నొ వానిచే
నరుడు వినాశ మొంది తననాశముఁ దానె వరించి చేతితో
బారియలు ద్రవ్వుకొంట యనఁ బ్రోలు నసంగతయత్నధర్మముల్. 177

చ. హరి యని నారదుండు తెగనాడెను గావున నట్టివానితోఁ
బోరుపులు మాని చెల్లెలి సుపుత్రునిగాఁ బ్రియమారఁ జూచుచే
యురవగు నంతవాఁడు హరియో గిరియో మఱి యెవ్వఁడైన నీ
యురి మెడఁజుట్టుకోవలయు నొప్పరి తప్పదుగాద భూవరా! 178

మ. అనినం గంసుఁడు కోపఘూర్ణితుఁడునై యక్రూరు నీక్షించి, " యి
ట్లని; నే సంతసించుచున్న యెంచితిని; నీయర్థంబు నాహింతుఁ గా
ని నిరాడంబుజీవి నీ వనియుచున్ నిష్కపటంబుగాఁ
బనులం దెచ్చెద పంచుచుం బిలచి సంభాషింతు నిన్నిత్తఱిన్. 179

మ. మదిలో నున్నది నోటిలోఁ దెలిసె నన్యార్థానఁ జేసైన త
ప్పిదము ల్నామెడఁ జూపినావు; సరె; యేభేదంబు లెట్లైన నా
ముదలం దీర్తువ ? లేద ? తెల్పుము; వృథా బోధామృతస్రావము
ల్విదిలింపం బని లేదులే ! యనుచు నావేశంబుగాఁ బల్కెనన్. 180

గీ. జనుఁడు దైవోపహతముచే సకలకామ్య
ములను గోరుచు సుఖదుఃఖములను బొందు
వెనుకముం దెంచ నేరఁడు, విఫలుఁడైనఁ
గాని తలపోయఁ జాలఁడు కానిపనుల. 181

మ. హననాసగ్ధము దీరఁగానిపుడు నత్యాసక్తిఁ గావించు నీ
ఘనసన్నాహములన్నియున్నిగులశ్లాఘ్యంబయ్యె, నవ్వానిలో
ననుకూలప్రతికూలభావములు, దైవాధీనమే కానియో
కట నియత్నంబున బొందజాలినవొకో ? కంసావనీనాయకా ! 182

గీ. . ఏది యెట్లైన జరుగ నిమ్మీశ్వరాజ్ఞ
యాఫలాఫలమ్ముల బాధ్యఁ డాదువీవె
చెప్పఁదగినంత చెప్పితిఁ జిత్తమునకుఁ
దెచ్చుకోలేవు మనసున నొచ్చుకొనెగు. 183

ఉ. నమ్మినవాఁడు, దుష్టుడయినన్ జడుఁడైనను గోరుకొన్న సా
య మ్మది చేతనైనది యఘూన్వృతి లేనిది సత్య మానెడన్
సమ్మతి దీర్చుటే సుజనసమ్మతకార్యము న్యాయబద్ధధ
ర్మ మ్మగుఁ గాన నీపనుపు మాఁకక చేసెద భోజభూవరా ! 184

మ. నను నిమిత్తముగాఁ దలంచి హృదయస్వార్థము ల్చెప్పినం
దున నే నింత వచింపఁగావలసె విధ్యుక్తంబుగాధర్మచిం
తన మూహించితి స్నేహవత్సలుఁడ వై ధాత్రీశ్వరా! నీదుమే
లును నీవే కొనగోటఁ జిమ్మెదవు వ్యాలోలుండవై యెన్నకే. 185

ఉ. ఇప్పటికైన మించి న దదేమియు లేదు; నిజాగ్రముం గనుల్
విప్పి గ్రహింపఁబోలు; బలవేగముతో నెదిరించినట్టి నీ
మెప్పులపూతనాదుల ప్రమేయము లేమయి పోయె నెంచు మో
యప్ప! కృతార్థుఁ డీ వగుదు వా హరి కృష్ణుని మెప్పుఁ జెందినన్.

ఉ. వేరము మాని గారవముపేర్మిని ముద్దులమేనయల్లునిన్
గూరిమిఁ బిల్వనంపు మనఁ గ్రూరుడును సర్వవిధానుకూల్యముల్
ధారుణినాయకా! హృదయతామసమున్న శియించు నంచు న
క్రూరుఁడు దెల్పుచుండ విని క్రోధవిలోలితుఁ డై నకంసుఁడున్. 188

చ. చొరవ యొసంగినందులకుఁ జొక్కపుబుద్ధులు దెల్పుచుంటి వ
ద్దిర! హరిపక్షపాతి వయి తేకువ లోకువఁ జేసి యెంతగా
మురిసెద? వింటిదీప మని ముద్దిడ మీసలం గాలినట్లు నీ
విరస వచోక్తు లయ్యె విడి వే జను మాజ్ఞవిధింతు రాజనై 189

మ. అన నక్రూరుఁడు మందహాసమున నయ్యా యేల నే నిప్పుడే
చనెదన్ ప్రాప్తమవశ్యభోగ్యమది దుస్సాధంబు దప్పింపఁగా
నని యాజ్ఞం గొనిపీఠముం డిగి సమర్యాదుండు నై యేఁగె నం
తన గంసుండు నిజాలయంబునకుఁ జిత్తభ్రాంతి క్రీడింపఁగన్ 190

గీ. కేశిదనుజసంహారము గాంచి
ఘోరహయరూపమున భీతి గొలుపునట్టి
కేశిదనుజుఁడు తామసావేశమునను
మందఁ జేరఁగనచ్చె నమందగతుల. 192

సీ. హేషాతిభీషణ ఘోషమాశావీధి
నలుదిక్కరికర్ణములు పగుల్ప
ఖురఘట్టనా మహత్తర తాడనమ్ముల
వెక్కసమ్ముగ భూమి వ్రక్కలింప

గటుసటావిశేషపటుఘాతములు పాఱు
సుర విమానమ్ముల దూఱుముసేయ
నంజన భూధ్రసమాకృతిచ్ఛాయల
పుక్కిలింతలు సూర్యు వెక్కిరింప

తే. విపులవికటాస్య కోటీరవిభవుఁ డతివి
శాలలోచనుఁడు మహానసుఁడు వికృత
కరబృహద్గళుఁ డైన రక్కసుఁ డతండు
వచ్చె మంద కమండజవంబుతోడ. 193

క. వచ్చెదు హయదానవుఁ గని
చెచ్చెర హరియెదురు వోయి చెడుగా రారా!
వచ్చెను నీకు వినాశము
వ్రచ్చెద బలదర్ప మడఁచి వారక యనుచున్. 194

క. రెచ్చినకోపము పెంపున
జిచ్చుఱపిడుఁగట్టు రేగి శ్రీకృష్ణుం డా
కుచ్చితుని బిల్వనాతఁడు
మచ్చరమునఁ జేర వచ్చె మాధవుఁ డాఁకన్. 195

చ. గరుడుఁడు నాగసర్పమును గాఱియవెట్టువిధానఁ గృష్ణుఁ డా
దురితు నరాంతకుం బొడివి దోర్బలము న్మెఱయించి కాలితో
నురిమియుఁ బార వేయునెడ నూరుధనుస్సుల దూరభూమిపై
నొరిగెఁ గరాళవక్త్రమును హోరున విప్పుచు వాఁడు ముప్పునన్.

గీ. అగ్నితప్తలోహశలాక యై యుపేంద్రు
కరము, స్పర్శమాత్రముననె తురగదనుజు
దంతముల నూడఁగొట్టుచోఁ దాళలేక
పెనఁగులాడుచు నుండె జీవనము గోరి. 197

ఉ. అంతను నంతకుం బెరిగి యంచులు దాఁటుచు నుండె దైత్యువ
క్త్రాంతరమందు నున్నహరిహస్తము, యోగ్యచికిత్స లేక య
త్యంతపురోభివృద్ధి గనువ్యాధివిధాన క్రమాభివృద్ధియై;
క్రంతి బిగించుచుండునెడ గాసిలి రోసమునంది కేశియున్. 198

మ. తల నాడించుచు బాష్పము ల్విడుచుచున్ దట్టాడి మట్టాడుచున్
మలమూత్రంబుల వీడుచున్ చెమటకుంభప్రాప్తిగా వీడుచున్
దలఁగం జూచుచు నూర్పునల్పక గడుం దారాడి గోరాడుచున్
ఖలదైత్యుం డిలఁ గూలె సంతట మహాత్మ్యోభృత్సమాకారుఁడై.

చ. ప్రళయదవానలంబువలె బర్వి సమస్తము నేకధాటిగాఁ
జలమునఁ గాల్పవచ్చినన్నృశంసుఁడు కంసమహాసుబాలిశుం
డిలపయిఁ గూలిసంతఁ గని యెంతయు నుబ్బుచు దేవబృందము
ల్జలజల పుష్పము ల్గురిసి సన్నుతిఁ జేసిరి కృష్ణదేవునిన్ 200

— నారదాగమన ఘట్టము —

సీ. క్షీణాంగుళులచేఁ దంబుర మీటుచు
డాకేల జిరుతలడంబు మీరఁ
బంచమస్థాయిలో స్వరమేళన మొనర్చి
హాయిగా రాగము నాలపించి
భక్తివిశ్వాసము ల్వారిధవిలైదురీతి
నమ్మఘువైరి నామామృతంబు
త్రాల్గఁ గంగ నోరారఁ గీర్తించుచు
వింతనృత్యంబు గావించి మించి

తే. బ్రహ్మమానసపుత్రుఁడు పరవశుఁడయి
పాలితాఖిలలోకు గోపాలబాలుఁ
గృష్ణభగవాను సేవించు ప్రియముగదుర
మండకుం జేర వచ్చె సానందుఁ డగుచు. 201

ఉ. వచ్చినమౌనిసత్తముఁ గృపారసదృష్టినిఁ జూచి కృష్ణుఁడుం
జెచ్చెఱ నేగి సన్నుతులఁ జేసి కరంబుఁ గరంబుతోడఁ బెన్
మచ్చికతోడఁ బట్టుకొని మందిరమందునఁ జేర్చి భక్తిమై
హెచ్చుసపర్యలం జలిపి యెంతయు నమ్రత దోఁప నిట్లనెన్. 202

ఉ. నారదమౌనిచంద్ర! కరుణామయుఁ డీవు పరోపకారవి
స్ఫారితసత్యకృత్యుఁడవు పావనమూర్తి వకారణంబుగాఁ
జేరగరావు తాము దయచేసిన లోకహితార్థ మెద్దియో
తారుణికోత్తమా! తెలుపఁగాఁ దగు నన్న మహర్షి నవ్వుచున్ 203

గీ. కలుషభోక్తవు నేవొప్పఁ గానినాఁడు
నిప్రత్యయముగఁ బల్కినావు కృష్ణ!
సత్యసంకల్పుఁడవు జగత్సాక్షి వవ్వ
యుండవు నీవెఱుఁగని దేమి యుండు జగతి. 204

గీ. అనఘ భూభార దైత్యసంహారకుల
నవతరించియు నవసురూపాచరణము
వలన విశ్వముఁ బాలించు ప్రభుఁడ వీవు
లేవు భయశంక లేనాఁడు లేరు మైన. 205

ఉ. ఈవె సమస్తమందు జగదీశ్వర విశ్వనియంత వాసుదే
వా వరయోగిమానసమహాంబుజభాస్కర దేవదేవ నీ
భావము లీ వెఱుంగుదువు వాలనభాగము పేది నీకు నే
నా వచియింప నౌను సకలాంశము లీవు గ్రహింపనేరవో 206

గీ. దారువున నగ్ని పోలె భూతములకీవు
నాత్మ వై నిరంతరముగ నంటియుండు
బుద్ధికిన్ సాక్షివియు మహాపురుషవరుఁడ
వీశ్వరుఁడ వాదిదేవుఁడ వీవె కృష్ణ! 207

క. నీవు స్వతంత్రుఁడ వైనను
దేవా మాయాశ్రయుఁడవు త్రిగుణమ్ములచే
నావిర్భావస్థితి లయ
భావములు ప్రపంచములకుఁ బఱపెద వనఘా! 208

మ. ఎవ్వని ఘోషణంబువిని యెల్లసుర ల్భయమందుచుందురో
యెవ్వనినాశనంబు కొఱ కీభువనంబులు వేచియుండునో
యవ్విగతప్రభావుఁ దురగాసురుఁ గేశి వధించి పెక్కుతా
చివ్వ లడంచినావు గుణశేఖర నందకిశోర మాధవా. 209

ఉ. అన్ని యెఱింగియుండియు రహస్యముగా నెఱవేర్చుచుందు వా
పన్నులపాలికల్పమవు ప్రాకృతులెల్లరు నిన్ను బాలుగా
నెన్నెద రీవు లౌకికముగ నేమి యెఱుంగని బాలకుండ వో
యన్న భవద్విలాసముల నారయనేరరు క్రూరదానవుల్. 210

ఉ. కంసనృశంసుఁ డెంతయును గర్వముతో నినుఁ జంపఁ బూని వి
ధ్వంసన యత్నముల్సలిపి వారక నిన్గొనితేర సజ్జనో
త్తంసుని నీదుభక్తుఁ డగు దాశపతిం బనుపంగ నుండె మీ
మాంస మొనర్చియుం గడఁకమానని వానితలంపుఁ దీర్పఁగన్. 211

గీ. వచ్చుచున్నాఁడు సన్నుతభక్తవరుఁడు
పూజ్యుఁ డక్రూరుఁ డిచటికి పుణ్యపురుష
మేదినీశుధనుర్యాగమిషను మిమ్ము
మధురకుం గొనిపోవను మానితముగ. 212

మ. పరమాత్మా హరి కృష్ణ దుష్టవధకుం బ్రారంభసంరంభముల్
జరిగెన్ మూఁడవనాఁడు ముష్టికుఁడునుం జాణూరుఁడున్ మత్తసిం
ధురముం దక్కినమల్లనాయకులునుం దుర్మార్గుఁ డా కంసభూ
వరుఁడున్ నేలఁ గూలంగి పోయెదరు దేవా నీప్రతాపంబునన్. 213

గీ. కంసవధ యైనపిమ్మటఁ గడఁగి కాల
యవన నరకాసుర మురాసురాది ఖలులు
నీవలనఁ జంపఁబడెదరు నీరజాక్ష
కన్నులకఱవుదీర నేఁ గాంచగలను. 214

గీ. పారిజాతాపహరణము బలనిహంత
యోటమియు రుక్మిణీదేవి యున్నతియును
సత్యభామాపరాజయసంభ్రమంబు
నన్నియును గన్నులం జూతు నబ్జనాభ. 215

సీ. వీర్యశుల్కాదిపవిత్రలక్షణలక్షి
తములైనకన్యకోద్వాహములును
వగ నొంది బెగడొందు నృగమహారాజేంద్రు
శాపమోక్షణకథాచతురతయును
ఘనశమంతకమణి గొని తెచ్చి జాంబవ
తీ సత్యలం బొందు దివ్యచరిత
సాందీపగురునకుఁ జచ్చినపుత్రులఁ
దెచ్చియర్పించెడు సచ్చరితము

తే. ద్వారకాపురి నుండు విందారఁ జేయు
మహితకార్యసంరంభము మాననియు
భక్తపరిపాలనక్రియాభవ్యవిధులు
గన్నులారంగఁ జూచెదఁ గమలనాభ. 216

గీ. రాజసూయాధ్వరమునందుఁ బూజనీయు
లను హసించెడు శిశుపాలుఁ దునిమె దీవు
దంతవక్త్రు వధింతు వుద్దండదాన
వులను గూల్తువు గెల్తువు ఖలుల నెల్ల. 217

గీ. పార్థసారథి వగుచు భూభార మడఁపఁ
బదియు నెనిమిదక్షౌహిణుల్ పఱఁగు సైని
కులను బ్రమందించుటలు గాంచఁగలను నీదు
భవ్యయశముల నాలించి బ్రదుకఁగలను. 218

గీ. అవని నాచంద్రతారార్కమై దిగంత
కీర్తి విశ్రాంతమై యొప్పు గీత దెల్పు
చెప్పెదవు యుద్ధవిముఖుఁడై యొప్పుకొనని
విజయునకు రణభూమిని విశ్వనాథ! 219

గీ. నిఖిలపరిశుద్ధవిజ్ఞాననిధి సమాప్త
సర్వకార్యార్థియు నివృత్తసంసరణము
హాప్రవాహస్వరూపి యౌ నాదిదేవు
శరణు వేఁడెద నినుఁ బ్రోవు మురగశయన. 220

ఉ. నే నట కేఁగి వచ్చితిని నీరజనాభ నృశంసకంసభూ
జానిప్రయత్నము ల్దెలిసి చయ్యనఁ దెల్పఁ దలంచుకొంటి నా
హీనుఁడు మూఁడురోజులెసుమీ ధరపైఁ జరియించు నందుచే
వానిని బ్రోత్సహించితిని వైరముఁ బెంచితిఁ గోపు లొత్తుచున్. 221

చ. తెలిపితి మర్మధర్మములు తెల్లముగా వసుదేవదేవకీ
నిలమణు లీరటంచు నుసిగొల్పితిఁ బల్కితి వానిజన్మసం
కలనవిశేషగాథల నిఁ కన్ నిను జంపుటకే ముకుందుఁ డీ
యిలజనియించెఁ గంసధరణీశ యటంచని తెల్పితిం జుమీ. 222

ఉ. కన్నులఁ గట్టినట్లు విధిగాఁ గనిపించుచునున్న నీదు సం
పన్నబలప్రతాపవిభవంబుల నెంచఁడు మేలుకోరువా
రెన్నివిధాలఁ దెల్పిన గ్రహింపఁడు కాలము చేరు నయ్యో సం
పన్నమదాంధుఁ డాతడు కృపానిధి మాటలు వేయు నేఁటికిన్ 223

క. బలవంతమైనదుర్విధి
బలుశృంఖలలందగిల్చి పట్టి యమపుర
స్థలికిం గొనిపోవు నెడం
గులనాపకుఁడెట్లు బుద్ధి గొననేర్చు హరీ! 224

గీ. జాతిమాత్రముచేతనే సద్గుణములు
కలుగనేరవు సంస్కృతివలనఁ గాక
గ్రామసింహము సింహమౌనా ముకుంద
పిల్లి పులి యౌనె యొకజాతిపేర్మిఁ జేసి. 225

చ. అతఁడు కులీనుఁ డయ్యు సుజనాళి చెంగటనున్నఁ బూర్వ సం
గత మయి వచ్చినట్టి యవగాఢమలీమసతన్ విడండు గు
ర్మతి యయి బంధుశాత్రవము మాధవ విప్రియముం బొనర్చు నే
గతి రుజపీడ నేఁడు ప్రకామ్యము హెచ్చుచు నుండె మాధవా! 226

మ. తనపంచత్వము గాంచనేరఁడు నినుం దండించి ఖండింపఁగా
మనసోత్సాహముఁ జెంది పెక్కు లగుదుర్మార్గప్రయత్నంబు లే
పునఁ జేయించుచున్నవాఁడు నిదియౌఁ బో ప్రాకృతంబన్న నా
తనికై యాతఁడె గోయి త్రవ్వుకొని సిద్ధంబయ్యెఁ జూ కాలఁగన్. 227

తే. ద్వంద్వయుతమైనయీధరాతలమునందు
మంచిలోఁ జెడ్డ చెడ్డలో మంచి యన్న
చందమున వాని దౌష్ట్యము సత్ఫలము తె
గూర్చు వానికి నీచేతఁ గూలుకతన. 228

తే. చలుపు నెవియేని యుత్కటస్థాయి గాంచి
గాని పక్వము కాలేవు కంసరాజు
సేయఁగలయన్ని దుష్కృతు ల్సేసినాఁడు
నిష్కృతియె వానిఫల మగు నీరజాక్ష! 229

మ. ఘనుఁ డక్రూరుఁడు కంసుపంపున మిముం గల్యాణగోపాలురం
గొనిపో వచ్చుచున్నవాఁ డతనినిం గోపింపగారాదు స
జ్జనుఁ డత్యంత ముదంబునం జని మహాసంరంభవిక్రాంతుఁ గం
సునిఁ జెండాడుము తల్లిదండ్రులను నీచుట్టాల రక్షింపుమీ! 230

మ. నిను వ్రేపల్లెకుఁ జేర్చి, నందపతితో నేస్తంబు గావించినా
రని నీతండ్రిని దేవకీసతిని కారం ద్రోసె నయ్యుగ్రసే
నునిఁ జక్కాడఁ దలంచె దేవకుని నున్మూలింప యోజించె నం
దునిఁ దర్పాంధులనెల్ల జంపుటకునై దుర్వ్యూహముల్ పన్నెడున్ 231

క. అనఘా సర్వజ్ఞుఁడ వ
య్యును నన్నడిగితివి గాన నున్నవి యున్న
ట్లనె తెల్పితి మన్నింపుము
దనుజవినాశకుఁడ వీవు తాండవకృష్ణా! 232

క. శ్రీరమణీవర నావిధి
తీరెను నేఁ బోయివత్తుఁ దిరుగన్ నీద
ర్శనభాగ్యము కంసాధిపు
మరణానంతరమె నూత్నమందిరమందున్. 233

చ. అని వినుతించి నారదమహర్షి ముదమ్మున మ్రొక్కి కృష్ణునా
జ్ఞను గని భక్తియుక్తుఁ డయి సత్వరమే చనె వీణ మీటుచున్
వనజదళాక్షుఁ డీలల నవారిగఁ బాడుచుఁ గృష్ణదేవుడుం
జనె, దనవారితోడ సరసంబున నాఁడు వినోదకేళికై. 234

—* వ్యోమాసురవధాఘట్టము *—

ఉ. శ్రీలలనామనోవిభుఁడు చిన్మయరూపుఁడు కృష్ణమూర్తి గో
పాలకుమారులం గలసి భవ్యవినోదవిహారలోలుఁడై
యాలను గాచుచుండి మహితాటవిఁ జేరియు నందు మండలం
ద్రోలి హితాళిఁ గూడి పరితోషము మీఱఁగఁ గ్రీడలాడుచోన్. 235

ఉ. కొందఱు గొఱ్ఱెలై మరికొందఱు కాపరులల్లు దొంగలై
కొందఱు నేర్పరింపఁగొని కోరుచు దాఁగిలిమూఁతలాట నిం

పొందఁడు పినర్చువేళ గదునుక్కు వుఁ డొక్కఁడు దేవతాద్విష
న్నందనుఁ డంతఁ జేరె గుహనాత్రజగాలకుఁ దైరయంబునన్ 236

ఉ. గొంగలజట్టులోఁ గలిసి దుష్టుఁడు వ్యోముఁడు గొల్లలట్లు క్రీ
డం గనువారిఁ గొందఱ విడంబముగాఁ గొనిపోయి యొక్కలో
యం గలగహ్వారాంతరమునందున దాఁచి ముఖానఁ బెద్దరా
లిం గదియుంచి మూసి చనుదెంచుచు నేగుచునుండె నిట్టులన్. 237

ఉ. కొందఱఁ గొందఱన్ మరియుఁ గొందఱఁ గొందఱ నిట్లు చేసి యా
నందముతోడ దాఁచు నెడ నచ్చట నేపదమందుగాలునో
చిందరవందరం బడుచు శ్రీహరిపజ్జ యుండి రట్టి యా
చందము గాంచి యక్కనము తత్త్వమే గ్రహియించి కృష్ణుఁడున్. 238

శా. మాయామారాకసనందనుం డితఁడు, దుర్మార్గుండు వ్యోమాసురుం
డియన్యాయము సేయఁ బాల్పడియె నిప్డే చని దుర్వృత్తికిం
బ్రాయశ్చిత్తము గూర్తు నంచు హరిశుంభద్వేగసంరంభుఁడై
హేయుం బట్టె, మృగేంద్రమొక్క వృకమున్ హింసించు చందంబుగన్.

ఉ. అంతట వ్యోమదానవుఁ డహంకృతిఁ జెంచుచు హుంకరించుచున్
ఎంతగఁ బెంచియాకృతిని పేఁకమెయిం బెనఁగంగఁజొచ్చె శ్రీ
కాంతునితోడ శౌరియును గ్రక్కున పెనసి నొక్కివేయుచుం
బంతివిధాన నెత్తి ధరపైఁ బడవేసె నుదగ్రకోపియై. 240

తే. శౌరిశౌర్యదావాగ్నిలో శలభ మగుచు
వ్యోమదనుజుండు విక్రాంతి యుడిగి యడఁగి
మడిసె మ్రోసె నొక్కుమ్మడి వడిసెలంగ
దేవదుందుభుల్ జయజయారావములను. 241

ఉ. అంతటఁ గృష్ణమూర్తి గహనాంతరమందలి శైలగహ్వార
ప్రాంతముఁ జేరి తన్ముఖము పర్వి కనంబడునట్లుగుండునుం
బింతగ త్రక్కలించి పిలపించుచు నున్న యమీరగోపక
స్వాంతము లుల్లసిల్లఁగఁ గృపన్ వెడలించె గుహాప్రదేశమున్ 242

క. శ్రీకృష్ణుని ఘనమహిమం బు
సాకల్యముగా నెఱుంగు సజ్జను లెవరో
లోకాతీతులు వారలు
శ్రీకైవల్యంబు వారి స్థిరసత్త్వంబౌ; 243

— * అక్రూర సందేశ ఘట్టము * —

వ. అంత నక్రూరుండు కంసునానతిమెయి బృందావనంబునకు వచ్చు
చున్నాఁడు తనలో 244

ఉ. ఎట్టిమహాతపంబు లొనరించితినో ఘనపుణ్యశాలినై
నట్టికృతార్థజన్మమున కర్హమగు దాన మె దిచ్చియుంటినో
యెట్టిపవిత్రకార్య మొనరించితినో తొలి సర్వలోకస
ప్రస్తుతుఁ గుమారకృష్ణు హరిమాధవు విష్ణుడు జూడఁబోవుదున్ 245

చ. విషయసువిలోలురై సతతము విస్తృతకామవినోదకేళికా
కృషు లొనరించుచుం బులకరించుచుఁ జందనపుష్పమాలికా
మిష గనుసక్తచిత్తులకు మిక్కిలిదుర్లభ మైనవేదవై
దుషినలెఁ గృష్ణదర్శనము దుర్లభమేమొ యటంచు నెంచితిన్. 246

మ. ఇది నాభాగ్యము కంసుపంపునఁగదా యే నిట్లు లోకేశ్వరున్
ముదమారం గన నేఁగుచుంటి నతఁడే మోక్షప్రసాదంబు నా
కొదవం జేసెను, దుష్టుఁ డయ్యు సఖుఁ డైయున్నందు కీలాఁటిసం
పదఁ జేకూర్చె నయారె! యిట్టు లగునే వైచిత్ర్య మెందేనియున్

సీ. గోపికాకుచకుంభకుంకుమాంకిత మయి
యెవ్వానిచరణము లింపు నింపు;
బ్రహ్మేంద్రశంకరప్రభృతులిచ్ఛావాప్తి
కెవ్వనిపాదములు భజించుచుందు;
రావిలక్ష్మీదేవి యహరహం బేమూర్తి
యంఘ్రియుగ్మము నాత్మయందు నిల్పు;
బృందావనేందిర పొందుగా నేప్రభు
పాదచిహ్నమ్ములఁ బడసి తనరు,

తే. నట్టి శ్రీకృష్ణమూర్తిదివ్యాంఘ్రియుగము
గాంచి పూజించుభాగ్యము కల్గె నాకు;
ధన్యుఁడను భవంబు సార్థకముసూవె!
కరతలామలకంబయ్యెఁ బరమపదము. 242

సీ. శ్రీరమాహృదయసంస్థితనిధానము కాన
భవ్యసౌభాగ్యసంపత్కరంబు;
బ్రహ్మేంద్రరుద్రసంభావ్య యోగం బౌట
సద్గుణైశ్వర్యవిజ్ఞానకరము;
గోపాంగనాకుచకుంకుమాంకితమౌట,
శుద్ధప్రణయమాత్రసులభగరిమ;
సంయమి జనచిత్తసామ్రాజ్యపద మనన్
వరపురుషార్థసంపాదనంబు;

తే. రమ్యబృందాగతచరాచరప్రపూత
నృత్తిసంబౌటఁ గరుణైక విలసితంబు
హరిచరణయుగ్మ మది కొల్చునట్టి పరమ
భాగ్య మొనఁగూడెఁ నాపుణ్యఫలమదేమొ 249

సీ. పరిసంధిగర్వనిర్వాపణోద్యోగి యై
ప్రభవించినట్టిగోపాలుఁ డతఁడు,
ప్రణయమూర్ఛనయు ముక్తిపథదర్శిని యటన్న
యాదర్శముంజూపునఘుఁ డతఁడు;
నిర్వాసితులఁ గరుణించి యాపదఁ బాపఁ
బుట్టు పండినసురపూజ్యుఁ డతఁడు,
ధరణీరమాదేవతత్రిముక్కలం గని
పాలింప వచ్చినప్రభు వతండు;

తే. దేవతామాత దేవకీదేవిగర్భ
శుక్తిముక్తాఫలం బైనముక్తుఁ డతఁడు;
ధన్యు లగుయశోదానందదంపతులకుఁ
గనులపాప చిన్నారితనయుఁ డతఁడు. 250

సీ. కేశవ నారాయణా శివప్రియ మాధ
వా విష్ణు గోవింద వసుమతీశ
మధుసూదన త్రివిక్రమా వామనా శ్రీధ
రా హృషీకేశ ఘోరాఘనాశ
పద్మనాభ ముకుంద వరద దామోదరా
సంకర్షణా శౌరి జగదధీశ
వాసుదేవ యధోక్షజా సుక్షిపాల ప్ర
ద్యుమ్న జనార్దనా ద్యుమణితేజ

తే. నరహరీ యనిరుద్ధ బృందారకార్థ
పాలనా పురుషోత్తమా పరమపురుష
శ్రీహరి యుపేంద్ర కృష్ణ దాసోఽహ మనఘ
మారమాచిత్తలోల యాభీరబాల! 251

చం. శుభశకునంబుసూచె ననుఁ జుట్టెడు శ్రేష్ఠప్రదక్షిణంబుగా
విభగమనుం బరాత్పరు, నిశ్వాసు విశ్వసురేశ్వరార్చితుం
బ్రభుని స్మితావలోకరసభాసుర కంజదళాక్షు మేఘస
న్నిభశుభగాత్రుఁ గృష్ణుఁ గమనీయముఖాబ్జునిఁ గాంచఁగల్గెదన్. 252

శా. ఈనాకన్నులు కల్గినట్టిఫల మాయిందీవరశ్యాము వి
జ్ఞానానందమయస్వరూపు సురరక్షాదక్షు వేదాంతవి
ద్యానాథుస్ రమణీయమోహనమనుష్యాకారు భూభారహా
రానీతాద్భుతకార్యశూరుఁ గని యారాధించు సౌభాగ్య మా. 253

మ. బహురూపున్ జగదేకపూజ్యతమునిం బ్రహ్మాండభాండోదరుం
విహరాకాశవిహారధీరు ననఘున్ ధాత్రీమహాభారని
ర్వహణోద్దామకృతిప్రవాలకు గుణప్రాధాన్యుఁ జిద్రూపునిం
గుహనానందకిశోరమూర్తిఁ గనెదం గోపాలచూడామణిన్. 254

సీ. కార్యకారణములఁ గనుచు నహంకార
మమకారగుణములమఱఁగుఁ ద్రోచి
సత్యస్వరూపసాక్షాత్కారములచేత
నజ్ఞానభేదకృత్యములఁ గడపి,

ప్రాణేంద్రియవిలోలభావము లర్పించి
తన్నుఁ బొందెడుజీవతతిని గూడి
గోప, గోపీగృహ, గోష్ఠములను బృంద
వనభూములు విహార మొనరఁ జేసి

తే. సర్వకర్మములొనరుచు కర్త నట్టు
లహరహంబు విలాసకృత్యములతోడ
లీలలం దేలుగోపాలగోపాలమూర్తిఁ
గాంచి వినుతించి సుఖముల గాంతుఁగాక. 255

సీ. గుణజన్మకర్మముల్ గూడి యెవ్వని తన
చేష్టలచే వింత సేయుచుండు
విజ్ఞానకరకార్యవితతిచే నెవ్వాఁడు
కాలుష్యములను బోకార్చుచుండు
ఘటనాఘటనకార్యకర్తయై యెవ్వాఁడు
తులలేనిప్రణయము నిలుపుచుండు
గోపాలనోద్యోగగోష్ఠిచే నెవ్వాఁడు
భూతసమత్వముం బొనరఁ జూపు

తే. లోకకల్యాణవిభవుఁడై ప్రాకటముగ
నెవ్వఁడు చతుర్దశజగత్తు లేలుచుండు
నట్టిసిరిదసుశ్యాము నఘవిరాము
గోపికాకాముఁ గనుఁగొందుఁ గోదువ దీర. 256

ఉ. ఇంతకు నేను బోయి యలకృష్ణునిపాదసమీపమందు ని
శ్చింతగ వ్రాలిన న్నరుఁ డెంచుచు కాలభుజంగరంహః
భ్రాంతవిలోలభక్తపరిపాలకహస్తము నానతాంగమం
దెంతయు నిల్పి నా కభయమీయుచు జేరఁగఁదీయఁడే నను౯. 257

ఉ. ఏమహనీయహస్తమున నింద్రబలిప్రముఖుల్ భజించుచుం
దాము త్రిలోకరాజ్యసుఖధర్మములం జవిచూడఁజాలిరో
యామహనీయహస్తతల మాసల నూపి, మహార్తిఁ బాపి న
న్నోమును సత్యసిద్ధి మహిమోన్నతుఁ డాతఁడు భక్తపాలుఁడు౯ 258

మ. పరమప్రేమం గొంపె దేవుం పనుపన వచ్చెందుచే
నెరయన్ జేయునెకొ? కన్గొనెద గలాఁడు నుత్రపత్నీస్తులన్
వరమూఁడు జ్ఞానవృక్షి గలవాఁడు చరాచరజీవజాలముం
గొరసి నిఁడు నీతఁడు బ్రహ్మనాఁడు నాతఁ దెఱుంగకుండునే? 259

క. నిర్మలాత్ముఁడు దెత్రజ్ఞుఁ డా ధర్మపాలుఁ
డనుల కార్య ధర్మాంతరములు దెలియు
జ్ఞానమూర్తి దా హాయిడ శాస్త్రంబుఁ
జూడఁగా నన్నుఁ గాచింప నోపఁడా క. 260

మ. పదమూలంబున నుంగ్రహించె నై ప్రాంతించు మన్నట్టి న
న్ను దయాదృష్టిని గాంచి కల్గియిన నానోము ఫలించుటన్ కనున్
ముద మొప్పారును గాంచు బుద్ధులఁగు సంప్రాప్తానుభావ్యక్రియా
న్వితమొందెన నంతకన్నఁ గలదా భాగ్యంబు భోగ్యంబుగన్. 261

మ. హరిపాదాంగనభాగ్య మిం పొసఁగఁగా నాకుంచ మెప్పారఁగాఁ
గరయుగ్మంబును నెత్తి మ్రొక్కెడు నన్నుం గన్నార వీక్షించి సుం
దరగోపాలకిశోరమూర్తి ననుఁ దా తాఁ జూచు నో రారఁ బి
ల్చి రసోదాత్తవచఃప్రసంగుఁ డయి నం జిత్తంబు మత్తిల్లఁడే? 262

మ. ధరపై మానవజన్మ మెత్తి ఫలసందర్శంబు శ్రీకృష్ణునా
దర సౌభాగ్యపదంబు నందెదుమహోదర్శంబె కాకున్న ని
ష్ఫురజన్మం బగుఁ బుట్టలోఁ జెదలు పుట్టం గిట్టు నట్లే గదా?
హరిసేవావిరహంబు బ్రవర్తిల్లెడు ధన్యాయత్యంబె ముక్తిం దగన్ 263

ఉ. అతపకిమిత్రశాస్త్రవు లటన్నవిభేదము లెవ్వి లేవు సం
తతకరుణాప్రపూర్ణుఁ డయి తన్నెనఁ డాశ్రయమాయు వేడు వో
యతవిసమస్తబాధ్యతల నొందలఁ దాల్చును గల్పవృక్ష మై
వితతవిశేషసౌఖ్యఫలవృద్ధిఁ దనర్చి యనుగ్రహించెడున్ 264

గీ. మ్రొక్కుమన్నట్టి ననుఁ జూచి మోద మొదవ
బలుఁడు బలరాముఁ డుత్సాహపడుచు నన్నుఁ
గరముఁ గరమునఁ బట్టి మందిరములోనఁ
దోడుకొనిపోయి తనబంధువర్గముకుఁ జూపు 265

గీ. ఇట్లు లక్రూరు డాత్మలో నెంచి యెంచి
యరదముం ద్రోలుకొనుచు సూర్యాస్తమయము
దఱియువేళకు గోష్ఠమ్ము దఱిసి మురిసి
కాంచె బృందావనంబును గలువుదీర ! 266

గీ. వీరసురనాథమౌళికోటీరరత్న
దివ్యనీరాజనముఁ గొన్న దేవదేవు
పాదచిహ్నములఁ దనర్చు భవ్యసీమఁ
గుతుక మొదవంగఁ గాంచె నక్రూరుఁ డంత. 267

వ. సరసిజ, శంఖచక్రరథఛత్రయవాంకుశరేఖ లొప్పు నా
హరిపదచిహ్నములఁ గాని మహోత్సుకత నుందుచు మై గగుర్పడ
త్వరమునఁ దేరు డిగ్గి తమి తాళక తచ్చరణాంకితంబులం
దొఱఁగి ముదశ్రువారిఁ బులకోత్తమువస్త్రులజాడఁ గప్పుచున్. 268

గీ. హరిపదన్యాసములయందుఁ బొరలి పొరలి
పొడమునానందబాష్పము ల్విడచి విడచి
ధీరుఁ డక్రూరుఁ డంతటఁ దేరు నెక్కి
మందకుం బోవఁజొచ్చె సానందుఁ డగుచు, 269

సీ. శ్రీనికేతనులు సుశ్రీకులు శ్యామల
శ్వేతవర్ణు లుదారచేష్టితులును
బాలద్విరదమహాబలులు వజ్రాంకుశ
పద్మలాంఛనయుతపాదయుగలు
లతిలోకసౌందర్యు లాజానుబాహులు
కరుణారసావలోకనులు ఘనులు
వీతరాగద్వేష, విమలచేతస్కులు
జగదేకధవళవిస్తారయశులు

తే. రుచిరకేళీవిశారదు, లచలమతులు
భక్తసంత్రాణశీలురు భవ్యమూర్తు
లైన బలరామకృష్ణుల నచటఁ గాంచె
ధీరభక్తాగ్రగణ్యుఁ డక్రూరుఁ డచట. 272

సీ. తారహారములతోఁ జెలఁగువక్షముల
సీతవమాలలు చెలువు నింప
మలయజగంధసంకలిత మహామోదప్రాంత
లలిని కమ్మనివాసనలు రహింప
జానువాలంబిసంమనోజ్ఞమిష్టపీ
తాంబరములకాంతు లలఘులింప
విమలరత్నప్రభావిభ్రాజితము లైన
భూషణమ్ములు మేనఁ గొలువు నింప
తే. మంగళాంగులు వినుతసర్వాంగసుంద
రులు జగన్మోహనులు దనూరుచులతోడ
దిక్తటంబుల తిమిరము దీర్చువారు
నైనబలరామకృష్ణుల నతఁడు గాంచె. 273

సీ. నిండుజాబిల్లియా పండువెన్నెలఁ గాంచు
మోమది నవ్వలచూటవిప్పె
గండుతుమ్మెద తేలఁ గ్రమ్ముకొన్నవిమొగ
మ్మందుఁ గా నవ్వినీలాలకములు
బింబమా కెంపువిడంబమా తొగరీను
గాడిని వాతెఱకాంతి గాని
కాబోలుఁ బుండరీకము లవ్వి కా వను
రాగమాంజిష్ఠనేత్రముల యవ్వి
తే. అద్దములఁబోలె బింబిత మౌ న వేమి
విమలమైయొప్పు గండభాగములు నూవె
యూర మూర్తిభవించినయతనుఁ డతఁడు
కాడు వానిని కడుపారఁ గన్నతండ్రి, 274

శా. ఆకర్ణాంతవిశాలలోచనులు దివ్యాదర్శనస్మేరు ల
స్తోకప్రోజ్జ్వలరత్నభూషితులు సంతోషాంచితస్వాంతులన్
రాకాచంద్రవిభాననుల్ పురహరబ్రహ్మేంద్రసంసేవ్యు లౌ
రా! కన్గొంటిని రామకృష్ణులను ధన్యుం బయ్యె నాజన్మమున్. 275

గీ. జగదలంకారభూతులు జగము లేలు
ఘనయశులు చతుర్దశజగత్కారణులును
జగముకొఱకు స్వాంశములచే జన్మ మొందు
పరమలీలావతారు లిప్పురుషవరులు. 276

క. మరకతగిరివలె హరియును
వరరజతగిరీంద్రమట్లు ఫణివర్యుఁడునుం
ధర జన్మము నందిరి సో
దరులై యిట రామకృష్ణధన్యాఖ్యలతోన్. 277

మ. కనుఁగొనుచున్న నెమ్మనము గంతులు వేయఁదొడంగెఁ గాయలో
చనములు జాలువారె గుణసత్త్వము పొంగులువారె నిర్మల
ప్రణయము తొంగి చూచె శ్రుతిపర్వముగా లలితస్తోత్రమోఁగెఁ గం
చనుఁడయి బ్రహ్మకోశ హరిచాయలఁ జూడం దొడఁగె నాతఁడున్.

సీ. కన్నులున్నందుకుఁ గలఫలం బిది యని
మించుదృక్కుల నివాళించుచుండె
కరయుగ్మ మమరిన, గరిమ యిదా యని యెత్తి
నిటలతటంబున నిలుపఁ దొడఁగె
జన్మంబు గాంచిన సార్థక్యమిదియని
హృదయప్రసూన మర్పించుకొనెను
రసనేంద్రియము గన్నపస యిదియే యని
నోరార హరికీర్తి నుడువఁదొడఁగె
తే. భావనాప్రపంచములోని ప్రణయపీఠి
హరిని నిల్పి యేకాగ్రతఁ బారయునట్లు
తత్త్వమసి వాక్యసిద్ధి సార్థకముఁ జేసె
శౌరిభక్తాగ్రగణ్యుఁ డక్రూరుఁ డపుడు. 279

సీ. హరిహారామలకేళి దొరకఁబోవనివాఁడు
నాభాగ్యవశమున నాకుఁజిక్కె
శ్రీరమామణికను ల్చెలువు సింపెడు వాఁడు
నాకన్నులకు విందు నలి నొనర్చె

మునిపత్నులకు దర్శనము నీయనివాఁడు
తనయంత వచ్చి ప్రత్యక్షమయ్యె
బహుయత్నసిద్ధిచేఁ బడయఁజాలనివాఁడు
లీలగాఁ బ్రాప్తించి బాళిఁ దీర్చె
తే. ఔర నాభాగ్యమే భాగ్య మనుగాక
భక్తచింతామణి వినోదబాలకృష్ణుఁ
గాంచఁ గల్గితిఁ గన్నులకఱవు దీర
ననుచు సత్రాజుఁ డెంతయు మనము పొంగ. 280

క. కొంతవడి కెల్ల విభ్రాంతచింతనమున
నిలిచి విస్మృతిఁ దన్నుఁ దాఁ దెలిసికొన్నఁ
జేరు డగ్గి రయమ్మునఁ జేఁ గాటి
హరికి సాష్టాంగవందనం బాచరించె. 281

క. ఉత్కటంబైనయానంద మొదవ కతనఁ
గనుల నానందబాష్పము ల్గ్రమ్ముకొనియెఁ
గంఠగద్గద్య మొనఁగూడె. గంప మొదవెఁ
జూడఁగా లేఁడు మాట మాటాడలేఁడు. 282

వ. భగవంతుఁ డగుకృష్ణదేవుఁడు కృపాపారీణుఁడై గోలపా
భగద్భక్తు లయినసయు స్మేరముఖుఁడై భక్తాంతరంగంబు నొ
ప్పుగ రంజించి చక్రచిహ్నాంకకరంబు నాచి శిరంబుపైఁ
నిగ సంధించి మృదూక్తులం బిలిచెఁ దాఁ తా యనుచు నత్రాజుసిక

ఉ. ఆతని డాసి యెత్తి బిగి యారఁ గవుంగిట హత్తి ముద్దుగాఁ
దాత యిదేమికార్యమగు ద్వాదృశు లీగతిఁ జన్నవారికిం
జోతలు సేతురా యనుచు సొంపుగఁ బల్కుచు, గాముఁ గూడి యా
పూతచరిత్రు వెంటఁ గొని పోయెను మందిరమునకుఁ జేరఁగన్ 285

క. స్వాగత మొసంగి క్షేమలాభములఁ దెలిసి
భద్రసింహాసనము నిచ్చి పాదములను
జలమునఁ గడిగి మధుపర్కముల నొసంగి
బంధుమర్యాదఁ జేసిరి ప్రమద మొసఁగ. 286

గీ. అతిథిపూజ లొనర్చి పూజాంగముగను
ధేను వొసఁగి పథశ్రమ దీరునట్లు
పాదసంవహన మొనర్చి మోద మొసఁగఁ
బంక్తిభోజనమునఁ దృప్తిపఱచి రపుడు. 287

గీ. అమృతసమమైన దివ్యష్టాన్నములను
గుడిచిన సుఖోపవిష్టులై కిరాతబంధు
వులకుఁ దాంబూలచందనాదుల నొసంగి
పరమధర్మపరుం డగుబలుఁడు చెలఁగె. 288

గీ. ఇట్లు సంభావితుం డయి యెసఁగుచున్న
మిత్రు వక్రునిఁ గూడి పవిత్రమూర్తి
నందగోపుఁ డిష్టగోష్ఠిఁ జెందుచుండి
పరవశుండయి యిట్టులఁ బ్రశ్నఁ జేసె. 289

గీ. కటికవానింటిలోనిమేకలవిధానఁ
గామునీడవసించుకప్పలనుబోలి
యేగడియ కేమొ యని గుండె లెగసిపోన
నెట్లు జీవింతురో మీర లిందు అచట. 290

ఉ. క్రూరుఁడు దుర్మదాంధుఁడు నకుంఠితబాహుపరాక్రముండు భూ
భారము నైనకంసనరపాలునిపాలనయందు నెట్లు మీ
వారలు మీరు ప్రాణములు వాయక యుంటిరొ చిత్ర మయ్యె న
క్రూర! కిరాతుచేతఁ బడుగోయిల లెట్లు సుఖింప నేర్చెడిన్. 291

చ. పరమనిశాచరాధముఁడు పావని దేవకిమాతకుత్సుకం
బెఱుగఁ దలంచి పైకొనినదానవుఁ డాసతికన్నకూనలం
బరపర కంఠముల్దఱిగి పాఱ విదల్చె నక్రూరకర్ముఁ డా
దురితుని మోహముఁ గాంచిన నెవ్వొ మనమ్మును జూడ మిత్రమా!

చ. జనపతి యుగ్రసేనగుణశాలికి మేనివ్రణంబురీతిగా
జననమునందె పేఁడు బుజంగతులం బఱికింపఁబోడు దు
ర్మననముఁ జేసి నీచ మగుమార్గము లెఱుఁ తలపోయువాఁడు స
జ్జనులకుఁ గీడు మూఁడ విరసమ్ముల నెంచెడువాఁడు వాఁడగున్. 293

చ. అన విని నవ్వి దాశపతి యట్లె యగున్ ఖలుదుష్టపాలన
మ్మున వెత లందియు న్విడువఁబోలదు పౌరులు జన్మభూమినిం
గనుక నసంగతార్థములఁ గాంచుచు నెట్టటులో తెగించి జీ
వనములఁ జేయుచుంటి మట భావిఫలంబుఁ దలంచి మిత్రమా! 294

శా. ఆశాజీవులు సూవె మానవులు ప్రాణాంతప్రమాదంబు లా
న్క్లేశవ్రాతము చుట్టుముట్టుకొనినం గ్రీగంట వీక్షించి యే
ప్రాశస్త్యానుభవంబొ కల్గునని విభ్రాంతాత్ములై మానసా
కాశజ్యోత్స్నలవెల్గులో సుఖము నాకాంక్షింత్రు శ్రద్ధాత్ములై. 295

గీ. గతవిఘుల విస్మరించి ప్రస్తుతము ననుభ
వించు మను భావిసౌఖ్యప్రపంచభోగ
విషయముల నెంచి తఱి వేచి వెతలుగనుచు
జీవయాత్ర లొనర్తురు జీవు లవని, 296

గీ. ఎన్నఁడో యేదొ సత్ఫల మొసఁగు ననెడు
నాశయే మానవుని జీవితాశయంబు
గడపఁజాలెడుతరణి యై పోషముచుండు
లేనినాఁడు ప్రపంచమే లేకపోవు. 297

చ. దురితుఁడు కంసభూవిభుని, దుర్మదరోగము లంతకంతకుం
బెరుగుచు నాఁటినాఁటి కొకభీకరరూపము దాల్చుచుండినన్
విఱుగుడు లేక పోదనుచు వేసట నొందియు నెల్లొ యాశుభో
త్కరసమయంబు వేచి కొఱగాములు భావనసేయు మింతయున్ 298

మ. అవియుం జేరువ యయ్యె నాతనిదురన్యాయ్యంబు లొక్కొక్కటై
ఘను రై దొంతఱ లయ్యె నింగిదనుకం గోరాడుదీర్ఘస్థితిం
బొదివెన్ నిల్చుట కష్ట మింక బరువై పూర్ణంబుగా నూఁగుచు
న్నది నేఁడో మఱి తేపొ పృథ్వి పయిఁ గాలంబోలుఁ బుణ్యాత్ముఁడా!

మ. అని యక్రూరుఁడు నందగోపకునితో నానందసంభాషణ
ప్రణయుండై త్రుటికాలముం గడపి సంభావ్యంబుగా నాత్మలోఁ
దన మార్గంబున నెంచినట్టితలఁపు ల్దన్యంబుగా నంది చి
తసహూఢింగని కృష్ణదేవు మదిలో ధ్యానించి నానందుఁడై. 300

సీ. మోక్షసామ్రాజ్యలక్ష్మికి మూల మైన
కృష్ణభగవానుఁడే యాదరించి సుప్ర
సన్నుఁ డై యున్ననితరవాంఛలఁ దలంప
నేల? లాలసవృత్తి మన్నింప నేల? 301

గీ. పరమభక్తాగ్రగణ్యు లౌ భాగవతులు
కోరుకోర్కులు హరిఁ జేరుకొనుటెగాక
యన్యసామాన్యవాంఛల నంద నెంచ
రాప్తకాములు కావున నార్యమిత్ర! 302

వ. అంత నయ్యక్రూరు పలుకులు విని 303

ఉ. హరి కృష్ణుండు ప్రసన్నచిత్తుఁ డయి తాతా దాశరాజా కృపా
పరతన్నేఁటికిఁ జూడవచ్చితివి మాభాగ్యంబె పో బంధులం
దఱు క్షేమంబున నుందురే సుఖులొకో తత్పౌరు లావారలున్
మఱి పుణ్యుల్ వసుదేవదేవకులు సమ్మానంబుగా నుందురే! 304

గీ. మమ్ముఁ గన్నమ్మ దేవకీమాత పుణ్య
మూర్తి మాతండ్రి వసుదేవభూవరుండు
చెల్లెలు సుభద్ర సేమమా! చెప్పుమయ్య!
మమ్ముఁ దలపోసెదరె వారు మాన్యచరిత! 305

గీ. ఎన్నఁడో యామె కేము జన్మింతు మనుచు
గటిక చెఱఁ ద్రోసి గారించెఁ గంసనృపతి
మాదుపుట్టువఁ బో లోకమాన్యులకు వి
చారకారణ మయ్యె నిచ్చాయ నకట! 306

సీ. కడుపారఁ దనయులఁ గాంచు టొక్కటె కాని
యుద్దుముద్దెఱుఁగని ముద్దరాలు
కల్యాణతిలకముం గాంచిన దాదిగాఁ
గారలో మ్రగ్గు దుఃఖవశురాలు
కడుపుపంటనె యెత్తి కంససింహమునోటి
కందీయవలసిన యార్తురాలు
పసరానియిడుమలు పడుచుండియు విరోధి
యంత మెంచనిగుణసంస్కృతురాలు

తే. భువనమాన్యపాతివ్రత్యపూర్ణరాలు
విశ్వరక్షకుఁ డైనత్రివిక్రమునకుఁ
దల్లిగాఁ జేసు వడసినధన్యురాలు
దేవకీమాత యయ్యెనో దీన యయ్యె. 307

సీ. బురదలోఁ గుమ్మరిపురుగట్లు సంసార
మున నంటి యంటక మెలఁగయువాఁడు
మిన్ను మ న్నేక మై త న్నలంచినఁగాని
స్థిరతరాశయములఁ బొరయువాఁడు
నఖిలంబు సర్వేశ్వరార్పణ మ్మని యెంచి
హృదయప్రసూన మర్పించువాఁడు
తనుజేటుపుణ్యాత్ములను సర్వదాపరి
పూర్ణులఁ గావించి పుచ్చువాఁడు

తే. నిరుపమానందనిరతుఁడు నియతధర్మ
పాలకుఁడు పాపవిముఖుఁడు భవ్య సుగుణ
శేఖరుఁడు వసుదేవుఁడు చింత నంది
యెంతగా దీను డయ్యెనో యెఱుఁగదరమె? 308

వ. అనఘా పెద్దలు మీరు సర్వమును సువ్యక్తంబు లే యింక నో
పనమేలా విను నారదర్షి కడువిస్పష్టంబుగాఁ బల్కెఁ గం
సునిదుర్ణీతిమయప్రయత్నములఁ జచ్చుం బుచ్చు లేకుండ నా
తనిపాపంబులు పండ వచ్చి విపరీతం బయ్యె దుర్మార్గముల్. 309

క. మీరాకఁగూర్చి వివరము
నారదుఁడే తెల్పె నైన నందప్రవరుం
డీరాయబార మెఱుఁగఁడు
ధీరాగ్రణి వారితోడఁ దెలుపుము దయతోన్. 310

క. దేవకీ దేవికి జనించితిని యశోద
మాతచనుబాలచలువచే మనికిగంటి
మధుర నాజన్మభూమి యీమంద నాని
వాసభూమి యి ట్లయ్యె నావర్తనంబు. 311

చ. అనఘ నృశంసకంసవిభునానతి వచ్చితి గాక మాయెడం
బ్రణయము కల్గునా హితులు బంధులు జ్ఞాతులు పెద్దలెందఱు
న్నను నొక రైన మమ్ముఁ గనినారొకొ హారల మేముఁ గంటిమా?
కనుఁగొని కోరి వచ్చుటకుఁ గన్నులు కల్గవుకాదె పుణ్యుఁడా! 312

చ. అన విని దాశరాజు, హృదయంబునఁ దానము నంది, కృష్ణదే
వునిఁ గని దీనదృక్కులను బుణ్యుఁడ! సర్వమెఱింగినట్టి పా
వనుఁడవు; నీవె యిట్లనినఁ బల్కఁన దే మిఁకఁ గంసరాజుఁ గా
దని పని దీర్చుమానవుఁడు దక్కఁడునే? మధురాపురంబునన్. 313

క. అని కన్నీ రొలుకుచు నె
మ్మనమున దిగు లందుచున్న మాన్యుఁ గనియు
న్వనజదళాక్షుఁడు నవ్వుచు
ననఘా! నవ్వులకు నంటి నని యోదార్చెన్. 314

గీ. అంత నక్రూరుఁడు ముకుందునాజ్ఞఁ జేసి
నందునికిఁ జెప్పెఁ గంసునానతులు నచటి
యత్నములును నాతనిధనుర్యాగవిధముఁ
బూసగ్రుచ్చినవిధముగాఁ బొల్లుపోక. 315

ఉ. నందుఁడు సర్వము న్విని మనంబున భీతిలి వింతచూపులన్
నందనుఁ జూచుచుండ హరి నవ్వుచుఁ గంసనరేంద్రుఁ డింకపై
మ్రందుట సత్య మౌను బరిమాణము చేరువ యయ్యెనీకు నీ
చందమునం గలంత గొనఁజన్నె యనన్ దిటవొంది యంతటన్.

మ. హరిదివ్యద్భు లశౌర్యసంపదలు ప్రత్యక్షంబుగాఁ గన్నధీ
వరుఁ డానందుఁడు కారణార్థములు దుర్వారంబు లెద్దానికిం
బరితాపంబు వహింపఁబోల దని సంభావించి మే లెంచి స
త్వరసన్నాహములం బొనర్చెఁ బురికిం బైనంబు గావింపఁగన్. 317

గీ. గోపకులఁ జూచి యనె నందగోపుఁ డీరు
పాలుఁ బెరుగు వెన్నయు నేయి భద్రపఱచి
కావిళులు గట్టి యర్ఘ్యపహా కానుకలను
సిద్ధపఱుపుఁడు మధురకుఁ జేరుకొఱకు. 318

గీ. గ్రామనాయకుఁ బిలిపించి కంసయాగ
విషయమును మథురాపురి వెళ్ళవలయు
సంగతులు గోకులంబునఁ జాటఁ బంచెఁ
బాటకజనాంబులకుఁ దేటపడెడు రీతి. 319

గీ. కంసుఁ డనునట్టి పెద్దరోగమున కర్హ
మైన శ్రీకృష్ణశౌర్యవిఖ్యాతరసము
నిచ్చి ఫలసిద్ధి గాంచ నేఁగవలయు
బంధులార సిద్ధంబు కంసు పయనమునకు. 321

గీ. కంసభూపాలునకుఁ దగుకానుక లిచ్చి
యాతఁ డొనరించు నాధనుర్యాగవిభవ
మందఱము గాంత మచ్చటి కరిగి యనుచుఁ
దెలిపె నందుఁ డవ్వార్తలు దెలిసి సతులు. 320

చ. మధురపురాధినాథుఁ డగుమాధవకృష్ణుఁడు తమ్ము వీడియున్
మధురకు నేఁగువార్త విని మానిను లెల్లరు మానసంబులన్
వ్యథ గని యోర్వలేక పలుభంగుల నేడ్చుచు బాష్పబిందువుల్
పృథులముగా దొరంగఁ బ్రవ వీడి యసూరని యూర్చి యార్చుచున్.

ఉ. జారినకేశపాశములు చక్కఁదొలంగిన కంకణాలు పై
జారినపయ్యెద ల్విడిలి స్థానము దప్పెడు కంఠహారము
ల్గారెడు బాష్పబిందువులు ఘర్మకణంబులు సంతసించి శృం
గారము వీడుదేహములు గాంచిరి సుందరకామినీమణుల్. 323

క. శ్రీకృష్ణధ్యానంబున
లోకవ్యాపారవిధులు లోపించియు ను
త్సేకత పెనఁగొన నాత్మా
లోకన మొనరించుచుండ్రు లోలుప లౌటన్. 324

గీ. కృష్ణభగవాను శైశవక్రీడ లెల్లఁ
దలఁచుకొని క్రుల్లి క్రుల్లి యాతనివినోద
వృత్తులన్ మదినెంచుచు మత్తునంది
మూర్ఛ మునిఁగిరి కొందఱు ముగ్ధ లపుడు. 325

చ. తరుణి యొకర్తె హృద్వ్యథకుఁ దాళక బావురుమంచు నేడ్చి సుం
దరకరము ల్విహాయసపథంబున కెత్తుచు నోవిధాత నీ
దురుసుతనంబుఁ జూపుటకుఁ దోయజగంధులె చిక్కె నారొకో
పరమనికృష్టమైనతలవ్రాఁతలు వ్రాసితి కృష్ణుఁ బాయఁగన్. 326

ఉ. సుందరబాలవిగ్రహుఁడు సూరిజనోత్తమచిత్తకౌముదీ
చందిరుఁ డిందిరావిభుఁడు శ్యామలకోమలమూర్తి గోపికా
నందుఁడు నందనందనుఁడు నమ్మి భజించి తరింపనెంచు మా
కందని మ్రానిపం డయిన నయ్యయొ ప్రాణము లింక నిల్చునే. 327

ఉ. బాలుని చాపలక్రియలభంగి కొనర్చెద నెల్లకార్యముల్
జాలి యెఱుంగ వీవు పెలుచన్ వెతలన్ బడఁద్రోసి మమ్ము ని
త్యాలసరాలు రాలునటు నవ్వి ముదింపెద నందుచేత దే
వాలయ పూజనాదికము లన్నియు సున్న విరించి నీకిలన్. 328

క. తలవాకిలి పొలఁతుకతోఁ
గులుకుచు నీచెదుఁగు నీవె సుత్తింపవు మ
మ్మలయింతు వేమి పెద్దవా
పలుకులచెలి నీవు కన్నపట్టియె కాదా? 329

గీ. నీవొసంగినకనులతో నీరజాక్షు
దరిసెనముఁ జేయుభాగ్యంబుఁ దనరఁజేసి
మఱలఁ గైకొంటి వేమిసంబరమొ నీకు
దుర్విధీ యెంత సేసెదు దుష్కృతమ్ము. 330

ఉ. గృహములఁ దల్లిదండ్రుల స్వకీయుల భర్తలఁ బిన్నపాపలన్
స్పృహ విడనాడి యన్నియును శ్రీపతియే యని నమ్మి ప్రేమతో
నహమిక దీరి యున్న మము నాఱడిపెట్టి విదేశ భూములన్
విహరణముం బొనర్పుమని నీరజనాభునిఁ బంపెదే విధీ. 331

ఉ. క్రూరుఁడు కామినీహృదయగోప్యరసానుభవప్రమోదముల్
నేరని దుష్టచారుఁడు నిక్కుచు నీలుచుఁ జేరెఁ బాటి దు
ర్వైరము మాపయిం జలుపవచ్చె నకారణఘోరశత్రుఁ డ
క్రూరుఁ డటంటు యాఘనుఁడు కోఁపలు వచ్చెదుదుంప గాదొకో?

క. ఎందఱో యుత్సాహవంతులు
సతిజనని ప్రేమఁ జూపఁ జయ్యాక వచ్చెం
ధవు విపులు వెంటనెక కాని
యవహితుఁడై సాధుఁ జేసె నరిగెను నాకే! ౩౨౩

గీ. పేరుమాత్ర మక్రూరుఁడు క్రూరిచేయు
కార్యములు క్రూరములు భయకారణమ్ము
లకట యతఁ డేడ దాపుని యయ్యో మాకు
దుర్విధీ యెంత సేసెను కుహకృతిమున్. ౩౨౪

మ. హరి గోపాలుఁడు నూతనప్రియుఁడు విద్యావస్థహోజ్జ్వలో
త్తరుఁ డాసూర్తిఁ గాంచి నాగరికలా తత్త్వంగు లుపొంగరే
తరుణీమన్మథుఁ డట్టివారివశమై దర్శింపఁడేమో మమున్
భరియింపంగలమా యిఁ కేదిగతి తాపం బెట్లు చల్లారెడిన్. ౩౨౫

ఉ. అందఱు మేకమై చని ప్రయాణ మొనర్చెదునప్డు తేరికిన్
ముందర వ్రాలిపోవుడము మోహనకృష్ణునిఁ బాయలేక యా
చందముఁ జేసినా మనుచు సాకు వచింతము తప్పు దన్న మా
యందరపైని స్యందనము హాయిగఁ ద్రోలుఁ డటంద పెంచునన్

వ. ఒకరిభయంబు లేమి మన కున్న యథార్థమె తేటతెల్లమై
సకలజగంబులం బుణికి చాయలు దిద్దినదేకదా యమా
యికలను జేసి కృష్ణుఁ డతిహీనముగాఁ గడగంటఁ జూచుచుం
గసురితిఁ జెందినాఁడు కలకాలము బాధల నోర్వవచ్చునే? ౩౨౭

క. నవనాగరిక కాంతలతో
వ్యవసాయము నాగఁజేయు వల్లభుఁ డకటా!
యవసరము దీరిపోయిన
యువిదలముఖమైనఁ జూడనోపున చెపుమా! ౩౨౮

క. నెఱజాణల రమియించెడు
తరుణీమన్మథుఁడు ప్రాంతతరుణుల మగుమ
మ్మరమర లేక వరించునె
మఱలియుఁ బురిఁ జేరెనన్న మాటవినమే!

ఉ. క్రొత్తయె వింత ప్రాఁత యొకఁడోఁత యనంగ విలాసి కృష్ణుఁ డా
జిత్తులమారి పత్తనపుఁజేడెల పొత్తున మత్తుఁ జెంది కిం
చిత్తయినం దలంచునొకొ స్నేహితురాండ్రను మిమ్మునక్కటా
చిత్తజుఁ డెంతఘోరతరశిక్ష లొసంగి తపించునో మమున్. 340

మ. ప్రణయాధీశ్వరునిన్ స్వహస్తములతో బ్రహ్మార్పణం బంచు ప
ట్టణకాంతాతతి కప్పఁజెప్పి నగుఁబాటై మూలఁ గూర్చుండుటే
మనప్రాప్తం బిఁక నేమి సేయనగు నామాయావి గోపాలుఁడే
గుణశూన్యుం డయి వట్టిబూటకపురంగు ల్చూపి రాపాడుచోన్.

ఉ. ఇంతకు మించి కాంతల కనిష్టము కష్టము వేఱ యున్నదా?
కాంతుని మోహనప్రణయ గౌరవలాలన లన్యకాంత ల
త్యంతసుఖప్రమోదమున నందుచుఁ బొందుటఁ జూచి యయ్యయో
స్వాంతము దాళియుండి నగుఁబాటున కోర్చుటకన్న నుర్విపై. 342

చ. అరనిముసంబు గన్గొనమి నాఱడిఁ జెందెదుమమ్ము వీడియున్
హరి సనుచుండ నోర్వఁగలమా మన మేఁగి సమక్షమందున
న్మఱలుత మీప్రయాణమును మానినులార యిఁ కేల జాల మం
దఱ మొక్కటై వచించునెడఁ దప్పక యొప్పుమి తప్పిపోయెడున్. 343

గీ. కర్మవశమున గృష్ణసాంగత్య మొదవి
బాహిరముగ వర్తించెడుసాహసికల
నేమి సేయంగలరు బంధులింతులార!
రండు పోదము కృష్ణుఁ జేరంగ నిపుడు. 344

గీ. ప్రాణతుల్యుఁడు శ్రీహరి పయనమయ్యెఁ
బోవుచున్నాఁడు మనయాసు పొందఁబోఁడు
భయముచే నూరకున్న సంబంధ మింక
నేఁటితోఁ దీరిపోవు నోచెలఁతలార!

మ. అని గోపాంగన లెల్ల రాత్రి గొని కృష్ణా! కృష్ణ! ప్రాణప్రియా
చనుచున్నావొకొ మమ్ము వీడి యని లజ్జం బాసి వాపోవుచో
విని గోపాలుఁడు కామినీనివహయావేశంబుఁ బోఁకార్చి సాం
త్వనవాక్యంబులు ముచ్చటించి పజలం దప్పించి యొప్పించుచున్.

గీ. దైవ మనుకూల మైన చేతఁ బ్రయాణ
మెట్టులో యాగిఁపోవు నదేది లేదు
పిడుగో దుశ్శకునమొ కాని వచ్చిపడదు
మనము దైవోపహతలము మగువలార! 347

మ. అనఁ దృష్టిం గని గోపభామినులు కృష్ణా! నీవు కార్యంబు దీం
రిన వెన్వెంటనె రమ్ము పొమ్ము నిను సంతృప్తిన్ విలోకింపకే
మనలే మీ చెడుకాల మెట్టెటులో సంబాళించి నీ రాకకై
యనిమేషంబును వేచియుందుముసుమీ యాలింపుమీ! మా మొఱల్

వ. అని వేడుకొనుచుండి రప్పుడు 349

సీ. అంతఁ బ్రాతఃకాల మైన నక్రూరుఁడు
నిదుర లేచి కడంగి నిత్యవిధుల
నెఱవేర్చుకొని తనయరదంబు సంసిద్ధ
పఱచె నందాదిగోపకులు నెల్ల
దధి ఘృతక్షీరపాత్రలుఁ గావిడులు కట్టి
యర్హ్వ లౌనారి మోయంగ నిలిపి
బండ్లు గట్టి ప్రయాణపరికరములు గూర్చి
సంసిద్ధులైరి నాసమయమందు

తే. హరియు, బలరాముఁడు యశోదయాజ్ఞ బొంది
గృహము వెలువడి తమకుల వృద్ధులెల్లఁ
జెలఁగి రాశీర్వదించి జేజేలు చెప్ప
నరద మెక్కిరి యక్రూరు ననుసరించి. 350

గీ. బండ్లలో నందగోపాదిప్రముఖు లెల్ల
నెక్కి రంతట నిఱుదెసల్ క్రిక్కిరియుచుఁ
దప్పెటలు, శృంగములు మ్రోయఁ దద్రథంబు
కదలె నంతట మధురమార్గంబుఁ బట్టి. 351

గీ. సాఁగ నంపి వచ్చిన గొల్లచాన లెల్ల
రథపతాకము గుఱి భూపరాగము గను
పించునందాఁక నచటనే ప్రేమదృక్కు
లోలయఁ దలలెత్తి చూచుచు నిలిచి రంత. 352

సీ. వాయువేగముగాఁ బోజువారునములు
గూర్చినరథంబు గడపి యక్రూరుఁ డపుడు
పావనం బగుయమునాస్రవంతికడకుఁ
జేరె బలరామకృష్ణు లచ్చెరువడంగ 353

చ. ఘనయమునాస్రవంతికడ గ్రక్కునఁ దేరును నిల్పి నిర్మలం
బునఁ గరపాదము ల్గడిగి దోయిలి నెత్తి జలంబుఁ గ్రోలి య
వ్వనజదళాక్షు లిర్వురును వచ్చి రథంబును ద్రోలి తత్తటం
బునఁ గలవృక్షకుంజములచెంత వసించిరి సంతసంబునన్. 354

వ॥ అయ్యెడ సూర్యోదయమైన గమనించి, నిత్యవిధులు నియత
కాలమున నెఱవేర్ప నుంకించి 355

—*అక్రూరుఁడు యమునాజలంబుల మునింగి బలరామకృష్ణులఁ గాంచుట *—

మ. ఘనుఁ డక్రూరుఁడు స్నాన మాడుటకు సంకల్పించి తత్స్యందనం
బున నుండం బలరామకృష్ణులకు నుద్బోధించి కాళిందికిం
జనుచో నిట్లు తలంచె ముష్టికునినిం జాణూరునిం బోర మా
ర్కొని గెల్పొందెదరొక్కొ కోమలతనుల్ గోపాలచూడామణుల్ 356

గీ. వారు గిరికంధరులు క్రూరవారణములు
వీరు బాలురు సుసుకుమార తనులు
వారితో మల్లయుద్ధ మేతీరు సనునో
వ్యతయం బైనఁ బాపి నే సాదు నేమొ! 357

సీ. అని మనోవికారమునంది చని స్రవంతి
జలములం జొచ్చి ధర్మోక్తసరణి స్నాన
మాడుచుండఁగఁ దజ్జలమందుఁ గానఁ
బడిరి బలరామకృష్ణు లచ్చారియందు. 358

మ. పరమానందముతోడఁ గన్గొనియె నాభక్తాగ్రగణ్యుండు ని
శ్వరునిం బాలతమాలకోమలఘనశ్యామాభిరామున్ మనో
హరగోపాలకుమారకృష్ణు సురలోకారాధ్యచిద్రూపునిన్
స్ఫురదిందీవరచారులోచనుని సంపూర్ణప్రభాధామునిన్. 359

మ. కని యాశ్చర్యము నంది బాలుని శరీరాంగంబును వర్తించుచో
గనుపింపం గతమేమి యిం దని పరాంగం బెత్తి వీక్షించి స్వాం
తనమం దాడెను వారిఁ గాంచె భ్రమచేతం గంటినేమో యటం
చపు నీరంబున గ్రమ్మఱ న్మునిఁగె నయ్యాడుం దవ్వొశలోన్ 360

తే. లలితవరకౌస్తుభాహారవిలసితబహు
సన్మణివిరాజితశిరస్కు సన్నునాభు
భవ్యనీలాంబరు ననంతభారవహుని
నాదిశేషునిఁ గాంచె జలాంతరమున. 361

సమాలిక :- శ్రావణనీరదశ్యామాభిరాముని
వరపీతకౌశేయవసనధారిఁ
బురుషోత్తముఁ జతుర్భుజు శంఖచక్ర
గదాపద్మధరుఁ బ్రశాంత స్వరూపు
బద్మపత్రవిశాలభవ్యలోచను జారు
హాసచాంద్రీభాసురాననేందు
భక్తప్రసన్నసువ్యక్తదృగ్జాలుని
శ్రీకర్ణు సుకపోలు స్నిగ్ధదేహు
బింబాధరుఁ బ్రలంబపీవరభుజుఁ గంబు
కంఠుఁ దుంగాంసు శృంగారవేషు
శ్రీవత్సు నతనాభు సింహమధ్యుని బృహ
త్కటితటు విస్ఫురద్గాత్రు నమలుఁ
గమనీయజానుజంఘాయుతుఁ దుంగగు
ల్ఫాఢ్యు నరుణనఖు నబ్జచరణు
హారకేయూరకోటీరనూపురకటి
సూత్రావతంససంశోభితాంగు
బ్రహ్మేంద్రరుద్రనారదయక్షకిన్న
రగరుడోరగస్తూయమానుఁ
బ్రహ్లాదనారదవ్యాసాంబరీషశు
కాదిభాగవతసేవ్యవరమూర్తి

శ్రీధారుణీసతీసేవితు శక్తివి
ద్యాజ్ఞానసంయుతు ధవళకీర్తి
తే. నాదిశేషపర్యంకమునందు వెలసి
భక్తవర్యులఁ బాలించుపరమమూర్తి
శుద్ధసత్త్వస్వరూపునిఁ జూచి భ్రమసి
కన్నులరమోడ్చి మ్రొక్కి నిష్కలుష్డుఁ డగుచు. 362

చ. ఘనపులకాంకితుం డగుచుఁ గన్నులుదొట్టి ప్రమోదబాష్పముల్
చినుకులువాఱ నెమ్మనము చిందులు ద్రొక్క ననంతరూపివి
ల్పున రుచిరాననుం డగుచు లోచనగోచర మైనమూర్తిసిన్
మననముఁ జేసి చేసి యనుమానము దీరి నుతించె నిట్టులన్. 363

ఉ. నీయుదరంబునందున జనించిన దంబుజ మందుఁబుట్టినాఁ
డాయజుఁ డాయనం బగుసమస్తజగమ్ములును వానిచేత ని
ష్ఠై యెనసెన్ సమస్తవిబుధావళి నీకరుణం బ్రతాపల
క్ష్మీయుతమై ప్రవర్తిలెడుఁ గృష్ణ నినున్ గనులారఁ గాంచితిన్. 364

—* కృష్ణాదులు మధురఁ జేరుట *—

చ. హరి తనస్వస్వరూపవిభవాతిశయంబును జూపనట్లు ము
మ్మరమున దాశరాజు పరమాత్మునిసన్నుతిఁ జేసి చేసి మై
మఱచినవేళ గ్రమ్మఱసమాహృతరూపకుఁ డయ్యె శౌరి య
చ్చెరువడి లేచి దాశపతి చేరెను శ్రీబలరామకృష్ణులన్. 365

క. వచ్చెడునక్రూరుం గని
మచ్చికతోఁ బల్కె శౌరి మహనీయుఁడ వై
యిచ్చట నెట్టివిశేషము
లచ్చుపడం గంటి తెల్పు మనఘా మాకున్. 366

సీ. చూచినావె భూమ్యాకాశసుధలయందు
భవ్య మగుస్వస్వరూపవైభవము నీవు
తాత యక్రూర నీ కది ప్రీతి యౌనె
తెల్పుమా యని శ్రీకృష్ణదేవుఁ డడుగ. 367

మ. హరి కృష్ణా కనులారఁ జూచితిని భూమ్యాకాశతోయంబులం
దరు దానిదగు స్వస్వరూపవిభవం బానంద మేపారఁగాఁ
బరమాత్మా సకలంబు నీవె యని విస్పష్టంబుగాఁ గాంచె నా
దురితవ్రాతము దీరిపోయెఁ గృతసంతోషుండ నై వచ్చితిన్. 368

వ. అనినఁ గృష్ణుండు

శా. తాతా యేల వినోదసంభ్రమముచేఁ దారాడుచున్నావు వి
ఖ్యాతానందవిశేష మే దయిన దృశ్యం బయ్యెనా నీకిలో
నేతన్మాత్రవిశేషమో యమునలో నీ వీక్షించినావా యెం
ప్రీతిం జెందెదవు తద్విశేష మెదియో విన్పింతువే మాకునున్. 369

ఉ. ఏమను జూచివచ్చెద న దేమివిశేషమొ యంచు మోముపై
లేనగ వొప్పు ముద్దు నగలీను కనుంగవ నప్పళించుచున్
మానవబాలరూపి యగు మాధవకృష్ణుఁడు పల్కుఁబల్కులన్
వేణునివాదమట్లు వినిపించిన దాశవిభుండు నవ్వుచున్. 370

చ. అగు నగు బాలకృష్ణ యిది యద్భుతమో పరమాద్భుతంబొ యే
యగణిత దివ్యవైభవ మహాద్భుతమో మఱి యేమొ కాని యా
నగవులుఁ జిందులేవయసునల్లని యల్లరి గొల్లపిల్లవా
ని గడుసు చెయ్దమేమొ యని నెమ్మది నమ్మెద నంటెఁ గేశవా.

ఉ. మాయలమారివాఁ డఁట యమానుషచర్యల బాలుఁడంట యే
తాయము పెట్టియో తనదువారికిఁ ద్రిప్పెదునంట హాయిగాఁ
దీయని వేణుగానమున దిమ్మరపుచ్చెదువాఁడయంట నేఁ
బ్రాయపుగొల్లబాలుఁడట భ్రాంతిని గూర్చెదునంట మాధవా.

శా. భూమ్యాకాశజలంబులం దొదవు సంపూర్ణానుమోదక్రియా
స్వామ్యంబయ్యెడు నేమొ యవ్విధము విజ్ఞానార్ధకల్పంబులో
కామ్యంబు ల్కనె ఱ వేరిసొ మొనుగదా కాళిందితోయంబులన్
రమ్యానందవిశేషము ల్గనుటకున్ నాపుణ్యమే పుణ్యమౌ. 373

శా. నీయందే కనుఁగొంటి సర్వమును సందేహాస్పదం బైనబ్రహ్మా
ద్వావ్రయామంబు నశింపఁజేయుటకునై యాదర్శరూపంబు నెం

తోయజాక్షాయన మెప్పుఁ జూపితివి సంతోషించితిం గృష్ణ నీ
మాయాకల్పము దీర నేరితరమా మామానినీ నాయకా! 374

గీ. శూరచాణూరముష్టికాసురులె కారు
పదియునాలుగుభువనము ద్రైవకొనినను
నీచరణరేణువుగడల్ప నేర రెపుడు
సర్వలోకైకజేతవు సాక్షిరూప! 375

గీ. మృత్యువాసన్నమై కంసమేదినీశుఁ
డకట! వైరము నంచె నియమముఁ బూని
కర్మతంత్రముసూవె యీశానిపనులు
వానిచేఁ జేయ నేచుంచె వనజనాభ! 376

వ. అని యక్రూరుఁడు హరితోఁ బ్రసంగించిన యనంతరంబ 377

బండ్లపైఁ బయనించుగోపకులు వచ్చి
చేరినంత నక్రూరుఁడు చిన్నికృష్ణు
నాజ్ఞఁ గొని తేరు త్రోలి సాయంతనమున
మధురఁ జేరంగబోయె సమ్మదము గదుర. 378

ఉ. దారిని వచ్చువో రథము దాపునఁ బల్లెజనంబు గుంపులై
చేరుచు దేవకీసుతులఁ జిన్మయరూపులఁ గాంచి సంతసం
బార మృదూక్తులం బలికి యచ్చట ముచ్చటఁ దీరి కానుకల్
గూరిమి నిచ్చుచుం బ్రణయగోష్ఠిఁ దనర్చుచు నుండ్రు భక్తులై. 379

గీ. అచ్చటచ్చట నిట్లు దే రాఁగఁ జేసి
పాటకజనంబుతోడ సంభాషణాది
కములఁ జేయుచుఁ బోవుచోఁ గడమదారి
ముందె చేరిరి మధురకు నొమ్మద మలర. 380

కం. నందాదులు మధురాపురి
యందలి యుద్యానవనమునం దుండియు గో
పింపుని రాకం జూచుచు
విందుగఁ గనుచుండి రచట వేడుక లెల్లన్. 381

మ. హరియున్ రామునితోడఁ దేరు డిగి యయ్యక్రూరు హస్తంబుతో
గరముం జేరిచి పట్టి యిట్లనియె మార్గాయాసముం దీరనిం
దఱ మీరేయి వసింతు రిచ్చటనె ప్రాతఃకాలమం దేమునుం
బురిఁ జేరంజనుదెంతు మీవు చనుమో పుణ్యాత్ముఁడా యింటికిన్.

మ. అని మారాక నెఱుంగఁజేయఁ దను గంసాఖీశుతో నన్నఁ గిం
చనుఁడై స్వామి! యిదేల నేఁటివిశి విశ్రాంతంబు నా మద్గృహం
బున నాతిథ్యము స్వీకరింపఁదగు సంపూర్ణానురాగమ్మునన్
నను ధన్యాత్మునిఁ జేయుమా కనుమమై నాకోర్కె [illegible]ల్లింపుమా

చ. పరమసుహృద్వరుండవు కృపామయమూర్తివి మాప్రభుండవుం
గరుణ దొలంగు బొంకులకు గాదిలిబంధులఁ గూడి నీవు స
త్వరముగ రమ్ము మాగృహము పావనముం బొనరించి పొమ్ము శ్రీ
వర కడుదుర్లభం బయినభాగ్యము నేఁటికి నాకు [illegible]గ్గెసిన్. 384

సీ. పరిశుభ్రమైననీ పాదోదకముచేత
 పితృదేవతలును సంప్రీతి గంద్రు
నీపదయుగ్మము నియతిఁ బ్రక్షాళించి
 బలి యఖండైశ్వర్యఫలము గాంచె
నిపాదమందు జన్మించి వియద్గంగ
 యభవునౌదలఁ నిల్చుయశము గాంచె
తజ్జల స్పర్శచే ధన్యులై సాగరుల్
 స్వర్గసౌఖ్యము లంది సఫలులైరి 185

తే. యట్టినీచరణాబ్జము లంబుజాక్ష!
పాద్యములను బ్రక్షాళించి పావనుండఁ
గాఁ దలంచితి దయచేసి గారవమున
మాగృహంబునకున్ రమ్ము మాన్యచరిత 386

వ. అన విని నవ్వి శౌరి యనఘా పరితాప మదేల? లోర్తను
ర్జనుఁడును యాదవాన్వయవిచారకరుండును గ్రూరుఁడైన కం
సుని వధియించి గాని యొకచో నుదకంబును గ్రోలఁజాల నా
పని పరిపూర్తి యైన నుడిఁ బాయక వచ్చెద నీగృహానకున్. 387

గీ. అంత నక్రూరభక్తుఁడు స్వాంతమందుఁ
జింత నందియు హరియాజ్ఞఁ జేసి మఱలి
మధురఁ జేరియుఁ గృష్ణాగమనముఁ గంస
విభునకుం దెల్పి గృహమున కరిగె నంత. 388

—* రామకృష్ణులు మధురలో విహరించుట *—

గీ. పిదప సంకర్షణునిఁ గూడి వేడ్క గదుర
గోపకులు పరివేష్టించి కొలుచుచుండ
సరసిజాక్షుఁ డయ్యపరాహ్ణ సమయమందుఁ
గదలె మధురాపురంబును గాంచఁ గోరి. 389

సీ. మహితస్ఫటికకుట్టిమములచే నొప్పారు
భవ్యగోపురపుగిద్వారములును
రమణీయ హేమతోరణము లొప్పుచునుండి
తామ్రమారగోష్ఠవిస్తారితమును
భద్రమురాసదపరిఘాపరీవృత
ముద్యానవనశోభనోజ్జ్వలంబు
బహువిధరమ్యోపవనశోభితంబును
శ్రీనికేతన మనఁ జెలువు నింపు
తే. మహితమధురాపురంబును మమతదీరఁ
గాంచుచును గోపబృందము లలసి రాఁగ
బలునితోఁ గూడి సంభ్రమపడుచుఁ గృష్ణ
దేవుఁ డత్యంతముదమునఁ దిరుగఁదొడఁగె. 390

గీ. గృహబహిర్ద్వారములయందు నెసఁగి యున్న
పల్లవారుణతోరణపంక్తి పూర్ణ
కలశములు కేతనంబులు చెలువు మీఱు
వృక్షపంక్తులు కన్నులవిందు సేయు. 391

సీ. ధవళమై యత్యున్నతమ్మునై శృంగార
మైతోఁచు రమ్య హర్మ్యములు దనరి

మందిరమ్ముల నంటి సుందరోద్యానము
లందాల కెక్కులై పెంపు సేయ
హొయలుగా నెలకొల్పి యుంచిన బంగారు
కలశము ల్బొమ్మలకొలువు లమర
రంగురంగులహంగు చెంగలించెడుకాంతు
లమరుతోరణకేతనములు దనర
తే. తేజరిల్లెడు మణిమయ దీపికావి
తాన మది రేలుఁ బవలులుగా నొనర్ప
వైజయంతాదులకుఁ బ్రతిస్పర్ధ గొలుపు
సౌధముల మీఱునారాజవీథిఁ గాంచి. 392

సీ. అమల మహాదేవతాయతనము ల్వేదాఢ్య
యనపారశాల లుద్యానవనులు
సత్రము ల్మఠములు చావిళ్ళు భజన మం
దిరములు నృత్యైకనిలయములును
రమణీయనాటక రంగస్థలంబులు
మల్లశాలలు రమ్యమంటపములు
సంగీతనిలయము ల్సాంగికవాద్య ని
కేతనంబులు వైద్యగృహావితతియు
తే. నాత్మకౌశల సంజీవితాశ్మచిత్రి
తామరీచారుతామోహితాబ్జగర్భ
శిల్పి సామూహికానల్పసిద్ధహస్త
తాప్రబోధకశిల్ప సంతానములును. 385

సీ. రత్నసంఘంబులు రాసులుగాఁ బోసి
యమ్మకము లొనర్చునట్టి చోట్లు
ప్రోజ్జ్వలనవరత్నభూషణమ్ములు భర్మ
రజితవస్తువు లమ్మురంగములును
వివిధసామగ్రుల విక్రయించెడు నెడల్
పరిమళద్రవ్యము ల్పొంగుచోట్లు

ఫలపుష్పచందనాదుల నమ్ముచానల్లు
  కమనీయవస్తువ్రల్గలుగుతావు

తే. ఎడ తెఱపి లేక జనములు విడియునెడలు
గలిగి యున్నట్టి విపణిమార్గమునఁ గదలి
వింతలు విశేషములు గనుఁగొంచుఁ గాఁగఁ
గాంచుచుండిరి కృష్ణుఁ గలసి సఖులు. 394

మ. పురమం దిట్టుల సంచరింపమను సమ్మోదమ్ముగా నొప్పు సుం-
దరగోపాలకుమారులం గని మహోత్సాహంబు చెన్నారఁ ద-
త్పురవాస్తవ్యులు దేవకీ వరసుతుల్ పుణ్యాత్ము లౌరా ధరా-
భరముం దీర్ప జనించినా రనుచు సంభావించి యుప్పొంగుచున్

ఉ. గుంపులు గుంపులై ప్రజలు కోరిక లీరిక లెత్తఁ గాంచుచుం
బొంపిరిపోవుమోదమున పొంగుచు శ్రీహరిఁ జుట్టుముట్టుచున్
బెంపు రహింప భక్తిఁ గని పేర్మిని జేతుల నెత్తి మ్రొక్కుచున్
సొంపుగఁ బాడుచున్ మెఱుఁగుఁ జూపులఁ జూచెద రెల్లవారలున్

ఉ. కొందఱు మేడ లెక్కి మఱికొందఱు చెట్లకుఁ బ్రాకి యింకనుం
గొందఱు నున్నతం బయినగోపురశృంగములందుఁ జేరి యా
నందముఁ జెంది యందఱును నందకులాభరణంబుఁ గాంచుచున్
సందడి చేయుచుండ విని చానలు కృష్ణకుమారుఁ జూడఁగన్ 397

ఉ. తొందరతోడ మై మఱచి తోయజనేత్రలు వారు వారు సే-
యందగుకార్యము ల్విడచి యప్పటి కప్పుడు నేది తోఁచు నా
చందముగాఁ బ్రవర్తిలుచుఁ జయ్యన మేడలపైన నెక్కి యా
నందము చిందులాడ హరి నాయకుఁ గాంచుచు నుండ్రు వేడ్కగన్.

సీ. చీర సింగారించు నారి కుచ్చెళ్లను
  దిగఁద్రోచి మెడపై నెగసిపోయె
ముక్కునఁ ముక్కెఱఁ జక్కనొత్తఁగలేమ
  చెవిరంధ్రమునఁ బెట్టి చేరఁబాఱె
యొకకొమ్మ ధరియించి యొకటి యావలఁద్రోసి
  మెలఁత దూర్తక యొకమెడ నెక్కె

కనులఁ గాంచక దిద్దుకాసుని నొకకంటి
యందమే చాలని సాగ్రహ మెక్క

తే. ప్రభులు బలరామకృష్ణు లప్పట్టణమున
వచ్చుచుండఁగ నగరుమహోత్సవముఁ జూడ
వేడుకం గని యువతులు వివిధగతుల
మైమఱచి చూడ వచ్చిరి ప్రేమ గదుర. 399

సీ. అంటి యంటని తలకట్టులే సడిపించి
స్నానమాడక యేగెఁ జాన యొకతె
కబళంబు మెసవుచుఁ గడఁ ద్రోసి విసవిస
జేతులం గడుగక చేరె నొకత
స్తన్య మిచ్చుచు సుతుని నొడినుండి
దిగఁబెట్టి పఱువిడెఁ జెలువ యొకతె
పతి కానుమడుపుల భక్తితో నిచ్చుచు
విడనాడి వెడలెను వెడఁతి యొకతె

తే. యిట్లు మధురాపురాంగన లెల్లఁ గృష్ణు
రాక విని కాంచునిచ్ఛమై రమ్యగతుల
గృహముల వీడి బలరామకృష్ణవరులఁ
జూడ వచ్చిరి వేడుకతోడఁ గూడి. 400

గీ. వినుటయే కాని యేనాఁడు గని యెఱుఁగము
వారు లోకైక విఖ్యాతవీరు లంట
మారసుకుమార చారు శరీరు లంట
పోద మని యొండొరు ల్దలపోసికొనుచు. 401

గీ. గోపికాచారునయన చకోరచంద్రు
లందచందాలకిక్క లౌసుందరాంగు
లతులబలపరాక్రమ తేజు లమలయశులు
గాంత మని గుంపులై పురకాంత లెల్ల. 402

వ. అరవిందాక్షుఁడు నీలనీరదఘనశ్యామాభిరాముండు సుం
దరగోపాలకుమారరూపసుఁడు శీతాంశ్వాననుం డూర్జిత

ద్విరదేంద్రోపమబాహువిక్రముఁడు గంభీరస్వభావుండు శ్రీ
వరుఁ డానందమయస్వరూపుఁడు [illegible]భావుండు శ్రీదుం డగున్.

చ. మొగమునఁ దోఁచు లేనగవు ముద్దులమూటలు విప్పుచుండఁగా
నగపమమోహనాంకిత, దృగంచలచంచలవీక్షణంబు లో
ప్పుగ మదిమర్మము ల్గనంప, మోహనకృష్ణునిఁ గాంచి కాంచి య
మ్ముగుదలు కామతప్త లయి, ముమ్మర మందిరి నెమ్మనంబులన్.

చ. హృదయములందు నిల్పుకొని యెంతయు భక్తిపురస్సరంబుగా
సదయునిచిత్రరూపమును సన్నుతిఁ జేయుచుఁ గౌఁగిలించుచున్
బదముల నొత్తుచు న్వివిధబంధురకేళిక లాడి సోలుచున్
ముదితలు కామతోపమున ముగ్ధలు నైరి విలోలచిత్తలై. 405

మ. విరిమొగ్గ ల్వెదఁజల్లి ముత్తెపుసరు ల్వేఁ జిమ్మి పూగుత్తులన్
సరిగా వ్రేసి వసంతము ల్జిలికి భాస్వద్రత్నమాణిక్యము
ల్పొరయం జల్లుచుఁ గామినీమణులు సంపూర్ణానురాగంబుతో
హరి వేంచేసెడుమార్గముం గుసుములై యానంద మేపారఁగన్ 406

గీ. హరి చరించెడుమార్గముం దచ్చటచట
నుదకపాత్రలు చేఁబట్టి యెదురు నడచి
యక్షతలఁ బూలమాలలఁ నగరుగంధ
ములనొ బూజించి రెల్లవిప్రులుఁ జెలంగి 407

సీ. ఇతఁడఁటే రాకాసియతివ పూతనపాలు
గ్రోలి దున్మాడినగోపసుతుఁడు
చరణఘాతంబున శకటాసురు వధించె
వీఁడే కదా భూరివిక్రముండు
గోగోపకులఁ బ్రోవ గోవర్ధనం బెత్తె
వీఁడె కా లోకైకవిదితబలుఁడు
యితఁడు కాఁడటె మునిసతుల పుణ్యమ్ములు
పండించినట్టి పావనచరిత్రుఁ

తే. డితఁడు మన్మథమన్మథుఁ డింతులార
గణన మీఁజిన గోపికాకామినులను

మోహావినకేలఁ గావించి ముద్దు దీర్చి
హృదయమున నిల్పుకొనెనంట యింతులార! 408

సీ. కనుచూపుమాత్రాన వనితలచిత్తము
లత్తఱిల్లఁగఁజాలు చిత్తజుండు
దరహాసచంద్రిక ల్పఱపి స్త్రీహృదయముఁ
జూఱగొనంజాలు మారమూర్తి
పలుకుపల్కినతోనె లలనలమానముల్
గొల్లగొనంజాలు నల్లనయ్య
మారవిలాససంచారవైఖరులతో
సతులదాస్యము గొను చతురమూర్తి

తే. మదన జగదేకపూజ్య సామ్రాజ్యలక్ష్మి
కత్తెగైకొని పాలించుకోమలాంగుఁ
డౌర! యీమకరాంకశశాంకమూర్తిఁ
బొందిననె యాడుపుట్టువు పుట్టుఫలము. 409

గీ. ఈ మహానుభావునితోడఁ గామితములఁ
బొందుగోపాంగనలుసూవె పుణ్యవతులు
వారు నందయశోదలు భవమహాబ్ధిఁ
గడతు రీతనిఁ బెనిచినకారణమున. 410

క. అని నానావిధములఁ బుర
జనులాడుచునుండ శౌరి స్వజనులతోడన్
జని చని యమ్మార్గంబున
గనుఁగొనె నొకరజకుఁ గంసుగాదిలిబంటున్. 411

—* రజకవధా ఘట్టము *—

చ. కనిబలరామమూర్తి రజకా నరపాలునికోఁ బెట్టుకై
కొని చనుచున్నవస్త్రములఁ గోరినవాని నొసంగి పొమ్ము మే
మును ధరియింప నర్హులమె మోసముఁ జెందెదరు లు కలు సి
కనిన నతండు నవ్వి చెలగాటము [illegible]. 412

చ. వనములలోఁ జరించుమృగవర్గము బోలినమీర లెన్నఁడై
నను గనుగొంటిరా ధరణినాథులు దాల్చెడుగమ్య వస్త్రముల్
ఘన మగుపట్టువస్త్రములఁ గట్టఁదలంచితిరా బళే! బళే
వినఁబడుచుండె వింత లటవీప్రజ కేలకొ మేల్మిపుట్టముల్. 413

ఉ. బాలకులార! మీమిడిసిపాటుఁ దలంగి యథేచ్ఛగాఁ జనం
బోలును గాని చో విఱుగమొత్తెద రల్లదె రాజసేవకుల్
కాలునిచేతికిం దొఱకి శా దనవచ్చును గాని కంసభూ
పాలునిభృత్యకోటి కగనాలము దూసిన నోర్వవచ్చునే? 414

గీ. బ్రతుకుపై నాస కలదేని సారిపొండు
లేడిశాబక మేడ విక్రీడ గోరి
భయదసింహముపై కెగఁబ్రాకు టేడ
పొండు పొండు మీ రింతట బుద్ధి గలిగి. 415

గీ. సుందరముఖారవిందము లూచి చూచి
మనసు పొంగి వారించెదఁ గనికరమునఁ
గానిచో నేలఁ బడవైచి కాలమట్టి
కాలుప్రోలికిఁ ద్రోలగాఁ గలరు వారు. 416

చ. అని వెటకారముల్పలుకు నారజకాధముఁ బాఱఁ జూచి మొ
ల్లనినగ వంసభాగమున లాస్యము లాడ వినోది కృష్ణుఁ డా
య్యనఁ జని గోటితో గళము నట్టె కసిక్కున నొక్క నంత లో
చనములు దేలవైచి జముసన్నిధిఁ జేరఁగఁబాఱె వాఁడునున్. 417

తే. గీ. అత్తిపండు బొజ్జ నొత్తుచో లోనున్న
పురువు లెల్ల నెగసిపోవునట్లు
రజకుఁ డీల్గ వానిస్వజనంబు మూటలం
బాఱవైచి పఱుఁగువాఱె రెల్ల. 418

క. బలరామకృష్ణు లంతట
వలువలమూటలను విప్పి వలయుదుకూలం
బులఁ గొని ధరియించిరి య
వ్వల గోపకు లెల్లఁ జేర వచ్చి ముదముం గన్. 419

ఉ. వారికి వారికి న్వలయువస్త్రము లన్నియుఁ దీసి యింపు సొం
పార ధరించి జిక్కినవి యచ్చటనే దిగఁబెట్టి కృష్ణునిం
జేరి ప్రసన్నచిత్తు లయి చెచ్చెర మార్గముఁ బట్టి పోయి యిం
పారు పురంబుఁ గన్గొనిరి యయ్యయివీథులఁ బట్టి పోవుచున్ 420

క. తనయోగ్యతయును నావలి
మనుజుజనస్థితి దెలియఁబోక మాటాడుటయే
ఘన మని ఖలులు వాగెడు
చెనఁటికి దుష్ఫలము గాక శ్రేయ మొదవునే. 421

గీ. తెలిసితెలియను లవి తప్పు దీర్పలేవు
ఫలము రెంటికి నొకటయి పరిణమించు
ఫల మనియెదూకు నగ్గిలో నెలభమద్ది
మాఁడి మసి గాక యున్నె యేమాడ్కి నేని. 422

గీ. ద్వంద్వయుత మౌచుఁ దోఁచు ప్రపంచమందు
మంచిలోఁ జెడ్డ చెడ్డలో మంచి యన్న
జోకఁ గంసనాగేంద్రవల్మీక మైన
మధురయందును గలరు సన్మార్గవరులు. 423

గీ. పురవిహార మొనర్చుచుఁ బోయి పోయి
గోపకులతోడ బలరాముఁ గూడి కృష్ణ
విభుడు సాలెవా రుండెడువీథిఁ జొచ్చి
నడచుచుండెను విందు విన్నాణ మొనర. 424

—* శ్రీకృష్ణుఁడు వాయకు ననుగ్రహించుట *—

ఉ. వాయకుఁ డన్నపేరుగలవాఁ డసురాంతకునందు భక్తిమై
డాయగ వచ్చి నూతనపటంబులు గానుక లిచ్చి మెచ్చి శ్రీ
నాయకు పాదరేణువుల నర్మిలి నౌదలఁ దాల్చి మ్రొక్కి యా
అప్యాయనమొప్ప వేసుకొనె నంబరము ల్ధరియింపఁ గంచుకన్

ఉ. భక్తులకోర్కి దీర్చుభగవంతుఁడు కృష్ణుఁడు సాలెవాని యా
సక్తి దలంచి సమ్మతిలి చయ్యన నమ్మనుపక్కము ల్మహా
సక్తిగ దాల్చె నంతబలరాముఁడు నట్లె యొనర్చె గోపకు
లుక్కుఁ డితండటంచుఁ గడుమోదముఁ జెందిరి యంతఁ గృష్ణుఁడున్

ఉ. శ్రీపతి సంతసించి సరసీరుహలోచన నిరంతరంబు తా
మాపులు వానిపై నిలిపి సుందరహస్తము లెత్తి యాదలన్
మోపి కృతార్థుఁడీవు పరిపూర్ణముగా నిహలోకసౌఖ్యముల్
చేపడు నీకు నంత్యమునఁ జెందెద వుత్తమలోక మంచునున్. 427

ఉ. కోమలనీలగాత్రుఁ డగుగోపరిపాలుఁడు శ్వేతవర్ణుఁడౌ
రాముఁడు వాయకుం డిడినరమ్యపటంబులు దాల్చి యొప్పఁగా
శ్యామల శుక్లవర్ణ విలసన్మహనీయ గజంబులట్లు శో
భామితసత్త్వులై కనులపండు వొనర్చిరి చూచువారికిన్. 428

గీ. శుక్ల, కృష్ణభేదము లొప్పుచుండఁ బూర్ణి
మయు నమవాస్యఁ గోలి యన్నహితు లిర్వు
రమరి వాయకు దీవించి యంత వీధు
లంటఁ దిరుగాడఁ బోయి రానంద మొదవ. 429

గీ. అట్లు చనిచని పూవుల నమ్మువీథిఁ
జేరి యొక్క మాలాకారు పూరిగుడిసె
యందుఁ జొచ్చిన వాఁడు సానందుఁ డగుచుఁ
గదియఁ బోయి సాష్టాంగవందన మొనర్చి. 430

శా. స్వామీ! నాభవ మిప్పు సార్థకముగున్ సాక్షాత్తుగాఁ గాంచి శ్రీ
రామానాయకు నాదిశేషు మనసారంగోరి పూజించి సే
వామాధుర్యము గంటిఁ బావనము లబ్ధస్వంబుగా సంతత
క్షేమప్రాప్తి ఘటిల్లె వంశము తరించెన్ ముక్తి సంధించెడిన్. 421

చ. పితరులు మోదవారినిధిఁ బెంపెసలారుచు నున్నవారు; చి
త్తతిమిర మారిపోయె నిరతప్రమదంబు దలిర్చెఁ బూర్వస
త్కృతఫల మైన మీచరణదాస్యము నాకు లభించె దేవతా
తతికిని దుర్లభం బయినదర్శనభాగ్యము కల్గె, మాధవా! 432

చ. జగము సృజింపఁ బెంప, లయసత్త్వము నింప గుణోజ్వలుండవై
యగపడు దీవు నిర్గుణుఁడ వచ్యుత! విశ్వమయుండ వౌచు, దు
ర్జగుల వధింప సజ్జనులఁ బాలనసేయ నధర్మమాఁగఁగా
జగమునఁ బుట్టు వాఁడెవు సాక్షివి నిన్ను నెఱుంగ శక్యమే? 433

చ. ఒకఁడు త్వదీయమిత్త్రుఁ డన నొక్కఁడు శాత్రవుఁ డన్న భేద వా
చకముల నెంచ వెన్నఁ డెపుడున్ సచరాచరభూతజాలమున్
సకలవిధాల నొక్కటిగ నాఁడు మనంబున జ్ఞానయోగులౌ
నకలుషులే గ్రహించి పరమార్థముఁ జెందుచు నుంద్రు శ్రీధరా! 434

మ. అనినన్ హర్షము నంది కేశవుఁడు భక్తాగ్రేసరుం డౌ సుదా
ముని నాలింగితుఁ జేసి హస్తమును దన్మూర్ధంబుపై నిల్పి యో
యనఘా నీ వొనరింప నోపరులు లే రాత్మాన్వేషంబే సుమీ
మనుజాదర్శవిధాయకం బనుచు సన్మానించి యాపిమ్మటన్. 435

గీ. కష్టసుఖమిశ్రిత మగుజగంబునందు
వలయు సామ్యము లెవ్వని కలవి చెపుమ
భక్తుఁడా యని సాదరభావ మొప్పఁ
బలుకు హరిఁ గాంచి నవ్వుచుఁ బలికె నతఁడు. 436

ఉ. ఇంతకుఁ గన్న గానలయు నేమి మహాత్మ త్రివిక్రమున్ రమా
కాంతుని నేత్రపర్వముగఁ గాంచితి సంచితము ల్దరించితిన్
స్వాంతమునందు సంతత మచంచలభక్తియు నీదుభక్తులం
దెంతయుఁ గూర్మి భూతదయ యిచ్చి ననుం గరుణింపు మచ్యుతా.

వ. అనిన నతని భక్తి తాత్పర్యంబులకు ముదితుండై. 438

శా. స్మేరాంకూరము లొప్పు నవ్వునెడ సస్నేహంబుగాఁ జూచుచున్
బారావారగభీరుఁ డాతఁడు పరబ్రహ్మంబు సద్భక్తవాం
ఛాకీతు ల్మననీయ మా నచుచు నిష్టప్రాప్తిఁ జేకూర్చి వి
స్తారైశ్వర్యయశోవిభూతు లిడె భక్తత్రాణపారీణుఁడై. 439

— కుబ్జా పరిపాలనము —

చ. అటుపయిఁ గృష్ణదేవుఁడు సుదాముని వీడ్కొని బంధు లెల్లరుం
గదలియు వెంటరాఁ జని యొకానొకవీథిని జొచ్చి వింతలన్
ముదమునఁ గాంచుచుండఁ దమముందఱ నేగుచునున్న దానినిన్
సుదతి నొకర్తు గాంచి హరి చోద్యముగాఁ జిఱునవ్వు నవ్వుచున్ 440

మ. తరుణీ! యెవ్వరిదాన వౌదు వది గంధం బేమొ చేనున్న ద
ద్దిర! నెత్తావులఁ జిమ్ముచున్న దిఁకఁ దానిన్ దివ్యంబుగాఁ బూచు నో

గరితా! దానినిమా కొసంగెదవె సౌఖ్యం బాను నీ కన్నఁ జె
చ్చెర నాతేమ యుపేంద్రునిం గనుచు సస్నేహంబుగా నిట్లనున్ 441

ఉ. సుందరమూర్తి నీ వగుదు శుద్రకులీనను నేను రేనికిం
జందనగంధము ల్నలుపుచాకిరిదానను దాసి నోము మీ
కుం దగినట్టివే కలవు కోరెద రేని యనుగ్రహించి యీ
చందనపంకముం గొనియు సౌఖ్యముఁ గాంచుఁడు మీరు పావనుల్.

గీ. కంఠ కటి నతుములును వంకగలు కలిగి
కుబ్జ నాటఁ గురూపగా గోచరింతుఁ
గావున త్రివక్రయనుపేరు గలిగె నాకు
మదనసామ్రాజ్యనాయకా మావినోద 443

క. నాననకూర్పు నలంకృతి
మానవపతి కంసరాజు మక్కువతోడన్
మానించును నాభాగ్యము
చే నిచ్చెద మీకుఁ గొనుఁడు శ్రీముఖులారా! 444

గీ. ఇట్లు చెప్పి యాకుబ్జ శ్రీకృష్ణమూర్తి
హావ భావాదిచేష్టల నట్లు కనుచు
వినయమితగాత్రి యై వినతిఁ జేసి
చిత్తరువువోలె నిలిచెను జేష్ట దక్కి 445

మ. అని నమ్రోక్తుల నాడి దీన యయి మారాకారుసందే లయిం
చినదృష్టి న్మరలింపలేక కనునా చెల్వన్విలోకించి స
ప్రణయుండై హరి కృష్ణకీర్తితపరబ్రహ్మంబు తత్కాంతి సే
వ నెసంగన్ మహిముల్కగా మదిని సంకల్పించె హృష్యంబుగన్

చ. సతి కడుభక్తిచే నిడిన చందనపంకము మై నలంది స
న్మతు లయి రామకృష్ణులు క్రమంబుగ నాడుచునుండఁ గృష్ణుఁ డ
య్యతివను జేరఁబోయి తనయంఘ్రియుగంబున దానిపాదముల్
మితముగఁ ద్రొక్కి పట్టి యగమీఁదను గడ్డము వ్రేళ్లఁ బట్టియున్.

గీ. హరికరస్పృష్టమై నప్పు డతివమేను
వంకరలు దీరి దీర్ఘమై పొంకమైన

పిఱుఁదులుం గుచయుగళముఁ గరపదములు
గలిగి యందాలరాణి యై వెలసె నంత, 448

గీ. సుదతి చారురూపాద్యాసుగుణములను
వెలసి మదనవికారము గలిగినంత
కృష్ణుచేలాంచలమును గీలించి వ్రేళ్లఁ
జుట్టుచున్ ముట్టుచున్ నేలఁ జూచుచుండె. 449

మ. కరుణాసింధు! రమేశ! నీకరుణచేఁ గానైన నా యీమనో
హరసౌందర్యము దేహసంపదయు నీ కర్పింతునే కాని యె
వ్వరినిం గోరను మన్మనఃఫలకదివ్యస్థానమం దీవు సు
స్థిరుఁడై యుంటివి రమ్ము నీ వుదము సందేహింపకే మాధవా! 450

ఉ. ఏనితపంబు జేసితినొ యేమొ యకారణబాంధవుండవై
నీ మహిమావిశేషమున నింద్యపదార్థము స్తోత్రజాత్రమౌ
గోములు దీర్చి దిద్దితివి గోపరిపాలనఖేలనావిలో
లా మహనీయ కూర్మి గనుమా యనుమానము మాని మాధవా!

చ. సురతవినోదశూర! ఘనసుందరనీలకళేబరా! మనో
హర సుకుమార! మారసుకళాంచిత రమ్యశరీర! శ్రీవరా
తరుణిని నిన్నుఁ గోరి మరుదాహము నోర్వక వేడుచుంటి మం
దిరమును జేరరమ్ము మదిఁదీర్పుము నమ్మితి నెమ్మనంబునన్. 452

మ. బలరామాదులు చూచుచుండు రనునాభావంబె కన్పింప కా
లలనారత్నము కామకేళి కయి, కల్యాణస్వరూపాంచితుం
బిలువం జూచి హసించి కృష్ణుఁడు బలేపేరంటమా; నద్దిరా!
వెలఁదీ! యింతగ సిగ్గుమాలెదవె? సంవీక్షింపవే పెద్దలన్. 453

మ. మన సయ్యున్ సమయంబు, దుస్సమయమున్ మానింపరో కాముకీ
జనముల్ పెద్దలనైనఁజూడరో రహస్యాగంబు లిట్లొప్పునా
వనజాక్షీ! యికఁ జాలు నీవలపుదుర్వ్యాసంగము లొప్పిమ్ము వ
చ్చినదారిం బడి నీదునింటికి కనుచున్ శ్రీశుండు వాక్రుచ్చినన్. 454

మ. విని కన్నుల్ పయికెత్తి గోపకులనున్ వీక్షించి, దానప్డు చే
సిన దౌచిత్యము కాదటం చెఱిఁగి గాసం బొంది చేఁ దాల్చియుం

చినశ్రీకృష్ణుని చెంగు వీడి యెడగాఁ జింతించుచున్నిల్చెఁ బా
వనురాలైన త్రివక్ర యంతఁ గరుణాపాంగుఁడై కృష్ణుఁడున్. 455

మ. తరుణీ! చింతిల నేల? నీ వలపు సార్థంబౌను మున్ముందుగాఁ
బురమందే మొనరింపఁజాలినపను ల్పూర్ణంబు గావించి స
త్వరమే వచ్చెద నీగృహంబునకు, శాంతం బందుమీ యన్నశ్రీ
కరువాక్యంబుల నాలకించి సతి శంకాహీన యై యుబ్బుచున్. 456

గీ. నవమరాళము రీతిగా నడలు దనరఁ
గదలి గోపాలకృష్ణుఁ గ్రీఁగంటఁ గనుచు
మఱలి చూచుచుఁ జిఱునవ్వు విరులు విసరి
చిలిపిపలుకుల నొలుకుచు జెలువ వెడలె. 457

ఉ. అంతట రామకృష్ణులు నిజాప్తులతోడ వణిక్పథంబునం
దంతట సంచరించునెడ నచ్చటివర్తకు లెల్లఁ గృష్ణు న
త్యంతముదమ్మునం గనుచు హర్షముగా విడెమాదు లీయనా
విం తగుకానుకల్గొనుచు వేఁ జని రెల్లరు సంతసించుచున్. 458

క. కరుణారసభరితాంతః
కరణా! కలశాభికన్యకానిత్యనవా
భరణా కల్యాణాత్మక
చరణా! సకలాద్భుత ప్రశస్త చరణా! 459

వ. ఇది శ్రీసుబ్రహ్మణ్యేశ్వరకృపాకలిత కవితావిధేయ, నాదెళ్లవంశసుధా
పయోనిధి కలానిధిగేయ, వేంకటశేషగిరిరాయ నామధేయ ప్రణీ
తంబైన శ్రీకృష్ణాభ్యుదయ మహాకావ్యంబునఁ ద్వితీయాశ్వాసము.

ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు.

ఓమ్

శ్రీకృష్ణాభ్యుదయము

తృతీయాశ్వాసము

కం. శ్రీరుచిరాధరపల్లవ
హారివదనకుందకుసుమితాంచితరాగ
శ్రీరుచిరాధరపల్లవ!
హారిస్మిత చంద్రికాపహాసిత సితాంశూ! 1

తే. అవధరింపంగఁ గదవయ్య యంబుజాక్ష
ప్రథమపురుషార్థకలనా విరాజిత ప్ర
శస్తకృతి సాధనైక దీక్షాకృతావ
తార మగు కృష్ణచరిత్రప్రకార మింక. 2

—* శ్రీకృష్ణుఁడు ధనుశ్శాలలో నాయుధములం విఱుచుట *—

చ. తనుఁ గని కామినీమణులు దర్పకశస్త్రనిపీడ్యమాన లై
తనువులు విస్మరింప మదదంతిమనోహరయాన సూచితా
తను వరలీలలన్ దఱలి దర్పకదర్పకుఁ డైనకృష్ణుఁ డ
త్తనుతరగాత్రులన్ బ్రకటితస్మితరోచులఁ బల్కరించుచున్. 3

తే. బహుళవీరసింహనినాదభరిత మవిర
ళాసిసంఘట్టనాశబ్దితాశ ముగ్ర
టాంకృతిస్ఫీతసంతతజ్యారవమ్ము
నగుధనుశ్శాలఁ జేరంగ నరిగియందు. 4

చ. కనుఁ గొని కృష్ణుఁ డొక్కఘన కార్ముక మియ్యది యింద్రచాపమా
నని మదిఁ దోఁచుఁ నే దయిన నయ్యది మాకు ధరింప నర్హమా
జనెద నటంచుఁ బోవునెడఁ జప్పునఁ గావలివాఁడు ద న్నెది
ర్చినఁ బరిమార్చెఁ గొందఱను జిందఱవందఱఁ జేసెఁ గొందఱన్. 5

మ. ఎదిరింపంగలజెట్టి లేక చని శ్రీకృష్ణుండు కోదండమున్
మదదంతావళి మిక్షుకాండమును సామాన్యంబుగా లీలమై
విదళింపంగలరీతి మీఱఁ గరము న్వే సాచి సంధించి నా
రి దిగన్ లాఁగియు నెక్కుఁ బెట్టి విఱిచెం గ్రీడావినోదంబుగన్. 6

ఉ. దిక్కరికర్ణరంధ్రములు దిమ్మొర వోవఁగ భూన భోంతరం
బొక్కెడ నిండి యార్భటిల నుల్కలు వేయి దొఱంగినట్లుగా
దిక్కులు పిక్కటిల్లినప్రతిధ్వను లీన ధనుస్సు వ్రీలుచో
వెక్కసమైన నిస్వనము వీనులు వ్రయ్యలు చేసె నెల్లరన్. 7

క. దారుణలయకాలపయో
దారవ భీషణము దాని నాలించి కతం
బారయుఁ డంచును గంసుఁడు
వీరుల నాదెసకుఁ బనుప వేగమ వారున్. 8

తే. వచ్చియాయుధాగారముఁ జొచ్చి యందు
రామకృష్ణులఁ గాంచి సర్వమ్ము నెఱిఁగి
శలభములు వహ్నిపయి మూఁగు చంద మమర
మూఁక లై యన్నదమ్ముల ముట్టడింప 9

ఉ. అంతకునంతకుం బలుచనై భటవర్గము కూలుచుండఁ గా
లాంతకులార వీరు మన కందఱకున్ మృతి దప్ప దింక భూ
కాంతుని ప్రీతికై పెనఁగఁగా దొరఁకొన్న నటంచు భీతులై
యెంతయుఁ గాందిశీకు లయి రెల్లవ్రజావళి గేలి సేయఁగన్. 10

ఉ. అక్కడఁ జేరినట్టి ప్రజలందఱుఁ జోద్యము లెల్లఁ గాంచియున్
మ్రుక్కడి రాక్షసాధములఁ ద్రుంప జనించినదివ్యు లంచునుం
జుక్కలలోనిచంద్రునటు సుందరవిగ్రహు లౌదు రంచునుం
బెక్కురు పెక్కుభంగులఁ గణించిరి బాలుర సద్గుణావళుల్. 11

తే. అంత సూర్యాస్తమయ మైన హరి విభుండు
బండ్లు విడిచి యుద్యానవనముఁ జేర
బంధువులఁ బ్రోత్సహించుచు బయలుదేరి
చీకటులకన్న ముందుగాఁ జేరె నచట. 12

మ. సిరికిం దావల మైనవక్షమును సుస్మేరాననంబున్ మనో
హరలావణ్యము దేహసంపదయు నేత్రానందమై తోఁపఁగాఁ
బురికాంతల్ హరిఁ గోరి చేరెదరు సమ్మోహాంబుతో నంచు సుం
దరగోపాంగన లన్న వాక్యములు సార్థం బయ్యె నప్పట్టునన్. 13

మ. మధురాపట్టణమందు యోషితలు శ్రీమంతు న్విలోకించి మ
న్మధసామ్రాజ్యము నేలురాణు లయి యానందింప వాంఛించుటల్
వృధ యై కృష్ణుఁడు తమ్ము వీడి చనుటల్ వీక్షించి లోలో మనో
వ్యధలం బొందిరి నాఁటిరేయి వివిధవ్యాసంగము ల్మానియున్. 14

ఉ. శ్రీరమణీమనోవిభుఁడు చిన్మయగోపకుమారరూపుఁడై
ధారుణి జన్మ మంది తనదర్పవిసర్పణ మార్చి వేయఁగాఁ
జేరె నటంచు భోజపతి చిత్తమునం దలపోయలేక దో
స్సారము నమ్మి వ్యర్థ మగు సాహసవిక్రియలాచరించెడున్. 15

—* కంసుఁడు మృత్యుభీతి నొందుట *—

చ. మధురనిశీథిలో హరి కుమారుఁడు బంధులతోడ నాఁటి స
త్కథలు దలంచుచు న్నియతకార్యవిధానము లెల్ల నెమ్మదిన్
మథనముఁ జేయుచున్ విమలమార్గము లెంచుచు నిద్ర వోయె న
మ్మధురవనప్రదేశమున మార్గము దప్పినకంసుఁ డింటిలోన్. 16

ఉ. ఒక్కనియుత్సవంబు మఱియొక్కనిఁ జక్కిలిగింత వెట్టు వే
ఱొక్కని నుక్కడంచు నిఁక నొక్కనిఁ జక్కడఁగించు నిట్టు లై
యొక్కవిధానమే నరుల కొక్కొకరూపముతోడఁ దోఁచియుం
జెక్కుల నొత్తుచుండువిధిచేత యఘూతవిసీతకూపవహా. 17

క. తనవా రందఱు మ్రగ్గుట
విని కంసుఁడు వికలచిత్తవృత్తుం డౌచుం
ధనువును విఱిచిన దిట్టరి
ఘనరూపము గోచరింపఁగా జడియుచునున్, 18

సీ. ఉరిసినవ్రణంబుపైఁ గార ముంచినట్లు
లూఁత సెడి కూలువాని నుఱ్ఱూఁతలూఁచి

నట్లు మతి సెడి వర్తించు నధమనృపున
కార్తిపై నార్తి యయ్యె సైన్యములు చెడుట. 19

మ. మొదలే ముక్కిడి దానిపైఁ బడిసెమున్ మోసెత్తె నన్నట్లు లా
పదపై నాపద వచ్చెనన్నటు ధనుర్భంగంబు గావించిన
ట్టి దురాలోకమహాస్సహాధ్యలయకంఠేకాలరూపంబు ల
న్నిదిశ ల్మూట్టి ప్రచండమై వెలయుచో నిర్వేద మిట్లేర్పడెన్. 20

గీ. మొదలు నఱికిన వృక్షంబు ప్రిదిలి కూలి
వ్రాలిపోయినరీతి నృపాలు చిత్త
మరుస మది మాసి విగసత యగ్గలింపఁ
బలుకలేక నిశ్చేష్టుఁడై నిలిచె నొకట. 21

గీ. కొంతవడి కట్టు లుండి యొక్కింత దిటవు
నొంది జీవచ్ఛవంబుగా నొఱగిపోయి
పగటికలలు గాంచుచుఁ జిత్త మగడు వడఁగ
నులికిపడి లేచుచును దూలి యుస్సురనుచు. 22

సీ. దర్పణాదులయందుఁ దనప్రతిరూపంబు
గన్పించు శిరము గానరాదు
తా నెటనో యుండఁ దనబింబ మేడనో
లేనితావులయందుఁ గానఁబడును
శుద్ధమై వెల్గుతేజోరూపములు నెల్లఁ
బాగ క్రమ్మి యొకటి రెండుగను దోఁచు
శ్రవణము ల్మూసిన నవగత మాప్రాణ
వాయుశబ్దము వినఁబడకయుండు

తే. తనదుమైచ్ఛాయ ఛిద్రమై కనఁబడెడును
జరణములనీడ యెంచు గోచరము కాదు
వృక్షముల బంగరుతళుక్కు దృశ్యమాను
మరణచిహ్నము లిటు దోఁచె నరవరునకు. 23

సీ. ఎచట జూచినఁ గృష్ణుఁడే పొడగట్టును
బట్టఁబోవును ద్రుళ్ళిపడుచు లేచు

మీసము ల్వడి ద్రిప్పి రోసముతో లేచు
    గాసి నంది బిరాన మూసిపోవు
నెలుఁగెత్తి వీరులఁ బిలుచు ఖడ్గము ద్రిప్పు
    నంతలో దిగజారి యావులించు
మిడిగుడ్లు ద్రిప్పుచుఁ మీటకరించును బండ్లు
    పటపట గొఱుకు భూపతియుఁ దగును

తే. సర్వమయుఁ డైనదేవతాచక్రవర్తి
కృష్ణదేవోత్తముని నిగ్రహింప నెంచి
కంసనరపాలుఁ డాకలఁ గాంచు నంచి
తుం డయి పరాక్రమము వీడి కూలుచుండు. 24

ఉ. గాడిద నెక్కి-పోయినటు గాఁగిఁటఁ బ్రేతముఁ బట్టినట్లు ము
ద్దాడుశవంబుఁ గన్నయటు దానురగాఢ్యలు దిన్నరీతి గో
రాడెడుమాడ్కి- నూనియఁ దలంటినయట్లు వివస్త్రుఁడౌచుఁ బా
రాడెడుభంగి స్వప్నముల నాతఁడు గాంచె విలోలచిత్తుఁడై.

గీ. మహిష మెక్కి- జపాపుష్పమాలలు మెడఁ
దాల్చి దక్షిణదిశఁ బట్టి తఱలినట్లు
మరణ మాసన్న మైనభూవరుఁడు కలలఁ
గాంచి దుశ్శకునములుగాఁ గలఁత నందె. 25

సీ. చేతులఁ దట్టుచుఁ జలిపినవ్వులు నవ్వు
    పరిహాసముల విని భగ్గు రనును
రార! కంసా యని చీరిన ట్లనిపించి
    కరవాలమును దూసి పఱుఁగు వాఁ
డలఁ బట్టి యీడ్చినతలఁపు పైకొనినంత
    వలపల నేడ్చుచు వణఁకుచుండు
మల్లురం గజమును మర్దించిన ట్లయి
    యుస్సురు మనుచు నిట్టూర్పు విడుచు

తే. భావనాప్రపంచములోనఁ బడిననృపతి
చేపటివిశేషములు నేఁడె స్మృతిపథమునఁ

దోఁచుచో రేయియంత నిద్దురయె లేక
దద్దఱిలుచుండెఁ జవటదద్దమ్మవోలె. 26

ఉ. ఏమి యొనర్ప నౌనొ యిఁక నేక్రియఁజేసిన ముప్పు తప్పునో
కామిత మెట్లు తీరెడునొ కండలు చెండియు దుండగీండ్రనున్
సేమముఁ జెందు టెట్లొ యని చిందఱ వందఱ నంది కుందుచుం
దామసుఁ డైనభోజపతి తాళక యోజన సేయు నొక్కటన్ 27

ఆ. వె. హరికి మధుర మైనయవ్విభావరి కంస
పతికిఁ జావుబ్రదుకుపాట యయ్యె
నెట్లొ రేయి గడచి యినుఁ డుదయాద్రిపై
నెక్కెనంతఁ గంసుఁ డెగసిపడుచు 28

—* శ్రీకృష్ణుఁడు కువలయాపీడమును వధించుట *—

తే. నాఁటిదినము గావింప సామేటికృతులఁ
జేయ నేమించె భృత్యులఁ జెలఁగి వారు
మల్లరంగస్థలంబును మహితగతులఁ
దగునలంకారములఁ జేయఁ దఱలి రపుడు 29

ఉ. తోరణకేతనంబులను దోరముగా నమరించి బొమ్మలం
దీరిచి పూలమాలికలు దివ్యపటంబులు మేలుకట్లు నిం
పార నమర్చి పీఠములు బారులు దీరిచి చక్కఁజేసి శృం
గారములం బొనర్చి రధికారులు కోరినమల్లరంగమున్. 30

గీ. కువలయాపీడ మనుమత్తకుంజరంబు
మూఁపుపైని బరిస్తోమమును దనర్చి
కరమునకు ముద్గరము నిచ్చి కడఁగి మల్ల
మందిరద్వారమున నిల్పె మావటీఁడు 31

తే. అర్హులగువారి కెల్ల నాహ్వాన మంపి
పౌరలోకమునకుఁ జాటఁ బంపి తెలిపి
ప్రకటనాపత్రములు బహిరంగపఱచి
బహుళసన్నాహము లొనర్చి భటులు చెలఁగి 32

క. బలరామకృష్ణవిద్విషు
లలఘులు చాణూరముష్టికాసురులు దగన్
బలితంపుమల్లయుద్ధముఁ
జలిపెదరఁట కాంచ రండు జనము లటంచున్.

గీ. పట్టణాని బంతటను జాటఁబంపినంతఁ
బ్రజలు గుంపులు గుంపులై పఱుఁగువారై
మల్లమందిరప్రాంగణమందుఁ జేరు
చుండి రాబాలగోపాల మొక్కమొగిని 33

ఉ. అంతట బట్టణంబునఁ గలట్టిసమస్తజనంబు మంత్రిసా
మంతపురోహితాశ్రితులు మల్లురు భిల్లురు సేవకాళి శ్రీ
మంతులుఁ బేదలుం గదలి మల్లగృహంబును జేరి రెల్లరున్
వింతగనూత్నవస్త్రములు వేడుకగా ధరియించి యుబ్బుచున్. 34

శా. భేరీభాంకృతు లొక్కెడన్ దుదుము తప్పె ట్లొక్కచోఁ గొమ్ముతా
షా రుంజా లొకదిక్కుఁ దూర్యములఘోషం బొండుచో నిండఁగా
బూరా వల్లకిమార్దళంబు లొకచోఁ భూవ్యోమము లప్పునా
తీరై నాదము లుల్లసిల్లెఁ బెలుచం దివ్యప్రబోధంబుగన్. 35

ఉ. వీరభటోత్తము లొలువ, విప్రులు వేదముఁ బాడ మాగధుల్
కీరితి సేయ సేవకులు కేతనముం గొన నాతపత్రమున్
జారులు పట్ట భృత్యతతి చామరము ల్విసరంగఁ గామినుల్
హారతు లీయ భోజపతి యందల మెక్కియు వచ్చెఁదానటన్. 36

ఉ. వచ్చెడుతేనిఁ గాంచి సభవా రెదురేఁగి నమస్కరింపఁగా
మెచ్చి సుఖాసనం బధిగమించెఁ బదంపడి తూర్యరావముల్
హెచ్చుగ మ్రోసె సభ్యులును నెవ్వరిస్థానములందు వారలై
చొచ్చిరి భోగకామినులు చోద్యముగా నటియించి నయ్యెడన్.

గీ. పల్లెటూళ్ళజనంబులు బండ్లపైని
వచ్చి బారులు దీరిరి బ్రాహ్మణనృప
వైశ్యశూద్రవర్ణమ్ములు వారు వారు
వారి కర్హమౌచోటులఁ జేరుకొనిరి. 38

గీ. శలుఁడు చాణూరుఁడు బలకోసలుఁడు బలుఁడు
కూటుఁడును ముష్టికుఁడు తమోఘోరు డనఁగ
మల్లయుద్ధవిశారదు లెల్ల రచట
సరభసంబుగ నుండి రాసనములందు. 39

గీ. మల్లతాళధ్వనులతోడ మలసియాడు
మల్లురన్ జెట్టివారసమానబలులు
గూడి బలరామకృష్ణులకొఱకు వేచి
యుండి రచ్చట వేదండతండమట్లు 40

గీ. కంసభూపతి పిలిపింపఁగానె వచ్చి
నందగోపాదు లెల్ల భూనాయకునకుఁ
దాము దెచ్చిన కానుక ల్దక్షిణ లిడి
యర్హపీఠముల వసించి రాజ్ఞఁ జెంది. 41

వ॥ అయ్యవసరంబున 42

ఉ. పాప మివన్నియుం దనకుఁ బట్టము గట్టు నటంచు నెంచెఁ గా
నీ పడుపాట్లు దాఁ దెలియనేరఁడు కోరి స్వయంబుగా మహా
కూపము ద్రవ్వుకొంటి నని కొందల మందఁడు పిన్నపాప యీ
కూపమునందు నాసిఁ బడఁగూల్చు నెఱుంగడు కంసభూపుఁడున్.

క. ఎచ్చటఁ దావసియించెనో
యచ్చటనే కూలిపోవు టరయఁడుమదిలో
హెచ్చుగుమచ్చరమునఁ దల
పుచ్చియు దలపుచ్చనట్టిభూపుం డకటా! 44

క. బలవత్తరమై విధి శృం
ఖలలం బంధించి తెచ్చి కంసనరేంద్రుం
బలి యూపస్తంభముకడ
నిలుపు తెఱం గొప్ప నిలిపె నియత విధముగన్. 45

ఉ. ఈతఁడు మేనమామ వధియించుట పాతక మేమొ యెంచు ప్ర
ఖ్యాతబలుఁడు రాముం డనఁగా విని యెట్టిఁడునైన నేమి దు
ర్జాతుఁడు వాఁడు సాధువులఁ జంపఁ బ్రయత్నముఁ జేయువాఁడు నీ
పాతకిఁ జంపుటే మనసు భావ్య మనెన్ హరి నవ్వులాటగన్. 46

ఉ. అట్టుల నిర్ధరించి పరమాత్ముఁడు రాముని చేతిఁ జేతితోఁ
బట్టియు, మల్లశాలకు గుభాలున దూరుచునుండ మావటీ
లట్టె యదల్చి వారణము లాపసి కూనలపైకిఁ బంపఁగా
గట్టులు వీడి పాఱు నదికైవడి నేనుఁగు రేఁగె నార్చుచున్. 47

శా. కాశీకోక బిగించి ముంగురులు చక్కం దిద్ది యుద్దీపితా
వేశుం డై భుజదండముం జఱచి గబ్బిల్లొత్తుచుం గేసరీ
ప్రాశస్త్యంబుగఁ జెంగునం దుమికి దుర్వారప్రతాపంబుతో
శ్రీశుం డామదకుంభిపోతరము నిర్వ్యగ్యంబు గావింపఁగన్. 48

శా. ఓరీ మావటి పోతరించితివొ గర్వోద్రేకివై మమ్ము నీ
దారిం బోవఁగనీక సడ్డముగ నీదంతావళం బుంచినా
వా రోగంబు కుదుర్చఁ జాలెదను కుంతా దాని మళ్లింపుమా!
శూరమ్మన్యుడవై మృతిం గనెడి సంక్షోభంబు నీకేలరా. 49

ఉ. నాగులతోడి కేళి తగునా వెడఁగా మదిఁ గ్రొవ్వువీడి నీ
నాగము ద్రోలు మావలకు నాముపలం దలఁ దాల్చుకున్న నీ
భోగిఫణంబు పైకెగయఁ బోయెద వేనుఁగు పీనుఁగౌను నీ
రోగము మాన్పు పాలుబలు రోగము వేగమ మాను నింతటన్. 50

మ. ఘనగర్జాభిసదంబు చందమున నుల్కాపాత మైనట్టు లీ
శునివాక్యధ్వని మావటీంద్రుఁడు వినియున్ శోకింపకే హస్తినిన్
ఘనవేగంబునఁ ద్రోలుచుండి రది ఘీంకారంబు లొప్పం బ్రకం
పనసత్త్వంబునఁ బోయి తుండమున గోపాలుం బ్రకర్షించుచోన్. 51

మ. ధరణీచక్రము క్రిందు మీఁదు పడునో తారాశశాంకార్కఖే
చరబింబంబుల నేలపైఁ బడునో విశ్వం బింక నీనాటితో
నరుమానో యని మల్లశాలఁ గలబంధుల్ మిత్రశత్రుల్ భయా
తురులై చూడఁగ వచ్చి కాంచిరి మహోత్తుంగాంగ మాతంగమున్

ఉ. బాలుఁ గాంచి పైఁ బడు ముకపారము నేర్చిన క్రూరమత్త శుం
డాలము గండు మీఱి వికటంబుగ ఘీంకృతిఁ జేయుచున్ మహా
వాలము ద్రిప్పుచున్ ధరణి బ్రద్దలుగాఁ బదఘట్టనంబులం
గ్రాలుచుఁ దుండ మెత్తుచును గ్రక్కున నొక్కటఁ దాఁకెఁ గృష్ణునిన్.

చ. అరనిముసంబు తాళుకొనుఁ డన్నియుఁ దీరును బాలకృష్ణుపో
తరమును రామభద్రుభుజదర్పము గొల్లలయుల్లసంబులున్
హరి యని వీని మెచ్చు దురితాత్ముల పొంగు నటంచు బిగ్గఁదా
నఱచి వచించె మావటి సమాత్తమృతిక్షణలక్షణంబుగన్. 54

వ. అయ్యవసరంబున

శా. తుండాగ్రంబును నింగివైపులకు నుత్తుంగంబుగా నెత్తి వే
దండం బుగ్రముగా బయల్వెడలి సత్తామాత్రగోపాలమా
ర్తాండుం బట్టఁ దలంచి పైకొనియె నాదంతి న్విలోకించి పో
గండుం డొప్పుగఁ జేతితోఁ జఱచె శంకాహీనుఁడై యంతటన్.

మ. కరిహస్తంబున కందరానటుల శృంగారంబు నట్టిట్టుల్
పఱుఁగు ల్వాఱలచు దెబ్బ తప్పుకొని శుంభద్వేగసంరంభుఁడై
కరిపాదంబుల లోనఁజొచ్చి హరి శంకాహీనుఁడై నిల్చె న
త్తఱి వేదండము బాలుఁ గానక మహాధ్యానంబు గావించుచున్. 56

మ. చరణవ్రాతనితాంతఘట్టనలు భూచక్రంబునున్ వ్రక్కలిం
ప రుషాభీషణఘీంకృతుల్దశదిశావ్యాప్తంబు గాఁగా భయం
కరనాగంబు రమేశు గుఱ్తు గనియెన్ ఘ్రాణేంద్రియవ్యావృతిన్
బరికించెం గర మెత్తి పట్టుకొనఁ బైపైఁబోయె నుగ్రాకృతిన్. 57

మ. అరరే కృష్ణుడు దంతికిం దొఱకె నౌనౌ గాదు కా దద్దిరా
పఱుగుల్ దీయుచుఁ దప్పిపోయె హరిదే పై చేయి మేల్మేల్ వృథా
భరమే బాలుఁడు చచ్చె చచ్చె గదతో బాదెం గరీంద్రంబు బా
పురే! దంతిం బొరిపుచ్చె వాఁడని జనమ్ముల్పొంతు రవ్వేడుకల్. 58

మ. ఇటు లాభీలముగాఁ బెనంగొనెడు మత్తేభంబుతో బోరుచున్
నిటలాక్షప్రతిమానశూరుఁ డయి గ్లానిం దీరుచుం దాని నొ
క్కట మర్దించుచు లేఁగదూడవలె సింగారంబుగా నప్పుడో
త్కటనాగంబును జుట్టు ముట్టుచు బలోత్కట్యంబునం బొంగుచున్.

ఉ. అంతట శౌరి పామువలె నట్టిటు లూగెడు దంతితోఁక వి
క్రాంతి యెలర్పఁ బట్టుకొని త్రాఁచును దార్క్ష్యుఁడు ద్రిప్పినట్లుగా
సంతసమారఁ ద్రిప్పుచును జయ్యనఁ బాఱ విదల్చె నంత దు
ర్దాంతబలంబునం గరి ధరాస్థలిఁ గూలె గిరీంద్రమట్లులన్. 60

గీ. ఇటువదై దుబాలలదూర మరిగి కూలి
మఱలఁ గువలయాపీడము కరము నెత్తి
యూఁగుచున్ ఘీంకరించుచు నొక్క మొగిని
బాలకృష్ణునిపై కెగఁ బ్రాకవచ్చె. 61

మ. ఇఁక నీవ్రేటున గొల్లని ల్గణఁచు నంతే యంచుఁ జండాంకుశం
బొకటం గ్రుమ్ముచు మావజీఁడు కరి తెంతో బ్రోత్సహింపన్ వెసన్
సకలోర్వీతల మల్లలాడునటు దిక్చక్రంబు ఘోషింపఁ గ
ర్ణకఠోరంబుగ ఘీంకరించి చనియెన్ నాగంబు వేగంబుగన్. 62

ఉ. చండమయూఖు నూష్మరభసంబునఁ బైకొనవచ్చుమత్తవే
దండము గుండె బెండువడ దండిమగండు గడంగి తద్భుజా
దండము నప్పళించి లయతాండవభండనభీముఁడై వడిం
గండరగండఁడై బిరుసుగా నెదిరించెఁ బ్రచండవేగుఁడై. 63

చ. అదిగదిగో మదేభమున కాహుతి యయ్యెఁ గుమారుఁ డాగవో
యి దిగఁబడెం గజంబు భళిరే హరి గెల్చెను గండ్లు విప్పి యు
న్నమఁ గనవోయి పాపకు సమాధిని గట్టుఁడు చాలుఁ జాలు నీ
మదకరిపాటు మూచుకొనుమా యని మూపలు పల్కుచుండఁగన్

చ. కిలకిలనవ్వు నివ్వటిలెఁ గృష్ణునిపక్షమునందు గోలన
వ్వులు చెలరేగెఁ దీవ్రగ ఘూనరుఁ జేరినవారిలోన వి
చ్చలవిడి హస్తితో హరి ప్రచండముగాఁ దులకించునప్డు గ
బ్బలి బిగియించు నవ్వు ముడివెట్టు బొమల్ హరి యప్పు డప్పుడున్

గీ. పక్షపాతముగా రాజభటులు పలుకఁ
గటకటంబడి కృష్ణపక్షంబువారు
మిడుకుచుండగ యుద్ధము మించెఁదోడఁగె
నందఱకు వేడ్క పాతఱ లాడఁ గడఁగె. 66

మ. ప్రళయోగ్రానలకీలలో యనఁగ నేత్రద్వంద్వ మొప్పార ను
జ్జ్వల మాతేజునఁ బైకి దూఁకు గజకుంభద్వేగసంరంభముం
జలజాతాక్షుఁ డెఱింగి యాకొనినపంచాస్యంబు వేదండముం
బలెఁ దుండంబును బట్టి లాఁగి విడచెన్ బ్రహ్మాండభీమంబుగన్. 67

గీ. మూగమునఁ బోయి పడి మదవారణంబు
కుంభగతమదధారలు కుఱియుచుండ
సంధు లన్నియు విడిపోయి సడలుచుండ
లేవలేక యెట్టెట్టులో లేచి నిలిచి. 68

గీ. మావటీనియంకుశఘాటి మాటపోటు
వలనఁ గ్రమ్మఱఁ జెలరేగి వచ్చుదాని
హస్తతలమున హరి కొట్టినంతఁ దూలి
బేల యై కూలెఁ గువలయాపీడ మవని. 69

ఉ. విలవిలఁ దన్నుకొంచు, బృథివీగగనంబులు ముట్ట నార్చుచున్
వెలకిల వ్రాలి తుండమును వీసర నేలకుఁ గొట్టి తోఁక యె
త్తిలి పడిపోవుచుండఁ గడుదీర్ఘశరీరము సాచి నీల్గి య
స్రులు దొఱఁగం గతాసు వగుచున్ గరి ధాత్రికిఁ బాసె నంతటన్.

గీ. మత్తవేదండ మొఱిగినఁ దత్తరమున
మావటీంద్రు పర్వెత్త రామప్రభుండు
గాంచి వెన్నంటి త్రుటిలోనఁ గాలయముని
యాలయముఁ జూడ నంపె నాభీలుఁ డగుచు. 71

గీ. వెఱ్ఱిగొల్ల బాలురు గడువింత నంది
వల్లెలం బైకి విసరుచు వచ్చివచ్చి
కృష్ణుఁ గౌఁగిటఁ గదియించి ప్రేమ గదురఁ
బెక్కుకీతుల మోదముం బెంచి రపుడు. 72

చ. అది వెఱబొమ్మ యేమొ కరినాయనవిగ్రహ మేమొ గోడపై
నొదవిన పెద్దచిత్రపటమో యని చూపఱ యెంచ నంగము
ల్గదలక ఱెప్పలార్పకయు గన్నులుమూయక యేకదృష్టితో
మది చెడి నిల్చియుండె నట మానవనాథుఁడు కంసుఁ డత్తఱిన్. 73

కం. మదవారణంబు కూలినఁ
బదపడి రాముఁడును గోపబాలురు కృష్ణున్
ముదమున ముద్దిడి కౌఁగిట
ఁబొదువుచు మురిపెములు దీర్చి రానందమునన్. 74

చ. కరిమద మంగమందు దిగఁగాఱఁగఁ స్వేదకణంబు లెల్ల సుం
దరవదనారవిందమునఁ దాండవ మాడఁగ నేను నెత్తురు
న్మరకలు గానుపింప యదునాథుఁడు వొల్చుచు హస్తిదంతము
న్వరభుజపీఠిఁ దాల్చి వ్రజబాలకులన్ జత గూడి సొంపుగన్. 75

సీ. దట్టీలు గట్టిన జెట్టీలకెల్లను
గుండెలో గాలమై గండుమీఱె
ముష్టితో చాణూరముష్టికాసురులకుఁ
గాలకంఠేకాలు కరణిఁ దోఁచె
సామాన్యజనులకు సామాన్యువలె నుండె
గోపకులకు బంధుగుఁ దనర్చె
మగువల కపరమన్మథుఁడుగాఁ గన్పించె
జెడురాజులకు శిక్షకుఁడుగ దోఁచెఁ

తే. తల్లిదండ్రుల కందాలతనయునట్లు
గనఁబడియె మిత్రులకు స్నేహితుఁడుగఁ దోఁచెఁ
గంసభూనాయకునిపాడుకనుల కపుడు
మృత్యుదేవతగాఁ గానుపించె శౌరి. 76

గీ. ముక్తసంగులౌ సంయమిముఖ్యులకును
విమలపరతత్త్వమై వృష్ణివీరవరుల
కపరదైవము నై ప్రజ లందఱికును
బాలనాయకుఁ డై తోఁచె బాలకుండు.

మ. ఎవ రేరూపము నెంతురో యటులె కన్పించెం గృపామూర్తి య
ధ్యవసాయంబునఁ గాదె దృక్పథము సర్వార్థంబు లూహించు శ్రీ
ధవుఁడున్ రాముఁడు మల్లమంటపమునం దర్పంబుతో నిల్వ న
ట్టువు లై దోఁచిరి రమ్యభూషణపటాటోపంబు దీపింపఁగన్. 77

మ. భళిరే! నందకిశోరమా యనుచుఁ దద్భక్తుల్ ప్రశంసింప ము
ద్దులతండ్రీ యని కన్నవారు పిలువం దోర్విక్రమా యంచు శూ
రులు మన్నింప శశాంకమోహనకళారూపోజ్జ్వలా యంచుఁ జె
ల్వలు భూషింప విలాసరూపధరుఁ డై భాసిల్లె గోపాలుఁడున్. 78

మ. సింకిం గన్నులవింతసేయునల సాక్షివ్యక్తగోపాలుఁ డ
ద్దిర! వేదండము దండపాణి వినయాదేశంబునం బోలు రూ
పరఁ జేసెం గనువింత గాఁగఁ బుటము ల్బంధించి సంధించి కు
రుక్కరమై పోయెను వానిచేతి కది దిక్కున్ మ్రొక్కు లేనట్లుగన్.

ఉ. ఒక్కర యిర్వురా పలువు రొక్కటియై యెదిరించి వానిచేఁ
గ్రుక్కినపేలుగా నలఁగి కూలిరి తక్కినవారు చక్కగాఁ
బిక్కబలంబుఁ జూపి రిసి విన్నది మున్నను విన్న నే కదా!
చెక్కలు ముక్కలై ధనువుఁ జీలినయప్పుడు వీనిచెయ్దమున్. 81

గీ. కర్ణధారియై భవవార్ధి గడపుచుండు
సూత్రధారియై లోకాలు జోలపాడు
వేత్రధారియై దుష్టులగోత్ర మార్చు
ప్రభువు కాని యితఁడు గోపవిభుఁడు కాఁడు. 82

గీ. ధరణిభారంబు దీర్పగా ధాతపలనఁ
గోరఁబడి సురమాన్యుఁడై సుతలమందు
బాలగోపాలమూర్తిరూపమున నుద్భ
వించియున్నట్టి కేవలవిష్ణు వితఁడు. 83

గీ. వీని నెదిరించి యెవఁడు జీవింపఁగలుగుఁ
గొండలం జెండువానికి బండఱాయ
నంగ నెంత దానిని బట్టి భంగపఱచు
టనఁగ నది యెంత తృణవిధ మౌను గాక. 84

మ. ఒకకేలం బయికెత్తి పుట్టగొడుగ ట్లుర్వీధరం బాటవే
ముకగాఁ దాల్చి యేడహర్నిశలు కీడుం బాపి గోగోపర
క్షకుఁడై యొప్పిన బాలయోధునకు లెక్కా పత్రమా యిట్టిమ
త్తకరీంద్రంబును ద్రుంచుటన్న కడు వింతల్ వీని లీలల్ భళీ! 85

గీ. అది పరోక్షమునం దయ్యె నిది సమక్ష
మందొదవెఁ జూడకుంట సామాన్య మయ్యెఁ
జూచియుండుట నిది గొప్పచోద్య మయ్యె
నట్టిదే భేద మగు రెండునంతరముల. 86

ఎన్నఁటిమాటలో పలుక నేఁటికి నిన్నటి కుజ్జమార్పునుం
గన్నులఁ గాంచుమా యనుచుగాఁ జరణముల నొక్కి గడ్డముం
దిన్నగ బట్టి యెత్తి తగ దిద్ది త్రివక్రను రంభఁ జేయఁడా?
యెన్నని చెప్పవచ్చుఁ బరమేశ్వరులీల లనూహ్యముల్ సుమీ! 87

ఇన్నియు నింక నిన్ని మఱి యీతలవెంట్రుకలన్ని యింక నె
న్నెన్నొ విదగ్ధనంబుల గ్రహించియుఁ గన్నులఁ జూచి యెందుకో
మన్నన జేయఁబోఁడు రసికుల్లుర నల్లురఁ భూమిభర్తకుం
గన్నులు పోయెనో చెవుల క్రంతలు పూడెనో బుద్ధి మాడెనో!

సీ. అనుచుఁ గొండాడు జనులు నెమ్మనములందు
నపర విష్ణ్వవతారుఁ డీయర్భకుఁడని
తలఁచుచుండిరి కొందఱు దంభ మనుచుఁ
దప్పుఁ దలఁచి నిందించిరి యొప్పుకొనక. 89

తే. జనులు లక్ష లాది శాలలోఁ జేరిరి
మనిసికొక్క-నాల్క; మంచియొ చెడొ
యనుట నైజగుణము మనసు పోయినయటు
పలుకుచుండి రెల్లవార లచట 90

అమ్మకచెల్ల యిట్లగున? యంత్రమొ తంత్రమొ మంత్రమో మఱే
కుమ్మొ యదేదొ వీనికడ గుప్తముగా రహించుఁ గానిచోఁ
గొమ్ములతోడఁ గొండలను గ్రుమ్మి పెకల్చెడు దంతి యేడ యీ
దిమ్మరిచేతికిం దొఱకి త్రెళ్లుట యేడ విచిత్ర మాఁగదా! 91

తే. వేవు రెత్తలేనివిల్లును డాకేల
నెత్తి నారి లాగి యిందఱమును
గాంచుచుండ విఱిచెఁ గానైనపనియొకో
బాలగోపకునకుఁ బాటి యౌనె? 92

తిరము మీఱి పాఱెడునదీజలమట్టు లనంతసంఖ్యమైఁ
చేరినపౌరజానపదశేఖరు లెల్లరు వారివారి కే
తీరున దోఁచు నట్లు వినుతించుచు దూఱుచు నౌను గాదు నా
సారవివాదముల్ సలిపి సందడిఁ జేసిరి మల శాలలోన్. 93

ఉ. ఎవ్వరి నాఁగవచ్చు బకులేమని చెప్పఁగవచ్చు నవ్వులుం
జివ్వలు స్తోత్రపారములు చిత్రవిసర్పము లెన్నొ కోయిలల్
గువ్వలు చేరి రమ్యవనిఁ గూసినకీతి ననేకభంగులన్
నివ్వటిలెం బ్రతిధ్వనులు నిండునరాటవియం దఖండమై 94

ఉ. యాదవవంశవర్ధనులు నచ్యుతవీర్యు లటంచు క్షత్రియు
లోన్మదము నొంద ఖేదమున మూర్ఖజనంబులు కుందఁగా ఘను
ర్వేదవినోదు లైనబలవిక్రము లొప్పిరి మల్లశాలలో
ఖేదము గొంత దీరి రణకేళికి నిల్చినజోదు లంతటన్. 95

గీ. ఎంతపెద్ద దైనను బల మెట్టి దైన
పశువు పశువేకదా మహీపాల బుద్ధి
బలము గలమానవు నెదిర్చి బ్రదుకగలదె
కువలయాపీడవధ మేమి గొప్ప కాదు 96

క. మీటిజగంబులఁ బిడికిటి
పోటున మర్దింపఁజాలుపూర్ణబలాఢ్యుల్
పోటరులు మల్లు రుండఁగ
నేఁటికి వెతి జెంద ధారుణీశ్వర నీకున్. 97

గీ. మల్లయుద్ధంబులో నోర్చి మమ్ము గెలిచి
నప్పుడుగదా భయంపడనౌను మీరు
మీదునుప్పుఁ బులుసు దిన్న మేము గలుగ
నింతలో నింతనంత మీ కేల దేవ! 98

శా. మాతోఁ బోరుట లన్న మాట లవియా మాతంగముం జీల్చినా
కేతు ల్నొల్లవు మల్లయుద్ధవిషయోద్రేకంబులే యన్య వీ
ప్రేత ల్గాని నెఱుంగఁజాల రిఁక గాంభీర్యంబు వాటింపుఁడే
కూఁత ల్నేర్చినకొంటెవారిగతి యేకోశంబులం జేయునో! 99

క. అని పరిపరివిధముల నుం
తనములు తెగఁబలికిపలికి ధాత్రీశ్వరు నె
చ్చున నొకదారికిఁ దెచ్చియు
ననుమతి గొని ముష్టియుద్ధ మాడెను పేర్మిన్. 100

క. చాణూరుఁడు ముష్టికుఁడును
రాణువులకు ముందు నిల్చి రభసముతోడన్
వేణువినోదుని రాముని
నేణములను హరి కుదించునేపునఁ గనుచున్. 101

శా. ఒకీ వీరకపోతమా నిలుము గర్వోద్రేకి పై నాగముం
బాఱంజిమ్ముట కాదు మల్లురము మాపై వచ్చి నీభూరిదో
స్సారంబు న్వెలిగింపు మట్లయినచోఁ జండాగ్ని విస్తారతే
జోరూపంబుల హెచ్చుతగ్గులవియున్ శుభ్రంబుగాఁ గన్పడున్. 102

శా. రారా కృష్ణుఁడ రార రాముఁడ యిఁకన్ రారాపు లేలంచుఁ జా
ణూరాభిఖ్యుఁడు ముష్టికాభిధుఁడు మిన్ను ల్పుట్టు వాక్పూరులై
చేరం బిల్చుచుఁ బైకిఁ బై కెగయుచుం జేరంగరాఁ జూచి వి
స్తారోదంచితవిక్రమక్రముఁడు శ్రీదాముండు తా నిట్లనెన్. 103

ఉ. అంగుఁడు లేనిపోనియడియాసలమోసులు లేవదీసినం
బాగుల బాలురం గదిసి భండనపండితు లెందునున్ రణో
ద్యోగము నెంతురా యదిగుణోన్నతకృత్యమ కానివాని కీ
వాగుట లేల పైపయికి వచ్చి కలంచుట లేల దుర్మతుల్ 104

శా. పాపీ మీనరవాలు నే యడుగుఁ డీబుద్ధు ల్ప్రశంసార్హమా
నో నీచంబొ నచించు నాతఁడు వృథా నోరట్లు పో నిచ్చినం
గానౌ కార్యము కాని యాను ద్వరలోఁ గంసుండునుం గ్రుంగు నో
చాణూరా సరివార లౌదు లటరా చర్చింప నీబాలకుల్. 105

చ. కలరుకదా వివేకగుణగణ్యులు వీరిని ప్రశ్న చేసినం
దెలియు సమస్తధర్మములు తెల్లముగా నని కృష్ణుఁ డాడుచో
గలకల నవ్వి ముష్టికుఁడు కర్మఠుఁడై కడుఁ గొంటె వాదువే
ఫల మెటు లైన యోజనలు బాగుగఁ జేసెద వాశుగక్రియన్.

వ. అనినఁ జాణూరుం డిట్లనియె.

చ. ఇది యొకపెద్దయుత్తుమము నిందఱుఁ గన్నులు మూసి పల్లగాఁ
గదనతలంబు వీడి సరిగాఁ బఱువెత్తెడువారి నీ

చదువులు చాలు యుక్తులకు స్థానము లే దిట పాఱిపోయినన్
వదలము పట్టి పోరెదము వారక నిల్వుమురోరి మందుఁడా. 107

ఉ. అంతటఁ గృష్ణదేవుఁడు సభాంతరమందలి పండితావళిన్
వింతగఁ జూచి కాలవిధివృత్తములం దలపోసి శుష్కదు
ర్దాంతులు మల్లురం జెఱఁగి తప్పని నెంచియు బాహుయుద్ధమం
దెంతయు నేర్పు కల్గియును నిట్లనె భూరివిలాసవైఖరిన్. 108

ఉ. బాలుర మేము గొప్పబలవంతులు మల్లురు వీరు వీరితో
నాలము మేము సేయుటగి యక్రమ మాసరివారితోడుతం
బోలును గాని యియ్యది యపూర్వవిధానము గాక యున్నె ధీ
శాలురు మీరు చెల్వుఁ డవిచారత గూడ దధర్మ మంచునున్. 109

ఉ. పౌరులు చిన్నమాపు గనుపల్లెలవారము మేము ఘోరకాం
తారములందు మాయునికి తల్లులుపోలెఁ దలంచు గోవులా
ధారము మాకు నాగరకతావిధు లెన్నఁ డెఱుంగ మిట్టిమా
తో రణమా మహాత్ములకు దూరముగాఁ దలపోయుఁ డెల్లరున్.

ఉ. ఆవులఁ గాచుటో పెనఁగులాడుటొ పాలును వెన్న మీఁగడల్
ద్రావుటొ బాలు రందఱును తక్కుచుఁ దాఱుచు నాటలాడుటో
కోవిదులార చావుబ్రతుకుల్ విధియించెదు గీటురాయి యు
ద్ధావనిఁ జొచ్చుటన్న నిది ధర్మమొ కాదొ వచింపుఁ డిందఱున్.

చ. సభఁ గలవార లందఱును స్పష్టముగా వచియింపఁ జాలియుం
బ్రభునకు నోడి నాకొనక ప్రక్కలఁ జూచుచు నావులించుచున్
సభమున దృష్టి నిల్పి వదనంబుల వాంచుచు నుండఁ జూచి శ్రీ
విభుఁడు మనంబున న్నగుచు నెక్కస మాడెను బాహిరంబుగన్.

సీ. రాజసభఁ యౌనఁటే యిది రాసభసభ ?
రంగసభయో రసాభాసరభససభయొ ?
యభము శుభము నెఱుంగని యర్భకులము
ప్రశ్న సేతుము ధర్మముఁ బలుకఁడోకఁడు 113

గీ. ఔను లే! తప్పు మీ దెటు లౌను రాజ
దర్ప మిది "యథా రాజా తథా ప్రజా" య
నెడు ఛలోక్తి బరాబరి నెగడె నిందుఁ
గంసవిభునకు నోడి పల్కరు తెగించి. 114

గీ. ఇంటిలోఁ బెద్దవా రెంద ఱుండిరో క
దా! వచ్చియిటుల్ నానోరు జారివచ్చెఁ
గానిమాట క్షమింపుఁడు కడుపుకుడుపు
లగ్నికిన్ వచ్చులోహము నంటుకతన. 115

వ. అని గంభీరముగా వచించుహరివాక్యార్థంబు లాలించి యే
మనకే మౌనము దాల్చి రెల్లరును మల్లాచార్యుఁ డౌముష్టికుం
డు నితాంతాగ్రహాభీష్మనేత్రుఁ డయి యాటోపంబుగా లేచి యి
ట్లనె మీసందియ మేను దీర్చెద నవేలా యింత వాచాలతల్. 116

ఉ. మీరు పరాక్రమాంచితులు మిక్కిలినేర్పు గలారు భూరిపో
స్సారము గల్గి మ మ్మెదిరి సంగరరంగమునందు విందుగా
బోరెదరీరు లంచు విని భూపతి మిమ్ముల మెచ్చి చూడఁగాఁ
గోరియె పిల్వనంపె రణకోవిదులం బిలిపించె మమ్ములన్. 117

గీ. మనుజవిభుఁడు సకలభూతమయుఁడు గాన
నతని పనుపుఁ జేయుట భూతతతికిఁ దృప్తి
దానిచే సౌఖ్యముల నందు మానవుండు
గాన రాజాజ్ఞఁ దీర్పఁగాఁ బూనవలయు. 118

గీ. అనుదినము మీరలానందమున వనాంత
రమున గోవత్సపాలురై రమ్యకేళిఁ
దేలుచున్ మల్లయుద్ధంపులీల లెఱిఁగి
యాడుచుందురుగద భయ మంద నేల? 119

గీ. బాలుఁడవొ కాలుఁడవొ నీవు తేలఁబోదు
రెండువేలయేనుంగులదండిబలము
గలుగు కువలయాపీడము గెలిచినావు
నీవు పసివాఁడ వౌదువా నెటుకాఁడ! 102

గీ. బలుఁడు నీయంతవాఁ డని పలుకవచ్చు
మానవేంద్ర వధించెదు కేవ తెలిపెఁ
బిన్న పెద్దలభేద మే మున్న దిచట
మాకు సరిదీటువారె సమంచితముగ. 121

గీ. నేనుబలరామునితో టోర నిశ్చయింతు
నిన్నుఁ జాణూరు డెదిరించు; సన్నుతాంగ
మల్లయుద్ధ మొనర్తుము మనుజపతియు
సభ్యు లందఱు జూతురుఁ సరగననిన.

శా. జెట్టీపట్టులు పట్టఁ బూనుకొని రాజీవాక్షుఁడున్ రాముఁడున్
దట్టీలన్ సవరించి కట్టుకొనియున్ దట్టంబుగా, జాళువా
పట్టీకోక బిగించి నిల్చి భుజమాస్ఫాలించుచున్ ధీరతన్
జెట్టీ రా యిఁకఁ జూచుకొంద మని సాక్షేపంబుగాఁ బిల్చుచున్

ఆ.వె. భుజము లప్పళించి పొంకుగాఁ దొడలపైఁ
జఱచి కరము లెత్తి సాచి దిగిచి
బాలగజములట్లు బాలురు చెలరేగి
యుద్ధయత్నములకు సిద్ధులైరి.

తే.గీ. ఆఱితేఱినవారు చాణూర ముఖులు
బాలవీరులు తెలియనిగోల లౌర!
కోరికోరి యుద్ధముఁ జేయువారువారు
వారిబలవంతమునఁ జేయువారు వీరు. 125

శా. లంగోటీలు బిగించి కట్టుకొని సోల్లాసంబుగా దానిపై
జెంగుల్ హాంగుగఁ బొంగి బోసు లిడ గాసెనక్కజ బంధించియున్
రంగారన్ హరిచందనం బొడలిపై రాణింప శృంగారముల్
సాంగోపాంగముగా నొనర్చికొని రాఁ జూగెన్ రణం బంతటన్ 126

మ. కండలు మెండుగా బలిసి కంఠమునందును వక్షమందు దో
ర్దండములందు మెండుకొని దట్టముగా మొలిక ల్వహించుచోఁ
గండఱగండ లై విమతకాండముగుండెలు బెండుఁ జేయును
ద్దండవిచండదర్పమునఁ దాండవమాడుచునుండి రిర్వురున్. 127

ఉ. కొండలువోలెఁ గన్పడుచు గుండెలుదీసినబంటులై యయః
పిండములట్లు వారెసఁగ బిత్తరిచూపులతత్తరంబుతోఁ
దుండము లేనిబాలకరిదోర్బలశక్తిని మీఱుబాలురై
భండనరంగమందు గనుపట్టిరి చూపఱ కెల్ల వింతగన్. 128

క. చాణూరునితో గృష్ణుఁడు
బాణముతో శశకమట్లు పైకొనునప్డే
యేణము సింగముతో వలె
రాణన్ ముష్టికు నెదిర్చి రాముఁడు నిలిచెన్ 129

తే. అల్లనేరేడుపండును మెల్లఁగ దిను
మర్కటమ్మువోలె చాణూరమల్లుడు హరి
వెలగపండును దిగమ్రింగుకలభమట్లు
ముష్టికుడు రామభద్రుని ముట్టిరపుడు. 130

తే. గంధసింధురమదకుంభబంధురపిశి
తాశనముఁ గోరి రేగి యావేశ మొప్పి
దుముకుచుండెడుకొదమసింగములువోలె
రామకృష్ణులు పొదివి రారక్కసులను. 131

తే. చూచువా రెల్లరును గడుఁజోద్య మంద
నొకరి నొక్కరుఁ బొదుపుచు నొడిసిపట్టి
కరముఁ గరమునఁ గదియుచుఁ గాలుఁగాలు
నొఱయుచుం గూడి యొండొరు లొ్వరసి రపుడు. 132

తే. శ్రీచాణూర రామముష్టికులు రేగి
యొకరి నొక్కరు గబ్బిళ్ల నొత్తి జాను
శీర్ష వక్షఃప్రహారము ల్సేసికొనుచు
నుక్కురోషంబునం బోరుచుండి రపుడు. 133

—* బలరామకృష్ణులచే ముష్టికచాణూరులు చచ్చుట *—

ఆ. ఒండొరులు పుస్ఫురవిజయోత్సుకమున
పాదములు పాదము నొత్తి పాఱఁజిమ్మి
జానువులలోన జానువు లూన్పనగజేసి
త్రోయుచున్ గోయుచున్ మహాక్రోష్ట లగుచు. 134

చ. కరములఁ బట్టి యెత్తి కినుకం గడుమించి యనంతవేగు లై
గిరగిరఁ ద్రిప్పికొట్టుచును గ్రిందికి లాగుచుఁ బట్టుఁ బట్టుచున్
శిరములతోడఁ గ్రుమ్ముకొని చేతులఁ జేతులు మట్టుచుం బర
స్పరవిజయాభిలాషుల లయి బంధము లన్నియుఁ జూపి రేపునన్.

మ. ఇటు లుద్దండ తరప్రఘాతములచే నెమ్ముల్ విశీర్ణంబుగాఁ
బటుదర్పంబున సంధులం బొడుచుచుం బాలించి తూలించి యు
త్కటముష్టిప్రహతుల్ భరమ్ముగ బలోత్కర్షం జెలంగించుచున్
నిటలాక్షోపమవిక్రమోద్ధతులు నై నేమంబుగాఁ బోరుచున్. 186

చ. అచ్చటఁ జేరి యున్నప్రజలందఱు నివ్వెరపోయి చూడఁగా
నచ్చపులోహవిగ్రహము లౌ నను మల్లురతోడఁ బోరుచున్
ముచ్చెమట లుమ్ముఖంబుపయి ముత్తెములట్లు దొఱంగ నూర్చుచుం
గచ్చసుఁ గాలు సాచి కడఁక న్విడకే సరి పోరి రర్భకుల్ 137

మ. మదవేదండము తుండ మెత్తి చెలఁగున్ మట్టాడునారీతి దు
ర్మదులై మల్లురు గోపబాలయుగమున్ మర్దింప నుంకించుచోఁ
బదము ల్ద్రొక్కుచు దెబ్బ దప్పుకొని సంబాళించుచున్ సింగపుం
గొదమల్వోలె హఠాత్తుగా నెగసి చొక్కు ల్దీర్తు రబ్బాలురున్.

మ. సరిగాఁ బోరెడు రామకృష్ణులను విస్పష్టంబుగా జూచియుం
దరుణుల్ మిక్కిలి కుంది కృష్ణునెడల న్వారెంచు ప్రేమంబు ము
మ్మరమై సమ్మతి వమ్ముఁ జేయునెడ భీమప్రౌఢతిం బోరు మ
ల్లురతోనా పసివారు యుద్ధముల కల్లోలంబు వాటించుటల్. 139

చ. ఇది సరి కాదు వీరలకు నెక్కడి కెక్కడిపోటి యద్దిరా!
మదగజ మెడ సూక్ష్మ మగుమంజులనీరజ మేడ యయ్యయో!
తుది మొద లేమి కన్పడదు తోరపుబాలకు లెట్టు లౌదురో
యదయుఁడు కంసభూపు డిటు లౌనె తులారణ మేర్పరింపఁగన్.

ఉ. అమ్మక చెల్ల యెంతపని యయ్యెను ధర్మము కూలిపోయెనా
యిమ్మహి న్యాయమూర్తు లొకరేనియుఁ గన్పడరా దురాసతే
గ్రమ్మ ప్రచండతాండవవికాశముఁ జెందున యెందు కింక నా
బెమ్మలు వేనవేలిచటఁ జెడ్డయు మంచియు నెప్పరింపకే. 141

మ. అదిగో ఘాతక చక్రవర్తి పొడ శౌహాస్త్రంబుఁ బైఁ జాఁచి దు
ర్మదుఁడై కృష్ణుని గొట్టఁబోవు భళిరే మాన్యాఖియే గెల్చె, నే
మది చాణూరుఁడు కాలితో గదుము నిర్మార్యాడుఁడై శ్రీహరీ
యిది యేపాపమురా కుమారుఁకును నట్లే చేయునా చెచ్చెఱన్.

చ. శివశివ యెట్టి నీచమగుచేతలు ఛొమ్ములపైని దన్నునా
కువలయనేత్రు నాతులువ గొప్పఁట గొప్ప భళీభళీ ఖలున్
దవుడలు వాచిపోవ హరి తన్నెను దంతము లూడె నేమిటో
యనగత మెట్లుఁ గాదు నిని యంతయు నాటకమట్లు దోఁచెడున్.

మ. కలలోఁ జిత్రములట్లు గన్పడును జంఘాలుండు చాణూరుఁడే
యిలపైఁ గూలెను జాపచుట్టగ విజృంభించెంజుమీ శౌరి లేఁ
గల కాఁబోతులు జోతఁ జేసె నయయో కాల్సేతులం దన్నె న
బలరామున్ ఖలముష్టికాసురుఁ డహో! బాలుండునుం దన్నెడన్

ఉ. నందకుమారుదివ్యవదనంబును గాంచుఁడు ఘర్మబిందువు
ల్చిందుచు నీటియందు వికసించినసుందరజంకపుష్పము
ట్లందముఁ జిందుచుండు నదిరా బలరామునిమోమునకందియుం
బొండగునవ్యకోకనదపుష్పమువోలె రహించు నెఱ్ఱనై. 145

మ. మనుజాకారము నంది సర్వులకు సామాన్యంబుగాఁ దోఁచుచున్
వనమం దావులఁ గాచుచుం జెలులతో వాత్సల్యముం దీరుచున్
మనకుం గన్పఁడు బాలకృష్ణుఁడు జగన్మాన్యుండు లక్ష్మీనికే
తనుఁ డాద్యుండు పురాణపూరుషుఁడు రుద్రాదిత్యసంసేవ్యుఁడే.

మ. మురళీగాన సుధాప్రసార మమరన్ ముద్దార బృందావనాం
తరమం దాతఁడు సంచరించి వ్రజకాంతాస్వాంత రమ్యప్రసూ
న రసాస్వాదనముం బొనర్చికిటు కృష్ణస్వామి నేఁ డయ్యయో
పురమం దేఁటికిఁ జేరె మల్లురకు నీపోరాట మిం ల్లెందుకో. 147

చం. ప్రతిపనిఁ జేయునప్పుడును పావనకృష్ణునిదివ్యనామమే
శ్రుతముగఁ బాడుచుండెదరు చూపులయందలి పాపలందు సం
తతమును మూర్తిమంత మయి వ్యగనభాగ్యము నొందుచుందుర
య్యతివల కిట్టిసృశ్య మహాహా భరియింపను శక్యమానొకో! 148

చం. అహరహ మిమ్మహామహుని నాత్మలలో నెలకొల్పి భర్తగా
మహితునిగా గురూత్తముగ మున్ననఁ జేసెదుగోపభామ లీ
ప్రహరణసంకులం బయిన పాదుకణంబును జూడ నెంతగా
స్పృహ చెడిపోదురో విసుగుఁ జెందెదరో తలక్రిందు లౌదురో !

మ. అని యారీతిని గామినీమణులు సవ్యాపసవ్యదివ్యార్థము
ల్గానుచుం బేర్మి దలంచి పల్కుచు మనోగోళంబులం జెందుభా
వన పర్యాయముగా జయాపజయసంభావ్యంబు వర్ణించుచున్
మనములోఁ బొంగుచుఁ గ్రుంగుచుం గసరివింతల్ ద్వంద్వభావోన్నతుల్.

ఉ. కొందఱు కామినీమణులు కొందలపాటునఁ బోయి దేవకీ
సుందరితో వచించిన నుసూ యని యూర్పుచుఁ గన్నమాట నా
కుం దగెఁ గాని నేఁటివఱకుం గనియుండను వారి నిప్పుడీ
చందము విందు నందును విచారము ఘోరముగాఁ గలంగెడిన్ 151

మ. కరతాళంబులు మ్రోయువారు సుఖులం గావించువా రందఱా
విపులం జల్లెడువారు వేకనులతో వీక్షించువా రద్దిరా !
హరి కృష్ణుం డె జయించెఁ గాంచుఁ డనువా రానందు లౌవారు నై
పురుషు ల్గొందఱు భావరాగములకో పు ల్చూపి రాశాలలోన్. 152

గీ. ఇటు తెఱంగులఁ బురుషులు పొరయుచుండఁ
గామినీలోక మొక్కప్రక్కనె యుండు
రిన్ని భావము లెత్తఁగినవన్నె కాఁడు
తలఁచె దుష్టచాణూరుదర్ప మార్చ. 153

మ. హరి చాణూరుని డాసి పట్టుకొని వజ్రాఘాతసంవిష్ట ని
ష్ఠురముష్టి ప్రహతిన్ వడిం బొడువ రక్తోద్వమవక్షస్స్థలాం
తరమాంస బొకముద్ద యయ్యె నెముకల్ చూర్ణంబులై సంధులున్
విఱిగెన్ నేల కొఱంగె వాఁడు మహితోద్వేజంబు చందంబుగన్ 154

చ. పడఁపడి లేచి వేగవలెఁ బాఱుచు నూరుచు శౌరిఁ జేరి సో
ర్మద మగువారణంబునటు హాహా యని వక్షమునందు గబ్బిటం
గుదిమి కుదించుచుండ హరి కోపముతోఁ బద మెత్తి తన్నఁ దం
గడ భరియింపలేక పడిగాఁ బడె నాతఁడు కొండ కైవడిన్ 155

సీ. బోరగిలఁబడి మఱి లేవఁబోయి మగుడి
తూలిపడు నేలనూని గగ్గోలువడును
ప్రేవులుం గండలున్నల్ల పెకలి వచ్చి
నోర వెడలంగ మడిసెఁ జాణూరుఁ డపుడు. 156

సీ. వెంఁడు ముష్టికునకుము న్నయ్యువట్టి
చంచనమున ముష్టిఘాతము సరఁగఁజేసి
కాలిత్రోఁ దన్ని నేలపైఁ గూలఁజేయఁ
బడియుమఱి లేచి యాతఁడు కడఁగి వచ్చి. 157

ఉ. హుమ్మని హుంకరించుచు మహోద్ధతి మించుచుఁ బక్షిప్తవే
గమ్మున రాముఁ బట్టి వెటకారముగాఁ గడు నార్చి ముష్టిచే
సమ్మెటపోటులట్లు విరసమ్మన గ్రుమ్మిన వానివక్షముం
గి మ్మనఁ బోక రాముఁడు నికృష్టునిఁ దన్నెఁ బదంబు నెత్తియున్.

సీ. ఆఱుబారలదూరమునందు వ్రాలి
నోట నెత్తురు గ్రక్కుచు, నుదుకు నేలఁ
గొట్టుకొని కొట్టుకొని బాధఁ దిట్టుకొనక
కులిశహతి గోత్రముంబోలెఁ గూలె నేల. 159

సీ. కూటమల్లుఁడు వర్ధిత కోపమునను
బిరుసుగా వచ్చి రాముని బొరసినంత
నెడమపిడికిటఁ గొడిచి యాచెడుఁగుడుదుకు
నడఁచె తృణకాలముగ రాముఁ డాగ్రహించి. 160

క. శలమల్లుని వేడుకగాఁ
దల గోటం గిల్లి చంపె దర్పమ్మునఁ దో
సలమల్లుం డెదిరించినఁ
నిలువున నెత్తిఁ జీల్చి చంపె నిగమవిదుండున్. 161

క. శలతోసలకంబుల మఱి
యలఘులఁ జాణూరముష్టికాసురవరులం

బలదర్ప మేర్చి చంపియు
వెలసిరి బలరామకృష్ణవిభులు కడఁకతోన్ 162

సీ. మల్లవిద్యావిశారదు లమ్మడిసినంత
బాలమల్లురు ప్రాణాలపైని దీపి
వెలనఁ జేఁ జిక్కకయ దిశ ల్వట్టి చనిరి
బ్రదుకుజీవుఁడా యని పిక్కబలముకొలఁది 163

మ. అమితోద్దండభుజప్రతాపు లయి గర్వాధిక్యతామల్లురన్
యమలోకంబున మల్లయుద్ధమునకై యంపించి నిర్వక్రవి
క్రములై దుర్దమచండభాస్కరుసమానం దుర్నిరీక్షప్రతా
పమహోత్తేజితమూర్తులై వెలసి రాబ్రహ్మాండభాండోదరుల్. 164

చ. కనుఁగొనలేక శాత్రవులు కన్నులు గట్టిగ మూసి రాప్తులై
మనములు పొంగి మిత్రతతి మంగళహారతు లిచ్చి రక్షలన్
వనితలమాటఁ జెప్పఁ దగనా నవమన్మథమన్మథాంగుసుం
బ్రణయవిలోకనప్రభల బ్రహ్మరథంబును బట్టి రొప్పఁగన్. 165

ఉ. నింగులతో జయధ్వనులు నేస్త మొనర్చె ననంగ నంగళో
త్సంగము నెక్కి రంగనలు సన్నుతు లష్టదశాపరీతమై
రంగులు చెంగలించె యనురాగమహోబ్ధితరంగసంగమై
పొంగులు వాఱుచుండెఁ బరిపూర్ణతఁ గాంచెను మల్లరంగమున్. 166

క. విరులం గురిసిరి ముత్తైవు
సరులం దిగజార్చి రెలమి శౌరిని గనుచున్
నరకీర్తనలం బాడిరి
పరమామోదమున సురలు పరిపరివిధులన్. 167

—॥ కంసునిమరణము ॥—

సీ. ఐదుప్రాణముల వ్రాలు గంతరించి
యున్న దేమాలసో పడి యూఁగుచుండె
గాలి పీల్చును వదలును గాని జేఁడు
పలుకలేఁడు ప్రత్యేకిడు లన్నులిపలేఁడు. 168

మ. ఇది విరసోక్తి కాదు జను లెవ్వని నేవి ప్రసిద్ధుఁ జేయునో
యదె యని సేయు నాతనిని నాంతరకార్యము లెట్లు లైన న
య్యది తలపోవు నంత్యసమయంబునఁ దప్పదు కంసరాజు దు
ర్మదుఁడు భయంకరుం డతనిమారణకారణ మల్లి కాదొకో? 169

ఆ. ఫలము గాంచినఁ దమప్రజ్ఞవలన విఫల
మైన దేవునిదయ యన్న మనిన నొడలి
పొంగు సున్న మనం దలకొంగుమూఁత
పామరజనంబు నైజ మీపగిది నుండు.

ఆ. నడచుచుండదాక నది బండి నడవకున్న
బండ యీతీరె మానవప్రకృతివిధము
వెలుఁగు వెల్గెన రాశులు వెలయునటకు
నిలిచినంతటఁ ముడుతు రంజలులు కలఁగి. 171

మ. కలఁత మునింగి భోజపతి కన్నుల నీరము గూరుచుండ ని
శ్చలు లయి గోపబాలకులు సత్వరమే తమముద్దుకృష్ణునిం
గలిసి వినోదకేళికలఁ గాంచి హసించి నుతింతు మందు చి
ట్టెలుకపుఁ బ్రాణసంకట మదే చెలగాటము పిల్లిపిల్లలకున్. 172

ఉ. బాలురలో నొకండు తనబాహువు పట్టుచు గృష్ణుఁ గాంచి రా
రా లలితాంగ మల్లుఁడ విశారముఁ జేయుదె మందుఁ బల్కె నా
కేల గదల్పు మం చొకఁడు కేరడము ల్వచియించుఁ బాలుచుం
బాలుఁడ నన్నుఁ బట్టు మని పగ్గలు వల్కె నొకండు నవ్వుచున్. 173

ఆ. ఇట్లనేకవినోదము లెసఁగ నాడి
యందఱుం జేరి శ్రీకృష్ణు నభినుతించి
చేతులం బట్టి పైకెత్తి చేత మలం
నింతగా గంతు లిడుచును వెలయుచుండ్రు. 174

ఆ. అంగనలుగోనఁ గలకల మధికమయ్యె
మంగళాంగునిముఖచంద్రమండలమును
జక్కనలుకోతెఁ గందురు సరి యపాంగ
వీక్షణముల నివాళించి వెలయుచుండ్రు.

ఉ. కమ్మనిగుమ్మపాలు గొని కానుక లీయఁ దలంచు నవ్వము
త్తెమ్ములు జిమ్మ యుమ్మలిక దీఱఁగ నెంచు వినోదగోష్ఠితో
సమ్మతి నంది పువ్వుల వసంతము లాడఁ దలంచుచుండ్రు శ్రా
వ్యమ్ముగఁ బాడి యాడి ముద మందఁ దలంచెద రంగనామణుల్ 176

వ. ఇట్లు సకలప్రియులై విజయలక్ష్మీ సమేతులయిన రామకృష్ణులం గని కంసుండు సహింపనోపక. 177

ఉ. కన్నుల నిప్పుక ల్దొరలఁ గంఠము డగ్గును గాఁగ హుంకృతుల్
మిన్నులు ముట్ట బొమ్మముడి మిట్టలు దాఁటి శరీర మెల్లెడం
జెన్నులు గట్టి ముచ్చెమట దిద్దగఁ గంపిలుఁ జేతు లెత్తి కీ
డొన్నమహోరగంబు వలెఁ గోపకలాపవిలాసి యూఁచుచున్ 178

సీ. మిన్ను మన్నేక మగునట్లు మితి దలంగి
బొబ్బరించుచుఁ గరవాలమును గ్రహించి
గిరగిరం ద్రిప్పి తిరుగుచుఁ గనుకరెచ్చి
పండ్లు గఱచుచు నిట్లు మాటాడఁ దొడఁగె 179

మ. అర రేపల్లెకృతఘ్నకీటకములారా! మీకునై నేఁటి కే
కర్కరణిన్ నన్నుఁ బరిక్రమించెదరుగా కారండవప్రాయులీ
చిఱుపాపల్లను రక్షఁ జేసెదర యక్షీణప్రతాపోజ్జ్వల
స్థిరపంచాస్యము ముప్పుఁ దప్పెదరొ యేదీ చూతు నం చున్నదై

వ. నిఖిల పారిషద భీషణంబుగా రోషించి భటులం గని. 181

ఉ. అల్లరిగొల్లబాలకుల నావలకున్ మెడఁ బట్టి గెంటుఁడీ!
గొల్లఁడు నందు నిష్టె తలగొట్టుఁడు పట్టుఁడు దాని రాజునుం
భిల్లుఁడు నుగ్రసేనపతి పెం పెడలింపుఁడు దేవకీసుతిం
దల్లిఁ జెట్టి చంపుఁ డురత్రాళ్ళచే వసుదేవు నొంపుఁడీ! 182

క. అని ప్రేలుకంసుపలుకులు
విని మన ముత్తాఁత లూఁగి విశ్వేశ్వరుఁ గన్
గను లెఱ్ఱవడియు వేగము
గొనక యు జననాథుహితముఁ గోరి యెదుండఁ. 183

క. మెల్లని నగవున నయనము
లల్లార్చుచుఁ గంసుఁ గాంచి యనె నోమామా!
గొల్లలఁ బిల్లల నడఁచుట
చెల్లదు వా రేమి నీకుఁ జేసిరి చెప్పుమా!

శా. ఏదో యెవ్వది నీకు మాచలనఁ గానీ తప్పులే లేనిచో
నీ దాయాదులు గొల్లవార లిటు గానే వారిపై నల్గుటల్
కాదు ర్గోరెదు నూర్గఁ బూని మన సౌచో మాపయిం గొప్పగా
నీవో న్సారముఁ జూప వచ్చు నిఁకఁ గానీ మామ! యే మార్స్యదో?

క. తృణముగనో కేవలమొక
యణువుగనో యల్పకీటమట్లో యెట్లో?
కనిపించెదు నాతోనే
రణముం బొనరించి తీరరాదా భయమున్. 186

క. అని యావేగంబునఁ జనియా
మనుజేశ్వరుఁ డెక్కి యున్న మణిమయసింహా
సనమున కెగఁబ్రాకియు నా
తని యెముకుగ బట్టి శౌరి దర్పముతోడన్ 187

శా. మామా యేల నిరాదరించెదవు నీ మా బాంధవం బెంచవా?
నీ మేనల్లుర మైన మా యెడల నానిర్హేతుకక్రోధ మే
మేమైనం జెడుఁ జేసి యుంటిమొకో నీ కేనాఁడు చే గాని మా
పై మాత్సర్యముఁ జూపనేల యనుకంపన్ నేఁడు పట్టుండవై. 188

చ. పనివడి పిల్వఁ బంపితివి వచ్చితి మేమును బట్టణంబులం
గనుఁగొన లేదు కానఁ దిరుగాడుచు నుంటిమి యిందు నందు మీ
ధనువును జూడ నేగితిమి తాఁకినఁ దాఁకకమున్నె ముక్కలై
పనిచెడె నద్ది యిట్టి పొరపాటొక టయ్యె క్షమింపరాదొకో. 189

ఉ. నీకొలమందె పుట్టితిమి నీ కపకారముఁ జేయ మేక్రియన్
మాకును నీకుఁ బొత్తె యభిమానము మానము నుండకుండునా?
మూకముగా మముం గిలప నెంచి నోర్వఁగలారమే వృథా
నీ కిటు లేల మాయెడల నెవ్వగ నింతటి నిష్ఠురంముల్. 190

ఉ. ఎన్నివిధాలఁ జూచితివి యేమయిపోయెను నీప్రయత్నముల్
కన్నులు విప్పి సర్వమును గాంచియు వంచన వీడ వెందుకో
తిన్నని రాచబాట గుఱితింపవు కంపలురొంపపెంపు లౌ
సన్నపెడారిమార్గములచాయలు గాంచెద వేమికర్మమో. 191

స. అనుఁగుం జెల్లెలు దేవకీసతిని గారాగారమం దుంచి పు
ట్టిన లేఁగందులఁ బుట్టఁ బొట్టుకొను జెట్టీవై వృథాయాసముం
గనుపాపం బది దక్కెఁ గాక విధిగాఁ గానున్న కార్యార్థము
ల్మనెనా? నీమదురాశ లాప్తి గనెనా సర్వంబుఁ జింతింపుమా! 192

ఉ. కన్నులఁ గట్టినట్లు కృతకక్రియ లన్నియు నొక్కటొక్కటే
నిన్ను గ్రసింపఁ బాలుపడి నిశ్చలతాండవమాడుచుండ నీ
తెన్ను దొలంగ నెంచవు మదించి కదెంపఁ దలంతు మున్ను నీ
యన్నలు మున్ను వచ్చి మము నంటిరి యింటికిఁ బాఱె రందఱున్.

శా. మామా యింతట నైన బుద్ధి గొనుమా మానంబు గోల్పోకుమా
ప్రేమప్రాప్తుఁడ నేను నన్నవఁడు సంప్రీతి న్విలోకింపుమో
యామాన్యు న్విడనాడఁబోను విధిగా నర్చించు గోపాలునన్
భామ ల్పొందెడుమార్గ మయ్యదియె సంభావింపుమా నెమ్మదిన్.

ఉ. శత్రులు మిత్రు లన్నగుణతత్త్వము లెన్నను శిష్టపూజ్యతే
మిత్రులు లోకకంటకులె నేమరశాత్రవు లట్టిదుష్టులుం
బాత్రత గాంచి వచ్చి ఋజుభావము వంద ననుగ్రహింతు నీ
శత్రుత వాసి మైత్రియె యొసంగఁగఁ జేయుము నేఁడుమామ యెడన్ 195

మ. ఇది నాధర్మము దుష్టచిత్తముల నే యేరీతులం దిద్ది ధ
ర్మడమార్గంబులఁ బాపి నాదెసకుఁ గ్రమ్మం జేయుటల్ కానిచో
నదయత్వంబు వహింపనే వలయు నోమామా దేశకాలోచితా
స్పదసత్కార్యమె నావినోదపథ మిప్పం బొప్ప సుమ్మాటికిన్.

ఉ. మామ వటంచు రాజకులమండన సోదరు వటంచు నందు నీ
సీమకు నేత వంచు గుణసింధుఁడ వంచుఁ దెలంగి నిన్నుఁ జే
తోముద మొప్పఁ జూపెడుకుసూనాలముం గొని వచ్చినార మే
మీమెయి నీదుసన్నిధి కిదేమివిరోధముఁ గొందు మాయెడన్. 197

క. మేనల్లుఁడు నీ వని ధర
లో నెవ్వరు ప్రేముడింత్రు లోకవిరుద్ధం
బూనఁగ నేమిటికి కోమా
మా నీ కెవ్వారు మెచ్చుమార్గమె 198

వ. అనినఁ గంసుం డిట్లనియె. 199

శా. వింటిన్ నీ చరితంబు సర్వమును నీ వేషంబు నీనాఁటికిం
గంటిన్ గొల్లఁడ యింక నేమిటికి నీకాపట్య మెవ్వారికిం
గంటం గారము చల్లు నేర్పరివె యైనన్ సన్నుతించింప నే
దంటల్ నేరరు దేని కీనుడులు పండా మిత్తి వాటిల్లఁగన్. 200

మ. నినుఁ గన్గొంట్లకె వేచియుంటి నిజమిా నే నింతకాలంబు ధా
త్రిని గాలించితి నెంకుఁ జిక్కవు నినుం ద్రేరించి కర్మంబు ని
ల్పను నా చెంగట నాకు శౌర్యమును ని పేర్గాంబు లోకంబు లె
ల్లను వీక్షించు నిఁకేల కేలఁ గరవాలం బిప్డు కీలింపుమా! 201

ఉ. టక్కరి యున్ననా నాళ్లెచట డాఁగితి వేసమ నాళిశీర్షముల్
వ్రక్కలు సేయునాఁడు విపులావలయం బది యష్టదిక్కులుం
గ్రక్కదలంగ స్యందన మఖండగతిం బఱపించునాఁడు నీ
కెక్కడ లేనిధైర్య మిపు డెట్లొనఁ గూడె నెఱుంగఁ జెప్పుమా!

క. ఈనయగారవుఁబలుకుల
తో నెన రూనంగ ని న్నెదుర్కొన కుఁటికే
పౌనిత్తు ననుచుఁ దలఁచితి
వే నీచుఁడ పట్టి చంప కిఁక నిపు డనుజున్. 203

వ. కృష్ణుం డిట్లనియె. 204

గీ. కన్నవారినెమ్మనములఁ గాల్చివేసి
చెల్లెలి యొడంద నారనిచిచ్చుఁ బెట్టి
కులము వారి కన్నులలోని నలుసవగుచుఁ
బ్రాముకొను టేమిటో కంసమామ యిప్పు. 205

ఉ. నాలుగువైపులం గనుము నా యనుది కొక్కకడ్డైనఁ గల్గి నిన్
జాలిఁ దలంచు నేను ఘటనస్ఫుమ గాంచె నికెతి క్షతులై

తాళక కాంత్రు నిన్ను భుజదండము సాచి ఫణంబు నొత్తగాఁ
గాలునిఁ బోలె నిల్చునను గాంతురు దైవముభంగి నెల్లరున్. 206

ఉ. ఇంతటిచేటు మూడుటకు హేతువు నీ వొకరుండుఁ జూపు దు
శ్చింతలపాపపంకిలవిశేషము తా దొకొ క్రూరబుద్ధి వై
పంతముఁ బూని నీ సలుపు పాతకమేదురరీతు లేకదా!
గొంతుకుఁ ద్రాడుఁ జుట్టి నినుగోతను ద్రోయఁగ సిద్ధమయ్యెడిన్. 207

ఉ. మానవజన్మ మెత్తి నరమాంసము గోరెడు క్రూరరాక్షస
స్థానము నాక్రమించితివి చానఁగ నుంటివి నేటికేని వి
జ్ఞానము నంది దుర్మతముఁ జంపి క్షమార్థివిగా దలంచుచోఁ
బ్రాణము నిల్చు దుఃఖశేషము వాయు సుఖంతు వొకింత యైననున్.

ఉ. హుమ్మని హుంకరించెదు మదోద్ధతి మానుము నిన్నుఁ గూర్చి నా
దిమ్మహితార్థము దెలుప నెంచితి నీ వనివార్యదుష్టభూ
తమ్మయినన్ నినుం దలఁచి తల్లడిగుంబెడునట్టి యవ్వ మా
యమ్మ తపింతు రంచుఁ గని యాడెప నింతగఁ గంసభూవరా! 209

ఎ. అను వారి ప్రియవచనంబుల ననాదరించి కంసుండు.

గీ. అగ్గిలోఁ గ్రుమ్మరించిన గుగ్గిలమటు
భగ్గుభగ్గున మండుచు దిగ్గున వర
పీఠముం డిగ్గి ఖడ్గముఁ జేతికి పట్టి
పగ్గెలం బల్కెఁ గోల్పు భూపాలవరుఁడు. 211

సీ. బ్రేపల్లెవాడలో నేపాటుపడినట్లు
చెల్లప్పురా యిందు కెల్లరీడ
గొల్లభామలముందు బొల్లులాడెడు నల్లు
కొమురా యిచటఁ బ్రగల్భ్వమాడి
మన్నించువారికి మహిమఁ జూపెదుబుద్ధి
పోలదురా నేడు బాలిశుండ
వొంగవై యింటింట దూరి ప్రుచ్చిలుకీతి
నొల్లమురా మేముగొల్లవాఁడ

తే. రంగురంగులుఁ జూపించి పొంగిపోవు
కొంటె కోణంగి చేష్టలు కూడ వింతుఁ
డకరిగాయికకుఁ గ్రీడమడమలకు
స్వస్తియే నీకు నిలుము మర్జాతివాఁడ. 242

సీ. రాకాసిమూకలఁ జీకాకుపఱచిన
ఫేకము ల్నాముందుఁ జెల్లిరావు
యెద్దనో గుఱ్ఱపులద్దినో యణఁగార్చు
పెద్దరికపునుడు ప్రియము గావు
ఉరగముపై నీటిపురుగుపై ఖరముపైఁ
జూపినతరితీపు లేపు గావు
ఎండుగడ్డిని బండి బండపామును గొంగఁ
బట్టి మట్టాడుటల్ భయము నీవు
తే. ఆడుదానిని బాలుర నడలఁ జేయు
చాకచక్యంబు లిచ్చటఁ జాగిరావు
జోలు మెడఁ గట్టుకొనుబుద్ధి కోఁకి నిలుము
గద్దరితనంబుఁ జూతువుగాక కృష్ణ. 213

ఉ. నీవు కిరాతభూతమవు నీ వొనరించని పాపకర్మము
ల్లేవు మదించి గోపులను లేఁగల బాలుర నాడువారిలం
జావఁగఁ జేసినావు వ్యభిచారవిశారదుఁడీవు చౌర్యసం
భావన మగ్గువా లగుస్వభావమునొందితి వేమి చెప్పనా. 214

శా. ఏపీ నాయెడ నిట్టినింద్యకృతు లేవే నున్న వర్ణింపుమా
చేవ ల్వచ్చినవకాని మ్రుచ్చులు సదా చింతించి వాపోదురే?
నీవే దేవుఁడ వంచు శిష్టభరణాసీతాఖ్యుఁ డౌ వంచు నీ
దేవత్వం బది త్రెళ్లిపోను బను లింతే యౌన గోపాలకా 215

ఉ. నీవు నిరంకుశాత్ముఁడవు నీతియు జాతియు నున్న స్థావర
ప్రాణగణమ్ము లన్న నవి ప్రాకృతముల్ నరతత్త్వధర్మము

ఉ. నీవిమతప్రసక్తియును నీకలరూపు పదార్థవిజ్ఞతా
భావము లన్నియుం దెలిసెఁ బల్కెద లోకవిడంబనార్థ మీ
త్రోవఁ జరింపఁగావలసె దుష్టుఁడు కంసుఁడు కృష్ణుఁ డెంతస
ద్భావముతోడఁ జెప్పినను దా వినఁబోఁడని లోకు లాడరే. 223

శా. సర్వజ్ఞుం డని నమ్మి పండితుల కా శంక ల్నివారింపనై
సర్వార్థంబులు విప్పి చెప్పెదను విస్పష్టంబుగా నీవు దు
ర్గర్వోద్రేకివి క్రూరదైత్యుఁడవు లోకద్రోహి వుగ్రక్రియా
దుర్వారుండవు చత్తు వీఁగడియలో దుర్మార్గచూడామణీ! 224

ఉ. రోగి కొసంగు నౌషధము రోగము దీర్పక యనంతకంత కా
రోగముఁ బెంచుచున్నపుడు రోగికి నెట్టియవస్థయో యదే
బాగును గోరి చెప్పఁబడుపల్కులు ముల్కులరీతిఁ దోఁచు దు
ర్యోగముఁ బెంచు తామసమహోద్ధతరోగికిఁ గూడ భూవరా! 225

ఉ. చచ్చిరి మల్లు రెల్ల నుతసత్త్వులు చచ్చిరి నీవు నాపయిం
బుచ్చినరాక్షసాధములు పోరనఁ జచ్చిరి ప్రాణభీతిచేఁ
జచ్చితి వీవు పర్వు లిడి చావక నిల్చిన దింక నొక్కటే
నుచ్చర మద్దియు న్మగియుమార్గము చేరువ యయ్యె దుష్టుఁడా 226

ఉ. నీవు ఫలోక్తులం దయిన నిక్కవమే వచియింతు స్థావర
ప్రావరణమ్ములున్ విషయభాసవిభావన లాది యెవ్వియున్
లేవిది సత్యసమ్మతము లిప్ప దలంగి తలంచునట్టియా
భావమె జ్ఞానభావము విపర్యయ మంథవిధంబు కంసుడా! 22

ఉ. పాముకుఁ బాలుఁ బోయుటలు పాపరచెట్టుకుఁ దేనెఁ జిల్కుటల్
వేముకుఁ బానకంబు లిడి పెంచుట యుల్లికిఁ గమ్మగంధముం
బ్రాముట కుక్కతోఁక నడి వంకను దీర్చుట యెట్టి వట్టివే
తామసచిత్తవృత్తులకు ధర్మపథమ్ములు సెల్పఁబోవుటల్ 228

మ. ఇఁక నాయత్నము లేదు చెప్పఁగలయంతేఁ జెప్పి యున్నాఁడ నెం
తకు మౌర్ఖ్యంబున కంతు కన్పడదు కర్తవ్యార్థము ల్దీర్పఁబో
వక నాకున్నరి గాదు కాచుకొనుమో పాపిష్ఠ కంసాధమా
సకలంబుం బ్రదుటిలోనఁ దీరెదుఁ బ్రజాసంఘంబు లీక్షింపఁగన్. 229

గీ. నీకు జనని మాతామహి నాకుఁ బూత
చరిత పెద్దముత్తైదువు పరమసాధ్వి
యింక సుతునిగ నన్ను మన్నించుఁగాక
నిన్ను విడువను దుర్మతీ నిలువు నిలువు. 230

గీ. గంధసింధురకుంభముక్తాఫలంబు
గోరి కదిసెడుసింగపుంగొదమువోలెఁ
గృష్ణమూర్తి యిటు ల్వాల్కి నృపునిపైకి
దూఁకుచోఁ గాంచి కంసుఁడు తూలిపడుచు. 231

గీ. భయమొ తామసమో దుఃఖభరమొ యేమొ
పఱుఁగు పఱుఁగునఁ దూలుచుం బడుచు లేచి
భద్రసింహాసనము నెగఁబ్రాకి యందుఁ
గూరుచుండెను దలవాంచికొని వడఁకుచు. 232

గీ. కరము లొత్తి యడ్డముగ ముఖంబు దాఁచి
తాళు తాళు కృష్ణా యింక దాళు మాతు
లాంతకా యని గగ్గోలు వింత నుడుల
నాడు కంసునిఁ గదిసె శ్రీనాథుఁ డపుడు. 233

చ. నరపతికొప్పుఁ జేతఁ గొని నందకుమారుఁడు పీఠినుండియుం
జరజర క్రింది కీడ్చె విరసంబుగఁ గంసనృపాలు పత్నులా
తరుణులు దుఃఖమంది కనుదమ్ముల నీరము గ్రుమ్మరింపఁ గిం
కరులు భయంబు నంద జనకాండము హోరునబోరు వెట్టఁగన్ 234

క. అంతకు మున్నె భీత
స్వాంతుఁడు నై మడిసియున్న జనపాలుని శ్రీ
కాంతుఁడు లాగెను జనములు
వింతలు గని యుస్సు రనుచు వేసట నందన్. 234

చ. పగ్గెలు పల్కి పల్కి నరపాలుఁడు వేగఁ గపాలమోక్షమై
నిగ్గుపండు వెన్నెలలనీటునఁ గాంతులు రచ్చి సాఁగుచుం
భగ్గున వెల్గి జ్యోతివలెఁ దానవమర్దనులోన నైక్యమై
బగ్గలఁ జేసె నెల్లరను బెద్దవిశేషముఁ జూచినట్టులన్. 235

మ. ఘనుఁ డక్రూరుఁడు వేచి గద్గదిక మూ కంఠంబుతోఁ గన్నులం
జినుకు ల్రాలఁగ మేనుచిత్తడిదడ ల్పేరూర శోకంబుతో
జనులారా! మనరాజు లేఁ డతఁడు మశ్చారిత్రుఁడై తోఁచినం
ఘనుఁడౌ నాతని దివ్యతేజ మిది యైక్యం బయ్యె బ్రహ్మంబులోన్.

మ. అది దుష్సాధము సాధుకోటికె సుఁడీ యావైభవం బయ్యెడిన్
మదవిన్యాసుఁడు నయ్యెఁ గంసుఁడు సదా మానాను రూపంబు నె
మ్మదిలో నిల్పి దురాగ్రహంబుననో యున్మాదంబుచేనో భయం
బు దిగంద్రావని తన్మయత్వముననో మోక్షంబిటుల్ గాంచెడిన్.

సీ. శ్రీకృష్ణదేవుఁడే శిశువుఁ డని తాను
విన్న దాదిగఁ గంసవీరసింహ
ముద్విగ్నహృదయమై యుత్పాత లూఁగుచు
నహరహంబును జిత్తనుహాగమందుఁ
చక్రాయుధముఁ బట్టిచను దెంచుహరిమూర్తిఁ
బ్రత్యక్షముగఁ గానఁబడుచునుండ
భయమంది భోజనభాజనపానవి
హారనిద్రాసమయములయందుఁ

తే. గలవరించుచుఁ గాలంబుఁ గడపెఁ గాన
మరణ మంది సామాన్యులు పొరయలేని
విష్ణుసారూప్యవిభవము విస్తృత మగు
కృష్ణులో నైక్యమై పోయెఁ గీర్తిధరుఁడు. 238

క. అని పల్కెడు నక్రూరుని
ఘనవాక్యము లాలకించి కల జన మెల్లన్
మనములఁ దోఁచినవిధమున
ననుకొనుచుం గడపుచుండె రట్టై యదనునన్. 239

గీ. కంసనరపాలుతమ్ములు కంసుఁ డాది
కలుగునెనిమిదిమందియుఁ గలఁత గాంచి
క్రోధతామ్రాక్షులై యుక్కురోస మొదవ
నొక్కపరిఁ గృష్ణుఁ బైకొన నుఱుకుచుండ. 240

గీ. కాంచి బలభద్రుఁ డుగ్రుఁడై కడురయమున
నట్టె వారించి కేసరి హరిణగణము
నట్లు న్యగ్రోధ కంకాది కాసురాళిఁ
పరిఘమున మోది చంపె భీకరతఁ దొడరి. 241

గీ. కృష్ణుఁ డాకంసుని వధించి కీర్తిఁ గాంచె
బలుఁడు తత్సోదరులఁ జంపి కులుకుచుండె
మొసలికన్నీళ్ళు విడుచు నీముసలితాత
యనుచుఁ దఱలిరి సాక్షికజనులు కినిసి. 242

గీ. అట్లు రిపుశూన్య మైన సభాంగణమున
వెలసియున్నట్టి మిత్రులు విమలమూర్తి
కృష్ణభగవాను నుజ్జ్వలకీర్తి దిశలు
ముట్ట జేజేరవంబులు మొనసి రపుడు. 243

చ. హరిచరణారవిందముల నంచితభక్తిఁ దలంచి సర్వదా
మురిపెముఁ జెందుచుండుసురముఖ్యులు దివ్యమునుల్ ప్రమోదవి
స్ఫురణ వినోదితాత్ములయి పొంపిరివోవ్రుసనంతభక్తిచేఁ
గుఱిసిరి పూలవర్షములుఁ గోయిలగానముఁ జేసి రొప్పుగన్. 243

శా. ఆకంసాదులభార్య లెల్లఁ దను దుఃఖాక్రాంతచేతస్కలై
శ్రీకృష్ణార్పితు లైన నాయకుల నాశ్లేషించి బాష్పాంబుపు
ల్వ్యాకీర్ణం బయి పాఱ ఘోరముగ భూమ్యాకాశము ల్మ్రోట్టుచున
శ్లోకగ్రీనముగా నసం బెడల స్థాయిన్ పీడి వాపోవుచున్. 244

ఉ. హా రమణీమనోహరా హా కులవర్ధన హా త్రిలోకవి
స్ఫారితభూరివిక్రమ విచారవిదూరుఁడ వౌచు నెంతగా
శ్రీరమణుండు కృష్ణుఁ డని చెప్పినమాటలు గ్రహింపలేక యా
హా రణమందుఁ గూలితివి యయ్యెరా యిప్పుడు నిస్సహాయ్యు లేడియున్.

ఉ. మాగతు లేమి యింక? మము మన్నన మెన్నక ఏయువారు లే
రీ? గణనీయ మా బ్రతుకు లింతటఁ దీఱెఁ గదా? ప్రపంచమం
దేగతి మోము లెత్తుకొని యింక ననాథల మై చరింతుమ్? మ
య్యో! గుణగణ్యుఁ డీవయిన నొప్పమి తప్పెడునే మనోహరా

ఉ. చచ్చితి నీవు మే మఱునఁ జచ్చినవాఁడను యిప్డు పృథ్వియుం
జచ్చినదే నృపాలకులపుత్త్రము గోల్పడి చావకున్న దా
మచ్చయె సాధుసజ్జనులమానసము ల్వాలిసేయునట్టిదే
యచ్చటి కేఁగువార మిఁక నెయ్యది యాశ్రయమో మనోహరా!

ఉ. లోకము లేర్చువాఁడు సుఖలోలితుఁ డెన్నఁడు గాఁడు శిష్టులం
బ్రాకటమూర్తు లౌ నిరపరాధుల వేధలఁ బెట్టినట్టి నీ
ప్రాకృతబుద్ధియే తెఱిని పామయి నిన్ను హరించె నయ్యయో
శ్రీకరమూర్తిఁ గృష్ణు నిరసించితి యిట్లు నశించి తుర్విపై. 248

చ. అతఁడు సమస్తజీవులకు నాదట యూభగవంతుఁ డాశ్రయ
స్థితుఁడు, మహోదయామయుఁడు సృష్టికిఁ గారణమైనవాఁడు దు
ర్మతుల వధించువాఁ డతని మానవుగాఁ దలపోసి రోసి దు
స్థితిఁ గయికొంటి విట్టిదియె శ్రీహరి నమ్మనివారి ప్రాప్తమా. 249

ఉ. అని తనివోక పల్కుచు నుహార్ధము లాడుచు బాష్పబిందువుల్
చినుకులు వాఱ దేహములఁ జెమ్మట చిత్తడి గ్రమ్మ భోరుభో
రున వగఁ జెంది కుందుచును ఱొమ్ములు బాదుచు దీనలౌ నృపా
లునిజవరాండ్రఁ గాంచి హరి లోచనయుగ్మము చెమ్మగిల్లఁగన్. 250

శా. అమ్మా! మీరు కలంతఁ జెందకుఁడు కానౌ కార్యమయ్యెంగదా!
వమ్మైయత్నము లిట్లు లేర్పడియె దివ్యజ్ఞాన మొప్పారు మీ
రిమ్మాడ్కిన్ వ్యగఁ జెందరాదు హరి సర్వేశుండె మీయండ యా
నమ్మంగల్గినవారిపా ప్మతఁడు చింతల్మానుఁడీ యింతలన్. 251

ఉ. కామితచిత్తవృత్తులకుఁ గాఁ దగు నేదో యదయ్యెఁ గాని మీ
స్వామి మహానుభావుఁ డనవచ్చు ముముక్షుల కర్హమైన స్వ
ర్ధామ మలంకరించె దురితంబులు దీరె శమింపుఁ డింక నో
భామినులార యంచు భగవంతుఁడు పిమ్మట కార్యకర్తయై. 252

క. కంసునకు నానియనుజులు కంకుఁ డాది
యైన యెనమండ్రకున్ మల్లు రైదుగురకుఁ
బారలౌకికక్రియ లర్హభంగి నొనరఁ
జేయ నేమించెఁ దాఁ బరిశీలనుఁ డయి. 253

—*రామకృష్ణులు దేవకీవసుదేవులను సందర్శించుట*—

గీ. అంత బలరామకృష్ణు లత్యాదరమున
దేవకీవసుదేవులతావు జేరి
సంకెల ల్విప్పి వైచి సాష్టాంగదండ
వత్ప్రణామ మొనర్చిరి భక్తియుక్తి. 254

ఉ. మ్రొక్కెడు కన్నపుత్రకులు ముందు గనంబడుచున్న విజ్ఞులై
యొక్కెడు భక్తిచేత జగదీశ్వరు లెక్కడ మర్త్యులైనమే
మెక్కడ నంచు కౌఁగిటఁ గదింపక దోయిళు లొగ్గి దీనమా
దృక్కునఁ గాంచుచుం గమనుతించెడి వారినిఁ గాంచి కృష్ణుఁ డిట్లనెన్.

మ. నను సర్వజ్ఞునిగా నెఱింగి ఘనవిజ్ఞానంబుచేఁ బుత్రభా
వనయే కొల్పడినారు లౌల్యవిషయవ్యాసంగము ల్లేవు కా
వున దుర్లభ్యతనూభవప్రణయసంబోధంబు గావించుటే
ఘనమౌ నిప్పు డటంచు నెంచి హరి సంకల్పానుకూల్యంబుగన్.

గీ. వీరు పరిపక్వహృదయులై కోరుకొనెడు
స్వస్వరూపవిజ్ఞానము సంతరించు
టెంతొ పని కాదు సుతులుగా నెంచుకొనెడు
పదవి దుర్లభ మని జగత్ప్రభువు తలఁచి. 257

ఆ.వె. విశ్వమయుఁడు శౌరి విష్ణుమాయను గప్పి
లౌకికేతరులను లోకవిహిత
లోలుపుల నొనర్ప లోలాక్షి దేవకి
బాళి నంది చూచె బాలకులను. 258

ఉ. స్తన్యము లూరఁ గైరవముఁ జంద్రునిరేఖఁ జకోరచంద్రికా
మాన్యత మీఱ నెమ్మనముమల్లడి దీఁ మనోజ్ఞరూపస
మ్మాన్యులఁ గన్నపాపల నమానుషచర్యులఁ బిన్నగోపులన్
ధన్యత మీఱఁ గాంచెఁ గనువమ్ములు కెమ్మగిల న్విలోలలై. 259

శా. అన్నా! కృష్ణ త్వదీయమాతను గదా? యమ్మా యటం చొప్పుగా
నన్నుం బిల్వుము చేర నమ్మ కొడుకా నాతండ్రి చిన్నారిరా
మన్నా! చేర వచేలరా చెడుఁగనా యానాఁటికీనాఁడు నా
కన్నుల్ చల్లగఁ జూడఁగల్గితిని రాకాచంద్రబింబమ్ములన్. 360

క. అని కడుఁ నాప్యాయనమునఁ
దనయులఁ గౌఁగిట గదించి తలఁపులకలఁతల్
వెనుకటి వన్నియు మొనగొనఁ
గనుఁగొలఁకుల నిరు గ్రమ్మఁగా దేవకికిన్. 261

క. కని బాలురు చిఱుచేతుల
జనయిత్రినిఁ బట్టి బాష్పజలము దుడుచుచున్
మనసారఁ జోడి వసించుచు
వనఁటుప బోకార్చి మాతృవత్సలు లనుచున్. 262

శా. అమ్మా దేవకిమాత యూరడిలు మయ్యా తండ్రి యిన్నాళ్లకుం
మిమ్ముం జూచెదుసమ్ముదమ్ము పొడమెన్ మీపాదము ల్గొల్చుభా
గ్య మ్మొప్పారెను కాఁదికాలమగుటం గష్టాలు ప్రాప్తించె స
త్యమ్మే దిగ్విజయమ్ము గాంచినది మిథ్యాతత్త్వ మన్యాత్వమై. 263

ఉ. కట్లబిగింపు మించి మమకారవికారము దీరు దుర్వ్రణం
బట్టె నశించిపోయె మహితాస్త్రచికిత్సను బొంది దేహ యి
క్కట్టు విడాను లిచ్చి చనెఁ గాఁగలకార్యవిభాగ మయ్యె వా
కట్టును నెట్టు కద్దుపడెఁ గంసనరేంద్రుని పాలనంబునన్. 264

మ. అని యూరార్చినఁ గొంత యూరడిలి పుత్రోత్సాహసమ్మోదవా
హిని మేధావరణంబులో నెచటనో యేమూలనో డాఁగి యుం
డిన దట్లే చెలరేఁగి పూర్ణ మయి యుడ్డీనంబు గాఁ జూడె లో
చనరంధ్రమ్ముల జాలువారెడి ననఁ బాష్పవ్రాతము ల్జారఁగన్. 265

తే. కడుపుఁదీపి నెఱింగినకన్నతల్లి
గాంచి పొఁగొట్టుకొని యేడ్చు కరుణహృదయ
సుతులకై యష్టకష్టాలు చూఱగొన్న
తల్లి పోయినసుతుఁ గని తాళఁగలదె! 266

తే. గర్భమునఁ గాంచెనేకాని కన్నులారఁ
గాంచి యెఱుఁగదు చిన్నారికన్నవారిఁ
జాకృతప్రణయము గాక భక్తితోడఁ
గాంచునట్టిది ప్రేమచేఁ గాంచె సుతుల. 267

సీ. కంపితకరములఁ గన్నపాపల నెత్తి
కంసుచేఁ బెట్టినకఠినురాలు
పురిటికూనలతలల్ పగపగఁ దబుగుచోఁ
జూచిభరించినత్రాఁచుపాము
భరియించి పొక్కిలిపసిబిడ్డ వ్రేపల్లె
కనుపనేమించినయధమురాలు
బుద్ధిపూర్వకముగఁ బూనిగర్భస్రావ
మున కొడిగట్టిన మూర్ఖురాలు
తే. పరమనరకమునం బడి మరిగి మరిగి
పండువాఱినపరమనిర్భాగ్యురాలు
కొడుకులం గాంచి కాంచని గొడ్డురాలు
దేవకీదేవి దీనాతి దీనురాలు. 268

సీ. కల్యాణతిలకము కళ దొఱంగకమున్నె
బాలహంతకుసిచేఁ బడితి మయ్యా
రవిరశ్మి లేనినారకకూపమునఁ గూలి
పడరానిపాట్లన్ని పడితిమయ్యా
కఠినశృంఖలముల గాసిల్లి స్వేచ్ఛగా
నూపిరి విడుటకే నోప మయ్యా
కాలకింకరులట్టికఠినులతర్జన
భర్జనంబుల నార్తిఁ బడితి మయ్యా
తే. వనజపత్రములో నీటికణములట్లు
వణఁకుప్రాణము లరచేతఁ బట్టి యిట్లో
గడపినామయ్యా! పాడుదుష్కాల మిట్లో
గాంచినామయ్యా కన్నులకఱవు దీర. 269

ఉ. అని తను దానె దూఱుకొని యశ్రులు వెల్లువలై తొఱంగ మో
హనసుకుమారబాలకుల హాయిగఁ గౌఁగిటఁ గ్రుచ్చి ముద్దులం
గొని యొడిలోన నుంచుకొని కోరికలీరిక లెత్తఁ జెక్కిళుల్
పుణుకుచు ముద్దుసుద్దుల నపూర్వవినోదము లాలకించుచున్. 270

మ. తనమాతృత్వము సార్థకంబయినచందం బంద మై తోఁప రె
చ్చినవ్యామోహము చెంగలింప సతి యక్షీణానురాగక్రియా
ప్రణుత ప్రాప్తము గోరి శైశవవిధు ల్వాగండ విన్యాసముల్
తనివోకే పచరించుచుండెఁ గడుశ్రద్ధాభక్తు లొప్పారఁగన్. 271

సీ. తలయంటి పన్నీట జలక మాడించెడు
నానందమునఁ దేలియాడినట్లు
కస్తూరికాతిలకము ఫాలమున దిద్ది
పాగ వేసి నిద్దురపుచ్చునట్లు
పూలడోలికలోన లాలించి లాలించి
జోల పాడుచుఁ గేళిఁ దేలునట్లు
కమ్మని ముద్దిడి కౌఁగిట నదుముచుఁ
జేతుల నాడించి చెలఁగునట్లు

తే. వక్షమునఁ జేర్చుకొని చనుబాల నిచ్చి
మురిసి తనివోని ప్రేమను బొరయునట్లు
భావనాప్రపంచములోనఁ బడి లతాంగి
రామకృష్ణుల లాలించు రమణ మీఱ. 272

సీ. బారకౌఁగిలి సాచి రార నాన్నా! యని
చేరఁ బిల్చుచు కూర్మిఁ జెందుచుండె
నవ్యక్తమధురవాక్యము లాలకించి యూఁ
కొనుచున్న మోదము గొని చెలంగె
బుడిబుడినడలతోఁ బడి లేచు చిన్నారి
కొడుకుల నాడించుకోర్కి గాంచె
నాట లాడుచుఁ గీచులాడుసోదరులను
వారించి యూరించుతీరు నందె

తే. వాడిని బవళించి గోముల వెడఁగునుడులు
గుఱిసి మురిపించుముచ్చట నరయుచుండెఁ
బ్రణయసంపూర్ణహృదయ యై బాలకేళిఁ
దేలుచుండెను దేవకదేవి యపుడు. 273

క. కని నివ్వెరపాటున న
వ్వనజాయతనేత్ర గాంచు వాత్సల్యమునం
దను వగువిధమునఁ బొదలుచు
మనసును రంజింపఁజేసె మాధవుఁ డెలమిన్. 274

క. కనులను నీరము నింపుచు
జననిం గని పామరతను సరసిజనయనుల్
ప్రణుతు లొనర్చి వినోదం
బెనయఁగ మృదువాక్యఫణితి నిట్లనిరి వెసన్. 275

మ. ఇది దుష్ప్రాప్తము కన్నవారి కెడ మై యెచ్చోటనో మేమునున్
హృదయోద్వేగముఁ జెంది సింహగుహలో నేనాఁటి కేదో మహా
పద పైపైఁ బడి వచ్చి మీరుచు సదా పర్యాకులాంగస్యముల్
పొదువం గీడ్పశి నొచ్చుచుండు టొదవెంబో పూర్వకర్మంబునన్.

శా. మా కా భాగ్యము లేదు తల్లి! మిము సన్మానించి పూజించి లీ
లాకాళిందితరంగగోలికలలో లాలించి తేలించుటల్
మీకున్ లేవు కుమారపద్యులకళో స్నేహానురాగప్రక్రియా
శ్రీకంబు ల్గని సంతసించువినుతశ్రేయంబు లో యమ్మలో! 277

గీ. పదియునాల్గుజగంబుల నుదరమందు
వెలసి యున్నట్టి శ్రీరమావిభునిఁ గన్న
కొడుకుగాఁ గన్నతల్లికిఁ గూడఁ బూర్వ
కృతము తప్ప దఁటన్నఁ బ్రాకృతుల కగునె? 278

గీ. జగతి ధర్మార్థకామమోక్షముల కెల్లఁ
గారణం బైనభౌతికకాయ మెవరి
వలన సృష్టింపఁ బడి పెంపఁబడెనొ యట్టి
పితరులఋణంబు దీర్తురే వేదవిధుల. 279

క. జననీజనకులఁ బోషిం
ప నొల్లకే వేఋవడినవాఁ డా యధముం
డనయము జీవన్మృతుఁ డై
మని నరకమునందుఁ దనదుమాంసమె మెసఁగున్ 280

చ. తనతలిదండ్రులం గురుల దాససుతాదులఁ దోడబుట్టులన్
మునులను భిక్షుఁ గోరెడుముముక్షుల రక్షణఁ జేయఁ డెవ్వఁడా
మనుజశవం బ దుండియును మండియు నొక్కటె యట్టివారి న
గ్గినిఁ బడఁద్రోసి యేర్చెదరు కింకరు లంతమునందు మాతరో! 281

ఉ. కంసునిచేత మీరు పడుకష్టము లన్నియు నాలకించి యా
కంసునిఁ దౌట నెంచియు విషాదము దీర్ప సమర్థు లయ్యు నా
హంస వహించియున్ సలుపఁ జాలియుఁ జేయము కాలమృత్యువే
ధ్వంసితుఁ జేయు వాని నని తల్లిరో! మన్ననఁ జేయుటొప్పెడున్.

చ. అని బలరామకృష్ణులు మహామతు లౌ వసుదేవ దేవకీ
ఘనులను నూరడించి తమకంబు విడంబను డంబు దూర్పఁగాఁ
బ్రణవ ఘనస్వరూపుఁ డగుప్రాజ్ఞుని గన్నకుమారు నట్లు నె
మ్మనముల నెంచి యెక్కుడుగ మన్ననఁ జేసి చెలంగె నెంతయున్.

గీ. దేవకీవసుదేవులు దేవదేవుఁ
బాపఁగా నెంచి వ్యామోహపాశములను
గట్టువడియు బ్రహ్మానంద కలితు లగుచు
బలుకలేరైరి తమదేహములను మఱచి. 284

వ. ఇట్లు తలిదండ్రుల నూరడించి సెలవందినపిమ్మట.

— ఉగ్రసేన బంధవిముక్తి —

క. బలరామకృష్ణు లిరువురు
సలలితముగ నేగి తాతసన్నిధి నిలువం
గల గనినట్లు దలంచుచు 295
నులికిపడి విలోకనముల నొప్పుగఁ జూచెన్. 286

గీ. వచ్చి నాఁడవా నాతండ్రి వాంఛదీర
నచ్చిచావనిమీఁతాత చలముఁ దీర్పఁ
బసిఁడి సంకెళ్ళలో నిటుపడి కృశించి
క్రుమ్ముచున్నాము నాయనా! మనసునొగిలి. 287

చ. అటు మిము గన్నవార లిటు నందఱు మే మొకరూప కాని ని
ప్రకటమున నేఁటినుం జెఱలఁ జొచ్చుట వారలుఁ దాళలేక యు
త్కటహృదయావదారణము గాంతుము కంసు ననంతకల్ప సం
కటములఁ జిక్కి క్రుక్కి యవకాశవికాసము లెవ్వి కల్గునిన్. 288

క. అని వనటం గనుతాతను
గని కృష్ణుఁడు యోగ్యమైన కమ్మని నుడులన్
వినిచి నిరంకుశపాలన
మున కంతంబయ్యె నింక మోద మొదవెడున్. 289

సీ. కంసమామతో స్పష్టముగా వచించి
విషయములు విస్తరించితి వినఁ డతండు;
కాఁదగిన కార్యము తనంతఁ గడచిపోయెఁ
జింత మానుఁడు మీఱి మనశ్శాంతి గనుఁడు. 290

—* శ్రీకృష్ణుఁడుగ్రసేనునికిఁ బట్టంబుగట్టుట *—

ఉ. ఎచ్చట నున్నఁ డెవ్విధిని నేఫలమొన్ని దినంబు లొందనో
నచ్చట వానిఁ జేర్చు విధియయ్యయి రూపుల నందఁజేయుచున్
ముచ్చటఁ దీర్చు గర్మఫలము ల్పరిపూర్తి గొనంగ జీవి తా
వచ్చిన త్రోవఁ జేరు ననివార్యవిధాన మిదౌను భూవరా! 291

మ. అనఘా! కంసనరేంద్ర పాలనమునం దానందముం గోలుపో
యినధాత్రీరమ సవ్వరించుఁ బతిగా నీ నందుఁ గల్గొండ నా
పని నిర్విఘ్నముగా నొనర్చు ముదలం బాటింప మే ముంటి మె
య్యన సామ్రాజ్యపదంబు నేలుకొనుమయ్యా ధర్మపాలుండవై. 292

చ. ప్రజలము మేము మమ్ముఁ బరిపాలనఁ జేసెడు ధర్మరాజ వీ
వు జనుల సౌఖ్యముం దలఁచి పొందుము. చెంతము నీకునాజ్ఞ తా
ల్మి జవమునం బొనర్పఁ బదిలంబుగ నుండెద మేము భూపతీ!
సుజనములు మెచ్చఁ గైకొనుము శోభనరాజ్య రమాంకంబిఁకన్.

గీ. మును యయాతి యిచ్చిన శాపముఁ దదన్వ
యావివు లెవార లేని సింహాసనమ్ము
నెక్క నర్హులుగా రిది యా వెఱుఁగుదు
కాఁ దాత యస్మల మేము కాము గాదె? 294

చ. అనిశము నీనుసేవకులమై చరియించుచునుండు మేము ని
న్ననయము గొల్చుచుండ్రు మాంధాతృ మిత్రజనంబులెల్ల భూ
జనులు ముదంబుతో గొలిచి సన్నుతిసేయగ దేవరాజులున్
జనపతులెల్లఁ గప్పములు చయ్యనినిచ్చి భజింత్రు నిన్నికన్. 295

వ. అనిపలికి యుగ్రసేను సింహాసనాధిష్ఠితుం జేయఁబూని

ఉ. అంతట వాయుదేవుఁ గని యచ్యుతుఁ డిట్లను నీవు దేవతా
కాంతునితోడ మానుడులుగా వచియించి సుధర్మముం ధరా
కాంతుఁడు నుగ్రసేనునకు గానుకగాఁ గొనిరమ్ము పొమ్మనన్
సంతస మొప్ప నేఁగె రభసంబున వాయువు వజ్రిచెంతకున్. 296

గీ. దేవతానాథభాముఁడు దేవదేవు
నట్టియానతి దలఁ దాల్చి యాలసింప
కే సుధర్మసభ నొసంగి వాసుదేవు
నకు నతు లొనరఁ జెప్పి యంపకము జేసె. 297

ఉ. క్రూరుఁడు కంసభూవిభుని కోపము నోర్వక దేశగాములై
పాఱిన వృష్ణి, భోజ, యదువల్లభులం గుకురాంధకాద్యులం
జేరఁగఁ బిల్వనంపి వగ చెల్లెడుకై నడి నూరడించి స
ద్గౌరవముం బొనర్చుచును ద్రవ్యము లప్పుడు జేసి యొప్పుగన్. 298

గీ. నారి వారిగృహంబుల వారువారు
జేర నేమించెఁ గృష్ణుడు చెలఁగి జ్ఞాతు
లెల్లరును బూర్ణకాములై యీశ్వరాజ్ఞ
గొనుచు వసియింత్రు సంతసమున రహించి, 299

ఉ. యాదవు లెల్లరుం బరమహర్షముతోఁ గులవర్ధనుండు దా
యాదుల నెల్లఱఁ బిలువ నంపెను గోరి బహూకరించి మ
ర్యాద లొనర్చె నితఁడు దయామతి మానవరూపధారి యౌ
శ్రీదుఁ డటంచు నెంచి తమిఁ జెంది ముకుందునిఁ గొల్తు రందఱున్

సీ. పదఁపడిఁ గృష్ణమూర్తి బలభద్రునితోఁ జనిసంయమిఁ గౌఁగిటం
బొదివి నమస్కరించి లలి పొంగుచు వాఱఁ జెలంగుచుల్లు స
మ్మదవచనంబుల న్బలికి ముచ్చట లచ్చట లెల్లఁ దీర్చి చే
యఁ దగిన స్త్రైవా ప్రకార్యవిషయంబులం బెట్టి సంతతధీయుడై 301

మ. జనకా యుష్మదనుజ్ఞ గోరెదను దుస్సాధంబు లోకార్యముల్
పొనరింపం బని యుండు సీదు నని సంపూర్ణంబు చావించినం
తనె బృందావనభూమిఁ జేరెద యశోదామాత నారాకకై
యనుతాపంబున నుండునేమొ దయతో నాతల్లి మాపాల్పఁ [illegible] 302

గీ. ఆత్మకన్నను నాత్మజులందుఁ బ్రేమ
మధిక మై కన్నవారు ప్రాణాధికముగఁ
బెనుచుచుందురు తనయులఁ గనుక వారు
దైవసములు సుగుబాంధవులు గావె. 303

గీ. తాము పోషింపఁగలసమర్థతలు లేని
బాంధవులు తెచ్చి యిచ్చినబాలు నెవరు
పెంచి పెద్దఁ జేతురో వారె యెంచఁదగిన
తల్లిదండ్రులు వారికి ధర్మమూర్తి! 304

మ. పరమోదారులు మీరు దంపతులు పాపాభీలుఁ [illegible]
వసుకోపంబుఁ దలంచి కాదనక సంభావించి నాపైఁ గృపా
కరమం దుంచిన నన్నుఁ గన్నసుతుగా గారాబ మేపార వా
త్సరిసీజమ్ముల దాఁచి ప్రోచితిరి వాత్సల్యాంబు [illegible] 305

గీ. కన్నతల్లి దేవకిమాత యున్నవిధులఁ
దనువు పోషించినది యశోదాపవిత్రి
తండ్రి వసుదేవుఁ డప్పుటఁ దగఁబుట్టి
నీవు గురుఁడవు తండ్రివి నిక్కువముగ. 306

గీ. దేవకీనందనుం డని తెలియఁబడుచుఁ
బడసెదను యశోదావత్సుఁడను కీర్తి
నందకులదీప మన యదునాథుఁ డనఁగ
నిలు తెలుంగుల గుర్తింత్రు ధరణి జనులు. 307

గీ. మమ్ముఁ గనకున్న నరసిముసమ్మె పేసి
యూర్వలేనిమాయకున్మకు నోర్పుఁ జెప్పి
యందఱను నడిగితి మని మందలోని
వారి కెల్ల వచింపు డీ మీరు కరుణ. 308

మ. అన విని నవ్వి నందుఁడు మహాపురుషా పదునాలుగులోకముల్
ఘనముగ బొజ్జ నిల్పుకొను కర్తవు భర్తవు హర్త వీవు ని
న్నెనుప నెవారికిన్ దెమొకసెపెంపు నొకర్తువు గాని యే ప్రయో
జనము దలంపఁబోవు గుణసాగరుఁ డీవు హరీ మహాప్రభూ! 309

ఉ. శ్రీరమణీమనోరమణ జీవుల కాశ్రయమైననీదయా
పూరము లేనిభూతములు పుట్టుట చచ్చుట గాని యెన్నఁడుం
బారముఁ జేరనేరవు కృపాపరిపూర్ణుఁడ వీవు సర్వము
న్నీమహిమా యనాదిభూతమవు నీరజనాభ యెఱుంగ నెవ్వరే. 310

వ. అని నందుండు నుతించిన సానందుండై వసుదేవనందనుండు. 311

సీ. ఉచితభూషణవస్త్రాదు లొసఁగి పాలు
పితుకుటకుఁ గంచుపాత్రలుఁ బ్రేమ నొసఁగి
వ్రజనివాసులఁ బూజించి వారితోడ
నందు నంపించె బృందావనంబుఁ జేర. 312

గీ. నందుఁ డానందుఁ డయ్యును నందనునెడఁ
గల్గియున్నవ్యామోహముకతనఁ జిత్త
విహ్వలుం డయి కన్నీరు వెడల మిక్కి
పడుచు విడలేక విడలేక విడిచి చనియె. 313

వ. తదనంతరంబ 314

గీ. కృష్ణుఁ డుద్భవించినవేళ హృదయమందు
దత్త మొనరించియున్నగోతతిని దెచ్చి
యత్నములఁ గూడఁ గైసేసి బ్రాహ్మణోత్త
ముల కొసంగెను వసుదేవభూపుఁ డపుడు. 315

గీ. ఉపనయనమహోత్సవముల నొప్పఁజేసెఁ
జెలఁగి వసుదేవుఁ డాత్మపుత్రులకు ధర్మ
శాస్త్రవిధుల బ్రహ్మోపదేశము నొనర్చె
కులగురుండును గర్గాచార్యుఁ డెలమి గదుర. 316

గీ. అట్టు లుపవీతు లై బాలు రతులవిధుల
బ్రహ్మచర్యవ్రతంబు సాంప్రతము కాఁగ
దగ ననుష్ఠించి మానవధర్మములను
నెఱపెదరు రామకృష్ణు లిర్వురును దెలఁగి. 317

— సాందీపమునికడ రామకృష్ణులు విద్యలభ్యసించుట —

గీ. గురుకులావాస మొనరింపఁ గోరి వార
ణాసియం దవంతీపురవాసి యైన
విమల, సాందీపగురుని యాశ్రమముఁ జేరి
రామకృష్ణులంతేవాసు లై ముదమున. 318

చ. గురుచరణారవిందములఁ గొల్చి యనారతభక్తియుక్తు లై
యరువదినాల్గువిద్యలను, నర్వదినాల్గుదినంబులందునుం
గఱచిరి రామకృష్ణు, లతిగౌరవభావముఁ బేర్మి సద్గురుం
డెఱుఁగ నొకొక్కతేప వచియించిన మాత్రముచే నెఱుంగుచున్.

క. గురుశుశ్రూష నొనర్చెడు
పరమాదర్శమును జూపఁ బరిపరివిధులం
గురు సాందీపుని సేవిం
చిరి భక్తిని రామకృష్ణ చిద్రూపు లిలన్. 320

సీసమాలిక. గానశాస్త్రము వాద్యకలవిద్యనృత్య మా
లేఖ్యంబునుం జిత్రలేఖనంబు
బుష్పాస్తరణ మణిభూమికాకర్మలు
నుదకవాద్యంబులు నుదకఘాత
ఘనవిశేషకచ్ఛేద్యమును దండులప్రస
వ బలికారమ్ము విద్వత్ప్రసక్తి
రదనవస్త్రాద్యంగరాగము మాల్యగ్ర
దనవికల్పమును జిత్రకృతియోగ
మును శేఖరాపీడమును యోజనమును నై
పథ్యయోగము కర్ణపత్రరక్తి
భూషణయోజనమ్ము సుగంధయుక్తియు

హస్తలాఘవవిద్య యైంద్రజాల
మొగి కామమారప్రయుక్తియుఁ జిత్రశా
కాపూపభక్ష్యవికారవిద్య
పానకాసవరాగ భవ్యభోజనముపా
చకకర్మ సూత్రవిచిత్రకేళి
పుస్తకవాచకమును బ్రహేళిక బ్రతి
మాలయు వాచక మహితవిద్య
నాటకాఖ్యాయిక నవయోగమును సమ
స్యాపూరణము తర్కశాస్త్రవిధియుఁ
బట్టికావేత్రసుబాణవికల్పము
తత్క్షణాక్రియ వాస్తుతత్త్వకర్మ
రూప్యరత్నపరీక్ష రూఢమహాధాతువా
దము మణిరాగశోధనసువిద్య
యాకరజ్ఞానవిద్యయు ద్రుమాయుర్వేద
గరిమయు శుకశారికాప్రలాప
గోష్ఠియు మేషకుక్కుటలావకరణవి
షయు గేశమార్జనదీధితియును
చతుర   ష్టికాఖ్యానము మ్లేచ్ఛిత
భ్రమ దేశభాషల పాండితియును
బుష్పశకటికసంపూర్ణ విజ్ఞానము
యంత్రధారణ మాతృకాదివిధులు
మానసీమాతృకామహితవిద్యయు నభి
ధానకోశమును ఛందఃప్రసక్తి
చలితయోగము క్రియాసాధనాకల్పము
వస్తుగోపనవిధివైదుషియును
ద్యూతవిశేషవిఖ్యాతి బాలక్రీడ
యాకర్షణక్రీడలందు నేర్పు
వైనాయకీవిద్య వైజయికీవిద్య
వైతాళికీకళావైభవంబు

తే. అరువదియునాల్గు విద్యలయందుఁ గల్గు
మర్మములనెల్ల నేర్చిరి మహాతవిధుల
గురుఁడు సాందీపమహాను సత్కరుణవలన
రామకృష్ణు లలౌకికప్రజ్ఞు లగుచు.

1. గానశాస్త్రము—సంగీతవిద్య
2. వాద్యము—జంత్రవాద్యములు పలికించుట
3. నృత్తము—భరతనాట్యము
4. ఆలేఖ్యము—వ్రాయుటట్టిచెప్పు
5. పుష్పాస్తరణము—పూలచేత, బజ్జవులు సింహాసనములు, సభలు మొదలగునవి యలంకరించుట
6. చిత్రలేఖనము—చిత్తరువులువ్రాయుట
7. మణిభూమికాకర్మ — మణులచేతగాని, అలంకారవస్తువులచేగాని, అలంకారములుచేయుట
8. ఉదకవాద్యము—నీటియందువాద్యములు మ్రోయించుట
9. ఉదకఘాతి—నీటియందీదుట, నీళ్ళనుకొట్టి దారియిచ్చునట్లుచేయుట
10. విశేషకచ్ఛేద్యము—బొట్టుపెట్టుట, ఆకర్షించుట
11. తండులప్రసవబలివికారము—బియ్యమో, పుష్పములో వీనిచేత, చిత్తరువులువేయుట
12. రదనవస్త్రాద్యంగరాగము—దంతములకు వస్త్రములకు రంగులు వేయుట.
13. మాల్యగ్రథనవికల్పము—పూలదండలచేత పల్లకీలు చిలుకలు సింహాసనములు మున్నగునవికట్టుట
14. చిత్రకృతియోగము—చింతలనుజేయుట
15. శేఖరాపీడయోజనము—కిరీటములు, బాసికములు మొదలగునవి కట్టుట
16. నైపథ్యయోగము—వేషములనువేయుట
17. కర్ణపత్రరక్తి—కర్ణాభరణములమర్చుట
18. శయనరచనము—పాన్పులనువేయుట
19. భూషణయోజనము—జరిమొదలగువానితో నాభరణములుచేయుట

20. సుగంధయుక్తి—పరిమళవస్తువులనుచేర్చుకట్టునేర్పు
21. హస్తలాఘవము—చేతియందు వస్తువులను దాచుట
22. ఐంద్రజాలము—మంత్రతంత్రవిద్య
23. కౌచుమారయుక్తి—వెండ్రుకలను మొలిపించుట
24. చిత్రశాకాపూపభక్ష్యవికారము—కూరలు పిండివంటలు రుచివంత మంతముగా తయారుచేయుట
25. పానకాసవరాగము — పానకములు మద్యములు మున్నగునవి తయారుచేయువిద్య
26. సూచీకర్మ—కుట్టుపనులుచేయుట
27. సూత్రవిచిత్రకేళి—దారముతో అల్లుటమొదలగుపనులు
28. పుస్తకవాచకము—పుస్తకములుచదువుట
29. ప్రహేళిక—కట్టుకథలనుజెప్పుట
30. ప్రతిమాల—ప్రతివాక్యములనుజెప్పునేర్పు
31. వాచకసుహితవిద్య—అపశబ్దములురాకుండచదివెడునేర్పు
32. నాటకాఖ్యాయికదర్శనయోగము — నాటకములయందు వేషములు వేసి యభినయించుట
33. సమస్యాపూరణము—సమస్యలను పూర్తిచేయుట
34. తర్కశాస్త్రనిధి—వాదించుటయందు తర్కశాస్త్రపాండిత్యము
35. పట్టికావేత్రబాణవికల్పము — పలకలుబెత్తములు బాణములు మొదలగునవి చేయుట
36. తక్షణక్రియ—వడ్రంగముఁ జేయుట
37. వాస్తుతత్త్వకర్మ—గృహవాస్తు, మొదలైనవి తెలియుట
38. రూప్యరత్నపరీక్ష—నాణెములు రత్నములు మొదలయినవి పరీక్షించుజ్ఞానము
39. ధాతువాదము—గనులనుండి వెండిబంగారు మొదలైనవి కనిపెట్టుట వానిని శుభ్రముచేయించుట మొదలైనవానియందునేర్పు
40. మణిరాగశోధనవిద్య—మణులను పరీక్షించుట, మెఱుఁగుఁబెట్టుట మొదలగునవి
41. ఆకరజ్ఞానవిద్య—గనులనుకనిపెట్టెడువిద్య

పోతి వారాశిలో వానిపాల కువ గని
తెచ్చి గురుదక్షిణగ నిందు ధీరులార ! 325

ఉ. వీరకుమారులార పృథివీభరమున్ హరియింప మానవా
కారము నందియున్న గుణగణ్యులు నన్ను ననుగ్రహింపఁగాఁ
గోరి గురుత్వ మిచ్చితిరి; కొందలమందెడుచిత్తవృత్తిచిం
దీరుప నెంచకే తనయుఁ దెచ్చి యొసంగి యనుగ్రహింపవే! 326

గీ. మీరు సర్వసమర్థులు మీరు దక్ష-
నిట్టిఘనకార్య మొనరింప నేరితరము ?
కాన నర్థించుచున్నాను గనికరమునఁ
బుత్రభిక్షఁ బెట్టుఁడి వీరమూర్తులార ! 327

చ. అనవుడు సద్గురూత్తము తదాశయుఁ దీర్చుట కొప్ప నంచు నె
మ్మనమున నెంచి సత్వరమె మాధవుఁ డంబుధిఁ జేరఁ దత్తటం
బున వసియించియుండిన సముద్రుఁ డెఱింగి మనుష్యరూపుఁడై
వనజదళాక్షుసన్నిధికి వచ్చి వినమ్రుఁడు నౌచు నిట్లనున్ 328

మ. అనఘా తావకదివ్యపాదరజవిన్యాసంబుచే నేను పా
వనుఁడైతిన్ మిముఁ గంటి నావలన సేవాధర్మ మొద్దానిఁ గై
కొన వాంఛించెద రీయ తెల్పుఁ డనఁగా గోవిందుఁ డాచార్యపు
పనె సాందీపకుమారుఁ డిందుఁ గలఁడే నంభోధి చెప్పింపుమా ! 329

గీ. మును దరంగహాసములతో ముంచినాఁడ
ఘనుని సాందీపసద్గురుతనయు నెవ్వ
వాని గురుదక్షిణగ నీయ నలయు మీరు
వేగఁ గొనితెమ్మెచట నున్న వెదకి యతని. 330

గీ. అన సముద్రుఁడు పలికె నో యార్యమిత్ర
యిందు నాతప్పు లేదు నే నెఱుఁగ నొకట?
పంచజనుఁ డనురాక్షసప్రభు వొకండు
గురుతనూజు హరియించెఁ గ్రూరుఁ డతఁడు. 331

ఉ. ఆతఁ డజేయుఁడై జలమునందు వసించును మత్స్యరూపియై
నాతరమౌనె వానిఁ బ్రధనంబున నోర్చి జయింప వానిపా
పోతర మార్చి నీవ కొనిపొమ్ము గురూత్తమపుత్రు నన్న సం
ప్రీతిని గృష్ణదేవుఁడు గభీరజలమ్ములఁ జొచ్చెఁ జెచ్చెరన్. 332

గీ. శంఖములఁ జీనుమత్స్యమై జలధియందు
నెలవుఁ గనుపంచజనదైత్యు నిలువరించి
గర్భముం జించి గురుపుత్రుఁ గనక యందు
నెలయు శంఖము గొని నీరు వెడలి వచ్చె. 333

గీ. అంత బలరాముని గూడి హరి రథంబు
నెక్కి సంయమనీ పుర మేఁగి యందు
శంఖ మొత్తిన విని యమసార్వభౌముఁ
డెదురుగా వచ్చి పూజింపఁ గృష్ణుఁ డనియె. 334

వ. బాగుగుండఁగ సాందీపమహర్షి నందనుం డకాలమృత్యుం బొందె నాతని
బూనికై నీలోకంబునుండి విముక్తుం జేసి భూమికిం బనుపవలయు న
నతం డట్లు సేసె. 335

ఉ. అంతట రామకృష్ణులు మహాజవమంది రథంబు నెక్కి య
త్యంతకుతూహలంబునఁ బ్రయాణ మొనర్చియు రాజమందిర
ప్రాంతముఁ జేరి తేరు డిగి బాలకు నర్పణఁ జేసి క్రమ్మఱన్
స్వాంతన వాక్యముల్ పలికి సమ్మతి నొందిరి యవ్వనంబునన్. 336

గీ. మీరు కోరినరీతిఁ గుమారుఁ దెచ్చి
కూర్చియున్నాము గురువరా కోరఁదగిన
దింక నేవాంఛితార్థము లేని యున్నఁ
బలుకుఁడీ యన్న సాందీపుఁ డెలమి గదుర. 337

గీ. నాయనా జగద్గురు లీరు నాయదృష్ట
వశమునన్ శిష్యులైతిరి వాంఛ దీరె
నట్టి నా కెంతయుఁ గొదువ యూనమరపూజ్యు
లైనమీకుం గుశలం బంటి రదయుచాలు. 338

చ. చనుఁ డిఁక మీగృహంబులకు సత్పురుషోత్తములార! మీయశం
బనయము లోకమందు నజరామరమై వెలుఁగించుచుండు చ
చ్చినగురుపుత్త్రుఁ దెచ్చినయజేయపరాక్రమవంతు లందు దీ
వెన లిడి రామకృష్ణులను వేఁ బనిచెం గురుఁ డుల్లసిల్లుచున్. 339

క. హరిహరవిధిముఖసంజ్ఞా
పరిభాసితకీర్తి నిగమభాషితతేజ
స్స్ఫురితనిజమూర్తి మునిహృ
త్సరసీరుహవర్తి దైత్యజనసమవర్తీ! 340

వ. ఇది శ్రీసుబ్రహ్మణ్యేశ్వరకృపాకలిత కవితావిధేయ, వాడేలవంశసుధా పయోనిధి కలానిధిగేయ, వేంకటశేషగిరిరాయ నామధేయ ప్రణీతంబైన శ్రీకృష్ణాభ్యుదయ మహాకావ్యంబునఁ దృతీయాశ్వాసము.

ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు.

ఓమ్

శ్రీకృష్ణాభ్యుదయము

చతుర్థాశ్వాసము

శ్రీమత్స్య కచ్ఛప కిటి
సామి నృహరి వామన భృగు భాను యమ శ్రీ
రామ తథాగత కల్క్యా
ఖ్యామహితదశావతార యఖిలాధారా! 1

క. అవధారు జగన్నాయక
నవరసభరితంబు నందనందనుకథ స
ట్లవనీసురపుత్రుని మృతు
ని వెండి బ్రదికించి శౌరి నిఖిలస్తుతుఁ డై. ౨

చ. చని మధురాపురంబున భృశమ్మును బాంధవమిత్రగోష్ఠి నిం
పెనయఁగ నుండి సజ్జనుల నేలుచు దుర్జనులన్ హరించుచున్
ఘనత సురేంద్రవైభవమునన్ విలసిల్లుచు నొక్కనాఁడు బృం
దను దనుఁ గోరియుండు వ్రజతన్వుల నెంచి కృపాప్రపూర్ణుఁ డై ౩

—* శ్రీ కృష్ణుఁడుద్ధవుని బృందావనంబునకుఁ బంపుట *—

శా. భీతిం గంసుఁడు కామతాపమున గోపీలోకమున్ నిత్యముం
జేతోవీధి ననున్ స్మరించి యితరస్నేహంబులం బాసి రే
రీతిం బట్టిన గమ్య మొక్కటయి యర్థిం గూర్పదే మోద మి
ప్డీతాత్పర్యముచేత గోపికలు నా కిం పౌదు రాత్మీయ లై. 4

శా. ఆపూఁబోఁడులచిత్తతాపమును బాయంజేసి జ్ఞానంబుసం
దీపింప న్విషయాతిదూర మగుతృప్తిన్ బ్రహ్మనిష్ఠంబుగా
నేపారం బొనరింపఁగా వలయు ని ద్దెవ్వార లం దేఁగి సం
తాపంబుం బెడఁబాపి వారలకుఁ జిత్తస్వాస్థ్యముం గూర్తురో 5

వ. అని విచారించుచుండు నెడ 6

మ. మథురాపట్టణమందుఁ బూజ్యుఁడును సమ్మాన్యుండు సద్బుద్ధియుం
బుధవర్యుం డగునుద్ధవుం డనుమహాపుణ్యుండు శ్రీకృష్ణునం
దధికప్రేమయు భక్తియుం గలిగి నిత్యానందుఁ డై సర్వకా
ర్యధురీణుం డయి యొప్పుచుండు విమలవ్యాపారపారీణుఁ డై. 7

గీ. వృష్ణివంశప్రవరుఁడు శ్రీకృష్ణునంత
రంగమిత్రుఁ డుద్ధవుఁ డొంట మంగళాంగుఁ
డతనిఁ బిలిపించి కడురహస్యముగ నిట్లు
పలికె నుడుల సుధారసం బొలుకునటుల. 8

మ. అనఘా గోకులభూమి కీ వరిగి నిత్యానందుఁ డౌ నందునిం
దనయుంగా ననుఁ బ్రేముడించెడు యశోదామాతనుం గాంచి వం
దనముల్ సెప్పుచు సేమముం దెలిపి సందర్భానుసారంబుగాఁ
గని గోపీతతి నాదు క్షేమమును వక్కాణింపుమీ మిత్రుఁడా! 9

మ. నను గోపాంగన లెల్ల నమ్మికొని ఖిన్నస్వాంతలై యుంద్రు భో
జనపానాంబరభూషణాధికములన్ స్రక్చందనాదిప్రయో
జనముల్ వాసి కృశించి రేఁబవలు నాఛాయ ల్విలోకించుచున్
గనఁబో రన్యము వారి నీవు గని చక్కం దెల్పుమీ నానుడుల్. 10

గీ. నానిమిత్త మై యెవ్వారు నశ్వరంపు
లైహికసుఖంబుల న్వీడి యాశ్రయింతు
రట్టివారిని గనుపాపలట్టు లహర
హంబుఁ బోషించుచుంట నాయాశయంబు. 11

గీ. కాన నింతగఁ జెప్పుచున్నాను మిత్ర
మా సతీమణు లెల్లరు నట్టివారె
నీవు సత్వరమే పోయి నేను వత్తు
ననుచు నూరార్పవలయు మానినుల నెల్ల. 12

మ. త్వరలో వచ్చెద నంచుఁ జెప్పిన నుడు ల్పాటించి నాకోసమై
తరుణు ల్వేయివిధాలఁ జూచెదరు చింతామగ్నలై యేడ్చుచుం
దురు గోపాలురుఁ దల్లిదండ్రులును వృద్ధుల్ బాలురుంగూడ నా
కొఱకై కొందలచుందుచుం డెదరు చేకొం దెల్పుమా యుద్ధవా! 13

మ. అనినంత న్వని యుద్ధవుండు పయనంబై స్యందనం బెక్కి చ
య్యన బృందావనభూమిఁ జేరఁ జనె సాయంకాల మానంతకుం
గని నందుండు ప్రహృష్టచిత్తమున నక్కల్యాణగోపాలుదూ
తను గైదండ నొసంగి తోడుకొని సత్కారంబు గావించినన్. 14

వ॥ ఉద్ధవుండును సంప్రీతుండై హరిసందేశంబు నందయశోదలకుం దెలి
యం బలికిన యనంతరంబ గోపకామినుల కెఱింగించు వాఁడై
చనియొక్కచోఁ గృష్ణలీలాసంస్మరణ పారవశ్యలైన యత్తన్వులం
గదిసిన వారును. 15

మ. స్మితవక్త్రున్ హరివేషభూషణుని రాజీవాక్షు దర్శించి యీ
చతురుం డెవ్వఁడొ మూఁడుమూర్తులను గృష్ణబ్రహ్మముం బోలెడున్
హితుఁడెమో యతఁ డంప నిచ్చటికిఁ దా నేతెంచెనో యంచు శ్రీ
మతు లెల్లం దలపోసి కృష్ణవిభు సంభావించి యుత్కంఠలై. 16

సు. వరసింహాసనమందు మోహనకళాధరిష్ణు వౌకృష్ణునుం
దరహాసం గనుపించు సుందరునిఁ బ్రత్యక్షంబుగాఁ గామినుల్
వరహాసాంచిత దృక్కులం గని కృపాధారేయుఁడై శ్రీరమా
వరుఁ డంపించినవానిఁగాఁ దెలిసి గోప్యార్థంబుగా నందఱున్. 17

మ. నిను శ్రీకృష్ణునిమిత్రుఁగాఁ దలతు మా నీరేజపత్రాక్షుఁ డం
పిన సందేశము దల్లిదండ్రులకు విన్పింపం బ్రమోదంబు గూ
ర్పను విచ్చేసితి వంతెగాక హరి కీపాపిష్ఠగోష్ఠంబులోఁ
బని యే మున్నది బంధు లెవ్వ రిట సంభావించి మాటాడఁగన్.

గీ.. పరమతత్త్వవేత్తలకైన బాంధవంబు
విడువరానిది యిరువుల యెడఁ గలిగెను
మైత్రి పని దీరువఱకె నెమ్మది గహించుఁ
బిదప నేకోశమునఁ గూడ నొదలఁబోదు. 19

చ. తరుణులయందుఁ బూరుషులు దాల్చు ప్రేమరసానుబంధ మ
క్కఱ నెఱవేరునంతనుకఁ గ్రమ్మి వాడినపూలదండగా
ఘనేశిని బాఱవైచెదరు తక్కుచుఁ బాయుచుఁ దేనె లానఁగా
విరులను జేరుతుమ్మెదలనేషణమె మగజాతి ప్రేమమా. 20

సీ. చదువు లన్నియు నేర్చి సద్గురూత్తము వీడి
చెప్పక మఱుఁగగు శిష్యునట్లు
దక్షిణాదులు గొన్న తదుపరి యజమానిఁ
దెగనాడిబోవు ఋత్విజునిఁ బోలె
ఫలరసమ్ములు గ్రోలి భ్రమ దీరి పట్టిచా
చెట్టును విడి పోవు పిట్టలట్లు
నాకంఠముగ మెక్కి యజమాని సెలవుఁ గై
కొన కేఁగునభ్యాగతుని తెఱఁగునఁ

తే.గీ. గాపురం బున్నగహనము కాలిపోనఁ
బఱుఁగువాఁడు వనమృగపంక్తిరీతి
వలపు చివురించునందాఁక వాంఛ సేసి
మఱతు రవ్వలఁ బ్రియురాండ్రమాట మగలు. 21

మ. ఇది మాప్రాప్తము చేరఁదీయఁ దగుఁ బ్రాణేశుండె మాకొమ్మముఁ జెం
ది దురాలోకవిధానముం గనెఁ జతుర్థీచంద్రబింబంబుపై
వతనంబు లనుపించు నాతనికి మాపై జ్ఞాపకం బైన ను
న్నదొ లేదో యదియుం దహూహ్యమకటా న్యాయంబె యిట్లుండఁగన్

—* భ్రమరగీతలు *—

వ. ఇట్లు వల్కియుఁ దాపం బుపశమింప నెఱుంగని యమ్మెఱుంగుఁ
బోఁడులందు. 23

గీ. తరుణి యొక్తుకయంత నుద్ధవునిఁ గాంచి
భర్తయంపిన దూతికాభ్రమర మనుచు
భ్రమపడి విలోలహృదయ యై పలుకఁదొడఁగుఁ
జేత మెట్లెట్లు వచ్చు నాకితిఁ జెలఁగి. 24

సీ. భృంగమా ఝుంకారసంగీత మేల నే
శృంగారకృష్ణు నెఱుంగలేమొ
చిరకాలమనుభవించినహరి మమ్ముల
మఱచెఁ గాని విరాళి మఱవ మేము

హానియాధిక్యము వలచి పైఁబడుక్రొత్త
పొలఁతుల సన్నిధిం బొగడఁ బొమ్మ
విన్నంతనే వారు మిన్నంటి నిన్నుఁబో
మన్నించెదరు మంచి మధు వాసంగి

తే. గీ. నిన్నుఁ బోలినవాఁడె యా వెన్నదొంగ
మధుమరందముఁ ద్రావి మైమఱతు వీవు
మఱతు రిర్వురుఁ బని తీరి మన్ననలను
చెలులఁ గఱఁగించి తనిసి వంచించు నతఁడు. 25

సీ. చంచరీకమ! మమ్ము వంచించి పోయిన
కుంచితాలకునిఁ బిల్పించరాదొ
ఝుంకారరవముచే హుంకరించెద వేమి
మంకైన పూలమా యంకిలిగోన
ఏ నేర్పు గురునకే మా నేర్పుఁ జూపిన
జాణల మేము గీర్వాణమేల
కొంటెకృష్ణున కీవు కుంటెనగాఁడవై
యుంటి నన్నపరాకుఁ గొంటివేమొ

తే. పగలు పనిలేదు మగువల రగులఁజేయు
తళుకుబెళుకులు విని మరు ల్తాళలేము
గురునితోఁగూడి వచ్చి మాగుఱుతు గనుము
కానిచో చాటిపొమ్ము మీవానికడకు. 26

ఆ. వె. మోహజనక మైన మోవిపానక మిచ్చి
మమ్ము విడిచి పోయె మాధవుండు
వాని బూటకంపు వలపు ముచ్చట విని
మోసపోయి యేట మునిఁగినాము. 27

క. మెరమెచ్చు వాక్యములచే
సిరియును మది మఱఁగి నాని సేవించునఁటే
పరమాత్ముఁ డనెద రాతని
సురలు సదా భోగకలనఁ జొక్కి యరయమిన్. 28

గీ. మొలకనవ్వులపూలలో మొనయుతేనె
కనుబొమల నాటకమునందు గలబడాయి
మూడులోకమ్ములను గూడ ముంచివేయు
వయసుగత్తెలస్థితి వేఱె పలుకనేల. 29

ఆ. వె. సొగసుగత్తెలైన సుందరులెల్లరు
పొందఁదగినవాఁడె పురుషవరుఁడు
కాన నమ్మి కొలువఁగాఁ జెల్లుఁ డతడు మ
న్నించునట్టు లుండి ముంచుఁ దుదకు. 30

గీ. ఆతఁ డుత్తమశ్లోకుఁ డటంద్రు బుధులు
పరమ కరుణామయుఁ డటంద్రు భాగవతులు
దీనపరిపాలకునిగ గుర్తింత్రు మునులు
సత్యమేయైన నిట్లు మోసంబు తగునె? 31

ఉ. తల్లులఁ దండ్రులన్ మగలఁ దక్కినబంధుల నేస్తురాండ్ర ను
మ్మెల్లరఁ బాసి కృష్ణవిభునే మది నిల్పి పతివ్రతావిధుల్
చెల్లఁగవచ్చి నమ్ముకొని సేవలొనర్చుచు నుండ నయ్యయో
చల్లగ వీడి యెచ్చటికొ జారె నిఁ కేమనవచ్చు నాథునిన్ 32

సీ. మృగయుఁడై వేటాడు మృగమట్లు వాలినిఁ
జెట్టుమాటున డాఁగి చెండివైచె
భార్యావిధేయుఁడై వలచివచ్చిన చుప్ప
నాఁతిరూపముఁ బాపి నవ్వఁజేసె
బలిభుక్కుగా వచ్చి బలిచక్రవర్తి దా
నముఁ గొని వాని కల్పము వలంచె
కర్మఠుఁడై రాజకంఠీరవుల నెల్లఁ
పరశుధారల తలల్తెగి వేసె

తే. నమ్ముకొని ప్రాణమానధనమ్ము లతని
కంకితముఁ జేసియున్న మమ్మందఱవిడి
పాఱిపోయెను గపటగోపాలుఁ డతఁడు
చాలుఁ జాలయ్య యాతని సఖ్యమింక. 33

ఉ. ఎన్నివిధాల మమ్ము నలయించుచునున్న నదేమిచిత్రమో!
వెన్నునియందు లగ్నమగు వెఱ్ఱిమనస్సులు మాఱవెందుకో?
కన్నడసేయువానియెడ గౌరవమేమిటొ వానిరాకకై
తెన్నులుసూచుచుండు మతిదీనత గాంతుము కానకుండినన్. 34

శా. ఏదో యూరటఁగోరి పల్కెదము కానీ వానిపైనున్న మా
యాదర్శప్రణయంబు మార్గము కాదయ్యా విలోకింపకే
వాదాలేల విరాళిఁదాళి బ్రదుకుల్భావింప లేమయ్యయో!
శ్రీశున్ మాకడనిల్పుమయ్య వినతుల్చేకొమ్మయా! పుణ్యుఁడా! 35

మ. హరిపుణ్యైకకథాసుధారసము కర్ణాప్యాయనంబౌచు శ్రీ
కరులేమౌనులు ముక్తసంగులయి రాగద్వేషము ల్దీరిపో
దురు సంసారభరంబుదీరి సుఖసంతోషంబులంగాంతు ర
ట్టిరమానాయకు గొల్చుమే మతనికౌటిల్యంబు గుర్తింపమే? 36

ఉ. ఆమహనీయురూపము నహర్నిశముల్ మదినెంచి సంతత
ప్రేమమయప్రసూనములఁ బెంపుగ నింపనమర్చి సర్వదా
నేమముతోడ గొల్చెదము నీరజనాభుని నట్టివానిపైఁ
గామముతీరునా వెగటుగల్గున యగ్గి యతండు వాసినన్. 37

ఆ. వె. మోహజనకమైన ముద్దుగోపాలుని
మాటనమ్మి యిట్టిపాటు లొందవె
వేటఁగానిమాట విని వానివలఁజిక్కి
నాడులేళ్లమైతి మందఱమును. 38

చ. అతనినఖక్షతక్రియలు నాతనితేనెరసాలపట్టులున్
బ్రాఁతిగఁదీర్చు బూటకపుమన్నన లాచిరునవ్వువెన్నెలల్
వితతవిలాససంభరితలీలలు లాలన లన్నివాగురా
ప్రతతిగ మమ్ముఁ బట్టినవి వానిని వీడఁగలేము పూజ్యుడా! 39

ఉ. ఐనను మమ్ము మాధవుని నంకె నొనర్పఁదలంతు వన్న శ్రీ
రాణి సతంబు నాతనియురస్స్థలి నంటివసించియుండ మా
కౌనె సపత్నితోడ విభునధ్యవసాయము దీరఁ దీర్ప నే
లా! నను బాటులిట్లు? కమలాయతపత్రవిశాలలోచనా! 40

చ. అతఁ డనుపంగవచ్చితివి యన్నియెఱింగితి వింకఁ బొమ్ము మా
గతులిఁక మావి నీపనుపుఁ గార్యముఁ దీరెను గానఁ బోయి స
మ్మతమగు వాంఛితం బడిగి మక్కువదీరుము భృంగరాజమా!
పతియె విడాకులిచ్చునెడ బాపము నీవొనరింప నేదియా? 41

ఉ. నందకుమారుఁడన్ బ్రచురనామము గల్గిననాఁటిమాటలే
విందుమె వృష్ణివంశవీరవిలాసము లోజనెంతుమో!
మందుఁడు గొల్లబోయనికి మాధురుఁడాతని కేటిసాటి యా
చందమె మాఱియుండనగు శౌరి యదుప్రవరుండు గావునన్. 42

ఉ. ఎన్నఁడునైన మమ్ము మదినెంచునె? మాయనురాగవృత్తముల్
కొన్నయినం దలంచి మదిఁ గోరునె? పెంచినతల్లిదండ్రులన్
మన్ననఁ జేయునా? సఖులమాటెదియేని తలంచునా పనే
మున్నదిలే మహాత్ముఁ డెటనున్న నదే గద స్వర్గమయ్యెడున్ 43

మ. ఇఁక నీజన్మములందు మాకనులతో నీక్షింపమా ప్రాణనా
యకు శ్రీకృష్ణకిశోరగోపు నకటా యక్రూరుఁడన్పేరుతో
నొకదుర్మార్గుఁడు వచ్చి క్రూరుఁడయి దుర్యోగంబుగావించి యి
చ్చకముల్వల్కె విరాళిఁ గొల్పి మచ్చల్మాపె మమ్మందఱన్.

ఉ. నేఁటికి నీవువచ్చితివి నీకథ యెట్టెటుమారునో జగ
న్నాటకసూత్రధారునకు నచ్చినబంటవు నీవు వానికై
లాటలబూటకమ్ములకు లాస్యముదిద్ది తలంగిపోదువో
పోటరివౌచు మాయుబుసుఁ బుచ్చెదవో మము శౌరిఁ గూర్తువో

శా. ఏమైనన్ నిను నమ్మికొంటి మిపుడేమేకాని నీచిత్తమ
య్యా మాప్రాప్తము మంతదింతయె నిదెంతేనో మఱేమో సరే
యేమైనం దలవ్రాఁత తప్పదుకదా యీవేఁగి వెన్వెంట మీ
స్వామిం దోడ్కొనిగమ్ము మానుడులు విస్పష్టంబుగాఁ జెప్పుమీ.

ఉ. ఆతనిఁ గాంచకున్న క్షణమైన భరింపమటంచు రానిచో
గోతనొ నూతనో గొలులు కోరియఱంగెదరంచు నట్టివి
ఖ్యాతి జగంబులోన నజరామరమై నెలవందునంచు మా
చేతములెల్ల నాతనికె చెందెడుమంచు వచింపు మోయళీ. 47

—* ఉద్ధవుఁడు గోపికలకు శ్రీకృష్ణ సందేశము దెల్పుట *—

మ. అనువాక్యంబుల నాలకించి మఱియం దాశ్చర్యమై యద్దిరా
వనితారత్నము లిట్టులొప్పదరొకో న్వ్యామోహమో భక్తియో
ప్రణయంబో విషయం బదేదయిన సార్థంబయ్యె జన్మంబు స
న్ములైనం గొనలేనిదీక్షఁ గని యంతో దీన లైరంచునున్. 48

మ. సతతధ్యానతపోవ్రతాంచిత జపస్వాధ్యాయహోమక్రియా
ప్రతతిన్ సాధ్యముగానిభక్తి యిది మీభాగ్యంబునం బూర్వసం
చితపుణ్యంబున లభ్యమైనది కడున్ శ్రేయంబులం గూర్చు శ్రీ
పతికిం బ్రాణసమానలై మనెడుసత్ప్రాప్తంబు మీకయ్యెఁగన్. 49

ఉ. పూతచరిత్ర లీరు పరిపూర్ణుని పూర్ణకటాక్షవీక్షణ
ఖ్యాతమహాప్రసాదమును గాంచినవారు త్రిలోకవిస్తృత
ఖ్యాతి దలిర్ప శౌరి ప్రణయార్చితుఁ డన్ననిజంబుఁ జాటినా
రాతనివారు మీరు తగునా చెలులార కలంతఁజెందుటల్. 50

ఉ. హరి కరుణాస్వరూపుఁడు గుణాగుణాక్షేపవివక్షు లెల్ల గు
ర్తెఱిగినవాఁడు జీవులకు నెవ్వరి కెవ్వరి కేవిధాన మె
త్తరుణమునందుఁ గూర్పసగుఁ దత్క్రియలం బొనరించువాఁడు ని
ష్పరమగుకర్మసూత్రములు ద్రోసెడుధన్యుఁడు మాన్యుఁ డాతఁడో.

గీ. శ్రీపతివియోగమునఁజేసి చిత్తశాంతి
వీడి భక్త్యతిశయమున వేడబములఁ
బల్కెదరుకాని నిజముగాఁ బ్రభునియెడల
మీయచంచలభక్తి విజ్ఞేయ మహహ. 52

గీ. మీసదుపదేశమున ధన్యుఁ జేసినారు
నన్ను శ్రీకృష్ణసఖునిఁగా నెన్ని నాని
భక్తునిఁగఁ దీర్చినారు రహో భామలార!
చీకటిం బాపి వెలుఁగునఁ జేర్చినారు. 53

క. ఓశుభవతులారా మీ
యాశయములు దీరఁ గృష్ణునాంతర్యసుసం
దేశము వినిపించెద నా
వేశము విడుఁ డింక మతివివేశము లొప్పన్. 54

గీ. కన నిలాగ్ని జలానిలాకాశభూత
పంచకము చరాచరజీవపంక్తియందు
నిమిడియుండెడుపోల్కి నే నెప్పుడాత్మ
రూపినై యుందు మీాయందు రూఢముగను. 55

గీ. సర్వదా మీారు నేనును సన్నిహితుల
మేప్రయత్నములం బాయ మెన్నఁడేని
లేనిదాని నున్నట్లుగా మానసములఁ
గించవడి చూడకుఁడు భ్రాంతి ముంచు మిమ్ము. 56

ఉ. కావున నే వియోగ మది కల్గదు మీాకును నాకుఁ గాంతలా
రా! వృథగాఁ దపింపకుఁడు ప్రాకృతమార్గము లెంచఁబోక స
ద్భావము నొంది చూచునెడ స్పష్టముగాఁ గనిపించుచుందు మీా
తో విహరించుచుందు పరితోషము గూర్చుచునుందు నెప్పుడున్. 57

గీ. ఆత్మ మాయానుభావమునంగి చంద్రి
చంద్రికాన్యాయమున విభాజ్యంబుగాక
మలయుచుండెడు మాయాసముద్ధతఁ గని
చేతు సృష్టిస్థితిలయము లాతతముగ. 58

గీ. తగఁ బృథివ్యాది పంచభూతములుఁ బదియు
నాలుగింద్రియములు త్రిగుణములు నీని
కెల్ల నాధారుఁడేనయి సృష్టివిధముఁ
జేయుచున్నాఁడ లీలావిశేషములను. 59

గీ. నిరుపమాద్వయ నిర్గుణ నిత్య సత్య
సచ్చిదానంద శుద్ధవిజ్ఞానమూర్తి
యయ్యు మాయాకృతంబులయందు విశ్వ
తైజసప్రాజ్ఞుఁడునఁ దోఁచు ధరణియందు. 60

గీ. నిదుర వదలినపురుషులు మఱిఁదలంచు
కల లబద్ధము లని చూడఁ గలిగినట్లు
దృశ్యజగతు లవశ్యము నశ్యమౌ న
టంచుఁ దెలియును విజ్ఞాని యుహామిక వసి. 61

చ. మనసును సత్క్రమస్థితులనూర్ధ్వమునందుఁ జరింపఁజేసినన్
గనెదరు లోకనాయకునిఁ గన్నులపండువుగా విపర్యయం
బున ఫల మన్యథాత్వమగుఁ బూర్ణవికాసముఁ జెందునట్టిస
న్మనసముఁ జేయుఁ డిందఱును మాధవుఁ డెందము విందుఁ గాంచెడిన్.
క. వేదవిద్యాగము కర్మ
ప్రాదేశము నుగ్రతపము భక్తియు యోగ
ప్రాదుర్భావమహత్త్వము
నాదేశము లివ్వి నిగ్రహార్థములు సుఁడీ! 63
గీ. ఎన్ని త్రోవలఁ బ్రవహించుచున్నఁ గాని
నదులు చివరకు జలరాశిఁ బొదువునట్లు
పథము లేవైన జీవులు పడయుచుండు
ఘనమనోనిగ్రహామె ముక్తికారణంబు. 64
ఉ. మీకుఁ బ్రియుండ నైన నను మిక్కిలిమక్కువఁ జేతు రంచు నా
రాకను వేయికన్నులను రాత్రులహమ్ములుగాంతురంచుఁ బ
ర్యాకులభావము ల్గలిగి ప్రాప్తము దూఱెదరంచు వేద్యమే
నాకును గాని కాలవిధి నన్నిట నిన్ని వికల్పబుద్ధి చేన్. 65
ఉ. సంచను దేహమందలివ్రణంబును బుచ్చి నిమాఁడ వస్తువుల్
చిందుచుఁ గట్టుగట్టి సరి చేయఁదలంచె మిత్రమ్రిడినోలెనం
జెందఁదలంచు భక్తతతిచిత్తముల గదలించి వానిని
బొందినదుష్టవస్తువులఁ బుచ్చుట నావిధి కాన నిట్లగున్. 66
క. ప్రేయుఁ డెంతదూర ముండినఁ
బ్రియ మంతగ వృద్ధిఁ జెందుఁ బ్రేయసులారా!
దయ యొక్కటియే యిర్వురఁ
బ్రియలౌల్యముఁ దీర్చి చిత్తతృప్తి ఘటించుచున్. 67
గీ. మీకు దూరముగా నున్న మీరు నన్ను
వలఁచుచుందురు సకల వృత్తులను మఱచి
యట్టి నిర్మలధ్యానము నభిలషించు
వారె నావారు నేను నవ్వారివాఁడ. 68

చ. కనులకు దూరమై నిలుతుఁగాని మనమ్ములలోన సర్వదా
ననుఁ గనుచుండిరా విషయనాటకము ల్గనునించుచుండరా?
ప్రణయిసిచిత్తమార్దవము భర్తృమనంబున కంగరక్షయై
మననముఁ జేయు నట్టిఋజుమార్గము నాకు నిజానుభూతియా. 69

ఉ. కావున మీరు నన్ను మనకామములోఁ దలపోతు రంచు స
ద్భావము నాకుఁ గల్గె నదె దైవవిచిత్రము ప్రేయసిప్రియుల్
కేవలకామలౌల్యమునఁ గ్రీడలు గోరి చరించుచుండినం
భావము లొక్క టొక్కటిని బైకొనుచుండెడు నేడ నుండినన్. 70

గీ. కామతపమునకన్న నిష్కామతపము
హెచ్చుగా నేను మన్నింతు నింతులార!
యట్టి యధ్యవసాయము నలవరింప
నదను మీ కయ్యె నది యీశ్వరాజ్ఞ సుండు. 71

శా. శ్రీకృష్ణప్రభుదివ్యవాక్యములు నిశ్శేషంబుగాఁ జెప్పితిన్
మీకుం దోఁచిన రీతిఁ గైకొనుఁడు మీమేలే విలోకించి సు
శ్రీకుం డింతగఁ జెప్పిఁ పంపె నని యోజింతున్ సరోజాక్షులా
రా! కైలాటమొ బూటకంబొ యది యేరాద్ధాంతమో యూహించుఁడీ.

క. నమ్మినవారల సొమ్మగు
నమ్మనివారలకు దుమ్మె నారాయణవా
క్యమ్ములనిత్యార్థమ్ములు
నుమ్ములిక దలంగి సూతయోజింపనకున్ 73

— గోపికలుద్ధవునికి శ్రీకృష్ణలీల లెఱింగించుట —

వ. అనవుడు గోపికలు హృదయేశు సందేశంబునందలి పరమార్థంబు నూహించుచుని ట్లనిరి.

మ. అనఘా యుద్ధవ కోపగింపకుము లోకారాధ్యవిశ్లేషమో
ర్వని చిత్తంబులు తత్తరంపడి యనిర్వాచ్యార్థముల్ పెక్కు వా
కొనుచుండెన్ మితి మీఱి కృష్ణవిభు సంకోచించి భూభాగమా
తనువుల్ మా కిఁక నేల యాత్మఁడు వినా తప్పేమి చింతింపుమా. 74

మ. అవిగో కాంచుము శౌరిదివ్యపదచిహ్నంబుల్ ప్రదర్శించుచు
న్నవి బృందావనసైకతస్థలులు నానాఁడా సరిత్తీరమం
దు విశాలాక్షునిఁ గూడియాడితిమి సంతోషంబుగా వానిన
ర్మవినోదంబులఁ గన్నకుంజములవే రాణించు నినాఁటికిన్. 76

ఉ. ఇచ్చటఁ గూడియాడితిమి యియ్యెడ వేణువు నూఁదె నూఁది మా
ముచ్చటఁ దీర్చె నాయమున మున్గితి మిందఱ మీఁదులాడినా
మచ్చటనే వినోదముల నాడిన దాస్థలమందె హాయిగా
మచ్చికఁ జేసి చేసిఁ దమి మార్గనిసర్గము నిర్గమింపఁగన్. 77

చ. పరపురుషుండ వీవు నగుబాఁటగుఁ జెప్పుకొనంగ నుద్ధవా!
హరి మము గ్రుంగఁజేసినది యచ్చటనే వసనంబు లూడ్చి మా
పరువు ప్రతిష్ఠలం గడపి పక్కన నవ్వుచు జోలపాడి ము
మ్మరమున రెచ్చగొట్టెను గ్రమంబుగ సమ్మతిఁబుచ్చె మమ్ములన్.

క. ఆగోవర్ధనగిరినే
మాగోపాలురను బ్రోవ మాధవుఁ డెత్తెన్
గోగోపాలకు లెల్లరు
నాఁగితి మట నేడురోజు లనఘా కంటే! 79

మ. అదిగో అచ్చట యానికుంజములమధ్యంబందు నున్నట్టి ద
య్యదె కాళిందిహ్రదంబు దాననె మహావ్యాళంబు నిర్జించి స
మ్మదుఁడై తాండవకేళిఁ జేసె హరి సంపూర్ణాభిరామంబుగా
హృదయాబ్జాతమరందధారలురలెన్ శ్రీకృష్ణపై మాయెదల్. 80

మ. ఒకమాటా యొకయాటయా తెలుప నెన్నో యున్న వావెన్నదొం
గను మాకుఁ గలసాంప్రతప్రణయసౌఖ్యానందకేళీకళల్
తికురించెన్ మధురాపురంబునకు నేగెన్ నేఁటి కేమెట్టులా
సకలారాధ్యుని వీడియుండఁజనునో సాధ్యంబె భాసింపుమా 81

చ. హరిచరణాంకితంబు లయినట్టిప్రదేశము లన్ని చూచుచున్
హరిచరణాంకితంబు లయినట్టిమనంబులు నిల్వనోపునా?
మఱతుమ నేర్తుమా మఱవ మాధవు మాధవు నెన్నఁడైన ని
ష్ఠురణి నిరాకరించునొకొ కాననిక్రంతలఁ దా వసించుచున్ 82

ఉ. నీయుపదేశవాక్యములు నిక్కములే హరిదివ్యబోధముఀ
న్యాయమె కాని మీరు తెగనాడినరీతి వియోగతామసం
బేయువతీజనంబు భరియించి చరించి తరించు స్త్రీమనః
పాయసముం గ్రహించుపతి పజ్జనసింపక యోర్వవచ్చునే? 83

చ. అతఁడు వచించినట్లు పరమాత్ముని దివ్యకళావిభూతి సం
తతము సమస్తమందునను తాండవమాడుచునుండుఁ గాని యా
స్థితి గమనింపలేక బలుచింతలఁ గాంతురు ప్రాకృతు ల్సదా
మతిగొని దృశ్యలోకములు మన్ననఁ జేతురు శాశ్వతంబుగన్. 84

గీ. బాహ్యనేత్రములకుఁ గనంబడఁడు కాని
మామనోలోచనములకు మాధవుండు
సర్వదా గోచరుం డయి సకలవిషయ
సౌఖ్యములఁ దీర్చుచున్నాఁడు లాలితముగ. 85

వ. ఇట్లు వచించు గోపాంగనలం గని యుద్ధవుండు విస్మితుండై. 86

సీ. సంసారగంభీర సాగరంబులు దాఁటి
ముక్తులై చరియించు మునిగణంబు
సతత తపోవ్రత స్వాధ్యాయములఁ గాంచి
బహుయత్నము లొనర్చు భక్తతతియు
ననిశంబు నితరచింతన లేక భజియించు
బ్రహ్మేంద్రరుద్రాది క్రతుభుజులును
వక్షస్స్థలంబున వసియించి సర్వదా
మందమేలములాడు నిందిరయును

తే. నేమహాభక్తి నెంచి శ్రమించుచుందు
రయ్యచంచల నిర్మలాధ్యాత్మసిద్ధి
యంగనల కొరి లభియించె నద్భుతంబు
జన్మసాఫల్యవిషయంబు జ్ఞానదంబు. 87

క. వనచరులు విషయసౌఖ్యము
లనయము వాంఛించువారు నాగమవిద్యన్
వినియెఱుఁగని ప్రాకృతులౌ
వనితల కీజ్ఞానమెట్లు వచ్చెనొ తలఁపన్ 88

క. అనిసంతోషముఁ జెందుచు
వనితలతోఁ గృష్ణకథలు వర్ణించుచునుం
బ్రణుతు లొనర్చుచు బృందా
వనమున నుద్ధవుఁడు భక్తివశుఁడై యుండెన్. 89

గీ. కొంతకాల మిట్లేగినయంత నుద్ధ
వుండు మధురాపురిం జేర బుద్ధి పొడమి
నందదంపతులయనుజ్ఞఁ జెంద వచ్చి
వారితోఁ జెప్పి నగరికిఁ బయనమైన. 90

వ. నందుం డానందము చెంగలింప నుద్ధవుం గాంచి యోయన్న మా
వెన్నదొంగ సోఁకుమూఁకలగొంగ మఱియు మఱియు నడిగితినని
చెప్పి 91

సీ. అఖిలలోకారాధ్యుఁ డయ్యు లీలాబాల
గోపాలుఁడై మాకుఁ గొమరుఁ డనుము
విశ్వంభరుం డనువిజ్ఞాన మొదవియుం
బ్రాకృతప్రణయము పాయ దనుము
నంతరంగంబున ననిశంబు గనుచున్న
బాహ్యదృష్టికి నసంప్రాప్తుఁ డనుము
నశ్వరంబు ప్రపంచనాటకమని కూడ
సత్పుత్రలౌల్యము సడల దనుము

తే. వేయికన్నుల సర్వదా వేచి వాని
త్రోవఁ జూచుచుఁ గాలముఁ ద్రోతు మనుము
వచ్చి యొకసారి చూచి పోవచ్చు ననుము
పోయిర మ్ముద్ధవా యింకఁ బోయిరమ్ము. 92

వ. అనుటయు యశోద యిట్లనియె

సీ. హృదయగోళము నిండి యెగయు మాతృప్రేమ
పుత్రవాత్సల్యమే పొందుననుము
నానాఁడు నోట బ్రహ్మాండజాలముఁ జూపు
టరసియు లౌల్యము దొఱఁగ దనుము

భువనపాలనకళా పూర్ణుని లాలించి
పాలించుబుద్ధియే పడయు ననుము
కనుపాప లెడమైన కరణి పూర్ణాంధమై
బాహ్యేంద్రియంబులు బడలె ననుము
తే. తన్నుఁగనకున్న నిముసంబు తాళదనుము
దేవకియు నేను దనకొక్క తీరె యనుము
నందుఁ బెంచిన మమకార మధిక మనుము
చెలఁగి నాకన్నులకు విందుసేయు మనుము. 93

వ. అంతట గోపికాసతు లిట్లని పలికిరి

గీ. మామనోవృత్తు లనిశము మాధవుచర
ణములయందును బల్కులు నామభజన
యందుఁ దలఁపులు సర్వదా యతనిధ్యాన
మందు స్థిర మయ్యె నని తెల్పు మఘవిదూర! 95

గీ. అట్లు శ్రీకృష్ణభక్తు లైనట్టి గోప
గోపికలవల్లఁ బూజలు గొని మహాను
భావుఁ డగునుద్ధవుం డప్డు పయనమయ్యెఁ
గృష్ణపాలితమధురాపురేంద్రమునకు.

గీ. చేరిమధురాపురంబున శౌరిఁ గాంచి
సాగిలంపడి మ్రొక్కి యచ్చట విశేష
ములను దెల్పి వా రిడుకానుకల నొసంగి
వారివారి సందేశము ల్వారుసఁ బల్కె. 96

— శ్రీ కృష్ణుఁడు కుబ్జామందిరమున కరుగుట —

వ. అంత నమ్మధురా నగరంబున నొక్కనాఁడు 99

గీ. సర్వదర్శనుఁ డగుశౌరి సర్వసముఁడు
కాన మనసార వరియించి కామబాణ
తప్త యౌకుబ్జ హృదయసంతాప మార్ప
నామెమందిరమును జేరి వరిగె నప్డు. 100

సీ. అందంబు వింతగా నమరించినగృహశోప
కరణము సౌందర్యకరిము నింప
గామకళోద్దీపకం బైన చాళీతి
బంధబంధురచిత్రపటము లొప్ప
మౌక్తికాహారముల్ మణులు గూర్చినకేత
నములు శయనాసనమ్ము లమరఁ
బరిమళించెడునట్టిబహువిధధూపదీ
పములు సుగంధమాల్యములు వెలయ
తే. ప్రణయలీలావినోదసామ్రాట్టు గోరి
వ్రతముఁ జేయురతీసతిరమ్యభవన
మనఁగ శృంగారనిలయమై కనులపండు
వయ్యెఁ గుబ్జాసలీ మందిరాంగణంబు. 101
ఉ. శ్రీవరు గాంచి కుబ్జ నునుసిగ్గు ముఖంబును గప్పివేయుచో
వావిరి కిన్నదోయి యరవాలినవాలిక మొప్ప దిగ్గనం
దా వసియించియున్నవిరితల్పము డిగ్గి ప్రియాళిఁ గూడి శ్ర
ద్ధా వినయంబు లొప్ప హరిదాఁపునకుం జనె ముగ్ధచిత్తయై 102
చ. ఎదురుగ నేగి కృష్ణవిభు నెంతయు భక్తిపురస్సరంబుగాఁ
గదిసి నమస్కరించి కరకంజముఁ జేత గదించిపట్టియున్
సదనముఁ జేరఁ బిల్చుకొని చయ్యన నున్నతపీఠ మిచ్చి యిం
పొదవుసపర్యలంజలిపె నొప్పుగ బూజ లొనర్చె నుబ్బుచున్ 103
గీ. సాధుభావముచే హరిసచివుఁ డైన
యుద్ధవుని బూజఁ జేసె నయ్యువతి యంత
లోకమర్యాదలఁ దలంచి శ్రీకరుండు
కుబ్జశయనమందిరమును గూర్చి వెడలె 104
వ. అంతఁ గుబ్జాదేవియు నమందానందకందళితహృదయారవిందయై 105
సీ. సంపెంగ నూనెచేఁ జక్కగా దలనంటి
పన్నీటి స్నానంబు పరఁగఁ గూర్చి
కస్తూరికాగరుగంధబంధుర మైన
మలయజపంకముం గలయ నలఁది

పూలసరంబులు బొట్టు పెట్టుక సొమ్ము
లమరించి ముంగురు ల్సమత దిద్ది
జాళువాసరిగంచు మేలిమిపట్టుపు
ట్టము గట్టి అవికె దిట్టముగఁ దొడిగి
తే. పునుఁగుజవ్వాజు లలది తాంబూలమును గ
రంబునం బట్టి వ్రీడాభరంబు దోఁప
నేలఁ జూచుచు జిఱునవ్వుపూలుకురియ
చిలిపిచూపులతోఁ గుబ్జ చేరె శౌరి. 106

సీ. బాలభానునిలేఁతపైఁడి వెలుంగులో
సత్వముం దీసి మైచాయ దిద్దె
రేరాజుకళలందు సారము వడగట్టి
స్మేరాంకురంబుల చెలువు దీర్చె
శృంగారశోభలో హంగుపొంగుల నూర్చి
హావభావంబులఠీవిఁ గొలిపె
మకరాంకుసుంకము మన్నించి వెన్నెల
వీవెనగా గోమువిప్పు నిలిపె
తే. నార! నాళీకసంభవుఁ డబ్జనేత్ర
రూపరేఖావిలాసముల్ రూఢిఁ జేయ
నెంతగా శ్రమించెనో యేమొ మరుని
దంతివలె దోఁచె నందాలదొంతిమరుని యింతి 107

ఉ. వచ్చినదానివాలకము వన్నెలుఁ జిన్నెలుఁ జూచి యద్దిరా!
యచ్చరలేమ లైన సరి యౌదురె దీని కటంచు నేలనో
చెచ్చెరఁ జేరరాదు యిది సిగ్గరి యేమొ? వినూత్నకేళి కా
వచ్చును గాననే యిటుల వారక నిల్చె నటంచు నెంచుచున్. 108

క. తొలికలయికలోఁ గలిగెడు
ఫలము చలిజ్వరము తెలుఁగున బరిణతిఁ గాంచుం
దలఁపులలోఁ జలిసుదుపులు
పులకించును మొదటఁ బొంగిపోవుచుఁ బిదపన్. 109

గీ. ప్రియునిదరిఁ జేరునందాఁకఁ బెచ్చుపెరిగి
భయము వడఁకించుఁ బ్రణయినీభావములను
వలపు చివురించి మోహ మగ్గలము కాఁగ
గాఁక రేకెత్తు లలివిద్య కడలు ముట్ట. 110

చ. బిసరుహహస్తమందు జలబిందువువోలెఁ జలించు బుద్ధితో
మసగొని కూడ భర్తయెడ మక్కువఁ జూపరు తొట్టతొల్తనున్
గసికసిక్కనం గొలుకఁగాఁ జెలరేగి యనంగసంగరా
భ్యసనసమగ్రపండితులభంగిఁ బెనంగెద రంగనామణుల్ 111

మ. భయసందేహము లొక్కదిక్కు ప్రణయవ్యామోహదాహమ్ములొ
క్కయెడన్ సిగ్గుసిడెంబు లొక్కెడ మదిం గారింపఁగాఁ గార్యని
ర్ణయ మెట్లో పొనరింపలేక ప్రణయన్యాయంబు వ్యర్థంబుగాఁ
బ్రియుఁజేర న్వనకంజ యాను తొలిరాత్రిన్ గాంత యెచ్చోటనున్

శా. ఏలా? బాలకురంగలోచన! క్రియాహీనంబుగా దేనికో
నేలం జూతువు గోళ్ళుగిల్లుకొను డింతేనా ఫలప్రాప్తి మే
దో లాభించున? పల్కనే పలుక వేమో? కోపమా? నోటి ము
త్యా లేమైనఁ దొలంగి పోవున? బలే! దాంపత్య మిట్లైనచోన్. 113

ఉ. వచ్చినకార్య మేమి? నలవంతలముచ్చట రెచ్చగొట్టు నీ
తచ్చన లేమి? కుచ్చితపుఁదార్పులమార్పులఁ బెచ్చుకొలుచే
వచ్చెడులాభ మేమి? బలవంతపుఁబంతము మెచ్చవచ్చునా
మచ్చికతోడ వచ్చి విభుమన్ననఁ గన్ననఁ బెందరాదొకో! 114

సీ. అతిపిపాసార్తున కమృతకూపముఁ జూపి
చేద లేదని నిర్వచించునట్లు
ఘనలాలసునకు దర్పణమున బింబించు
మాటఁ జూపి గ్రహింపఁ జాటినట్లు
వక్కలాకు లొసంగి వలయుసున్నము నిక
శూన్యహస్తంబులఁ జూపినట్లు
షడ్రసోపేతభోజన మిడి యతిథి కా
పోశనోదక మీక పోయినట్లు

తే. విరహవిషయార్తుఁడను ముద్దుమరుల జూపి
మన్మఃకాంక్ష దీర్ప సమ్మతిని గనవు
విముతమో నన్నుపేక్షించువిధమొ లేక
యేమొ తలపోయఁ జాల రాకేందువదన. 115

సీ. పర్వేందుచంద్రికాప్రతిమ మోమునుఖకళల్
చిరుసిగ్గుమబ్బు దొంతగలు కప్ప
రంగదుత్తుంగ తరంగమట్లు చెలంగు
లలిపొంగు మిసమిస లొలికిపోవ
మెఱపట్లు గన్నులం బారయు ప్రేమకటాక్ష
వీక్షణంబులు జారి వెగటు దోఁప
శశికళ లోసోకినశశికాంతమణివోలె
జెముటచిత్తడి మేను జిత్తు సేయ

తే. మదనజగదేకపూజ్యసామ్రాజ్యలక్ష్మి
వోలెఁ గన్పించి యంతలోఁ బాలిపోయి
మరులు జోకొట్టి దిగ జార్చి మలయుదీవు
ప్రథమసంగమమూట గావలయు నిట్లు. 116

వ. అని మేలమాడి లీలామానుషుండైన శ్రీలోలుం డంతట. 117

గీ. సురతసన్నద్ధయై మరుల్గురియఁజాలు
చిరునగవుఁ గొంకుచూపులు స్మరవికార
చేష్టితములఁ గావించెడు చెలువ డాసి
కరముఁ గరమునఁ గీలించెఁ గడఁగి తానె. 118

గీ. హరికరస్పర్శ మైనంతఁ దరుణిచిత్త
మగ్గిసోఁకిన నవనీతమట్లు కఱఁగె
భయవిసంకటములు బటాపంచ లయ్యె
వినుత లీలాశుకంబట్లు వెంట నడచె. 118

మ. అతివా రమ్మనిశయ్యఁ జేర్చి యరవిందాక్షుండు కుబ్జాసతిన్
వితతానంద వినోదకేళికలలో వేలావిలోలాను క
ల్పితరాగోర్మ్ముల నూయెలూచుచును లాలించాడి జోకొట్టుచున్
గృతహస్తుండయి స్వర్గసౌఖ్యములఁ గూర్చెన్ లాహిరీదాహమున్.

చ. చిలుకవజీరుకౌతు పలుచేతల ఘాతలలోతులెంచి య
వ్వలపులరాణి శ్రీరమణువక్షము వక్షముతోడ నొత్తుచున్
గులుకుమిటారిగుబ్బలను గ్రుమ్మచు గమ్మని మోవిపానకం
బలయక క్రోలి సోలుచును హాయిగ నిచ్చుచుఁ బుచ్చెఁగాలమున్.

చ. హరిచరణాంబుజద్వయము హాయిగ మూర్ధ్నిని పట్టియొత్తుచున్
మురిపెముదీర మోహనుని ముద్దులువెట్టుచుఁ గౌఁగిలించి త
త్కరయుగళంబు వక్షమునఁ దాల్చిన నేర్చెడు మోహదాహపుం
గుఱుతులు కోరి కోరి కయికొంచు దమిం దులకించి నిర్వరున్. 122

ఉ. కోరినచందనం బొసఁగి కోమలి శ్రీరమణీమనోభవుం
గూరిమి నంది తుచ్ఛ మగు కోరిక గోరెనుగాక ఘోరసం
సారమహార్ణవోత్తరణసాధన మోజ వరించియున్న నా
తీరు లభింపకున్నె యువతీమణి మోక్షపదంబు నొందదే. 123

సీ. మేరుపర్వతముపై నారసత్వముఁ జెంది
గుండ్రాళ్ల బేరము గోరినట్లు
గల్పవృక్షము నింటఁ గలిగియు విస్తరా
కులఁ గోరి యత్నము ల్సలిపినట్లు
గామధేనువు తనకై వశమై యుండ
వ్యవసాయమునకు నై పంపినట్లు
చింతామణీభద్రసింహాసనము నెక్కి
మానవనైజము స్మఱవనట్లు

తే. విశ్వమయు విశ్వనాయకు వేదవేద్యు
దఱిసి వాత్సల్య మంది పామరత గదుగ
వలపుచినుకులజడివానకొలుపుఁ జొచ్చి
చలిపిడుఁగుతాకిడీభరింపఁ దలఁచి కుబ్జ. 124

సీ. తొలినాటిజిలిబిలిచూపులలోన
ప్రాణేశ్వరుం డనుభ్రాంతి నెగడె
నొంటివక్రతఁ బాపు కొంటెచూపులయందుఁ
బ్రాణమే నీ వనుభ్రమ దలిర్చె

వలపులరస మూర్చి పలుకరించెడునప్డు
ప్రాణాధికుండ వన్న ప్రణయ మొప్పఁ
జేపట్టి శయ్యకుఁ జేర్చినప్పుడు ప్రాణ
మునకుఁ బ్రాణమ వని మనసు పండె

తే. వలపు తలమునుకలై పొంగి వెలికిఁ బాఱు
నిప్పు డేమనవలెనో యూహింపలేదు
మారసుకుమార మంగళాకార ధీర
మేరుగంభీర నందకుమార కృష్ణ!

సీ. శ్రీరమాహృదయరాజీవబంధుఁడ వని
భక్తి నర్చింతునా పరమ పురుష!
మన్మథప్రాజ్యసామ్రాజ్యపూజ్యుఁడ వని
దాసినై కొల్తునా ధర్మమూర్తి!
నిస్తులానందవార్నిధి నోలలాడించు
ప్రభుఁ డని యెంతునా ప్రాణనాథ!
మూర్తిభవించినమోహదేవత వని
హృదయ మర్పింతునా మదనమూర్తి!

తే. నన్ను మన్నించి జన్మమం దెన్నఁ డెఱుఁగ
కున్న స్వర్గీయసౌఖ్యము నొసఁగి మరుల
నించి లాలించి పాలించునేత వంచు
లీననై పోదునేమి నీలోనఁ గృష్ణ!

సీ. కడుగుదునా పాదకంజము లానంద
బాష్పతోయంబులు పదిలపఱచి
పూజింతునా మనఃపుటము నిండినప్రేమ
పారిజాతప్రసవముల నుంచి
కైసేతునా నిన్నుఁ గందర్పసుందర
మందస్మితమ్ములమాల వేసి
మానింతునా సుధామధురాధరం బిచ్చి
భక్త్యంతరంగ మర్పణముఁ జేసి

తే. నిమురఁ బుత్తున శృంగారహృదయపీఠ
పూలతోలను లాలించి జోల పాడి
ప్రణయసుందర యేక్రియల్ పగఁగ జేసి
తృప్తి గందును జెందుము దివ్యపదము. 128

చ. అని తమి దీర వాకొనుచు నచ్యుతు నర్చనఁ జేసి కుబ్జ కృ
ష్ణునిమృదువక్షమందునను సొం పెసలార నొఱంగి యంశుకం
బున మెలమెల్లగా విసరి ఫుల్లసరోజవిశాలచారులో
చనవరోచు లొప్ప సరసంబుగఁ జూచి నివాళు లిచ్చెదున్. 129

చ. విని హరి కృష్ణుఁ డవ్వెలఁది వేడుక దీరెడునట్టు లొప్పుగా
ననునయవాక్యము ల్పలికి యవ్వలికార్య మొనర్ప నెంచి చ
య్యన విరిపాన్పు డిగ్గి సతియానతి వేడి పరిక్రమింప న
వ్వనిత వితానుతాపన నివారితబాష్పవిలీననేత్ర యై. 130

చ. మనసిజరూపచారుసుకుమార మనోహర మేరుధీర నీ
ప్రణయిని నాదు నమ్ముకొని ప్రాణము లిచ్చుచునుందు నెన్నఁడున్
నిని కలి చెంది యుండ నిత్రివిష్టపసౌఖ్యముఁ కూర్చి యింతలో
నను విడిపోదువా కపట నాటక మాడుదువా మనోహరా! 131

చ. నిను నెడఁబాయనోపఁ గరుణింపుము కొన్నిదినంబు లిట్టులే
మనసు రహించునట్లు నను మన్ననఁ జేయు మటంచు వేడుకా
మిని మతిఁ ద్రిప్పి తప్పుకొని మిత్రుని నుద్ధవుఁ గూడి యొయ్యనం
జనె నిజమందిరంబునకు శౌరి జగత్పరిపాలశీలి యై. 132

— * శ్రీకృష్ణుఁ డక్రూరగృహంబున కరుగుట * —

వ: అంత నొక్కఁట ముకుందుం డక్రూరునకుం జెప్పినవచనంబుఁ దలంచి యుద్ధవబలరాములతోడంగూడి యక్రూరగృహంబున కరిగె నప్పుడు.

మ. పరమాహ్లాదముఁ జెంది దాశపతి సంభావ్యానురాగంబుతో
హరినిన్ రాముని భద్రపీఠములపై నాసీనులం జేసి త
చ్చరణాబ్జంబులు శుభ్రనీరములఁ బ్రక్షాళించి శేషాంబువుల్
శిరమం దొప్పుగఁ దాల్చి భక్తియుతుఁ డై సేవించి యాపిమ్మటన్.

మ. ఘనభూషాంబరగంధ మాల్యముల శృంగారంబు గావించి తీ
యనివాక్యంబుల నింపునింపి హరి పాదాంభోజయుగ్మంబు నో
య్యన నూరుస్థలి నిల్పి యొత్తుచును బ్రహ్మానందవారాశిలో
మునుకల్ వేయుచు నీక్రియంబలికె నాపుణ్యాత్ముఁడవ్వారితోన్.

చ. పరమపవిత్రులార కులవర్ధనులార దురాత్ముఁడైన భూ
వరుఁ డగుకంసరాజు పరివారముతోడ నశించె ధారుణీ
భరము తలంగిపోయె యదువంశము నిర్మలమయ్యె యాదవుల్
నిరవధికప్రమోదమున నేఁడు చరింతురు నిర్భయంబుగన్. 136

ఉ. మీరు ప్రధానపూరుషులు మేదినిభారము దీర్ప నిట్లుగాఁ
గారణజన్మ మెత్తితిరి కర్తలు భర్తలు హర్త లీరె సం
సారనిమగ్నమానవులఁ జక్కఁగఁ దీరముఁ జేరవేయగాఁ
గోరెఁడుపుణ్యమూర్తులు నకుంఠితవీర్యులు దైత్యమర్దనా. 137

గీ. నివురు గప్పిన నిప్పుగా నెగడునిన్ను
నీమహత్త్వము గమనింప నేరనట్టి
కంసభూనాథుఁడు తనంత గట్టుత్రాళ్లు
తానె కొనితెచ్చుకొనె బద్ధుఁడై నశించె. 138

గీ. కొండయున్నతికి శతఘ్నిగోళ మెంత
పిండిపిండి యొనర్పదే ప్రేలినంత
యగ్గికణమేకదా దుర్గమాటవులను
గాల్చి బూది యొనర్చి పోకార్పఁగలుగు. 139

గీ. భౌతికశరీరములకుఁ బ్రపంచములకు
మూలకారణ మౌపంచభూతములును
స్థితినిఁ బట్టి రూపము వేఱు జెందునట్లు
నిఖిలమున జీవసంజ్ఞతో నెగడు దీవు. 140

మ. నిను సేవించెడువారివాంఛితములం జేకూర్చు సోల్లాసివై
నిను నీ వర్పణఁజేసికొందువు దయన్ నీవంటి సత్పూజ్య స
జ్జనపాలున్ శ్రుతవాక్యునిన్ విబుధరత్నౌదత్తు సేవింపఁగాఁ
మనమం దెంచనివాఁడు సంసృతిరఘూరిన్ మగ్నుం డగున్ దుష్టుఁడై.

గీ. ఎన్ని యత్నము లొనరించె నెంత సేసె
నన్ని యేమయ్యెనో హతమాయె నతఁడు
నీటిపై వ్రాఁత కంసునిపాటుచేత
నిలిచినది లేదు చేసినఫలములేదు. 142

గీ. ఆతఁడు గజాయుతబలుండె యౌనుగాక
విజితలోకత్రయీవీర్యవిదుఁడె గాక
సర్వసర్వంసహాతలచక్రవర్తి
తోడ నీడగునా? తేటిపూడ నగున. 143

గీ. ఎన్ని రీతులనో వచియించినాఁడ
నన్నియును బూదిలోఁ బోయు నాజ్యమయ్యె
తప్పులొప్పులుగాఁ జేయఁ దలఁచు నతఁడు
జిడ్డుకముగఁగ మడ్డితోఁ జేసినట్లు. 144

గీ. జగములకు సేమ మొనరింపఁ జలిపినట్టి
వేదమార్గము బాధించు విమతబలుల
వితతపాషండుల వధించి విదితధర్మ
ములను నిల్పెదు సాత్త్వికమ్మును భరించి. 145

శా. ఏ నీదేహము దేవభూత పితృధాత్రిత్యాది రూపంబునా
యే నీపాదజలంబుచే జగము లెంతేఁ బూతమాచుండునో
యా నీయూర్జితపుణ్యవంత వరపాదాబ్జంబులన్ నాగృహ
స్థానంబందున నిల్పినాఁడవు పవిత్రం బయ్యె సర్వంబునున్. 146

మ. అమరేంద్రాజ పురారిముఖ్యకుఁ బ్రాప్యంబైన నీదర్శనం
బమరెం జన్మము సార్థకం బయి మహాత్మా శృంఖలాప్రాయమా
భ్రమయుం బుత్ర కళత్ర మిత్ర గృహసౌభాగ్యాను రాగక్రియా
మమకారంబులు మాసె ధన్యతముఁడన్ మానాథ నేనింతటన్. 147

గీ. అని యనేకవిధంబుల మనసు పండి
పలుకునక్రూరు వదనముఁ బాఱఁజూచి
నవనవోన్మేషణం బగు నగుమొగంబు
వెలయ భాషించెఁ గృష్ణుఁడు వేడ్క నిట్లు. 148

గీ. గురుఁడవు పితృవ్యుఁడవు నాప్తవరుఁడ వీవు
మీరు రక్షించి పోషించు భూరిదయను
బాత్రులౌ పుత్రులను మేము ప్రాకృతముగఁ
మమ్ము నగ్గింపవచ్చునా మహితు లీరు. 149

ఉ. శ్రేయము లెప్డు సాధుజనసేవలచే సులభప్రయోజన
ప్రాయముగా దలిర్చు భగవంతునిపైఁ గలభక్తి సంతతా
మ్నాయవిశుద్ధ తీర్థజలమజ్జనశక్తి యివన్ని యెన్నఁడో
యేయవసానమందో ఫలియించును ద్రుంచును మోహపాశమున్.

గీ. అరయ సంసార విషవృక్షమందు నమృత
తుల్య మౌఫలములు రెండు దోఁచుచుండు
భాగవతభక్తి మొదటిది ప్రభునిభక్తి
రెండవది యంతరము లిట్టు లుండు ననఘ. 151

గీ. సాధుభక్తి సద్యఃకాలసౌఖ్యద మగు
దైవభక్తి కాలాంతర భావశక్తి
నన్ను మన్నించువారిలకన్న మున్న
భక్తులను గొలుచువారికి ఫలము మిన్న. 152

గీ. ఉదకమయము లై కైవల్య మొసఁగునట్టి
వారణాసీ ప్రయాగాది భవ్యతీర్థ
ములును మృచ్ఛిలావిగ్రహములును పూర్ణ
ఫలదములెకాని బహుకాల పక్వములవి. 153

గీ. దేవతలు స్వార్థవిధుల వర్తింతురేమొ
భాగవతులుపరార్థమై పాటుపడుచు
దర్శనము చేతనే ముక్తి దార్చుచుంద్రు
సాధుసేవయె శ్రేష్ఠము జగతియందు. 154

— శ్రీకృష్ణుఁడక్రూరుని హస్తిన కనుపుట —

మ. అనఘా దాశపతీ! మహాత్ముఁడవు మా కత్యంతముం గూర్చు స
ద్గుణవారాశివి నాప్తబంధుఁడవు సాంగోపాంగవిద్యావిశే
షనిగూఢార్థము లాకలించుకొనువిజ్ఞానస్వరూపుండ వం
గున ని న్నొక్కటి వేడవచ్చితిని బంధుప్రీతి గావింపఁగన్. 155

మ. మనచుట్టంబులు పాండునందనులు కర్మాధీనులై కూర్మితం
డ్రిని గోల్పోయియుఁ దల్లితోడుత మహార్తిం జెంది పెత్తండ్రియా
జ్ఞను బాలించుచు హస్తినాపురములోనం గాపురం బున్నవా
రని వింటిన్ దయచేసి నీ వరిగి క్షేమార్థంబులం జూడుమీ. 156

ఆ.వె. పుట్టుగ్రుడ్డి యైన భూపతి ధృతరాష్ట్రుఁ
డాత్మజులను నోడి యార్తు లైన
తమ్మునిసుతులందు దయ దప్పె నని విందు
నెంతవఱకు నిజమొ యెఱుఁగిరమ్మ 157

గీ. ఏ నెఱుఁగుదుఁ బూజ్యు లౌ మేన బావ
మఱదులను వారు కేవలమానధనులు
పుణ్యు లుత్తమమాత యాపూజ్యురాలు
గొంతిదేవియు గుణములఁ దొంతి యగును. 158

మ. మనకర్తవ్యము పూజ్యవర్తనుల సన్మానించి రక్షించుటే
కనుక న్నీ విపు డేగి తత్క్షణమె కింకర్తవ్యతామూఢులై
ననఁట లాంచెడు పాండుపుత్రకుల సంప్రశ్నించి తత్తత్ప్రవ
ర్తనముల్ సూచి ధృతిం దగం గొలిపి యోదార్పంగ న్నర్హంబగున్.

ఉ. నీ వెఱుఁగించునట్టివిధి నీతివిధానముఁ బట్టి నేనునుం
బోవుట పోకపోవుటలుఁ బోలెడు దుష్టసుయోధనుండు దు
ర్భావుఁడు వానితండ్రి ధృతరాష్ట్రుఁడు పేరుకు రాజు వారిచే
బావలు దీను లౌనెడలఁ బాపెద నాఁగెద దుర్విలాసముల్. 160

చ. అని వచియించి దాశపతి నానతిపించి మహార్హసత్కృతుల్
గని యనుజన్ములతోఁ గలిసి కమ్మనివిందుల నారగించియుం
జనె నిజమందిరంబునకు శౌరి మహాత్ముల కెట్టియాపదల్
మొనసిన దైవమే కద ప్రపూర్ణకటాక్షముఁ జూపి ప్రోచెడున్. 161

ఉ. అంత శ్వఫల్కనాత్మభవుఁ డైనమహాత్ముఁడు దాశరాజు శ్రీ
శాంతనునియాజ్ఞ దీర్చుటకు గౌరవవీరయశోంకితంబునై
వింతలకాకరం బగు పవిత్రము నై విభవాఢ్య మైన యా
దంతిపురంబుఁ జేరఁ జనె ధర్మవిచక్షణ సేయునిచ్ఛమై. 162

సీ. కులవృద్ధు భీష్మునిఁ గురుపతి ధృతరాష్ట్రు
విభుని విజ్ఞాని యావిదురవర్యు
భగినిఁ గుంతీదేవి బాహ్లికున్ సోమద
త్తుని గురు ద్రోణుఁ దత్తనయు ద్రౌణి
ఘనుఁ గృపాచార్యునిఁ గర్ణదుర్యోధన
దుశ్శాసనాది చతుష్టయమును
ధర్మజ భీమ పార్థ నకుల సహదేవ
నామవిలసిత పాండవకుమార

తే. పంచకము స్నేహితులను బంధువర్గమెల్లఁ
గాంచి గౌరవముం బొంది గౌరవించి
క్షేమలాభము లడిగియుఁ జెప్పి యుచిత
రీతి నక్రూరుఁ డటఁ బ్రవర్తించి మించె. 163

గీ. పరమదుర్మార్గులైననూర్వురుకుమారు
లంతరంగాంధమునకు నేత్రాంధతయును
గలిసి కర్ణాదిదుష్టులకానిమతము
ననుసరించెడుధృతరాష్ట్రుమనసు నెఱుఁగ. 164

గీ. కొన్నిమాసము లచట నక్రూరుఁ డుండి
తమ్మునికుమారులందు నంధప్రభుండు
కౌరవశతంబుఁ జూపెడుగారవంబు
నిశితదృష్టి విమర్శించె నియతుఁ డగుచు. 165

ఉ. ఆయుధము ల్ధరించు నెడ నశ్వము లెక్కెడునప్పుడున్ సహా
ధ్యాయులతోడ వస్త్రవిషయప్రతివాదము లాడువేళలం
దాయువుపట్టుమంత్రపరనాదులయందుఁ గుశాగ్రబుద్ధులై
ధీయుతు లౌచుఁ బాండవులు దివ్యయశంబును గాంత్రునిత్యమున్.

మ. ధనురాచార్యుఁడు ద్రోణసద్గురుని శ్రద్ధాభక్తులం గొల్చి యా
తనికిన్ మెప్పు దలిర్చుశిష్యు లయి శస్త్రాస్త్రప్రయోగాది స
ర్వనిగూఢార్థము లొప్ప నేర్చుకొని కౌరవ్యాళికన్నన్ మహా
ఘను లన్ఖ్యాతి వహింత్రు పాండుతనయుల్ కాంశప్రయోగంబునన్

చ. విసములు వెట్టి చంపఁ దలపెట్టిరి కట్టియు నీటఁ ద్రోయఁగా
నసము వహించినారు హతమార్పఁ దలంచిరి యగ్నిఁ గాల్పఁగా
గసి గొనుచుండ్రు పన్నగముఖంబునఁ ద్రోయఁ గడంగుచుండ్రు వె
క్కసపడి కౌరవాధములు గాదిలిబంధులఁ బాండుపుత్రులన్. 167

గీ. వారివారి చేష్టితము లక్రూరవిభుఁడు
నిశితదృష్టిని బరికించి నిశ్చయించి
తెలిసికొని పాండుపుత్రుల దీనతయును
నంధధృతరాష్ట్రిమత్సర మరసి యెంచి. 168

గీ. విదురమందిరమున కేగి విషయ మడుగ
వినతుఁడై తెల్పెఁ బూస గుచ్చినవిధాన
జరుగుచున్నట్టియక్రమచరితములకు
వేఁడికన్నీరు బొటబొట వెడలుచుండ. 170

ఉ. అని విధాలఁ గౌరవులకన్న బలాధికు లాప్తకీర్తిసం
పన్నులు పాండవేయులు కృపారహితాత్ములు కౌరవుల్ గడుం
బన్నము లెన్నొ కూర్చి పలుభంగులఁ గోతురు చేదుకాయలం
గన్నకుమారులంచె మమకారముఁ జూపెడు నంధరాజునున్. 171

క. అని విదురుఁడు వచియించిన
విని కటకట పడుచు దుఃఖవివశుం డగుచున్
జని యక్రూరుఁడు కొంతిని
గని యేకాంతమునఁ బ్రశ్న గావించుటయున్. 172

క. కన్నుల నీరము దొఱలఁగ
నన్నా! యని పిల్చి దుఃఖ మాఁగక తమిచే
మిన్నులు ముట్టఁ గలంగుచు
ఖిన్నత్వము నంది కొంత క్లేశము తొలఁగన్. 173

క. అన్నా వదినల కిప్పటి
కన్నన్ బన్నములు తొలఁగి యానందముతో
నున్నారా కన్నయ్యలఁ
గన్నులతోఁ గాంచుకొనెడుకలిమి గలిగియున్. 174

ఉ. అన్నివిధంబులం జెడితినయ్య కుమారుల నప్పగించియున్
నన్ను ననాథఁ జేసి నరనాథుఁడు స్వర్గముఁ జేరె భర్తతోఁ
జన్నది మాద్రి పృథ్వీపయిఁ జావక నిల్చితి నొక్కదాన నా
యన్నలు ముద్దుబిడ్డలకునై భర మోర్చి చరింతు సోదరా! 175

శా. ఆపుణ్యాత్ముఁడు పోయినంత మము నాహ్వానించె నీజేఁడు నా
కేపారంబును గానరాక వెడఁగై యేతెంచినా నిప్పుడి
కూపారంబున దూరియుంటఁ గడు నెగ్గు ల్సేయుచు న్నార ల
న్నా? పాపిష్ఠసుయోధనాదు లిట నీయల్లుండ్ర కెవ్వట్టునన్. 176

ఉ. కన్నులు విప్పలేని కసుగాయలు రెక్కలు రాని వార లే
యన్నముఁ బున్నముం దెలియనట్టి యమాయికు లెట్టికష్టలో
యన్న యనేక కష్టముల కాహుతియై పడరానిపాటు లె
న్నొన్నొ భరింత్రు దుష్టుఁ డయి యేర్చు సుయోధను కారణంబునన్.

ఉ తమ్మునిబిడ్డ లంచు దయఁ దాల్పడు రాజు కుమారు లెట్టి కృ
త్యములుఁ జేయుచున్న బదులాడఁడు కీడెడఁ జేయఁబోఁడు శు
భ్రమ్ముగ వారు వాడినది పాటయు నాడిన చాట యయ్యె మే
మెమ్మెగి జీవయాత్రఁ దరియించెదమో తలపోయు మగ్రజా. 178

ఉ. ఎన్నని చెప్పికొందు భృతిహీనపుజీవిత మయ్యె నయ్యయో
నన్నములో విషం బిడిరి యగ్గిని ద్రోయఁ దలంచి చేతసా
నన్ని దురాక్రమంబులకు నబ్బులు సాచిరి యిన్ని చేసినం
బన్నగశాయి పాపలకుఁ బ్రాపయి ప్రోచెడు నేఁటిదాఁక నున్. 179

క. పాము న్న యింటిలో వలె
మే ముండెద మిచట భీతి మేకొని యున్నా
మే మై పోదుము మాగతు
లేమో యేగడియ కేది పాట్లు కలుగునో! 180

గీ. అనుచుఁ గన్నీరు మున్నీ రైనకరణిఁ
దలరుచుండు నభాగ్యసోదరిని గాంచి
నంచితమ్ముగ లాలించి యనునయములఁ
దెల్పి యక్రూరుఁ డార్తిఁ గుదింపఁ జేసె. 181

శా. కుంతీదేవి యొకింత శాంతి గని యక్రూరుం డ్వాలోకించి ధీ
మంతుం డీవు సహోదరా! యనుజ నమ్మానింప విచ్చేసినా
వింతే చాలును నేఁటి కైన దయ నీ కిట్లయ్యె నద్దానికే
సంతోషించెద క్షేమమేకద సమస్తప్రాజ్ఞ లౌ బాంధవుల్. 171

శా. ఎన్నాళ్లైనదొ నేను వారిఁ గని నేనాఁటికిం గాంచనా
పున్నెం బుండ దటంచు నేడ్చితిని నాపుట్టింటి దీపంబు నె
న్నెన్నో బాధలు పెట్టి కట్టిడినృపుం డేడ్పించు నన్నాళ్ళనుం
బన్నం బీఁగినసాధువార్త విని తాపం బారె నక్రూరుఁడా! 172

గీ. ధాత్రిఁ బోలుకమాగుణధన్యురాలు
మావదినె దేవకీదేవి మానవపతి
కఱకుఖడ్గముచేఁ గన్న పురిటివారిఁ
గఱకఱం గోయ నేరీతిఁ గాంచె నొక్కొ. 172

ఉ. ఆతతవిక్రమక్రముల నల్లురఁ గూరిచి లోకవిశ్రుత
ఖ్యాతిని శ్రోత్రపర్వముగ నప్పుడు నప్పుడు విందుఁగాని య
ప్పూత చరిత్రులం గనెడుపున్నెము కల్గదు నేఁటిదాఁక నా
వ్రాఁతఫలంబు మమ్ము నెడఁబాపెఁ బురాకృతపాపరూపమై. 174

ఉ. పుట్టిననాఁడె యెత్తుకొనిపోయి కుమారుల నన్యుచేతులం
బెట్టెడుప్రాప్త మయ్యెఁ గని పెంచి సుఖించెడుకన్నవారికే
కట్టిడిబ్రహ్మ యిట్టికొఱగాములు బాములు తెచ్చిపెట్టి వా
కట్టులు గట్టియుండ నికఁ గాఁగలవారము చేయ నేమి యయా. 175

మ. మనలో నెవ్వరిపోల్కలో నదినవా ? మాయన్నవా ? యుగ్రసే
నునివా ? యవ్వవ? నివ నావ? యెటు లున్నో! బాలకృష్ణుండు రా
ముని నె ట్లేనొకొ! మేనిచాయలెటు లొప్పున్ సోదరా! వారి లో
చనపర్వంబుగఁ జూడఁగోరెద మనస్తత్త్వంబు నిత్యంబుగాన్. 176

గీ. నిన్న మొన్నటిదాఁకను బన్నములను
బడిరి వసుదేవదేవకు ల్వారిఁ జూడ
వీలుపడఁ దయ్యె మందలో బాలు రుండి
నాఁకలే వెలిఁగసు విఁ కెట్లు చూడఁగనుట. 177

శా. బాలప్రాయము దీరిపోనిపసిపాపం డౌఁ గదా కృష్ణుఁ డె
ట్లాలోకోత్తరవీరకేసరిని సంహారంబు గావించెనో
కాలుం గాలును జేయి చేయి దునుక ల్గావించి మర్దించెనా ?
కాలాగ్నిం బడ నీడ్చి మాడ్చెన శిఖన్ దండించి దండించెనా? 178

ఉ. బక్కకయంగముం దఱిగి యొత్తుగఁ గారము మెత్తి దేహముం
జెక్కలు దీసి బాడిసను జెక్కుచు గ్రుక్కియున్నచోఁ
జక్కనిసారమా నతఁడు సల్పినపాపము లొక్కటొక్క శే
లెక్కకు వచ్చి వానిఁ గబళింపఁ గలంగెడుఁ జచ్చునప్పుడున్. 179

వ॥ అనినవిని యక్రూరుండిట్లనియె 180

శా. తల్లీ యన్ని యెఱింగి పల్కెదవు చింతల్ సౌఖ్యము ల్భాగ్యమై
చెల్లుం గాని నివారితంబు లగునా ? జీవించియు న్మేను నీ
యిల్లుం దిద్దెదు ప్రాప్తిఁ గాంచ మిఁక శ్రీకృష్ణుండె మీ కండయౌఁ
జెల్లీ చెల్లని దుష్కృతంబులను భంజించు న్నిమ్ముం బ్రోచెడున్. 181

చ. అతఁడు త్రిలోకనాథుఁడు దయాపరిపూర్ణుఁడు కొల్చువారి సం
తతము భరించువాఁడు ఋజుధర్ములపాలిటివాఁడు సర్వదు
ర్మతుల వధించువాఁడు పరమాత్ముఁడు శ్రీహరి కృష్ణుఁ డమ్మరో!
సతతము గంటి ఱెప్పవలె సజ్జనమాన్యులఁ బ్రోచు నెప్పుడున్. 182

ఉ. అమ్మహనీయుఁ డంపినఁ బ్రయాణ మొనర్చితి నింతనట్టు మీ
యమ్మలికంబు దీరెడు గుణోత్తరు లైనకుమారు లీవునున్
సమ్మతి నొంది యుండుఁ డిట సర్వము చెప్పెద నేను బోయి శీ
ఘ్రమ్ముగ వచ్చు వాఁడు కొఱగాములు బాములు దీర్చు నమ్మరో!

చ. జనపతి కంసరాజునకు జంకి తొలంగినవృష్ణిభోజులన్
మనకులబంధు లెల్లరను మక్కువతోఁ బిలిపించి పస్తునా
హాన ధనగేహభూవసతు లన్నియొసంగి సమాదరించి తా
చినమహనీయబాంధవుఁడు శ్రీహరి కృష్ణకుమారుఁ డమ్మరో! 184

శా. నీమేనల్లుఁడు లోకబాంధవుఁడు నిన్నే గాక తన్నెవ్వఁ డే
మేమార్గంబునఁ గోరి చేరెడికొ యట్లే వాని చారిత్రలో
కేమంబు ల్దయచేసి ప్రోచఁ గరుణాసింధుండు దుర్యోధనా
ద్యాయాంధ్యమ్ము లొలంగఁజేయు మరి సంధానించు ధర్మంబునున్.

ఉ. స్త్రీహృదయంబు తేటపడ శ్రీపతి యవ్వరిపోల్కి యంచు స
న్నేహముతోడ నడిగెదవు చెప్పనదేమి త్రిలోకమోహనుం
డాహరి యామనోహరుని కాతఁడె సాటి స్వరూపవిక్రమ
వ్యాహృతులందు రాముఁడును నట్టె తలిర్చుఁ బతివ్రతామణీ! 186

శా. లీలామానుషదేహధారి యగు లేలీతల్పుఁడే కృష్ణుఁ డా
వ్యాళాధీశుఁడె రామభద్రుఁడు ధరాభారంబుఁ బోకార్పఁగా
నాళీకోద్భవుఁ డాదిదేవతలవిజ్ఞప్తుల్ ప్రపాలించి యీ
భూలోకంబున దేవకీతనయుఁడై పుట్టొందినా రమ్మరో! 187

చ. అదితియె దేవకీరమణి యానకదుందుభి కశ్యపాఖ్యుఁ డా
యదుకులవర్ధనాంచితులునై జనియించిరి రామకృష్ణు లొ
ప్పిదముగఁ దొల్లి విష్ణునెడ ద్వేషము చావని కాలనేమియే
మదయుతుఁడై నకంసుఁ డగు మానినిరో తగ నాలకించితే! 188

మ. యమునావేగము సంహరించె శిశువై యాపూతనం జంపె వి
క్రముఁడై బండిని బెండుఁ జేసెఁ దృణునిం గారించెఁ గంసావనీ
శుమహామంత్రుల దర్పమార్చె ఖలులన్ శోధించె బాధించె నొ
ప్పుము లెల్లన్ సడలించి మించెను బరబ్రహ్మంబు తా నాటచేన్.

ఉ. ఎన్నని చెప్పవచ్చుఁ బరమేశ్వరుచిత్రము లన్ని వారికే
మన్నికగాని యల్ప మగుమానుషబుద్ధి కగోచరంబులౌ
బన్నగరాజు నొంచుటలుఁ బట్టపుటేనుఁగు ద్రుంచుటల్ మద
చ్ఛన్నుల మల్లవీరులను జంపుట సాధ్యమె పిన్నవారికిన్. 190

ఆ. వె. గొడుగువోలె నెత్తె గోవర్ధననగంబుఁ
బిడుగువోలె మొత్తె దుడుకుఖలుల
జేయనట్టిపనులుఁ జెడనట్టికుజనులు
లేరు సాధువులకు లేదు కీడు. 191

సీ. పాతపాసినంగోహపుపాత్రములటు
కాంతఁ బొడిచినఁ జావనిరోతు లేడ
లేఁతచేతలఁ దిన్నారిపోతమేడఁ
కైతతో మొత్తుచును జిత్తు సేయు టేడ? 192

ఆ. వె. ఒడలు జలదరించు నో తల్లి నీప్రశ్న
విన్నఁ గంసమరణవిధముఁ గూర్చి
వీరపత్ని వీవు వీరమాతృత్వంబుఁ
బడయఁగలవు శుభము దొడరు నీకు. 193

తే. గీ. అయుతగజబలుఁ డైనకంసాననీసు
కరినపాషాణసాదృశ్యకాయమందు
వడవడవడంక కున్నట్టిభాగ మొకటి
లేదు భయరాక్షసియ కబళించె వాని. 194

ఉ. కంసుఁడు కృష్ణరూపమును గాంచినతోనె ప్రకంపనోగ్రవి
ధ్వంసితవృక్షకాండము విధమ్మున నేలకొరింగిపోయె నా
శంసల వీడి దుర్మదనృశంసులు పొందుననంత చింతలున్
హింసలుఁ జెందియే మడిసె హీననృపాలుఁ డవార్యభీతుఁడై. 195

మ. అది యేఘోరనితాంతపాపభయమో యావేశమో దుఃఖమో
మద వేదండబలుండు భంజనకళామాన్యుం డఖండప్రతా
పమురాలోకుఁడు కంసరాజు బడుగై ప్రాణాలపైఁ దీపిచేఁ
బ్రిదులం బాఱెఁ గలంగెఁ దూలిపడెఁ బూరి స్మ్రెసెఁ దారాపచుఁ[illegible].

చ. బిరబిర నేగి పీఠిని గుభిల్లునఁ గూలి కలంగుచున్న యా
నరవరు కేశపాశమును నందకులాభరణంబు పట్టియున్
జరజర యీడ్చి గుంజి దిగజారిచి భూరిపరాక్రమక్రమ
స్ఫురణఁ దనర్చెఁ గంసపతి భూమిఁ బడెన్ గను మూసినంతలోన్.

శా. చెల్లీ! అల్లునిబాహువిక్రమబలోత్సేకంబుల న్వింటివా?
మల్లాధికులు డుల్లిపోయిరి మహామాతంగ మార్తాంగ మై
చెల్లెం గంసునితమ్ము లెల్ల రొకళై జేజేల వీక్షింప వె
ల్వెల్లం బాఱుచుఁ గూలినారు సుడిగాలిన్ భూజముల్ గాఁగనై.

ఉ. అన్నిటికన్న మిన్న యగుసద్భుత మున్నది ము న్నొకప్పుడున్
విన్నది కాదు కన్నులకు విందుగఁ గన్నది కాదు సోదరీ!
వెన్నుని చిత్రవృత్తములు వేద్యము కావు ప్రపంచభీకరుం
డన్ననృపాలుఁ గీడ్పఱచె నాత్మసకే [illegible] స్వర్గసౌఖ్యముల్. 199

ఉ. ఎంతదయాళుఁ డౌనొ హరి యేమని చెప్పుదుఁ దల్లి! దుష్టభూ
కాంతుఁడు కంసుఁ డట్లు నిజకాయము వీడినయంతనే ప్రభా
వంతముగాఁ జెలంగి నరపాలునిశీర్షము వీడినట్టి స
త్కాంతి యొకండు తత్క్షణము కంజదళాక్షునిఁ జేరె లీనమై. 200

ఉ. అన్నిటి కన్నియుం దెలియనయ్యెఁగదా హరి కృష్ణుఁ డుండగా
నున్న భయంబు లేదు దురితోద్ధతు లైనసుయోధనాదు లే
పన్నగడ ల్పొనర్చినను భంగమె భీతిల కమ్మ వెంటనే
పన్నగశాయి నంపెదను బాధ లడంచు నతండు మీకునున్. 201

—* అక్రూరుఁడు ధృతరాష్ట్రునితో మాట్లాడుట *—

గీ. అని సమాశ్వాసవాక్యము లాడి కొంతి
ననునయించి యక్రూరుఁడు వెడలి యంతి
పురమునం గలధృతరాష్ట్రు దరియ నేగి
సత్కృతుం డయి కుశలము ల్సంప్రదించి. 202

ఉ. నేఁటికి మిమ్ముఁ గాంచుటకు నీరజనాభుననుగ్రహంబుచేఁ
బాటిలె నుత్తమోత్తముఁడు పాండునృపాలుఁడు ముద్దుకుఱ్ఱలన్
బాటలగంధిని న్విడి దినంబున కేగెను బ్రాప్తభోగ్యముల్
దాఁటఁగలేము కర్మపరతంత్రులు జీవులు మానవోత్తమా! 203

ఉ. ఎందఱు పుట్టుచుండి రిల నెందఱు చత్తురు ప్రత్యహంబుం
జెందఱు కష్టమందెద రిఁ కెందఱు సౌఖ్యముఁ జెందుచుండ్రు వీ
రిందఱు గాంచుచుండియును నెందుల కీవ్యతిరేక మార్గము
ల్చెందెదరో యటన్నమతిఁ జెందరు జీవులు మానవోత్తమా! 204

మ. తన కారోగ్యమునుం జిరాయువును చందంబై దురాశాహతిం
దనతో సర్వసమానతల్ గలుగుభూతవ్రాతముం బ్రేమతోఁ
గనఁబో రన్యుల యున్నతు ల్విని రహంకారంబు ప్రేరేప సా
ధనసంపత్తులతోడ సిద్ధు లయి చిత్తభ్రాంతులై దుర్మతుల్. 205

చ. పరిమితసత్త్వ మీపృథివిఁ బ్రాణులనేకులు పుట్టుచుండుటల్
మరణముఁ జెందుట ల్విధి నియంత్రితధర్మము సృష్టిజీవు లొ
క్కొక్కరికొఱకే సృజింపఁబడి కార్యము దీర్పను సర్వజీవులుం
బొలసి తదీయకర్మఫలముల్గొనఁ గాంచెదమో కుభూవరా! 206

గీ. జనుఁడు ధర్మార్థకామమోక్షము లనియెడు
నాల్గు పురుషార్థములను బూర్ణముగ నొందఁ
దలఁపవలయును గాని యాద్యంతశూన్య
మధ్యఫలములఁ గోరుటె మంచికాదు. 207

గీ. అర్థకామము లివి యవశ్యమ్ము లయ్యు
ధర్మరక్షణ లేకున్నఁ దనరఁబోవు
ధర్మమే మోక్షపదవికి దారిసూవె
యధిగమింపఁ బరఖ్యాతి యౌట నిజము. 208

ఉ. ధర్ముఁడు భూరివిక్రములఁ దమ్ముల నల్వురఁ గూడియుండు నే
కర్మఠుఁడేని యగ్రజునిఁ గాటియఁబెట్టఁ గనిష్ఠపుత్రకుల్
మర్మములూఁకఁ దస్కరులమాత్రి గలంత్రు నృపాగ్నిచోరులై
దుర్మతి నోర్చి చేర్చెదరు దోర్బలశాలురు వాని సోదరుల్. 209

చ. అనుదినముసంబు ధర్మనను నండగ నిల్చి నృపాగ్నితస్కరుల్
పనుపులు సేయుచున్నను దమభ్రాత నెవండు తిరస్కరించు న
య్యనదను జోగసోదరు లహాంత హరింతురు ప్రేమ్చిలించి త
ద్ధనము హరించు రాజు కృతధర్ముఁడు వహ్ని దహించు శేషమున్.

మ. మనుజేశా యివి ధర్మసూత్రములు ప్రామాణ్యంబుగా ధర్మపా
లన మెవ్వాఁ డొనరింపఁడో యతఁడు దుర్లాభంబు లాసించు దు
ర్జనుఁడవ్వాని సమస్తముం గడచు భిక్షావృత్తిఁ జేపట్టి యె
చ్చినమం గాకులు ముట్టి పుర్వి నతనిం జీవన్మృతుం జండ్రగో. 211

ఆ. వె. పాముబ్రదుకు లెంత ఫలవంతమైయున్న
ధర్మబాహ్యబ్రదుకు తాఁగ్రొత్తంబు
పుట్టలోనఁ జెదలు పుట్టదా గట్టదా
పేర యూరఁ బొగడి మెప్పు జగతి. 212

గీ. తేలు తే లన్నఁ జెప్పు తే తె మ్మటన్న
విధముగా నీతిబాహ్యజీవితము సూవె!
యదను దొరికినఁ జనుముటె యాశయంబు
కరముఁ బొందరు వానిపై ధరణి జనులు. 223

ఉ. నాలుగునాళ్ళ నాటకము నశ్వరమైన ప్రపంచరంగమం
దేలవలేశమో సుగుణ మెంచి చరించుట లెస్స యందుకుం
గోలని హేయజీవితము భూభర మయ్యెడు శాశ్వతంబుగా
నోలము నుట్టి గట్టుకొని యాఁగెడువారలు లేరు భూవరా! 214

ఉ. ఎందఱు పుట్టి రీజగతి నెట్టిమహాక్రియ లాచరించి రే
చందము నంది రాజ్యములు స్థాపనఁ జేసిరి పుచ్చునక్కయుం
గొంచెరో వెంటఁ గట్టుకొని పోయిరో వెంబడి మంచిచెడ్డ లే
చెంగునుగాక మానవునిఁ జెంద నవేమియుఁ జచ్చునప్పుడున్ 215

శా. బాహా యింతకుఁ జెప్పవచ్చినది యీపాపిష్ఠభోజేంద్రుడు
ప్రాణంబుల్ పరిణామమునే ఖలుఁడు నై బాధించి బాధించి కో
పావేశంబున లోకకంటకుఁడు నై పాలించెఁ గొన్నాళ్ళహం
భావం బీఁగి నశించెఁ గృష్ణవిభుఁ డే వానిన్ వధించెం జుమా! 216

శా. ఏలో మాటలధోరణిం బలికితే నీ వన్యథా యెంచఁగా
రాదయ్యా ధృతరాష్ట్రభూరమణ ధర్మాధర్మరీతుల్ నయ
ప్రాపుర్జ్ఞానములుం దదీయఫలముల్ భాషించినా నింతగా
నే దెల్లిన రసుఁడఁ జే కలఁడు నా కేలా వృథాలాపముల్. 217

ఉ. ప్రాజ్ఞుఁడ నీవు లోకపరిపాటిగఁ జాటితి నట్టిమాటలన్
విజ్ఞత సర్వపూర్ణ మయి విస్తృతమాట లెఱింగియుండు వ
ల్లిజ్ఞులకైనఁ దెల్పనగు నన్నివిధాల నఖండశేముషీ
ప్రజ్ఞఁ గలట్టినీయెదుటఁ బల్కుట చుల్కన మాట గాదొకో! 218

చ. పెనుకులభూషణా యనుజుఁ గోల్పడి యంతట రాజ్యకర్తవై
ధరణిని నేలుచుంటివిక దా యిది ధర్మమొ కాదొ యేదొ నీ
వెఱుఁగకపోవు పెద్ద వయి యేలెదుగాక ప్రజానురంజక
స్థిరమతి వౌచుఁ బాలనముఁ జేయుట లెస్స యశఃప్రదం బగున్.

మ. ప్రజలే రాజ్యము రాజ్యమే ప్రజలు సంబంధమ్ము లీరీతి వి
శ్వజనీనానుమతంబు నై నెలయు ప్రాజాపత్య మాసించు నే
నృజనుం డైన గ్రహింపఁ బోలెనని ప్రాజ్ఞుల్ మెచ్చ రాజ్యంబుఁ బూ
ని జనానందకరంబుగా మనుపు మిఁకా నీధర్మ ముర్వీశ్వరా! 220

ఉ. బంధుగులందు సర్వసమభావము నంది చరింతువేని యా
నందముఁ జెందుఁ గీర్తియు. దనంత వరించును ద్వేషబుద్ధి నో
చందమునం బ్రవర్తిలిన సర్వవిషంబునకన్న మిన్నయై
కుందు ఘటించు జీవితముఁ గూలఁగఁ ద్రోయును రోయు లోకమున్.

ఉ. తమ్మునిబిడ్డలందుఁ దయఁ దాల్చుము కన్నకుమారులట్లుగా
సమ్మతి చూపుచుండు మవిచారకుమారశతంబు దుష్టమా
ర్గమ్ములు గ్రమ్మరింపుము ధరాసతిఁ బోలినగొంతిదేవి తా
పమ్మను దీర్ఘపుఁజిచ్చు కుమారశోకశంబు సతంబు నిల్వఁగన్. 222

శా. ఏనో కొన్నిదురాగతక్రియలు గావింపం బ్రయత్నించుదు
ర్జ్ఞానం బందె సుయోధనుం డనెడుదుర్వార్త ల్వినన్వచ్చె న
య్యావేగంబును దీర్ప నింతటనె మొక్కై సంగకున్నంత ప్రమా
దై నంగన్ సరిపోఁబునా కురుపతీ న్యాయంబుఁ బాలింపుమా! 223

ఉ. బాలురచాపలక్రియలు పాలకుఁ డెప్పటి కప్పు దిద్దుచుం
జాలిన ధర్మబోధనము సల్పకయున్నఁ జికిత్స లేనియా
భీలకుజాభిధానమున వృద్ధి యగున్ దల మీఱు నేప్రమో
గాలకు బోఁగిరాదు కలకాలవిషానలసామ్య మయ్యెడున్ 224

ఉ. చిన్నలు వీరు నాఁగు పెరభీతులఁ గానను చాపలంబుచే
నెన్నొకయనర్థము ల్సలుప నెంతురు పెద్దలు వాని నన్నిటిం
జిన్నతనంబునందె సరి సేయుట మేలగునయ్య రాజ! యో
మన్నఁ బ్రయోజనంబు గన మంతకు నంతకు రెచ్చిపోవుచోన్. 225

ఉ. చర్వితచర్వణంబు లిఁకఁ జాలును జెప్పనదేమి బావ యే
పర్వము పుచ్చినం దెలపపాలకె చెప్పఁడినంబు పుట్టుటల్
సర్వవిధాలఁ దుల్యముగ నాఁకతిచా యశ పూను గానిచోఁ
బర్వెడుదుర్యశంబు పెరవారలు కాదు కురూరపాండవుల్. 226

సీ. పోయి వచ్చెద నో బావ! పుత్రులందు
సర్వసమధికారముగ జనుఁడ వౌట
నింతఁ జెప్పితి నాలోఁచిపంతవలికుఁ
దప్పఁ [illegible] వలదు. 227

వ. కురుకులవంశగౌరవము గోరెడువారలు గాన నే దయా
పరు లయి రామకృష్ణు లిటు పంపిరి నన్ను హితంబు దెల్ప నే
నెఱింగినయంత దెల్పితి నిఁ కిందు నవాచ్య మెద్దేని బిట్టుగాఁ
గోఱిలించో క్షమింపఁదగు దొడ్డమతిం గొనఁబోలు భూవరా! 228

చ. అని విని రోషభీషణుఁడు నై చెలరేగియుఁ గృష్ణుభీతిచే
మనమున మూఁగుచుండ నొకమాటయు నూఱు వచింపఁ బోక కిం
చనుఁ డయి కొంత తాళి నిరసప్రతిభాసిలభాషణంబులన్
మనసునఁ దాఁకి వచ్చినటు మంచితనాన వచించె భూపుఁడున్. 229

ఉ. ఈవు వచించినట్టిపరమేశ్వరుఁడే తగినంతబుద్ధి చి
త్తావరణమ్ములో నిలిపె ధర్మ మధర్మము నేర్పరించుచు న్
ద్యావిషయంబులం దయిన నంతయొ యింతయొ లేకపోవ దీ
భావము లేడ నేర్చితివొ బావ ప్రమాదవినోదమేయగున్. 230

ఉ. ధర్ముఁడు ధర్మరాజగునొ తప్పరసోదరు లోకవల్లభా?
యర్మిలి రాజసోదరులయట్టిడు నర్జునుఁ డేమొ? వహ్నిగా
ధర్మసితోడునీడ యగుతమ్ముఁడు భీముఁడు కాఁడొ? యేఁటికీ
మర్మవిధానము ల్దగినమాటలఁ జేటు వచింపరాదొకో 231

శా. ఔరా! యెన్నివిధాలఁ బల్కితివి నీయుక్త్యంతరన్యాసముల్
నారాసారవినోదశేషపదభాషల్ కీర్తిగోష్ఠముల్
కారాగారపుమాటతీరులును నేఁగాములాతో నైన నెం
తోరాద్ధాంతముఁ జేయఁగల్గెడివి నాతోఁ జెల్లునా భూవరా! 232

ఉ. ధీనముఁ డెవ్వఁడేని నిజదీధితి సత్యపదార్థవిజ్ఞతం
భావనఁ జేసియే పలుకుఁ బల్కుఁడు నీవలె నోలి లాహిరీ
భావనిసర్గచంచలవిభావరసోక్తులు పల్కుచో నహం
భావహరావమానపరభావము సేవన మాట నెంచెడిన్. 233

శా. ఏలా గద్దరిమాద్దు దిద్దెదవు నీకే కాని కౌంతేయులం
దేరా గ్యనుగతానుకూల్యవిధు లేవీ మాకు శేవేమొ కా
దా శిష్యాసులు నేఁటి కూడిపడెనయ్యా మీకు విన్నాన్నవే
మూలం గాలములం దడంగినవొ? గుంపు ల్గొండె నిప్పట్టునన్. 234

శా. ఏదో యున్నది యూఁతగోల యనియెన్నే దానిసంబంధమై
ప్రాదుర్భావముఁ జెందియున్నబిరుసౌభాగ్యానువాదంబుచే
కాదా యింత తెగింప గుండె యగునా కానారమా నీది నీ
నాదప్రోద్ధతు లెల్లఁ దెల్ల మగుబావా! యింకఁ జాలింపుమా! 235

ఉ. గుండెలు దీయుబంట వయి కొంకక జంకక కూడిరాని హో
మొండివితండవాదములమూటలు విప్పితి వంతబోకయున్
ఖండితవాదివై పిరికికండను గానని చండబండనో
ద్దండుఁడ వై వచించితివి తాళని పోలని నీచసామ్యముల్. 236

ఉ. ఆరవప్రాణమై తనువు నందె పదాహ్వదమూపస్థుఁడై
స్మేరముఖేందుచంద్రికలఁ జిందుచు న న్నెడఁబాసి పోనినా
పారిమితమ్ముకజ్జులఁట కొందల మందెదరంట సారికై
తీపుపుఁ జెప్పవచ్చితఁట తియ్యనిమాటల దమ్ముమట్టులన్ 237

శా. నీనామాటలతారతమ్యములనిర్ణేతల్ మహాభీరుతే
కానీ యీతెరచాటు భాగవతరాగాలాపన త్సేచు మా
పై నేమించెదుచానసే యగుదురా బావా! సమానాగ్రహా
స్థానంబు ల్గలసీవు వచ్చితివి ప్రస్తావిచిత్రోద్యోగివై. 238

శా. కుంతీదేవికి నెందు లో టనుచు నాక్రోశింపుచో నాంగ నే
కాంతంబందు వినోదకేళికలఁ గాలించుచా షణ్ముఖాలం
దంపేలీయుట కేరి కోనా తనపం పంపింపఁ గాఠింప గా
నింతో యంతో స్వాతంత్ర్య మున్నదికదా నేలా పగ ల్గిన్నవో 239

క. కడుపు దీపి నెఱింగినకన్నతండ్రి
కొడుకులన్ ముద్దుసేయుట కాదే మొ
చెడుఁగులో మంచివారలో స్నేహాబుద్ధి
విడుట తలమీఁకుపసి నాకుఁ గొడుకులందు. 240

క. కౌరవులుఁ బాండవులు రెండుసు నాకు
దేని కోసము వచ్చిన నిట్లు నాకె
కాలవశమునఁ గలిగెడుకలత సేను
దీర్చఁగా నేను బినుతెయు ల్గిద్దనేను. 241

మ. ఇఁక రాజ్యంబును గూర్చి తెల్పెదను నా కేలేనియూహాస్క మా
మకసోదర్యున కెట్లు వచ్చు నరె సామ్రాజ్యంబుఁ బాలించు నా
యకుఁ డై వచ్చినవా నిపుత్త్రకులె రాజ్యార్హు లౌదాయందు వే
మొ? కుమారు ల్గనువార లైనపుడెగా మోజు ల్విలోకించుటల్. 242

మ. ధరణీపాలుర కైన నివ్విషయసందర్భంబు లర్థం బగున్
గురువంశాగ్రణి నయ్యు నంధుఁడను నాకో సంబె నాతమ్ముఁడీ
ధరణిన్ బాలన సేయఁగాఁ దొడఁగెఁ బ్రత్యామ్నాయధర్మంబునన్
జనమానస్థుఁ డెందె నాతఁ డిఁక నాసత్త్వంబు నెవ్వారి దా? 243

క. తెలపియు: దెలియని పల్కులు
పలికిన ఫల మేమి కృష్ణ ప్రశ్నించినచోఁ
దెలియును గూలంకషముగ
నులికిపడిపఁ దీరునొక్క యుద్యోగంబుల్. 244

తే. గీ. అయిన నొక్కమాట నాడెద నక్షర
సగము తెలివి నలన సుగము కలదె
తెలిపి పలుకనలయుఁ దెలియనిచో నోరు
దెఱవరాదు బుద్ధి గఱపరాదు. 245

శా. అక్రూరా! యిటు లాడినా నని మనోవ్యాకోలతన్నొమ్ము మీ!
ప్రక్రాంతార్థము లెన్నఁడేని యిటులే బాధింపఁ గౌంతేయులం
దేక్రౌర్యంబును లేనినన్ను గడున్ హీనాతిహీనంబుగా
నాక్రోశించుట నింతచేటగు నిదేన్యాయంబొ యూహింపుమా.

శా. నీవాక్యమ్ములలో విశేషములు విన్పించెన్ శ్రవఃపర్వమై
యేవో స్పష్టము కావు గాని మఱప ల్లెల్లెఁగెనో మాయమై
బావా తప్పఁ దలంతువేమొ విను మేప్రారబ్ధకర్మంబొ కా
నీ వాత్సల్య మనంత మూ సుతులపై నే దెల్లు వాటిల్లినన్. 247

మ. ఎవ రేరీతి నపోహలం గనిన నాయీమేనితోఁ బుత్రబాం
ధవవైముఖ్యముఁ జెందనేర ఖలులో ధర్మాత్ములో దుష్టులో
యెవ రైనన్ సుతులే ప్రయోజకులు కాకి గాకపోని పరా
భవ మేనాఁడు సహింప వారికొఱకై ప్రాణాల నర్పించెదన్. 248

ఉ. ఉన్నయథార్థముం దెలుపుచుంటిని యాదవసింహ! వాక్యముల్
మన్ననఁ జేతు పాండవులు మాత్రము నాకుఁ బరాయివారలా?
యన్నివిధాల నాకొడుకులంతటివారలు వారి నెన్నఁగాం
గన్నడఁ జేయఁబోను మమకారముతో నయగార మాడెదన్.

మ. హరి కృష్ణుండసు సమస్తజీవులకుఁ దా నాధారమై యుండి యె
వ్వరి కేదారి యనుగ్రహించునొ యదే వర్తించు వైకల్పిక
స్ఫురదాదర్శము లస్థిరంబు లగు నచ్చుం బోవు సౌదామనీ
కిరణప్రసృతమై తనర్చు నడఁగున్ గీల్గొల్ప నా కౌనెగా! 250

ఉ. పుట్టుకతోడనే గుణము పుట్టును పూర్వకృతానుబంధమై
యట్టి విధాతయున్నుదుట నయ్యయిగీతుల వ్రాయునందు సిం
కెట్టులఁ దప్పవచ్చుఁ బరమేశ్వరలీలలు దాఁటవచ్చునె?
కట్టడిఁ జేసి పుత్త్రకులఁ గాఁచియుఁబెట్టుటకాక మిత్రమ! 251

గీ. వారివారికర్మంబులు వారివారి
వెట్లు జరుగునో జరుగనీ యేల చింత
చక్కదిద్దుతలంపులు సాగఁబోవు
లేదు మార్గాంతరము లవలేశమేని. 252

గీ. అని వచించిన ధృతరాష్ట్రు మనసురీతి
దెలిసి మఱుమాటఁ బలికిన ఫలముగాంచ
మనుచు నక్రూరవిభుఁడు నెమ్మనమునందుఁ
గలఁత నందియు మెల్లగాఁ బలికె నిట్లు. 253

క. సెలవయ్యా! కురునాయక!
తెలిసె న్నీమనసు నీమతికి నెది ప్రియము వ
ట్టులె సేయు మన్నిటికిఁ బయిఁ
గలఁడు గదా యొకఁ డతండె కార్యములెన్నన్. 254

గీ. అనుచుఁ బీఠంబు డిగ్గి ప్రణామమొనర
బంధు నక్రూరుని న్నిలిపి యంధరాజు
సానునయవాక్యములఁ బల్కి చాలవసన
భూషణప్రతతి నిడి సంతోషి యగుచు. 255

క. బావా నావచనములుగ
శ్రీవసుతోఁ దెల్పవగును శ్రితమందారం
దేవిధిఁ గూర్చిన నావిధి
తావలమై జరుగుః ధప్పఁ దగ దెవ్విధినిన్. 256

గీ. పాండవులు కౌరవులు నాకు రెండుకనులు
దేని కేకీడు వచ్చిన హాని నాకె
యని మనంబునఁ దలపోసి యహరహంబు
వారిఁ బోషింతు నను ము శ్రీవరుసతోడ. 257

క. తనమేనత్తను గొంతిని
దనయులతోఁ బాటు గన్నతనయవిధముగా
ననయము గాపాడెద నని
మనవిగొనఁ జెప్పుము ప్రియమ్మునై హరితోడన్. 258

మ. అనిన న్నవ్వివినోదసంగతముగా నక్రూరుఁ డోబావ నీ
కనులట్లే కనిపాండుపుత్త్రకులనుం గౌరవ్యులన్ సర్వదా
మనుపన్నేర్తు వటంచు గొంతిని సదా మన్నించి యట్లే ప్రయో
జనముం గూర్చెద వంచుఁ జెప్పెదను గృష్ణస్వామితోఁ జెప్పకే. 259

వ. అనెడు భావార్థము గ్రహించి కటకటంబడి ప్రారబ్ధకర్మమువలన నంధుఁ
డైతిని లోకసామాన్యముగ దెల్పు పలుకు లాలించి సోల్లాసములవచించుచునని
యాలోచించి ధృతరాష్ట్రుండిట్లనియె. 260

శా. బావా! నీసమయానుకూలకుశల ప్రావీణ్యసోల్లాపముల్
తీవెల్లాగెను బంన్లు పండె ఘనమై దేదీప్యమానంబుగా
నో వెల్గొందువిశాలనేత్రముల నాలోచింపనే లేవు నే
నానందింతుండపు గ్రుడ్డి నేను హృధయాంధం బొందుదీవిట్లుగన్. 261

క. ఇంతే భేదము మనలోఁ
గాంతువు సకలంబు నీవు కనులన్నేనో
యంతశ్శ గాంచెద నగుటల్
స్వాంతములఁ బనేస్పుఁ జేయుఁజాలెద నరిగిన్. 262

ఆ. వె. కాన వోట వరుసపాడిగా నచియింతు
వంతె గాని పసుపనూడి తనను
గనులు లొట్టపోవ మన సట్టులే యూన
తెలిసి పలుకుమయ్య దేవుతోడ 263

వ. అనిన నక్రూరుం డిట్లనియె 264

క. తుదిలో దాఁగిలిమూతలు
పదసూపముగా నొకప్డు బయటపడునవన్
జమునను లందఱు కొంగలు
నదియేమో యనుచు భ్రాంతి నందితి బావా! 265

క. తెలిసినవిషయము లన్నియు.
బలికెద నాకొలఁది కృష్ణభగవానునితో
తెలిసియుఁ దెలియనిపలుకులు
పలికినఁ జేటౌనొ యేమొ పలుకంగనేలా? 266

వ. అంతెగాక 267

మ. ధరణీరాజ్యము మాది మా దని తొడల్ ధట్టించి ధట్టించి మ
త్సరసామ్రాజ్యపదమ్ము లేలుకొనుసూరమ్మన్యు లేమైరో యం
దఱ్ కేదో సుఖకారి కాచరమసిద్ధాంతం బవార్యం బనన్
బరమార్థం బొకటే స్థిరంబు, సుఫలప్రాప్తంబు భూమీశ్వరా! 268

ఉ. భారతవీరకేసరులు పండితమన్యు లచక్రవిక్రముల్
భూరియశోవిశాలు రసుపూజ్యులు ధార్మికు లెంద తెందరో
ధారుణి. బుట్టి వచ్చిరి, స్వధర్మము. గర్మముఁ దీరినంత నె
వ్వారును నిల్వబోవ రిటఁ బాపముఁ బుణ్యము రెండు దక్కఁగన్ 269

మ. ధృతరాష్ట్రావనినాయకా! విను వచశ్శ్రీయుక్తులన్నన్నుఁ బో
లుతటస్థుం డిల పేఁడు పేడను నుమల్ పోలంగ నీహా స్మితా
స్మితభావళి చెప్ప నెందు సిరి నీదే రాజవృత్ నీవెపో
ధృతరాష్ట్రుం డనునార్థకాంక్షితము నీకే కాక యెవ్వానికో. 270

సీ. పోయివచ్చెద నోబావ ప్రార్థకగుణ
గానుము నీబంధుబంధు వక్రూరుఁడునైనిఁ

చెప్పి యున్న క్షమింపుము తలఁపవలదు
జ్ఞాని నీవు చెప్పెడు దేమి చనట లేము. 271

క. అని పయనం బై యానతి
గని కుంతిగృహంబుఁ జొచ్చి కలసంగతులన్
వినిచి రథం బెక్కియు ద
త్క్షణమే చనె మధురఁ జేర సౌమ్యుఁడు కడఁకన్. 272

మ. చని యక్రూరుఁడు రామకృష్ణులకు విస్పష్టంబుగాఁ గౌరవేం
ద్రునితోఁ దాను వివాదబాధ్యుఁ డగుటల్ దూరీకృతార్థానుభా
వనసోన్మాదవిలాపముల్ సుతులదుర్వ్యాపారంబు కుంతీసతీ
వినతుల్ పాండురకష్టము ల్వినిచె దీపింపంగ భావోన్నతుల్. 273

—* జరాసంధుఁడు శ్రీకృష్ణునిపై దండెత్తుట *—

శా. శ్రీకృష్ణుండు మదాంధకంసపతి శిక్షింపం జలంబూని స్వే
చ్ఛాకల్పంబుగ నస్తి ప్రాప్తులు జరాసంధాత్మజాతల్ మహా
శోకాందోళితచిత్త లై వెడలి రక్షోనాథుతో సర్వమున్
నాకల్యంబుగఁ జెప్పి రాత్మవిభుపంచత్వంబు దీనంబుగన్. 273

ఉ. ఏమని చెప్పఁగోవలయు? నిశ్వంచిత్రమొ యేమొ! కాని మా
స్వామి సహస్రనాగబల బాహుపరాక్రమవిక్రమక్రమం
బేమయి పోయెనో బలవిహీనతఁ జెందెను కృష్ణుకంటెకిం
జీమఁగఁ దోఁచె నాథు నిరసించి హసించి వధించె వాఁ డయో!

శా. కోటీరోజ్జ్వలరత్నకాంతులు దిశల్ గ్రోడాడఁ జేరాడుచున్
శాటీసంహతు లూడిపోవ బడుగై చల్లారె నయ్యో ప్రభుం
డాటోపంబునఁ గృష్ణుఁ డవ్విభుని కేశాంతంబులం బట్టి యా
ర్భాటం బొప్పఁగ నీడ్చి జఘ్ను మని సంభద్వేగసంరంభుఁడై. 275

ఉ. అంతటఁ గన్నుమూసెఁ బ్రభు వయ్యెడ మొ యట్లు భరింతుమయ్య యే
యంతటిలోకవిశ్రుతబలాఢ్యునిగర్భమునందు బుట్టి వి
భ్రాంతయశోవిశాలుఁ డగు కంసనృపాలుని చెట్టపట్టి మా
కింతటిచేటు వాటిలె భరించి తరించుట యెట్లు? నాయనా! 276

మ. అని కన్నీరుప్రవాహరూపమున నేత్రాంతంబుల న్వీడి చ
య్యనఁ గంఠస్థల మాక్రమించి జనుమధ్యస్థానముం జొచ్చి గొ
బ్బున నాభీస్థలమందుఁ జేరి ప్రిదులం బూబోండ్లు సుస్నాతలై
వనమధ్యంబున నిల్తునున్నకరణిన్ వాపోయి రంతేనియున్ 277

చ. అన విని యాగ్రహాగ్రహ మనంతముగా మదిలో జ్వలింపఁగాఁ
గని వెఱఁగంది త్రుళ్ళిపడి కన్నుల నుల్కలు రాల దంతపం
క్తిని నెఱి గీటి మీసలను దిద్దుచు సర్దుచు దుర్నిరీక్ష్యభీ
షణుఁ డయి నిల్చి పల్కె వసుజప్రభుఁ డాయెడ నిట్టు లంతటన్.

శా. ఏమీ యంతటిపాపపోత మగునా కృష్ణుండు నాయల్లునో
నా మర్దించిన దద్దిరా కితవ దివ్యామోఘబాణాగ్నికిన్
లామాలావిసరప్రసారమున నీ లావింకఁ బోకార్చెదన్
భూమిం గృష్ణుఁ డటన్న శబ్దము వినంబో రింక నుర్వీజనుల్. 279

ఉ. మామను జంపినా నని యమాంతము నింగులు ముట్టఁబోను నీ
మామకు మామ నేను బినమామ యమప్రభు గీముఁ జేరఁగా
గోముగ నిన్నుఁ బంపెదను గొంకులు జంకులు వంక లార్చియున్
మామను జూడఁ బొమ్ము తనమామకృతం బని తెల్పి మ్రొక్కుచున్

ఉ. ఏమహిళాశిరోమణుల నింతయలంచి కలంచినావో య
ట్లే మగవార లన్నయదువృష్ణికులప్రతిపీడు లెల్లరన్
వేమరు నొంచి వంచి యలివేణుల నెల్లర నేడిపించెదన్
మామకుఁ దృప్తిఁ జేతు వినుమా హరి నిరుధిరాంబుధారచే. 281

చ. అని వచియించి పత్రికల నంతిపురంబున కంపి మంత్రులం
గని తగనెల్ల రేరాణువులఁ గ్రక్కున సిద్ధముఁ జేయుఁ డిప్పు డేఁ
జని మధురాపురప్రజలసన్నిధిఁ గృష్ణుని వానివంశమం
దనుల నడంప నే నని హుటాహుటి నాజ్ఞ లొసంగినంతటన్ 282

గీ. పూర్ణముగ నన్నిసన్నాహముల నొనర్చి
మధురపై దండువెడలఁగా మంత్రివరులు
సిద్ధ మొనరించి తామును సిద్ధపడిరి
దుందుభులు మ్రోగి మిన్నుమ న్నందునటుల. 283

క. హరిహేషలు నరఘోషము
కరిబృంహితములు రథాంగఘనతరరవముల్
మొరసెడుదుందుభిమ్రోతలు
పరఁగి దిశావితతి శబ్దబంధుర మయ్యెన్. 284

క. చతురంగబలము లెల్లను
జతురముగా నడపుభూరిసత్త్వులు మొదలన్
గుతుకముతోఁ జనుదేరఁగ
మతిమంతుఁడు రాజు గాంచె మధురాపురమున్. 285

ఉ. యాదవరాజధాని యగునమ్మధురాపురిఁ జేర్చి సేనలం
బాదుకొనంగఁ జేసె నలువైపుల మాగధరాజు భూరిసా
న్మాదవచఃప్రగల్భుఁ డయి మాధవు బాంధవకోటితో సహా
పాదులు కుళ్లగింతు నని పంతము లాడఁగడంగె నంతటన్. 286

ఉ. దిక్కులు పిక్కటిల్లునటుఁ దేరులు బారులు దీర్చె వానికిం
బ్రక్కల దిక్కరీంద్రములభంగిఁ దనర్చుననేకపంబులుం
జక్కఁగ నిల్పె వాని కిరుచక్కియలన్ హయముల్పదాతులున్
జిక్కఁగ నుంచె రాణువ ప్రసిద్ధచమూపతు లేర్పరింపఁగన్. 287

క. రథగజతురగపదాతులు
పృథులముగా నన్నిదిశలఁ బిక్కటిలంగన్
మధురాపురిఁ జుట్టిరి మా
గధులు జరాసంధనృపతికార్యము దీర్పన్. 288

ఆ. వె. నేల యీనినట్లు నిలిపిరి సేనలన్
బోతుటీఁగ దూరిపోవనేర
దినుక వేయ రాల దిట్లయి మధురాపు
రమున భీతులైరి ప్రజలు గాంచి. 289

శా. ఉద్వేలార్ణవసంకులం బయి రణోద్యోగంబుఁ బాటించు నా
విద్వేషప్రతిఘాతసైన్యము భయోద్విగ్నాత్మమై యోర్వ కే
సద్వంశీయులుఁ జెందుతాపము ప్రజాసందోహాభిభగ్నమున్
విద్వాంసుం డగుశౌరి యెంచి తనలో వేరీతులూహించుచున్ 290

ఉ. అంధమనస్కుఁ డయ్యసురుఁ డారయనేరక భూరిసైన్యసం
బంధముతోడ వచ్చి మముఁ బట్టదలంచెడుఁ గాని యగ్గిలో
నింధనతుల్య మోట గమనింపఁడు వీరలఁ ద్రుంచి యాజరా
సంధునిమందబుద్ధి కొకచక్కనిపారము తెల్పఁబూనెదన్ 291

గీ. ఇట్టి దుర్దమ సైన్యము లెన్నియేని
కలవు వీనికి నందఱుఁ బొలియుదాఁక
వీని వధియింపఁబోలదు సేనమాత్ర
మయ్యలువిధంబుల నడంప నౌ నటంచు. 292

గీ. దుష్టశిక్షయు శిష్టసంతోషణమ్ముఁ
జేసి భూభారము నడంపఁ జెందినట్టి
నాదు నవతారవిధి దీర్పఁగాఁదగునని
శౌరి కృతనిశ్చయుం డయ్యె స్వాంతమందు. 293

మ. హరి కృష్ణుండిటు ధ్యానతత్పరుఁడు నై యాలోచన ల్సేయ నో
వరతోజ్జ్వల దివ్యకాంతి విలసద్భర్మాంచితాహస్కరో
త్కరతేజః ప్రతిమాన మోహనరథద్వంద్వంబు శస్త్రాస్త్రసం
భరితం బై దివినుండి సారథియుతంబై వచ్చె నప్పట్టునన్. 294

గీ. తనయెదుట నిల్చినట్టిరథములను గని
సారథులమ్రొక్కు లంది బృందారకవిభుఁ
డనుప వచ్చిన వని యెంచుకొని రమేశుఁ
డనుపమానందమునఁ గనె నన్నముఖము. 295

శా. తే త మ్మోబలరామ ! కంసుమరణక్లేశంబుచేతన్ రుషా
జ్వాలాభీలవిలోలచిత్తుఁడు జరాసంధుఁడు సన్నద్ధుఁడై
వేలాక్రాంతవిశేషసైన్యజలధిం బ్రేరించి క్రూరంబుగా
బాలామూలముగాఁ జెడ న్మదిని నాలోచించి విచ్చేసెడిన్. 296

గీ. కల విరువదిమూఁ డక్షౌహిణులు మహోగ్ర
శూరు లీయుద్ధభూమిలో వీరుగాక
యింక నెందఱో యుందు రాహీన మతుల
నేఁడె జతగూర్చు నిప్పుడు విమతుమేని. 297

గీ. ఇట్లు దుర్మార్గు లైనవికృష్టదాన
వాళి హరియించి నిశ్శేష మైనపిదపఁ
జంప నగు జరాసంధుని సమయ మరసి
యనుచు వచియించి సన్నద్ధు డయ్యె శౌరి. 298

ఉ. కృష్ణుఁడు పాంచజన్యము ధరించి విలాసవిధాన నూదు నోఁ
దృష్ణ దొలంగి యాదవులు దీనతచే రిపులుం ద్రిలోకప
రిష్ణునిమోము గాంచిరి తితిక్షువులై తమి గోలుపోవుటన్
వృష్ణికులోద్భవుండు బలవీరుఁడు రాముఁడు నొత్తె శంఖమున్. 299

ఉ. చిచ్చఱపిడుగులో యనఁగ జెచ్చెర యుద్ధతలంబుఁ జేరఁగా
వచ్చెడు రామకృష్ణులను వారక చూచుచు సేన లెల్లనుల్
ముచ్చెమట ల్దొఱంగ దమమోజులు బూజులు పట్టి బింకమున్
వృచ్చి సురారిసైనికులు వోయిరి దిక్కున కొక్క రొక్కరై. 300

—* జరాసంధుఁడు పరాజితుఁడగుట. *—

ఉ. అంతఁ జమూపతు ల్గడఁగి యందఱునుం జతగూర్చి భూరివి
భ్రాంతి దలంగదిద్ది హరిపైఁ గర మెత్తుగరాసు వింత వి
క్రాంతి దనర్చినన్ వెగటుగాఁ జని మందలు పంద లై రమా
కాంతునిఁ జుట్టుముట్టి వెటకారము కారము కూఱ నార్చుచున్.

క. నానావిధ విశిఖంబుల
శ్రీనాయకుఁ గుప్పినంతఁ జిఱునగ వొలయన్
వానిని నడుమనె త్రుంచియు
రాణువ మర్దించె మించె రభసముతోడన్. 302

క. బలరామకృష్ణు లిర్వురు
బలదర్పము లొప్ప దమ్ముఁ బైకొనువారిం
జెలరేగి నేలపాలుగఁ
జలిపిజరాసంధుఁ జేరఁజని యెయ్యెదనన్. 303

వ. జరాసంధుండిట్లనియె. 304

క. ఓరీబలరామా నను
నోరువఁ గలవేని రమ్ము యుద్ధమొనర్తున్
దీరుతు బీరముసారము
నారాచంబులను గుప్పి నానావిధులన్. 305

క. నీవే వీరుఁడ వైనన్
లావుం గనఁబఱచి విజయలక్ష్మిని గొనుమా
యేవిధ మైన సరే యని
రీవిగ వచియించె రుద్రు రేవ నలుగుచున్. 306

చ. అన విని నవ్వి శౌరి యసురా హితవాక్యము లేల శూరు లి
ట్లనెదరొ యెన్నఁడేని జల మార్చిన తీవ్రదవాగ్ని పోలికన్
వినఁబడు వింతవాక్యములు వియ్యము గోరుట వచ్చినారమే
యనిమొన నిన్ను నోర్చి హతమార్పనుఁ గాక కిరాతభూతమా!

ఉ. అల్లునిఁ జంపినానని మహాగ్రహనిగ్రహ విగ్రహుండవై
గొల్లన నింతగాఁ జనను చూరిచి తీరిచి చేరవచ్చినా
పిల్లలుకంగఁ బంపువని నొంచి మడించి యనాంతఁ బెంచి సి
యల్లుని యల్లునిం గనిన నాఁడి వీడి విడాకు లిచ్చెదో? 308

ఉ. చెల్లెయొ చెల్లకో పనులు చేసితి వింతటిదాఁక నిప్పుడే
యెల్లిద మైనహీనకృతి కేల దెగింతువు శూరునట్లు మ
మెల్లర నోర్చి గెల్చుటయొ కాదన స్వర్గము జూరగొంటో భూ
వల్లభు లైనక్షత్రియుల వాంఛలు రెండె సుమీ జగంబులన్. 309

ఉ. చల్లకు వచ్చి ముంత నొడిఁ జాటున దాచెడునీచమట్లు గా
నల్లరిపాలు జెందెదవు నాలము నోర్వక పారిపోయినన్
బొల్లున దంచుబియ్యమునుబోలి వృథా వృథ నిప్రయోజనం
బెల్లవిధాల నార్తి గమనించి దలంచుము రాజధర్మమున్. 310

శా. తాతవు నీవు మాకు కులధర్మము దప్పి చరింతువేని వి
ఖ్యాతకులప్రసూతులమె శాస్త్రమొ కూస్త్రమొ మాకునున్ యశో
ఘాతము వచ్చు బాంధవము కల్గుట సిగ్గును మొగ్గు లేనిని
చేత మహెట్టులైన నిఃసింతుము మేము జరాసుతాధమా! 311

ఉ. బంధునిహంత యన్న సడి బాపుకొనం దలపోతుఁ గాని ని
ర్బంధవిధాన మై యిటులఁ బైకొనుచున్నవి హేతువాదముల్
సింధువు గెల్వ నేగు చలిచీమల బారులునోలె నీవు నీ
బంధురసేనలం గలసి వచ్చితి తప్పునె నిన్నుఁ జంపుటల్. 312

చ. అన విని రోమ రోమమున నాగ్రహముగ్రగతిం జెలంగఁగా
మనమును గ్రుమ్మి క్రుమ్మి యనవూన మహోష్మము భీష్మమై చనన్
గనులను విస్ఫులింగములు గ్రమ్మి కరమ్ము భరమ్ము నింప స
జ్జనపతి కృష్ణునొంపఁ గనుసన్నల నానతి నిచ్చె సేనకున్. 313

ఉ. అంతట రేగి సైన్యము మహానిలధూతపరాగవిస్తృతా
నంతదురంతధూమ పరిణామముగాఁ జని కృష్ణచండభా
స్వంతుని గప్పి కుప్పెఁ బరివారములం బలరామవీరునిం
బొంతల పిల్వరించె పలుపోకలకాఁకలధాకఁ జూపుచున్. 314

మ. జలదచ్ఛన్నఖమండలగ్రహలసచ్ఛాయావికల్పంబుగా
జ్వలితారిందమవాహిని చయలసచ్చండార్కు లౌ రామకృ
ష్ణులు గుప్తోష్ణవిశేషతేజు లయి సంక్షోభింప నున్నంత భీ
తులు నై యాదవవీరు లెల్ల దిశలందుం బారి రుత్కంఠతన్. 315

మ. రిపుసేనాపరివేష వేష్టితుఁడు నై కృష్ణుండు గన్పింపకుం
డి పురాట్టాలకహర్మ్యగోపురమహోడ్డీనప్రదేశంబులం
దపు డప్పట్టణకాంత లెక్కి కనుచో నాతార్క్ష్యతాళధ్వజాం
కపరిష్కృతరథంబులం గనక దుఃఖాక్రాంతలై రెల్లరున్ 316

చ కనుఁగొనెఁ గృష్ణదేవుఁడు ప్రకంపనవేగశిలీముఖప్రయో
గనిపుణ మానరాతిబలకాండము ఖండనభూమి వీడి గ్ర
క్కునఁ జను నాత్మసైనికులఁ గొందల మందెడుసుందరీమణీ
గణమును దాళు తాళుఁ డని గ్రక్కునఁ బల్కుచు నుక్కుమీఱఁగన్

క. సుతదానవభీకర మగు
శరశార్ఙ్గముఁ జేతఁ బట్టి వాసవవినుతుం
డురువడి నారిన్ లాగెను
ధరణీవ్యోమములఁ గప్పు ధ్వని నిగుడంగన్. 318

క. నానానూనవిశేషక
బాణవ్రాతము గ్రహించి బలువడి వింటం
బూనిచి విడిచె నరాతి
శ్రేణిప్రాణానిలములు చెచ్చెర నెగయన్. 319

ఉ. కుంజరవాజియూథములు గుప్పలు తిప్పలునై ధరం బడెన్
భంజితులై విరోధిభటవర్యులు కూలిరి తాళఁజాలకే
రంజితమై రణాంగణము రక్తనిషిక్తత మృత్యుదేవికై
మంజులకేళిఁ గాలువ యమర్చిన కొంజిపురాను నెజ్జగన్. 320

క. మండెడుకొఱవివిధాన న
ఖండముగా రేగుకాండకాండము లొప్పం
గండరగండలు కూలిరి
ఖండింపం బడియెఁ దురగకరితండములున్. 321

గీ. కుంభములు వ్రీలి వ్రాలెడు కుంభిగణము
తలలు వగిలినహయములు లులితములగు
రథములుం బతాకములు సారథులు రథులుఁ
బోరు ఘోరమయ్యె మహార్తి సూరుచునిన. 322

క. ముసలాయుధుఁ డెత్తినతన
ముసలము దింపకయ చావమోఁదుచు రిపులం
గసిమసగఁ దొడఁగె చలమున
నసమపరాక్రమవిధంబు నమరులు మెచ్చన్. 323

క. ఇరువదిమూఁ డక్షౌహిణు
లురువడిఁ బరువెత్తుచున్న నూరకవిడకే
తరిమి తరిమి విదళించుచు
దురితుల వధియించె బలుఁడు దోర్బల గరిమన్. 324

ఖండితఘోటకకరివీరభటదేహ
నిర్గతరుధిరఘనసీవితాన
మునఁ గమరంబులై పురుషులశిరములు
భుజములు పాములంగోల్కొఁదనరె

ద్విపశరీరంబులు ద్వీపంబులై తోఁచె
హయతనువులు మొసళ్లట్లు లెసఁగెఁ
గరచరణంబులు చిఱుచేపలై తోఁచె
వరశిరోజములు శైవాల మయ్యె
తే. గీ. విండ్లు తరగ లాయుధములు వివిధకుంజ
సంతతులు జక్రము ల్సుళ్లు స్వర్ణరత్న
ఖచితభూషణములు తాళ్లు కరణిఁ దోఁప
శౌర్య వాహినియై రణస్థలి తనర్చె. 325

సీ. పోయి పోవని ప్రాణములు గల్గి బాధచే
మూల్గి నాల్కలు జాచి యూల్గువారు
మేరునగంబుపై గైరికధాతువు
లట్లురక్తముగాఱ నార్చువారు
హాహారవంబుల జోహారు లొనరించి
విడుము వీడు మటంచు వేడువారు
గోడుగోడున నేడ్చి గుండెలు బెండయి
కలగుండు నడి నింగిఁ గాంచువారు
తే. గీ. బ్రదుకుజీవుఁడా యని దిశ ల్వట్టువారు
పీనుపెంటలలో డాఁగి ప్రిదులువారు
మృత్యుదేవిమహానసగృహమువోలె
భయదమై తోఁచె సంగరప్రాంగణంబు. 326

సీ. ఎవ్వానిసంకల్ప మెసఁగినమాత్రాన
సృష్టిస్థితిలయముల్ చెలఁగుచుండు
నెవ్వానికనుసన్న నెప్రొద్దు దేవాది
దేవులు తలఁదాల్చి తిరుగుచుండు
రేపుణ్యకరుణచేఁ బాపాటవులు కూలి
భస్మీపటలమయి భరము దీర్చు
నెవ్వాఁడు లోకత్రయీపాలకత్వంబుఁ
జెంది విందుగ లీల లందుచుండు

తే. గీ. ఎవఁడు ఘటనాఘటనసమర్థవిభవుఁడయి
చేతనాచేతనముల రంజించుచుండు
నట్టిలోకైకనాయకుఁ డాదిమూర్తి
కసురభంజన మొకపెద్ద యానె తలఁప? 327

గీ. సర్వశక్తిసంపన్నుఁడు సాక్షిమూర్తి
నిగ్రహానుగ్రహసమర్థనియతుఁ డట్టి
విశ్వమయునకు శాత్రవవితతి నొంచు
టెంతపని యాను సంకల్పకృతముగాక! 328

శా. మాయానాటకసూత్రధారి యయి సామాన్యంబుగా దోఁచు లే
బ్రాయంపుంబసికూన గాన హరిశుంభద్వీర్యసంరంభమున్
జ్ఞేయంబై యిటు స్తోత్రపాత్రమగుఁ గాని దుష్టసంహారణా
ధ్యాయం బాతనినిత్యకృత్యమగుఁ గాదా శిష్టరక్షార్థమై 329

ఉ. అంతఁ జెలంగి రాముఁడు మహాబలుఁ డైనజరాకుమారుసిం
జెంతకుఁ జేరి స్యందనముఁ జెంది యలంచి కలంచి నష్టవి
క్రాంతునిఁజేసి సింహము కురంగముఁ బట్టెడురీతి నొత్తి వి
క్రాంతి దలిర్ప బాశములఁ గట్టియు శంఖము నొత్తె నొత్తుగన్. 330

ఆ. వె. ముసలమెత్తి నెత్తి మొత్త నాయత్తమై
యున్నయన్నఁ జూచి వెన్నుఁ డతని
కడఁక నాగి వాని విడనాడఁ దగునని
యానతిచ్చె మందహాస మొలుక. 331

ఆ. వె. వీని నాశ్రయించి విమతుల నేకసం
ఖ్యాకు లున్నవారు కదనమునకు
వారిఁ గూర్చునట్టివాఁడు వీఁడే కానఁ
జంపఁదగదు వీని సత్వరముగ. 332

చ. మనయవతారధర్మము కుమారుల నెల్లర నేకరాశిగా
హనన మొనర్చి భూభరము నార్చుటయే యగుఁ గాన నిప్పు కీ
యనదను ద్రుంపరాదు ఖలు లట్టివె పెక్కుఱు గాన సోదరా!
వినినయు మెప్పు నిప్పు డను వెన్నునిపలుకులు సన్నుతంబులై. 333

వ. విని బలరాముఁ డద్దనుజపతినిఁ ద్రుమ శృంగారిపోవఁగన్
మనసున నొవ్వనాడుచున మానుషనారాణపాశముల్ విద
ల్చినఁ గడుసిగ్గు బెగ్గడిల లేచి వరాంగము డించి యొంటిమైఁ
జనెఁ దనసేన లెల్ల జనుసన్నిధిఁ జేరుటచే సురారియున్. 334

వ॥ ఇట్లు రాజ్యంబుసేరి యపజయ సంతాపతప్తచిత్తుండై యస్వస్థుండై యుండఁగని తన్మంత్రులు. 336

సీ. కనుసన్నలను గన్న వినతులై తలఁదాల్చి
పను లెల్ల నొనరించుభటులు కల్గఁ
జండప్రచండమార్తాండతేజఃకాండ
ఖండితోద్దండులు మంత్రు లుండ
సర్వసర్వంసహాచక్రంబు వడిఁ బట్టి
చాపచుట్టుగఁ జుట్టుసఖులు నెలయ
పరిపంథిగర్వనిర్వాపణోద్యోగు లౌ
నిర్వక్రవిక్రమనిధులు గలుగ

తే. మత్తవేదండతండము ల్మహితవాహ
నములు సుస్యందనములు దివ్యాస్త్రశస్త్ర
వితతి లెక్కకు మిక్కిలి వెలయుచుండ
నేమిలోటని యెంతు భూమీశ నీవు. 337

సీ. కాలవశంబున గడ్డిపోచయె పెద్ద
నిట్రాడువలె నిక్కి నెగడెఁగాక
కర్మఫలంబున గతిలేక మతి లేని
తాలుమూఁక భటాలి కూలెఁగాక
యుక్తిప్రయుక్తుల రక్తిగొల్పెడు మహా
ద్రిక్తులు మంత్రులు దెగిరిగాక
మేదోవిధానంబు భేదింపఁ గ్రోలుచోఁ
గరిహయంబులు నేల కొఱఁగెఁగాక

తే. మూలబలమున నీ విష్ణు కోలుపడిన
సైన్య మేపాటిది? యొక్క సహస్రాంశమైన

నుండునా జరాసంధ యిట్లోడెదేల
తప్పు నీయదియేసూవె మొప్పమిగన. 338

ఆ. వె. పాము చిన్నదైన బడితె పెద్దది గొని
చంపవలయు నండ్రు చతురమతులు
కృష్ణుఁ డెంత యతనిక్రియ లెంత యని యల్ప
సేనఁ గూర్చినావు చెడితి వీవు. 339

ఉ. అందున నింతచే టొదవె నాఱడి నొందితి వైన దానికిం
గుందు వహింపఁబోక సరి కోరిన సేనలతోఁ బ్రతిక్రియల్
పొందుగఁ గూర్చి శాత్రవులపోతర మార్చి యశంబు దిక్కులన్
విందుగఁ జల్లి మాకుఁ గనువిం దొనరింపుము పొమ్ము భూవరా.

వ. అని యోదార్చినంతట నిట. 342

గీ. శత్రుని శ్శేష మొనరించి శార్ఙ్గధన్వి
యన్న బలరామవిభుఁ గూడి యరుగుదెంచి
రాణువులతోడ మధురాపురంబుఁ జేర
సర్వజనముల నేత్రము ల్చల్లఁబడియె. 343

సీ. మంగళాంగు లనంగ సంగతశృంగార
సంగీతపారముల్ హంగుమీర
వీణాక్వణనమంజు గానతరంగిణీ
భంగ భంగిమములు పొంగులూర
వారాంగనామణీ వరనృత్య సాహిత్య
విన్యాసలాస్యముల్ వేడ్కఁ జెలఁగఁ
దంబురా మర్దళ తాళ సంయుతమగు
భక్తిగీతికల సంబరము దనర

తే. గుబ్బెతలగొబ్బిపాటల గోష్ఠి వెలయఁ
జెలఁగి గొబ్బిళ్ళు ద్రొక్కెడు చిన్నవాల
కులవినోదము చెలరేగ గోపబాలు
నెదురుకొనఁ బోయి రాజాస్యములు చెలఁగి. 344

సీ. బ్రాహ్మణు ల్వేదపారాయణములొనర్ప
స్వస్తివాచకులు ప్రశస్తిఁ బొగడ
వందిమాగధులు కైవారము ల్సేయఁగా
భట్టుమూర్తులు కీర్తిఁ బాడుచుండ
వివిధవాద్యంబులు విస్ఫూర్తిమై మ్రోయ
మంగళవాద్యము ల్మింగి ముట్టఁ
గవిగాయకులు హాయిగా వర్ణనలుసేయ
నలఘువీరులు శంఖములను మ్రోయఁ

తే. గీ. పౌరు లానందవివశులై పాడి యాడి
వివిధ కేళీవినోదము ల్వెలయఁజేయ
బాలగోపాలకృష్ణునిఁ బట్టణమునఁ
జేర్ప నెదు రేఁగె నపు డుగ్రసేనవిభుఁడు. 345

సీ. సమ్మార్జనాదులు జరిపించి రాజమా
ర్గములందుఁ బన్నీరు గలయఁజల్లి
యిఱుగెలంకుల శోభ మెఱయుపతాక తో
రణముల నింపుగా మొనయఁజేసి
వెలయురంభాస్తంభములు నాఁటి యందందు
మణిదీపికలకాంతి మలయఁజేసి
రంగురంగులహంగు చెంగలించెడు మేలు
కట్టుపుట్టంబులఁ గట్టఁబెట్టి

తే. గీ. రంగవల్లులు వెట్టించి రాజమార్గ
ముల నలంకార మొనరించి మోద మలర
నఖిలపరివారములఁగూడి యాప్తవరులఁ
గూడియెదు రేగ శ్రీదునిఁ దోడితేర. 346

చ. ఎదురుగ వచ్చుబాంధవుల నెల్లరఁ గన్గొని రామకృష్ణులో
ప్పిదముగఁ దేరులం డిగి యభీప్సితము ల్నెఱవేరునట్లు వ
త్పదములు వట్టి మ్రొక్కి తమబాహుయుగమ్మునఁ గౌఁగిలించి చే
యఁదగినగౌరవక్రియల నన్నియుఁ జేసిరి సన్నుతంబుగన్. 347

గీ. మంత్రిసామంతగురుముఖ్య మాఖ్యవరుల
నుచితవిధముల మర్యాద లొనరఁ జేసి
జానపదులను మిత్రుల సరసవచన
ముల నలర్చిరి రామకృష్ణులుఁ జెలంగి. 348

గీ. అంత నానకదుందుభి యవనివిభుఁడు
రామకృష్ణులు నొక్కటేరథమునందు
నధివసించిరి యక్రూరుఁ డాదిబంధు
లర్హవాహనముల నెక్కి గతిముదమున. 349

వ. అనిర్వార్యము తేక మానటులఁ దూర్యారావము ల్మ్రోఁగఁగ ను
త్సవము ల్వెల్లు చెలంగ బ్రాహ్మణులు లాజ ల్చల్లి దీవించి రై
దువ లెల్లన్ సుమమాల లక్షతలఁ బ్రోదు ల్సేసి రానందనా
ట్యవిశేషంబులుఁ జెల్లె శ్రీవిభుఁడు వేడ్కన్ జాఁగి యేతెంచు నో. 350

గీ. ఇటు లనంతవైభవమున నేగి యేగి
రాజమందిరముం జేరి రథము డిగ్గి
బంగరుంబళ్లెరంబుల మంగళాంగు
లారతు లొసంగఁ జొచ్చిరి యాలయమును. 351

గీ. అఖిలజనులకు శ్రుతిపర్వమై తలిర్చ
సామవచనమ్ము లాడి ప్రసాదములను
బంచి కానుక లొసంగి సంబర మొనర్చి
రపుడు బలరామకృష్ణు లత్యాదరమున. 352

ఉ. సంగరరంగమం దొదవుశాత్రవపాళివిభూషణాదులన్
మంగళదివ్యవస్తువుల మానవనాథున కప్పగించి యు
ప్పొంగుచు దేవకీరమణిపొంతలకుం జని మ్రొక్కి యామెచే నా
లింగనభాగ్యముం బడసి లిప్స గహించిరి రామకృష్ణులున్. 353

—* జరాసంధుని దండయాత్రా ప్రసంగము *—

గీ. అటు పరాజయమొంది పర్యాకులమున
పురముఁ జేరుజరాసంధభూవిభుండు
శాత్రవులకుఁ బ్రతిక్రియం దలుప నెంచి
నుగుడ నేతెంచె వీరుఁడై మధురఁ జేర. 354

ఉ. తొల్లిటికన్న మిన్నలగు దోర్బలశాలుర నేరికూర్చియున్
బెల్లుగ సేనలన్ నడిపి పెంపుఁబ్రావు ననంతవీర్యుఁడై
ప్రల్లదముల్ దలిర్ప మథురానగరంబును జుట్టుముట్టె శ్రీ
వల్లభుఁ డట్టివార్త విని వానిమదం బడఁగింపఁ గోరియున్. 355

గీ. సేన నెల్లను మర్దించి చేతఁజిక్కి
నట్టిక్రూరజరాసంధు నణఁపఁబోక
విడిచి పుచ్చెను గృష్ణుడు వెనుకటివలెఁ
మనసున న్వానిపునరాగమనముఁ గోరి. 356

మ సకలక్ష్మాభుజు లెంచ నేరనికజరాసంధుఁడు ద్వేషాంధుఁడై
యకలంకోజ్జ్వలకీర్తి గైకొనుటకెట్లైనన్ రమానాథుఁ ద
ప్పక శిక్షించుటయే విధాయకముగా భావించి వీరాతిపీ
ఠకదంబంబులతోడ సప్తదశసంగ్రామంబులం జేసియున్ 357

సీ. పదునెన్మిదవసారి బవరంబునకు నేగ
సంసిద్ధుఁ డై జరాసంధుఁ డుండ
బ్రహ్మర్షి నారదప్రవరుఁడు సంకల్ప
శుద్ధిగా శాత్రవక్షోభ మెంచి
మ్లేచ్ఛప్రభుం డగుమిడిమేలపుం గాల
యవనునిఁ జేరఁగా నరిగి వాని
వంచించి వైరముఁ బెంచి యాదవులపై
సమరంబొనర్పఁ బ్రోత్సాహపఱచి

తే. ముష్కరతురుష్క సేనలు మూఁడుకోట్లు
గూడి మథురాపురంబుపై దాడిసేయఁ
బనిచిన న్వాఁడు చెలరేగి బవరమునకు
నేగె శ్రీకృష్ణు నోర్చి మర్దింప నెంచి. 358

మ. అగరే యాదవులా యజేయులొకొ యర్ధాయుష్కుఁ గంసప్రభున్
బొరిగొన్నంతనె బక్కపీనుఁగు జరాపుత్రున్ విసర్జించి తీ
సగమాన్పంగనె గొప్పవారయిరొ గోపాలార్భకుల్ కాని మ
త్కరనిర్ముక్తమహాశుగాగ్నులకుఁ గాకన్పించు నచ్చోద్యముల్. 359

ఉ. సిగ్గెటు లేకపోయెనో యిపీ పసిపాపను నోడి యచ్చటే
బ్రగ్గక పాఱివచ్చెను జరాసుతుఁ డోలిఁ బదేడుసార్లు నీ
పగ్గెలు పాడుగాను కితవా! యొకబావియొ నూయి లేదొకో
భగ్గున మండుటగ్గిఁ బడి ప్రాణము గోల్పడరాదొ మేలగున్. 360

ఉ. వీరవరేణ్యగణ్యులకు విశ్రుతదివ్యయశఃప్రకాంతిలోఁ
దీరని నల్లమచ్చఁ గొని తెచ్చితి వోరి జరాసుతాధమా!
గోరున గ్రుచ్చి చంపఁదగు కుజ్ఞునినోర్వక పాఱిపోయిన
పేరు చిరప్రసిద్ధముగఁ బృథ్విని నిల్పితి వ్యర్థజీవి వై. 361

గీ. పాలబుగ్గలపసివాఁడు పసరమట్టి
మూదురుమీసలమగవానిఁ జదిమెనంట
యద్దిరా గద్దరితనంబు హద్దుమీఱె
నెద్దునే తన్నుకొనిపోవు గ్రద్దపిల్ల. 362

—* కాలయవన వినాశము *—

క. అని చతురంగబలంబులు
గొని యవనుఁడు మూఁడుకోట్ల గ్రొల్పులులనఁగా
జనఘనసైన్యంబులతోఁ
జని మథురానగరి ముట్టె సరభసభంగిన్. 363

గీ. చీమదూరెడు నెడలేక భూమి యీని
న ట్లిసుక వేసినన్ రాలనట్టి దట్ట
మైనసేనలు వలగొన్న నరసి జాన
పదులు వెఱఁగంది గుండెలు పగిలిరంత. 364

క. తగిలినకాలే తగిలెడు
తగవున వీఁ డొకఁడు వింతదనుజుఁడు వచ్చెం
బాగ రడపఁగనగు నంచును
భగవంతుఁడు కృష్ణమూర్తి భావస్ఫూర్తిన్. 365

వ. బలరాముం గనుంగొని మననివాసంబు శత్రుదుర్భేద్యంబుగా నలయు
నని చెప్పి 366

గీ. కాన దుర్గమమైన దుర్గంబొకండు
కట్టి మధుపురంబునం గలిగియున్న
ప్రజల నెల్లర నందులో భద్రపఱచి
పోరుదము వీని తోఁ దమి దీరునట్లు. 367

క. అనిబలభద్రునియాలో
చనఁ జేసియు విశ్వమయుఁడు సంకల్పముచే
ఘన మగు కోటను గట్టెను
వననిధిమధ్యమున దివ్యవైభవ మొప్పన్. 368

క. ద్వాదశయోజనవిస్తృత
మౌ దుర్గం బది యచట మహార్ణవమందున్
శ్రీదముగా నిర్మింపం
బ్రోదిన్ నేమించె మయుని బురుషోత్తముఁడున్. 369

గీ. శిల్పవిద్యావిశేషము ల్చెలువమార
వాస్తుశాస్త్రవిధు లెల్ల వఱలునట్లు
విశ్వకర్మ నిర్మించెను వేదవేద్యు
కొఱకు ద్వారకానగరము గోరి కోరి. 370

మ. పరమేశుం డగుకృష్ణునానతులు సంభావించి శిల్పక్రియా
కరణంబు ల్నెఱవేరుచందమున లోకైకప్రభావంతమౌ
వరదుర్గంబును విశ్వకర్మ సలిపె న్వారాశిమధ్యంబునం
స్ఫురదానందవిహారహర్మ్యములు నింపున్ సొంపుఁ బెంపారఁగన్ 371

సీ. రంగారు బంగారుసింగారపున్ మేడ
లున్నతి నింగిఁగ వ్రుంగిలింప
నందాలు చందాలుఁ జిందెడు నానంద
మందిరోద్యానము ల్విందు సేయ
నిందిరాసుందరీమందిరంబు లనంగ
విందారుసిరిఁ జెలువందుచుండ
శ్రీకరగోపురప్రాకారమంటప
శృంగము లందందుఁ జెలువుమీఱ

తే. గీ. నిఖిలలోకైకపూజ్యమై నెగడునట్టి
విశ్వకర్మనిర్మిత మహాత్రివిష్టపమున
నమరనొప్పారె ద్వారకానామ్యనగరి
కృష్ణవిభు రాజధాని నాఁ గీర్తి గనుచు 372

వ. అట్టి రమ్యపురంబున శుభముహూర్తంబున శ్రీకృష్ణుండు సబాంధవముగాఁ బ్రవేశించె నట్టిసమయంబున 373

మ. పరమామ్నాయవిధాత శ్రీహరి పరబ్రహ్మంబు శ్రీకృష్ణునుం
దరగోపాలకలోకమూర్తి నగరిం ద్వారావతిం జేరుచోఁ
బురుహూతుండు బహూపహారముల సమ్మోదమ్మునం బంపి శ్రీ
కరకల్పద్రుమ పుష్పజాతములు కానుకల్వోలె నుప్పొంగుచున్.

గీ. వరుణదేవుఁడు శ్యామసుందరున కపుడు
నీలకర్ణంబులును నవనీతధవళ
వర్ణసంపన్నములయిన వాయువేగ
హయసహస్రము సంప్రీతి యలరఁ బంపి 375

గీ. మహిత పద్మ మహాపద్మ మత్స్యకాఖ్య
నీల శంఖోదక ముకుంద ములనుబరఁగు
నిధు లెనిమిది యర్పించెనఁ నెమ్మిగాంచి
ధనదుఁ డత్తఱి శ్రీరమాధవునిఁ బొగడి. 376

మ. ధరణీభార మడంపఁ బుట్టె విహితధ్వంసంబు గావించు శ్రీ
హరికృష్ణప్రభుగౌరవార్థముగ నాశాధీశు లెల్లం బహూ
కరణవ్రాతము గానుకలంపి వినుతుల్ గావింత్రు ద్వారావతీ
పురసౌందర్యముఁ బెంపు సేయుటకు సంపూర్ణాభిరామంబుగన్.

—* కాలయవనుఁడు కృష్ణుని వెంబడించుట *—

మ. మధురాపట్టణవాసు లెల్లరును శ్రీమాన్యుండు యోగోన్నత
ప్రథమాహాత్మ్యముచేత ద్వారకపురంబం దొప్పుగా నిల్పి యం
దధికాశ్చర్యక్రియ కగ్రజన్మనిలిపి యేకాంతంబుగా వచ్చి యా
యుధము ల్దాల్చక నిల్చె వాకిట మహాయోగీంద్రసంకాశుఁడై. 378

గీ. అరుణనీలాభ్రముల తెరమఱుఁగు వీడి
తోఁచుశారద పూర్ణచంద్రుని విధాన
ద్వారకాపురీద్వారము దాఁటి బయలు
వెడలుకృష్ణునిఁ గని మ్లేచ్ఛవిభుఁడు చెలఁగి. 379

సీ. జీమూతసన్నిభశ్యామలగాత్రుని
కౌశేయ వాసు రాకాశశిముఖు
శ్రీవత్సలాంఛనస్థితవక్షుఁ గౌస్తుభ
కలిత కంధరు వధూకాంతశ్రేయుఁ
బ్రవిమల వరచతుర్బాహుని నవజల
జారుణేక్షణు వరస్మేరవదను
మణిమయాద్భుతలసన్మకరకుండలదీప్త
దర్పణరుచిసుందరకపోలు

తే. నిత్యసంతోషద వినోద నియతు రమ్య
మూర్తిసత్కీర్తి మునిహృదంభోజవర్తి
శమితసుజనార్తిఁ ద్రైలోక్య చక్రవర్తిఁ
గాలయవనుండు దర్శించెఁ గన్నులలర. 380

చ. కనుఁగొని యీతఁడే యతఁడు గావగు నారదమౌని దాను జె
ప్పినవివరంబు లెల్లఁ గనిపించెడు వీఁడు నిరాయుధుండుగాఁ
గనఁబడుఁ బాదచారి యగుఁ గారణమేమియొ నేనుఖడ్గముం
గొనకయ వీనితోడ నని గోరి యొనర్చెదఁగాక యంచునున్. 381

మ. అని ఖడ్గంబును వీడి కాలయవనుం డత్యంతవేగంబుగాఁ
జని మున్మందు పరాఙ్ముఖుం డయి మహోగ్రఝంఝానిలం బట్లు చి
వ్వనఁ జేఁ జిక్కక పాఱుశ్రీరమణుకోపు లూఁచుచుం బోయి యా
తని వెన్నాడె నలభ్యుఁ డైనహరి చేతం జిక్కునే వానికిన్. 382

వ. కాలయవనుం డట్లు వెన్నుని వెన్నంటి చనుచు వాయువేగమనో
వేగంబుల న్నిర్జించిన యానంబున శ్రీకృష్ణు ననుసరింప భరం బై నోట
నురుఁగులు గ్రక్కుచు నెమ్మనంబున నిట్లు వితర్కించె. 383

సీ. వరమృగేంద్రం బొకొ శరభమృగముఁ బట్టి
పగ నెంచి పోగరించి యగడు మించు
గంధసింధుర మొకానె కడఁగి సింహము నోర్చి
యదరించి బెదరించి పదను డించు
నురగమా గారుడేశ్వరు గిరగిర ద్రిప్పి
నురుగులు గ్రక్కించి భరము నించు
మేకయా మువ్వన్నె మెకముపై లంఘించి
కుత్తుక నొత్తుచుఁ జిత్తు చేయు
తే. కప్ప పెనుబాము గ్రసియించు కరణి దోఁచు
మత్తవేదండమును మ్రింగు మాడ్కిఁ గృష్ణ
బాలుఁడే కంసుపాలిటి కాలుఁ డయ్యె
నద్దిరా యద్భుతము పరమాద్భుతంబు. 384

సీ. కువలయాపీడముం గూల్పఁజాలినవాఁడు
బాలుఁడా పంచాస్యబలుఁడుగాక
మల్లుర గోటిచే గిల్లి చంపినవాఁడు
పిన్నయా రుద్రున కన్న గాక
కంసరాజును బట్టి కసిమసంగినవాఁడు
బడుగఁడే చిచ్చుఱపిడుగు గాక
వరజరాసంధునిం దరిమికొట్టినవాఁడు
బడుగఁడే చిచ్చుఱపిడుగుగాక
తే. తాడిఁ దన్నువాని తల దన్నువాఁ డుండు
నన్న సూక్తి స్పష్టమయ్యె నేఁడు
పేఁడఖండబలుఁడు విదళించి ధృతిగంట
సులభసాధ్య మనుచుఁ దలఁపరాదు. 385

వ. అనుకొనుచుఁ బఱుఁగువాఱుచుండు నెడ. 386

మ. పరమాభీల మహాబిలం బొకటి విస్పష్టంబుగా శైలకం
ధరమందుం బొడగట్టఁ గృష్ణుఁడు వినోదంబందుచుం దూరి తా
హరినాదం బొనరించె మ్లేచ్ఛవిభుఁ డల్లంతన్ గుహాసీమఁ జె
స్పైరఁ జొచ్చెన్ హరిఁ గాంచ నేరమిని నిస్సీయంచు జృంభించుచున్.

ఆ. వె. వెదకి వెదకి విసిగి వేసారి హరిజాడ
గానరాక వెదక మానుకొనియు
నే నరుండొ యచటఁ గ్రీడలోశయ
నించినట్లు గోచరించినంత 388

ఉ. డాయఁగ నేఁగి చూచి వికటంబుగ నార్చుచుఁ గృష్ణుఁడే యటన్
హాయిగఁ బవ్వళించె నని యాత్మఁదలంచి యొకోరినిచుఁడా!
యేయెడ కింకఁ బోయెదవు నెవ్వనిగాఁ దలపోసి యిట్లు నీ
మాయబడాయిఁ జూపితివి మామను గాదు సుమీ! భయంపడన్.

శా. ఓరీ గొల్లఁడ పాలుఁబోత వయి యెన్నో సందులం గొందులం
దూరం జూచితి విట్టివేడబములా దుర్మార్గుఁడా! మేము బే
జారై ని న్విడనాడి పోదు మనియా సంబుద్ధి నూహింతు నీ
యూరుం బేరును మాపి వేసెదను గర్వోన్మత్తుఁడా యంచునున్.

సీ. చేపపోఁటుసు నోడి చెడి యావులించిన
మతి లేనిమూఢసోమకుఁడఁ గాను
పందిపిల్ల ముఖానఁ బడి వడి గోల్పోవ
బఱఁగు హిరణ్యనేత్రుఁడను గాను
నరసింహుఁడను వాని కెఱయై హరీయనఁ
జచ్చు హిరణ్యకశ్యపుఁడఁ గాను
నీమాయలోఁ జిక్కి నిఖిలంబు గోల్పోయి
పాతాళమునకేగ బలిని గాను
తే. గీ. కోఁతిమూకఁ జయింపగాఁ జేతగాక
వణఁకి చచ్చిన పిరికి రావణుఁడఁ గాను
నిన్ను నీ పోతరంబును మన్నుసేర్చు
కాలయవనుఁడ నీపాలి కాలయముఁడ. 391

ఉ. చిక్కవటంట యెవ్వరికిఁ జిక్కిన దక్కవటంట యద్దిరా
దిక్కు దలంగు దేవతలు దీనులు మానులు తిక్కబాడబుల్
మ్రొక్కెదరంట నీకు సరి పోయెను వారికి నీకుఁ జిక్కినా
వెక్కడికేగ దక్కవో గ్రహించెదనేను బ్రశస్తమూర్తుఁడా! 392

ఉ. అంతటి యాదవాన్వయమునందు జనించి దిగంతకీర్తి వి
క్రాంతుఁడ వన్న పేరు గని శాత్రవులన్ వధియించి పృథ్వి నా
యంతటివాఁడు లేఁ డని విహార మొనర్చుచు విఱ్ఱవీఁగు ని
న్నింతటివాఁడ వేనేఁటర యేమొ యటం చనుకొంటెఁ దొల్లిటన్. 393

మ. అరరే! యెంతటిమోసగాఁడవుర యొయ్యారాలసయ్యాటలో
దనువు ల్దీరెనుదీరుగా ముసుఁగునం దాఁకొన్న మాత్రాన నీ
హారువుం గోరుమిటారినై నిలుతునా యానందమందాకముల్
మరుగు ల్విప్పునా కవుంగిట నిను న్మన్నింతునా దుర్మతీ. 394

మ. నను దద్దమ్మల కమ్మ కంసుఁ డనుకొన్నా వేమొ గాజులరిం
చినపెద్దమ్మ జరాసుతాధమునిగాఁ జింతించినా వేమొ నీ
ఘనవక్షస్థ్సలిఁ జీల్చి రుధిరౌఘం బాని దాహంబుఁ బా
పిన శత్రుంజయ చక్రవర్తి నని రూపింతున్ మహిన్ నేఁటికిన్. 396

మ. అనియా వేగవశుండ యై యవనుఁ డీర్ష్యాకార్శ్యము ల్మైమ్మనం
బున ధట్టించియు మట్టుఁ బెట్టునెడ రంపు ల్పెంపు గావించియుం
దనవామాంఘ్రి నిగిడ్చి తన్నె హరియే ధాత్రీస్థలిం బవ్వళిం
చినవాఁ డంచుఁ దలంచి మించి కుపితు ల్సేనుంబు గామింతు [illegible]

ముచికుందుని వృత్తాంతము

మ. చిరకాలంబుగఁ దద్గుహాంతరమునం జింతాదుల న్వీడి సు
స్థిరుఁడై హాయిగ నిద్రపోయెడు ముచిక్రేష్ఠుం డా కం డట్లు ము
ష్కరుఁడై దన్ను నమ్లేచ్ఛనాయకు పదాఘాతంబుచే నొచ్చి [illegible]
చ్చెర కన్విచ్చి దిశాంతము ల్వెదకి వీక్షించెం దురుపాకఘనున్

ఉ. ఆకనుచూపులోఁ గల మహత్త్వ విశేష మదేమొ కాని యా
త్మైకవనానలప్రతిభఁ జెంది దిశాంతములంటి ముందఱన్
మేకొనియున్న మ్లేచ్ఛవిభు మేను దహించెను నిట్టనిల్వునన్
గేకలువెట్టి పెట్టి తలక్రిందు పడెన్ యవనుండు బూదియై. 398

ఉ. సాధుజనావళిం గలఁచునాహసవిక్రియ తెప్పు డిట్టులే
బాధల కాకరం బనెడువారిని లోకమునందుఁ దెల్పఁగా
శ్రీధరుఁ డిట్టె విత్రములు సేసి జగంబుల మేలుకొల్పెఁ దం
[illegible] సాధుజనావనుండు హరిసత్కృప లెన్ని వచింప నేరికిన్. 399

క. క్రూరుఁ డౌ కాలయవనుఁకు గూలినంత
భక్తజనవత్సలుం డైన పరమమూర్తి
స్వస్వరూపముతోడ దర్శనమొసంగె
వందనీయుఁడు ఘనముచికుందునకును. 400

వ. అంత ముచికుందుం డప్పుండరీకాక్షు నాలోకించి తనివోక విస్మితుం
డయి యిట్లనియె.

ఉ. ఓమహనీయుఁడా యెవఁడవో దయసేసితి విందు నొంటిగా
నీమహితాటవిం దిరుగనేమిటి కీగిరిగహ్వరంబునం
దేమి తలంచి వచ్చితివొ యింతకుముందు మహాగ్నికీలకల్
ప్రామి నశించిపోయిన కిరాతుఁ డెవ్వఁడు నాకుఁదెల్పవిూ. 402

సీ. తలిరుటాకులకన్న లలితమౌ చరణము
లుగ్రభూస్థలి నెట్లు లుంచినావు
యంటినఁ గసిగందు నమృతశరీరము
గాలితాకిడి కెట్లు దాఁటినావు
పాలబుగ్గల ముద్దుబాలుఁ బోలెదు నీవు
చిట్టడవుల కెట్లు చేరినావు
పెనుభూత మట్టిమృత్యుని బారిఁబడియిట్లు
వచ్చి నాగుహ యెట్లు సొచ్చినావు

ఆ.వె. తల్లిదండ్రు లెవరు స్థలమేది యెచట నీ
యునికి యిచట బంధులున్నవారె
.యింతబలగ ముండి యేల వచ్చితి వీవు
తెలుపు మయ్య తేనె లొలుకు నుడుల.

శా. తేజోమూర్తులుమూలమూర్తి వన నుద్దిష్టప్రభావుండవై
భ్రాజిష్ణుం డగువిష్ణుమూర్తి వనఁగా భాసించి లోకత్రయ
ప్రాజాపత్యము గొన్నబ్రహ్మకరణిం భాసిల్లుచున్నావు నీ
నైజం బేమొ యెఱుంగరాదు త్రిజగన్మాన్యంబుగాఁ దోఁచెదున్.

చ. అన విని నవ్వి కృష్ణుఁ డనఘా నను నెవ్వనిగాఁ దలంచి నె
మ్మనమున నిల్పి భక్తి గొనుమార్గము నెంతుదొ యుట్టివాఁడ నే

నన రహింయించుమందుఁ బరమార్థముఁ దెల్పితి నింక నీచరి
త్రను వచియింపు మీ యన నతండిటు విన్నె స్వవృత్తమంతటన్.

గీ. ప్రవిమలేక్ష్వాకువంశసంభవుఁడ నేను
యౌవనాశ్వభూజానికి నాత్మజుఁడను
పేరు ముచికుందుఁ డందురు పెద్దకాల
మయ్యె నిట నుండి నిద్రింతు నహరహంబు. 406

గీ. అసురబాధితులై భీతినందుచున్న
యింద్రుఁ డాదిదేవతలు ప్రార్థించుకతన
నేను వారల రక్షించు నెపము నూని
స్వర్గమును భద్రముగను గాపాడుచుంటి. 407

మ. బహుకాలం బిటు లేగినంతట విరూపాక్షుండు సేనానియై
మహనీయంబుగ నేల సాగి నను సమ్మానించి బృందారకుల్
విహితాచారము దీర్చి పుచ్చి రటుపై విశ్రాంతి నాసించి నే
నిహసంబంధము రోసి యీగుహను నిద్రింతుం జగన్మోహనా! 408

గీ. బలము గలవానిలో నెల్లఁ బ్రబలమైన
దరయఁ గాలమే యద్ది బ్రహ్మస్వరూప
మవ్యయంబు పరబ్రహ్మ మందువలన
వెలయు మార్పు లనేకము విశ్వమందు. 409

ఉ. ఏను నిలింపరక్షణము నెంచి సహించియుఁ బెద్దకాల మం
దే నివసించియుంటి నమరేంద్రునికొల్వున నింతలోన భూ
స్థానమునందు నాది యనుసర్వమునుం గడతేరిపోయె నా
మానవులే కనంబడరు మాఱెసమస్తము పుణ్యవర్తనా! 410

ఉ. నశ్వరమైన యీజగము నాటకరంగము సూత్రధారి స
ర్వేశ్వరుఁ డాదిమూర్తి నటియించెడుపాత్రలు జీవసంఘముల్
విశ్వమయుండు స్వేచ్ఛగని వేడుక దీరుచుఁ గొల్చువారికిన్
శాశ్వతపుణ్యలోకములసౌఖ్య మొసంగి యనుగ్రహించెడిన్. 411

ఉ. ఆమహితార్థసత్పదవి నంది తరించుతలంపుతోడ నే
నేమముతో భజించుచు ననేకదినంబులఁగోలె శ్రీపరం
ధాముని రాక వేచి వితతంబుగ యోగసమాధినిష్ఠయం
దీమలలోన నొంటరిగ నిట్లు వసించెద నీరజేక్షణా! 412

గీ. ఎన్నియుగములు చనెనొ నే నిటఁ బరుండి
యొక్కఁడైనను రాఁడు నాచక్కి కెపుడు
నేఁటి కేసిచుఁడో తన్ని నిదుర లేపెఁ
గర్మఫలమును గుడువనై కాలిపోయె. 413

మ. నినుఁగుర్తించుట కెంతవాఁడ ననఘా! నీరేజసంభూతుఁడే
కనలేఁడన్న నలంతు లెంచఁగలరా? కాత్యాయనీమాతకున్
మనసీయుండవు నైన నీమహిమ సామాన్యంబె? లోకేశ్వరా!
ననుఁ బాలింపుము భక్తవత్సలుఁడవై నారాయణా! మ్రొక్కెదన్.

చ. అని ముచికుందుఁ డాడినమహార్థము లన్నియు నాలకించి మో
మునఁ జిరునవ్వు చంద్రికలు మోసులు దాల్ప గభీరమేఘని
స్వనమునఁ గృష్ణదేవుఁడు కృపాపరిపూర్ణకటాక్షవీక్షణం
బును నిగిడించి పల్కె నిటు పూవులవాన తొలంగు చాడ్పునన్.

మ. అనఘా మామకజన్మకర్మగుణకార్యాభిఖ్య లెన్నెన్నొ యి
న్నని వర్ణింపఁ దరంబు గా దవి యనంతం బౌను లోకంబులం
దనయంబుం జరియించుచుండు మనసా ధ్యానించి మానించు స
జ్జనబృందంబులు నాకుఁ జుట్టములు విశ్వఖ్యాతుఁ డే నయ్యెదన్.

గీ. బహుళయత్నమునఁ బరాగపంక్తి నేని
యిసుమునైనను లెక్కించు నెసఁగు నేమొ?
కాని నాజన్మ కర్మ గుణానుభవము
లెన్నఁగారాదు మహితులకేని నిజము. 417

గీ. సత్యము త్రికాలములయందు నియతులయ్యు
నెవరు నాగుణాదులను ధ్యానించుచుందు
రట్టిమహనీయులే పరమాప్తులౌదు
రనఘ యోనాకమును జెందఁగట్టివారు. 418

మ. అనఘా యిప్పటి నాదుజన్మకథ వ్యాఖ్యానించెదన్ ధర్మర
క్షణ గావించి ధరాభరం బడప విజ్ఞాపించు బ్రహ్మేంద్రరు
ద్రనిలింపాదుల వాంఛ దీర్ప యదువంశఖ్యాతుఁ డై యున్న స
జ్జనుఁ డాయానకదుందుభి ప్రియసుతుండై యుండుఁ గృష్ణాహ్వయన్.

శా. నియోగాగ్నికి నింధనంబయినయానీచుండు మ్లేచ్ఛుండగున్
మాయోపాయ ధురంధరుండు బలసంపద్గర్వభూయిష్ఠుఁడై
నేయస్త్రాదులచేతఁ జావక కడున్ హింసించు నన్నాతఁడే
ప్రాయశ్చిత్తముఁ జేయఁ జెప్పితిని నృపాహాత్మ్య సనోత్పాటికిన్. 420

—: కాలయవన జన్మ వృత్తాంతము :—

గీ. యాదవాన్వయమునకు మహావిరోధి
యదుకులోద్భవులకుఁ జావనట్టి చిత్ర
మైనజన్మరహస్యము నందియున్న
వాఁడు తెల్పెద నాలింపు వానిచరిత. 421

క. మునుగర్గాచార్యుని నొక
దినమునఁ దనబావమరది తేహావతో నా
డినవాక్యసరణిఁ జేసియు
జనియించెను వీఁడు పృథ్వి సద్గుణవర్యా! 422

ఉ. బావమఱందితో గలసి ప్రాజ్ఞుఁడు గర్గమహామునీశ్వరుం
డేవో విలాసవాక్యవిధు లెంచెడువేళ మఱంది హాస్యసం
భావనగాఁ నపుంసకుఁడవా రతిరాజ్యము నేలఁ జాలవా?
బావ యటంచుఁ బల్కె విని ఫక్కున నవ్విరి యాదవాన్వయుల్.

క. అది కారణముగఁ గోపము
మదినొంపఁ దపోధనుండు మగిడియు వాంఛా
ప్రదుఁ డగుశంకరుఁ గూరిచి
ముదమునఁ గావించెఁ దపము మునికులనాథా. 424

గీ. యాదవాన్వయభీకరుఁ డైనవాని
వారిచేఁ జావఁ బోలని సూగవరునిఁ
దనయుఁగాఁ గోరి శంకరుదయను బొంది
కాంచె వాంఛాఫలంబును గర్గమౌని. 425

గీ. కాలయవనునిపిత బహుకాల మైనఁ
బుత్రకులులేమి జంతించి పుత్రభిక్షఁ
బెట్టు మనుచు గర్గాచార్యు వేఁడుకొన్న
నొప్పి కనె పీని నాతనియువిదయందు. 426

గీ. ఇది పురాణప్రసిద్ధమౌ నీశ్వరవర
జనితుఁడై యాదవులకు దుర్జయుఁ డితండు
భక్తనేత్రాగ్నిశిఖలచే భస్మమౌను
గాన నిచటికిఁ గొనితెచ్చినాను వాని. 427

వ. అని శ్రీకృష్ణుఁడు పల్కినంత విని బ్రహ్మానందచేతస్కుఁడై
ప్రణుతు లేసి యనేకభంగుల నతు ల్బాటించి యానందబా
ష్పనిమిత్తంబుగఁ బాదపద్మములు ప్రక్షాళించి హృన్నీరజం
బును నర్పించి మహార్ఘ్యపూజలను సమ్మోదమ్మునం జేయుచున్.

గీ. ఇరువదియు నెనిమిదవ ద్వాపరయుగాంత
మందు భగవానుఁ డుద్భవ మౌ నటంచు
వృద్ధగర్గ మహాముని విశదపరచె
నేఁటి కది లభ్య మయ్యెను నిన్ను గంటి. 429

గీ. నీవు భువననిర్మాతవు నిఖలజీవు
లందు నంతశ్చరుఁడ వయి యుందు వెప్డు
పరమాణువులైనఁ గదలవు నీయాజ్ఞ లేక
కర్మసాక్షి పమోఘసంకల్పుఁ డీవు. 430

—* ముచికుందుఁడు హరిని మోక్ష మర్థించుట *—

క. నిన్నుం జూచితి నాతప
మిన్నాళ్లకుఁ బండె ముక్తి నిం డని సుంలన్
ము న్నడిగితి నది యీ నొక
వెన్నుండే చాలు నవిరి వేఁచితి నీకై. 431

వ. అనవిని కృష్ణుఁడు మందహాససుందరాననుండగుచు నిట్లనియె 432

చ. నరవర! నీవు నిర్మలమనస్కుఁడ వంచితభక్తిభావవి
స్తరుఁడవు దేవతావిభుఁడు దారుఁడునై బలవంతపెట్టి ని
న్వరములు గోరు మన్న సిరివైభవ మెంచియు లొంగిపోని సు
స్థిరుఁడవు శత్రుషట్కమును ద్రిప్పెదు నీహృదయానుసారమై. 433

గీ. నీవు నాయందు సర్వదా నిశ్చలముగ
మనసు నిల్పి భజించుచు మహిని గొంత
కాల ముండియు నాపైనఁ గలుషరహిత
మైన బ్రాహ్మణజన్మము నందఁగలవు. 434

మ. తన నిక్ష్వాకుకులప్రసూతు ముచికుందఖ్యాతభక్తాగ్రణిన్
భగవంతుం డనుకృష్ణమూర్తి కరుణాపారీణుఁడై యాగత
ప్రగతుం దెల్పి యనుగ్రహింప నతుఁడై పాదార్చనల్సేసి కెం
పుగ సాష్టాంగనమస్కృతుల్సలిపి తాఁబోయెన్ దపశ్చర్యకున్ 435

గీ. చనుచు ముచికుందభూపతి స్వల్పరూప
పరిమితముగఁ గన్పించెడు నర పశు తరు
లతలఁ జూచి కలియుగ కాలం బటంచు
నెంచి యుత్తరదిశఁ బయనించి పోయె 436

గీ. గంధమాదనగిరి కేగి కాంచి కదలి
యవ్వల నరనారాయణాయతనమైన
బదరికాశ్రమమును జేరి భక్తి గదురఁ
దపముఁ జేయఁదొడంగె శ్రీధవునిఁ గూర్చి. 437

ఉ. అంతటఁ గృష్ణదేవుఁడు గుహాముఖము న్విడిపోయి పట్టణ
ప్రాంతమునందు మ్లేచ్ఛనరపాలుని సేనల ముట్టడించి వి
క్రాంతి వలిర్ప సంగరపరాజితులం బొనరించి తద్ధనం
బంతయు ద్వారకాపురికి నంపెను యోగ్యభటాళితో వంతినే 438

—* జరాసంధుఁడు ప్రవర్షణ గిరిని దహించుట *—

సీ. గంతయెద్దులపైనుంచి కలధనంబు
నెల్ల ద్వారకాపురికి సాగించుచుండు
నింతలో జరాసుతుసేన లెదురుపడియు
రామకృష్ణులకున్ సాగరమ్మువోలె. 439

వ॥ జరాసంధుండు దురాగ్రహావిగ్రహుండగుచు, బదియునెనిమిదవ పర్యాయము, చతురంగబలసమేతుఁడై త్రయోవింశత్యక్షౌహిణీసేనా వారముంగూడి రంగదుత్తుంగసంగతమగు మహోగ్రారావముమీఱి శ్రీకృష్ణభగవానునిపై యుద్ధమున కాయత్తమై వచ్చునెడ కృష్ణుండు బలరామునితో నిట్లనియె; 440

సీ. తాలుతబక లెల్ల గూలిరి మొదటిలో
ధాన్యమెల్ల మెదిగె దరగతులుగ
మెరికలట్టివారు మిగిలిరి వీర ల
వధ్యు లిపుడు కాలవశముఁజేసి. 441

సీ. ఈజరాసుతుఁడు నవధ్యుఁ డితనిఁజంపు
పురుషసింహుఁడు కరిపురిం బుట్టి పెరుగు
చున్నవాఁ డర్హ్వకాల మాసన్నమైనఁ
గాని చావఁడు వదలుటే కార్య మిపుడు. 442

క. మనమొకవంచనమార్గం
బున గొని చనవలయు నిప్డు మూర్ఖుఁడు మనకుం
గనఁబడు ప్రవర్షణాద్రికిఁ
జనుదము రమ్మనుచుఁ జేరి సరభసగతులన్. 443

వ॥ రాముని౦గూడి ప్రవర్షణాద్రిఁ జేరంజనునావెన్నునప్పుడు 444

సీ. కనె జరాసంధభూపతి కనులవిస్ఫు
లింగములు రాల బొమలు వీరంగమాడ
నింగి ముట్ట నెలుంగు సెలంగ నార్చి
పట్టుఁడీ కొట్టుఁ డని వెంటఁబడి తరుముచు. 445

గీ. వాయువేగముగా సేన వచ్చుచుండఁ
కని మనోవేగమున బారఁగడగు వీరు
చిక్కినట్టులె కన్పింత్రుచిక్కఁబోరు
రామకృష్ణులు శాత్రవరాజుకపుడు. 446

మ. నిలువెల్లన్ వణఁకంగ ద్రవ్యముల నందే వేసి ప్రాణమ్ము లె
ట్టులొ దక్కించుకొనన్ హుటాహుటిగ దాటుల్వేటు నీచాతిదు
ర్బలచోరాధములట్లు పాఱెదు పరబ్రహ్మోదులం గాంచి చం
చలుఁడై దూఱుచు బిగ్గ నార్చుచు జరాసంధుండు వెన్నాడెనన్.

ఉ. ఇప్పటికేపదేడొ యగునిట్టిరణంబులు నీవు మాకు నే
నెప్పుడుఁజూడనీవుపరువెత్తుట యప్పటికప్పుడెద్ది యో
మొప్పెతనంబుఁజూపి మముమోసముఁ జేయుచునుంటి విప్పుడా
గొప్పలుకుప్పగూలియొక గొల్లనికైవడిఁ బాఱుచుంటివా? 448

మ. అవతారంబులు దాల్చినా వఁట యివౌనా నీదు దివ్యాసతా
రవిశేషంబులు పాఱుఁబోతుతన మారా యిట్టిదుర్బుద్ధి ని
కవసానంబునకే తటస్థపడె వీరారాతితోఁ బోరుగా
ఏపముం గోల్పడి యున్నఁ జన్న నొక పేరా వీర దామోదరా. 449

గీ. నిన్నుఁ గన్నమ్మఁ దేవకి నెలఁతకడుపుఁ
జలువవలననె యిన్నాళ్ళు చావు రాక
బ్రదికియున్నావు నేఁటి కాప్రాప్తి నీకొఁ
బట్టరానట్టి దుర్బుద్ధి పుట్టుకతన. 450

చ. నిలునిలు మెందుఁ బోదు వవినీతుఁడ నీవు రసాతలంబులో
నిలుకడ నందిన న్విడువ నీకులగౌరవ మింఁగిపోవ నెం
దుల కిటు పాఱిపోయెదవు దోర్బల మొప్ప నెదిర్చి శాత్రవుం
గెలుచుటొ యోడుటో తగినకృత్యము రాచకొలంబువానికిన్.

సీ. పులినోటఁ దలదూర్చి విలవిలలాడిన
గండము తప్పుట గగనకుసుమము
కోటిలో దల నుంచి యొకటిపోటునకుఁ
బలవించి కాలసిన ఫలము సున్న

మారెమ్మ కొంపలోఁ బారావతమువోలెఁ
జిక్కి దక్కుట స్వప్నచిత్రఫలము
వంటయింట శశంబువలెఁ జొచ్చి మఱపించి
జారిపో నెంచుట శశవిషాణ

గీ. మద్దిరా పాఱఁబోత నాయంతవాని
కరమునం బంతివై చిక్కి పరువు దక్కి
బ్రదుకఁజూచెదవా చాలుఁ గృతకవిధము
లన్ని సున్నయ వెన్నుఁడా యాగు మింక. 452

మ. అని గర్జించుచు వెంటనంటి హరిమాయాలోలుఁడై సేనతోఁ
జనుచుండెన్ బలవత్తరుండగు జరాసంధుండు కృష్ణప్రభుం
డును రాముండటు పోయిపోయి వడి దాటుల్వెట్టుచుం బెక్కుయో
జనముల్దాఁటి ప్రవర్షణాద్రి గని యిచ్ఛామాత్రసంసిద్ధులై. 453

ఉ. ఏమహనీయ శైలముపయిన్ నిరతంబు సువృష్టి యొప్పు నో
యమ్మహితాద్రి నెక్కిరి మహాత్ములు శ్రీబలరామకృష్ణులు
ద్దాముఁడునై జరాసుతుఁడు తాళక యగ్గిరి నెక్కలేక తా
నేమియుఁ జేయలేక మది నెంతయు ద్వేషము ప్రజ్వలింపఁగన్. 454

గీ. పదునొకండు యోజనముల పరిమిత మగు
భీషణాటవీపరివృతపీఠభూమి
యీప్రవర్షణగిరిని దహించునెడల
నందుఁ బడి చచ్చెదరు క్రిములట్లు మాడి 455

చ. అని తలపోసి సేనలకు నానతులిచ్చిన వారుఁ దత్క్షణం
బునఁ జని నాల్గువైపులను ముట్టెడునట్టుల నూనెఁ బోసి య
గ్నిని రగిలించి రంత ధరణిగగనంబులు నంటుమంట లా
ప్పెను నిజసేనఁ గూడి చనె వేగ జరాసుతుఁ డాత్మసీమకున్

ఆ. వె. విశ్వమయుఁడు శౌరి విధివిధానము లెన్న
జగతిజనుల కేమిసాధ్య మౌను
మందబుద్ధి యైనమాగధేశ్వరుఁ డేమి
తెలియఁజాలు కృష్ణదేవు మహిమ. 457

గీ. కడలు ముట్టుము నల్దిశ లాల్చుమంట
లాగని దశైకయోజనోత్తుంగశైల
శిఖరముననుండి రామకృష్ణులు చెలంగి
నేల కుఱికిరి లంఘించి లీలవోలె. 458

గీ. సేనలం గొనిపోయెడు చెనఁటిరాజు
కనులఁ గారముఁ జల్లి శ్రీకరుఁడు మెల్ల
మెల్లగా ద్వారకం జేరి యిల్లుఁ జొచ్చి
సుఖముగాఁ గాలమును బుచ్చుచుండె నంత. 459

క. లీలానిర్జితదుర్జన
జాలా! శరణార్థిభక్తజనపరిపాలా!
లోలాక్షీనవమన్మథ
బాలా! కళ్యాణగుణవిభావితశీలా! 460

వ. ఇది శ్రీసుబ్రహ్మణ్యేశ్వరకృపాకలిత కవితావిధేయ, నాగేలవంశసుధా పయోనిధి కలానిధిగేయ, వేంకటశేషగిరిరాయ నామధేయ ప్రణీతంబైన శ్రీకృష్ణాభ్యుదయ మహాకావ్యంబునఁ జతుర్థాశ్వాసము.

ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు.

ఓమ్

శ్రీకృష్ణాభ్యుదయము

పంచమాశ్వాసము

క. శ్రీరుక్మిణీశ! కేశవ!
నారాయణ! దుష్టశిక్షణా! శిశుపాలా
ద్యారాతిగర్వభంజన!
వీరోత్తర! వృష్ణివంశవిలసన! కృష్ణా! 1

వ. అనంతరవృత్తాంతం బవధరింపుము. 2

క. శ్రీమంతుం డానర్తక
భూమీశుఁడు పద్మగర్భప్రోత్సాహమునన్
శ్రీమతి రేవతికన్యను
రామునకు సంగగి పెండ్లి రయమునఁ జేసెన్. 3

ఉ. శ్రీనిలయంబు నై సుజనసేవిత మై సకలర్షిమానుస
మ్మానిత మై విరోధిజనమార్గనిరోధకవప్రసాద్య మై
జ్ఞానులకాలవాల మయి సర్వజనప్రముదైకమూల మై
మానిత మై విదర్భ యనుమంజులదేశము కల్గు ధాత్రిపై. 4

చ. ప్రకటవిదర్భదేశపరిపాలకుఁ డై యశమందుచుండె భీ
ష్మకుఁ డనురాజరా జతఁడు శత్రుభయంకరుఁ డాశ్రితావనుం
డకలుషపుణ్యమూర్తి పరమార్థవిచారపరాయణుండు శి
ష్టకమలబాంధవుండు వికటప్రతివీరభయంకరుండు నై. 5

చ. అతఁడు తనూజపంచకము నర్మిలిపుత్త్రిక యొక్కు కల్గి సం
తతహరిభక్తియుక్తుఁ డయి ధారుణినాథకిరీటరత్నశో
భితపదపంకజుం డగుచుఁ బృథ్వి నజేయుఁ డటంచు శౌర్యవి
శ్రుతుఁ డయి రాజ్య మేలెను యశోరమణీపరిశోభితధామునున్ 6

ఆ. వె. రుక్మి, రుక్మరథుడు రుక్మబాహువు రుక్మ
కేతు రుక్మమాలి ఖ్యాతులైన
పుత్రపంచకమును పూతచరిత్ర గా
తనయ రుక్మిణి యనఁ దనరుచుండు. 7

తే. ఆణవికము కార్మికము మాయికమలంబు
దర్పమాయేయికము తిరోధాన మనెడు
పంచమలము లనంగ భూపతికుమార
పంచకము వాసి గనియెఁ బ్రపంచమందు. 8

ఉ. పంచమలంబు లన్నసుతపంచకమున్ గుణవంతురాలు శో
భాంచితకీర్తిశాలిని గుణాఢ్య రమారమణీశిరోమణి
ప్రాంచదమానుషాంశమున బాహిరరూపము గన్నపుత్రికిన్
గాంచెను భీష్మకుం డతఁడు కర్మఫలాఫలమిశ్రమంబుగన్. 9

గీ. ఆణవికమలంబును బోలి యగ్రజుండు
రుక్మి "రుక్మ మస్యాస్తీతి రుక్మి" యనఁగ
నశ్వరం బౌశరీరము శాశ్వత మని
భ్రమసి మన్నించు స్వర్ణాధికముగ సతము. 10

గీ. కార్మికమలంబుకైవడి కడఁగి రుక్మ
రథుడు "రుక్మం రథే శరీరప్రయోజ
నే యనంగి" జ్ఞానార్థము లెన్నఁజేని
వినని దేహాభిమాని దుర్జనుడు శకుఁడు. 11

గీ. మాయికమలస్వరూపి తృతీయసుతుఁడు
రుక్మబాహు వజ్ఞానవిరూఢిఁ జేసి
పాపకర్మప్రయోజకబాహుబలుఁడు
జడుఁడు మద్గర్వ విలసితస్వాంతుఁ డతఁడు. 12

గీ. దర్పమాయేయిమలరూపధారి క్రూర
చరితుఁ డగు "రుక్మమేవ కేశాస్య యస్య
స ఇతి" దైహికానంద శశ్వత్ప్రకామ
సహితుఁ డగురుక్మకేశుఁ డజ్ఞానమూర్తి. 13

గీ. అగుఁ దిరోధానముల సామ్యుఁ డనఁగ రుక్మ
మాలి యనుపంచమసుతుండు మహితమార్గ
ములను బోఁద్రోసి క్షుద్రవిద్యలను మెచ్చి
దంభజీవన మొనరించు దర్పమూర్తి. 14

గీ. "తత్త్వమసి" "అహంబ్రహ్మాస్మి" తత్త్వవాక్య-
లరసి "ఏకమే వాద్వితీయం స్వయంప్ర
కాశపర్బ్రహ్మ" మను, తెల్విఁ గలుపునట్టి
పుణ్యభాగిని రుక్మిణి పుత్రి దనరు. 15

సీ. అపరంజిచాయల కన్న మిన్న యనంగఁ
జెలువందు మేఁదీవె చెలువ మమర
శారదసంపూర్ణచంద్రబింబముఁ బోలి
డంబుమీఱుముఖాంబుజంబు ద ర
శరషండములసౌరుఁ బురుడించి మురిపించు
రమ్యవిశాలనేత్రములు వెలయ
ముకురంబులబడాయి కికురించి పెకలించు
రమణీయమృదుకపోలములు వెలయఁ

తే. కోమలారుణపల్లవకోటికన్న
లలితమై పాణిపదతలంబులు రహింప
దాడిమీబీజము లన రదనము లమర
బాలరుక్మిణి యందాలబరణి యయ్యె. 16

సీ. శశకచిహ్నము లేక స్వచ్ఛుఁడై శశియున్న
బాలనెమ్మోమును బోలునేమొ
యుష్ణత లేకున్న నుదయార్కకిరణముల్
చానమైఁజాయకుఁ జాలునేమొ
మృదులమై కెంపు రహించుచోఁ బాలిక
వాతెఱతోఁ దీటు వచ్చునేమొ
కింజల్కములు లేక కెఱలుచోఁ గమలముల్
సతినేత్రయుగముతో సమములేమొ

తే. ప్రేలిపోయెడుగుణము క[illegible]
ముకురములు చెల్వగుండ [illegible] పోలుసేమొ
యనుచుఁ జూపఱు [illegible]ను మాడుచుండ
బాల పెంపొందె రతనాల[illegible]. 17

సీ. ఆనందసుందరోద్యా[illegible]
లలిమీఱు [illegible] లతీలలికరీతి
ఫుల్లారవిందసంపూర్ణపుష[illegible]
[illegible]మరారు [illegible]చకూనవోలె
రత్ననిర్మిత మగురవ్యహర్మ్యంబున
దీపించు మాణిక్యదీపమట్లు
క్షీరార్ణవమున నింపార బింబించెడు
డంబుమీఱుశశాంకబింబమట్లు

తే. పూలతోటలో నందాల నోలి విప్ప
సుందరానంద[illegible]దారసుమములేవ
సర్వసంపన్నమైనభీష్మకనృపాలు
నింట రుక్మిణీబాల వర్ధించుచుండె. 18

తే. శుక్లపక్షశీతాంశునిరోక దినది
నప్రవర్ధమాన యగుచు నా[illegible]
సకలజనులకు నానందసరసి యగుచుఁ
బెరుగుచుండెను భీష్మకవరగృహమున. 19

సీ. భీష్మకనృపువంకపీఠంబుపై నొప్ప
చిన్నారిపొన్నారిచిలుక యగుచుఁ
జననీ[illegible] [illegible]
కనుపాపలజి[illegible]
[illegible]ముద్దుగా సన్నలచేసెలక
వింతమై నా[illegible]
[illegible] కెల్ల లో[illegible]మై
[illegible]

ఆ. నిముసమానందపరరసుధ గుటికిసి గుటికిసి
ముద్దుముచ్చట్లవడిచాన మొగియఁజేసి
బాల రతిబాలమాలయై పరవశతను
గొల్పుచుండెను బాంధవకోటి కెల్ల. 20

సీ. ఈడుబాలికలతోఁ గూడి బాలక్రీడ
లాడుచు హరికీరిఁ బాడుచుండుఁ
గ్రొమ్మించుపసిఁడికుసుమవ్రజములతో బొమ్మ
రిండ్లు కట్టించి క్రీడించుచుండు
నాడుపెండిలివారి జోడుగాఁ దగఁ గూడి
బొమ్మలపెండ్లిండ్లు పొసఁగఁజేయు
విందుభోజనములు వేడ్కనై సజ్జన
కొళ్ళు వండించి పంక్తులను దిద్దు

తే. నెత్తముఁ జూసి వైభవోపేతముగను
వేడుకలవేడబము లెల్ల వెలయఁజేయు
బాలరుక్మిణి శైశవప్రాయ మిటుల
గడచె నానంద మిగులొప్పు కడకఁ జేర్మి. 21

ఉ. ఆమహిళాశిరోమణి గృహాగతభూసురగీయమాన సు
శ్యామలమూర్తి కృష్ణపరమాత్మునిరూపగుణప్రతాప వి
ద్యామహనీయమంబుల న్విని మహామున మందుమ వానిఁ గోరి హృ
త్స్వామిగ నెంచి చిత్తజలజంబు సమర్పణఁ జేసె నొప్పుగన్. 22

శా. శ్రీకృష్ణుండును రుక్మిణీరమణిసౌశీల్యానురాగక్రియా
శ్రీకంబుం గుణరూపలక్షణసుధీశ్రేష్ఠత్వవిన్యాసముల్
సాకల్యంబుగ నాకళించి మధుశేవ్యాబద్ధుఁడై సంభ్రుతో
త్సేకం బొప్ప వరించెఁ దా హృదయరాజ్ఞింగా నిరూఢంబుగన్.

ఉ. బాల గుణాలవాల పరిభావితరత్నకపోల మంజుతా
పాలవశీల శ్రీరమణపాదసరోరుహలోల భాసుర
శ్రీలయశోవిశాల పరితర్పితపండితజాల చారుతా
మాల యనంగరుక్మిణి సుమన్విలసిల్లె నవవ్యసంపదన్. 24

సీ. భామయో లోకాభిరామయో లావణ్య
సీమయో రతనాలదామమేమొ
రాణియో చదువులవాణియో నీరద
వేణియో పల్లవపాణియేమొ
కొమ్మయో యపరంజిబొమ్మయో చివురాకు
రెమ్మయో ముద్దులగుమ్మయేమొ
బోటియో ముత్యాలమూటయో గుణముల
పేటయో లలిపొంగుబాటయేమొ

తే. ననుచుఁ గనుగొన్న సుజనులు మనములందు
వింత లొనరించి మెచ్చుచుఁ బ్రణుతిఁ జేయ
రుక్మిణీదేవి మంజులరుక్మదేహ
యయ్యె నవయౌవనంబు పై నంకురింప 25

సీ. కందమయ్యాలివేణికచభారరుచి గేరు-
జంపకంబును మించఁజాలు మేను
నుత్పలమాలిక నోడించుఁ గనుదోయి
మత్తేభగతిఁ బోలు మగుడ నడఁ
చెవులు మంగళమహాశ్రీలఁ బోలి రహించు
మత్తకోకిలతీరు మధురవాణి
పృథ్వీవృత్తముకీవి పిఱుఁదులహాయి వొప్పు
గీతమై సత్కీర్తి కెఱలసంగు

తే. కృతుల వర్ణింపఁదగువృత్తతతిని ననయ
నములుగాఁ గూర్చి పద్మసంభవుఁ డనుకవి
యిమ్మహాకృతికన్య రచించె ననఁగ
నొప్పు శ్రీరుక్మిణీదేవి యుర్వియందు. 26

ఉ. శ్రీకరమూర్తి వృష్ణికులసింహకిశోరము కృష్ణమూర్తి [illegible]
యాకృతికన్యకామణి ననేకవిధాల వనుంగుభర్త [illegible]
ప్రాకటవైభవోన్నతులు భవ్యయశంబు [illegible]
కైకకవీశ్వరప్రసయుఁ డంబుజగర్భుఁడు [illegible]. 27

సీ. అరవిందకుసుమమో యన నొప్పు నెమ్మోము
వికసించి కలరూపు విప్పసాఁగె
యౌవనచిహ్నము లంకురించి శరీర
లతకు నూతనశోభ నతుకఁ జొచ్చె
సరసవాక్చాతురవిస్రంభసంరంభము
లొక్క టొక్కటె యిగురొత్తుచుండె
విలసిల్లులలిహావయల్ మొలకరించి బడాయి
చెలరేఁగి నిలువెల్లఁ బులుమఁదొడఁగె

తే. హావ భావవిలాసవిన్యాసగరిమ
కౌదలుచు నెత్తి నాట్యము లాడఁగఁదఁగె
నంగకమ్ముల శుభరేఖ తొంగిచూచె
రుక్మిణీదేవి యౌవనారూఢ యైన. 28

తే. రుక్మిణీదేవిహృదయవిరూఢి నెఱిఁగి
భక్తిచిత్తప్రవృత్తి సాంప్రతముఁ దలఁచి
యన్నివిధములఁ గృష్ణుఁ కర్హ యైన
గృహిణి యని యెంచె భీష్మకనృపవరుండు. 29

తే. తాను సతితోడ యోజించి తగినబంధు
వరులయాలోచనలఁ గని ద్వారకాధి
నాథుకులరూపగుణములఁ గాంచి యతఁడె
తగినవరుఁ డని తలఁచె భూధవుఁడు మదిని. 30

ఉ. అంతట వృద్ధరాజు తనయుగ్రకుమారుఁడు రుక్మితోడ శ్రీ
కాంతునిఁ గూర్చి యాతనికిఁ గన్యనొసంగువిధంబుఁ గూర్చి నీ
మంతులు బాంధవుల్ తనదుమానిని తాను దలంచినట్టి వృ
త్తాంతము దెల్పినంత విని తాళక రుక్మి వచించు నిట్టులన్. 31

మ. జనకా పెద్దలు మీరు మీ యెదుట వాచాటోపమున్ జూపనో
పను గాని పలు కొక్క టొక్క టొకదివ్యాస్త్రంబుగా గ్రుచ్చి నె
మ్మనముం గ్రంతలఁ బొందఁ జేసి స్థిరతన్ మాయించి గోరించెఁ గా
ప్ర. నేఁ దెల్పెద నాకుఁ దోఁచినవిధంబున్ ఇష్టం మన్నింపరే! 32

క. వియ్యమునకు నెయ్యమునకుఁ
గయ్యమునకు సమత వలయుఁగాదా తండ్రీ!
యెయ్యెడ నీకృష్ణుఁడు మన
వియ్యమునకు యోగ్యుఁడౌనొ విచారింపఁగదే! 33

చ. కులమున నా విహీనుఁడగు గొల్లఁడు వాఁడు గుణంబు లెంచినా!
పలురతనాల కిక్క యొకబాటయు మాటయు లేనివాఁడు (శ్రీ)
కలితుఁ డటంచు నమ్మ తగదిగా నిచియించెదు పూరిపుల్లఁ జుమీ
గలుగదు పొట్టకూటికొఱకై పడియుండెనుఁ దాతయింటి గోప. 34

శా. పోని వీరవరేణ్యుఁ డంచు నిధిగాఁ బూజింతమా యెట్టిచోఁ
డౌనో ధీరజరాసుతూరకుఁడె సౌఖ్యం బిచ్చు విద్యాదులం
దేనైపుణ్యము యున్న దన్న నది యెంతే యాయునాట్యం బగుం
గానీ రచ్చల మెచ్చుకోఁదగిన దొక్కండైనఁ గల్గించునా? 35

శా. పదీ వాడె విరించి పోరి విజయం బింపార న్యాయ్యక్రియం
బ్రోదింగాంచిన యట్టి యుద్ధగతి యేదో మాయపన్నాగముం
బాదుల్ నెట్టిముమానుషక్రియల సంగాళించు నేకాని యే
ఖోదుల్ మెచ్చెన కట్టి యచ్ఛ మగుము మ్ముల్ జల్లు నీచక్రియల్. 36

చ. పసుపుఁ బ్రతిష్ఠ లేనికులపాంసనుఁ డాప్తవిరోధి దొంగపో
టరి గుణహీనుఁ డూర్జితవిడంబని నోడుడు హాంతకారి ట
క్కరి గజదొంగ జారుఁ డొకకాసును లేనిదరిద్రుఁ డట్టిపో
కిరి నాకా కారి కోరి పరికించితి రల్లుఁగాఁగ నిస్సిరో! 37

ఉ. బంగరు బొమ్మ భీష్మకనృపాలుని ముంగఁడ మెచ్చఁ జేయుత
న్వంగి సహోదరావళికిఁ బ్రాణము సద్గుణశిల్పవల్లి మూ
ర్తింగొని పుట్టిలక్ష్మి కులదీపము చెల్లెలి రుక్మిణీసతిన్
దొంగకుఁ గట్టఁబెట్టెదరె తోఁచియు దోఁపక చేయఁ జెల్లునే. 38

ఉ. ఎందఱు లేరు సుందరసుహృత్తుఁ లన్నివిధాలయందు మా
కుం దులఁదూగువారు మనకుం దగునట్టి గృహాంగణ వియ్యముం
బొందఁదలంచు నంచితవినీత దొమాలినమానుమలాఁడు గో
పింపఁడె చిక్కనాఁడె గృహిణీ లయ్య మిన్నక యోగ్యుఁ డయనా! 39

ఉ. మాయలమారికృష్ణునకు మాయనుజాత నొసంగుకన్న నే
గోయియొ నూయియొ చెదకి గొబ్బునఁ ద్రోయుట మేలు మీయభి
ప్రాయము లట్టులే యయినఁ బట్టి నొసంగి తదీయ భార్యగాఁ
జేయుఁడు నేసహింపను నిఁక నిప్పి యన కేగతిఁ దెల్పి మాలినన్. 40

తే. మేము సుక్షత్రియుల మని మీస లెల్లఁ
బెఱుకుచున్ బారెడేసి ప్రవరలు దెల్పు
వారలా గోత్రసూత్రముల్ వరుస లేని
పసుల కాపరికోడనా బాంధవంబు. 41

మ. అని వాక్రుచ్చె రుక్మి నెమ్మొగము భీష్మాగ్నిత్యసంకాశమై
ఘనదీప్తుల్ ప్రసరింప నేత్రముల నుల్కల్ రాల వీక్షించి యా
తని వారింపను నోరు రాక యటులే తన్మూర్ధమున్ జూచుచున్
ఘనుఁ డా భీష్మకరాజు నిల్చె ఘటికాకాలంబు మాటాడకే. 42

ఆ.వె. కొంతవడికిఁ దెలిసి కొమరుని వీక్షించి
తండ్రి యేల యిట్టి తామసంబు
తగినమను నటంచుఁ దలఁచితి మే కాని
యిట్లు దలఁతు వనుచు నెఱుఁగ మేము. 43

ఆ.వె. పెద్దకొడుక వీవు వేయేలనాయంత
వాఁడ వైతి వీవె భార మూని
చేయ రాదటయ్య చెల్లెలి పెండ్లిని
కిచ్చు వచ్చినట్టి నృపునిఁ జూచి. 44

వ. అనిన విని రుక్మి యిట్లనియె. 45

క. లేఁడా శిశుపాలుఁడు మన
వాఁడే కాఁడా యనాది బాంధవ్యముఁ బో
నాడుట మేలా కన్నెకు
వీఁడుం గోడున్ సురూపవృత్తులఁ జూడన్. 46

ఉ. అన్నివిధాల వాఁడు తనకల్లుఁడు కాఁదగియున్నవాఁడు సం
పన్నుఁడు వానితోడి బాంధవ మబ్బిన రాజలోకమం

వెన్నఁగరానికీర్తి వహియించుట తథ్యము నాదు చెల్లెలే
పున్నెముఁ జేసెనో యిటు లపూర్వగుణాఢ్యుఁడు నాథుఁడయ్యెడున్

మ. వరుఁడా యోగ్యుఁడు విద్యయా విబుధసంభావ్యంబు సంబంధమా
యరుదౌనట్టిది ప్రాయమా మృదుతరం బాయాపనం బెంచఁగా
సిరియా పెన్నిధి తేజమా యగు జగజ్జేగీయమానంబు న
న్నరనాథాగ్రణితోడి వియ్యమునకన్నన్ మిన్న యున్నే భువిన్. 48

చ. అన విని భీష్మకుండు పరిహాస మొనర్చుచుఁ జేదినాయకుం
డనుపముఁ డయ్యె రుక్మిణికి నర్హుఁడు కాఁ డని యెంచి పుత్త్రునె
మ్మనముఁ గలంప నొల్లక సమస్త మెఱింగినకర్మసాక్షి యే
య్యనువు ఘటించునో యదియె యౌ నని మౌనముఁ బూనె ధీరుఁడై.

చ. పదఁపడి రుక్మి యేగి శిశుపాలునియానతిఁ జెందినంత నొ
ప్పిద మగుసన్ముహూర్తమును బెద్దలచే నియమింపఁజేసి ప
మ్మదమున నిల్లు సేరి పురముం దగు రీతి నలకరింపఁగా
ముదల నొసంగి శీఘ్రముగఁ బూని యొనర్చెను బెండ్లియత్నముల్.

తే. గీ. వస్తుసంభారములును కావలయునట్టి
ధనము ధాన్యము వాహనతతి సమస్త
భూషణములను గూర్చి సంపూర్ణయత్న
సిద్ధుఁడై రుక్మి తఱి వేచి చెలఁగుచుండె. 51

వ. అంత రుక్మిణీదేవి రుక్మిపంతంబుఁ దలంచి యింతిం తనరాని వలవంతలఁ
గలంతపడి స్వాంతమ్మున. 52

శా. నాచిత్తంబు సరోజనేత్రునెడ లగ్నం బౌటఁ జింతింపఁ బోఁ
డౌ చైద్యాధము మెచ్చి నన్నతని కీయం జూచుఁ బెద్దన్న కా
దీచందం బుచితం బనన్ వినఁడు శ్రీకృష్ణున్ విరోధించి నే
నేచాయం బరియింతు గండ మిది యెట్లిష్టంబు చేకూరునో! 53

మ. అబల న్నేను జగన్మనోజ్ఞుంగని యసూర్యంపశ్య నివ్వేళ నా
ప్రబలౌత్సుక్యము శౌరి కెవ్వ రెఱిఁగింపంజాలువా రెట్టుల
ప్పబలాత్కారపుఁ బెండ్లి కల్గు నెటు సమ్మోదంబు నీరేజనే
త్రుఁ బతింగాఁ బడయంగ నోసుకృతి మిందున్ డెంద మింపొందఁగన్.

వ. అని చింతించి నందనందనుకిం దనడెందంబు చందంబుం దెల్లంబు
గావింపం దలంచి యారాజనందన 55

శా. అగ్నిద్యోతనుఁడన్న బ్రాహ్మణుని నాహ్వానించి పూజించి యు
ద్విగ్నాంతర్యముతోడ రుక్మిణి మనోభీష్టార్థముల్ సర్వమున్
భగ్నం బయ్యె మహాత్మ! సోదరుఁడె నన్బాధించు శ్రీకృష్ణుపై
లగ్నంబైన మనంబు ద్రిప్పుకొనఁజాలన్ బేల నైతక్కటా! 56

శా. స్వామీ తండ్రికిఁ దుల్యులీ రనెడువిశ్వాసంబునం బిల్చి మీ
తో మాటాడఁ దలంచితిన్ గలుగు నేదోదారి యంచెంచి నా
క్షేమంబున్ దిలకించుబాంధవులకే చేదై ప్రపంచంబునం
దేమార్గంబును గానరాక యిటు లూహింతున్ మనస్సిద్ధికై. 57

ఆ.వె. కన్నెపడుచె యింతగా సాహసముఁ జేసె
నని తలంపఁబోకు మార్యవినుత
నన్ను మించిపోయె నామనోవ్యధ దాని
వెడలఁ గ్రక్కుకున్నఁ గడుపలేను. 58

శా. నే నూహించినచంద ముత్తమమె కాని దానిఁ బాలించుస
న్మానుల్గలరు మూఢచిత్తుఁ డయి ప్రాణాధిక్యుఁడౌ సోదరుం
డే నాదారికి నడ్డమయ్యెఁ బిత యేమేఁ జెప్పఁగాలేఁడు స
న్మానింపందగుతల్లి స్త్రీ యగుటచే మాటాడ దవ్వానికిన్. 59

ఉ. కాఁదగువార లిట్లయినఁ గామిత మెవ్వరితో వచించి స
మ్మోదముఁ దీరఁజాలెదను ముద్దియ నొక్కతె నేమిసేయుదున్
నాదురదృష్ట మిట్లగుట నమ్మితి నన్నివిధాల మీరె నన్
గాదిలిపుత్త్రిగాఁ దలఁచి కార్యముఁ దీర్చెదగాంచుభూసురా! 60

తే. నీవు నావాంఛితములు మన్నింతు వనుచు
నెన్నివిఘ్నములైన సహింతు వనుచు
మాటయిచ్చిననే కాని నోటివెంటఁ
దెలుపఁజాలును తండ్రి నాతలఁపు నీకు. 61

క. అని కన్నీటిం జిమ్ముచు
వనితామణి మోము వాంచి పల్కెడునుడులన్
విని యంతట నగ్నిద్యో
తనుఁడు కృపాపరతఁ బల్కెఁ దరుణీమణితోన్. 62

ఉ. ఏవిధమైనబాధకము లెట్లు తటస్థములైననున్ సరే
జీవితమే సమర్పణముఁ జేయుటయైనను మానెఁ దల్లిరో!
నీవు విధించినట్టి పని నిర్మలభావముతో నొనర్చి నీ
సేవ లొనర్చి సార్థకతఁ జెందెద జన్మము నమ్మి తెల్పుమా. 63

మ. అనినన్ సంతసమంది రుక్మిణి మనోవ్యాలోలతల్ క్రొన్నిత
ప్పనివై శ్రీజననైజమైన త్రప సంభాళించుచో మెల్లమె
ల్లన శీర్షంబును డించి కించవశి నేలం జూచుచున్ బల్కె నో
య్యన భూదేవ వితంసునెమ్మనము నీరై పోవు చందమ్మునన్. 64

తే. అవనిఁ బుట్టినహరి కృష్ణునందు నాదు
మనసు వర్తించు నన్న నా మన సెఱుంగక
ఖలుఁడు శిశుపాలునికిఁ బత్నిఁగా నొనర్పఁ
దలఁచె నే నేమి సేయుదు ధరణిదేవ 65

వ. కావున నాయందుఁ గరుణించి నీవు ద్వారకంజేరి నీరజనాభుంగని 66

చ. అనునిమిషంబుఁ లెక్కిడి సుధాకరుఁ గోరుచకోరి తీరుగా
మననముఁ జేయుచుందు నని మన్ననఁజేయు మటంచు వానిద
ర్శనము లభింపకున్న మనఁజాల నటంచు వచింపుమయ్య త
త్క్షణమునఁ బోయిర మ్మనుచుఁ జాన వచించిన బ్రాహ్మణుండొగిన్

మ. హరి కృష్ణుండు మహానుభావుఁ డగు నమ్మా సత్యపాలుండు వి
చరితంబున్ వినినంత మెచ్చు నిను సాఫల్యక్ష్మినిన్ శ్రీరమా
వరునిం గూర్చుఫలంబు నిచ్చితివి నాభాగ్యంబె భాగ్యంబగున్
దరుణీ! ధన్యుఁడ నైతి నాభవము సార్థం బయ్యెఁ బ్రత్యక్షస్థలిన్. 68

ఉ. పోయెద నిప్పుడే పురుషపుంగవుతో సకలంబుఁ దెల్పియున్
నాయముఁ గోరి పిల్చెదను సాధుజనావనుఁ డాట వాఁడు ని
న్నాయఁగ వచ్చు దుర్నృపకులంబములన్ వినిరించి నిన్ను నా
ర్యాగుణుఁడై వరించును యథార్థము సూవె కుమారి రుక్మిణీ! 69

క. అని యగ్నిద్యోతనుఁ డ
వ్వనితామణి నూరడించి పసదనములిపం
గొని పయనంబై చనియెను
ఘనవేగముతోడ ద్వారకాపురిఁ జేరన్. 70

సీ. ఎవ్వానివక్షోగేహ మిందిరాసుందరీ
మందిరప్రాయమై విందు సేయు
నెవ్వానివాకిట నిభమదపంకంబు
గుప్పున నెత్తావి గ్రుమ్మరించు
నెవ్వానిప్రాంగణ మెనలేని మణిమాలి
కావిరాజితము నై కానుపించు
నెవ్వానిముంగిట నెప్రొద్దు రాజులు
పడిగాపులై పంచ విడువకుండు
తే. రట్టిపావనమూర్తి లోకైకకీర్తి
సాధుజనవర్తి దేవతాచక్రవర్తి
కృష్ణమూర్తికివాస మహాగృహముఁ గాంచె
బ్రాహ్మణుఁడు పూర్వపుణ్యానుభవమువలన. 71

చ. కనుఁగొని నేత్రపర్వముగఁ గావలివారలఁగాంచి కుండినం
బునఁ గలబ్రాహ్మణుం డొకఁడు ముఖ్యవిశేషము ముచ్చటింప వ
చ్చె ననుచు వార్త నంప విని శ్రీహరి యానతి ద్వారపాలకుల్
గొనిచని రమ్మహీసురుని గొబ్బున నంతిపురంబులోనికిన్. 72

చ. కనుఁగొనె బ్రాహ్మణోత్తముఁడు కన్నులపర్వము కాఁగ శ్యామమో
హనరుచిరాంగు నవ్యవనజాయతచారువిశాలనేత్రుఁ బా
వనపదపల్లవాంచితుఁ గృపామయు దీనదయాళు దేవకీ
తనయు మహానుభావు విబుధప్రియుఁ గృష్ణకుమారు నయ్యెడన్.

మ. హరి నారాయణుఁ డద్ధరామరునిఁ బ్రత్యక్షంబుగం జూచి సుం
దరహేమాంచితపీఠమున్ డిగి సమాదర్యంబుగాఁ బోయి డ
గ్గరి కై దండ యొసంగి పిల్చుకొని శృంగారప్రభావంతమౌ
వరసింహాసనమందు నిల్పి కడు సంభావించె సోత్సేకుడై, 74

మ. పరమామ్నాయవిదుండు సాధులకుఁ బ్రాహ్మస్థానమౌ వాఁడు శ్రీ
హరి విప్రోత్తము పాదము లడిగి మార్గాయాసముం దీరఁ ద
చ్చరణద్వంద్వము నొత్తుచున్ వివిధపూజల్ సేయుచున్ స్నేహసా
దరవాక్యంబుల నాడుచున్ జలిపె సత్కారమ్ము లొక్కుమ్మడిన్,

ఉ. అంతట వాసుదేవుఁడు ధరామరుతోడ గృహాంతరంబునన్
వింతగు షడ్రసాన్నములవిందు ముగించి విడెంబుతోడఁ బూ
బంతులుఁ జందనాదు లిడి పర్వముగా సరసోక్తు లాడుచున్
స్వాంతము నొప్పఁజేసి తనుభంగిని బ్రశ్న లొనర్చె నంతటన్. 76

క. ధరణీదేవోత్తమ మీ
వరధర్మము లెల్ల లోటుపాటులు లేకే
జరిగెడుగద సంతోషము
బొరయుఁగదా యెందు నుండుఁ బొందరుగాదా? 77

తే. నిత్యసంతోషియయి పృథ్వి నెగడునట్టి
బ్రాహ్మణుండె సమస్తప్రపంచమునకు
సకలవాంఛలు సిద్ధింపఁ జాలినట్టి
కల్పభూరుహ మమరసంకాశుఁ డనఘ! 78

తే. ఎవఁ డసంతుష్టుఁ డగుచు వర్తించుచుండు
నట్టి విప్రుఁ డనిష్టుఁడై యునియందు
నష్టమాహాత్మ్యమునవె యనారతంబు
కష్టముల నొందుచుండు నిక్కముగ దేవ. 79

ఉ. కలిగినయల్పమో తృణమొ కాఁగలభాగ్య మటంచుఁ దృప్తితో
మెలఁగెడువాఁడె భోగి పరమేశుఁడు వానిని మెచ్చి సర్వదా
కలిమి యొసంగి ప్రోచు నది కల్గనివాఁడు మహేంద్రతుల్యుఁడై
నిలిచిన నిష్ఫలంబె యగు నిర్వృతి మార్గము లేదు వానికిన్. 80

మ. జగతీదేవకులోత్తమా విను యదృచ్ఛాలాభసంతుష్టుఁడై
భగవద్భాగవతార్చనాపరుఁడునై భావించి శాంతంబుగా
నగ నాత్మీయతఁ ప్రీతిమైఁ గనెడు శాంతస్వాంతుఁడౌ విప్రుఁ డొ
ప్పుగఁ బూజించి శిరంబువోల్చి చరణాంభోజంబులన్ గొల్చెదన్.

మ. అది నానిత్యవిశేషధర్మ మగునయ్యా! యెమ్మహీపాలుఁ డొ
ప్పిద మారీతిని దత్ప్రజానికరముం బ్రేమించి పాలించు నా
సదయుం డాతఁడె నాకు మిత్త్రుఁ డగు మీయాత్మనాయకుం డట్టిస
ద్హృదయుం డం చని చింతు నేను మెకదా? దేవీసమేతంబుగన్. 82

ఉ. భూసురవర్య! మీరు శ్రమఁ బొంది యగమ్యపుద్వారకాపురీ
భాసురదుర్గమున్ గడచి వచ్చితి రెట్టివిశేషకార్యము
న్నో సెలవీయఁబోలు నది యొప్పిదమైన దలం ధరించియున్
జేసెద నోపినంతఁ దమిఁ జెందెద బ్రాహ్మణకార్యకర్తనై. 83

చ. అనవుడు బ్రాహ్మణుండు పరమాత్మునుదారసరాగవృత్తముల్
మననముఁ జేసి తృప్తుఁ డయి మానిని రుక్మిణి యిచ్చినట్టి క
మ్మను హరిహస్తముం దిడి నమస్కృతిఁ జేసి విదర్భరాజనం
దన తమ కందఁజేయు మని తద్దయుఁ బంపిన దంచుఁ దెల్పుచున్

మ. హరి కృష్ణా విను మాశ్రితావళికిఁ గల్పవృక్షాన మైనట్టి నీ
చరణాబ్జంబులు రుక్మిణీమణి యజస్రాంతంబు ధ్యానించుచున్
బరమానందముఁ జెందు నిన్నుఁ బతిగా భావించి పూజించు న
త్తరుణీరత్నము నగ్రజుం డొకఁడు మధ్యన్ వచ్చె విఘ్నేశుఁడై. 85

ఉ. ఆసతితల్లిదండ్రులును నాప్తులు బంధువు లెల్ల మెచ్చి నీ
కే సతిఁ గూర్ప నెంచుకొని రిందఱుఁ గాదని రుక్మి యొక్కఁడే
దో సడిఁ బెట్టి తొయ్యలిని దుష్టుఁడు చేదినృపాలు కీయఁగన్
జేసి ముహూర్తమున్ స్థిరముఁ జేసెను నాల్గవనాఁట నయ్యెడున్ 86

శా. సన్నీ నన్నియు నన్నపానములనున్ వీక్షింపదే నీకునై
తెన్నుల్ సూచుచు నున్న దచ్చెలువ సందిగ్ధస్థితిన్ జెందియున్
గన్నుల్ వల్లఁగఁ జూచుకొన్న బ్రదుకున్ గాదేని నృత్యాస్త్రహా
నన్నా విన్నప మాలకించి చనుమా యబ్జాక్షి రక్షింపఁగన్ 87

మ. ఇదిగో పత్రిక యిందు సర్వమును బ్రత్యేకంబుగా వ్రాసియు
న్నది నీ వేకొని చూచుకొమ్ము తనమానప్రాణసౌభాగ్యసం
పద యెల్లన్ హరియే యటంచు వినతుల్ పాటింపఁగా వేడుకొ
న్నది నీచిత్తము లేమ ప్రాప్తమిఁకఁ గృష్ణా! తెల్పితిన్ సర్వమున్ 88

శా. సర్వజ్ఞుండవు దేవదేవుఁడవు కృష్ణా! సర్వసర్వంసహా
నిర్వాహుండవు నీ వెఱుంగనిది లేనేలేదు శ్రీరుక్మిణీ
పర్వేందుప్రతిమాననసన్ముఖి స్వభావం బింపుతో నామొగం
దుర్వారం బగుసివెతం దొలఁచి సంతోషంబు గల్పింపుమా. 89

క. అని యగ్నిద్యోతనుఁ డి
చ్చిన పత్రముఁ జేత నంది శ్రీకృష్ణుఁడు చ
య్యన ముద్రలు విడఁగొట్టియు
మనము వలిర్పంగఁ జదివె మానిని లేఖన్. 90

సీ. శ్రీమన్మహారాజ! శ్రితకల్పభూజాత
ప్రాణాధినేత కృష్ణా నమోస్తు
హరిహరరూప విఖ్యాత జగన్నేత
దీనజనోద్ధార తే నమోస్తు
లీలావినోద గోపాలబాలకరూప
మానినీమన్మథా తే నమోస్తు
నీలజీమూతసన్నిభ మంగళాకార
జ్ఞానస్వరూప కృష్ణా నమోస్తు

తే. గీ. భువనసుందర యిందిరాధవ ముకుంద
భక్తమందార యాశ్రిత పారిజాత
మానినీ మానసాంభోజ మధుపరాజ
దేవదేవ! విమలభావ! తే నమోస్తు. 91

సీ. క్షీరసాగరుఁడు బంగారుపళ్లెమునఁ
గమనీయజలములఁ గడిగె నెవ్వి
హృదయపీఠిని నిల్పి యిందిరాసుందరి
గుప్తముగాఁ జూచుకొనెడు నెవ్వి
బ్రహ్మేంద్రరుద్రాది ప్రముఖులు సర్వదా
హృదయాస్పదముగ నర్చింతు రెవ్వి
భువనపావనమైన వ్యోమగంగాదేవి
పుట్టినిల్లన కీర్తి పొందె నెవ్వి

తే. గీ. యట్టి నీపాదయుగళము నబ్జనేత్ర
నిత్యముఁ ద్రికాలములయందు నియతిఁబూని
హృదయమున నిల్పికొనియు నర్చించుచుందు
దాసురాలను దీన నిదాన నేను 92

మ. శ్రుతిపర్వంబుగ విందు నీకథలు రక్షోనాథ శత్రుండవౌ
దతిలోక ప్రతివీర మారకుఁడ వబ్జాక్షీ మనోమందిర
స్థితపుష్పాస్త్రుఁడ వాశ్రితావనుఁడ వాసీమాంత కీర్తిప్రతి
ష్ఠితరమ్యధ్వజ మండనుండవు జగజ్జేగీయ మానుండవున్. 93

మ. నిను సేవించి తరింపనెంచితిని నిన్నే నమ్మియున్నాను ప్రా
క్తనపుణ్యంబున నిన్ను నాపతినిఁ గా ధ్యానించుచున్నాను ని
న్ననకున్నం భరియింపలేను విమతు ల్గావించు దుస్తంత్రముల్
దునియల్ సేసి యనుగ్రహింపుము ననున్ దోస్సార మేపారఁగన్.

మ. కులమున్ రూపము సత్స్వభావమును సాంగోపాంగ విద్యావివే
కలసత్సంపదలున్ బరాక్రమము నీ కౌఁగాక లోకేశ్వరా!
కలఁడే యట్టిఁడు మూఁడులోకములలోఁ గల్యాణగోపాల నీ
చెలినై సేవకురాలి నై మనుట వాంఛింతున్ బ్రపంచంబునన్. 95

శా. నా యీ దేహములోని ప్రత్యణువు కృష్ణా! కృష్ణ! హేకృష్ణ! రా
వోయీ! కృష్ణ! యటంచు సేస లిడుఁ బ్రత్యూషంబున న్లేచి నీ
మాయారూపము నాత్మలో నిలిపి సమ్మానింతు నేప్రొద్దు దే
వా! యీదాసిని నేలుకోఁదగుఁ గృపాయత్తుండవై యీశ్వరా! 96

ఉ. ఎల్లిద మాడు నేమొ యిఁక లే నయి యుల్లము విప్పిచెప్పుచో
దల్లియుఁ దండ్రియుం బుధులు తాదృశబాంధవు లెల్ల రేకమై
యెల్లరు మెచ్చి మీకు నను నిచ్చి వివాహముఁ జేయనెంత్రు నా
వల్లభుఁ డీవె నేను పెంభామను గాను మనోజసుందరా! 97

చ. త్రికరణశుద్ధిగా వలపు దీరిచి దిద్ది వరించియున్న రా
చకొలము లేమ యన్యదని స్వాంతమునం దెటు గోరు దాని వే
శ్రోకనికి నంటఁగట్టుతలఁ పూనుట మాన్మను విచ్చుశేకదా!
యకలుషమూర్తి యిట్టికలుషాగము చెల్లుట నీవు నోర్తువే. 98

మ. ఇది నానిశ్చయ మేను నీకొఱకు నీ వీదాసికై పృథ్విలో
యదువంశంబున నీవు భీష్మకధరాధ్యక్షాన్వయంబందు నే
నుదితం బైతి మనాదిబాంధవము గాకున్నన్ నినుం గూర్చి యీ
హృదయావేదన కల్గ దింతులకు నీవే సాక్షి ప్రాణేశ్వరా! 99

ఉ. నాదయితుండ వంచు నెఱ నమ్మి లిఖించితిఁ గమ్మ యీపయిన్
నీదయ మేలు చేసినను నీపదపద్మమరందపానస
మ్మోదముఁ గాంతు నా మనసు పొంగి భజించెదఁ గాని వేళ స
మ్మోహముతో శరీరమును భూమికి దూఁగ మొనర్తు రూపిగన్. 100

శా. నేనే నీసతి నీవె నాపతివి నింతే యెన్నిజన్మంబులం
దైనం బాయనిసత్యబంధ మిది నాధా సూక్ష్మ మూహించి నీ
చానన్ నన్నుఁ బరిగ్రహింపుము దురాశావేశు లుర్వీశ్వరుల్
గ్లానిం బొందెదు రెల్ల రాక్షసవిధిన్ గైకొమ్ము నిక్కమ్ముగన్.

క. రాక్షసవిధిఁ గైకొనుటలు
సుక్షత్రియవంశకీర్తి శోభనవాటన్
రక్షావక్షుఁడవై నీ
పక్షమునం జేర్చుకొమ్ము పావనమూర్తీ! 102

చ. ఇఁక నొకమాట వ్రాసి ముగియించెద లేఖ సమస్తదేశనా
యకులసమక్షమందు నొకయంతిపురాంగనఁ బట్టుటన్నఁ దె
ప్పక సమరంబు బొనర్చి కలబాంధవులన్ సరివారి నొంచి గా
ని కలుగదంచు నెంచి మది నిస్పృహఁ జెందకు మీవు మాధవా!

ఉ. ప్రాణపతీ! వచించెద నపాయములేనియుపాయ మొండు ప్రా
చీనకులానుపూర్వకృతిఁ జేతురు పెండ్లికి ముందురోజునం
జానలు పెండ్లికూఁతు లయి శాంకరిపూజ లొనర్పఁ బట్టణ
స్థానబహిఃప్రదేశమునఁ దద్దయు నుండును దేవళంబునన్. 103

సీ. ఘనవివాహముహూర్తమునకు ముందటిరోజు
పెండ్లికూఁతురివి గావింత్రు నన్ను
నూరికి వెలుపల నున్న పార్వతిగూల
యమునకుఁ బూజార్థ మనుపఁగలరు

చిత్తప్రశాంతిగాఁ జేయింత్రు పూజలు
ముత్తైదువలు విప్రముఖ్యవరులు
కలకలం బెద్దియుఁ గలుగ దొంటరిదాన
నుందును దరివేచి యొదిగి యొకతె

తే. నందు వేచియుండి హస్తంబు సాచిన
నందుకొనెద మిమ్ము నరదమందు
నన్నుఁ జేర్చుకొనుఁడు నాప్రాణనాయకా
సులభమార్గ మెంచి పలుకుదాన. 104

ఉ. ఆతరువాత నేమయిన నన్నిటికిం బరమేశ్వరుండ వీ
వే తగురీతిఁ దీర్చెదవు హీనజరాసుతుఁ జేదినాయకున్
బాతకి దంతవక్త్రు బలవంతుని రుక్మిని యోగ్యరీతులన్
జేతువు నే నెఱుంగుదును శ్రీహరి ప్రస్తుత మాచరింపవే. 105

గీ. ఇట్లు మీపాదదాసి రాకేందువదన
రుక్మిణీదేవి చిత్తనిరూఢిఁ జేసి
వ్రాసికొనుమనవి యటంచు వదలునట్టి
పత్రికం జూచి కృష్ణుఁడు పరవశుఁడయి. 106

ఉ. భూసురవర్యు హస్తమును బొందుగఁ జేత గ్రహించి నవ్వుచున్
మీసుత ధన్యురాలు పరమేశ్వరుసాక్షిగ నామెఁ దెచ్చి సం
త్రాసము దీర్తు నో యనఘ! తత్క్షణమే చని నేను నాపుర
భూసురదేవతాయతనపార్శ్వమునం దటి వేచి యుండెదన్. 107

ఉ. ఆరమణీశిరోమణి యహర్నిశ మెట్లు తపించుచున్న దా
తీరున నే సతంబును మదీయమనంబు తదేకదీక్షగాఁ
గూరిమి మీఱఁ బాఱి యులుకుం దిలకించుచునుండుఁ జిత్తమం
దోరిమి లేదు సంతతమహోద్యమ మియ్యది భూసురోత్తమా! 107

గీ. ముత్తియములట్టియక్షరములు తదీయ
విమలహృదయప్రసూనము విప్పుచుండె
సౌమనస్యసౌరభ్యముగోము దీర్చి
మధుమరందము గ్రోల నామనసు దీర.   108

చ. దురితుఁడు రుక్మి యాతనిమదోద్ధతి నొంచి తదీయ మిత్రభూ
వరులకు బుద్ధిఁ జెప్పి బలవంతముగాఁ దరుణీవతంసమున్
సరగునఁ దెత్తు నే ననిఁ జక్క మథించియు నగ్ని దీయు న
త్తెఱగున భూసురాగ్రణి సతీమణి కింత యెఱుంగఁ జెప్పుమా! 109

గీ. అనుచు బ్రాహ్మణువలన గల్యాణసమయ
మెఱిఁగి దారకు బిలిపించి తురగములను
బూన్చి రథమును గొని తేర ముదల నొసఁగె
దీనమందార మగు దేవదేవుఁ డపుడు. 110

గీ. శైబ్య సుగ్రీవ మేఘ పుష్పక వలాహ
కము లనం జెల్లువరఘోటకములఁ బూన్చి
రథము నాయత్తపరచి దారకుఁడు తెచ్చి
దోసి లొగ్గియు నిల్చె నుద్యోగి యగుచు. 111

క. ధరణీసురుతోఁ గృష్ణుం
డరద మ్మావేళ నెక్కి యతివేగముగా
గిరులున్ నదు లానర్తక
పురములనుం గడచి చనియెఁ బురి కుండినకున్ 112

క. చని బాహ్యోద్యానవనం
బునఁ గృష్ణుఁడు వసతి గాంచి ముందుగ విప్రున్
బనిచెను రుక్మిణిపాలికిఁ
దనయాగమనంబు దెల్పి తర్పితఁ జేయన్ 113

వ॥ ఇది యిట్లులుండ నందు

క. పాత్రాపాత్రత లెఱిఁగిన
ధాత్రీపతి భీష్మకుండు తత్సుతుపేర్మిన్
బాత్రుఁడు హరి విడనాడి య
పాత్రుని శిశుపాలుఁ గోరెఁ బట్టికిఁ బతిగాన్. 114

సీ. రాజవీథులను మార్గములఁ జతుష్పథ
ములఁ మార్జన మొనర్పు ముదల నొసఁగి
కలయఁగాఁ బన్నీటఁ గలయంపిఁ జల్లించి
ముత్యాలమ్రుగ్గుల ముదమ్ము దీర్చి

రమ్యధ్వజపతాక రాజిఁ జక్కఁగాఁ గూర్చి
తోరణమ్ముల సొంపు మీఱ నిలిపి
యందందు విందుగాఁ బందిళ్ళు వేయించి
తగు నలంకారముల్ దనరఁజేసి
తే. గీ. మేలుకట్టులు గట్టించి జాళువాప
సందుపుత్తలికలు నిల్పి సరస మధుర
వాద్యముల మేళములు నిల్పి పట్టణమ్ము
గనులపండువుఁ జేయించె త్మ్మావిభుండు. 115

గీ. పట్టణమున నాబాలగోపాలము కల
స్త్రీ పురుషు లెల్ల రుక్మిణీదేవి పెండ్లి
వేడుకలఁ జూడఁ దగురీతి వివిధవస్త్ర
భూషణముల ధరించి రిం పొదవుభంగి. 116

సీ. శ్రీరుక్మిణీరమా సీమంతినీ మన
స్సీమాభిరామ రాజీవసుమము
మధురమరందసంభరిత మై నెత్తావి
గమగమల్ కలవీచికలఁ నిగుడ్ప
హరిభృంగసంగతానంగపరిష్వంగ
సాంగత్యసుఖసమాశ్వాస మరసి
తళుకారువాలుచూపుల రేకులు నిగిడ్చి
హిమబిందు బాష్పతోయము దొఱంగ
తే. దశదిశాక్రాంతమండలస్థాన మెల్లఁ
గలయఁజూచి చలన్మనవిలసితార్ద్ర
దృక్కులన్ మించి మించుల దీప్తి దనర
సంచితార్థము లెంచి యోజించుచుండె. 117

చ. అది నడురేయి రాజభవనాంతరమం దొకపూలపాన్పుపై
నొదిగి పరుండియుండె నలయొప్పులకుప్ప మనోజ్ఞ మల్లికా
భ్యుదయశరీరవల్లి యది యొత్తిలియున్నది గాని యెందుకో
వదనము చిన్నపోయినది వాలెఱబింబము డంబుపీడఁగన్. 118

చ. సుదతులు కొంద ఱమ్ముగుదఁ జుట్టి నితాంతలతాంతశయ్యలన్
నిదుర మునింగినారు సతినెచ్చెలులేమొ యెఱుంగ రొక్క ర
మ్ముదిత తెఱంగు లేచి యొకమూఁగవిధాన జరించియట్టిటుల్
కదలి కవాటవాటికకు గ్రక్కున జేరియు మీట నొక్కటన్. 119

చ. వెలుపలఁ జేరి రత్నమయవేదిక నొక్కటి గాంచి దానిపైఁ
జలువగలీబుదిండ్లపయిఁ జక్కగ గూర్చొని మోము నెత్తియున్
లలిఁ దులకించు షోడశకళాపరిపూర్ణుఁడు జాలుగాయ వె
న్నెలదొరఁ గాంచి కాంచి నవనీతరుచుల్ గని యీసడించుచున్

చ. పలుకదు కాని రమ్యముఖపద్మముపైని మృణాలకోమలాం
చలకర ముంచె నడ్డముగఁ జారువినీలవిశాలనేత్రముల్
జలజల బాష్పబిందువులు జార్చవ దొడంగె నదేమిపాప మ
య్యలికులవేణి వాంచెను వరాంగము నంచిత యాటనోర్వమిన్

గీ. ఈవిశాలవిశ్వాంతరాకాశవరణము
నందలి యనంతకోటి జీవాత్మ లెల్ల
శాంతవిశ్రాంతి నందుప్రశాంతసమయ
మేలనో యామె నంతగగ్గోలుపఱచె. 122

ఉ. జందనగంధిలేనగవు చంద్రిక గైకొనె మోముగోమునున్
చందురుఁ డందిపుచ్చుకొనె నాహన రెంటికి రెండు నేవిరో
బంధువులున్ శశాంకమును బిచ్చము పెట్టిరి యందుకో గనా
సుందరి బోలు నామె శశిఁ జూచినతోడనె డించె శీర్షమున్. 123

ఉ. చందురుఁ జూచి చూడకయె చక్కని పద్మము మోము వంచు నా
చందముగానె లేమ ముఖసారసమున్ ముకుళించె నుప్పెలా
నందుఁడు కానఁ జాననయనంబులు విచ్చి సరాగబిందువుల్
చిందఁదొడంగెఁ గల్వల విశిష్ట పటిష్ఠత గొప్పమీఱఁగన్. 124

చ. చల్లనిపిల్లగాడ్పులు చక్కిలిగింతలుఁ బెట్టుచుండ సం
ఫుల్లమనోజ్ఞపుష్పములు పుష్పాసవలన్ చిదలించుచుండ గా
బిల్లి వెలుంగులో మఱుఁడు పిల్లనగ్రోవుల నూదుచుండ నా
పల్లవపాణి యుల్లమున భల్లము గ్రుచ్చెను నొక్కటొక్కతై. 125

సీ. మూఁగనోము పట్టినదేమొ సోగకనుల
తోఁ సరాగ విరాగ సంతోష దుఃఖ
ములను వెలిఁ జేయు గాని ముద్దుల మిటారి
నోరు విప్పదు చెప్పదు కోరికలను. 126

చ. హృదయవిపంచిలో నణఁగి యేలనో రాగసుధారసాంచితా
స్పదమగు భావగీతికలు పర్వులు వారవు లేతనవ్వులున్
బెదవులలోనె డాగినవి భీతమృగేక్షణముల్ దిశాంతముల్
బొదివెడు కెంపుసొంపులను మోదమొ ఖేదమొ యేదొ గూఢమా.

క. అదిగో పైఁదలి యేదో
పెదవుఁ మెదలించుమన్నవిధ మగుపించున్
హృదయస్పందన మేమో
యెదరుట కన్పించు దేహమందు స్ఫుటముగన్. 128

—* శ్రీకృష్ణుని యాలస్యమునకు రుక్మిణి పరితపించుట *—

ఉ. మొన్నటి స్వప్నవైభవము ముద్దులహద్దులు మీరలేకనున్
నిన్నటి సన్నివేశ మది సిద్ధపుఁ జెక్కిలిసొక్కు పద్దుతోన్
సున్నయిపోయె నేటికథ చుక్కల కంటెడునేమొ కాని నా
కన్నులు విచ్చె నంతటనె గాంచితి లోకము వెఱ్ఱిమొఱ్ఱిగన్. 129

క. ఆమధురస్వప్నములం
దేమి మహత్త్వంబు కలదొ యేమో కానీ
స్వామి సదా కనుపాపల
లో మెదలుచునుండె హృదయలోలుపుఁ డౌచున్. 130

ఉ. ఎన్నఁడు జూడకున్న నది యేమొ మనోహరునాత్మరూపమున్
గన్నులు వేలు లక్షలుగ గాంచుచునున్నది నాదుడెంద మా
పున్నమచందమామ యెఁట బూడిద వెన్నని కాలిగోటితో
నెన్నిభవంబు లెత్తి తపియించిన నీడగు మోముగోమునన్. 131

మ. యువతీమన్మథుఁ డెట్టివాఁ డగునొకో యుత్ప్రేక్ష యా నేను యం
చవగాహించితి నిన్నినాళ్ళు ప్రణయవ్యాపారలోలాత్ముఁడై
యవతారంబును దాల్చినాఁడు నను నర్థాంగిన్ విచారింపకే
యసమానంబున ముంచినాఁడు సరె యేమౌనో నిరీక్షించెదన్. 132

మ. అతఁడే నే నవి యాతఁ డని దివ్యఖ్యాతిఁ జెన్నారు మ
మ్మితరుల్ వేర్పరుపంగడంగెదరె? నా కీనాఁటి కీరుక్మియున్
గతజన్మంబులఁ జంద్రుఁడున్ సహజులై గారింతురే కాక దు
ష్కృతముల్ చెల్లిన విప్పఁజాలిరవొక్కో మాబంధసంబంధముల్. 133

క. నేను నేను గాను వానిలో నణువునై
మేను బంచుకొన్నచాన నౌదు
వాఁడు వాఁడె విశ్వభావనుఁడు ననంత
పావనుఁడు త్రిలోకసేవితుండు. 134

ఉ. రేపె కదా సశేషనిశి రెప్పలమాటున దాగియున్న చి
త్రాపకలాపమో హృదయరోదసికోణము లంటియున్న సం
తాపవిరూపమో యుచితతాండవ మాడి ఫలాఫలానుభో
గోపచయంబు లేర్పరచి యొప్పుమి దప్పుమి నేర్పరించెడిన్. 135

మ. యువతీమన్మథుఁ డిందు వచ్చునొకొ రాఁడో రాకపోనా రమా
ధవుఁడే జ్ఞప్తి దొలఁగునా తొలఁగఁడో సంధాన మేలా వృథా
యవనీదేవునిఁ బంపుటానొకొ వృథా యౌనా మహేకీతిగా
నివురుం దీర్చుట యొప్పు నిప్పునకుఁ గాని ప్రాప్త మేమైననున్. 136

క. అని తర్కవితర్కములను
మననముఁ జేయుచును రోసి మానసవీథిన్
ఘనశకటంబులు పర్విడ
వనజాయతనేత్ర శాంతి వఱలక నుండెన్. 137

ఉ. ఇంతకు బ్రాహ్మణుం డచటి కేగెనొ మార్గమునందె యుండెనో
కాంతుఁడు లేఖఁ జూచి మమకారముఁ గాంచెనొ తప్పనెంచెనో
కాంతలపాలికల్పకము గౌరియనుగ్రహ ముర్వి లేదొ నా
స్వాంతము దీర్ప నీశ్వరుఁడు చాలునొ చాలఁడొ ప్రాప్త మెట్టిదో

గీ. మానవుఁడు మానవుఁడె యైన మంచిచెడ్డ
లనుభవించుటయే యోగ్య మౌనుగాక
నడ్డుకొనరాదు విముఖత నందరాదు
యత్న మొనరింపఁ బంపుట యుచితము కాదు. 139

గీ. కర్మసాక్షి యనంతుఁడు కలియుండ
నేను నే నను మమకార మూన నేల ?
గాఁదగుఫలాఫలమ్ములు కాని యాను
గారణకళేబరార్థముల్ గడుపవలయు. 140

చ. మన సమున్తోటలోన గుణమాన్యలతాంకురముల్ జనించె యో
జన లనుసేచన ల్వడసి సాగెను దీవెలుఁ బూలుఁ బూడె శో
భనమొ యశోభనంబొ యవి పాలితలోకపుభాగ్యరేఖలై
ప్రణయముఁ జూపుచుండ ననుభావ్యము కాక తలంగవచ్చునే? 141

గీ. కులుకుఁ జూపుల వలపులు గుఱియుఁ గొన్ని
తలఁపు చివురింపఁ దావులు చిలుకుఁ గొన్ని
రెంటికిం దగి మనసుల నంటుఁ గొన్ని
యెందుకుం గాని విరు లయి యేగుఁ గొన్ని. 142

ఉ. ఇటు లబ్జాల విలోలమానస మదెంతే డోలికంబోలి యొ
క్కట స్థాయిం గనఁబోక యట్లిటు బలాత్కారంబుగా నూఁగుచో
ఘటిక ల్దాఁటెను జాము మీఱెను నుష:కాలంబు గావచ్చెఁగు
క్కుటము ల్గూసెఁ బ్రభాతశోభనకళాకోటీరపాటీరమై. 143

చ. కలకల మింటిలోఁ జెలఁగె గాంతలు నిద్దుర లేచి ప్రక్కపైఁ
గలయజమానురాలు తమకండ్ల కగోచర యోటఁ జిత్తచం
చలతను సర్వము న్వెదకి సందడి దందడి రైయె చెలంగ న
వ్వలఁ జని రెల్ల మందిరకవాటము దాఁటి బహి:ప్రదేశమున్. 144

—* చెలికత్తెలు రుక్మిణి నోదార్చుట *—

ఉ. తమ్ముల నేలుకన్నులను నమ్మునిఁ జూచుచు మోము నెత్తి ము
త్తెమ్ములఁ బోలుబాష్పముల దించుచుఁ జంచలచిత్తవృత్తితో
నిమ్మెయి నేకతంబున వసించుచునున్నది మెల్లమెల్లగా
నుమ్మలికంబుఁ దీర్ప నగు నుగ్మలి నం చని యోజ సేయుచున్.

మ. అరరే! చిత్రము చిత్ర మంబుజముతో నా? పద్మినీవైరిసు
స్థిరకేళీ సరసానుమోదమున నుద్దీపించుటల్ చూడుఁ డ
త్తరుణీరత్నముమోము నెట్లు గనునో తారేశ్వరుం డందుకే
స్ఫురదిందీవరచారులోచనము లస్రుల్ గార్చుఁ బ్రత్యర్థులై. 146

ఉ. వెన్నెలఱేఁడు కృష్ణునకు వేడుకబావమఱంది గాన నే
తెన్నువనైన వానిఁ గొనితెచ్చుటకై పయనంబుఁ జేయఁగాఁ
దిన్నని కూనరాగములఁ దీయుచుఁ గన్నుల నప్పళించుచున్
వెన్నెలపుల్గువోలెఁ గనిపించెడు రుక్మిణి కార్యదీక్షతోన్. 147

ఉ. తీయఁగఁ బల్కిపల్కి తరితీపుల వేడబ మాడి యాశ యా
ప్యాయితఁ జేసి భర్తకడ కంపుచునున్నది చంద్రు డల్లదే
పోయెడువాఁడు లేనగవుపువ్వులు క్రొవ్విరులందుఁ గూర్చి లేఁ
బ్రాయపు ముద్దరాలి తెఱఁ బాయు నుపాయము నాకలించుమన్.

ఉ. పోయిన బ్రాహ్మణుం డెటులఁ బోయెనొ యేమయిపోయెనో యహో
ప్రాయము విప్పి చెప్పకయ రాజదువ్వ ల్వినిపించి వచ్చునే
మోయని యెంచి రేపటి త్రయోదశినాటికిఁ జేరునట్లు శ్రీ
నాయకుఁ దోడితేర లలనామణి పంపెడునేమొ చంద్రునిన్. 149

చ. అగునగు మోహదాహ మది యగ్గలమైనది రేఁబవళ్ళు నా
మగని విచార మొక్కటియ మక్కువ యక్కువఁ జేయుఁ గాని యే
తగులములన్ సహింపదు విధాయక కృత్యము లెంచఁబోదు నాఁ
డగుపడుదాఁక నా మెహృదయంబిటులే యగునేమొ చిత్రమా. 150

క. శిశుపాలుఁడు వలదో యని
మశకమునటు చిమ్మివైచు మానిని నేలా
వశవర్తినిఁ జేయ నిరం
కుశపాలకులైరి నృపులు కోపికు లయ్యున్. 151

క. శిశుపాలునకన్నను నా
పశుపాలుం డెట్టి ఘనుఁడో బాలాకుణికే
విశదం బగు గాని సా
దృశలమఁట మన మెఱుంగ దేవ్రసిమహిమల్. 152

ఉ. చక్కనివాఁడఁటే వలపుఁజక్కిలిగింత [illegible]
చక్కనివింటివాఁ డయినఁ బాలుఁడఁటే జగదీసుఁడంట యా
నిక్క మెఱుంగ దేవులును నేరఁటె శిశుపాలుఁడేడ నా
చక్కలరాయఁ డేడ నొక చుక్కను రాజుకుఁ బోటి యెక్కటే. 153

మ. ఇఁక నేఁడే మన కీమెయూడిగము లే వీపాటి కీతల్లి యే
యకలంకస్థితి నేడ నున్నొ పతిపర్యంకంబునన్ వ్రాలి త
ప్పక శ్రీకృష్ణుఁడు వచ్చు మెచ్చు నదిగో ప్రాచీదిశాకాంతయున్
శకునంబు ల్ప్రకటించుచుండె ధవళాశావేశపూరంబుగన్. 154

మ. అరుణాభ్రంబును జించి యంచులకు మారాకొత్తు నీరెండతో
నరవిందాప్తుఁడు బాలభానుఁ డదిగో హస్తంబులన్ సాచి ది
వ్యరసార్ద్రాక్షత లింతిపై నిడి వివాహప్రాప్తిర స్తంచు బా
హిరుఁడై దీవన లిచ్చి మెచ్చుకొన రానేవచ్చె సంసిద్ధుఁడై. 155

శా. ప్రాచీదిక్సతి బాలభానుని పరిష్వంగానుషంగమ్మునన్
రోచుల్ దిక్తటముల్ గదింప రథ మారోహించి సప్తాశ్వతోఁ
బ్రాచుర్యంబుగఁ దెల్పుచున్న దిటులే పద్మాక్షుఁడున్ రుక్మిణిన్
బ్రోచున్ స్యందనమందుఁ జేర్చుకొని సమ్మోదించు నంతేనియున్.

మ. అవిగో మంగళగీతిక ల్చెలఁగె రమ్యాకాశమం దొప్పుగా
వివిధానందవినోదకేళికల నావేష్టించి కోలాహలా
రవము ల్సేయు విహంగదంపతులు మారాకారుఁ గృష్ణప్రభున్
యువతీరత్నము పొందు నం చని తథాస్తూక్తు ల్ప్రశంసించుచున్. 157

ఉ. ఇందఱు పట్టుకొన్నపని యేల వృథా యగునమ్మ కృష్ణునిన్
బొందును రుక్మిణీమణి పూవులు సైతము తేనె లెత్తి యా
నందమరంద బిందువుల నర్మిలి కానుకఁ బెట్టుచుండె రా
కేందునిభాస్య యెందులకొ? యింకను నిద్దుర లేవ దియ్యెడన్. 158

ఉ. పాపము నిన్న రేయిఁ బొరపాటున నైనను రెప్పవాల్ప దే
మో పరితాపభారమున నుత్పలశయ్యల నైన హాయిగా
జేపడఁబోనినిద్ర యిటు చెందునె వ్రజకరోంపిరమం
దీపగిదిన్ లతాంగి యిఁక నీమెను మేల్కొలుపంగ మేలగున్. 159

క. అని నెచ్చెలు లాలోచన
గని మెల్లగఁ దరుణిఁ జేరి కామశరంబో
యన రత్నమయాసనమున
ఘనసుప్తిన్ మానిఁగి యుండఁగాఁ బిలుచుచునన్. 180

శా. తల్లీ రుక్మిణి లేవవమ్మ నిను నీదాతెూయణీదేవియే
యుల్లంబందున హార్తి చిత్తమథనంబాప్పొందఁ జల్లార్చు సం
ఫుల్లాబ్జంబులు కర్మసాక్షిగొడిలోఁ బూర్ణానురాగంబులో
సోల్లాసంబున నాడుచున్న వవిగో యుత్ప్రేక్షలక్షింపుమా! 161

ఉ. చందురుఁ డేగెనమ్మ జలజమ్ములు విచ్చెను లోకబాంధవుం
బొంది హసించుచుండె సరిపోలిన నీకనుదమ్ము లింకనున్
గుందములల్లె మూసితివి కోరిక లీరిక లెత్తఁజేయు నా
నందుఁడు నీదుబంధుఁ డిఁకనైనను రాఁడొ యనుగ్రహింపఁడో. 162

ఉ. తల్లులఁ గన్నతల్లి గుణధన్యులపాలిటికల్పవల్లి జా
బిల్లినిదాల్చువాని వలపించెడుముద్దులపాలవెల్లి శ్రీ
వల్లభు చెల్లి మ్రొక్క విడవచ్చెడుచల్లనితల్లి శాంభవీ
పల్లవపాణి నీప్రణయవల్లభుఁ గూర్చును దీర్చు నీరుజన్. 163

ఉ. చక్రధరుం డనంతగుణసాగరుఁ డాశ్రితబాంధవుండు ని
ర్వక్రపరాక్రమాంచితుఁడు వచ్చును మెచ్చును నిన్ను శత్రులన్
వక్రతఁ దీర్చు నీవలపువల్లరి కాశ్రయమిచ్చు నన్నయున్
సక్రమమై తలిర్చునెడఁ గానరొ యేల వృథాప్రయాసముల్. 164

ఉ. మానుము చింత నీప్రణయమందిర సుందరనందనంబులోఁ
బ్రాణసమానమై పెరిగి పందిరి కెక్కినద్రాక్షవల్లి యే
తేనియలూరుకమ్మనగు తీయనపండ్ల నొసంగకుండునో
మానిని యేల యిట్టు లనుమానము నూనెదు దీనురాలవై. 165

ఆ.వె. ఆడుబాధఁ దెలియ నాడుదే తగుఁగాక
పురుషుఁ డేమి యెఱుఁగఁబోలు నతఁడు
వలపులోని తీపి తెలిసి యేమాత్రమో
నిలుపలేఁడు బుద్ధిచలనతఁగని. 166

సీ. అని వినోదవిచారమోహానురాగ
రాగసల్లాపములదొంతఱలను బేర్చి
మేలుకొలుపులు పాడుచు మెలఁత లెల్ల
నిదుర లేపిరి మెల్లన ముదితి నపుడు. 167

వ. అట్టియెడ ససంరంభంబుగా రుక్మి రుక్మిణికిం గల్యాణవేషంబు ఘటింప ముదల యిచ్చుటయుం జెలులు శిశుపాలాదుల రాక దలంచుకొని కలంగుచుండ. 168

—* అగ్నిద్యోతనుఁడు రుక్మిణికిఁ గృష్ణునిరాక నెఱింగించుట *—

గీ. ఇంతలో మేడ మెక్కి యింతి యొకత
మంజుమంజీరనినదంబు మలయుచుండ
మొలకనవ్వులఁ దలఁపులు పులకరింప
వినయవినమితగాత్రియై విన్నవించె. 169

ఉ. వచ్చెను బ్రాహ్మణుండు కొనివచ్చెను వార్త లవేమొ యల్లదే
వచ్చుచునున్నవాఁ డతనివైఖరిఁ జూచిన మంచివార్తయే
తెచ్చెడి నంచుఁ దోఁచు వితర్కీకృత మానెడ మమ్ముఁ జేరరా
వచ్చునె? యంచు వాకొనియ వావిరికన్నెన సప్పళించుచున్. 170

ఉ. అంతిపురంబులం దయిన నాజ్ఞలు లేక చరించుచుండు సు
స్వాంతుఁడు కాన బ్రాహ్మణుఁడు చక్కగ సౌధములన్ని దాఁటి సీ
మంతిను లున్నయుప్పరిగ మంటపముం జొరవచ్చెఁ గాంచి య
య్యింతులలోన గొంద ఱెదు రేగియుఁ బాద్యము లిచ్చి మెచ్చుచున్

క. కాయా? పండా? స్వామీ
పోయినపని సఫలమైన పోలఁకువయేనా?
మాయువతియదృష్టము మీ
తీయనిశుభవార్త పైని దీధితిఁ జెందున్. 172

క. ఎవరికిఁ దోఁచినవిధముగ
నువిదలు వారనుచు నుండ నోర్వక విప్రుం
డెవరికి నేమియుఁ దెల్పక
యవహితుఁడై నిలిచి యుండె నందఱుఁ గనుచున్. 173

ఆ. వె. ఆడుపీడ యేమొ యర్థమే కాకుండు
మూతి ముడుచువారు ముక్కు విఱుచు
వారుఁ జెంప లొత్తువారు నై నెచ్చెలు
లరిగి రవల దేవియాజ్ఞఁ జేసి. 174

వ॥ అంతట నగ్నిద్యోతనుం డిట్లనియె. 175

ఉ. వెన్నెలతేఁడు కృష్ణునకు వేడుకబావమఱంది కాన నే
తెన్నుననైన వానిఁ గొనితెచ్చుటకై పయనంబుఁ జేయగాఁ
దిన్నని కూనరాగములఁ దీయుచుఁ గన్నుల నప్పళించుచున్
వెన్నెలపుల్గువోలెఁ గనిపించెడు రుక్మిణి కార్యదీక్షతోన్. 147

ఉ. తీయగఁ బల్కి పల్కి తరితీపుల వేడబ మాడి యాడి యా
ప్యాయితుఁ జేసి భర్తకడ కంపుచునున్నది చంద్రు నల్లదే
పోయెడువాఁడు లేనగవుపువ్వులు క్రొవ్విరులందుఁ గూర్చి లేఁ
బ్రాయపు ముద్దరాలి తఱిఁ బాయు నుపాయము నాకలించుమన్

ఉ. పోయిన బ్రాహ్మణుం డెటులఁ బోయెనో యేమయిపోయెనో యా
ప్రాయము విప్పి చెప్పకయ ప్రాఁజదువు ల్వినిపించి వచ్చునే
మోయని యెంచి రేపటి త్రయోదశినాటికిఁ జేరునట్లు శ్రీ
నాయకుఁ దోడితేర లలనామణి పంపెడునేమొ చంద్రునిన్. 149

చ. అగునగు మోహదాహ మది యగ్గలమైనది రేఁబవళ్ళు నా
మగని విచార మొక్కటియ మక్కువ యుక్కువఁ జేయుఁ గాని యే
తగులములన్ సహింపదు విధాయక కృత్యము లెంచఁబోదు వాఁ
డగుపడుదాఁక నామెహృదయంబిటులే యగునేమొ చిత్రమా. 150

క. శిశుపాలుఁడు వలదో యని
మశకమునటు చిమ్మివైచు మానిని నేలా
వశవర్తినిఁ జేయ నిరం
కుశపాలకు లైరి నృపులు కోపిను లయ్యున్. 151

క. శిశుపాలునకన్నను నా
పశువాలుం డెట్టి ఘనుఁడో బాలామణికే
విశదం బగు గానీ సా
దృశలమఁటే మన మెఱుంగ దేవునిమహిమల్. 152

ఉ. చక్కనివాఁడఁటే వలపుఁ జక్కిలిగింత నిక్క మౌనఁటే
చక్కనివింటివాఁ డయినఁ బాలుఁడఁటే జగదీశుఁడంట యా
నిక్క మెఱుంగ దేవులును నేరరఁటె శిశుపాలుఁ డేడ నా
చుక్కలరాయఁ డేడ నొక చుక్కను రాహుకుఁ బోలె నెక్కటే. 153

మ. ఇఁక నేఁడే మన కీమెయూడిగము రే పీపాటి కీతల్లి యే
యకలంకస్థితి నేఁడ నున్నో పతిపర్యంకంబునన్ వ్రాలి త
ప్పక శ్రీకృష్ణుఁడు వచ్చు మెచ్చు నదిగో ప్రాచీదిశాకాంతయున్
శకునంబు ల్ప్రకటించుచుండె ధవళాశావేశపూరంబుగన్. 1

మ. అరుణాభ్రంబును జించి యంచులకు మారాకొత్తు నీరెండతో
నరవిందాప్తుఁడు బాలభానుఁ డదిగో హస్తంబులన్ సాచి ది
వ్యరసార్ద్రాక్షత లింతిపై నిడి వివాహప్రాప్తిర స్తంచు బా
హిరుఁ డై దీవన లిచ్చి మెచ్చుకొన రానేవచ్చె సంసిద్ధుఁడై. 1

శా. ప్రాచీదిక్సతి బాలభానుని పరిష్వంగానుషంగమ్మునన్
రోచుల్ దిక్తటముల్ గదింప రథ మారోహించి సప్తాశ్వితోఁ
బ్రాచుర్యంబుగఁ దెల్పుచున్న దిటులే పద్మాక్షుఁడున్ రుక్మిణిన్
బ్రోచున్ స్యందనమందుఁ జేర్చుకొని సమ్మోదించు నెంతేనియుఁ

మ. అదిగో మంగళగీతిక ల్చెలఁగ రమ్యాకాశమం దొప్పుగా
వివిధానందవినోదకేళికల నావేష్టించి కోలాహలా
రవము ల్సేయు విహంగదంపతులు మారాకారుఁ గృష్ణప్రభున్
యువతీరత్నము బొందు నం చని తథాస్తూక్తు ల్ప్రశంసించుచున్. 1

ఉ. ఇందఱు పట్టుకొన్నపని యేల వృథా యగునమ్మ కృష్ణునిన్
బొందును రుక్మిణీరమణి పూవులు సైతము తేసు లెత్తి యా
నందమరంద బిందువుల నర్మిలి కానుకఁ బెట్టుచుండె రా
కేందునిభాస్య యెందులకొ? యింకను నిద్దుర లేవ దియ్యెడన్.

ఉ. పాపము నిన్న రేయిఁ బొరబాటున నైనను రెప్పవాల్ప దే
మో పరితాపభారమున నుత్పలశయ్యల నైన హాయిగా
జేపడఁబోనినిద్ర యిటు చెందునె వజ్రకఠోరపీఠమం
దీపగిదిన్ లతాంగి యిఁక నీమెను మేల్కొలుపంగ మేలగున్.

క. అని నెచ్చెలు లాలోచన
గని మెల్లగఁ దరుణిఁ జేరి కామశరంబో
యన రత్నమయాసనమున
ఘనసుప్తిన్ [illegible] బిలుచుచునున్.

శా. తల్లీ రుక్మిణి లేవవమ్మ నిను నీదాక్షాయణీదేవియే
యుల్లంబందున హత్తి చిత్తమథనంబొప్పొందఁ జల్లార్చు సం
ఫుల్లాబ్జంబులు కర్మసాక్షియొడిలోఁ బూర్ణానురాగంబుతో
సోల్లాసంబున నాడుచున్న వవిగో యుత్ప్రేక్షలక్షింపుమా ! 161

ఉ. చందురుఁ డేగెనమ్మ జలజమ్ములు విచ్చెను లోకబాంధవుం
బొంది హసించుచుండె సరిపోలిన నీకనుదమ్ము లింకనున్
గుందములల్లె మూసితివి కోరిక లీరిక లెత్తఁజేయు నా
నందుఁడు నీదుబంధుఁ డిఁక నైనను రాఁడొ యనుగ్రహింపఁడే. 162

ఉ. తెల్లులఁ గన్నతల్లి గుణధన్యలపాలిటికల్పవల్లి జా
బిల్లినిదాల్చువాని వలపించెడుముద్దులపాలవెల్లి. శ్రీ
వల్లభుచెల్లి మ్రొక్క విడ వచ్చెడుచల్లనితల్లి శాంభవీ
పల్లవపాణి నీప్రణయవల్లభుఁ గూర్చును దీర్చు నీరుజన్. 163

ఉ. చక్రధరుం డనంతగుణసాగరుఁ డాశ్రితబాంధవుండు ని
ర్వక్రపరాక్రమాంచితుఁడు వచ్చును మెచ్చును నిన్ను శత్రులన్
వక్రతఁ దీర్చు నీవలపువల్లరి కాశ్రయమిచ్చు నన్నయున్
సక్రమమై తలిర్చు నెడఁ గానరొ యేల వృథాప్రయాసముల్. 164

ఉ. మానుము చింత నీప్రణయమందిర సుందరనందనంబులోఁ
బ్రాణసమానమై పెరిగి పందిరి కెక్కినద్రాక్షవల్లి యే
తేనియలూరుకమ్మనగు తీయనపండ్ల నొసంగకుండునో
మానిని యేల యిట్టు లనుమానము నూనెదు దీనురాలవై. 165

ఆ.వె. ఆడుబాధఁ దెలియ నాఁడుదే తగుఁగాక
పురుషుఁ డేమి యెఱుఁగఁబోలు నతఁడు
వలపులోని తీపి తెలిసి యేమాత్రమో
నిలుపలేఁడు బుద్ధిచలనతఁగని. 166

సీ. అని వినోదవిచారమోహానురాగ
రాగసల్లాపములదొంతరలను జేర్చి
మేలుకొలుపులు పాడుచు మెలఁతలెల్ల
నిదుర లేపిరి మెల్లన ముదిత నపుడు. 167

శా. తల్లీ రుక్మిణి లేవవమ్మ నిను నీదాక్షాయణీదేవియే
యుల్లంబందున హత్తి చిత్తమథనంబొప్పొందఁ జల్లార్పు సం
ఫుల్లాబ్జంబులు కర్మసాక్షియొడిలోఁ బూర్ణానురాగంబుతో
సోల్లాసంబున నాడుచున్న వవిగో యుత్ప్రేక్షలక్షింపుమా ! 161

ఉ. చందురుఁ డేగెనమ్మ జలజమ్ములు విచ్చెను లోకబాంధవుం
బొంది హాసించుచుండె సరిపోలిన నీకనుదమ్ములింకనున్
గుందములల్లె మూసితివి కోరిక లీరిక లెత్తఁజేయు నా
నందుఁడు నీదుబంధుఁ డిఁకనైనను రాఁడొ యనుగ్రహింపఁడే.162

ఉ. తల్లులఁ గన్నతల్లి గుణధన్యలపాలిటికల్పవల్లి జా
బిల్లినిదాల్చువాని వలపించెడుముద్దులపాలవెల్లి. శ్రీ
వల్లభుచెల్లి మ్రొక్కు విడవచ్చెడుచల్లనితల్లి శాంభవి
పల్లవపాణి నీప్రణయవల్లభుఁ గూర్చును దీర్చు నీరుజన్. 163

ఉ. చక్రధరుం డనంతగుణసాగరుఁ డాశ్రితబాంధవుండు ని
ర్వక్రపరాక్రమాంచితుఁడు వచ్చును మెచ్చును నిన్ను శత్రులన్
వక్రతఁ దీర్చు నీవలపువల్లరి కాశ్రయమిచ్చు నన్నయున్
సక్రమమై తలిర్చునెడఁ గానరొ యేల వృథాప్రయాసముల్. 164

ఉ. మానుము చింత నీప్రణయమందిర సుందరనందనంబులోఁ
బ్రాణసమానమై పెరిగి పందిరి కెక్కినద్రాక్షవల్లిదో
తేనియలూరుకమ్మనగు తీయనపండ్లనొసంగకుండునో
మానిని యేల యిట్టు లనుమానము నూనెదు దీనురాలవై. 165

ఆ.వె. ఆడుబాధఁ దెలియ నాడుదే తగుఁగాక
పురుషుఁ డేమి యెఱుఁగఁబోలు నతఁడు
వలపులోని తీపి తెలిసి యేమాత్రమో
నిలుపలేఁడు బుద్ధిచలనతఁగని. 166

సీ. అని వినోదవిచారమోహానురాగ
రాగసల్లాపములదొంతఱలను జేర్చి
మేలుకొలుపులు పాడుచు మెలఁత లెల్ల
నెమర లేపిరి మెల్లన ముదిత నపుడు. 167

వ. అట్టియెడ ససంరంభంబుగా రుక్మి రుక్మిణికిం గల్యాణవేషంబు ఘటింప
మొదల యిచ్చుటయుం జెలులు శిశుపాలాదుల రాక తలంచుకొని
కలంగుచుండ. 168

—* అగ్నిద్యోతనుఁడు రుక్మిణికిఁ గృష్ణునిరాక నెఱింగించుట *—

గీ. ఇంతలో మేడమె ట్లెక్కి యింతి యొకత
మంజుమంజీరనినదంబు మలయుచుండ
మొలకనవ్వులఁ దలఁపులు పులకరింప
వినయవినమితగాత్రియై విన్నవించె. 169

ఉ. వచ్చెను బ్రాహ్మణుండు కొనివచ్చెను వార్త లవేమొ యల్లదే
వచ్చుచునున్నవాఁ డతని వైఖరిఁ జూచిన మంచివార్తయే
తెచ్చెడి నంచుఁ దోఁచు వితర్కీకృత మానెడ మమ్ముఁ జేరరా
వచ్చునె? యంచు వాకొనియ వావిరికన్నన సప్పళించుచున్. 170

ఉ. అంతిపురంబులం దయిన నాజ్ఞలు లేక చరించుచుండు సు
స్వాంతుఁడు కాన బ్రాహ్మణుఁడు చక్కఁగ సౌధములన్ని దాఁటి సీ
మంతిను లున్నయుప్పరిగ మంటపముం జొరవచ్చెఁ గాంచి య
య్యింతులలోన గొంద ఱెదు రేగియుఁ బాద్యము లిచ్చి మెచ్చుచున్

క. కాయా? పండా? స్వామీ
పోయినపని సఫలమైన పొలఁకువయేనా?
మాయువతియదృష్టము మీ
తీయనిశుభవార్త పైని దీధితిఁ జెందున్. 172

క. ఎవరికిఁ దోఁచినవిధముగ
నువిదలు వా రనుచు నుండ నోర్వక విప్రుం
డెవరికి నేమియుఁ దెల్పక
యుపహితుఁడై నిలిచి యుండె నందఱుఁ గనుచున్. 173

ఆ. వె. ఆడుపీడ యేమొ యర్థమే కానుండు
మూతి ముడుచువారు ముక్కు విఱుచు
వారుఁ జెంప లొత్తువారు నై నెచ్చెలు
లరిగి రవల దేవియాజ్ఞఁ జేసి. 174

వ॥ అంతట నగ్నిద్యోతనుం డిట్లనియె. 175

శా. అమ్మా రుక్మిణి వెళ్ళివచ్చితిని నీయాంతర్యసంశుద్ధియే
సమ్మానించెను నన్ను నజ్ఞులకు దుస్సాధంబు లైనట్టికా
ర్యమ్ముల్ సేసితి ద్వారకాపురముఁ జేరంగంటి శ్రీకృష్ణుపా
దమ్ముల్ గాంచితి జన్మసార్థకముగా ధన్యుండ నో తల్లిరో! 176

ఉ. ఇచ్చితి లేఖ సంగతుల నెల్ల వచించితి నొక్కనొక్క, వా
క్రుచ్చితి రాయబారమును కోమలి తాళ దటంచు గట్టిగా
నచ్చెరువందఁ బల్కితి ననాగతకార్యము లెల్ల జెప్పితిన్
దెచ్చితి సర్వబాధ్యతలు దీర్చితిఁ గోరితి వానిరాకనున్. 177

చ. అతఁడు దయామయుండును మహామహితాత్ముఁడు [illegible]
శ్రితజనరమ్యకల్పకము శిష్టజనోద్ధరణక్రియాగతిన్
క్షితి నవతార మెత్తినవిశిష్టగుణాఢ్యుఁడు విష్ణుమూర్తి స
త్కృతిపరిపాలకుండు కరుణించె గ్రహించెను నన్ను భక్తుగన్. 178

గీ. ద్వారకాపురి భూతలస్వర్గ మమ్మ
యందుఁగలవారు దేవతలౌట నిజము
నాయకుఁడు వాఁడె బ్రహ్మాండనాయకుండు
తమనోనాయకుం డీక నేఁ [illegible]. 179

సీ. తారాపథంబునఁ దనరు భాస్కరచంద్రు
లంబుజోత్పలహాసమానహేతు
రెక్కడో సుమరాజ్ఞి యెక్కడో [illegible]
లొండొంటికలయిక [illegible]
నడవిలో నుసిరిక యబ్ధిలో లవణము
జతగూడి కమ్మనిచవులు [illegible]
నీరదము లవేడ [illegible] వనిరేడ?
[illegible]

తే. జ. నతఁడు ద్వారకాపురమునం దున్న
కుండినపురమ్మునం దున్నఁ గోరికోరి
నొకరి నొకరు మన్నించుచు నుండ [illegible]
సాక్షియే [illegible] 180

ప్రకృతి వీవును బురుషుఁ డాప్రభువు మీర
లేఁడనున్నను జత కూడి యాడుకొనుచు
నుండు రాత్మసాక్షాత్కార మందుకొనుచు
నుంతయున్ భేదమే లేదు సుదతి మీకు. 181

తరుణీ యేమని చెప్ప నీశ్వరుచరిత్రం బద్భుతం బద్దిరా!
కరుణాకారమె మూర్తి గైకొనియె రాకాచంద్రసంకాశసుం
దరుఁ డానందవినోదభాస్వరుఁడు సత్తామాత్రచిద్రూపగో
చరుఁ డైశ్వర్య విధాత ముక్తివిలసత్సామ్రాజ్యధౌరేయుఁడౌ 182

నను గనుంగొని యున్నతాసనము డిగ్గి
వచ్చి యెదురుగఁ గైదండ నిచ్చె నాకు
మెచ్చి లోపలికిం గొనితెచ్చి యుచిత
పూజ లొనరించె నాపూర్వపుణ్య మేమొ? 183

మెచ్చెను నిన్ను నీవలపు మిక్కిలిగా నుతియించె నీవు రా
లచ్చి వటంచుఁ జెప్పెఁ దనలక్ష్మివి నీ వని నొక్కి చెప్పె నిన్
దెచ్చునుపాయమే సతము నెమ్మది నిల్పెద నంచుఁ బల్కె నా
కిచ్చె ననర్ఘవస్తుతతి నెంతయు నాదరచిత్తవృత్తితోన్. 184

చెప్పియుఁ జెప్పుచున్నపుడె వచ్చిరి దేరును దేరఁ బంచి మీ
యొప్పులకుప్పకోసమిడ చనుచుంటిమి నీవిటు తేరు నెక్కు మో
యప్ప సురాసురాదు లెదురైన కదనంబు నొనర్చి యోర్చినన్
దప్పక దెత్తు నామె నని దారులు తీసె మురారి కోమలీ. 185

చేరితి మేము నిన్నటినిశీధిని కుండినరాజధానికిన్
గారుణికోత్తముం డతఁడు కైతవనాటకసూత్రధారి యై
యేరు నెఱుంగనట్లు వసియించెడు మందిరనందనంబునన్
గోరికలూరఁ బంపె ననుఁ గూరిమి నీకు వచింప ముందుగన్. 186

అని యిట్లాభూసురుండు వచించినంత రుక్మిణీదేవి. 187

కానా? వచ్చెనా? నామనోరథముఁ దీరెనా? వాంఛ మన్నించెనా?
ప్రాణస్నేహము నెంచెనా? వలపు సంభావించెనా? యద్దిరా!
నే నేమిచ్చిన నీఋణం బుడుగుఁ దండ్రీ! భూసురగ్రామణీ!
మానప్రాణము లెల్ల నిల్పితివి సమ్మాన్యుండ నీపుత్రికిన్. 188

గీ. చంద్రునకు నూలుపోగట్లు జలజనాభు
నకుఁ దులసిదళం బన్నట్లు నానమస్కృ
తిఁ గొని మన్నించి యాశీర్వదింపఁదగుదు
పుత్రివంటిదానను నీకు బుధవరేణ్య! 189

క. అని సాష్టాంగనమస్కృతి
యొనరించిన మెచ్చి విప్రుఁ డోతల్లి నీ
మనసున ముద మొదవుటక
న్నను గావలసిన దదేమి నాబోటులకున్. 190

ఉ. నిన్నెవఁడేని నమ్మికొని నిశ్చలభక్తి నమస్కరించుచోఁ
బెన్నిధు లైనఁ గూరిచి త్రివిష్టపరాజ్యము నీయఁజాలు సం
పన్నసతీమతల్లివి కృపామయి వై నను మెచ్చి మ్రొక్కఁ జో
నన్నియుఁ జేరువై కరతలామలకంబులు కావె సంపదల్ 191

ఉ. నీ కడఁగంటిచూపునను నీరజనాభ సురేంద్ర రుద్ర నా
ళీకభవాదు లెల్లరు బలీయమహత్త్వ విశేష వైభవ
ప్రాకటులై రహించెదరు పావనమూర్తివు నీదుమ్రొక్కులన్
జేకొను నాకుఁ గావలయు శ్రీ మఱి యేమి? రమాతలోదరీ! 112

చ. అని మనసార వాకొనుధరామరు నంచితకీర్తి రుక్మిణీ
వనిత యనేకభూషణ సువస్త్రము లిచ్చి నమస్కరించి పం
పిన నతఁ డేగి నంతఁ బృథివీపతి యావతి రుక్మిణీసతిన్
గొని చని పెండ్లికూతురుగఁ గొబ్బునఁ జేరిచి కామినీమణుల్. 193

చ. అనుజుఁడు కృష్ణుఁ డొంటరిగ నట్లు ధరామరుతోడఁ గూడి కుం
డినపురిఁ జేర నేగుటయు డీకొను శాత్రవు లెల్లఁ జేసులల్
మనమున నెంచి రాముఁడు సమస్తబలంబులతోడ వెంటనే
చనె రణమైనచో విజయసాధనమార్గము నెంచి పొంగుచున్. 194

గీ. భృత్యు లెఱిఁగింప భీష్మకనృపవరుండు
రామకృష్ణులు వచ్చినా రని గ్రహించి
వారి నెదురేగి కొనితేన వైభవముగఁ
దఱలెఁ దూర్యారవంబులు మ్రోయుచుండ. 192

చ. ఎదురుగఁ బోయి భీష్మక నరేంద్రుఁడు మోహనరామకృష్ణులన్
ముదమునఁ గౌఁగిలించుకొని ముచ్చట లాడి యుపాయనంబు లొ
ప్పిదముగ నిచ్చి వస్త్రములు వేడుకమైఁ గయిసేసి గౌరవా
స్పదముగఁ బూజఁజేసె విధివంతముగాఁ దలపోసి నెమ్మదిన్. 196

గీ. రామకృష్ణుల సపరివారముగ నొక్క
యర్హసంపత్సమృద్ధ హర్మ్యంబునందు
విడిదిఁ జేయించి తగురీతి వివిధవిధుల
నతిథిసత్కార మొనరించె నతులితముగ. 197

మ. పరమానందములోడ భీష్మక ధరాపాలుండు శ్రీరుక్మిణిం
గరిమన్ గృష్ణునకిచ్చి వైభవముతోఁ గల్యాణముం జేయఁగాఁ
బ్బరికించెం దొలుతొల్తఁ గావునమనోవాంఛాయకర్మంబులన్
నరుఁ డీతం డని నమ్మి శాస్త్రవిధులన్ బాటించి సోత్సాహుఁడై. 198

క. 'అతిథ్యం విదధే' యనఁ
బ్రీతుండై రాజు తగిన పెండ్లికొడుకు వి
ఖ్యాతుఁడు కృష్ణుండే యని
యాతిథ్యం బొసఁగెనేమొ యర్హవిధమునన్. 199

గీ. అంత నాబాలగోపాల మవ్విదర్భ
యందుఁ గలస్త్రీపురుషు లెల్ల నరిగి మోహ
నాంగుని గృష్ణు గాంచి యానందకలితు
లై నుతించిరి వేనోళ్ళ నర్హవిధుల. 200

మ. ఇతఁడే యన్నివిధాల రుక్మిణికిఁ బ్రాణేశుండు కానైనయ
ద్భుత నై కొన్న మహానుభావుఁ డగు నన్యాయ్యంబుగాఁ జెల్లెలిన్
మతిహీనుండగురుక్మి చైద్యునకుఁ గాంతం జేయ నూహించె శ్రీ
పతికిన్ జానికి నెంత యంతరము సంభావింపఁబోఁ జక్కటా! 201

క. పసుపాలుఁ డంబుజాంతో
పసుపాలుఁడు జ్ఞానదాన పాస్కటుఁ డవనిన్
పసుపాలుఁడు శ్యామసుందర
పసుపాలుఁడు మోహదాహసింధువు కానన్. 202

గీ. తారతమ్యము దక్షిణోత్తరపు ధ్రువము
లట్టులగునిట్టువారొక్కఁడన్యుమిత్రుణంబు
దంపతులకు నన్యోన్యత దనరదేని
కలుగనేమి సంసారము గలుగకేమి ? 203

ఉ. ఈమె యదృష్ట మిట్లయిన నెవ్వర మే మొనరింప నచ్చు నే
దో మన సుండఁబట్టకయ యూరక వాగెద మింతె కాని యే
క్షేమముఁ గూర్పఁజాలెదము శ్రీపతియే సతి నుద్ధరించు నా
ర్యామహిళాశిరోమణియె యామెనుఁ బ్రోవను [illegible]

క. అనిజనములు నెవరికిఁ దోఁ
చినరీతిని వారు శ్రుతులఁ జేయుచునుండన్
వినిపించెఁ దూర్యానవములు
చని రంతట నెల్లవారు సంబరము గనన్. 205

గీ. చేదిపతి దమఘోషుఁడు వెలఁగి బ్రాహ్మ
ణోత్తములఁ బిల్చి యభ్యుదయోచితముగ
తనయుఁ డాశిశుపాలునిఁ దగినరీతి
స్నాతకాదులఁ జేయించె సంతసమున. 206

సీ. కదలుకొండలువోలెఁ బొదలుచుఁ గన్పించు
మదనాగములపంక్తి మలసియుండె
స్వర్ణవికారభూషణవికాసితము లై
స్యందనానేకముల్ విందు సేయ
దినరాజతురగములను బోలు జవనాశ్వ
ములు వేనవేలు బాగులు రహింప
సంయుల మై నిరాతంకమాకరియూథ
మక్షౌహిణీసంఖ్య లమరి యుండె.

తే. మంత్రిసామంత్రివరహితమహితబాంధ
వాళినిం గూడి యింద్రవైభవముతోడఁ
దూర్యముల్ మ్రోయ సద్భ్రాంసంతోషపడుచు
చేదిభూపతి [illegible]. 207

ఉ. వచ్చెడు పెండ్లివారిఁ దగుభంగి నెదుర్కొని గౌరవింపగా
జెచ్చెర రుక్మి భీష్మకుఁడు స్నేహితులాప్తులు గూడిమాడఁగా
నిచ్చిరి యర్ఘ్యపూజల నవారిగఁ జేసిరి మెచ్చివారలన్
వెచ్చి వినూత్నహర్మ్యమున డించిరి సంతసమంది యెల్లరున్. 208

తే. చైద్యపక్షు లగుజరాసంధ సాళ్వ
దంతవక్త్ర విదూరథ దాల్భ్య పౌండ్ర
కాదిరాజసహస్రము గదలివచ్చి
కుండినపురమ్ముఁ జేరి రకుంఠితముగ. 209

గీ. తగువిధంబుగ వారిని ధారుణీశుఁ
డెదురుకొని యర్ఘ్యవేశ్మము లిచ్చి మెచ్చి
సర్వసంపూర్ణయత్నుఁడై సరభసముగ
నాఁటిపను లెల్లఁ దీర్చె సానందుఁడగుచు. 210

—* రుక్మిణి కాత్యాయనీ మందిరమునకేగుట *—

సీ. అంగనామణులెల్ల మంగళస్నానంబు
హాంగుగాఁ జేయించి రతివ కప్పుడు
కురులు చిక్కులు దీసి సరి జారుముడి వేసి
విరిమొగ్గ పూదండ దురుమఁజేసి
బంగరుసరిగంచు పట్టుపావడ గట్టి
రంగారు రవిక జెలంగఁదొడిగి
నవరత్నఖచితనానాభూషణమ్ముల
నంగకమ్ములయందు నమరఁజేసి

తే. తిలకమును దిద్ది గంధము నలఁది చరణ
ములకుఁ బారాణియుం బెట్టి బుగ్గయందు
సొంపుగాఁ దోఁచుకాటుకచుక్కఁ బెట్టి
పెండ్లికూఁతురిఁ జేసిరి వేడ్కమీఱ. 211

గీ. విమలఋగ్యజుస్సామమంత్రముల చేతఁ
క్రమవిధాన రక్షాబంధనమును జేసి
రవనిసురులు నవోఢ యైనట్టి రుక్మి
ణీలతాంగికి విధ్యుక్తనియతిఁ జేసి. 212

గీ. తగ నథర్వవేదమునందు దక్షులయ్యు
మొగిఁ బ్రయోగోపసంహారముల నెఱింగి
సద్విజులు నవగ్రహశాంతి సలుప హోమ
విధులు నెఱవేఱె భీష్మకవిభు ననుజ్ఞ. 213

సీ. వెలగొనిరక్షకభటవర్గములు విచ్చు
కత్తు లెత్తియుఁ గావుగాఁచుచుండ
దాసీజనంబులుఁ దగునుపాయముల
పళ్లెరము ల్గొని పరిఢవిల్ల
నంతఃపురాంగన లర్హ్వా తోఁబాపన
ముత్తైదువలు చుట్టుముట్టి నడువఁ
గన్నతల్లి కరంబుఁ గరమునఁ గీలించి
నడయాడు రాయంచవడువు నొప్ప

తే. పెండ్లికూతురు రుక్మిణి ప్రేమ నాథు
హృదయమందిరమున నిల్పి ముదము గదుర
స్వప్రకాశస్వరూపిణి శాంభవీల
తాంగిఁ బూజింప వెడలె నయ్యవసరమున. 214

గీ. కర్ణికను బోలి రుక్మిణీకాంత వెలయ
రేకులట్లు ముత్తైదువల్ ప్రాఁకి నడువ
భటులు రక్షకపత్రముల్ పగిది దనర
పద్మమును బోలి యుత్సవప్రజ సహింప. 215

గీ. చైద్యమిత్రము లగుజరాసంఘుఁ బాది
మనుజనాథులు రుక్మితో మంతనములఁ
జేయుచున్ దేవళమునకుఁ జేరి యంత
వారివారి రాణువులతో వరుస నేరి. 216

బలరామకృష్ణు లిర్వురు
సలలితముగ వారివారిస్యందనములలోఁ
జెలువంద నేగి ప్రక్కగ
నిలిచిరి సైన్యములతోడ నెలఁతుక కొఱకై. 217

మనసారన్ గిరిబాలపూజలను సన్మానించి పూజించి స
జ్జనమాన్యంబుగ రుక్మిణీ రమణి తాసాష్టాంగదండప్రణా
మనిరూఢిన్ ధర వ్రాలి మ్రొక్కె సుదతుల్ మంత్రాక్షతల్ చల్లి దీ
వెన లింపార నొసంగి మెచ్చిరి సుఖావిష్టంబు లౌనట్టులన్ 218

కరకంజంబులు మోడ్చి రుక్మిణి యుమాకల్యాణిసాన్నిధ్యమం
దరవిందాక్షుని నెమ్మది న్నిలిపి యమ్మా! శైలబాలా! మదం
తరవర్తిన్ హరిఁ గృష్ణమూర్తిని గృపాధారేయవై కూర్చి స
త్కరుణం జిందుము తల్లి దీనజనరక్షాదక్షవై శాంభవీ! 219

నిన్నే నమ్మితి నీపదాంబుజములే నిత్యంబు సేవింతు నా
పన్నన్ నన్ను ననుగ్రహింపుము కృపాపారీణవై నన్ను నా
వెన్నుం గూర్పుము సేదదీర్పుము దురావేశాత్ములై మాయెడం
బన్నం బెంచు ఖలాళికిం దెలియనిమ్మా యమ్మ ధర్మోన్నతిన్. 221

అని ప్రార్థించుచు విప్రాం
గనలు వచించినవిధానఁ గాత్యాయనినిన్
ఘనముగఁ బూజ లొనర్చెను
వనితామణి శాస్త్రవిధుల వరుస నడపుచున్. 222

అగరు గంధాక్షతసుమవస్త్రాభరణాసు
మాల్య ధూపదీపంబులచే మహితవితత
భోజ్యములచేత శాంకరీపూజఁ జేసె
రుక్మిణీదేవి భక్తినిరూఢిఁ జేసి. 223

వృద్ధవిప్రాంగనల సమర్చించి భక్ష్య
పాయసమ్ముల నిచ్చి సువస్త్రమాల్య
భూషణముల నొసఁగి సంపూర్ణభక్తి
మ్రొక్కి దీవెనలను గాంచె ముగుదమిన్న. 224

సీ. నిండారుజాబిల్లి నెమ్మొగంబున వింత
యొలనవ్వు రేయెండ లొలుకుదాని
బంగారుతనువుపై హంగుగా నమరిన
భూషణమ్ములకాంతి పొరయుదాని
ముద్దుమొంగురులకప్పున నుండి దోబూచు
లాడువిశాలాక్షులమరుదాని
కెంపువాతెఱ చివురింపుగా జతగూడి
తగు మల్లె మొగ్గదంతముల దాని

తే. నభ్యుదితమైనకుచయుగ్మ మలరుదాని
కాలియందెలరవళి ఘల్లు ఘల్లు రనఁగ
హంసగమనముతో నడయాడుదాని
దాని రుక్మిణిఁ గనియె శ్రీజాని యంత. 225

ఉ. శూరులు కీర్తిమంతు లగుసుందరరాజకుమారులెల్లఁ బ్రా
క్కాఱుమెఱుంగుచందమునఁ గన్పడురుక్మిణిఁ గాంచి[illegible]
శారి దృగంచలంబు లర వాడి తళుక్కను గాంచి[illegible]
స్ఫారితతేజులై కనులు చయ్యన మూసిరి విహ్వలాత్ములై. 226

సీ. కాఱుమేఘాలలోఁ గలిసియుండు శశాంకుఁ
డెందుకో సతిముఖమందుఁ దోఁచె
చికురములే మేఘశకలము లని వోలు
చిఱునవ్వె వెన్నెలపరువు లేను
సంజ కెంజాయతో సరసమేమయ్యెనో
యరుణాధరము గాంచి మఱచియుండ[illegible]
వెన్నెలపులులా కన్నులా, యవి యవే
బొమలుండె మదనచాపములుగ[illegible]

తే. బింబమున కిరువంకల వెలయునవ్వి
రోహిణీతారలా కావు శ్రోత్రములకు
నమరుతాటంకయుగ మద్దిరా లతాంగి
యమృతమయి యయి రసమూర్తి య[illegible].. 227

స్యందనానేకపహయవాహనము లెక్కి
వచ్చియున్నట్టిరాజులు వారిజాక్షి
గని తదాయత్తచిత్తులై మనసు చెదరి
మూర్ఛ మునిఁగిరి యాయుధములను వదలి. 228

తనహృత్పద్మము కృష్ణదేవుచరణద్వంద్వంబున న్నిల్పిమో
హనసౌందర్యము నప్పగించెడు పవిత్రాంగి న్విలోకించి దు
ర్జనరాజన్యులు మోహదృష్టిఁ గని వాంఛాధీనులై చిత్తవృ
త్తిని గోల్పోయిరి మూర్ఛ మున్గిరి మదోద్రేకంబు లుప్పొంగఁగన్.

తలిరుటాకులు వోలు సలలితాంఘ్రులు మోపి
మెలమెల్లగా నడకలు రహింప
హరి కృష్ణుఁ డెచ్చోట బొరసియున్నో యని
యుల్ల ముఱ్ఱూఁతల నూఁగుచుండ
వామాంగుళీనఖవ్రజము సారించుచు
చెరిగినముంగురుల్ సరిగ నొత్తి
సిగ్గునునుకప్పు మోముపైఁ జిందులాడ
మోమెత్తి కడగంటి ముద్దుచూపు దిశల్
కలయఁజూచి నృపాలకులను గాంచి
నేత్రచాలనమునఁ దోఁగి నెలఁతమిన్న
గరుడకేతన మమరినయరదమందుఁ
బరఁగుహరిఁ గాంచె గన్నులకఱవు తీర. 230

తత్త్వదత్త్వపదము ల్దనరు నంఘ్రియుగంబు
నసి పదంబందు నైక్యంబుఁ జెంది
యాత్మవిచారవిద్యాపూర్వకంబుగా
సోహం పరబ్రహ్మసూక్తి వెలయ
[illegible] బ్రహ్మ సన్నిధానము గోరి
చిత్తవృత్తు లనెడుచేతిగోళ్ల
[illegible]పలసంగెల్ల నావరణావిక్షేపశ
[illegible]ములఁ దొలఁగించి [illegible] లనఁ [illegible]

తే. గీ. సగుణదృష్టి నాధారాదిచక్రనాయ
కులను గని సహస్రారమం దలరుచున్న
పరమకల్యాణమూర్తి శ్రీహరిని గాంచె
రుక్మిణీదేవి చిత్తనిరూఢిఁ జేసి.

చ. కనుఁగొని కృష్ణదేవుఁడును కాంతయపాంగసరాగవీక్షణల్
మనమున నెంచి స్యందనము మ్రుక్కవ నెక్కుడునిక్కఁ ద్రోచి చ
య్యన సతి యున్న ప్రక్కకు శతాంగము ద్రోలి కరంబు సాచి చ
య్యన గ్రహియించి యందుకొనె నందఱు రాజులు చూచుచుండఁగన్.

క. మెఱపు మెఱసినట్లు లరదంబు నురికించి
దరియఁ జేరి తరుణి కరముఁ గరము
జేతఁబట్టి యెత్తి చెచ్చెర సన్నిధిఁ
జేర్చుకొన శౌరి చిత్త మలర. 233

ఆ. వె. బలునితోడఁ గూడి పలువిధసైన్యముల్
వెంటనంటి నడువ విశ్వమయుఁడు
తరుణితోడఁ గూడి గరుడకేతనుఁ డప్పు
డరదముం గదల్చె సరభసముగ. 234

ఉ. నివ్వెరఁ బోయి చూచుచు ననిమిషదోలంగి నృపాలలోక సూ
జవ్వనిసాహసక్రియయు శౌరిబలోద్ధతి నాకలించియున్
దివ్వెటిక్రిందిదీపములు తేజములట్టులఁ బొలిపోవుచున్
నెవ్వగ నందియుండెదరు విస్మయ మొద్దియుఁ జేయఁ గాలక. 235

సీ. శ్రీకృష్ణుఁ డనుబ్రహ్మజిజ్ఞాసువు కడంగి
తనయందు లీనమై తనరఁ దగిన
ముక్తికాంతను బోలు ముదిత రుక్మిణిఁ జెందఁ
బూని యంతశ్శాత్రవు లగు చైద్య
ధరణీశు లాదిముష్కరుల వంచించియు
సలలితాధారాదిచక్రములను
వెదకి తన్నాభుల విస్మరించుచు స్వప్ర
కాశసహస్రారకమలయందుఁ

తే. జేరి యచ్చటనుండి విశిష్టచిత్త
వృత్తులను గూడి యిదిముక్తవిధ మగు నవి
ముక్తి మది బ్రహ్మ మది యని బుద్ధి దెలిసి
స్వస్వరూపము నొందించె సకియ నపుడు. 236

ము. దురహంకారమదోద్ధతమ్ము నృపసందోహంబు తద్దృశ్యమున్
బరిభావంబు దలంచి యోర్వక రుషాభ్రాజిష్ణులై యద్దిరా
హరిపంచాస్యము కీర్తి తుచ్ఛమృగమే వాంఛించి సాధించు న
త్తోఁగున్ బోలుఁ గుమారగోపకుఁడు సాధ్వీరత్నమున్ జెందుటల్.

ఉ. ఇందఱు ముండి చేసినది యేమి? యనర్హుఁడు గొల్లవానికా?
సుందరిఁ గట్టఁబెట్టుటలు చోరుడు నీచుఁడు పాఱుఁబోతు మ
మ్మందఱ మోసగించి యిటు మానిని నెత్తుకపోవునా? యిదే
మింతగు కార్యమా? పరమవీరున కీకృతకంబు చెల్లునా? 238

శా. ముల్లోకంబుల నెందు దాఁగుకొనినన్ మున్నీటిలోఁ జొచ్చినన్
గల్లోలంబులమాటున న్నిలిచినన్ గాలించి గాలించి యా
గొల్లాత్మునిఁ బట్టి కొట్టి పొగ రుద్ఘాటించి ఘట్టించి మే
మెల్లం గ్రుంచి కలంచి వచ్చెదము కానీ వానిఁ బోనిత్తుమా? 239

గీ. అనుచు నుగ్రరోషంబున నవనినాథు
లాజరాసంధుఁ డాదివీరాధివీర
నృపులు సైన్యయుతంబుగ బయలువెడలి
వెంటనంటిరి యాదవవీరవరుని. 240

గీ. ధూర్తగోపాలకృష్ణ! మా కోర్మి బాధ్య
నిలునిలుము పారిపోకు నిశ్చలుఁడ వేని
పోగ మ మ్మోర్చి గెల్చి యవ్వారిజాక్షిఁ
గొనుము లేదేని శరణమ్ము గోరుకొమ్ము. 241

క. అని నోష్ఠనాడుచును న
గ్నపతులును వారి వారి సైన్యము లెల్లన్
ఘనవిశిఖప్రకరముఁ జ
య్యన పఱిచిరి కృష్ణవిభుని యరదముపైనన్. 242

చ. కని వనజాక్షి రుక్మిణి సకౌతుక దీన విలోలభావముల్
పెనఁగొని సిగ్గుఁ జెంది తన ప్రేమనిధానము కృష్ణదేవుమో
మును దిలకింప నవ్వి హరి మోహించి భీతిలఁబోకు మిప్పుడే
కనెదవు దుష్టశాత్రవుల కట్టడిగట్టుల గుట్టుమట్టులన్. 243

వ. అని ప్రియురాలికిఁ బ్రియుండు ధైర్యం బుపదేశించి శత్రురాజులం
దిలకించి. 244

గీ. క్షత్రియోచిత మైన రాక్షసవివాహ
విషయ మియ్యది యెదిరించు వీరవరులు
కలుగుచో రెండు గండు జాగిలములట్లు
గడఁగకుఁడు వట్టిపండ్లు బింకమ్ముకొలఁది. 245

గీ. పదియు నెనిమిదినూర్లు మాపై నెదిర్చి
వెన్నుఁజూపి పర్వెత్తిన వీరవర్యు
లో జరాసంధ సార్వభౌములా తెగించి
వచ్చితిరి రంపు మాయని మచ్చఁగూర్చు. 246

క. ఓహోహో మహనీయులు
సాహసు లగుడంతవట్ర జనపాలురో కో
మోహమునకా వత్తురు
దాహము దీర్చెదను గండు దయచేయుఁ డిఁకన్. 247

మ. అని రాజన్యవరేణ్యులం బిరుసుగా నగ్గించి తగ్గించి చ
య్యన బాణాసన మెత్తికృష్ణపతి దివ్యాస్త్రప్రకాండంబు లే
సిన దావానలసన్నిభం బయి దిగాశీర్ణంబులం గప్పి గు
ప్పున సైన్యాటవు లెల్లఁ గాల్చఁదొడఁగెన్ భూమిపాలు ల్లగ్గలన్.

మ. బలరామప్రభు ఐాతి సమ్మానములం శౌర్యాతులం గప్పి శ
త్రులఁ బోకార్చఁదొడంగె రాజువ్రంబు నోర్పాటు మరా ని
శ్చలులై పోరి మహారిసైన్యములకష్టుల్ వింద దెంబడి చుసు
బలదర్పంబులఁ జూపి క్రొత్తగా ధీశాల వ్యాప్తాలున. 249

సీ. అటు తిరోధాన మొనరించి యవల నేగి
సఖుఁగు శిశుపాలు గని జరాసంధులాది
భూపముఖ్యులు నానిసంతాప మరసి
జాలి గొని యంతఁ గన్నీరు జాలుకొనుడు. 250

క. అనఘా శిశుపాలా నె
మ్మనమున వగ నందరాదు మనమనవిధులన్
బొనరించినాము దైవం
బనుకూలింపఁడు పరాజయము మన కయ్యెన్. 251

ఉ. కష్టసుఖంబు లెన్నఁడును గావడికుండలు జంటగూడి వి
స్పష్టముగా గహింపు నవిభాజ్యము లౌను సుఖంబు నందునన్
గష్టము లేకపోదు నుడికారమునం బరిణామభేదమై
కష్టము సౌఖ్యమో యని వికాసము నందును జెందు జీవునిన్. 252

మ. సుఖదుఃఖంబులు శాశ్వతంబు లగునా క్షోణీధవా నేఁటిదౌ
సుఖమే రేపటి దుఃఖమేమొ యని సంశోధింపనౌనా పరా
ఙ్ముఖుఁడై పార్థినకృష్ణుఁడే యిపుడు నాకున్నెంచెఁ నేనాటికే
ముఖమై యవ్వి తటస్థమానో యని సంపూర్ణానుభోగ్యంబులౌ. 253

ఉ. అందిన జుట్టు బట్టుకొను నందని చోఁ జరణమ్ములంటు నీ
మందుఁడు గొల్లబోయని యమానుషకార్యము లిట్టి విట్టులే
యందఱనో గలంచె హరియించి సమస్తము పాఱిపోయె నే
ఛందముచేతఁ జిక్కఁ డతిసాహస విక్రము డౌను మిత్రమా. 254

చ. ఇతఁడు బలాఢ్యుఁ డయ్యు గుణహీనుఁడు కానఁడు మిత్రధర్మముల్
స్థితిగతు లెవ్వియుం గనఁడు చిక్కియుఁ జిక్కకఁ జక్కనేసు దు
ర్మతి యవమాన హీనతలమాట దలంపఁడు వానిచిత్తమే
గతి విలసిల్లునో యటులె కార్య మొనర్చును కర్మనుండునై. 255

సీ. పదియునెనిమిదిసారు లీపాఱుఁబోతు
తోడ రణ మయ్యె నాకు నేదో విధాన
దారి తప్పించి కనుగప్పి దాఁటిపోవు
నెంత వెదకిన గన్పింపఁ డెందు నేని. 256

ఉ. ఇంతకునీ యదృష్ట మిటు లేర్పడెఁ గృష్ణుఁడు ద్వారపురించె న
యింతి తనంతఁ దా వలచి యేగి రథంబున జేరె నెంతకీ
వంత కులీను వీడి యొకపాతకిఁ గోరిన యట్టికాంతకై
భ్రాంతి వహింపరాదు కులపాలితు లైన ధరాధినాయకుల్ 257

చ. తటపట లేల? దానిఁ దలఁదన్నులతోంగినిఁ దెచ్చి నీకు నే
పటిసుముహూర్తమప్పుడె వివాహ మొనర్తము తప్పఁబోకి యి
చ్చుటఁ బని యేమి రమ్మి విలసన్మతి రుక్మి యొనర్చుయత్న మి
ట్లటవిని గాయు వెన్నెలయి యాదవవీరునిఁ జేరె వ్యర్థమై. 258

గీ. అపరదేవేంద్రుఁడవు సిరియందు మూర్తి
గొన్న మన్మథుఁడవు రూపగుణములందు
విద్యల బృహస్పతివియు వివేకమందు
శుక్రుఁడవు నీకు లోటేమి? క్షోణిపాల! 259

ఉ. అందనిద్రాక్షపండ్లు కటువైనవి పుల్లని వన్నెతీతగా
మందజరానువాహుఁ డవమానభరంబునఁ గ్రుంగిపోవు [illegible]
ద్యం దగుకీలఁ దీర్చి తనతోఁ గొని యేరికిఁ జెప్పకుండ నే
గొందినో దూరి మారి తనకొంపకు జేరెను [illegible] .260

సీ. వనజాక్షు లంకించుకొని పొత్తుకొనిపోయె
సోదరి రుక్మిణీసుదతి యనుచు
పచ్చపచ్చని పెండ్లిపందిళ్లలో నెచ్చ
వెచ్చరక్తవు టేర్లు వెలసె ననుచు
జూడవచ్చినవారుఁ జెట్టొలు పన్నాలుబ
వడిఁ జచ్చి రసము లైపడి యటంచు
హతశేషు లెల్ల జీవితముపైఁ దీపిచే
దిశకొక్కరై పరతెంచిరంచు

తే. గీ. సుములు సుములై ప్రజాళి వాకొనఁగ పలుక
లొకటొకటొక్కరీతులమై యుగము. ప్రసన్న
చిత్తుఁ జేసిన రుక్మి కృశించి నిర్చి
క్రోధతామ్రాక్షుఁ డయ్యె ప్రమాదకుఁ [illegible] 261

పాలిపోవుభీరుల కొందఱు కాలిపోవు
వీరకేసరిగర్జ వినిపించినట్టు
లవమతభరమ్మునన్ గ్రుంగుచున్నరుక్మి
కవనిపాలు రేఁగుట గొప్పయార్తి యయ్యె. 262

—*- రుక్మి కృష్ణునితో యుద్ధమొనర్చి భంగపడుట *—

అవమానంబు నసూయ పట్టుదల మూర్ఖావేశమున్ గర్వశా
స్త్రపుసంగ్రామజయంబు స్నేహశీలనిర్మర్యాద లేకమ్ముగా
గవయన్ డెందము బొందుఁగాడిపడఁ గింకర్తవ్యతామూఢుఁడై
పవమానాహతభూరుహమ్ముల గంపం బొందె రుక్మీశుఁడున్ 263

పెద్దల వాక్యముల్ పెడచెవిఁ బెట్టిన
ఫల మిట్టి దని నొక్కి పలుకువారు
సత్యమే విజయధ్వజంబు స్థాపించెడు
ననృతంబు చెల్లునా యనెడువారు
నిర్మలప్రణయంబు నెలవు గాంచెనుగాక
బలవంతమా యని పలుకువారు
శ్రీకృష్ణుఁ డేడ యీ చెనఁటిభూపతు లేడ
గెలుచు టేడ యటంచుఁ దలఁచువారు
మదపురోగము బాగుగాఁ గుదిరె ననుచు
మిడిసిపా టెందుకో రుక్మి పడెడు ననుచు
ప్రజలు నానావిధంబులఁ బలుకుచుండ
నాలకించి రుక్మి మహోగ్రహమున లేచి. 264

అగ్గిలో నుంచుగుగ్గిల మట్లు భగ్గు
భగ్గునన్ మండుచుఁ గృపాణపాణి యగుచు
మీసలవి ద్రిప్పి రోషసంత్రాసములను
బ్రతిన గావించె రుక్మి భూపాలుఁ డపుడు. 265

మాయలు పన్ని తిన్నఁగ నసూయకు తాలి గ్రహించి దొంగయై
పోయిన మాయకృష్ణుఁ గిరిపోతమునున్ మృగరాజమట్లు ఘో

రాయత సేతోః బ్రమించి యసహాయను రుక్మిణిఁ దెత్తు నట్లుగా
దా యిఁక నేను కుండినమహానగరంబును గాంచ నెన్నఁడున్.266

క. అని రోమకషాయితలో
చనుఁడై శపథంబుఁ జేసి చయ్యన నక్షౌ
హిణిపరిమితసైన్యముఁ గొని
చనియెన్ హరిఁ దాఁక రుక్మి సంరంభమునన్ 267

వ. ఇట్లు చని యమ్మాధవుం డక్షిగోచరుండగుటయు 268

చ. కనుఁగొని రుక్మి లోచనయుగంబున నుల్కలు రాల మేఘగ
ర్జనము "లాఁగుమాఁగు, మరి రాజభయంకరవీర కేసరిన్
గని భయమంది పాఱకుము కష్టుఁడ దుష్టుఁడ నీచకృష్ణుఁడా!
నిను విడువన్ క్షమింప నిఁక నిల్వుము గెల్వుము చేతనైన నోన్.269

ఉ. క్షత్రియవీరుఁ డిట్లగునొ? సంగరరంగము విడిపాఱునో?
పాత్రుఁడ వేని నిల్వు మిఁక భండనపండితు నన్ను నోర్వుమా
మైత్రుఁడ వయ్యెదో నిమతశాతవినీతకఠోరహేతికిన్
గాత్రము వీడెదో తెలుపుఁగానగు నోరి కిరాతఘాతమా! 270

శా. ఓరీ యాదవవంశనాశనకరా! యుద్యోగివై వచ్చి యా
కౌరా వాయస మెందు హంసకపాలిత్యాగంబు నాపింపదు
స్త్రీరాజాననిఁ రుక్మిణిం గొని చనన్ హేయంబుగాఁ గాంచకో
చోరగ్రామణి సిగ్గు లేద నిలు నీచున్ నన్నుఁ బోకార్చెదన్. 271

చ. అని విని శౌరి శార్ఙ్గధరుఁడై నగి పగ్గెలు పల్కు మున్నురు
క్మిని నెదిరించి నిల్చి మదఘుంకృతిఁ జేసి యుమత్తవారణం
బును మృగరాజు డాసి నెఱపోలిక సంతతలుబ్ధియున్ [illegible]
సవమును బట్టి తీవ్రశరషట్కము నేసె మురారిపైనటన్. 272

ఉ. పట్టిన విల్లు పట్టి విఱిచి భంగముసేయఁ దొడంగ శౌరి యు
ప్పొంగిన రుక్మియున్ బరిఘ పట్టి [illegible] ప్రేరించె నదివే
పట్టి గదాసిఁ ప్రేరించె [illegible] మహాగ్రహమ్ము [illegible]
[illegible] 273

హరిని వధించుటో యతనియాయుధధారకు నేలఁ గూలుటో
పరువో పరాజయంబో యొకపద్ధతి నిద్ధముఁ జేయ నౌనటం
చరిమురిపాటుఁ జెంది ప్రళయాగ్నిని దూఁకుపతంగమట్లు ని
ష్ఠురుఁడయి కృష్ణుసన్నిధికిఁ జొచ్చుకపోయెను రుక్మి చెచ్చెఱన్.274
తనపై దూఁకినరుక్మి గాంచి హరియుం దర్పించి కుప్పించి భీ
షణఖడ్గంబును రెండుగా నఱకి శీర్షత్రాణముం బట్టి తు
త్తునియల్ చేసి ఖరాసిఁ జేతఁగొనియుద్యుక్తుండుగాఁ గ్రూరు రు
క్మినిఁ దున్మాడఁగఁ గాంచి రుక్మిణి మహాఖేదంబు బాధింపఁగన్275

పుట్టింపను మెట్టింపను
గిట్టింపను నీవె కాక కృష్ణ ముకుందా!
గుట్టెఱుఁగనిదుష్టాత్ములు
నెట్టనఁ జెడిపోదు రిట్లు నీరజనాభా! 276

ఎట్టివాఁ డైన నాయన్న యితఁడు కృష్ణ
వాని మన్నించి విడి నాకు భ్రాతృభిక్ష
పెట్టఁదగు వీనిఁ బట్టి నాకట్టెదుటనె
తునుముటలు చూడఁజాల నో వనజనేత్ర 277

అని కన్నీ రొలుకఁగ రో
దనమొనరించుచును బాదతామరసములన్
ఘనముగఁ బట్టినరుక్మిణిఁ
గని మనమునఁ గనికరమును గనియె హరియునున్. 278

భయతాపములు ప్రకంపనవేగమున నూపఁ
గంపించుతనువల్లి గలుగుదాని
భ్రాతృమారణశిక్షఁ బరికింపఁగా లేక
హృదయము చెదరి వర్తించుదాని
ఘనతాపవశమున నల్లలాడుచు జారు
హారము దెలియక యడలుదాని
కన్నీరు మున్నీరు గాఁగాటి నోరెండి
గద్గదికశ్రుతు లగ్గుదాని

తే. చరణతలమున నొదిగి సోదరునిఁ జంప
వలవ దని దీనముగ ముద్దు లొలుకుదాని
రాణి రుక్మిణి గని దయ బూని శౌరి
మానుకొనె రుక్మి వధియింపఁ బూనికలను. 279

గీ. ఉద్ధతిన్ బోయి రుక్మిని నొడిసిపట్టి
చేలమున వానిఁ దేరుకుఁ జేర్చి కట్టి
గడ్డమును మీసలును వెంట్రుకలను గొరిగె
రేవు రేవులు గాఁగ వికృతిగ శౌరి. 280

సీ. మెలివెట్టి త్రిప్పి చుక్కలు జూపుమీసలు
నేఁటి కూడలతోడ నిష్క్రమించు
నివిరి పాయలు దీసి నిగ్గులు నసరించు
బిరుసుగడ్డం బదే యుఱికిపాఱు
విమలసుగంధ తైలము లంటి పెంచిన
కురు లదే నవరాలకొట్టుఁ జేరె
నభిమానధన మెనయూకాంక్ష తోడ్తన
మడ్డాలపెట దారి ననుసరించె

తే. ననుచుఁ బరిహాసవచనము లాడ మూఁకె
సునిశితకరాసి చేఁ బూని సుభ్రమునగను
జెలఁగి రేవులురేవులఁ జేసి రుక్మి
తల గొఱిగి కృష్ణపరమాత్మ తత్క్షణమున. 281

ఉ. కోపము వచ్చునేమొ సుమకోమలి నాయెడఁ [illegible]
జూపినఖడ్గ మెన్నఁ డరిఁ జంపి కలంపక [illegible]
చాపలబుద్ధిచే విభునిఁ జంపక నిల్చెనె [illegible]
ప్రాపగుమంగళశ్రీ [illegible] ! 282

మ. భగినీభాగ్యవిశేషమే బ్రదుకు [illegible] ! [illegible]
డగ బూజింపుము నీవు [illegible]
నిగ భావించి, తరించి పోయెను [illegible] ! [illegible]
నిగళంబు ల్విడిపోయెన [illegible] ! 283

ఎన్నఁడెఁతోడఁ నీవు పగ నెంచితివో, తలిదండ్రు లొప్పఁగా
నెన్నఁడు కీసతీమణిని నీయఁదలంచిరో యేనికోస మీ
జన్నని రేఁబనెట్టు మది సంతపియించుచు నార్త యయ్యెనో
యుద్వనజాక్షుఁడే యితఁడు యాదవవీరుఁడు కృష్ణుఁ డెల్పుడా 284

వ. పలికి శౌరి వెండియు 285

ఉ. పదిరాక్షిం గని యీమె ప్రేమమయ సంభాషాన్యులాపాదులన్
మది నూహించి ద్రవించి నీడలిని జున్మాస్మిన్నుఁ గాకున్న నీ
సుద మీపాటికి నేటిపా లయి నదీసంగంబులన్ బట్టు దు
ర్మదుఁడై యింతటి నైన బుద్ధి గని సన్మానింపుమా చెల్లలిన్. 286

తే. నీదు పల్లమెఱిఁగి పాటెడుకైవడి
నలవు తలము దెలిసి వెలికిఁ బాఱు
నిలువ లేవు యోగ్య నిశ్చలప్రణయము
సర్వవిధములఁ గార్యసాధక మది. 287

అని నానావిధముల రు
క్మిని దూఱుచు నున్న యట్టి కృష్ణుని గని చ
య్యన బలరాముఁడు దగ్గరి
చనుమానుచు చెంబులాడి సహారకుఁ దీర్చెన్ 288

—* బలరాముఁడు రుక్మిణి నోదార్చుట *—

ఉ. మనసా! యోగ్యము కానికార్యము నకేలా! పూనుకొన్నావు, చ
చ్చిన వానిన్ మఱి చంపు టేల? సనిలోఁ జేఁ జిక్కి జీవచ్ఛవం
బుగ నుండీ దసంగౌరవిక్రియలచేఁ, గదుకి ఘోరాపుం జేసి నా కయ్యోరా!
మనశాంతిశ్యయము జేసి యిందులకు సమాధానం బిదే సోదరా! 289

గెలిచినసతుకొన్నను లెపుఁ
దలఁ దడుగుట యుక్తమంబు, ధాత్రీశులకి
వైవిధ్యంబుల నొప్పెను,
[illegible] ! 290

మ. రమణీ! రుక్మిణి! తప్పనెంచకుము ప్రారబ్ధానుకర్మంబుచే
విమతప్రక్రియనొందఁగా నలసె నిర్వ్యాజుండు తత్తత్ఫల
క్రమముల్ చేకురు నీశ్వరానుమతమై కాలానుగుణ్యంబుగా
శ్రమదీర్పన్ సముకూర్ప నెవ్వరును కర్తల్గారు; సాధ్వీమణీ! 291

ఉ. క్షత్రియధర్మమిట్టి దగుఁ జూడరో! చంపుట కర్హమైన దు
శ్శత్రువు చేతఁ జిక్కినను, జంపక విడుట లెస్స యందుచేఁ
బాత్రతఁ గోలుపోయి విడఁబారితిమి. జచ్చినవాఁడె నీ డిఁకే
మాత్రము శాంతిఁ గైకొనఁడు యోధనుఁ డవమాన మోర్చునే?

మ. ఇతర మహారాజ్యము భూమి విత్తము ఘనస్వామ్యంబు తేజంబు సు
స్థిర మౌనంచుఁ దలంచి యెప్పుడును స్వశ్రేయంబె కాంక్షించుచుం
బరవిద్రోహము నెంచుచుండెదరు సంపన్మత్తులై స్వార్థత
త్పరులౌ రాజులు వారి కిట్టిగతియే ప్రాప్తించు నోసుందరీ! 293

క. దుష్టులకు క్షేమ మెంచుట
శిష్టుల కపచార మూహఁ జేయుట కానన్
గష్టుఁడు రుక్మిని బ్రోచె న
భీష్టంబది క్షాత్రపాత్రమే తన్వంగీ! 294

గీ. పరఁగ దేహాభిమానము ప్రాణులకు న
నాదిమాయాసమర్థతచేఁ దనర్చు
స్నేహితుఁడు విరోధి తటస్థనియమములఁ దనర
చిత్తవిభ్రాంతి సర్వదా చెందుచుండు. 295

మ. సకలప్రాణులయందు నున్నమయి విజ్ఞానప్రదీపంబునై
యొకఁడై యాత్మ రహించుఁ గాని యెడ నెన్నో భిన్నరూపంబులై
యకృతస్వాంతుల కద్దిరా ఘటములం దాకాశ మాకాశ్యంబుగా
నొకసూర్యుం డొక డా జలంబులను దోఁకొక్కొక్కఁడై కన్పడున్. 296

గీ. ఉన్నదే లేదనఁ దగు లేని దున్న దనుచుఁ
దలఁచుటయె భ్రాంతి యందురు బుధులు జలమునందు

యిట్టివిభ్రాంతియే మాయ యిందువలన
దెరను విడువక నరుఁడు దుశ్చరితుఁ డగును. 297

భూతపంచకమును నధిభూతములును
నరయఁ బ్రాణము లనెడు నధ్యాత్మములును
దనరు శబ్దాదు లనునధిదైవములును
గూడినది యీశరీరము కోమలాంగి ! 298

చావు పుట్టువుల్ గలుగు నశ్వరశరీర
మాపరబ్రహ్మమందు నారోపిత మయి
ప్రాణి దేహేంద్రియాద్యభిమాని యైన
జీవు సంసారమునఁ దిప్పుఁ జేయుచుండు. 299

తేజోమయు లీలలోన సూర్యుఁ డొకఁడే దీపింపఁగాఁబోలుఁ ద
త్తేజంబే శశితారకానిచయముల్ దీపింపఁగాఁజేయు న
ట్లే జీవుల్ పరమాత్మ చేతనతగం బృద్ధ్వీం బ్రదీపింత్రుకా
నీజీవాళికి స్వప్రకాశ మది లేనే లేదు చింతింపఁగన్. 300

కలయహంకారమమకారములు శరీర
మునకె కాని యాత్మకు లేవు జననమరణ
దుఃఖసంతోషములు లేవు దోసఁగుకల్గ
దాత్మసత్యము సత్యమా నబ్జనేత్ర ! 301

మనుజుఁ దోషింప శోషింప నునికి యైన
తామసాజ్ఞానధి తెకఁ దలఁగదీసి
స్వస్వరూపవిజ్ఞానిసంపదను గాంచి
నిలువు మోతల్లి ! కృష్ణుఁడు నీకు దక్కు. 302

—* రుక్మిణీకృష్ణుల వివాహము *—

అని రాముఁడు బోధించిన
విని రుక్మిణి సంశయమ్ము విచ్ఛిన్నంబై
మనము సమాధానము గని
కనుఁగొనె పత్తిగాఁ దత్త్వసునుఁ బ్రాణనాథునే. 303

ఉ. ఎంచి శిరమ్ము ద్రెంచక యనారతుఁడై చని రుక్మి తానుఁ గా
వించు ప్రతిజ్ఞ నెంచి పలవించుచు స్వీయపురంబుఁ జేర కో
ర్కించుక లోఁద లంచి పరికించి పరాగరిఁ జేరఁ బాహె ముని
గాంచి యుట్టిభోజకటకం బను పట్టణమందు నుండెఁ గాసన్. 304

ఉ. అంతటఁ గృష్ణదేవుఁడు నిజాంగనతో బలరాముతో సహ
క్రాంతి దలిర్చు సైనికనికాయముతో జని ద్వారకాపురీ
ప్రాంతములందుఁ జేరు నెడఁ బట్టణవాసులు కర్ణపర్వ
వృత్తాంతము లాలకించి ప్రమదంబున గుంపులు గూడి యుబ్బుచున్. 305

సీ. మానాయకుఁడు రుక్మిణీనాయకుఁడు కాఁగ
ఘనానాయకుల నెల్ల పొగరుడించి
యేణీవిలోచన రాణితో నన్నతో
రాణువులతో జయలక్ష్మి తోడ
వచ్చుచున్నాఁడంచు చెచ్చెర నెదురుగాఁ
బోద మంచొండొరుల్ ప్రోత్సహించి
కొనుచు గుంపులు కట్టి ఘనమైన కానుకలు
కొని రాజమందిరమునకుఁ బోయి

తే. యుగ్రసేనమహారాజు నుత్సవమునఁ
గలసి యాబాలగోపాల మెలమి నెదురఁ
దూర్యములు మ్రోయ భేరిదుందుభులు సెలఁగ
నెదురు నడిచిరి సర్వసర్వేశుఁ జేర. 306

సీ. జేకృష్ణ జయకృష్ణ శ్రీకృష్ణ యనువారు
నభ్యుదయోస్తని యనువారు
గోవర్ధనోద్ధార కువలయాధార జే
పరమేశ్వరా యని పలుకువారు
కంసాంతకా రిపుకాలాంతకా హరే
గోవింద యని పాడి పలుకువారు

రుక్మిణీప్రాణేశ ! రుక్మిగర్వవినాశ
సర్వేశ యని నుతు ల్సలుపువారు

తే. పౌరుషము లుగ్గడించుచుఁ బలుకువారుఁ
క్రీడ లభివర్ణన మొనర్చి కేరులువారు
నగుచు ద్వారకాపురవాసు లతిముదమున
హరిని గొని తేర నెదురేగి రవసరముగ. 307

అట్లు కోలాహలంబుగా నరిగి ప్రజలు
రాజులును రాజబంధులు రమణమీఱ
రామకృష్ణుల రుక్మిణీరమణితోడ
ద్వారకాపురిఁ జేర్చిరి ధన్యులగుచు. 308

ఉ. అంతఁ బురోహితుం డిభువనంపి ముహూర్తము నిర్ణయించి యు
త్యంతముదమ్మునన్ దగినయత్నము లన్నియుఁ జేసి ధారిణీ
కాంతుల బంధులన్ సఖుల గౌరవభంగినిఁ బిల్వఁ బంపె స
త్యంతముదంబు మీఱ మధురాధిపుఁ డప్పుడు పెండ్లిపెద్దయై. 309

ఉ. ధారుణిఁ గల్గినట్టివిబుధవ్రజమున్ ధరణీశకోటి బృం
దారకవర్గమున్ మునిజనంబు సదస్యులు గాఁగ మంగళా
శీరవ ముల్లసిల్ల హరి చేకొనెఁ బట్టపురాణి గాఁగ సం
పార్ద్ర విదర్భరాజతనయామణి రుక్మిణి లోకమోహనిన్. 310

క. నీకై చెప్పితి నీకథ
నాకై నీకథ త్రిలోకనాయక కృతిక
న్యాకలితుఁడ వై బంగుతఁ
గైకొని నను మఱవకేలఁ గదె గోపాలా ! 311

క. శ్రీకృష్ణాభ్యుదయంబన
నాకావ్యములో ననుత్తరార్థం బిది యో
లోకేశ యుత్తరార్థం
బేకదణిఘటించితో భాగ్యమొప్పను నీకా 312

క. ఏ తాత్పర్యముతో నే
నేతత్కృతికిం గడంగితి వెఱుఁగుదు వీ
వా తాత్పర్యము సార్థక
మౌ తెఱఁగున నేలుకొనఁ గదయ్యా నన్నున్. 313

వ. ఇది శ్రీసుబ్రహ్మణ్యేశ్వరకృపాకలిత కవితావిధేయ, నాదేలవంశసుధాపయోనిధి కలానిధిగేయ, వేంకటశేషగిరిరాయ నామధేయ ప్రణీతంబైన శ్రీకృష్ణాభ్యుదయ మహాకావ్యంబునఁ బంచమాశ్వాసము

ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు.

విజయవాడ సుందరీ ముద్రాక్షరశాలయందు ముద్రితము.

0883 - 246 2565
903 246 2565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం, రాజమహేంద్రవరం - 533101.

WWW.MOHANPUBLICATIONS.COM

మావద్ద లభించు గ్రంథములు

1. వ్రతకథలు - పూజలు

1.	శ్రీ వినాయక వ్రతం	వెల రూ.10-00
2.	శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం	30-00
3.	శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో)	10-00
4.	సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం	30-00
5.	వరలక్ష్మీ వ్రతం	10-00
6.	కేదారేశ్వర వ్రతం	10-00
7.	త్రినాధ వ్రతం(కలర్)	10-00
8.	త్రినాధవ్రతం(సాదా)	5-00
9.	క్షీరాబ్ధి వ్రతం	12-00
10.	మంగళ గౌరీవ్రతం	10-00
11.	వైభవలక్ష్మీ వ్రతం ఫోటో యంత్రంతో	25-00
12.	శ్రీలక్ష్మీ కుబేర వ్రతం (ఫోటో యంత్రంతో)	25-00
13.	కనకమహాలక్ష్మీ వ్రతం (కామేశ్వరీపాటతో)	25-00
14.	సంతోషీమాతా వ్రతం	25-00
15.	ఏడు శనివారాల వ్రతం	25-00
16.	సత్యనారాయణవ్రతం	25-00
17.	శ్రీ సువర్చలాహనుమద్దీక్ష	30-00
18.	శివదీక్ష	10-00
19.	కాత్యాయనీ వ్రతం	20-00
20.	సౌభాగ్య గౌరీవ్రతం	20-00
21.	తిరుప్పావై (ధనుర్మాసవ్రతం)	36-00
22.	స్త్రీల వ్రతకథలు	36-00
23.	స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి)	54-00
24.	పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో)	36-00
25.	సర్వదేవతా పూజావిధానం	25-00
26.	ఆరువ్రతాలు	30-00
27.	రాహుకాలంలోదుర్గాదేవీపూజా	10-00

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

28.	తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు	10-00
29.	శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్	36-00
30.	శ్రీచక్ర పూజావిధానం(పెద్దది)	36-00
31.	లక్ష్మీ - గౌరీ నిత్యపూజ	10-00
32.	శ్రీ సరస్వతీ నిత్యపూజ	10-00
33.	శ్రీ దుర్గానిత్యపూజ	10-00
34.	కాలభైరవ నిత్యపూజ	10-00
35.	శివపూజ	10-00
36.	వీరభద్ర పూజ	10-00
37.	ఆంజనేయ నిత్యపూజ	10-00
38.	నాగేంద్ర స్వామి పూజ	10-00
39.	సుబ్రహ్మణ్య నిత్యపూజ	10-00
40.	రామదేవుని కథ	10-00
41.	శివదేవుని కథ	10-00
42.	లక్ష్మీనరసింహపూజ	10-00
43.	వేంకటేశ్వరపూజ	10-00
44.	బ్రహ్మంగారి నిత్యపూజ	10-00
45.	సూర్య నిత్యపూజ	10-00
46.	నవగ్రహ నిత్యపూజ	10-00
47.	రుక్మిణీ కల్యాణం	25-00
48.	ఉమామహేశ్వర వ్రతం	36-00
49.	శ్రీ కామేశ్వరీ వ్రతం	36-00
50.	16 సోమవారముల వ్రతము	25-00
51.	పార్వతీకల్యాణం	25-00
52.	సహస్రకమలవర్తి వ్రతము	25-00
53.	పంచముఖ ఆంజనేయ పూజావిధానము	36-00
54.	అష్టనాగపూజ	36-00
55.	పూజలు ఎందుకుచేయాలి ?	36-00
56.	ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	36-00
57.	ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	36-00
58.	ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	36-00
59.	ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	36-00
60.	హనుమద్ వ్రతం	36-00
61.	పంచాయతన పూజ	63-00
62.	28 వ్రతములు	120-00

63.	కలశపూజలు (9ఒకేసారి)	150-00
64.	కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో)	....
65.	హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో)	....
66.	గోమాత	40-00

2. స్తోత్రాలు-సుప్రభాతములు సహస్రనామములు

1.	శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	45-00
2.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	50-00
3.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	50-00
4.	స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	99-00
5.	లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి	63-00
6.	స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్	108-00
7.	సర్వదేవతా స్తోత్రమంజరి	120-00
8.	సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	24-00
9.	విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	25-00
10.	లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్)	36-00
11.	లలితా సహస్రనామములు	24-00
12.	లక్ష్మీ సహస్రనామములు	24-00
13.	దుర్గా సహస్రనామములు	24-00
14.	ఆంజనేయ సహస్రనామములు	24-00
15.	శివ సహస్రనామములు	24-00
16.	విష్ణు సహస్రనామములు	24-00
17.	గణపతి సహస్రనామములు	24-00
18.	సుబ్రహ్మణ్య సహస్రనామములు	24-00
19.	గాయత్రి సహస్రనామములు	24-00
20.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	24-00
21.	శ్రీరామా సహస్రనామములు	24-00
22.	సరస్వతి సహస్రనామములు	24-00
23.	సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం	24-00
24.	శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	24-00
25.	మణిద్వీపవర్ణన (పెద్దది)	24-00
26.	సంధ్యావందనం	24-00
27.	మంత్రపుష్పమ్	....
28.	త్రిభాషా హనుమాన్‌చాలీసా	15-00
29.	హనుమాన్ చాలీసా	10-00

30.	మణిద్వీపవర్ణన (పాకెట్)	10-00
31.	ఆరు చాలీసాలు	10-00
32.	శివారాధన (శివస్తోత్రాలు)	10-00
33.	వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	10-00
34.	ఆరుదండకాలు	5-00
35.	వేంకటేశ్వర గోవిందనామములు	5-00
36.	అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	10-00
37.	దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో)	10-00
38.	సుందరకాండ (పాకెట్)	10-00
39.	భగవద్గీత మూలం	27-00
40.	రామరక్షాస్తోత్రమ్	15-00
41.	స్తోత్ర రత్నావళి	36-00
42.	పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
43.	పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
44.	పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	10-00
45.	పురాణపండ ఆదిత్య హృదయం	10-00
46.	మంత్రపుష్పం (మినీ)	10-00
47.	శివానందలహరి-సౌందర్యలహరి	36-00
48.	కుజదోషం	10-00
49.	కాలసర్ప దోషం	10-00
50.	మీ అప్పులు తీరాలా?	10-00
51.	దృష్టిదోషాలు నివారణ	10-00
52.	పంచసూక్తములు	10-00
53.	సంధ్యావందనం	10-00
54.	రుద్రనమకమ్-చమకమ్	10-00
55.	గాయత్రీమంత్రాలు	10-00
56.	హయగ్రీవ స్తోత్రమాల	10-00
57.	దక్షిణామూర్తి స్తోత్రమాల	10-00
58.	ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో	10-00
59.	శ్రీసూక్తం పురుష సూక్తం	10-00
60.	నవగ్రహస్తోత్రమాల	36-00
61.	మహాన్యాసమ్	36-00
62.	సుందరకాండ గానామృతం	36-00
63.	గోమాతపూజావిధానము	10-00
64.	ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల	108-00

65.	ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి	108-00
66.	ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల	108-00
67.	శ్రీ కాలభైరవ రక్షా కవచమ్	63-00
68.	అర్చన	40-00
69.	నిత్యదేవతార్చన	40-00
70.	సర్వదేవతా స్తోత్ర నిధి	99-00
71.	శ్రీచక్ర నవవరణార్చన	63-00
72.	చండీ సప్తశతి పారాయణ క్రమం	99-00
73.	శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో	99-00
74.	వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్	63-00
75.	శ్రీ కాలభైరవ వ్రతము	63-00

3. శ్రీ సాయి దత్త గ్రంథములు

1.	శ్రీ సాయిబాబా సచ్చరిత్ర	120-00
2.	సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	120-00
3.	శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం	120-00
4.	శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	63-00
5.	శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	63-00
6.	నవనాధ చరిత్ర	99-00
7.	శ్రీసాయిచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
8.	శ్రీగురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
9.	సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో	30-00
10.	అనఘాదేవీ వ్రతం	30-00
11.	భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	30-00
12.	శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	25-00
13.	శ్రీ సాయిభజనమాల	20-00
14.	శ్రీ సాయి భజన్స్	20-00
15.	శ్రీ సాయిభక్తి గీతాలు	20-00
16.	శిరిడిహారతులు (భావంతో)	20-00
17.	"శ్రీసాయి"కోటి	27-00
18.	"శ్రీసాయిరామ్"కోటి	20-00
19.	శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	10-00
20.	శ్రీ సాయివేయినామాలు	8-00
21.	శ్రీ సాయి హారతులు (పాకెట్)	15-00
22.	శ్రీ సాయి స్తవనమంజరి	10-00
23.	హిందీ శ్రీ సాయి హారతులు	15-00

24.	శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం	63-00
25.	ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు	15-00
26.	షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం	99-00
27.	సాయిసత్యవ్రతం	30-00
28.	సాయి అనుగ్రహమ్	120-00
29.	నవగురువారాల వ్రతకల్పము	15-00
30.	శ్రీదత్తలీలామృతము	99-00
31.	హృదయంలో సాయి	15-00
32.	శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్ఛరిత్ర)	120-00
33.	గజాననమహరాజ్ చరిత్ర	99-00

4. జ్యోతిషాలు

1.	'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ)	72-00
2.	గ్రహభూమి పంచాంగము (గార్గేయ)	108.00
3.	ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి)	63.00
4.	ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి)	50.00
5.	ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి	12.00
6.	కాలచక్రంజ్యోతిషక్యాలండర్	25.00
7.	గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి)	25.00
8.	శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్	25.00
9.	సాదా క్యాలండర్	5.00
10.	పాకెట్ క్యాలండర్	15.00
11.	తాజకనీలకంఠీయమ్	100-00
12.	కేరళ జ్యోతిష రహస్యాలు	180-00
13.	జ్యోతిష బ్రహ్మ రహస్యాలు	180-00
14.	మానసాగరి జాతకపద్ధతి	180-00
15.	వరాహమిహిర జాతకపద్ధతి	180-00
16.	వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు	99-00
17.	సింపుల్ రెమిడీస్	180-00
18.	శంభు హోరప్రకాశిక	250-00
19.	పూర్వ పరాశరి	100-00
20.	పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం	200-00
21.	ప్రశ్న సింధు	99-00
22.	నక్షత్ర విశేష ఫలితాలు	63-00
23.	సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా?	180-00
24.	దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా?	180-00

25. ఆయుర్దాయ నిర్ణయం	63-00
26. జాతక గణిత ప్రవేశిక	63-00
27. జ్యోతిషమర్మబోధిని	63-00
28. జ్యోతిష ప్రశ్నోత్తరమాల	63-00
29. ముహూర్తం నిర్ణయించడంఎలా?	63-00
30. జాతక మకరందం	63-00
31. జ్యోతిష సరస్వతి	63-00
32. మీజననకాల విశేషాలు	63-00
33. ముహూర్త విజ్ఞాన భాస్కరం	63-00
34. జ్యోతిష స్వయంబోధిని	63-00
35. శుభముహూర్త శిరోమణి	63-00
36. నక్షత్ర ఫలమంజరి	36-00
37. పంచాంగం చూసే విధానం	36-00
38. సర్వార్థ జ్యోతిషం	36-00
39. ప్రాథమిక జ్యోతిషం	36-00
40. నవరత్నములు శుభయోగములు	36-00
41. శుభశకునాలు	30-00
42. హస్తరేఖాఫలితాలు	36-00
43. సంఖ్యల్లో భవిష్యత్	36-00
44. ముహూర్త దీపిక	99-00
45. పుట్టుమచ్చలు ఫలితాలు	30-00
46. కలలు ఫలితాలు	30-00
47. జాతక చక్రం వేయడం ఎలా?	36-00
48. మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు	250-00
49. జ్యోతిషశాస్త్ర చిట్కాలు	120-00
50. గుప్తా శతాబ్ది పంచాంగం (1940-2050)	999-00
51. ప్రశ్నచండేశ్వరమ్	63-00
52. ద్వాదశభావ ఫలచంద్రిక	250-00
53. జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు)	120-00
54. అంగసాముద్రికం	36-00
55. హస్త సాముద్రికం	63-00
56. లాల్ కితాబ్	99-00
57. శకునశాస్త్రం	63-00
58. ఆధునికప్రశ్నశాస్త్రం	120-00
59. పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం	180-00

60.	అష్టకవర్గు (కొండపల్లి)	63-00
61.	బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ)	250-00
62.	లగ్నరత్నాకరం	63-00
63.	షట్పంచాశిక	120-00
64.	40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి	270-00
65.	40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి	180-00
66.	40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం	180-00
67.	40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు	270-00
68.	40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి	250-00
69.	మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు (సాయిగణపతిరెడ్డి)	270-00
70.	కె.పి.జ్యోతిషం (పరిచయం)	63-00
71.	ముహూర్తచింతామణి	99-00
72.	సూర్యచంద్ర గ్రహణములు	63-00
73.	ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప)	180-00
74.	అదృష్టరెమెడీస్	144-00
75.	గ్రహసంచార ఫలనిర్ణయదీపిక	63-00
76.	జ్యోతిష రెమిడీస్	300-00
77.	జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
78.	జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
79.	నాడీజ్యోతిషం	63-00
80.	నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
81.	లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
82.	గౌతమసంహిత	63-00
83.	హోరరత్నమాల	63-00
84.	జాతకఫల మణిమంజరి	200-00
85.	పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25)	560-00
86.	దశాభుక్తిఫల నిర్ణయం	250-00
87.	వింత జోష్యములు	63-00
88.	షోడశవర్గులు	200-00
89.	రవిగ్రహ సమస్త ప్రభావములు	99-00
90.	చంద్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
91.	కుజ గ్రహ సమస్త ప్రభావములు	99-00
92.	బుధ గ్రహ సమస్త ప్రభావములు	99-00
93.	గురు గ్రహ సమస్త ప్రభావములు	99-00
94.	శుక్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00

95. శని గ్రహ సమస్త ప్రభావములు	99-00
96. రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు	99-00
97. ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు	99-00
98. ముహూర్తమార్తాండం	63-00
99. లఘుజాతకం	63-00
100. జాతకాలంకారము	63-00
101. మేషలగ్న ఫలితములు	99-00
102. వృషభ లగ్న ఫలితములు	99-00
103. మిధున లగ్న ఫలితములు	99-00
104. కర్కాటక లగ్న ఫలితములు	99-00
105. సింహలగ్న ఫలితములు	99-00
106. కన్యలగ్న ఫలితములు	99-00
107. తుల లగ్న ఫలితములు	99-00
108. వృశ్చిక లగ్న ఫలితములు	99-00
109. ధనుస్సు లగ్న ఫలితములు	99-00
110. మకర లగ్న ఫలితములు	99-00
111. కుంభ లగ్న ఫలితములు	99-00
112. మీన లగ్న ఫలితములు	99-00
113. నారద సంహిత	200-00
114. పంచాంగపీఠికలేఖికాగణితం	250-00
115. తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప)	99-00
116. సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా)	200-00
117. రాహు కేతువుల యోగము	99-00
118. ఛాయాగ్రహములు	99-00
119. జ్యోతిషవిజ్ఞాన దీపిక	63-00

బి.వి.రామన్ గారి గ్రంథములు

120. జ్యోతిష విద్యారంభం	50-00
121 గ్రహభావ బలములు	50-00
122. కాలచక్రదశ	50-00
123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం	50-00
124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు	50-00
125. పురోగామి జాతకం	50-00
126. భావార్థరత్నాకరం	75-00
127. భారతీయజ్యోతిష సర్వస్వం	75-00
128. అష్టకవర్గ పద్ధతిః	75-00

129.	జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు	75-00
130.	ప్రశ్నతంత్ర	75-00
131.	ముహూర్తం	75-00
132.	విశిష్ట జాతకములు	125-00
133.	భారతీయఫలితజ్యోతిషం	125-00
134.	300 ముఖ్యమైన యోగములు	125-00
135.	జాతకంపరిశీలించడంఎలా ?	300-00

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

136.	బృహత్పరాశరహోరాశాస్త్రము-1	200-00
137.	బృహత్పరాశరహోరాశాస్త్రము-2	200-00
138.	బృహత్పరాశరహోరాశాస్త్రము-3	200-00
139.	బృహత్పరాశరహోరాశాస్త్రము-4	200-00
140.	భావార్థరత్నాకరము	100-00
141.	ముహూర్త చింతామణి	100-00
142.	ముహుర్త చింతామణి-పార్టు2	200-00
143.	స్వప్న శాస్త్రము	36-00
144.	శతయోగమంజరి	50-00
145.	వ్రతనిర్ణయకల్పవల్లి	250-00
146.	దైవజ్ఞవల్లభం	75-00
147.	వసంతరాజశకునమ్ (బృహత్శకునశాస్త్రం)	250-00
148.	వాస్తుశాస్త్రవివేకము-1	100-00
149.	వాస్తుశాస్త్రవివేకము-2	200-00
150.	వాస్తుశాస్త్రవివేకము-3	100-00
151.	వాస్తుశాస్త్రవివేకము-4	200-00
152.	అనుభవసులభవాస్తు - 1	50-00
153.	అనుభవసులభవాస్తు - 2	100-00
154.	పంచాంగ వివేకము	99-00
155.	వశిష్ఠ సంహిత	360-00
156.	పంచపక్షి శాస్త్రం (కేస్బైండ్)	200-00

5. వాస్తులు

1.	40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి	180-00
2.	వాస్తుశాస్త్ర రహస్యములు	200-00
3.	వాస్తునుబట్టి మీ ఇల్లు	63-00
4.	మీరూ మీ వాస్తు	63-00

5.	గృహవాస్తు చిట్కాలు	63-00
6.	వాస్తు పూజ	63-00
7.	వాస్తు సూత్రములు	63-00
8.	వాస్తుశాస్త్ర రహస్యాలు	63-00
9.	గృహవాస్తు వర్గులు	99-00
10.	విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు	63-00
11.	విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు	99-00
12.	విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా)	180-00
13.	ఆధునిక గృహవాస్తు	99-00
14.	శుభవాస్తు	270-00
15.	వాస్తుయంత్ర రత్నావళి	120-00
16.	వాస్తుశాస్త్రం	120-00
17.	హౌస్ ప్లాన్స్	63-00
18.	గృహనిర్మాణ వాస్తు	63-00
19.	వాస్తు రెమెడీస్	63-00
20.	గృహవాస్తు దర్పణం	63-00
21.	జ్యోతిష-గృహవాస్తుచంద్రిక	200-00
22.	వాస్తురత్నాకరం (కొండపల్లి)	63-00
23.	వాస్తుశిరోమణి ,,	120-00
24.	వాస్తుసంగ్రహమ్ ,,	63-00
25.	పంచవాస్తు పారిజాతం ,,	120-00
26.	వాస్తుడిండిమమ్ ,,	63-00
27.	వాస్తుదుందిభి ,,	120-00
28.	విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్)	250-00
29.	కృష్ణవాస్తుశాస్త్రము	63-00
30.	జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్)	99-00
31.	మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120-00
32.	వాస్తు జ్యోతి	63-00
33.	మన ఇల్లు-మనవాస్తు	99-00
34.	వాస్తవ వాస్తుపూజావిధానము	108-00
35.	వాస్తు దర్పణం	120-00

6. మంత్రశాస్త్రాలు

1.	మంత్రసాధన	63-00
2.	తంత్రజాలం	63-00
3.	మంత్రశక్తి	63-00

4.	దత్తాత్రేయ తంత్రవిద్య	63-00
5.	దత్తాత్రేయ మూలికాతంత్రమ్	63-00
6.	తాంత్రిక పంచాంగం	63-00
7.	యక్షిణీ తంత్రం	63-00
8.	మంత్రానుష్ఠాన చంద్రిక	63-00
9.	సర్వదేవతా మంత్రకవచములు	63-00
10.	మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు)	63-00
11.	సర్వదేవతా మంత్రరత్నావళి	63-00
12.	సదాచార దీపిక	63-00
13.	యోగినీ-వామకేశ్వరతంత్రం	63-00
14.	ప్రపంచసారతంత్రం	63-00
15.	బదనిక తంత్రమ్	63-00
16.	ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	63-00
17.	గుప్త సాధన తంత్రం	63-00
18.	గంధర్వ తంత్రమ్	63-00
19.	సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	63-00
20.	యంత్ర మంత్ర తంత్ర	63-00
21.	పాశుపత తంత్రం	99-00
22.	పంచదశ మహాఖడ్గ తంత్రం	99-00
23.	రుద్రాష్టాధ్యాయః	99-00
24.	మంత్రసిద్ధి	120-00
25.	పరశురామతంత్రమ్	108-00
26.	శ్రీలలితావిలోమ పంచదశీ	108-00
27.	శ్రీ గురు తంత్రం	108-00
28.	గాయత్రీ తంత్రమ్	108-00
29.	మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150-00
30.	శ్రీ దుర్గ తంత్రమ్	200-00
31.	మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	200-00
32.	సర్ప (నాగ)తంత్రం	250-00
33.	హవన తంత్రం	250-00
34.	షోడశనిత్యతంత్రం	250-00
35.	శాక్తేయతంత్రం	250-00
36.	రుద్రయామళతంత్రం	250-00
37.	లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250-00
38.	హిరణ్యశూలినీ తంత్రమ్	250-00

39.	మాయాప్రత్యంగిరా తంత్రమ్	250-00
40.	శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250-00
41.	స్వర్ణాకర్షణభైరవతంత్రం	250-00
42.	కాశీవిశాలాక్షి తంత్రం	250-00
43.	శాంతితంత్రమ్	250-00
44.	యంత్రసిద్ధి	360-00
45.	శ్రీ లక్ష్మీతంత్రమ్	360-00
46.	మంత్రమహోదధి (స్త్రీదేవతాఃకల్పమ్)	360-00
47.	మంత్రమహోదధి (పురుషదేవతాఃకల్పమ్)	360-00
48.	మంత్రశాస్త్రం (గ్రంథము)	360-00
49.	ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360-00
50.	కామధేనువు తంత్రం	360-00
51.	శూలినీదుర్గాతంత్రం	360-00
52.	శ్రీవిద్య రహస్యం	290-00
53.	కులార్ణవ తంత్రమ్	150-00
54.	ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్)	390-00
55.	సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం)	63-00

7. గ్రంథాలు - ఆరాధనలు

1.	భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	54-00
2.	భగవద్గీత (వచనం)	99-00
3.	భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్	72-00
2.	గణేశ ఆరాధన 1	99-00
3.	గణేశోపాసన 2	99-00
4.	నవగ్రహవైభవం	99-00
5.	నవగ్రహ రెమెడీస్	99-00
6.	నవగ్రహ వేదం	99-00
7.	శనిగ్రహారాధన	99-00
8.	ఆదిత్యారాధన	99-00
9.	సుబ్రహ్మణ్యారాధన	99-00
10.	శ్రీ శివ ఆరాధన	99-00
11.	లక్ష్మీ ఆరాధన	99-00
12.	హనుమదారాధన	99-00
13.	లలితారాధన	99-00
14.	శ్రీ చక్రారాధన	99-00
15.	గాయత్రీ ఆరాధన	99-00

16.	వీరభద్రారాధన	99-00
17.	కుజగ్రహారాధన	99-00
18.	భైరవారాధన	99-00
19.	దైవారాధన	99-00
20.	గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత)	99-00
21.	శ్రీవేంకటేశ్వరాధన	99-00
22.	హయగ్రీవారాధన	99-00
23.	లక్ష్మీనరసింహారాధన	99-00
24.	శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం	99-00
25.	దేవీ లీలామృతం	99-00
26.	పురాణపండ సుందరకాండ వచనం	99-00
27.	పురాణపండ రామాయణం	99-00
28.	పురాణపండ భారతం	99-00
29.	పురాణపండ భాగవతం	99-00
30.	(సూరి) వాల్మీకి రామాయణం	99-00
31.	కాలసర్ప యోగం	99-00
32.	నిత్య జీవితములో రుద్రాక్షలు	99-00
33.	నిత్య జీవితములో నవరత్నాలు	99-00
34.	వేదసూక్తములు	99-00
35.	వేమన పద్యసారామృతం	99-00
36.	పండగలు పర్వదినాలు	99-00
37.	సూక్తిరత్నాలు	99-00
38.	హనుమచ్చరిత్ర	99-00
39.	నవగ్రహ దర్శనమ్	99-00
40.	నిత్యజీవితంలో నవగ్రహాలు	99-00
41.	సాలగ్రామములు	99-00
42.	గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	99-00
43.	శనిగ్రహరెమిడీస్	99-00
44.	జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	99-00
45.	వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి)	99-00
46.	మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,,	99-00
47.	మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,,	99-00
48.	న్యూమరాలజీ రెమిడీస్	99-00
49.	మూకపంచశతీ	99-00
50.	శ్రీరామకర్ణామృతం	99-00

51.	రహస్యకుక్కుటశాస్త్రం	300-00
52.	ఉపాసన విధానం	99-00
53.	పంచమవేదం మహాభారతం	99-00
54.	దేవుళ్ళ డాట్ కామ్	99-00
55.	గణపతిభాష్యం	99-00
56.	యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి	99-00
57.	నవయోగులు	99-00
58.	ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు	99-00
59.	సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో)	99-00
60.	సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్)	216-00
61.	సకలదేవతా సహస్రనామములు	99-00
62.	ఆధ్యాత్మిక సూక్తి నిధి	99-00
63.	బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు	99-00
64.	సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు	99-00
65.	శ్రీ లక్ష్మీసన్నిధి	99-00
66.	శ్రీలక్ష్మీగణపతి హోమకల్పం	99-00
67.	మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)	99-00
68.	మ్యాజిక్‌గైడ్	99-00
69.	చదరంగం	99-00
70.	పంచముఖ హనుమత్ వైభవం	63-00
71.	గరుడపురాణం	40-00
72.	మాఘపురాణం	36-00
73.	శివపురాణం	36-00
74.	వైశాఖపురాణం	36-00
75.	కార్తీక పురాణం	36-00
76.	కార్తీక పురాణం (చిన్నది)	25-00
77.	సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ	63-00
78.	పెద్దబాలశిక్ష	50-00
79.	గాయత్రీ మహిమ	36-00
80.	వృక్షదేవతలు	63-00
81.	యాజుష స్మార్త సంస్కార చంద్రిక	200-00
82.	సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్	150-00
83.	చతుర్వేదములు	120-00
84.	నవగ్రహారాధన	120-00
85.	తాళపత్ర సమాహార గోపురం	120-00
86.	మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు)	250-00

87.	మానవధర్మములు		120-00
88.	వేదమంత్ర సంహిత		120-00
89.	సహస్రలింగార్చన		120-00
90.	శ్రీ శివగీత		120-00
91.	ద్వాదశఉపనిషత్తులు		120-00
92.	పురాణపండవారి సౌందర్యలహరి	(కేస్‌బైండ్)	250-00
	(శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో)	సాదా	120-00
93.	బృహత్ శివ స్తోత్ర రత్నాకరము		200-00
94.	బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము		200-00
95.	బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము		200-00
96.	కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు		63-00
97.	దక్షిణావృత శంఖములు		63-00
98.	108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శిని		36-00
99.	ధర్మసింధువు(కేస్‌బైండింగ్)		270-00
100.	భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని		99-00
101.	చిలుకూరి బాలాజీచరిత్ర		36-00
102.	భగవత్‌స్తుతి		63-00
103.	సూర్యోపాసన		36-00
104.	కాశీఖండం		250-00
105.	దేవీభాగవతం		360-00
106.	శ్రీ ఆంజనేయం		216-00
107.	ధర్మసందేహాలు		216-00
108.	ఆధ్యాత్మిక దైవిక వస్తువులు		250-00
109.	రామాయణం		600-00
110.	పోతన భాగవతం		900-00
111.	శివమంత్రములు		63-00

8. వైద్య గ్రంథాలు

1.	ఆహారం ఆరోగ్యం	36-00
2.	మూలికావైద్య చిట్కాలు	36-00
3.	ఆయుర్వేద వైద్య చిట్కాలు	30-00
4.	గృహవైద్య రహస్యాలు	36-00
5.	గృహవైద్యసారం	36-00
6.	హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స)	63-00
7.	ప్రకృతివైద్యం	36-00
8.	ఆహారం-వైద్యం	99-00

9.	సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం	99-00
10.	ఆయుర్వేదమ్	36-00
11.	ఆయుర్వేద మూలికావైద్యదీపిక	99-00
12.	దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు)	99-00
13.	ఏకమూలికావైద్యం	99-00
14.	అష్టాంగ హృదయం (4భాగాలు)	1200-00
15.	రహస్యసిద్ధయోగవైద్యసారమ్	99-00
16.	ప్రాథమిక హోమియోవైద్యం	99-00
17.	ఒబెసిటి	99-00
18.	హెల్త్‌గైడ్	99-00
19.	ఆయుర్వేదం-జీవనవేదం	99-00
20.	ఫుడ్‌థెరపి	63-00
21.	న్యాచురల్‌థెరపి	99-00
22.	సంపూర్ణఆరోగ్యానికి 20ని॥	63-00
23.	కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే...	99-00
24.	యోగామంత్ర	63-00
25.	యోగా మండే టు సండే	63-00
26.	హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే	99-00
27.	హెల్త్‌ఫైల్	108-00
28.	వస్తుగుణపాఠం	250-00
29.	రసాయన వాజీకరణ తంత్రం	150-00
30.	వస్తుగుణ మకరందం	400-00
31.	నాటువైద్యం -(కేస్‌బైండ్)	360-00
32.	నాటువైద్యం (చిన్నది)	99-00
33.	ప్రాణాయామము-యోగ	63-00

9. అయ్యప్ప - భవానీ రకాలు

1.	శ్రీ అయ్యప్ప లీలామృతం	30-00
2.	శ్రీ అయ్యప్ప భజనపాటలు	63-00
3.	శ్రీ అయ్యప్ప పూజాకల్పం	20-00
4.	శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు	20-00
5.	హారతిగైకొనుమా	40-00
6.	శ్రీ అయ్యప్ప దీక్ష F	10-00
7.	శ్రీ అయ్యప్ప భజనమాల F	10-00
8.	శ్రీ అయ్యప్ప నిత్యపూజ P	10-00

9.	శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P	10-00
10.	భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం)	36-00
11.	దేవీలీలామృతం	99-00
12.	శ్రీ దేవీ పూజాకల్పం	20-00
13.	దేవీ భక్తిగీతాలు	20-00
14.	భవానీదీక్ష P	10-00
15.	దేవీ భక్తిమాల F	10-00
16.	శ్రీ అయ్యప్ప భజనావళి	120-00
17.	అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)	24-00

10. భజనలు - కీర్తనలు

1.	అన్నమయ్య కీర్తనలు	20-00
2.	శ్రీరామదాసు కీర్తనలు	20-00
3.	సర్వదేవతా మంగళహారతులు	20-00
4.	వసుంధర మంగళ హారతులు	25-00
5.	సౌభాగ్య దేవతా మంగళహారతులు	36-00
6.	సర్వదేవతా భజనలు	36-00
7.	చిట్టి పొట్టి పాటలు	10-00
8.	జాతీయ గీతాలు	10-00
9.	దేశభక్తి గీతాలు	36-00
10.	పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	36-00
11.	గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు	36-00
12.	అన్నమయ్య సంకీర్తనలు	99-00
13.	పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	36-00
14.	భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్)	36-00
15.	సర్వదేవతాభక్తిమణిమాల	36-00
16.	బతుకమ్మ ఉయ్యాల పాటలు	36-00
17.	అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు)	270-00

11. హిట్స్ సాంగ్స్

1.	ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత	36-00
2.	ఎస్.పి.బాలు భక్తిగీతాలు	36-00
3.	ఘంటసాల సుమధురగీతాలు	99-00
4.	పి. సుశీల సుమధురగీతాలు	99-00

5.	ఎస్.పి. బాలు సుమధురగీతాలు	99-00
6.	ఎస్.జానకి సుమధురగీతాలు	99-00
7.	వేటూరి సుందరరామమూర్తిహిట్స్	99-00
8.	సర్వదేవతా సినీభక్తిగీతాలు	99-00

12. స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

1.	శ్రీకాంతామణి వంటలు (వెజ్)	63-00
2.	శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	63-00
3.	శాకాహార వంటలు	30-00
4.	మాంసాహారవంటలు	30-00
5.	చిట్టిచిట్కాలు	30-00
6.	అందానికి చిట్కాలు	30-00
7.	పిల్లల పేర్లు (పెద్దది)	30-00
8.	పిల్లల పేర్లు (చిన్నది)	10-00
9.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శాలీబోర్డర్స్	36-00
10.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	36-00
11.	చిన్నారులకు చిరుతిళ్ళు	30-00
12.	పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	30-00
13.	పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	30-00
14.	వేపుళ్ళు-ఇగుర్లు	30-00
15.	బ్రేక్‌ఫాస్ట్ వంటలు	30-00
16.	పండుగలలో చేసుకొనే పిండివంటలు	30-00
17.	మైక్రోవోవెన్ వంటలు	99-00
18.	సర్వదేవతాభక్తిమాల	36-00
19.	పిల్లలపేర్లు (బాబు)	36-00
20.	పిల్లలపేర్లు (పాప)	36-00
21.	మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	36-00
22.	మోడ్రన్ పిల్లలపేర్లు	99-00
23.	నోరూరించే నాన్‌వెజ్‌వంటలు	99-00
24.	మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్)	99-00

వివిధ రకాలు

ఎందరోమహానుభావులు	270-00
యోగాసనాలు	36-00
సూర్యనమస్కారములు	36-00
పొడుపు కథలు (చిన్నవి)	10-00

హిందీ-తెలుగు-స్వబోధిని	20-00
ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	20-00
జనరల్ నాలెడ్జ్	20-00
నూరు ఎక్కాలు	10-00
1-100 టేబుల్ బుక్	10-00
1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు)	4-50
శ్రీరామకోటి	27-00
శ్రీశివకోటి	27-00
మేజిక్	30-00
అంకెలతో గారడీ	30-00
హృదయస్పందన (కవితలు)	30-00
వాత్స్యయన కామసూత్రాలు	36-00
ఎ.పి.టూరిస్ట్ గైడు	36-00
ఇంద్రజాల రహస్యాలు	30-00
మహేంద్రజాల రహస్యాలు	30-00
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	99-00
క్రియాయోగం	36-00
ఆనందంగా జీవిద్దాం	99-00
హరిశ్చంద్ర నాటకం	50-00
వాత్సాయనకామసూత్రాలు	99-00
పంచసాయకం	99-00
రతిరహస్యాలు	99-00
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
గాయత్రీవిజ్ఞాన్	99-00
చింతామణి (నాటకం)	50-00
బాలనాగమ్మ	50-00
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	36-00
కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి)	50-00
కాళహస్తి గోవింద నామాల భగవద్గీత	36-00
కాళహస్తి గృహవాస్తు చింతామణి	99-00
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	63-00
రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు)	90-00
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	10-00
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	80-00
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	125-00
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	40-00

కాశీరామేశ్వర మజిలీ కథలు		63-00
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)		600-00
ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు		595-00

ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు

విశ్వకర్మ ప్రకాశము		80-00
ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన	,,	250-00
నారద సంహిత	,,	150-00
వాస్తురాజవల్లభము-మూలానువాదము	,,	60-00
మయమతము - వచనము	,,	80-00
బృహత్సంహిత - వచనము	,,	160-00
వాస్తువిజ్ఞానజ్యోతి		......
పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య)		....
విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు	,,	....
వాస్తు విజ్ఞాన చంద్రిక	,,	....
మహాదశా పారిజాతం	,,	....
వాస్తు నారాయణీయం	,,	120-00
యోగావళీఖండం	,,	120-00
ముహూర్తసింధువు		150-00
సర్వార్థచంద్రిక (4భాగాలు)		1208-00
మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్)		370-00
నిర్ణయసింధు (2భాగాలు)		590-00
సాయి...	,,	45-00
శ్రీ దుర్గానందలహరి	,,	200-00
ఆరతిసాయిబాబా	,,	11-00
ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి)		500-00
తాజుద్దీన్‌బాబా సచ్ఛరిత్ర		100-00

సుమారు 100 సం॥రాలునాటి ప్రాచీన ప్రతులు తిరిగి ఈ క్రింది గ్రంథములు ప్రచురించబడినవి.

శ్రీరామ మంత్రానుష్ఠానము	300-00
శ్రీరామనవరాత్రోత్సవకల్పః	300-00
సీతారామ కథా సుధ అయోధ్యకాండ	200-00
సీతారామ కథా సుధ బాలకాండ	150-00
అరణ్యకాండ	100-00
శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు	200-00
స్మార్త కాపర్ది కారికలు	200-00
నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి	200-00
విషవైద్య చింతామణి	200-00

హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః	300-00
సర్వమూలికా గుణరత్నాకరం	300-00
ఆపస్థంబీయ ధర్మసూత్రాలు	300-00
సర్వశాంతి దర్పణం - అపర ప్రయోగ దర్పణం	200-00
గణకరంజని	200-00
సంతాన దీపిక	200-00
తిథినిర్ణయ కాణ్డః	250-00
ముహూర్త దర్పణం	200-00
జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి)	250-00
లఘుతాచకము	200-00
శ్రీ వైఖనస పైతృమేదిక ప్రయోగః	300-00
స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం)	400-00
జాతకామృతతసారం	300-00
జాతక బోధిని	300-00
సంగీత విద్యాదర్పణం	300-00
సంగీత సర్వార్థసారసంగ్రహం	300-00
ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం)	450-00
జాతకరహస్యం	200-00
రాజమార్తాండం	200-00
ఆయుర్దాయదీపిక	200-00
వైద్యామృతం	200-00
అనుపానమంజరీ	200-00
నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః	200-00
చికిత్సరత్నము	200-00
స్వరచింతామణి	200-00
ద్వాదశలోహ భస్మవిధానం	200-00
దైవజ్ఞయశో విభూషణం	200-00
అనుపాన రత్నకరము	200-00
కాలామృతము	250-00
దైవజ్ఞకర్ణామృతము	300-00
రసేంద్ర చింతామణి	300-00
రసరత్న సముచ్చయం	300-00
వస్తుగుణరత్నాకరము	300-00
హోరానుభవదర్పణము	360-00
విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము	250-00
స్త్రీజన కల్పవల్లి	450-00
సంగీత సర్వార్థ సంగ్రహం	300-00
సంగీత సుధాసంగ్రహము	250-00
అర్క ప్రకాశము	200-00
సంగీత మార్తాండము	200-00
సంగీత ప్రథమబోధిని	200-00

వైద్యకల్పతరువు	200-00
రసప్రదీపిక	250-00
గణకానందము	250-00
శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో	200-00
నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం	200-00
శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక	360-00
సంగీతమార్తాండము	250-00
సారావళి	360-00
భేషజకల్పము	200-00
గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి	360-00
జాతకమణి	200-00
సర్వశకున ప్రకాశిక	200-00
యాజుష ప్రయోగ చంద్రిక	250-00
శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ	300-00
వసంతరాజ శకునము	250-00
తొట్టి వైద్యం	450-00
జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం)	300-00
సహస్ర యోగప్రకాశిక	300-00
శ్రీవిద్యారహస్యం	290-00
మహర్షుల చరిత్ర 1,3 300+300	
వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము	250-00
శ్రీఆంజనేయం	216-00
రాశితుల్యవత్సర ఫలితం	200-00
నాడి జ్యోతిష విశ్లేషణ	400-00
రహస్యకుక్కుటశస్త్రం	300-00
స్త్రీ ధర్మరత్న బాండాగారము	200-00
శైవోత్సవరత్నాకరం	300-00
యాజుషప్రయోగ చిన్తామణి	300-00
సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని	300-00
ఆయుర్వేద వైద్య సంగ్రహం	300-00
వశిష్ఠ సంహిత	360-00
హోమియోపతి గృహవైద్యం	200-00
వ్రతచూడామణి	300-00
వైశ్యధర్మప్రకాశిక	300-00
ఆలయ నిత్యార్చన పద్ధతి	200-00
స్మృతిముక్తాఫలం	300-00
ఆపస్థంబయల్లాజీయమ్	300-00
జ్యోతిషశాస్త్రసంగ్రహము	200-00
కర్మవిపాకాఖ్యయం	360-00
ముహూర్త రత్నావళి	250-00
సుదివిలోచనం	300-00
ఉత్తర కాలామృతం	200-00
సర్వవిషయ సర్వస్వసంగ్రహం	200-00